UNIVERSAL
LIBRARY
OU_204611
UNIVERSAL
LIBRARY

శ్రీరస్తు.

పింగళి సూరనామాత్యకృత

రాఘవపాండవీయము

సటీక

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము

All Rights Reserved

Printed by
V VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS
Madras—1955.

విజ్ఞప్తి

ద్వ్యర్థిప్రబంధములలోఁ బ్రాముఖ్యతను గన్న యీ ప్రబంధమును ముద్రింపింపవలయు నని మేము చాలదినముల నుండి కృతప్రయత్నుల మయ్యును నితర గ్రంథములఁ గొన్నిఁటిని ముద్రింపించి పిమ్మట దీని ముద్రింపింత మనుకొనుచుండఁగా నింతట శ్రీమ త్పిఠాపురసంస్థాన ప్రభువులును, విద్యాభిమానులును నగు శ్రీ రాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావు బహద్దరు వారీ గ్రంథ ముద్రణకు ధనసహాయ మొనరించి మా కెంతయుఁ బ్రోత్సాహము గలిగించినందున నిప్పటికి దీనిని మాతండ్రిగారిచేఁ బింగళ (1857-వ) సంవత్సరమున ముద్రింపింపఁ బడిన చక్కని ప్రతి నొక్కదాని నాధారముగాఁ జేసికొనియే ముద్రింపించితిమి. ముద్రణావస్థలోఁ దటస్థించినలోపము లెవ్వియైన నున్నచో "గచ్ఛతః స్ఖలనం క్వాపి" యనున్యాయము తా మెఱిఁగినవియే కనుక మన్నింపవలయు నని చదువరులఁ బ్రార్థించుచు మ మ్మింకను నుద్గ్రంథముల ముద్రింపించు చుండుటకై ప్రోత్సాహము గలిగించుచుందురు గాక యని శ్రీవారికిఁ గృతజ్ఞతాసూచకముగా ననేక ధన్యవాదములఁ జేయుచున్నారము.

ఈ రాఘవపాండవీయమునకు మిక్కిలి ప్రశస్తమైన టీకను వ్రాసియిచ్చిన బ్రహ్మశ్రీ శతఘంటము వేంకటరంగశాస్త్రులవారికి నమస్కారశతంబు లొనర్చుచున్నాము.

ఇట్లు,

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము

ఆ. వెలయు నఖిలభువనములలోనవారణ
నగరిపురమతల్లి నాఁ దనర్చి
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబల నయోధ్య నాఁ
రాజవినుతి గనిన రాజధాని. 1

రామాయణార్థము. అఖిలభువనములలోన్ = సకలజగత్తులలోపల, 'విష్టపంభువనం జగత్', అని యమరము. అవారణ = అనర్గళమైన, నగరిపు = ఇంద్రునియొక్క, రమ = సంపదకు - అవారణపదము రమకు విశేషణము. తల్లి = పోషించునది, నాన్ = అనఁగా-ఉ. 'శ్రీయనగౌరి నాఁ బరఁగు చెల్వ' యని సోమయాజిప్రయోగము. తనర్చి = ప్రకాశించినదై - రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబలఁగా, ఇది యత్యుక్తి. ఇందుకు లక్షణము చంద్రాలోకమందు, "అత్యుక్తిరద్భుతాతథ్యశౌర్యౌదార్యాదివర్ణనం, త్వయి దాతరి రాజేంద్ర యాచకాః కల్పశాఖినః" అని. 'భువనములలోనవారణ' అనుదిక్కున సంధికి ఆంధ్రభాషాభూషణమందు, క. 'మానుగ విభక్తులందుం, బూనిన నురులులకు నచ్చు వోయినఁబోవు' నను లక్షణమువలన నుకారము లోపము. రమ తల్లి యనుదిక్కున, గీ. 'క్షమన కారాంతరూపప్రకాశితంబు, లైన పుంలింగములు దక్క నన్నిటికిని, బరఁగ సంబంధషష్ఠిపైఁ బ్రథమయగును, దంతికన్నులు రవి కలుఁ తరువుకొమ్మ.' అను లక్షణమువలన షష్ఠ్యర్థమందుఁ బ్రథమాంతరూపము. అయోధ్యనాన్ = అయోధ్య యనెడి పేరుగలదై, రాజవినుతిగనిన రాజ

ధాని, వెలయుఁగ్ = సర్వోత్కృష్టమై వర్తించును. క. 'కృతిముఖమున దైవనమః స్కృతి యొండె నభీష్టవస్తుకీర్తన మొండెన్, వితతాశీఃపద మొండెను, బ్రతిపాదింపంగ వలయు భద్రాపేక్షన్,' అను న్యాయమున వస్తు నిర్దేశరూపమంగళము. క. 'శుభసుఖరుక్క్షయధనకన, కభయైశ్వర్యములఁ జేయుఁ గవులకుఁ గావ్య, ప్రభులకుఁ గృతులను మొదల, న్మభజసనయరతగణాళిమల్లియరేచా.' అని భీమునిఛందమందుఁ జెప్పియున్నది గనుక నాదియందు నగణప్రయోగము వెలయుం గనునది శుభపదము నకార మమృతబీజమును.

భారతార్థము. అఖిలభువనములలోనన్, వారణనగరి = హస్తిపురము, పురమతల్లి=పురశ్రేష్ఠమైనది, నాన్=అనఁగా, ని. "మతల్లికామచర్చికాప్రకాండముద్ధతల్లజౌ ప్రశస్తవాచకాన్యమూని" అని అ. అవారణనగరిపురమతల్లి యనుదిక్కున, క. 'పొసఁగం బల్కెడు నెడఁ బొ, ల్పెసఁగిన ప్రథమాంతముల పయిం గదిసి కడుం, బసనారుకచటతపలను, గసడదవల్ ద్రోచివచ్చుఁ గవిజనమిత్రా' అని యాంధ్రభాషాభూషణమందును, క. 'ప్రథమాంతవిభక్తులపైఁ, గథితము లగుకచటతపలు గసడదవ లగుం, బృథివి నవి గజడదబ లగుఁ, బ్రథమపు సున్నలుగణాంతపదమునమీఁద' నని యనంతునిఛందమందును జెప్పినలక్షణమువలన, పకారమునకు వకారము రావలసినందుకుఁ దాతంభట్టుగారు కవిలోకచింతామణియందు. క. భిన్నపదప్రగమలపై, నున్నపకారంబ వత్వ మొందును వళులన్, మున్నిజరూపముప్రాసము, నన్నవరూపంబు దాల్చు నాళీకాక్షా.' అని విశేషవిధులుగాఁ జెప్పిరి. శా. 'ఆవాలుంగనుదోయి యానగుమొగం బాగుబ్బపాలిండ్లపెం, పావేణీరుచి యాతనూవిలసనం బాయొప్పు లేఁ జెప్పినన్, జైవారం బగుఁగాని యయ్యెడ శిరఃకంపంబుతోఁ గూడనా, వా పుట్టింపదె పుష్పధన్వునకు నయ్యబ్జాక్షి నీక్షించినన్.' అని పిల్లలమఱ్ఱి వీరన్నగారిప్రయోగమును. ఉ. 'భూనుతకీర్తిబ్రాహ్మణుఁడు పుట్టఁగఁ దోడనె పుట్టునుత్తమ, జ్ఞాన' మని యివి మొదలయిన కవిత్రయమువారి ప్రయోగము

ఘనమైనసీతిగలవాఁడు. "ఉదారోదాత్తమహతోః" అని అ. ధృతరాష్ట్రుఁ డుద్దీపించును.

చ. తెలివి నతిప్రగల్భుఁ డసదృగ్బలుఁ డాతఁడు భీష్మచాపకౌ
శలమె సహాయమై యమరశత్రుల నేపడఁపన్ వలంతియై
నిలుకడ నేలె విశ్వధరణిం దనమిత్రకులంబు వైభవో
జ్జ్వలతఁ దలిర్పఁ బౌరవసుసంతతిరాజుల కెల్ల హెచ్చుగన్. 3

రా అసదృగ్బలుఁడు = సరిలేనిబలముగలవాఁడు. "సదృక్షస్సదృశస్సదృ" క్కని అ. ఆతఁడు = దశరథుఁడు, భీష్మ=భయంకరమైన, చాపకౌశలమె=వింటియందలినేర్పె, ధనుర్విద్యయనుట, సహాయమై, అమరశత్రులన్ = అసురులను, ఏపడఁపన్ = కొంచముపఱుచుటకయి, వలంతియై = సమర్థుఁడై, తనయొక్క, మిత్రకులంబు = సూర్యకులము, "ద్యుమణిస్తరణిర్మిత్ర" అని అ. వైభవములయొక్క, ఉజ్జ్వలతన్ = ఆధిక్యముచేత, తల్పురిత్యయాంతము, తలిర్పన్ = ప్రకాశించునట్లుగా, పౌర = పట్టణమువారియొక్క, వసు=ధనములయొక్క, "వసురత్నే ధనేపిచ" అని అ. సంతతి = సమూహము, రాజులకెల్ల, హెచ్చుగన్=అరుదగునట్లుగా, విశ్వధరణిన్=సమస్తభూమిని, "విశ్వం కృత్స్నమశేష" మని అ. నిలుకడన్, వంశపారంపర్యముగా. ఏలెను, రాజులయొక్కసంపద యనుక్తసిద్ధము ఇది కావ్యార్థాపత్త్యలంకారము, "కైముత్యేనార్థసంసిద్ధిః కావ్యార్థాపత్తిరిష్యతే" అని.

భా తెలివిన్ = బుద్ధిచేత. అతిప్రగల్భుఁడు, అసదృగ్బలుఁడు దృష్టిబలసహితుఁడుకానివాఁడు, ధృతరాష్ట్రుఁడు, భీష్మునియొక్కచాపకౌశలమే సహాయమై యమరఁగా శత్రులను, ఏపడఁపన్ = మట్టుపెట్టుటకు, వలంతియై, మిత్రకులంబు=బంధువులయొక్కకులము, తలిర్పన్, పౌరవ=పూరుని సంబంధమైన, సుసంతతి=సత్పుత్రులనుండుఁగల, 'సంతతిర్గోత్రజననకులాని' అని అ. రాజులకెల్లన్ = యయాతి భరతుఁడు మొదలయినరాజులకందరికిని, హెచ్చుగన్, ఏలెను, క్రియ.

క. సుబలతనయగుణమహిమన్
ప్రబలి తనరుదారధర్మపాలనలీలన్
సొబగొంది పన్నె దేఁగా
విబుధస్తుతుఁ డవ్విభుండు వెలసెన్ ధరణిన్. 4

రా. సుబలత=బలిమి, బహువ్రీహిమీఁదితల్ప్రత్యయాంతము, నయగుణమహిమచేతఁ బ్రబలి యుదారధర్మపాలనలీలచేత సొబగొంది తనరు వన్నె దేఁగా, ఈయర్థమున సుబలతయనునది కర్తృపదము విబుధ = దేవతలచేత, స్తుతుఁడు, అవ్విభుండు = దశరథుండు, వెలసెను, అర్థాంతరము. సుబలతన్ = బలిమిచేతను, అయగుణ = భాగ్యలక్షణములయొక్క, 'అయశ్శుభావహోవిధిః,' అని అ. 'గుణః ప్రధానేశబ్దాదౌ మౌర్వ్యాం సూదే వృకోదరే' అని వి. మహిమచేతఁ బ్రబలి, ఉదారధర్మపాలన = దుష్టనిగ్రహశిష్టానుగ్రహాది ధర్మములయొక్క సంరక్షణము, ణ్యాసశ్రంథో యుచ్ఛని యను చప్రత్యయాంతము గనుకఁ బాలనాశబ్దము స్త్రీలింగము. ఉ. "పాండవసైన్యసంఘ పరిపాలన సేయను, నితండయించుఁ గృష్ణుం డభిషేకసంపన్మహోభితుఁ జేయుఁ డ'నని సోమయాజియు స్త్రీలింగముగాఁ బ్రయోగించినాఁడు ఇటువంటి శబ్దములు ల్యుట్ప్రత్యయాంతము లైనపుడు నపుంసకలింగములు నవును గనుక రెండు లింగములును గలవనిముందును దెలిసికొనునది, వన్నె దేఁగా, ఈ యర్థమున ధర్మపాలన యనునది కర్తృపదము, వెలసెను.

భా. సుబలతనయ = గాంధారి, గుణ = సౌశీల్యాదిగుణములయొక్క, మహిమన్=మహిమచేత, క. 'వినుతద్వితీయసప్తమి, కిని మఱిమూఁడవవిభక్తికిని నిడఁగానౌ, విన నింపుపుట్టుచుట్టున, నయవెఱిఁగి ప్రబంధములఁ బయోంబుధిశయనా.' అని కవిలోకచింతామణియందు, ప్రబలితనరున్, దారధర్మ = స్మృత్యుక్తమైన భార్యాధర్మముయొక్క పతివ్రతాచారముయొక్క యనుట, "ఆర్తార్తేముదితేహృష్టా ప్రోషితేమలినాకృశా, మృతేమ్రియేతయానారీసాస్త్రీ

బూనిక చెల్లింపుచు జగ
తీనుతవిక్రముఁ డొనర్చె దిగ్విజయంబున్. 6

రా. తానన్నమాట = తానాడినమాట.

భా. తాను, అన్నమాట = జ్యేష్ఠుఁడైన ధృతరాష్ట్రునివాక్యము, కడమయేకార్థము సులభము.

సీ. ధృతిఁ గుంతిమద్రభూపతుల నెయ్యపుఁగన్య
కలనన వాలుఁదూపుల జయించె
యలరారునతనుజయశ్రీల వరియించి
యవనసౌరాష్ట్రభూధవుల గెలిచె
ద్రవిడకళింగసాల్వవిదర్భవసుధాధి
పతుల నోడించి కప్పములు గొనియెఁ
జోళనేపాళపాంచాలకేరళమత్స్య
వత్సభూపతులగర్వం బడంచె
తే. శకయుగంధరఘూర్జరకాశ్మీరసింధు
లాటభూపాలముఖ్యుల నోటుపఱిచె
జగతిఁ గోసల కేక యమగధులతన
యలవరించినయాజ్ఞలో మెలఁగఁజేసె. 7

రా. ధృతిన్ = ధైర్యముచేత, కుంతిమద్రదేశాధీశ్వరులను, నెయ్యపుఁ గన్యకలనన = ఇంపైనక్రొత్త జగడమున నే యనుట, ఈదిక్కునఁ గొందఱు కావ్యాలంకారచూడామణియందు, గీ. "విశ్రుతులు హేమచంద్రత్రివిక్రమాదు, లొనరఁజూపిరి ప్రాకృతంబునకుఁ ద్రోవ, సంధిభాషయుఁ బ్రాకృతాహ్వయమె కాన, పలయుఁ దల్లక్షణంబులు వరుసఁ దెలియక. క. పదలకసిద్ధాక్షరములు, పొదివినవర్ణములు దూలిపోఁబలుకఁగన, ర్థదమై ప్రాకృతనిభ మగు,

నదితద్భవపదమునాఁగ నభిమతమయ్యె' నని చెప్పినలక్షణమువలన, కన్యకా శబ్దముప్రాకృతమున, 'మనయామ్ = అధోవర్తమానానాం మకారన కారయ కారాణాంలోపస్స్యా'త్తని కియ్యనడికి లోపమువచ్చి, 'శేషాదేశస్యార్హోచో ఘోః = అవశిష్టస్యాచః పరస్యసంయుక్తా దేశస్యాహారస్యహాలోద్విత్వంభవతి' అని నకారద్విత్వమువచ్చి యంత్యకకారము లుప్తమై యుపర్యకారమునకు యకారశ్రవణమురాఁగా, కన్నయా అనియుండును. ప్రాకృతాపభ్రంశ రూపమై తద్భవ మయ్యెనేని, దెనుఁగునఁ గన్నియ యనవలెను. కన్యా శబ్దమే తత్సమమయ్యెనేని కన్నెయని యుండును గనుక బహువచనమందుఁ గన్నియలు కన్నెలనవలెఁగాక భారతార్థమందుఁ గన్నెకలనని కన్యకాశబ్దము మీఁద నంత్యకకారము యకారముగాకయే మధ్యత్వమువచ్చి తెనుఁగై యుండదు. ఎట్లువిచారించినను, రెండర్థములకు సరిపో దనిసందేహింతురు. గ్రంథకర్త కన్నెలకలనన యని యేత్వము నిలువఁజెప్పలేదు. అది లేఖక దోషము. తే. 'పుడమి స్త్రీలింగశబ్దంబు కడకకార, మునకు వచ్చుయకారంబు గనఁగఁగొన్ని, యెడల నెత్వంబునగుఁ గియ్యవడియు నగును, జడ్డయగుచోట నైశాటచక్రశమన.' తే. 'వధునికకుఁ జెల్లు వదినియ వదినె యనఁగ, వర్ణికకుఁ జెల్లు వన్నియవన్నెవన్య, యనఁగ నీరీతి మౌక్తికంబునకుఁజెల్లు, ముత్తియము దొడ్డముత్తెము ముత్య మనఁగ.' ముక్తయే మౌక్తికము. అని కవిలోక చింతా మణియందుఁ జెప్పినలక్షణమువలనఁ గన్యకాశబ్దముమీఁదఁ దెనుఁగునఁ గన్య యని కియ్యవడియుండ నేచెప్పినారు. కాఁగా భారతార్థమందు కన్యలనని చెప్ప వచ్చును. తత్సమపదము. ప్రకృతము. వాలుఁదూపులన్ = తీక్ష్ణబాణముల చేత, జయించి, ఆతను = విస్తారములయిన, జయశ్రీలనువరియించెను, కోసల కేకయమగధులయొక్క, తనయలన్ = కౌసల్యాకైకేయీసుమిత్రలను, వరించిన యాజ్ఞలో మెలఁగఁజేసెను. తనయలవరించి, కోసలకేకయమగధులను నయాజ్ఞలో మెలఁగఁ జేసె ననియుఁ జెప్పవచ్చును.

భా. ధృతిన్ = సంతోషముచేత, "ధృతిర్యోగాంతరే ధైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని వి. కుంతిమద్రభూపతులయొక్క, నెయ్యపుఁగన్యకలన్ = కుంతీమాద్రులను, ననవాలుఁదూపులన్ = పుష్పబాణములచేత, జయించి, అలరారు = ఒప్పుచున్న, అతను = మన్మథునికి, జయశ్రీలన్ = జయశ్రీలైన వారిని - కన్యకలకువిశేషణము. వరియించెన్ = వివాహమాయెను - కడమసమానార్థము. కోసలకేకయమగధులన్ = ఈదేశములరాజులను, 'తద్రాజస్యబహుషు తేనైవాస్త్రియామ్' మని అఞ్ప్రత్యయలోపము. తనయొక్క, అలవరించిన=నియమించిన, క. 'అచ్చుగఁ బెరయచ్చులపై, యచ్చు యకారంబుదాల్చు నబలా యీవే, యిచ్చయపూర్వమునావిని, యచ్చెరువైయుండెనా నుదాహరణంబు' లని యాంధ్రభాషాభూషణము. ఆజ్ఞలో మెలఁగఁజేసెను.

సీ. కొందఱు తనవార్త కొనసాఁకినంతన
కొందఱు వృత్తాంత గుప్తకతనఁ
గొందఱు భేరినిర్ఘోషంబు లాలించి
కొందఱు బలరజోబృంద మరసి
కొందఱు నాసీరకోలాహలంబునఁ
గొందఱు మణికేతుకోటివీక్షఁ
గొందఱు కోదండగుణటంకృతులు విని
కొందఱు హుంక్రియాకులతఁ జెంది

తే. కొంద ఱొకటి రెండేటులకొలఁది గలిగి
వివిధదిగ్దేశనృపతులు విరిగి పాఱ
నవనియందును యుద్ధవిహారమునకు
మాఱులేకయ విహరించె మనుజవిభుఁడు. 8

రా. భా. రెంటికిని సమానము. భేరినిర్ఘోషము లోడు దిక్కునఁ దెలుఁగుపష్ఠి.

మ. తలఁపం జొప్పడి యొప్పె నప్పుడు తదుద్యజ్జైత్రయాత్రాసము
త్కలికారింఖదసంఖ్యసంఖ్యజయవత్కంఖాణరింఖావిశృం
ఖలసంఘాతధరాపరాగపటలాక్రాంతంబు మిన్నే యన
ర్గళభేరీరవనిర్దళద్గగనరేఖాలేపపంకాకృతిన్. ౧

రా. భా. రెండర్థములకు సమానము. తత్ = ఆరాజుయొక్క, ఉద్యత్ = ప్రకాశింపుచున్న - జైత్రయాత్రయందు, సముత్కలికా = అధికోత్కంఠచేత, "ఉత్కంఠోత్కలికే సమే" అని అ. రింఖత్ = సంచరించుచున్నవై - అసంఖ్యములైన, సంఖ్య = యుద్ధములయందు, "మృధమాస్కందనం సంఖ్య" మని అ. జయవత్ = జయములుగలవియునైన, కంఖాణ = అశ్వవిశేషములయొక్క, రింఖా = గొరిసెలచేత - విశృంఖల మానట్టుగా, సంఘాత = త్రొక్కఁబడిన, ధరా = భూమియందుఁగల, పరాగ = ధూళియొక్క - పటలముచేత, ఆక్రాంతంబు = ఆక్రమింపఁబడినదైన, మిన్నే = ఆకాశగంగ - కర్తృపదము. అనర్గళములైన భేరీరవములచేత, నిర్దళత్ = పగులుచున్న, గగన = ఆకాశముయొక్క, రేఖా = బీఁటికలను ఆలేపార్థమైన, పంక = బురదయొక్క, ఆకృతిన్ = సామాన్యముచేత, తలఁపన్ = ఊహించుటకు, చొప్పడి = యుక్తమై - ఒప్పెను. "సంబంధాతిశయోక్తి స్స్యాదయోగే యోగకల్పనమ్, సౌధాగ్రాణి పురస్యాస్య స్పృశంతి విధుమండల" మని సంబంధాతిశయోక్త్యలంకారము.

చ. తురగఖురాహతిక్షితిజధూళిచయస్థగితాంబరంబుతో
నొరయుచుఁ దచ్చుమాగజసముత్కర మప్పుడు చూడ
నొప్పెఁ, గ్కరివరయూథమత్సరవిగాఢతఁ జేసి సమస్తమైనయి
ద్ధర దనపైకి నెత్తుకొని తాల్చెడినో యనుచుండఁ జూపఱుల్.

రా. భా. రెంటికి సమము. సులభము.

మ. జవవద్ఘోటకపాటితక్షితిరజస్సంక్రాంతిచే నింకుసిం
ధువులం గ్రమ్మఱ నుద్వీక్షిఁ దివికిం దోడ్తో నించెఁ దన్నాగ

ముల్, నవనిర్వ్యస్మదనిర్ఝరౌఘమున శుండాశీకరోర్ధ్వప్రవ
ర్షవిధిం దానను జేసి సింధురములర్ ప్రఖ్యాతిగాంచెం గరుల్.

రా. భా. రెంటికి సమము. ఇంకు = ఇంకెడు, సింధువులర్ = సముద్రములను - ఆకాశగంగను, "దేశేనదవిశేషేఽబ్ధౌసింధుర్నాసరితి స్త్రియామ్" అని అ. సేనాధూళి సర్వత్రవ్యాపించి యాకాశగంగను సముద్రములను నింకించె నని యతిశయోక్తి. తన్నాగముల్ = ఆసేనాగజములు, నవనిర్వ్యస్మదనిర్ఝరౌఘములచేతను, "ప్రవాహోనిర్ఝరోఝరః" అని అ. "ఓఘోబృందేంభసాం రయే" అని అ. శుండా = తొండములయొక్క, "శుండాతుబలహస్తిన్యాం మదిరాకరిహస్తయోః" అని వి. శీకర = జలకణములయొక్క, ఊర్ధ్వప్రవర్త విధిర్ = పొడవుగాఁ జల్లుటచేతను, ఉర్వికిర్ = భూమికిని, దివికిర్ = ఆకాశమునకును - క్రమాలంకారము. క. 'ద్యోశబ్దమునకు దివియును, భూశబ్దంబునకు భువియుఁ బూనఁగవలయుర్, నౌశబ్దము నావయుఁరో, రైశబ్దము రాజపదము రాజనఁజెల్లు' నని తాతంభట్టు. క్రమ్మరర్ = తిరుగ - నించెను. క. 'స్థావర తిర్యక్ప్రభృతుల. కేవెరవునఁ గ్రియలుదలఁప నేకవచనముల్, దేవమనుష్యాది క్రియ, భావింపఁగ నేకవచన బహువచనంబౌ' నని కేతన. దానను జేసి = ఆటుకనుకనే, సింధురములు. 'సింధూర్ రాంతిపదలీతి సింధురాః' రా దానే యనుధాతువు. ఈ యర్థముగలసింధురము లనెడిప్రఖ్యాతిని గరులు గాంచెను- నిరుక్త్యలంకారము. "నిరుక్తిర్యోగతో నామ్నా మన్యార్థత్వప్రకల్పనమ్, ఈదృశైశ్చరితైర్జానే సత్యందోషాకరోభవాన్" అని చ.

సీ. గంభీరవేదిలక్షణలక్షితంబులై
            తనరారుభద్రదంతావళములు
    నారట్టసింధుగాంధారాదిభవములై
            కొఱలు శ్రీవృక్షకీఘోటకములు

పదునాల్గుజాతులం ద్రిదశకాంతల మీఱు
పద్మినీజాతిసౌభాగ్యవతులు
కడు నద్భుతములైన కనకరత్నాంశుక
చందనాదిసువస్తుసంపదలును
తే. నఖిలదిగ్దేశభూపసమర్చితంబు
లగుచు నరణంబుగతిం దోన యరుగు దేఱం.
దనువరించు జయశ్రీలం గొనుచు నతండు
పురికిం జనుసొంపువాగగోచరతం బఱంగె. 12

రా. భా. రెండర్థములకు సమము. గంభీరవేదు లనెడు గజవిశేషముల యొక్క లక్షణములచేత, లక్షితంబులై=కనుపట్టినవై "త్వగ్భేదాచ్ఛోణిత స్రావాన్మాంసస్యదళనాదపి, ఆత్మానం యోవజానాతి తస్యగంభీరవేదితా" యను మృగచర్మీయమందును, "చిరకాలేనయోవేత్తి శిక్షాంపరిచితామపి, గంభీరవేదీవిజ్ఞేయ స్సగజోగజవేదిభిః" అని రాజపుత్రీయమునందునుం జెప్పంబడి యున్నది. తనరారు = ఒప్పుచున్న, భద్రదంతావళములు = పట్టపు టేనుఁగులును, ఆరట్టసింధుగాంధారాదిభవములై, కొఱలు = చెలంగుచున్న, ఈదేశములయశ్వము లుత్తమములు గనుక, శ్రీవృక్షకీఘోటకములం. "వక్షో భవావర్తచతుష్టయంచ కంఠేభవేద్యస్యచరోచమానః, శ్రీవృక్షకీనామహయస్స భర్తుః పుత్రప్రపౌత్రాభివివృద్ధయేస్యా"త్తని హయలీలావతి. "శ్రీవృక్షకీ వక్షసిచే ద్రోమావర్తో ముఖేపి చ" అని వైజయంతీనిఘంటువు. పదునాల్గు జాతులన్ = బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, వ్యావహారిక, గోరక్షక, శిల్పక, పంచాహాణ, కుంభకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్రచ్ఛేదక, చర్మకర, తిలఘాత, లుబ్ధక, చండాల మాతంగు లనెడు పదునెనిమిది జాతు లందు బ్రాహ్మణజాతియుం దరబాహ్యులయిన లుబ్ధకచండాలమాతంగజాతులును వినా కడమ పదునాలుగుజాతులయందును, త్రిదివకాంతలమీఱుచున్న

పద్మినీజాతి సౌభాగ్యవతులును, పద్మినీజాతిలక్షణము రతిరహస్యమందు, "కమల ముకుళమృద్వీ ఫుల్లరాజీవగంధీ సురతపయసి యస్యాస్సౌరభందివ్యమంగే, చకిత మృగదృగాభేప్రాంతరక్తేచ నేత్రే స్తనయుగళ మనర్ఘ్యశ్రీఫలశ్రీవిడంబి, తిలకుసుమ సమానాం బిభ్రతీనాసికాంచ ద్విజగురుసురపూజా శ్రద్ధధానా సదైవ, కువలయదళకాంతిః కాపిచాంపేయకాంతి ర్వికచకమలకోశాకార కామాతపత్రా, వ్రజతిమృదుసలీలం రాజహంసీవతన్వీ త్రివళిలలితమధ్యా హంసవాణీసువేషా, మృదుశుచిలఘు భుక్తే మానినీ గాఢలజ్జా, ధవళకుసుమ వాసోవల్లభా పద్మినీస్యాత్" తని చెప్పియున్నది. చందనాదిసువస్తుసంపదలును, అరణంబుగలిగె = హారణమునిచ్చినట్లు, తోన = వెంటనే-కడమ సులభము.

క. తనపాండుసమాఖ్య జగం
 బున వెలయఁగ నిట్లు సకలభూనాథుల నా
 త్మనిదేశవర్తనులుగా
 నొనరించె నితాంతవైభవోజ్జ్వలుఁ డగుచున్. 13

రా. ఈపద్యమునకుఁ గర్తృపదము నరనాథుఁడని ముందరిపద్యములో నున్నది, పాండు = శుభ్రమైన, "హరిణః పాండురః పాండుః" అని అ. సమాఖ్య = కీర్తి "యశఃకీర్తిస్సమాఖ్యాచ" అని అ. కడమ సులభము.

భా. తనయొక్క, పాండుసమాఖ్య = పాండురాజను పేరు, "ఆఖ్యాహ్వే అభిధానంచ" అని అ. కడమ సులభము. సం. ఉపసర్గము.

వ. ఇట్లు యథేష్టభోగంబులఁ బ్రవర్తిల్లుచు నొకనాఁడు తన మనంబున. 14

చ. శ్రమ ముడుగుం దనూజడిమ జాఱుఁ జలాచలలక్ష్యభేదన
 క్రమము లెఱుంగవచ్చు మదిఁ గానఁబడుం బరజాతిభీతికో
 పములవిచేష్టితంబు లివి భావమునం దలపోయ నన్నిచం

దములఁ బ్రియంబె యంచు నరనాథుఁడు వేఁటకు నుద్య
తాత్ముఁడై. 15

రెంటికి నేకార్థము-వేఁట ప్రశస్త మని, "పరిచయం చలలక్ష్యనిపాతనే భయరుషోశ్చ తదింగితబోధనం, శ్రమజయాత్ప్రగుణాంచకరోత్యసౌ తనుమతో నుమత స్సచివైర్యయౌ" అని కాళిదాసువలెనే చెప్పినాఁడు. నైషధమందును- "మృగయాఘాయన భూభృతాంఘ్నతామ్" అని చెప్పియున్నది గనుక అన్నిచందములఁ బ్రియంబె యంచు చెప్పెను నరనాథుఁ డనెడి దిక్కున డాపలినున్నను నకారము యతిగాఁ జెల్లినందుకు లక్షణము కవిలోకచింతామణియందు, తే. 'టవతవర్గాక్షరములకు డాపలించి, యొనర నూఁదిన బిందువు లుండెనేని, వరుసణనమలువళు లగువానికెల్ల, నవనిఁగొందఱు సుకవులయను మతమున. చ. కినుకఁ జళుక్యవంశనృపకేసరిప్రేసినచోఁ గృపాణఖం, డనమునఁ గల్గుఁబో సురగణత్వము తత్పదపారిజాతవం, దనమునఁ గల్గుఁబో మనుజనాథ తతద్భటదర్శనావలం, బనమునఁ గల్గుఁబో గహనమధ్య నివాసము శత్రుకోటికిన్.' అని కావ్యాలంకారచూడామణి.

క. అతివినయాన్వితకుంతియు
ధృతి మహిమాద్రియును నగుచు నతిప్రీతితకం
గితమతులై తనుఁ గొలువఁగఁ
జతురమృగయు లేఁగుదేరఁ జనియెన్ వనికిన్. 16

రా. అతివినయాన్వితులైన, కుంతియుక్=ఈటెలుగలవారు గలవాఁడు "ప్రాసస్తుకుంత" అని అ. "కుంతా ఏషాం సంతీతి కుంతినః" అనెడు మతు బంతశబ్దముమీఁద బహువ్రీహి. ఈదిక్కునఁ గప్రత్యయరహితముగాఁ జెప్పి నందుకు భారవిప్రయోగము. "పృథుకదంబకదంబకరాజితం ప్రతిథమాలతమాల వనాకులం, లఘుతుషారతుషారజ లచ్యుతం ధృతిసదానసదానసదంతినమ్" అని

ధృతిమహితుడు. అద్రియుక్ = పర్వతస్థుడైనవాఁడు. అర్థాంతరము. ధృతిమక్ = ధైర్యలక్ష్మిచేత, హిమాద్రియుక్ = హిమవత్పర్వతమువంటివాఁడును అగుచు, కొలువఁగన్ = కొలిచెడు నిమిత్తమై, మృగయులు, ఏఁగుదేరన్ = రాఁగా, చనియెను.

భా. అతివినయాన్విత = అత్యంతవినయముతోఁ గూడిన, కుంతియు, ధృతి = ధైర్యమునకు, మహి = స్థానమైన - మాద్రియుఁను, క. 'వనితా యనుచో వనితయు, జననీ యని పలుకుచోట జననియుఁను వధూ, యనుచో వధువును దెనుఁగునఁ, జను నాయీయాలు దుదలఁ జనుపలుకులకు' నని కుంతియు మాద్రియు నన్నందుకుఁ గావ్యాలంకారచూడామణియందు లక్షణము. నగుచున్ = నవ్వుచును, అతిప్రీతి = అత్యంతసంతోషరసముచేత, తరంగిత = పరంపరలుగలదైన, తదస్యసంజాతంతారకాదిభ్యఇతచ్ఛని యితచ్ప్రత్యయాంతము మతులై = బుద్ధిగలవారై, తనుఁగొలువఁగ, చతుర = సమర్థులైన, మృగయులు = వేఁటకాండ్రును, "మృగయుర్లుబ్ధక శ్చస" అని అ. ఏఁగుదేరఁగా, వనికిన్ = వనమునకు, చనియెను.

వ. ఇట్లు సని చని వివిధమృగంబుల వేఁటాడుచుం దిరిగితిరిగి. 17

రా. భా. ఇంటికి సరి. సులభము.

క. నెలకొనియె వేఁటతమి న
బ్బలియుఁడు శిశిరనగరుచిరపరిసరమహిమన్
గలతమసతీరసికతా
విలసనములు డెందమునకు విందొనరింపన్. 18

రా. అబ్బలియుఁడు = దశరథుఁడు, శిశిరనగ = శీతలవృక్షముల చేత, "శైల వృక్షౌనగావగౌ" అని అ. రుచిర = మనోహరములయిన, పరిసర = ప్రాంత భూములయొక్క, "పర్యంతభూఃపరిసరః" అని అ. మహిమంగల = మహిమను గలిగినట్టి, అరసున్నయున్నచో నెఱసున్న వచ్చినందుకు లక్షణము. క.

'కుఱుచలకుదహాల్లులకుం, బిరుద స్నలకొన్నయట్టిబిందువు లెల్లన్, కొఱ యఁగ నూఁదుచుఁదేలుచు, నొఱపై యిరుఁదెఱఁగు నెల్లుచుండుం గృతులన్.' అని యాంధ్రభాషాభూషణము. తమస = తమసానదియొక్క, తెమఁగుపఙ్క్తి, తీర = గట్టులయందుఁగల, సికతా = ఇసుకదిబ్బలయొక్క, "సికతా వాలుకా యాంచ సైకతేష్వామయాంతరే" అని వి. విలసనములు = ఒప్పిదములు, ల్యాదం తము, డెందమునకున్ = మనస్సునకు-దేశీయపదము, విందొనరింపన్, వేఁట తమిన్ = వేఁటతమియందు, నెలకొనియెన్ = స్థిరుఁ డయ్యెను.

భా. అబ్బలియుఁడు = పాండురాజు, శిశిరనగ = హిమవత్పర్వతము యొక్క - రుచిరమైనపగిసరమహియందు, మంగలతమ = అత్యంతశుభము లయిన. సతీ = కుంతీమాద్రులయొక్క, రసికతావిలసనములు = రసికత్వ విలాసములు - మంగళతమశబ్దము రసికశబ్దమునకు విశేషణము. డెందమునకు విందొనరింపఁగా వేఁటతమిచేత మహియందు నెలకొనియె నని యన్వయము.

ఉ. హారిమృగవ్యసనవ్యవిహితాదరుఁ డాధరణీతలేశుఁ డ
ధ్వారచితశ్రమాకలితుఁడై కడు మెచ్చె సురాపగాజలా
సారసమాగమార్హ తమసారససారససారసౌరభో
దీరణకారణంబు నతిధీరసమీరకిశోరవారముల్. 19

రా. హారి = హారములుగలవాఁడు, మృగవ్యసనవ్యవిహితాదరుఁడు, అధర ణీతలేశుఁడు = దశరథుఁడు, సురాపగాజలాసార = గంగాప్రవాహమునకు, సమ = సమమును, ఆగమ = శ్రుతిస్మృతులవల్ల. అర్హ = శ్రేష్ఠమయినది, ఆగమార్హ=యాత్రాయోగ్యమయినది యనియుఁ జెప్పవచ్చును. తమసారస= తమసానదీజలమందుఁగల, కడమ సమము. ఉదకమువల్ల శైత్యము పద్మముల వల్ల సౌరభము కిశోరపదమువల్ల మాంద్యమును జెప్పుట.

భా. హారి = ఒప్పుచున్న, మృగవ్య = వేఁటయందు, "అచ్ఛోదనం మృగవ్యం స్యాదాఖేటోమృగయాస్త్రియా" మ్మని అ. నవ్య = నూతనముగా, విహిత = చేయఁబడిన-ఆదరముగలవాఁడు, అధరణీతలేశుఁడు = పాండురాజు, అధ్వ = మార్గమందు, ఆరచిత = చేయఁబడిన - వేఁటచేతఁ జేయఁబడిన దనుట. శ్రమ=బడలికచేత, ఆకలితుఁడై =అలసినవాఁడై, సురాపగాజలాసార = గంగాజలప్రవాహములయందు, "ధారాసంపాత ఆసారః" అని అ. సమాగమ= పరస్పరసాంగత్యమునకు, అర్హాతమ = మిక్కిలిఁదగిన, సారస = బెగ్గురులుగల, సారస = తామరలయొక్క - సమాగమార్హాతమసారసపదము పద్మములకు విశేషణము. సార = ఉత్కృష్టములయిన, సౌరభ = వాసనలయొక్క, ఉదీరణ= విస్తరించుటకు, కారణంబు = హేతువైన - అతిధీరములయిన, సమీరకిశోర = మందమారుతములయొక్క వారమున్ = సమూహమును, కదున్, మెచ్చెను. క్రియ.

సీ. పుడమిఱేఁ డీరీతిఁ గడఁగి డెందము మృగ
వ్యాపారఖేలన మభిలషింపఁ
గానలోఁ దారమృగంబులకై వడిఁ
గైకొని యసమాస్త్రకర్మవలనఁ
దనరుచోఁ కుపురాణమునిదంపతులు పద
కంబులు దేవ నెయ్యంబు మీఱ
ననిచిన తత్ప్రియతనయుం డవారిత
కారుణ్యుఁ డై పూని కలశమంబు

తే. మగ్నముగఁ జేయుచప్పుడు భగ్నహృదయుఁ
డగుచు వినిశితశరవిశేషాభిహతిని
ద్రెళ్లనేసె నాఘునులసద్దృష్టినియతి
బ్రుంగఁ గేవలసారంగబుద్ధిఁజేసి. 20

రా. పుడమి = భూమికి, ఱేఁడు = రాజైనదశరథుఁడు, ఇటువంటివి తద్భవపదములు. సీ. 'యోధులు జోదులు యోగంబు జోగంబు, భేదంబు బీదంబు పృథివి పుడమి' యని కావ్యాలంకార చూడామణియం దుదాహరించినవి గనుక ముందరను దెలిసికొనునది. ఈరీతిఁ = ఈ పూర్వోక్త ప్రకారముగ, కడఁగి = ఉద్యోగించి, డెందము = మనస్సు, సీ. 'వెన్నున్న విన్నవావిరివంతవాగంబు డెందంబు దెప్పడి దెల్లపాటు' ఇటువంటివెల్లను దేశ్యపదములని యాగ్రంథమందె చెప్పినాఁడు. మృగవ్య = వేఁటయందుఁగల, అపారఖేలనము = అధికవిహారమును, క. 'జంగమపదములు దక్క ధ, రంగలపదముల ద్వితీయప్రథమయు నగురా, జంగదము లూడ్చె సతి నూ, త్నాంగదములు దాల్చె నా నుదాహరణంబు' లను నాంధ్రభాషాభూషణ మందలిలక్షణమువల్లఁ బ్రథమకు ద్వితీయార్థము. కానలోఁ = అడవియందు, తారు = సంచరించెడి, మృగంబులకై = మృగములకొఱకు, వడిఁ గైకొని, అసమ = సరిలేని, అస్త్రకర్మకలనఁ = బాణప్రయోగగతిచేత, తనరుచుఁ = ఒప్పుచున్న వాఁడై, చప్పుడు విని యని ముందరి కన్వయము. ఒక్కపురాణమునిదంపతులు = ఒక్కవృద్ధమునిస్త్రీపురుషులు. "పురాణప్రతన ప్రత్నపురాతనచిరంతనాః" అని అ. 'జాయాయాదంభావజంభావౌ వా నిపాత్యేతేపత్యౌ' అనువార్తికమువల్ల జాయాశబ్దమునకు దం జం అనునాదేశము, "దంపతీ జంపతీ జాయాపతీ" యని అ. అంబులుదేరఁ = నీళ్లు దెచ్చెడునిమిత్తమై, క. 'గురువులు గురులనఁ గొల్తురు, గురువులచేగురులకొఱకు గురువులవలనన్, గురులకు భక్తి దనర్చును, గురువులయందుండు సకలగుణములు నెపుడున్.' అని కావ్యాలంకారచూడామణియం దుదాహరించినవి గనుక, అంబువులు + అంబు లని రెండువిధములఁ జెప్పవచ్చును నెయ్యంబుమీఱ, అనిచిన = అంపిన, తల్ప్రియతనయుండు = ఆ మునిపుత్త్రుఁడు, అవారితకారుణ్యుఁడై పూనికలశము, అంబుమగ్నముగఁ జేయుచప్పుడు = నీళ్లుముంచెడుధ్వనిని, భుగ్నహృదయుఁ డగుచుఁ = సరళముగాని మనస్సుగలవాఁడై, "ఆవిద్ధఁకుటిలంభుగ్నం వేల్లితం వక్రమిత్యపి" అని

అ విని, శిత = వాఁడియైన, శరవిశేష = శబ్దఘాతి యనెడు బాణవిశేషము యొక్క, అభిహతిన్ = ప్రేటుచేత, లసద్దృష్టి = మంచివివేకము, "దృష్టిర్జ్ఞానేక్షిదర్శనే" అని అ. నియతిన్ = విధిచేత, 'భాగ్యంస్త్రీనియతిర్విధిః" అని అ. భ్రంగన్ = కొంచెపడఁగా, సారంగబుద్ధిఁ జేసి = ఏదుఁగనెడిబుద్ధిచేత, "సారంగశ్చాతకే భృంగే కురంగేచ మతంగజే" అని అ. ఆఘునున్ = ఆమునిపుత్త్రుని, త్రెళ్లనేసెను.

భా. పుడమిఱేఁడు = పాండురాజు, కూరీతిఁగడఁగి, ఇంక భిన్నాన్వయము, డెందము, మృగ=మృగదంపతులయొక్క, వ్యాపార=రతివ్యాపారము వంటి, ఖేలనము = క్రీడను, "మృగీచ మృగశ్చ మృగౌ పుమాన్ స్త్రియా" మ్మనుసూత్రమున నేకశేషము "మృగయోర్వ్యాపారః మృగవ్యాపారః" అని సమాసము అభిలషింపఁగా, తారు = తాము, ఆ 'ఒత్తు నక్షరములు నొనరంగ జక్షులుగ్న, శషసహలునిరూఢి జడ్డగాని, తారు నచ్చ తెలుఁగులను దీర్ఘముల మీఁద, బండిరాలు లేదు పద్మనాభ'యని వెల్లంకికులశ్రేష్ఠుఁ డైనతాతంభట్టుగారు కవిలోకచింతామణియం దుఁ జెప్పినారు గనుక తారు సంచరించెడునను దిక్కునను రేఫమే. మృగంబుల = మృగములయొక్క, కైవడిన్ = రీతిచే, అసమాస్త్రకర్మకలనన్ = మన్మథవ్యాపారాసక్తిచేత, కలిః కామధేనువన్నారు గనుక, తనరు = ఒప్పునట్టి, చొక్కపురాణన్ = మంచియనురాగముచేత, రాగశబ్దమునకు రాణ యనునది మాగధిరూపము, మునిదంపతులు, తమకంబులుదేరన్ = తమిపుట్టఁగా, నెయ్యంబు = నెనరు, మీఱ ననిచిన, తప్పియతన = ఆవిహారమందలి తాత్పర్యముచేతనే, ఉండఁగా, పుడమిఱేఁడు వారితకారుణ్యుఁడై యని యన్వయము. గూని = లక్ష్యముచేసికొని యనుట, కలశమంబు = కలిగినశాంతినంతటిని, మగ్నముగఁ జేయుచున్ = అడఁచుచును, అపుడు, వినిశిత = మిక్కిలిఁ దీక్ష్ణమైన. శరవిశేషముయొక్క యభిహతిచేత, సద్దృష్టి = వివేకుల యొక్క, నియతి నియమము, వృద్ధాచార మనుట, భ్రంగన్ = తప్పఁగా, సారంగబుద్ధి జేసి = లేళ్ళనెడిబుద్ధిచేత, ఆఘునులఁ ద్రెళ్లనేసె నని యన్వయము.

వ. ఇ ట్లేసిన. 21

క. వాలంపలుకునకు ధృతి
స్ఫాలంగ హా తాత యనుచు వెలువడు తన్మ
ర్త్యాలాపమునకు నాజన
పాలకులోత్తంసు గుండె భగ్గునఁ గలఁగెన్. 22

రెంటికి సమము. సులభము.

క. ఆధరణీపాలుఁడు తమ
సాధునియతికొమరునేఁడు సమసెనె యిట్టా
హా ధాత వ్రాఁత యని శర
బాధం గలఁగఁగను వారిపజ్జనుఁ జనియెన్. 23

రా. ఆధరణీపాలుఁడు=దశరథుఁడు, తమసాధునిన్=తమసానదియందు, "తటినీ హ్రదినీధునీ" ని అ. యతికొమరు = మునిపుత్త్రునియొక్క, ఏఁడు = ఏండ్లు, ఆయువు వచుట, జాత్యేకవచనము క. 'యాకను వేపోఁ కసఁగాఁ, బ్రాకటముగ వృష్టి ప్రాణిభాగ్యం బనఁగా లోకమున నాఁడుదానికి, శ్రీకర మగు పొమ్మునవ్వె సిగ్గె యనంగ' నని క 'లోకచింతామణి యందు, నేఁడు 'ను చోటను నర్థబిందువున్నందున, ఉ. 'వాఁడి మయూఖములన్ గలుగువాఁ డపరాంబుధి గ్రుంకె దేవునల్, నేఁ డిట వచ్చె నేకతను నిష్ఠమెయిన్ భవదగ్నిహోత్రముల్, పోఁడిగ వేల్వఁగాఁ బడియెఁ బ్రొద్దును బోయెఁ గచుండు నింటికిన్, రాఁడు వనంబులోన మృగరాక్షసపన్నగబాధ నొందెనో' యని నన్నయభట్టప్రయోగము, సమసెనే యని, వారిపజ్జను = ఉదకసమీపమునకు. చనియెను

భా. ఆధరణీపాలుఁడు = పాండురాజు, తమయొక్క, సాధు = లెస్సైన, నియతి=భాగ్యముయొక్క, కొమరునేఁడు, సమసెనె=సమసెఁగదా యని

ఖేదవాక్యము, అని శరబాధచేత. కలఁగఁగన్ = మునిదంపతులు తొట్రుపడఁగా, వారి యొక్క, పజ్జకున్ = సమీపమునకు, చనియెను.

క. చని తన్ముఖమునఁ దద్వృ
త్తనవిధ మంతయును విని ధరారమణుఁ డు
త్తమశోకవేగ గ్రమ్మఱి
తనుఁ బొదవిన యుత్తవ్యథావిహ్వలుఁ డై. 24

రెంటికి సమము. సులభము.

క. ఏనుం గనికర మరయక
పూనితిఁ గా కిట్టియెడఁ బొసఁగునె యేయం
గా నెమె కాలనియమగతి
తో నావేఁట మునియుగము ద్రుంగించెఁ [illegible]. 25

రా. ఏనుంగనిఁ=గజముని, సీ. 'ఏనుంగు నెక్కి పెక్కేనుంగుల నుగడరాఁ బురవీథులఁ ద్రోలఁ గలదె' అని సోమయాజి. కరము = మిక్కిలి, అరయక = విచారింపక, పూనితిఁగాక, ఇట్టియెడన్ = ఈయాశ్రమభూములయందు, ఏయను, బొసఁగునె = యుక్తమా, నా. అని కాకుస్వరము, ఏనమె = ఎట్టిం గమా. "నృపతేరవధ్యో వన్యకరి" అనునర్థము నరుట. కాలనియమగతితోన్ = కాలప్రేరణతోఁ గూడి, "లలాట లిఖితా రేఖా పరిమార్ష్టుం న శక్యతే" అని న్యాయము. మునియుగము = మునికుమారుని యాగురుస్సును, నానుడువార్త, తుదన్ = వేఁటయగుసమయమున, ద్రుంగించెను - క్రియ.

భా. ఏనన్ = నావంటివాఁడును, కని = ప్రత్యక్షముగఁ జూచి, కర మరయక = చెయుంగొంచింపక. ఇట్టియెడలన్ = ఈక్రీడాసమయములయందు, కనికర మరయక = దయలేక యనియుఁ జెప్పవచ్చును. ఏను+కనికరమను దిక్కున సంధికి, క. 'వాంతము లైన పదంబుల, పాంతం బైనున్న శబ్దముల కచటతపల్, దొంతిగజడదబ లగును, యంతనకారంబునున్న యభినవదండీ'

అనెడులక్షణములవల్లనకారపుఁబొల్లుబిందువై కకారముగ కారమైనతర్వాత, క. 'కుఱుచలతుది వొల్లులకును బిఱుఁద న్నిలుకొన్నయట్టిబిందువు లెల్ల, న్నెరయఁగ నూఁదుచుఁ దేలుచు, నొఱపై యిరుదెఱఁగునెల్లుచుండుం గృతుల'నని యాంధ్రభాషాభూషణమువలన నేమఁ గని కర మనియు నేమం గనికరమనియుఁ జెప్ప వచ్చును, కానమె కాలని = అడవిమృగములని. యమగతితోఁ = యమప్రేరణతోఁ గూడిన, నావేఁట, ముని = మునులయొక్క, యుగము = ద్వయమును, అనఁగా మునిదంపతులను, యుగం యుగ్మేకృతాదిషు" అని అ త్రుంగించెను.

వ. అని చింతించుచుండ. 26

చ. ఘనశర వేదనల్ బలియఁగా వనకుంభిని వ్రాలియున్న య
మ్మునియుగళంబు ద్రొట్రుపడ ముంచితి నాతలిదండ్రులన్ మహా
ఘనదినిఁ గేమన న్నెఱయఁగా వని కన్నులవారి వృష్టులం
దనరఁ జెంది ప్రేమర్పువను ధాత్రికుఁ డాయన నమ్రవక్త్రుఁడై.

రా. వనకుంభిని = జలకలశియందు, కుంభిశబ్దమునకు 'ఉదస్యకుంభీరశ్శాతకుంభజాః" అని నైషధము పదునాలుగవసర్గమునఁ బ్రయోగమున్నది గనుక, వ్రాలియున్న యమ్మునియు, గళంబు=కంఠము, ద్రొట్రుపడన్, దశరథునితో ననుమాట, నాతలిదండ్రులను, మహాఘనదినిన్ =అధికదుఃఖ మనెడు నది యందు,ముంచితి = ముంచితివి. తెనుఁగునఁ బ్రథమమధ్యమోత్తమపురుషములకు నాంధ్రభాషాభూషణమందు, క. 'ఒరులకు నెనయును నిరియును, దిరికిఁ దికారంబు తిరియుఁ దెల్లముదనకుం, బరువడిఁ దినియును దిమియును, బొరయు నుభయవచనములకు భూతక్రియలన్." లక్ష్యము. క. పలికెను బలికిరనంగాఁ బలికితి పలికితి రనంగఁ బలికితి నర్థిం, బలికితి మనఁగా నన్నియుఁ, నలవడఁగా వరుసతో నుదాహరణంబు'లని యేకవచనబహువచనములు చెప్పఁ బడినవి. ఇఁకను. ఏను-నేను. మనన్ = నిర్వహింపను, అని శోకవాక్యము.

నెఱయన్ = మిక్కిలి, కానని కన్నులవారిని = అంధులను, వృద్ధులను, తలిదండ్రులకువిశేషణములు, నను = నన్ను, తదంఘ్రి చేర్పు = వారి పాదములయొద్దం జేర్చుము, ధార్మికుఁడా = ఓయి విలుకాఁడా, ఇది వ్యంగ్యోక్తిచేత సంబోధనము. అనన్ = ఇటనఁగా, సమ్రువక్తుఁడై, విని యని ముందరి కన్వయము, ధర్మశబ్దము ధనుర్వాచకమైనందున "ధర్మః పుణ్యేయమేన్యాయే స్వభావాచారయోః క్రతౌ, ఉపమాయామహింసాయాం చాపేచోపనిషద్యపి" అని. వి.

భా. ఘనశరములవలన నైనవేదనలు బలియఁగా, వనకుంభినిన్ = వనభూమియందు, "గౌరిలాకుంభినిక్షమా" అని అ. మునియుఁగళంబుతొట్రుపడఁగా, పాండురాజునకొనుమాట, అతలిదండ్రులను, మహాఘ = అధికదుఃఖమనెడి, నదిన్ = వైతరణియందు, "అంహోదుఃఖవ్యసనేష్వఘమ్" అని అ. ముంచితిని, ఇఁకేమనన్ = ఇంకననఁ బోవునది యెట్టిగనుక, అని, కన్నులవారి = కన్నీరు, వృద్ధులు దనరన్ = పరంపరలౌచు నుండఁగా, తదంఘ్రి చేర్పునన్ = వారి పాదములయొద్ద, ధార్మికుఁడు = ధర్మాత్ముఁడైన "ధర్మేణ జయతీతి ధార్మిక" అని 'తేన దీవ్యతి జయతి జితమ్' అనుసూత్రమున ఠక్ప్రత్యయాంతము. ఆయన = పాండురాజు, అప్పన చేసెనని ముందరిపద్యమునఁ గ్రియ.

క. విని యతనిం దనపై నిడు
కొని యేఁగి నియమికిఁ దగని ఘోరార్తి యొన
ర్చినవాఁడ మీకు దండ్యుఁడ
నని తనుఁ దెలుపుచును వారి కప్పన సేసెన్. 28

రా. విని. అతనిన్ = మునిపుత్త్రుని, తనపైనిడుకొని, ఏఁగి = వృద్ధులయొద్దకుఁ బోయి, వారితోడ దశరథుఁ డనెడుమాట, నియమికిన్ = మునీశ్వరునికి, తగని, ఆర్తి = పీడను, ఒనర్చినవాఁడను, మీకుదండ్యుఁడ నని తెలుపుచును, వారికిన్ = మునిదంపతులకు, అతని నప్పనచేసె నని యన్వయము.

భా. వినియతనిందన = మిక్కిలి నియతమైన యపకీర్తినే, పైనిడుకొని, పాండురాజు మునితో ననుమాట, ఏఁగ = నేను, కినియమికిఁ = కోపింపమికి, మీరు క్షమించుట కనుట, తగని, కడమసమము. తనుఁ = తన్ను, అప్పన చేసెను.

తే. చేసి మనుజేశ్వరుండు తచ్ఛాసనమున
నాత్మశరసముత్పాటన మాచరించె
దానఁబట్టి ప్రాణంబు లెంతయుఁ జలింప
నసుతతోగ్ర్రాత్తి కోర్వక యతివరుండు. 29

రా. దానఁ = దశరథుఁడు బాణముఁదీయుటవల్ల, పట్టి = కుమారుని యొక్క, ప్రాణంబులు చలింపఁ = పోఁగా, అసుతతా = అపుత్త్రకత్వము చేతనైన, కడమ సమానార్థము.

భా. దానఁబట్టి = పాండురాజు తాను బాణముఁ దీయుటఁబట్టి, ప్రాణంబులు, చలింపఁ = తొట్రుపడఁగా, అసు = ప్రాణములయొక్క, తత = విస్తృతమైన, ఉగ్రార్తికి నోర్వక యతివరుండు, ముందర ననెడుమాట.

ఆ. కాంతతోడఁ గూడఁ గాన నిట్టటు చన
లేనియీయవస్థ పూనియున్న
మా కుమారుప్రాపు పోకార్చె నేఁడు నీ
దైనప్రౌఢిమహిమ భానుకులుఁడ. 30

రా. కాంతతోడఁగూడఁగానను, ఋషిదంపతులు అంధులు గనుక, ఇట్టటు చన, లేనియీయవస్థఁ = వార్ధకమును, పూనియున్న మా = మాయొక్క, కుమారుప్రాపును, నీదైనప్రౌఢిమహిమ పోకార్చును, భానుకులుఁడ, సంబుద్ధి.

భా. కానఁ = అడవియందు, కాంతతోడఁగూడ, ఈయవస్థ = రతిని, పూనియున్నమాకు, మారుప్రాపు = మన్మథానందమును, నీదైనప్రౌఢిమపోకార్చును, హిమభామకులుఁడ = చంద్రవంశపురాజా! "భానూరశ్మి దివాకరౌ" అని అ. ఇది వ్యాజనిందాలంకారము.

ఆ. ఎందు వేఁటరారె యితరు లేమనసుతోఁ
దారసంగసుఖముఁ దప్పఁ ద్రోచి
తకట పాండురాజ యశ మెన్నవై తతి
క్రూరదశరథేశ కులము రోయ. 31

రా. ఏమనక్ = అంతనేమున్నది, సుత=కుమారునివల్లనైన, ఉదారమైన సంగసుఖమును దప్పఁద్రోచితివి, పాండుర=శుభ్రమైన, అజునియొక్క యశముు, అతిక్రూర, దశరథేశ, సంబుద్ధులు, ఎన్నవైతివి, అజుంకీర్తికిఁ గొదవ తెచ్చితి వనుట.

భా. ఏమనసుతోఁ, దార=భార్యయొక్క,సంగసుఖముఁ దప్పఁద్రోచితివి, క్రూరదశక్ = క్రౌర్యముచేత, రథేశ = అతిరథులైన, రాజులయొక్క, కులము, రోయక్ = రోయునట్టుగా, యశముు, ఓరాజా! ఎన్నవైతివి.

వ. అని యమ్మునీశ్వరుండు. 32

తే. నిజశరీర మెట్లట్ల యానృపుని మేను
నాత్మజాయాసమాగతం బైనయపుడ
ప్రాణములు వాయునట్లుగాఁ బరమశోక
వశత శపియించి మృతి వొందె వనితతోడ. 33

రా. ఆత్మజ=కుమారునియొక్క, ఆయాసము=సంకటము, ఆగతంబైన.

భా. ఆత్మజాయా = నిజభార్యలతోఁగూడ, సమాగతంబైనయపుడ = సంయోగమైన యపుడే, సమాగతశబ్దము భావార్థమందుఁ గ్తప్రత్యయాంతము. కడమ యేకార్థము

మ. యతి యెంతేఁ దనయార్తిఁ జేడ్వడినవాఁ
డై యాత్మజాయాసమా

గత మైనప్పుడ మేనుఁ బాయు మని య
ల్కన్నన్ను శాపించె సం
తతి లేకుండెడిచోఁ దదాశ మిగులం
దాఁ బోవు టెట్లేనియున్
ధృతిమై నోర్వఁగ వచ్చు నామదికిఁ జిం
తింపంగ నం చెన్నుచున్. 34

రా. తనయునియొక్క, ఆర్తి, ఆత్మజ=పుత్త్రునియొక్క, ఆయాసము = శోకము, తదాశ = సంతానాపేక్ష, మిగులన్ = పూర్ణమైనను, తాఁబోవుట, ఎట్లేనియున్ = ఎట్లైనను, నామదికిఁ జింతింప నోర్వవచ్చును. కడమ సులభము.

భా. యతి = ముని, ఎంతేన్ = అధికమైన, తనయార్తిన్ = తన దెసకు, చేద్వడినవాఁడై = [illegible]నై, ఆత్మజాయాసమాగతమైనప్పుడు = ఆత్మభార్యాసంయోగమైన యపుడే - [illegible]ని పూర్వోక్తానువాదము. మేను బాయు మని, శాపించెన్ = శపించెను. సంతతి లేకుండెడిచో, తదాశన్ = ఆసంయోగాపేక్షవల్లనే, తాఁబోవుట, మిగులన్ = మిక్కిలియును, మదికిన్ = మనస్సునకు, ధృతిమైన్ = ఎంతధైర్యము గలిగిన నయుట. ఓర్వఁగవచ్చునా? తాళరాదని కాకుధ్వని అంచున్, జనపతి యని మీఁదటిపద్యములోఁ గర్త. ఎన్నుచును.

క. జనపతి దానతివ్యథ
మనస్కుఁ డై యిట్టి దయ్యె మత్సుచరితవా
సన యిఁక నేమని నిజపురి
కిని జనియెద ననుచు నాత్మ కిల్బిషశంకన్. 35

రా. జనపతి = దశరథుఁడు, తాను, అనతివ్యథమనస్కుఁడై = అధిక వ్యథలేని మనస్సుగలవాఁడై, శాపము పుత్త్రహేతువాయెఁగనుక, మత్ =

నాయొక్క, సుచరితవాసన = జన్మాంతరసుకృతసంస్కారము. "వాసనా భావనా సంస్కారోనుభావాద్యనుస్మృతిః" అని అ. ఇట్టివయ్యెన్, శాపమై ఫలించె ననుట ఇంక నేమి = ఇంకవిచారమునకు నిమిత్తమేమి, అని = ఈలాగున తలంచుకొని, నిజపురికిన్ = అయోధ్యకు, చని = పోయినవాఁడై, ఎదన్ = మనస్సునందు, నవుచు = చిగుర్చునట్టి, అభివృద్ధియగునది యనుట. అర్థాంతరము. ఇంక నేను, మని = కృతార్థుఁడనై, నిజపురికిన్ = అయోధ్యకు చనియెద ననుచు, ఆత్మ = తనయొక్క, కిల్బిషశంకన్ = పాపభీతిచేత, దానంబుచేసె నని ముందరి పద్యమున కన్వయము.

భా. జనపతి = పాండురాజు, దానన్ = ఆయెన్నికచేత, అతివ్యథ మనస్కుఁడై = అధికవ్యథ గలమనస్సు గలవాఁడై, ఇంక నేమని, నిజపురికిన్ = హస్తినగరమునకు, చనియెద ననుచున్. కడమ సమము.

క. గణనాతీతము లగుగో
గణములు వేదండఘోటకస్తోమములున్
మణులు ధనధాన్యములు బ్రా
హ్మణులకు దానంబు సేసె నాతఁడు మఱియున్. 36

రెంటికి సమము; సులభము. ఇంక నాల్గుపద్యములకుఁ గుళకము.

తే. తనకుఁ గలభూషణాదిసర్వస్వముఁ దాఁ
నగ్రజాయత్తముగఁ జేసి యంచితనయ
బలలసద్వర్తనలవనీపతిని జూడఁ
జాల నని వారితోఁ దయాశ్రయత మెఱయ. 37

తే. మనవియుక్తితెఱంగు మీ కనిన దడవి
నవయ నేటికి మనకరినగరమునకు
నరుగుఁ డని పెదవుదాసల్లు నచుఁగులాడ
వెరవదులు గనికరముతోఁ బెరసి కొలువ. 38

క. మానవతులారహితస
త్త్వానుగతిఁ గాంతిఁ దనరి యతినైపుణ్య
శ్రీ నెరయ నాత్మసామ్రా
జ్యానుభవము పూనె దయ జనావళి మెచ్చన్. 3౯

క. అనిభృతదాక్షిణ్యుం డై
తనయాలోకనవిదూరతకుఁ గుందినిజాం
గనలం గూడి యవని నా
ఘనుఁడు నడపెఁ బెంపు మీఱఁగా మునిచర్యల్. 40

ఈ నాల్గుపద్యములకు రాఘవార్థము: తనకుఁగల, అగ్రజాయత్తముగన్ = బ్రాహ్మణాధీనముగా 'ద్విజాత్యగ్రజన్మభూదేవ బాడబాః' అని అ. అంచిత = అర్హములైన, నయబలములచేత, లసత్ = ఒప్పుచున్న వర్తనలు, అని వారితమైన, ఉదయ = అభ్యుదయముయొక్క, ఆశ్రయతన్ = ఆశ్రయత్వముచేత, అవనీస్థలిని మెఱయ. గాను. ౧. మంత్రులవాక్యము మనవి = విన్నపము, యుక్తితెఱంగు = యుక్తిమార్గము, మనవి చెప్పికొనునేర్పనియుఁ జెప్పవచ్చును. మీఁకనినది, అరి = శత్రుండైన దశరథునియొక్క, నగరమునకున్ = పట్టణమునకు, అరుగుఁడని, పెపచుమునుపల్కుచు నయుఁగులును, ఆదన్ = చెప్పఁగా, వరవు = పొరుచెప్పనబుద్ధిని, కని, అరులు = శత్రువులు, కరముతోన్ = కష్టముతోఁగూడ, 'భాగధేయఃకరోబలిః,' అని అకొలువఁ గాను. ౨. మానవతులా = ఇతర పురుషసామ్యముతోడ, రహితమైన, సత్త్వ= బలముయొక్క, అనుగతిన్ = యోగముచేత, అతినైపుణ్య = అధికనిపుణత్వముయొక్క, శ్రీ = సమృద్ధి, నెరయ దయను జనావళి మెచ్చఁగా, ఆత్మ = తనయొక్క, సామ్రాజ్యానుభవమును, పూనెన్ = వహించెను. 3. అనిభృత = గూఢముగాని, దాక్షిణ్యుండై = దక్షిణనాయకత్వము గలవాఁడై, క. 'పెక్కండ్ర సతులయందును, జక్కని మొగమాట మొక్కచందముగాఁ బెం, పెక్కిన

దక్షిణసాయకుఁ, దక్కజమునఁ జెలియువలయు సార్కులు స్త్రీలిన్ అని కావ్యాలంకారచూడామణి. తనయ = కుమారులయొక్క, ఆలోకనవిదూర తకుఁ గుండు, నిజాంగనలన్ = కౌసల్యాకైకేయీసుమిత్రలను, కూడి, అవనిన్ = భూమియందు, అఘుఁడు = అలాగునఁ బ్రసిద్ధుఁడైన దశరథుఁడు కాముని చర్యల్ = మన్మథక్రీడలను, పెంపుమీఱ నడపెను. ౪.

అనాల్గుపద్యములకు భారతార్థము. భూషణాదిసద్వస్తుజాలమును, అగ్రజ = జ్యేష్ఠుఁడైన ధృతరాష్ట్రునకు, ఆయత్తముగన్ = అధీనమగునట్లుగా, "అధీనోనిఘ్న ఆయత్తః" అని అ. చేసి, అంచి = అంపి, సద్వర్తనలన్ = మంచినడకలు గలవారైన తన యబలలన్ = కుంతీమాద్రులను, వనీస్థలియందుఁ జూడఁ జాల నని, వారితోన్, దయాశ్రయత = కృపాయుతత్వము, మెఱయఁగా, అనుమాట ౧. మనవియుక్తితెఱంగు మీ కనినది = మీ కెఱింగినది అడవి నవయ నేటికి మన, కరినగరమునకున్ = హస్తినగరమునకు, అరుగుఁడు, ముదుసళ్లును = పెద్దలును, అనుఁగులు = ఆప్తులును. అడన్ = ఆపట్టణమునందు, వెరవరులును గనికరముతో, గొలువన్ = కొలుచునట్లుగా, అని పెపన్ = అంపెను. అరుగుఁడని క్రియాదటికన్వయము. ౨. మానవతులార సంబోధనము. హితమైన సత్త్వగుణముయొక్క, అనురతిన్ = అపృత్తిచేత, యతిని = తపస్వినై, పుణ్యములయొక్క, శ్రీ = సమృద్ధి, తొరయన్ = ప్రకాశించునట్లుగా - శ్రీశబ్దముమీఁద దెనుఁగునఁగూడ దీర్ఘమున్నందుకు, క. 'స్త్రీలింగశబ్దవితతికి, నోలిం దుది దీర్ఘముడుప నుండును దెనుఁగై, కోలదియె కాతురత, బ్దాలివిసర్జించి నిర్జితాసురకృష్ణా' యని కవిలోక చింతామణి. అత్మ బ్రహ్మమనెడి, సామ్రాజ్యముయొక్క, అనుభవమును బూనెదను, యజన = యజ్ఞములయొక్క, ఆవళిన్ = పఙ్క్తిని, మెచ్చెను. ౩. అని ఇట, ధృతదాక్షిణ్యుండై, తనయొక్క, ఆలోకనవిదూరతకున్ = చూడకుండుటకు, కుందుచున్న నిజాంగనలను, కూడియ=కూడుకొనియే, వనిని, అఘుఁడు = పాండురాజు, మునిచర్యలను బెంపు మీఱఁగా నడపెను. ౪.

చ. అకలుషయౌవనస్థదశ
యంతయుఁ దా నడపెన్ నృలోకపా
లకుఁడు శఠాంతరంగరిపు
లన్ నెఱయం బొలియింపుచున్ సమా
ధికరహితాత్మవర్తన స
తిస్థిరుఁడై ప్రణిధిప్రయుక్తిఁ బా
యక యెపుడుం బ్రధానపురు
షాంతరవర్తన నాకలింపుచున్. 41

రా. నృలోకపాలకుఁడు = దశరథుఁడు, శఠ = కఠోరములైన, 'నికృతస్త్వనృజుశ్శఠః' అని అ. క్రోధగుణగ్రస్తములైనవి యనుట అంతరంగములఁ గలశత్రువులను, క్రోధగుణములను మనుస్మృతియందు, 'పైశున్యం సాహసంద్రోహ మీర్ష్యాసూయార్థదూషణమ్, వాగ్దండనంచ పారుష్యం క్రోధజోఽపిగుణోఽష్టధా' అని అ. నెఱయం బొలియింపుచున్ = లెస్సగా నిగ్రహించుచు, 'అగ్నిశ్శేషం ఋణాచ్ఛేషం శత్రోశ్శేషం నశేషయేత్' త్తను నియతివలన, అర్థాంతరము. శఠ = నిగ్రహమునకురాని, అంతరంగ = హృదయమువల్లనైన రిపులను = వ్యసనరూపములయినశత్రువుల ననుట 'స్త్రీద్యూత మృగయాపానవాక్పారుష్యార్థదూషణమ్, వాగ్దండనంచ సప్తైతే వ్యసనాని విదుర్బుధాః'' అని గ్రంథాంతరము. 'మృగయాక్షౌదివాస్వాపః పరీవాదః స్త్రియోమదః, తౌర్యత్రికం వృథాట్యాచ కామజాదశధాగుణాః' అని కామందకము. నెఱయం బొలియింపుచున్ = పెంచకుండఁ జెఱుచుచును, 'ఆత్మానమేవ ప్రథమం వినయేనోపపాదయేత్, తతోఽమాత్యాం స్తతో భృత్యాం స్తతఃపుత్రాం స్తతః ప్రజాః' అని నీతిసారము. 'ఏనేయోహీంద్రియజయ స్తద్వ్యక్తశ్శాస్త్రమర్హతి' అని రామాయణము. సమాధిక = సములతోడను నధికులతోడను రహితుఁడైన, ప్రభుమంత్రోత్సాహశక్తులచేత నందఱిని లోఁబడఁజేసి సర్వాధికుఁడైన యనుట. ఆత్మ = తనయొక్క, వర్తనన్ =

రాజధర్మముచేత, 'వ్యాయామేసార్జనమర్థస్య రక్షాసంవర్ధనంతథా, సత్పాత్రప్రతిపత్తిశ్చ రాజవృత్తం చతుర్విధ' మ్మని కామందకము. అతిస్థిరుఁడై = ఊర్జితుఁడై, అర్థాంతరము సమాధిక రహిత = సాధారణమైన, ఆత్మ = శరీరము యొక్క, వర్తనన్ = స్థితిచేత, అతి స్థిరుఁడై = స్థైర్యగుణముగలవాఁడై, 'షణ్ణవత్యంగుళోత్సేధో యఃపుమాన్ సదివౌకసః, ఉరశ్చ మణిబంధశ్చ ముష్టిశ్చనృప తేఃస్థిరః' అనియు లక్షణశాస్త్రము. ప్రణిధి = గూఢచారుల యొక్క, 'ప్రణిధిః ప్రార్థనే చారే' అని అ యుక్తిన్ = అంపుటచేత, ప్రధానపురుష = పురోహితమంత్రిపుత్రజ్ఞాని దండనాయకులయొక్క, 'పురోహితామాత్య కుమారకుల్యసేనాప్రణేతార ఇతి ప్రధానాః' అని కామందకము అంతరవర్తనన్ = అంతరంగవృత్తాంతమును, ఆకలింపుచున్ = తెలిసికొనుచును. 'చరాన్ ప్రచారయేస్వర్గే ష్వాత్మనశ్చ పరస్యచ, పాషండాదీన విజ్ఞాతా నన్యోన్యమితరైరపి' అని నీతిసారము. అర్థాంతరము. ప్రణిధి = గూఢచారులయొక్క, ప్రయుక్తిన్ = వాక్యమును, పాయక = అతిక్రమింపక, ఎల్లుడును, ప్రధానపురుష = పెద్దమంత్రితోడ నగు. 'ప్రధానంస్యా న్మహామాత్యే ప్రకృతౌ పరమాత్మని' అని వి. అంతరవర్తనన్ = ఆప్తాలోచనను, ఆకలించుచున్ = చేయుచును, 'సదానుకూలేషు హి కుర్వతే రతిం నృపేష్వమాత్యేషుచ సర్వసంపదః' అని భారవి. అకలుష = దోషములేని, యావనస్థ = ప్రాయపువానియొక్క. గతి = వర్తనము, విహారముల ననుట ధర్మార్థకామములను బ్రాతర్మధ్యాహ్న సాయంకాలములయందు నాచరించుట ధర్మమే కనుక నకలుషపదము ప్రయోగించినాఁడు. ధర్మార్థకామాః కాలేషు త్రిషు యేన స్వనుష్ఠితాః' అని బ్రహ్మాండపురాణము అర్థాంతరము. యావనస్థ = జవ్వనమందుఁ గలిగియున్న, దశ = అవస్థను. బహువిధరతిప్రసంగము ననుట. 'దశావస్థానేకథా' అని వి. అంతరయున్ = లెస్సగా, నడపెను. జాతి స్వభావగుణదేశజధర్మచేష్టా భావేంగితేషు వికలాంరతితంత్రమార్గే, లతాంగి—

స్ఖలతి యావత్తుంగసానాం కిం నారికేళఫలమాప్య కపిః కరోతి" అని రతిరహస్యమందుఁ జెప్పియున్నది గనుక.

భా. నృలోకపాలకుఁడు = పాండురాజు, శత్రుముతైన, అంతరంగ రిపులన్ = కామక్రోధలోభమోహమదమాత్సర్యము లనెడు నరిషడ్వర్గమును, నెఱయం బొలియింపుచున్, సమాధి = ఏకాగ్రధ్యానమును, కర = చేయుచున్నవాఁడై, హిత = ఇంపైన, ఆత్మ = మనస్సుయొక్క, వర్తనన్ = వ్యాపారముచేత, 'సమాధిర్నియమేధ్యానే విపాకేచ సమర్థనే' అని వి. అతిస్థిరుఁడై = చాంచల్యము లేనివాఁడై, 'పూజాకోటిసమం స్తోత్రం స్తోత్రకోటిసమో జపః, జపకోటిసమం ధ్యానం ధ్యానకోటిసమోలయః' అని యోగశాస్త్రమందుఁ జెప్పఁబడినది గనుక, ప్రణిధి = ప్రార్థనారూపములైన దేవతాస్తోత్రములయొక్క, ప్రయుక్తిన్ = సమ్యగ్విచారమును, పాయక = శ్రవణమనన నిధిధ్యాసనములతర్వాత బ్రహ్మసాక్షాత్కార మని వేదాంతమతసిద్ధాంతము గనుక, ప్రధాన = ప్రకృతియొక్కయు, 'ప్రధానం ప్రకృతి స్త్రియామ్' అని అ. పురుష = పరమాత్మయొక్కయు, 'పురుషావాత్మమానవౌ' అని అ. అంతరవర్తినన్ = భిన్నమైన యునికిని, 'అంతర మవకాశావధిపరిధానాంతర్ధి భేదతాదర్థ్యే' అని అ. ఆకలించుచున్ = నిర్గుణబ్రహ్మోపాసన చేయుచును, అకలుషయా = పరిశుద్ధిమైన, వనస్థదశ = వానప్రస్థవృత్తిని, అంతయున్ = సాంగముగా, నడపెను

వ. ప్రవర్తిల్లువాఁ డెందు ననపత్యులకు గతి లే దని మహామునులవలన వినుచుండుం గావున సకొడుకఁతదీర్చుకొన లేమికిం జింతాక్రాంతుఁడై యొక్కనాఁ డమ్మహీకాంతుండు దనయగ్రభాగంబున. 42

రెంటికి సరి. సులభము.

చ. తనరునిజాన్వవాయగురుధర్మదవృత్తి నరుంధతీసువా
సినివరుసన్నుతుల్ బుధవిశిష్టసభం గనునట్టిసద్గుణై
కనిధినిజాగ్రదారహితకార్యభరాత్మతనుండఁ జూచి యి
ట్లనియెఁ దనూజహీనతకు నాత్మ గరంబు భరంబు నొందఁగన్.

రా. నిజాన్వవాయగురుర్ = తమకులగురువైనవాని, ధర్మదవృత్తిక్ = ధర్మోపదేశముఁజేయువర్తనగలవాని, సన్నుతులు గనునట్టిసద్గుణైకనిధిని, (అ)రుంధతీసువాసినియొక్క, వరుర్=పతియైనవసిష్ఠుని, జాగ్రత్ = ప్రకాశింపుచున్నదై, అరహిత = లెస్సగా విడువఁబడిన, కార్యభర = ఇతరకార్యభారముగల, ఆత్మతక్ = బుద్ధిగలవాఁడౌటచేత, జాగ్రత్పద మాత్మకు విశేషణము. కడమ సులభము.

భా. నిజాన్వవాయ = నిజవంశమునకు 'వంశోన్వవాయస్సంతానః' అని అ. గురుధర్మద = అధికధర్మము నిచ్చునట్టి, వృత్తిక్ = వర్తనగలదాని, (అ)రుంధతీసువాసినియొక్క, వరుసక్ = సామ్యమున, 'చిరంటీతుసువాసినీ' అని (అ). బుధవిశిష్టసభయందు నుతులను గనునట్టి, సద్గుణైకనిధిక్ = మంచిగుణములకు ముఖ్యాశ్రయమైనదాని, నిజాగ్రదారక్=తనసతిని, హిత = ఇంపైన కార్యభర = వ్రతాచరణాద్యుత్కృష్టప్రయోజనములుగల, ఆత్మతక్ = బుద్ధిగలదగుటచేత, ఉండఁగాఁజూచి, తనూజహీనతకుక్ = పుత్త్రులు లేమికి, ఆత్మ= తనబుద్ధి, భరంబునొందఁగక్ = కుందుచుండఁగా, ఇట్లనియెను, క్రిందటివచనములోని మహీకాంతుఁడు కర్త.

చ. పొదలితి రాజ్యభోగములఁ బూనితి దిగ్విజయోన్నతింగడుర్
వదలక దానధర్మముఖవర్తనలుం దగునట్లు సల్పితిం
దుది నవి యేమి చెప్ప నతిదుఃఖకరంబుగ నిట్లు పుత్త్రసం
పద కెడ నైతి నీదయసమగ్రత యాపరిపాటి యే మునన్.44

రా. నీదయయొక్క-సమగ్రత.

భా. నీదు, అయ = భాగ్యముయొక్క, కడమ యేకార్థము.

క. చెలువమరుధర్మమునఁ బు
త్రలలామముఁ బడయ లేమిఁ దాపసనాథా
కులహృద్వర్తన మగునా
కలుషపుజీవనముకంటెఁ గష్టము గలదే. 45

రా. చెలువమరు = ఒప్పిదమగు, తాపసనాథా-సంబుద్ధి, కులహృద్వర్తనమగు = వంశనాశకమైనవృత్తిగల.

భా. చెలువ - సంబుద్ధి, మరుధర్మమునన్ = రతిచేత, పుత్త్రలలామము=సుపుత్త్రుని, పడయలేమిచేతఁ దాపముతోడ, సనాథ = కూడినదై, ఆకులమునైన, హృద్వర్తనమగు=మనోవ్యాపారముగలదైన, కడమ సులభము.

సీ. కులవర్ధనుం డగుకొడుకుఁ గాననియట్టి
లాఘవాస్పదునియాలయము లయము
సిరులకుఁ దోడ వైనవరసుతుఁ బడయని
ఘనకలుషాత్ముజీవనము వనము
పితరులఋణము దీర్చెడుసూనుఁ జెందని
దౌర్భాగ్యశీలుగోత్రము త్రము
రహిఁ నిహాపరసుఖప్రదుఁ బుత్త్రు నెత్తని
వరపుణ్యహీనుభవమ్ము వమ్ము
తే. పలుపలుకు లేల నిఖిలము ఖిలము సూవె
యాత్మజులు లేనివారి కోయతివరమణి
తరమె యనపత్యవైకర్ణ్య మరయ నతని
యఖిలమును నిట్లు ముఖవర్ణహానిఁ జెంద. 46

టీ. ఓయలివరమణి = బ్రహ్మశ్రేష్ఠుఁడా, అనపత్యు = అపుత్త్రకుని యొక్క, వైవర్ణ్యమును, అరయఁదరమె = ఎంచఁదరమా, అతనియఖిలమును నిట్లు ముఖవర్ణహానిఁ జెందఁగ = అఖిలమునకు ముఖవర్ణహాని-యనఁగా నతనిసంబంధములైనయఖిలశబ్దములకును మొదలివర్ణముపోయి కడమ నిలుచుట, అఖిలమునకును నకారముపోయి ఖిలమనెడుపదము నిలుచునట్లు, ఆలయము జీవనము గోత్రము భవమ్మనుపదములు నాలుగింటికి నిదే నియమము.

భా. ఓయలివ రమణి సంబుద్ధులు.

శా. వేయుం జెప్పెడి దేమి మౌనివరసద్వృత్తంబుచే నేమిఁ
జేయంగారాదు పితౄణమోక్షము సుతశ్రీఁ దక్కఁ దత్ప్రాప్తికిన్
ధీయుక్తింగన నొందుత్రోవ గలదేనిన్ వేఁడెదన్ దేవర న్లెన్.
న్యాయంబొప్పఁ ఘటింపు నాకురుకులంబవ్యాహతిన్ వర్తిలన్

టీ. మౌనివర = సంబుద్ధి, దేవరను వేఁడెదను, న్యాయంబొప్పన్ = ధర్మమార్గమున, ఉరుకులంబు = ఘనమైనవంశము. "అవ్యాహతిన్వర్తిలన్ = చెదరకవర్తిలునట్లుగా, తత్ప్రాప్తికి నొందుత్రోవ, కలదేనిన్ = కలిగినట్లాయెనా, నాకు ఘటింపు మని యన్వయము. భారతార్థమందు దేవరన్న్యాయ మను దిక్కున, "అనచిచ" యనుసూత్రము వలన నకారమునకు ద్విత్వము వచ్చినది గనుక నీయర్థమందు దేవరన్ అని పైనకారంబు నిలువఁ జెప్పినాఁడు. స్వరభేదమైనను నక్షర మేకరీతి గనుక శ్లేషకుఁ జెప్పవచ్చును.

భా. మౌనివరసద్వృత్తంబుచే నేమిటన్ = ఏమునివర్తనచేతను, పితౄణ = పితృఋణముయొక్క, "ఋతిసవర్ణేఋవా" అనుసూత్రముచే వికల్పమున సవర్ణదీర్ఘము. మోక్షము = మోచనమును, సుతశ్రీఁదక్కన్ = పుత్త్రలాభము వినాగా, "శోభాసంపత్తిపద్మాసులక్ష్మీశ్శ్రీః" అని శాశ్వతనిఘంటు. చేయన్ రాదు, తత్ప్రాప్తికిన్ = అపుత్త్రలాభమునకు, ఒందుత్రోవగలదు, ఏన్ = నేను,

నిను వేఁడెదను, దేవరన్యాయంబొప్పన్ = దేవర న్యాయమువంటిన్యాయ మొప్పఁగా, నా = నాయొక్క, కురుకులంబు, అవ్యాహతి నవ్వర్తిలన్ = ఎడతెగకుండునట్టుగా, ఘటింపఁజేయుము.

క. అనవగతోనత యై పెం
పునఁ దనరుభవత్కృపావిభూతిఁ గనినయేఁ
దనయాపేక్షాదీనత
ననఘ యితరు నట్లు పొందు టర్హమె యకటా! 48

రా. అనవగత = తెలియఁబడని, ఊనత = అల్పత్వము గలది, భవత్ = నీయొక్క, కృపావిభూతిఁ గనినయేను, తనయాపేక్ష = పుత్త్రులయందలి యపేక్షచేతనైన, దీనతన్ = దైన్యమును, ఇతరునట్లు = వింతవానిలాగున, పొందుటర్హమె, కాకుస్వరము.

భా. అనన్ = ఇట్లనఁగా, నగతోన్ = నగపుత్రితోఁగూడ, నతయై = నమ్రయైనదై, కుంతియనుమాట, ఏను, తనయాపేక్షాదీనతచేత, ఇతరున్ = పరుని, అట్లు = నీవు చెప్పినప్రకారము, పొందుటర్హమె?

మ. ఎనయన్ లోకగురుప్రశస్తిఁ గనుసీయిల్లాలనై కాంతవ
ర్తనలంబస్వచు పూర్వ మానవతులన్ ధన్యస్థితిన్ మించి యొ
ప్పినస న్నర్హమె యి ట్లనందనులయాభీలార్తిపాల్పేఁత పా
వన మానీశ్వర యింతకంటె నయశోవాదంబు లే దెన్నఁగన్.

రా. లోకగురువనెడు ప్రశస్తిగలనీయొక్క, ఇల్లాలనై కాంతవర్తనలన్ = ఈలాలనయొక్క యత్యంతవర్తనలచేత, "తీవ్రైః కాంతనితాంతాని" అని అ. మానవతులన్ = మనుష్యసామ్యమును, మించి, ఇట్లు, అనందనులు = అపుత్త్రకులయొక్క, ఆభీలార్తి పాల్పేఁతయర్హమె, కాకుస్వరము, పావనమానీశ్వర సంబుద్ధులు, కడమ సమము. ఈలాలన యనుదిక్కున నిల్లాలన యనివచ్చినందు

నను, క. 'మొదమున నా ఈ డోలను, పదములతుద లూష్మ లుడుగఁ బైవర్ణ ముతో, నడుకు నెడం గవియును దుది, గుదియఁగ మఱి జడ్డవ్రాలగుం బై వాల్లు' లని యాంధ్రభాషాభూషణమందు, మ. 'ఎనయన్ లోకగురుప్రశస్తి గలనీయిల్లాలపై' యనుదిక్కున క. 'తెలుఁగున యా గలుగదు దొలి, యిల యావలె నుండువర్ణ మేకార మగు' ననులక్షణమువల్ల నేత్వమే గనుక నికార మునకు యతి చెల్లెను.

భా. లోకములయందు, గురుప్రశస్తిగల = అతిప్రసిద్ధిగలిగిన, నీ యొక్క యిల్లాలపై, కాంత=మనోహరమైన, 'కాంతం మనోహరంరుచ్య' మని అ. వర్తనలచేత, ఉర్విన్=భూమియందుఁగల, మానవతులన్ = స్త్రీలను, మించియొప్పిననను నిట్టన, ధర్మమె = న్యాయమా, ఈశ్వర-సుబుద్ధి, ఇంత కంటెన్ = పరపురుషసంగతికంటె, తనులయ = శరీరనాశనముచేతనైన, అభి లార్తి=కష్టమైనపీడకు, 'స్యాత్కష్టంకృచ్ఛ్రమాభీల" మని అ. పాల్పేత = ధీనముఁజేయుట. పావననాను, ఐతైనను, నయశోవాదంబు లేదు. "ఉపయశోద్యస్తికంమృత్యునా" మన్యాయమున జన్మహాని రాకుండును.

చ. అన సతిఁ జి ట్లనుం గలఁక నందఁగ నేటికిఁ దొల్లి యీక్రమం
బున ననపత్యు లౌనృపులు పుత్రులఁ గానరె యెందతేనిఁ బెం
పన సుతేష్టిఁ జేసి నిసు నే నియమించుచు నున్న వాఁడ నె
మ్మనమునఁ జింత ఒక్కి సుసమాహితవృత్తి నొనర్పుమవ్విధిన్.

రా. అనన్=దశరథుఁడిట్లనఁగా, అతఁడు=వసిష్ఠుఁడు, ఇట్లనును, సుతేష్టిఁ జేసి = పుత్రకామేష్టి నాచరించి.

భా. అనన్ = కుంతి యిట్లనఁగా, అతఁడు=పాండురాజు, ఇట్లనును. సుతేష్టిఁజేసి = పుత్రవాంఛచేత, "ఇష్టి ర్యాగేచ్ఛయోః" అని అ. కడమ సులభము.

క. అవినింద్యమతి వసుమతీ
ధవగుర్వాదేశమునను దా నెద్దానిన్
సవరించిన నది యిష్టము
నవిలంబత నొసఁగు సందియము వల దెందున్. 51

రా. అవినింద్యమతి-వసుమతీధవ-సంబుద్ధులు. గురువుయొక్క యాదేశమున, కడను యేకార్థము.

భా. అతివ-సుమతీ-సంబుద్ధులు ధవ=భర్తయొక్క, గుర్వాదేశమునన్ = ఘనమైన యాజ్ఞచేత, తా నెద్దాని సవరించినను నది, అవినింద్యము=దూష్యము గానిది, ఇష్టమున్ = అభీష్టమును, ఒసఁగును.

వ. అదియు. 52

సీ. అలఘుపావనగుణోజ్జ్వలదృశ్యశృంగాక
చితమై సుపుత్త్రసంసిద్ధిఁ జేయుఁ
గావునఁ దత్కన్యకలనకు వరియింప
వలయునాతనిఁ దెచ్చువైపుఁ జూడు
మనుచుఁ బూర్వమున నేఁ గనిసుమంత్రోప
దేశ మొక్కటి యిప్డు దీని కొనరి
యున్నది మీతలం పొకటి పొల్లగునె పు
త్త్రేష్టికి వేల్పుల నే నిచటికి
తే. దానఁ దెత్తు నోయనఘ నా తండ్రి యాజ్ఞ
యతిశయమున సాహాదీశ్వరాంశ మవు త
పస్వివరునినుమాధవుబలె భజించి
కంటి నీమంత్రశక్తి నీగరిమ మెఱయ. 53

రా. అదియున్ = ఆయజ్ఞమును, అలఘు = అధికములైన, పావనములైన గణములచేత, ఉజ్జ్వలత్ = ప్రకాశించుచున్న, ఋశ్యశృంగమునిచే

ఆరచితమై = చేయఁబడినదై, సుపుత్త్రసంసిద్ధిఁ జేయుఁగావునన్, తత్ = ఆ యజ్ఞముయొక్క, కర్మకలనకున్ = ప్రయోగవిధికి, వరియింపవలయు నాతనిన్ = వరియింపవలసిన ఋశ్యశృంగుని, తెచ్చు, వైపు = ఉపాయమును, చూడుము, అనుడున్ = వసిష్ఠుఁడిట్లన్నంత, దశరథుఁ డనుమాట, సుమంత్ర = సుమంత్రుఁ డనుమంత్రియొక్క, "ధృష్టి ర్జయంతో విజయస్సిద్ధార్థో హ్యర్థసాధకః, అశోకో మంత్రపాలశ్చ సుమంత్రశ్చాష్టమంత్రిణః" అని రామాయణమందు. ఉపదేశము = చెప్పినవాక్యము, దీనికిన్ = మీవాక్యమునకు, ఒనరియున్నది. "ఋశ్యశృంగం ద్విజశ్రేష్ఠం వరయిష్యతి ధర్మవిత్, యజ్ఞార్థం ప్రసవార్థం చ స్వర్గార్థం చ నరేశ్వరః" ఇటను సనత్కుమారవాక్యము సుమంత్రునివల్ల దశరథుఁడు విన్నాఁ డని రామాయణమునందుఁ జెప్పియున్నది గనుక, దానన్ = మీతలఁపున, ఇచటికి వేల్పులనేని, ఆజ్ఞ = నీయాజ్ఞయొక్క, అతిశయమునఁ దెత్తును. ఓయనఘ-నా తండ్రి - సంబుద్ధులు. నిను, మాధవుబలెన్ = విష్ణువువలె, భజించి, నీమంత్రశక్తిచేత, ఈగరిమ = ఈ పూజ్యత్వమును, మెఱయఁ గంటిని.

భా. అదియున్ = నేఁ జెప్పినప్రకారమును, అలఘుపావనగుణముల చేత, ఉజ్జ్వల = ప్రకాశించుదానా, సంబుద్ధి. దృశ్య = కంటికి కింపైన, శృంగారముచేత, చితమై = చేయఁబడ్డదై, సుపుత్త్రులయొక్క సంసిద్ధిని జేయుఁగావున, తత్కర్మకలనకున్ = ఆదేవరన్యాయవిధికి, వరియింపవలయు నాతనిన్ = వరియింపవలసినవాని, తెచ్చువైపుఁ జూడుము, అనుడున్ = పాండురాజిట్లు లనఁగా, కుంతి యనుమాట. పూర్వమున నేను, కనిన = తెలిసిన, సుమంత్రోపదేశము = మంచిమంత్ర ముపదేశ మాట. ఇపుడు, దీనికిన్ = మీవాక్యమునకు, ఒనరియున్నది. పుత్త్రేష్టికి, వేల్పులన్ = దేవతలను, దానన్ = ఆమంత్రమున, ఇచటికిఁ దెత్తును. ఓయనఘ - సంబుద్ధి. నాతండ్రి = కుంతిభోజునియొక్క, ఆజ్ఞయతిశయమునన్, సాక్షాదీశ్వరాంశ మవు = సాక్షా

ద్రుద్రాంశమైన, తపస్వివరునిన్ = దుర్వాసుని, ఉమాధవుబలెభజించి యీ మంత్రశక్తిని గంటిని. ఈగరిమ = ఇట్లు దేవతలఁ దెచ్చెదుమహిమ, మెఱయన్ = వెలయఁగా, కంటి నని క్రిందటి కన్వయము.

వ. కావున. 54

క. అవితథసంకల్పధరా
దివిజులలో నెట్టివారిఁ దెచ్చి వరింతున్
వివరింపవలయుఁ బుత్త్రే
ష్టివిధికి రప్పింతు మీరు చెప్పినయతనిన్. 55

రా అవితథసంకల్ప - సంబుద్ధి. ధరాదివిజులలోన్ = బ్రాహ్మణుల లోను. ఎట్టివారిఁదెచ్చి. వరింతున్ = యాగార్థము నియమింతును. వివరింప వలయు, మీరుచెప్పినయతనిన్=ఋశ్యశృంగుని, పుత్త్రేష్టివిధికిన్, రప్పింతున్ = రప్పించెదను.

భా. అవితథసంకల్పధరా = సఫలమైనమనోరథమును వహించిన వాఁడా. సంబుద్ధి, దివిజులలోన్ = దేవతలలోపల. పుత్త్రేష్టివిధికిన్ - పుత్త్రేచ్ఛా సిద్ధికి, మీరు చెప్పినయతని రప్పింతును.

చ. అనయముఁ దత్త్వబోధమున నంచితధర్మనిరూఢియందు స
త్యనియతిఁ బెద్దయంద్రు విబుధావళిలోపల నమ్మహాత్ముఁ బా
వనగుణశాంతతో రుచిరవర్ణ్యనిసర్గమనః ప్రసాదుఁ డై
తనరెడువాని మంత్రవిధిదక్షమతిన్ భజియించి తేఁదగున్.

రా అనయమున్ = ఎల్లప్పుడును, అమ్మహాత్మున్ = ఋశ్యశృంగుని, విబుధావళి లోపలన్ = విద్వత్సమూహములోపల, పెద్దయంద్రు, మంత్రవిధుల యందు దక్షమతియైనవాని, రుచిర = మనోహరమునై, వర్ణ్య = వర్ణింపఁ దగిన, నిసర్గ = స్వభావము చేతనైన, 'స్వరూపంచ స్వభావశ్చనిసర్గశ్చ'

అని "వి. మనఃప్రసాదుఁడై = మనఃప్రసన్నత గలవాఁడై, "ప్రసాదస్తు ప్రసన్నతా" అని అ. తనరెడువానిన్ = ఋశ్యశృంగుని, భజియించి = మనసు రాఁగొలిచి, శాంతతోన్ = శాంతాదేవితోఁగూడ, తేఁదగున్ = తోడ్తె వచ్చును.

భా. అనన్ = కుంతి యిట్లనఁగా, పాండురాజనుమాట, విబుధావళి లోపలన్ = దేవసంఘములోను, 'విబుధః పండితే దేవే' అని వి. యమున్ = యముని, మంత్రవిధి = మంత్రానుష్ఠానమందు, దక్ష = సమర్థమైన, మతిన్ = బుద్ధిచేత, భజియించి తేఁదగును.

క. అని నృపుఁడు భార్యతో నా
యనఁ దడయక తెచ్చి యాగమాచారముతోఁ
దనకుఁ దనూభవలాభం
బొనరం జేయుటకుఁ గడుఁ బ్రియోక్తులు వలికెన్. 57

రా. నృపుఁడు = దశరథుఁడు, భార్యతోన్ = శాంతతోఁగూడ, ఆయనన్ = ఋశ్యశృంగుని, తడయక = శీఘ్రమె, తెచ్చి, తనకుఁ దనూభవలాభంబు, ఒనరన్ = కలుగునట్టుగా, ఆచారముతో యాగముఁ జేయుటకుఁ బ్రియోక్తులు వలికెను.

భా. అని = ఇట్లని, నృపుఁడు, ఆయనన్ = యముని, తడయక తెచ్చి, ఆగమాచారముతోన్ = దేవరన్యాయశాస్త్రవిధితోడ, తనకుఁ దనూభవలాభం బొనరం జేయుటకు, భార్యతోన్ = కుంతితోడ, కడుఁ బ్రియోక్తులు పలికెను.

వ. ఇట్లు నియమించి. 58

తే. ప్రతిపదంబును నిజపురోహితమతాను
శీలనమున సదీక్షావిశేషుఁ డగుచు
ననఘమతులైన మునులతో నాత్మయోగ
మొకటి కొదలేకయుండఁ జేయుచును వేడ్క. 59

రా. ప్రతిపదంబును = అన్నిప్రయోజనములయందును, "పదం వ్యవసితత్రాణ స్థానలక్ష్మాంఘ్రివస్తుషు" అని ౘ. నిజపురోహిత = వసిష్ఠునకు, మత = సమ్మతమైన, అనుశీలనమునన్ = అనువర్తనమున, సదీక్షావిశేషుఁడు = దీక్షావిశేషముతోఁ గూడినవాఁడు, అగుచు నాత్మయాగముఁ జేయుంచు, ధరణిపుఁ డుండె నని ముందటిపద్యమున కన్వయము.

భా. ప్రతిపదంబును=పల్మాఱును. నిజ=స్వకీయమైన, పురః=ఆముష్మికము కొఱకు, హితమైన, మత = యోగముయొక్క, పురా=ఆదియందు, రోహిత మైన, మత = యోగమందలి సంకల్పముయొక్క యనియుఁ జెప్పవచ్చును. అనుశీలనమునన్ = పరిచయముచేత, సత్ = లెస్సైన, ఈక్షావిశేషుఁ డగుచున్ = జ్ఞానము గలవాఁడై, మునులతోఁగూడ, ఆత్మయోగము = బ్రహ్మోపాసిని, "ఆత్మా దేహమనో బ్రహ్మస్వభావధృతిబుద్ధిషు" అని. వి. చేయుచును

చ. ధరణిపుఁ డుండె నంత బహుధా మునిసన్మనుహూయమానుఁ
పరమసమృద్ధిఁ బర్వెడువిభావసునందనురూపకాంతిని [డై
ర్భరుఁ గొదవెల్లదూరముగఁ బాయసభాజనగౌరవానన [ధిన్.
త్కరు ఘను నొక్కనిం బ్రమదగౌరవ మొప్పఁగఁ గాంచి సన్ని

రా ధరణిపుఁ డుండెను, బహుధా = బహుప్రకారములైన, మునుల యొక్క, సన్మను = శ్రేష్ఠమంత్రములచేత, హూయమానుఁడై = వేల్వఁ బడుచున్నవాఁడై, పరమ సమృద్ధిఁ బర్వెడు = లెస్సగాఁ బ్రజ్వలించుచున్న, విభావసునందున్ = అగ్నియందు, "సూర్యవహ్నీ విభావసూ" అని ౘ. అనురూప = తగిన, కాంతిచేతన్, నిర్భరున్ = అధికుఁడైనవాని, కొదవెల్ల దూరముగన్ = కొదవలెల్లఁ దీఱఁగా, పాయస భాజన = పరమాన్న పాత్రముయొక్క, "భాజనం యోగ్య పాత్రయోః" అని వి. గౌరవభావము

చేత. ఆనమత్ = వంగుచున్న, కరయుగము గలవాని, ఒక్కనిన్ = ఒక దివ్యపురుషుని, కాంచి, అప్పు డాయార్యసభయుండె నని ముందరిపద్యమున కన్వయము.

భా. ధరణిపుడు = పాండురాజు, ఉండెన్ = ఈ పూర్వోక్త ప్రకారమున వర్తించు చుండెను. అంతన్, బహుధామునిన్ = అధిక తేజస్సు గలవాని, "గృహ దేహత్విట్ప్రభా వా ధామాని" ని అ. ఘన్మ ను = ఘనమైన మంత్రము చేత. హూయమానుడై = పిలువబడినవాడై. ఓర్వ. విభావసు నందనున్ = సూర్యపుత్రుడైనయమునిని, అంచిత విభూతిన్ = సౌందర్య తేజములచేత నధికుడైనవాని. కొలువు = కొలువులు, పాయన్ = పోవునట్టుగా, సభాజన గౌరవ = సన్మానాతిశయముచే. "ఆనందనసభాజనే" అని అ. ఆనమత్ = వ్యావర్తి యగుచున్న. కరున్ = హస్తము గలవాని, ఫలితార్థము ప్రేమాతిశయముచేత హస్తాభినయపూర్వకముగాం జేరం బిలుచుచున్నవాని ననుట, ఒక్కనిన్ = ఒంటిగా వచ్చినవాని. ఇవి యమునికి విశేషణములు. సన్నిధిన్ = సమీపమున, "సన్నిధి స్సన్నిధానేచ భవే దింద్రియగోచరే" యని వి. ప్రమద గౌరవము = సంతోషాధిక్యము, ఒప్పంగా, కాంచి = చూచి, అప్పు డాయార్య యుండె నని ముందటిపద్యమున కన్వయము.

తే. అప్పు డాయార్యసభ యాతతాద్భుత ప్ర
మోదమందాక్షవృత్తిం గేల్మోగిచి యుండె
నంత రావమ్ము మనుజపయజ్ఞఫలము
నోసంగెదం గొను మని విభావసూద్భవుండు. 61

రా. ఆయార్యసభ, ఆతత = విస్తృతమైన, అద్భుత = ఆశ్చర్యము చేతను, ప్రమోద = సంతోషము చేతను, మంద = స్తిమితమైన, అక్షవృత్తిన్ = ఇంద్రియవ్యాపారము చేత, "అక్షో రథస్యావయవే పాచి కేప్యక్షమింద్రియ" మని వి. కేల్మోగిచియుండెను, అంతన్, విభావసూద్భవుండు = ప్రాజాపత్య

పురుషుఁడు, మనుజప = నృపా, సంబుద్ధి. యజ్ఞ = పుత్రకామేష్టియొక్క, ఫలమును గొను మని యిచ్చె నని ముందరి పద్యమునందుఁ గ్రియ.

భా. అప్పుడు, ఆర్యా = కుంతి, సభయాతతాద్భుతప్రమోద మందాక్షవృత్తిన్ = భయాశ్చర్యసంతోషలజ్జా చేష్టలతో సహితురాలై, కేల్మోగిచియుండెను, దేవతాకర్షణ మపచారమని భయమును మంత్రమాహాత్మ్యమువలన నాశ్చర్యమును సుపుత్త్రలాభమయ్యెడినని సంతోషమును బరపురుషుఁడు గదా యని సిగ్గును గలదై యుండెనని భావము. "మందాక్షంహ్రీ స్త్రపా వ్రీడా" అని అ. అంతన్, విభావసూద్భవుండు = సూర్యపుత్త్రుఁడు, యముఁడు, మనుజప = మంత్రజపమనెడు, యజ్ఞముయొక్క, ఫలమును = సంతానప్రాప్తి ననుట, కడమ సమము.

మ. నిరతిం బార్థివగేహినీజనులకున్ సేవింప నిమ్మిందువం
శరమాస్ఫూర్తికిఁ బట్టుఁగొమ్మ సకలక్ష్మాభారధుర్యం బనన్
స్థిరమై మించుతనూజలాభ మొసఁగున్ నీకంచు నిచ్చెం గృపన్
వరముం బాయసమస్తకల్మషము దివ్యశ్రేష్ఠుఁ డత్యాదృతిన్.

రా. పార్థివ = సంబుద్ధి. గేహినీజనులకున్ = భార్యలకు, సేవింపన్ = భుజియింప, ఇమ్ము, ఇందున్ = పాయసమందు, దివ్యశ్రేష్ఠుఁడు = ప్రాజాపత్య పురుషుఁడు, వరమును = శ్రేష్ఠమునై, అస్తకల్మషము = నిష్కళంకమైన, పాయసమును నత్యాదృతిచేత నిచ్చెను, కడమ సరి.

భా. పార్థివగేహినీ = రాజపత్నీ, సంబుద్ధి. జనులకు సేవింపన్, ఇమ్ము = స్థానమైనది, ఇందువంశ = చంద్రవంశముయొక్క, రమాస్ఫూర్తికి, పట్టుఁగొమ్మ = అవలంబము, అనన్మించు తనూజలాభము నీకొదవునందు, దివ్యశ్రేష్ఠుఁడు = యముఁడు, సమస్తమైన, కల్మషము = విచారము, పాయన్, వరమునిచ్చెను.

సీ. అట్లిచ్చి యతఁడు దా నంతర్హితుం డయ్యె
నది యెల్ల విని గాఢహర్షుఁ డగుచు
జనవరుండు నిజాగ్రసతికి సౌభాగ్యంపు
నడకల కేకయనందనకుఁ గ
రంబు గౌరవమహిమం బంచితానంత
భావంబునం బర్వఁ బరమనియతి
మనుసుమిత్రకులసన్మానవతికి భవ్య
దౌహృదోదయనిమిత్తంబు లైన
ఆ. యాసగములలోన నరయరయవ్యగ్ర
బుద్ధిఁ గోర్కు లెల్లఁ బూరితముగ
నొసఁగఁ బనిచె నెంతయును దత్పరిగ్రహ
జనుల వారు నట్లు సలిపి రెలమి. 63

రా జనవరుండు=దశరథుఁడు, వినిగాఢ = అత్యంతనిబిడమైన, హర్షము గలవాఁడగుచు, అదియెల్లన్ = ఆ పాయసమంతయు, నిజాగ్రసతికిన్=కౌసల్యకును, కేకయనందనకును బంచి, అంతన్ = ఆతరువాత, భావంబునంబర్వన్ = చిత్తమునఁ బర్వఁగా, లసన్మానవతికిన్, పరమనియతిన్=ఉత్కృష్టభాగముచేత, మను=మనుచున్న, సుమిత్రకు, భవ్యదౌహృదోదయనిమిత్తంబులైన = మనోహర గర్భప్రాప్తిహేతువులైన, ఆసగములలోనన్ = ఆ రెండుభాగములలో, అర యర=కొంతకొంత, తత్పరిగ్రహజనులన్ = భార్యలైనకౌసల్యాకైకేయులను, "పరిగ్రహః పరిజనే పత్న్యాం స్వీకారమూలయోః" అని వి. ఒసఁగఁ బనిచెన్=ఇయ్యఁగట్టడచేసెను, వారును, ఎలమిన్=ప్రేమచేత, అట్లు సలిపిరి = ఇచ్చి రనుట

భా. జనవరుఁడు=పాండురాజు, అదియెల్లవిని = ఆవరప్రకారమంతయుం విని, సౌభాగ్యంపునడకలకు, ఏక యనన్=ముఖ్య యనఁగా, "ఏకేముఖ్యాన్య

కేవలాః" అని అ. తనకున్ = కుంతి కనుట, కరంబు = మిక్కిలియు, గౌరవ మహిమంబు=ప్రభావాతిశయము, అంచిత పూజితమైన, అనంతభావంబునన్ = బాహుళ్యముచేత, పర్వన్ = ఒప్పుచునుండఁగా, పరమనియతిన్ = మంచి నియమమున, "నియతిర్నియమే దైవే" అని వి. మనుచున్న, సుమిత్రకులసన్మానవతికిన్ = బంధుసమూహమందు బహుమానముకలదానికి, నిజాగ్రసతికిన్ = కుంతికి నని క్రిందటికన్వయము. దౌహృదోదయమునను, నిమిత్తంబులైన = చిహ్నములైన, "నిమిత్తంవ్యంజనంపద" మని అ. ఆసగములన్ = ఆశాపరంపరలను, లోనవరయన్ = లోలోపలనే తెలియునట్లుగా, రయ = వేగముచేత, వ్యగ్ర = సంభ్రమపడుచున్న, బుద్ధిచేత, కోర్కులెల్ల నొసఁగను, తత్పరిగ్రహజనులన్ = ఆకుంతి పరిచారికలను, పనిచెను. వారును = ఆపరిచారికలును, అట్లు సలిపిరి.

క. భరియించె నపుడు విబుధో
త్కరసంప్రార్థన మొనర్చు కడఁక దలిర్పన్
హరిమధ్యమభువనముఁ బ్రో
చురతిం దద్గర్భభావశోభనలీలన్. 64

రా. విబుధోత్కర = దేవసంఘముయొక్క, హరి = విష్ణువు, మధ్యమభువనమున్ = భూలోకమును, ప్రోచు, రతిన్ = ఆసక్తిచేత, తత్ = ఆ కౌసల్యా కైకేయీ సుమిత్రలయొక్క, గర్భభావ=గర్భత్వమనెడి, "గర్భోభ్రూణఇమౌ" అని అ. శోభనలీలను భరియించెను.

భా. అపుడు, హరిమధ్యమ=సింహమధ్య, కుంతి, తద్గర్భ = ఆగర్భస్థునియొక్క, భావ = అభిప్రాయముయొక్క, శోభనలీలచేత, విబుధోత్కర = విద్వత్సమూహముయొక్క, సంప్రార్థనమును, ఒనర్చు, కడఁక = యత్నము, తలిర్పన్, భువనముఁ బ్రోచురతిని భరియించెను.

ఉ. దీనులఁ బ్రోవఁ గోరుదు రతిక్రమసత్కరుణన్ విభుండునుం
దానము ప్రోవఁ గోరు దురుదాహరణీయకథైకశీలునం
భోనిధిమధ్యభూభవముఁ బూనఁగఁ గోరు దురత్యయోన్నతి
న్మానవనాథకాంత లసమానగుణాద్భుతగర్భసంగతిన్. 65

రా. మానవనాథకాంతలు, అసమాన = అసాధారణములైన, గుణముల చేత నద్భుతమైన గర్భముయొక్క, సంగతిన్ = సాంగత్యముచేత, అతిక్రమ = అతిశయముచేత, సత్ = లెస్సైన, కరుణన్ = దయచేత, దీనులఁ బ్రోవఁ గోరుదురు. ఉదాహరణీయ = వర్ణింపఁదగిన, అత్యయ = అధికభాగ్యము యొక్క, "అయశ్శుభావహోవిధిః" అని అ. కడమ సులభము.

భా. మానవనాథకాంత. లసమానగుణ=సద్గుణముల చేత, "లసకాంతౌ" అను ధాతువుమీఁద శానచ్ రాదు, "లష్ కాంతౌ" మీఁదవచ్చును గనుక, అందు, "సహరితాలసమానవాంశుకః" అని మాఘకావ్యమందుఁ బ్రయోగము. దురతిక్రమ = నివారింప శక్యముగాని, సత్కరుణచేత, దీనులఁ బ్రోవఁగోరు, దురుదాహరణీయ = దృష్టాంతము చెప్పరాని, దురత్యయ = అతిక్రమింపరాని, ఈ యర్థమున నేకవచనక్రియలు.

క. విభునగ్రమహిషి కయ్యెడఁ
ద్రిభువనములయం దజాతరిపునామకుఁడై
యభిమతి గాంచుకుమారుఁడు
ప్రభవించె మహాయశోభిరాముఁ డనంగన్. 66

రా. విభు = దశరథునియొక్క, అగ్రమహిషికిన్ = కౌసల్యకు, "కృతాభిషేకామహిషీ" అని అ. అజాత=పుట్టని, రిపునామకుఁడై=రిపుశబ్దము గలవాఁడై, మహాయశోభి - మహ = ఉత్సవముల చేతను, అయ = భాగ్యము చేతను, శోభి = ఒప్పెడువాఁడు. "మహఉద్ధవఉత్సవః," "అయశ్శుభావహో

విధిః" అనియుం అ. మహాన్ = అధికమైన, అయశోభీ = అపకీర్తివల్లనైన భయము గలవాఁడు అనియుం జెప్పవచ్చును. రాముఁ డనఁగను ప్రభవించెను.

భా. అయోధ్యాత్ = ఆతర్వాత, విభునగ్రమహిషికిన్ = కుంతికి, అజాతరిపునామకుఁడై = అజాతశత్రు వనునామము గలవాఁడై, మహాన్ = అధికమైన, యశః = కీర్తిచేత, "అన్మహతస్సమానాధికరణజాతీయయోః" అనుసూత్రమున మహచ్ఛబ్దమున కాకారమంతాదేశము, అభిరాముఁ డనగాఁ గుమారుఁడు ప్రభవించెను.

క. సుర లెంతయు నలరిరి భా
సురతం దెసలె సఁగెఁ బ్రబలె శుభవిభవంబుల్
ధరణిజనంబుల కప్పుడా
సరణి నుదయ మంది ధర్మసంతతి పెరుఁగన్. 67

రా. ఆసరణిన్ = రాముఁ డుదయించినప్రకారముననే, ఉదయమంది = అభ్యుదయముఁ బొంది, ధర్మసంతతి = ధర్మసమూహము, పెరుఁగన్ = వర్ధిల్లఁగా. సురలెంతయు నలరిరి, సుర లని స్త్రీలింగమువలెఁ జెప్పినందుకు లక్షణము. "సురశబ్దము స్త్రీలింగతఁ, బరఁగున్ బహువచన మగుచు భాసుర ముగ భూ, సురశబ్దము దక్కఁగ నొక, సరణిని గ్లీబత్వమందు జనశబ్ద మిల" నని కవిలోకచింతామణి.

భా ఆసరణిన్ = ఆప్రకారమున, ఉదయమంది, ధర్మసంతతి = ధర్ముఁడు, కడమ సరి.

వ. మఱియు. 68

క. అమితోన్నతిఁ గనియె నృప
ప్రమద మనుగుణప్రసన్నపవనునివలనం
గ్రొమరు మిగుల బలియుసుగం
ధము గలవిరిసోన సురపథంబునఁ దొరుఁగన్. 69

రా. నృప = దశరథునియొక్క, ప్రమదము = సంతోషము, అనుగుణ ప్రసన్నపవనునివలనన్ = అనుకూలములగుమారుతమువల్ల, కొమరు = ఒప్పిదము, బలియుఁ=నిబిడమౌచున్న. సుగంధముగలవిరిసోనదొరుఁగఁగా నమితమైన యఁన్నతిని బొందెను.

భా. నృపప్రమద=కుంతి, మనుగుణ=మంత్రావృత్తిచేత, 'గుణస్త్వావృత్తి శబ్దాదిజ్యేంద్రియాముఖ్యతంతుషు" అని యాదవశిఘంటు. ప్రసన్నుఁడైన, పవనునివలనన్ = వాయువువల్ల, మిగులబలియుఁన్ = మిక్కిలిబలవంతుని, అమితమైన యఁన్నతిగలవాని, కొమరున్=కుమారుని, కనియెను.

క. అరిభీమనాముఁ డీతఁడు
కర మరుదుగఁ గొను నృపాళిఁ గడు నొడిచి మహా
సురుల వధించు ననేకుల
దురమున ననువిబుధసన్నుతులు వినఁబడియెన్. 70

రా అరిభీమనాముఁడు=శత్రుభయంకరనామధేయుఁడైన, ఈతఁడు = రాముఁడు. నృపాళిన్ = శత్రురాజవర్గమును, నొడిచి, కరము=అప్పనమును, కొనును.

భా. భీమనాముఁడు=భీముఁడను పేరుగల, ఈతఁడు, కరము=మిక్కిలి అరి = అప్పనమును, కొనును, కడమ యేకార్థము.

క. అమరనగరమున నపుడు
త్తమనీతివిచిత్రవీర్యతనయజ్యేష్ఠ
త్వమునఁదనరారునృపస
త్తమునియతివిశతసుతాప్తిఁదద్దయు వెలసెన్. 71

రా. అమరనగరమునన్ = అమరావతియందు, ఉత్తమనీతిచేతను, విచిత్రవీర్యతన్=అద్భుతపరాక్రమముగలవాఁడగుటచేతను, అయ=భాగ్యము

చేసైన, జ్యేష్ఠత్వముచేతను, తనరారు, నృపసత్తము = దశరథునియొక్క, నియలివశత = అదృష్టసంప్రాప్తి, సుతాప్తిన్ = రఘురామునిజన్మమందు, మిక్కిలివెలసెను. ఇట్లనఁగా దేవతలు రఘురామునిపుట్టువుచేత దశరథుని ప్రతాపాదులు గొనియాడి రనుట.

భా. అమరనగరమునన్ = హస్తినగరమందు, ఉత్తమనీతి=గాంధారికి విశేషణము. విచిత్రవీర్యతనయజ్యేష్ఠత్వమునఁ దనరారునృపసత్తముని=ధృతరాష్ట్రునియొక్క, అతివ=గాంధారి, శతసుతాప్తిన్=శతపుత్త్రావాప్తిచేత, వెలసెను.

సీ. దుర్యోధనుం డన దుశ్శాసనుం డన
దుర్ధర్షణుం డన దుర్ముఖుఁ డన
నమరువీరాదిగానారూఢగాఢశౌ
ర్యప్రదీప్తులఘూకరణవిషణ్ణ
నానావిబుధనింద్యమానోదయులసద్వి
చారవివర్జితాచారమతుల
విగణింపరానిదుర్వృత్తి నధర్మపు
దశలపనులయాస్పదంబు గాఁగ
తే. జలుపఁ గలవీతనియతుల సాహసాతి
శయసమున్నతులనికృతశ్లాఘు లగుచు
నార్యు లబ్బాలురసితభావవ్యర్థదృష్టి
నరసి మదిలోన సుఝ్ఝితవ్యసను లైరి. 72

రా. దుర్యోధనుండు = యుద్ధముచేయ శక్యముగానివాఁడు, దుశ్శాసనుండు = దుష్టమైనయాజ్ఞగలవాఁడు, దుర్ధర్షణుండు = ఎదిరింపరానివాఁడు, దుర్ముఖుఁడనన్=బహుప్రలాపి యనఁగాను, అమరు, వీరాదిగానారూఢగాఢశౌర్యప్రదీప్తుల్-వీర=వీరులలోపల, ఆదిగాన=ప్రథమగణ్యత్వమును, ఆరూఢ=

పొందినట్టి, గాఢశౌర్యముచేత, ప్రదీప్తుఁ = ప్రకాశించెడువాని, లఘూకరణ = తృణీకరించుటచేత, విషణ్ణ = దీనులయిన, విబుధ = దేవతలచేత నింద్యమానమైన, ఉదయుఁ = అభ్యుదయము గలవాని, లసద్విచార వివర్జితాచారుఁ = దురాచారుని, మతుల, విగణింపరానిదుర్వృత్తిఁ = తలఁచరాని కష్టపుజీవుని, "వృత్తిర్వర్తనజీవనే" అని అ. అధర్మపుఁ = పాపరక్షకుని, ఇటువంటి, దశలపనుఁ = దశముఖుని, లయ = నాశనమునకు, ఆస్పదంబుగాఁగఁ = స్థానమైనవానిఁగా, ఈతని = ఈరామునియొక్క, అతులసాహసాతిశయసమున్నతులు, చలుపఁగలవు, అని = ఇట్లని, కృతశ్లాఘు లగుచునార్యులు, అబ్జాలుఁ = ఆరాముని, రసిత = రుచిగొనఁబడిన, భావ్యర్థ = భవిష్యదర్థముయొక్క, దృష్టిఁ = జ్ఞానముచేత, "దృష్టిర్జ్ఞానేక్షిదర్శనే" అని అ. అరసి మదిలోన నుత్థితవ్యసనులైరి.

భా. దుర్యోధనుండన, దుశ్శాసనుండన, దుర్మర్షణుండన, దుర్ముఖుండన, వీరలాదిగా ఆరూఢ గాఢశౌర్యప్రదీప్తులను. ఘూక = గుడ్లగూబలయొక్క, రణ = ధ్వనిచేత, "యుద్ధేరవేరణః" అని అ. విషణ్ణ = ఖిన్నులయిన, నానా, విబుధ = విద్వాంసులచేత, నింద్యమానోదయులఁ = దూషింపఁబడుచున్న పుట్టువుగలవారిని, సద్విచార = వివేకముతోడ, వివర్జిత=మిక్కిలి యెడఁబాసిన, ఆచారు=మంచిదిగాని, సుతులఁ =మతిగలవారిని, విగణింపరానిదుర్వృత్తిచేత, అధర్మపుదశల = పాపములైన చర్యలయొక్క, అధర్మపు అనుప్రాసదేశమునకు లక్షణము. క. 'ధీవిధిగుణపదములపై, మానుగ హా ల్లున్న నంతిమములగుములకుం, బూని పునాదేశమగుఁ, భూయత పై నచ్చు లున్నఁ బుట్టగుములకుఁ. క. వాదపుఁబంతంబులును బ్ర, మోదపు శృంగారములును ముత్తెపుసరులుఁ, జూదపురిట్టలు నెయ్యపు, టాదరములు ననఁగ నివి యుదాహరణంబు' లని యాంధ్రభాషాభూషణము పను = ప్రయోజనములకు, ఆస్పదంబుగాఁగఁ = అవకాశమగునట్టుగా, చలుపఁగల, వీతనియతులఁ =

నియమరహితులైనవారిని, సాహసాతిశయసమున్నతులను, అబ్బాలురన్ = అబాలకులను, క. 'లులమీఁదిలులకురుర లగు, నిలఁ జెక్కొట పాలు రన మహీపాలు రనన్, సలలితదయాళు రనఁగా, నలవడి వర్తిల్లు గాన నభినవదండీ' యని యాంధ్రభాషాభూషణము. సిత = శుద్ధమైన, భావ్యర్థదృష్టిని, అరసి. జాతకములుచూచి, ఆర్యులు, నికృష్టశ్లాఘులగుచు=దూషించుచు, మదిలోన్, అనుద్విగ్నవ్యసనులైరి.

క. వెండియుఁ బలికోర్కిఁ బొదల
రెండవసతి యనవరగుణరేఖఁ దనరుచున్
గం దెసఁగెడు సుతరత్నము
పాండురమణిశుక్తివోలెఁ బడసె హరికృపన్. 73

రా. రెండవసతి = కైకేయి, అనవర = నికృష్టముగానిదైన, గుణరేఖను, "వరానభవతీత్యవరా-నవరానభవతీత్యనవరా - నవరాచసా గుణరేఖాచ" అని సమాసము. నద్వైతయము ప్రకృతమర్థమును బోధించుచున్నది. సుతరత్నము = సుతశ్రేష్ఠమును. "రత్నం స్వజాతిశ్రేష్ఠేపి" అని అ. పాండుర = శుభ్రమైన, మణి=ముత్తెమును శుక్తివోలెన్, ఉపమ. హరికృపన్ = విష్ణుదయవలనఁ బడసెను.

భా. వెండియున్ = మఱియును, పలికోర్కిఁబొదలన్ = ఇంకఁ బుత్త్రులుగావలెనను నపేక్ష ఫలించునట్లుగా, రెండవసతి యనన్=రెండవసతీదేవి యనఁగా, వరగుణరేఖన్ = శ్రేష్ఠగుణపరంపరచేత, తనరుచున్న, పాండురమణి = కుంతి, సుతరత్నము = పుత్త్రుఁడనెడు రత్నమును, శుక్తివోలెన్ = ముత్తెపుచిప్పవలెనే, హరికృపన్ = ఇంద్రానుగ్రహముచేత, పడసెన్ = పొందెను ఇంద్రుఁడు వర్షాధిదేవత గనుక నింద్రునివల్లనే శుక్తియు ముత్తెముగనును.

క. భూకాంతుమన్నన లు గడుఁ
జేకుఱ నాముదితబుధరచితసుతిభరతుం

కైకమహావీరత్వా
స్తోకుని నర్జునసమాఖ్యసుతుఁ గని యలరెన్. 74

రా. ఆముదిత = సంతుష్టులైన, బుధులచేత రచితమైన నుతిగలవాని, మహావీరత్వ = అధికశౌర్యముచేత, అస్తోకుని = ఘనుని, "స్తోకాల్పక్షుల్లకాస్సూక్ష్మ" మని అ. అర్జునసమాఖ్యున్ = శుభ్రమైన కీర్తిగలవాని, "వలక్షోధవళోర్జునః" అని అ. భరతున్ = భరతుని, కైక, = కైకేయి, కని, యలరును.

భా. ఆముదిత = ఆస్త్రీ-కుంతి, "అన్ను తెఱవ తలిరుఁబోఁడి మెఱుఁగుఁబోఁడి ముదిత" యని యాంధ్రభాషాభూషణమందు దేశీయపదములలోఁ జెప్పినది. బుధరచితమైన, నుతిభర = స్తోత్రాతిశయముచేత, తుంగ = ఘనమైన, ఏక =ముఖ్యమైన, మహావీరత్వముచేత నస్తోకుని, అర్జునసమాఖ్యున్ = అర్జునుఁ డను పేరుగలవాని కని, యలరెను.

సీ. ఇవ్విధంబునఁ గాంచి హృదయేశుమన్ననఁ
బెనుచుచు నుండ నబ్బిసరుహాక్షి
కొండొకసవతియు గురుతరధర్మర
క్షణశీలతన్మనుగుణవిధేయ
పక్షోరిహైద్యవరప్రాప్తిరూపుల
లక్ష్మణశత్రుఘ్నులను గనంబు
వినయసౌభ్రాత్రాదిఘనతకసుగుణరే
ఖను మించుతనయులఁ గవలఁ గనియె
తే. నొప్పు మీఱు నాసత్యవీర్యోదయము లగు
నట్టిచతురాత్మజులు సురూపాభిరాము
లైననకులసహదేవపదాతివిశ్రు
తాత్మవర్తను లై మించి రవనిలోన. 75

రా. అబ్బిసరుహాక్షికొండొకసవతియున్ = కైకేయియొక్క చిన్నసవతి సుమిత్రయుఁ, గురుతరధర్మరక్షణశీలతచేత, మను = ఒప్పుచున్న, గుణవిధేయ=

గుణవశురాలు, - సుమిత్రకు విశేషణము. రక్షోరివైద్య = సురవైద్యులకంటె; వర=శ్రేష్ఠమానట్టుగా, ప్రాప్తరూపుల౯ = సౌందర్యవంతులైనవారిని, "ప్రాప్తరూపసురూపాభిరూపాబుధమనోజ్ఞయో" అని అ. లక్ష్మణశత్రుఘ్నులనుఁ గవలం గనియెను. ఒప్పుమీఱ, ఆసత్యవీర్యోదయు లగునట్టి = సత్యమునకును. శౌర్యమునకు నుత్పత్తిస్థానమైన, చతురాత్మజులు=నలుగురుకుమారులును, సురూపాభిరాములును, ఐన=సూర్యసంబంధమైన, కులమునకు, సహ = తగిన. ఆత్మవర్తనులై = తమనడకగలవారునై. మించిరి, ఆశ్వాసగర్భము.

భా. అబ్బిసరుహాక్షికొండొకసవతియు౯ = మాద్రియు, గురుతరధర్మరక్షణశీల=మాద్రికివిశేషణము. తత్ = ఆగతియొక్క, మను = మంత్రముయొక్క, గుణ=ఆవృత్తిచేత, విధేయ=వశులైన, రక్షోరివైద్యులయొక్క, వరమువలన, ప్రాప్తరూపుల౯ = అవతరించినవారిని, లక్ష్మణ = లక్ష్మీవంతులై, శత్రుఘ్నుల౯=శత్రుసంహారకులు నైనవారిని, కవల౯=అమడలను, కనియెను. నాసత్య=అశ్వినీదేవతలయొక్క, "నాసత్యావశ్వినౌదస్రౌ" అని అ. వీర్యోదయులగునట్టి = అంశజాతులైనట్టి. చతుర = సమర్థులైన, ఆత్మజులు, నకులసహదేవుల నెడు, పద = నామధేయముచేత, అతివిశ్రుత=ప్రసిద్ధమైన, ఆత్మవర్తనగలవారై, మించిరి.

శా. ప్రాలేయాంబువతంస సన్నిహితపంపావాతశైత్యౌచితీ
లీలాగూఢనిగాఢరూఢపులకాళీహేతుహార్దోదయ
స్థూలంభావుకశైలరాజతనయాదోర్దండనిష్పీడనో
ద్వేలోర్ధ్వస్రుతచిత్తరాగలహరీ ధీకృజ్జటామండలా. 76

ప్రాలేయ యని, ప్రాలేయాంశువతంస = చంద్రశేఖరా! సన్నిహిత = సమీపమునున్న, పంపా=పంపానదియందుఁగల, వాత = మారుతముయొక్క, శైత్య=చల్లఁదనముయొక్క, ఔచితీ = ఉచితభావముచేత, లీలా=విహారమందు, గూఢ = గూఢమానట్టుగా, నిగాఢ=మిక్కిలి, రూఢ=పుట్టిన, పులకాళీ=

పులకాంకురసమూహమే, హేతు=కారణము గాఁగల, హార్ధోదయ = ప్రేమాతిశయముచేత, “ప్రేమా నా ప్రియతా హార్ద” మని అ. స్థూలంభావుక=ఉప్పొంగుచున్న, శైలరాజతనయా = పార్వతీదేవియొక్క, దోర్దండనిష్పీడన = గాఢాలింగనమువల్ల, ఉద్వేల=మట్టు మీఱినదై, ఊర్ధ్వప్రసృత = పొడవుగా సాగసిన, చిత్త=హృదయమందుఁగల, రాగలహరీ=అనురాగప్రవాహమనెడి, ధీకృత్ = బుద్ధినిఁ జేయుచున్న, జటామండలము గలవాఁడా! ఉత్ప్రేక్షాలంకారము.

క. మూర్తిత్రయధృతిలీలా
వర్తితనానాజగద్భవస్థితిలయని
ర్వర్తనసజ్జనసుకృతవి
వర్తయితదివ్యదేహవారితమోహా. 77

మూర్తియని, మూర్తిత్రయ = త్రిమూర్తిరూపముయొక్క, ధృతి = ధారణమనెడి, లీలా = విలాసముచేత, వర్తిత = చేయఁబడిన, నానాజగత్తుల యొక్కయు, భవ=ఉత్పత్తియొక్కయు, స్థితి=రక్షణముయొక్కయు, లయ = నాశముయొక్కయు, నిర్వర్తన = ప్రచారము గలవాఁడా! సజ్జనులయొక్క సుకృతమునకు, వివర్తయిత=వినిమయరూప మౌచున్న, దివ్యదేహ = దివ్యస్వరూపము గలవాఁడా! పుణ్యాత్ములకు సారూప్యము నిచ్చు ననుట. వారిత = పోఁగొట్టఁబడిన, మోహ = భక్తులయజ్ఞానము గలవాఁడా!

మాలిని. ప్రథమతమవచోంతప్రస్ఫుట బ్రహ్మవిద్యా
పథపథికవిపశ్చిద్భావవిశ్రామసీమా
పృథుచిదమృతధారాభీక్ష్ణసిక్తాకుపీటి
ప్రథితతిరుమలక్ష్మాపత్యపత్యగ్రజన్మా. 78

గద్యము. ఇది నిజసూరిలోకాంగీకారతరంగితకవిత్వ వైభవ
పింగళి యమరయార్యతనూభవసౌజన్య జేయసూరయనామ

ధేయ ప్రణీతంబైనరాఘవపాండవీయమునందుఁ బ్రథమాశ్వాసము. 78

ప్రథమ యని, ప్రథమతమవచోంత = వేదాంతములయందు, ప్రస్ఫుట=లెస్సగాఁ దెలియఁబడిన. బ్రహ్మవిద్యాపథ = బ్రహ్మజ్ఞానమార్గమునకు, పథిక=పాంథులైన, విపశ్చిద్భావ=విద్వాంసుల హృదయములకు, "విద్వాన్విపశ్చిద్దోషజ్ఞః" అని అ. విశ్రామసీమా=విశ్రమస్థానమైనవాఁడా! విశ్రామయని ఘఞ్ప్రత్యయముగాఁ జెప్పినందుకు, "తమృషిం మనుష్యలోకప్రదేశ విశ్రామశాఖిన" మ్మని మురారియు, "విశ్రామం లభతామిదంచ శిథిలజ్యాబంధ మస్మద్ధనుః" అని కాళిదాసును జెప్పినను గాని, "మితాం హ్రస్వః" అనుసూత్రమున హ్రస్వము రాఁగా విశ్రమ యని యుండవలయుననియు, విశ్రామోపశబ్ద ఇతి కాశికాయా మన్నందువలన విశ్రమశబ్దమే యుండవలెఁ గనుక, "కథం కథం విశ్రామ" అని న్యాసకారులు చెప్పినం గాని వ్యాకరణాంతరమువలన నుపధావృద్ధి రావలెఁ గనుక, "విశ్రాంతిం భవతా" మని శాకుంతలవ్యాఖ్యానములోను వ్రాసినాఁడు గనుకను, విశ్రాంతిసీమా యనెడు నదియు మంచిపాఠము. పృథు=అధికమైన, చిదమృతధారా = జ్ఞానామృతధారచేత, అభీక్ష్ణ = నిరంతరమును, "ముహుః పునఃపునశ్శశ్వ దభీక్ష్ణ మసకృత్సమా" అని అ. సిక్త = అభిషిక్తుఁడైన, ఆకువీటిప్రథితతిరుమలక్ష్మాపతి = ఆకువీటితిరుమలనాయని యొక్క, అపత్యాగ్రజన్మా = జ్యేష్ఠపుత్రుఁడైన పెదవేంకటాద్రి గలవాఁడా!

గద్యము. ఇది మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తసారసారస్వతసంపదానందనందవరాన్వయక్షీరపారావారరాకాసుధాధామ ముద్దరాజగణపయామాత్య పెదరామధీమణి ప్రదర్శితం బైన రాఘవపాండవీయాదర్శంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

రాఘవపాండవీయము

ద్వితీయాశ్వాసము

శ్రీపంపాసరసక్రీ
డాపండిత పెద్దవేంకటక్ష్మాపతివి
త్తోపాసితపద ప్రత్య
క్ప్రాప విరూపాక్ష హేమకూటాధ్యక్షా! 1

క. దేవాంశభవులఁ బుత్త్రుల
నీవిధమునఁ బడసి ముదితహృదయుఁ డగుచు ధా
త్రీవరుఁడు పెనుచుచుండె య
థావిధి సంస్క్రియలు మునికదంబము నడుపన్. 2

రెంటికి సమము - సులభము.

సీ. నానాఁటి కుప్పొంగునవకంపుఁగళల పెం
పునఁ జిన్ని క్రొన్నెలబోద లనఁగ
నుత్తరోత్తరవృద్ధి నొప్పు తేజోరేఖ
పసఁ గోమలార్కబింబంబు లనఁగఁ

గ్రొత్తక్రొత్తగఁ బొదలొక్కమరునెమ్మేచుల
బలుపుష్టిఁ గరికలభంబు లనఁగ
నంతకంతకు మించు వింతమగంటిమి
యదఁటునసింగంపుఁ గొదమ లనఁగ

తే. వెలసి రీలను ధర్మజభీమ విజయు లనఁగఁ
గ్రాలునృపసుతుల్ దమలోనఁ గవలు గూడి
మనసుమైత్రిచే రామలక్ష్మణచరితము
ననయభరతశత్రుఘ్న ఖేలనము మెఱయ. 3

రా. ధర్మజ = వింటిపల్లఁ బుట్టిన, ధర్మః పుణ్యే యమే న్యాయే స్వభా వాచారయోః క్రతౌ, ఉపమాయా మహింసాయాం చాపేచోపనిషద్యపి" అని వి. భీమ = భయంకరమైన విజయము గలవారు అనఁగా క్రాలు = ఒప్పుచున్న, నృపసుతులు, కవలుగూడి = జోడుగూడుకొని, మనసుయొక్క మైత్రిచే, రామలక్ష్మణులయొక్క, చరితము = నడకయు, ననయ = నీతిసహితులైన, భరతశత్రుఘ్నులయొక్క, ఖేలనము = విహారమును, మెఱయ వెలసిరి.

భా. ధర్మజభీమవిజయు లనఁగన్ = ధర్మరాజభీమార్జును లనునట్లుగా, కవలుగూడి = నకులసహదేవులనుగూడి, సుమైత్రిచేన్, మనన్ = ఒప్పఁగా, రామ = మనోహరమై, లక్ష్మణ = లక్ష్మీవంతమునైన, చరిత్రమును, ననయ భరతన్ = నయాతిశయముతోఁ గూడినవారాటచేత, శత్రుఘ్న = శత్రు సంహారకమైన, ఖేలనమును మెఱయ వెలసిరి.

ఉ. అంత వసంత మొప్పెఁ జరమాగ్రిమభాగచరాఖిలర్తుసా
మంత మనంతజాలకసమంజసరంజితకుంజకుంజరో
ద్వాంతనితాంతసాంద్రమధుదానవిజృంభితబంభరస్వనా
త్యంతనిరంతరీకృతదిగంత మతాంతలతాంతకుంత మై. 4

కింటికి సమముగా వసంతవర్ణనము. చరమాగ్రిమభాగ = పశ్చాత్పూర్వ భాగములయందు, చర = వర్తింపుచున్న, అఖిలర్తువులును, సామంతము = సరి దొరలుగాఁ గలిగినది, సకలఋతుసౌభాగ్యముగల దనుట. అనంత = అసంఖ్యాములైన, జాలక = మొగ్గలచేత, "క్షారకో జాలకం క్లీబే" అని అ. సమంజస = యుక్తమానట్టుగా, దృశ్యరూపం సమంజసం, యుక్త మౌపయికంలభ్య" మ్మని అ. రంజిత = ఒప్పిన, కుంజ = పొదలనెడి, కుంజర = ఏనుఁగులవల్లనుండి, ఉద్వాంత = వెడలి వచ్చుచున్న, నితాంతసాంద్ర = మిక్కిలి దట్టమైన, మధు = మకరంద మనెడి, "మధుమద్యే పుష్పరసే" అని అ. దాన = మదము చేత, "దానం గజమదే త్యాగే" అని యా. విజృంభిత = గర్వించిన, బంధుర = తుమ్మెదలయొక్క, "బంధురశ్చ మిళిందశ్చ హిందోళభసలౌ సమా" అని యా. స్వన = ధ్వనిచేత, అత్యంతమును, నిరంతరీకృత = నిబిడము గాఁ జేయఁబడిన, దిగంతములు గలది, అతాంత = అలయిక లేని, లతాంతకుంతమై = కుసుమాయుధుఁడు గలదై, అంత వసంత మొప్పెను.

సీ. అచ్చంపులేఁజిగురాకుజొంపము కెంపు
మేలిచెందిరపుఁగెంధూళి గాఁగఁ
గ్రుచ్చినట్టుగ జామకొన్న మొగ్గలగుంపు
ప్రకటపాటలబిందుపాళి గాఁగ
విచ్చినపరువంపువిరులతండము పెంపు
శోభితభూతిరింఛోళి గాఁగ
నిచ్చలం బైనతేనియవానజడిసొంపు
లాలితదానధారాళి గాఁగ
తే. సుమపరాగముల్ కేళిపాంసువులు గాఁగ
భ్రమరపంక్తులు పైసరపణులు గాఁగ

బుడమి నెల్లెడ వాహ్యాళి వెడలుమదను
మదపుటేనుఁగువోలె నామని వసర్చె. 5

భూతి = గజశృంగారముయొక్క, రింఛోళి = పంక్తి, "భూతిర్మాతంగ శృంగారే" అని వి. "రింఛోళిః శ్రేణికాస్త్రియా" మ్మని యా. కడమ సులభము. మొదటినాలుగు పాదములయందు నంత్యప్రాసము నియమములు కలుగఁ జెప్పినాఁడు.

రగడ. పొలిచె మధులక్ష్మి సుపొన్నలును బొన్నలును
దెలిసిపడి పుష్పాపుటల్లెన్నెలను జిన్నెలను
రంగుగఁ దనర్చునారింగములసంగములఁ
బింగళత చెందె మదభృంగముల యంగములఁ
గోటలెఁ జిగురెలమావిగున్నలను జిన్నలను
బటిచె మరుఁ డుటల ముసప్పలను బిన్నలను
లలిఁ జిక్కెఁ గటుసలిబలంగము లనంగముల
లులిత మై లవలికుడుంగముల లుంగముల
వెలయుకురువిందపూపిరువులును మురువులును
దెలిపె మదనునకుఁ బనితెరువులును హారువులును
బెరయుచుఁ బలాశతతిబృందముల నందముల
విరిమొగ్గ లమరె గురువిందముల చందముల
నెన్నికగ వాసించె నిరువులును బోరువులును
జిన్ని చెందొవలచేఁ జెరువులును దొరువులును
వీలకొటి పమరె నరవిందములఁ గుందముల
లీల దళుకొత్తఁగ మిళిందముల డెందముల
మెదలె మలయాచలసమీరములు సారములు
కొదవిరహి కయ్యె నతిఘోరములు క్రూరములు

జడిగొనుమధూళికాసారముల పూరముల
నడి దనరె నవసింధువారముల యీరముల
వదరెఁ గడుఁ గ్రొవ్వి పికవారములుఁ గీరములు
గదిరె నళులందు ఝంకారములు బీరములు
గలఁగి పాంథులు కర్ణికారముల వేరములఁ
దొలఁగి రిల ఘుంటలకు దూరముల దూరములఁ
బొదలె సంపెగలందుఁ బూవులును దావులును
గుసిగొనఁ దనర్చెఁ గసుగ్రోవులును మోవులును
పారెకడ తారకుసంచారికల హారికల
జారులు చరించి రభిసారికల కోరికల
నిగుడుబోం ద్లెన్న రైరీవులును గీవులును
దిగజాఱ విడిచి రటు తీవ్రులును వావులును
దవనంగతంత్రావతారికల కారికల
చదు వంటెఁ గేలివనశారికలఁ గీరికల
మితి లేక పఱఁగె రతిమెలపులును వలపులును
నలిన లెంతయు మఱచి రలపులును సొలపులును
బోణినిగ నకులకుజపూగములఁ బూగముల
రాణ దనరారెను బరాగముల రాగములఁ
బరఁగె మధుమదనులకు బలుపులును గెలుపులును
బెరిఁగె యువయువతులకుఁ బిలుపులును బొలుపులును
రంజిలిరి గాణ లనురాగముల రాగములఁ
బుంజితశ్రీఁ దనరు భోగములఁ జాగముల
నలముకొని పెంటిచెరలాటములు గూటములుఁ
జలిపె నహిపక్షిమృగఘాటములుఁ గీటములు

పొరిఁడి మధువృష్టి వంజులకములఁ దిలకములఁ
    గురిసెఁ జెందుచుఁ దేంట్లకులకముల జలకములఁ
గయికొనియె ననువృపసగాటములు వాటములు
    నయి తరులతేఁ బెనఁకు లాటములు నోటములు
బొరసె విరహిజనులఁ గుసుమలకములఁ గీటకములఁ
    బరుసఁగానము కపోలఫలకముల నలకముల
పరిగెనాసాలతాజాలములు సాలములు
    జగవళుల నయ్యె వాచాలములు నీలములు
పెళు కెసఁగఁ బల్లవవితానముల సూనములఁ
    బులియుఁ బికమధుపములు బోనములఁ బానములఁ
జని గొనిరి గరువ్రులు పిసాళములు మేళములు
    మిపులఁ దపసికి నించె మేళములుఁ బాళములు
పిగ మసలుభసలసంతానముల గానముల
    మగువ లెగఁజోఁపి గభిమానముల మానముల
వడిఁ ద్రిప్పి మరుఁడు జయవంతములు కుంతములు
    సడలించె మునిజనస్వాంతములు శాంతములు
మందిరారామవనమాలికల డోలికలఁ
    బందెములు జరిగెఁ గులపాలికల కేలికల
సతతమును గందవ్రువసంతములుఁ బంతములు
    వ్రతులకును నయ్యె రసవంతములుఁ గాంతములు
మరిగి యెపుడును గంఠమాలికల పోలికలఁ
    బరఁగ మగ లిడి రంకపాలికల బాలికల. 6

రెంటికి సరి వర్ణనము. పోణిమి యని ణకారముగాఁ జెప్పవచ్చు నందులకు, ఆ. 'తీవ తీఁగ యనుచుఁ దివిరి పల్కఁగఁ దగుఁ, బగడ మనఁగ

నొప్పఁ బవడ మనఁగ, భోగిశయన పరఁగుఁ బోణిమి పోడిమి, వేగ వేవ నాఁగ వెలయుఁ గృష్ణ.' యని యనంతునిఛందమందు, ద్వి. 'రాణివాసద్రోహి రావణుఁ బట్టి, పోణిమిఁ జెఱుపవా ఋషులు నుతింప' యని రామాయణ ద్విపద.

మ. త్రిజగన్మోహనతన్ వసంతఋతు వీరీతిం బ్రకాశింపఁ గా
యజమానత్వరసప్రకర్షమహిమవ్యాప్తిన్ విజృంభించె ది
వ్యజనుల్ మెచ్చ నితాంతసంయమిత విశ్వామిత్రమానీశబు
ద్ధి జయప్రౌఢిని మించు టెంతయు ధరిత్రిం దేట తెల్లంబుగన్.

రా. యజమానత్వ = సోమయాజిభావమందుఁగల, రసప్రకర్షమహిమ వ్యాప్తిన్ = రాగాతిశయమహిమయొక్క వ్యాప్తిచేత, నితాంతసంయమితన్ = మంచియతిత్వముచేత, విశ్వామిత్రమానీశబుద్ధి - కర్తృపదము, జయ ప్రౌఢి నిమించుట = సర్వోత్కర్షమున నొప్పుట, తపోవ్యయము చేయకయ రాక్షసుల సంహరించి యజ్ఞముసేయ యత్నముసేయుట యని ఫలితార్థము. తేట తెల్లంబుగన్, విజృంభించెను. క్రియ.

భా. త్రిజగన్మోహనతన్ = మూఁడులోకములవారికి రమ్యమౌటచేత, వసంతఋతువు ఈరీతిన్ = పూర్వము వర్ణించినప్రకారమున, ప్రకాశింపన్, కాయజమానత్వర = మన్మథునియొక్క యహంకారవేగము, సప్రకర్షమహిమ వ్యాప్తిన్ = అధికప్రభావయోగముచేత, దివ్యజనుల్ మెచ్చ, నితాంతసంయమిత విశ్వామిత్రమా = మిక్కిలి శిక్షింపఁబడిన సకలాంతశ్శత్రువులుగలవాఁడైన, ఈశుబుద్ధిన్ = పాండురాజుబుద్ధిని, జయప్రౌఢిన్ = జయప్రౌఢిచేత, మించుట = చలింపఁ జేయుట, ధరిత్రిం దేట తెల్లంబుగ విజృంభించెను.

వ. అప్పుడు. 8

చ. అనయము మ్రోల నేకతమహార్ద్రగతిం దనచిన్ని రామచం
ద్రునినగుమోముదామరసిరుల్ గనుపండువుగాఁ జెలంగఁ గాం

తు నయముపాండురాజితయశస్కుఁడు రాజవరుండవారితా
తనువిభవాధిరాజ్యసముదగ్రమనోధృతినై ప్రవర్తిలన్. 9

రా. ఏకతమ = మిక్కిలి ముఖ్యమైన, హార్దగతిన్ = స్నేహవర్తనచేత చిన్న = ముద్దు వచ్చుచున్న, రామచంద్రునియొక్క నగు మోము తామరసిరులు, చెలంగఁ గాంతునరయు, పాండు = శుభ్రమైన రాజిత = మనోహరమైన, యశస్కుఁడు = కీర్తిగలవాఁడు, దశరథుఁడు, అవారిత = నివారింపఁబడని, అతనువిభవ = అనల్పవిభవముగల. అధిరాజ్య = సామ్రాజ్యముచేత, సముదగ్ర = ఉన్నతమైన, మనోధృతిమై = మన స్సంతోషము గలవాఁడై, "ధృతిర్యోగాంతరే ధైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని వి. ప్రవర్తిలఁగా, చేరెనని ముందటిపద్యమునఁ గ్రియ.

భా. అనయము = మిక్కిలియు, మ్రోలన్ = సమీపమున, ఏకతమ = ఏకాంతమున, తనచిన్నిరామ = తనచిన్న పెండ్లామైన మాద్రియొక్క, చంద్రునినగు మోముదామరసిరుల్ = చంద్రుని నవ్వెడుముఖపద్మకాంతులు, కనుపండువుగాఁ జెలంగ, పాండురాజు, ఇత=పొందఁబడిన, యశస్కుఁడు = కీర్తిగలవాఁడు, అతనువిభవ = మన్మథవిభవముచేతనైన, ఆధి = మనోవ్యథ యొక్క, రాజి = శ్రేణిచేత, అసముదగ్ర = అల్పమైన, మనోధృతియై = మనోధైర్యముగలవాఁడై, ప్రవర్తిలఁగా, అయముచేరెనని ముందరిపద్యములోఁ క్రియ.

క. ఆయమనియమైకనిధి మ
హాయతధైర్యమహిమఁగని యసురతుయమ
త్యాయత్తతఁ దాఁ జేయక
యాయతనుక్రియకుఁ జేరె నతనినియతిచేన్. 10

రా. ఆయమనియమైకనిధి = యమనియమములకు ముఖ్యస్థానమైన యావిశ్వామిత్రుఁడు, "శరీరసాధనాపేక్షం నిత్యంయత్కర్మ తద్యమః,

నియమస్తు సయుక్ప్రార్థ్య నిత్యమాగంతుసాధన" మ్మని అ. మహోయతధైర్య, మహిమ = మహిమను, కని = ఎంచి, మఱియొకయర్థము. మహిమకు, గని = ఆకరమైనవాఁడు, [illegible] సురక్షయము = రాక్షసనాశమును. [illegible]త్యాయత్తతన్ = ఆసక్తిచేత, [illegible]నుక్రియతన్ = [illegible]ధికోద్యోగమునకు, [illegible]నియతిచేన్ = ఆదశరథునిభాగ్యమున చేరఁ = వచ్చెను.

భా. అనుజు = మాద్రి. మ[illegible] = [illegible]ధికస్థైర్యస్థానమైనది. మగని = పాండురాజుయొక్క, [illegible] = [illegible], అమత్యాయత్తతన్ = [illegible]శమున, తాఁజేసిన. [illegible] = ఆమన్మథక్రీడకు, [illegible] = ఆపాండురాజు [illegible] చేసి, చేరను.

చ. మనుజ[illegible] [illegible] ఘ[illegible] [illegible]ఘ్నవాక్ప్రవ
ర్తనలు గు[illegible]ప్రయత్నవిహా[illegible]ంబులు సే[illegible] రాను యేక్రి
యన్, ని[illegible] [illegible]నేస్తు నం[illegible] గ[illegible] నెన్నిఁ గ[illegible] జేర్చి
య[illegible], [illegible]సువాంఛ [illegible]ంచి [illegible] [illegible] [illegible]ర్థిఁ,
గృతా[illegible] [illegible]. 11

రా. మనుజవరుండు = దశరథుఁడు, విఘ్నవాక్ప్రవర్తనలు = అడ్డ లేనిమాటలను, గురుప్రయత్న = వసిష్ఠునినిర్బంధముచేత. [illegible]బులు సేయుచున్ = మాన్పిన [illegible], తనయసువాంఛన్ = [illegible]ధిక పు[illegible]త్సల్యమును, [illegible]ంచి, తన్ = [illegible]ని, అర్థిన్ = తోడుకొనిపో నిశ్చయించినవానిని, మునిని కృతార్థునిఁ జేసెను.

భా. మనుజవరుఁడు = పాండురాజు. నడుమన్ [illegible]ల్లెడు విఘ్నవాక్ప్రవర్తనలు = మాద్రిప్రతికూలోక్తులను, గురుప్రయత్నవిహారంబులు సేయుచున్ = అధికప్రయత్నముచేత మాన్పుచు, రాను = మాద్రికి సంబుద్ధి. తనయొక్క, అసువాంఛను విడిచి, తన్ = ఆప్రాణములను, అర్థిన్ = హరియింప

నిశ్చయించినవాని, కృత = చేయఁబడిన, అర్థక్ = ప్రయోజనము గలవానిని, సంఘటనకర్త యనుట, తప్పెను. మాద్రిమాటలు వినక సంభోగించె ననుట.

తే. స్వవిధివిఘ్ననిరాసంబు సలుప నతఁడు
రామసాంగత్య మర్థించెఁ బ్రమదగరిమఁ
బెనుచుతదనుయాత్రకు నంతఁ దనువు వొంగఁ
బ్రస్ఫుటం బైనయుత్సాహభరముఁ బూనె. 12

రా. స్వవిధివిఘ్ననిరాసంబు=స్వానుష్ఠానవిఘ్న రాహిత్యమును,చలుపక్, అతఁడు=విశ్వామిత్రుఁడు, రామసాంగత్య మర్థించెక్ = రాముని నంపుమనెను, అంతక్ = దశరథుఁ డంపెద నన్నతర్వాత, ప్రమదగరిమఁ బెనుచు=సంతోషాతిశయమును గూర్చుచున్న, తత్ = ఆరఘునాథునియొక్క, అనుయాత్రకుక్ = వెంటవచ్చుటకు, ప్రస్ఫుటంబైన యుత్సాహభరముం బూనెను = త్వరపడె ననుట.

భా. స్వవిధి = తనవిధి, విఘ్ననిరాసంబు సలుపక్ = విఘ్నములేకుండఁ జేయఁగా, స్త్రీయొక్క, సాంగత్యమును, అర్థించెను = క్రీడించె ననుట, అంతక్ = అటుతర్వాత, ప్రమద=మాద్రి, గరిమఁబెనుచు = గౌరవహేతువైన, తదనుయాత్రకుక్ = తదనుగమనమునకు, ఉత్సాహభరమును బూనెను.

స్రగ్ధర. తలఁపి ట్లుత్సాహ మొందం దనయజనపరిత్రాణ మర్థించి యక్కౢ, దళితాపత్యానురక్తిక్ మహిపుననుగతిం దాను రాఁ బూనకుండక్, వలనొప్పక్ మాన్చి స్వస్థానమునకుఁ జనియెక్ రాము నాత్మేశుఁబ్రేమా, త్యలఘుశ్రేయస్సుమిత్రానవరతనయయోగాఢ్యుఁ దోడ్కొంచు వేడ్కన్. 13

రా. తన, యజనపరిత్రాణము = యజ్ఞసంరక్షణమును, అర్థించి, అక్కౢందళితా పత్యానురక్తిక్ = ఆచిగిర్చినపుత్త్రానురాగము కలవాని, మహి

పుఙ్ =దశరథుని, మాన్చి=తిరుగనంపి, ప్రేమచేత, అత్యలఘు = అతిశయ మానట్టుగా, శ్రేయః = శ్రేష్ఠుఁడైన, శ్రేయాన్ శ్రేష్ఠః పుష్కలశ్చ" అని అ. సుమిత్రా=సుమిత్రయొక్క, అనవరతనయ=అవరతనయుఁడు గాని జ్యేష్ఠుఁడైన లక్ష్మణునియొక్క, "యవీయోవరజానుజా" అని అ. యోగాఢ్యుఙ్ = కూటమిగలవాని, ఆత్మేశుఙ్ =పరబ్రహ్మస్వరూపమైనవాని, రామునిఁ దోడ్కొంచుఙ్, స్వ = తనయొక్క, స్థానమునకుఙ్ = ఆశ్రమమునకు, చనియెను. కందళితాపత్యానురక్తిన్మహిపుననుచిక్కిన, బిందువునకు నకారము యతిచెల్లినందుకు, తే. 'టతపవర్గాక్షరములకు డాపలించి, యొనర నూఁదినబిందువు లుండెనేని, వరుస ణనములు వళు లగువానికెల్ల, నవనిఁ గొందఱు సుకవులయనుమతమున' నని కావ్యాలంకారచూడామణి, 'కందళచూత్కారపరంపరల్ పయిపయిఙ్ మధ్యాహ్నముందెల్పెడి" నని మనుచరిత్రములోని ప్రయోగము.

భా. తనయజనపరిత్రాణము = పుత్త్రజనరక్షణమును, అర్థించి, దళిత = పోఁగొట్టఁబడిన, అపత్య = పుత్త్రులయందుఁగల, అనురక్తిఙ్ = వాత్సల్యముగలదాని, అక్కఙ్ = కుంతిని, ఆక్కందళిత యనుదిక్కున, క. 'నాంతము లైన పదంబుల, పొంతం బై నున్న శబ్దముల కచటతపల్, దొంతి గజడదబ లగున, య్యంత నకారంబు సున్న లభినపదండీ' యనులక్షణమున నకారపుఁబొల్లు సునై నది. ఏయక్షరమున్నఁగాని సున్న నిలువఁ జెప్పవచ్చునందుకు, లయగ్రాహి. 'కమ్మని లతాంతములకు మ్మెునసివచ్చు మధుపమ్ముల సుగీతనినదమ్ముల" అని యాదిపర్వమునందు నన్నయభట్టుప్రయోగము. మహిపుననుగతిఙ్ = రాజువెంటను, మాన్చి, ప్రేమ = ప్రియముచేత, అత్యలఘు = మిక్కిలి యధికమైన, శ్రేయః=పుణ్యమునకు, 'స్యాద్ధర్మస్త్రియాంపుణ్యశ్రేయసీసుకృత' మని అ. సుమిత్ర=లెస్సచెలికాఁడైన, అనఁగాఁ బుణ్యముతోఁ గూడినవాఁడనుట, అనవరత = ఎడతెగని, నయ=నీతిగల, యోగ = ఆత్మయోగముచేత, ఆఢ్యుఙ్ =సంపన్నుఁడైనవాని, రాముఙ్ =మనోహరుని, ఆత్మేశుఙ్ =తనపతిని, తోడ్కొంచుఙ్, స్వస్థానమునకుఙ్ =స్వర్గస్థానమునకు, చనియెను.

తే. అట్లు తండ్రిచేత విసృష్టులైనయట్టి
రాజకుమారులు సహజనసీకయాత్రc
బూని సంయమీశ్వరనీయమానులగుచుc
జనిరి నిజపురమునకు విషాద మొదవ. 14

రా. తండ్రిచేత, విసృష్టులైనయట్టి=పంపcబడినట్టి, రాజకుమారులు=రామలక్ష్మణులు, సహజన్=కులాచారయోగ్యమైన-స్వభావసిద్ధమైన దనుట, అనీక యాత్రను=యుద్ధయాత్రను, "అస్త్రీయాంసమరానీకరణాః" అని అ. సంయమీశ్వర=విశ్వామిత్రునిచేత, నీయమానులు=తోడ్కొనిపోcబడువారై, నిజపురమునకున్ = అయోధ్యకు. విషాద మొదవన్=ఖేదమగునట్లుగా. చనిరి.

భా. అట్లు, తండ్రి చేతన్=పాండురాజుచేత, విసృష్టులైనయట్టి=విడువcబడినట్టి, తండ్రి చచ్చినవారనుట, రాజకుమారులు=ధర్మజభీమార్జుననకులసహదేవులు, సహజనసీకయాత్రన్=తల్లియైన కుంతితోcగూడిన యాత్రను పూని, సంయమీశ్వరులచేత, నీయమానులగుచున్=తోడుకొని రాcబడినవారై, విషాద మొదవన్=ఖేదపడుచును, నిజపురమునకున్ = హస్తినగరమునకు, చనిరి.

సీ. అత్తెఱంగున జను నప్పుడు గమనార్త
నవపువ్వులను విని తత్పథంబు
నందు మహప్రౌఢి మందాటకమహోభ
హరితాంగసమృద్ధిc గరముమించు
సముదగ్రతరబల సంపద నెదురుగాc
గనిజపితృజ్యేష్ఠుc డనుప నతని
ప్రియముగా రాముసంశ్రితధర్మగుణమైన
యమ్ము బుధాళికి సమ్మదకర
ఆ. మగుచుc బరcగె నమ్మహాబలముదము భ
జించి యసురనగరిc జేర నంత

నక్కుమారు లరిగి రావలమానని
గాఢధృతినిమానికథలు వినుచు. 15

రా. మదప్రౌఢిమన్ = గర్వోద్రేకముచేత, మహేభ = మత్తేభముల యొక్కయు, హరి = సింహములయొక్కయు, శత = నూఱులసంఖ్యలైన, అంగ = శరీరములయొక్క, సమృద్ధిన్ = స్ఫూర్తిచేత, కరము మించు, సముదగ్రతరబలసంపదను = అత్యంత బలసమృద్ధిగలదాని, తాటక నెదురుగాఁ గని, జపితృజ్యేష్ఠుఁడు = మునిశ్రేష్ఠుఁడైన విశ్వామిత్రుఁడు, అనుపఁగా నతని ప్రియముగా, రాము = రామునియొక్క, సంశ్రితధర్మగుణమైన = వింటియల్లె యందు సంధింపఁబడిన దనుట "మౌర్వీజ్యా శింజినిగుణః" అని అ. అమ్ము = బాణము, బుధాళికిన్ = దేవశ్రేణికి, సమ్మదకర మగుచు, అమ్మహాబల = తాటక, ముదముభజించి, అమరనగరిన్=స్వర్గమును, చేరన్ = చేరునట్టుగా, పరఁగెన్ = పఱచెను. అంతన్, అక్కుమారులు = రామలక్ష్మణులు, మానని = ఉడుఁగని, గాఢధృతిన్ = అధికసంతోషమున, అవల నరిగిరి.

భా. మదప్రౌఢిచేత మందమౌనట్టుగా, అటక = చరింపుచున్న, "అటగతౌ" అను ధాతువుమీఁద ఘఞ్ప్రత్యయాంతము. మహేభముల యొక్కయు, హరి = గుఱ్ఱములయొక్కయు, శతాంగ=రథములయొక్కయు, "శతాంగః స్యందనోరథః" అని అ. సమృద్ధిన్=అతిశయముచేత, కరముమించు, బలసంపదన్ = చతురంగబలసంపదను, నిజపితృజ్యేష్ఠుఁడు = ధృతరాష్ట్రుఁడు, ఎదురుగాఁగనుప అతని ప్రియము, గారాము, సంశ్రితధర్మగుణమై, నయమ్ము= నీతియు, బుధాళికిన్ = పెద్దలకు, సమ్మదకరమగుచుఁ బరఁగె నమ్మహాబలము, తము, భజించి యమరన్ = కొల్చి యొప్పఁగా, అవలమాన = ఇంచుకంత చలింపుచున్న, "ఆశీమవస్థైభివ్యాప్తౌ" అని అ. నిగాఢధృతిన్ = అధిక ధైర్యముచేత, అక్కుమారులు, మానికథలు=వెంటవచ్చెడు మునులవాక్యములను, వినుచున్, అరిగిరి = హస్తిపురికిఁ బోయిరి.

సీ. ఆరీతిఁ జని తమయానఁగరంబు ప్ర
వేశించి మెలఁగ [illegible]
నస్రపయోధుల నంబకంబుల నాఁగి
తన్మహాశ్రమమునఁ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తే. గౌరవము [illegible] గ్రమమునఁ
[illegible] బ్రీతిఁ గ్రీడ
సలిపి యెల్లప్రొద్దు సన్మానసస్థితిఁ
జాల ధార్తరాష్ట్రలీలఁ దగిలి. 16

రా. ఆరీతిఁజని, తమయాన = తమయాజ్ఞ, "ఆజ్ఞప్తియానతియాజ్ఞ యాన" యని యాంధ్రభాషాభూషణమందుఁ దద్భవములలోఁ జెప్పినది. అస్రప = రాక్షసులైన, యోధులన్ = వీరులను, అంబకంబులన్ = బాణముల చేత, అఁగి = నివారించి, తత్ = ఆ విశ్వామిత్రుని యొక్క, మహాశ్రమ = తపోవనమందుఁగల, తమకు, ఉరువృద్ధులు = అభివృద్ధులను, ఒసఁగెడు బహుళతాపసులయొక్క, హితభాషితముల = ప్రియోక్తులయందుఁగల దీవెనలను చేకొనుచున్, వెండియున్ = మఱియును, నెనరుదొరలు = ప్రియము గూరిన, గౌరవములను, ఒనర్పన్ = మునీశ్వరులు చేయఁగా, సత్ = సత్పురుషుల యొక్క, మానస = మనస్సనెడి మానససరస్సునందుఁగల శ్లిష్టరూపకము. "సితాంశువర్ణై ర్వ్యయతి స్మ తద్గుణైః" అని నైషధప్రయోగము. స్థితిన్ = వర్తన చేత, ధార్తరాష్ట్రలీలన్ = హంససామ్యమును "ధార్తరాష్ట్రాస్సితేతరైః" అని అ. తొలి క్రీడసలిపిరి.

భా. తను, ఆనగరంబు = ఆహస్తినగరమును, ప్రవేశించి, అస్ర = కన్నీళ్లనెడి, పయోధులన్ = సముద్రములను, "అస్రమశ్రు శోణితే" అని అ. అంబకంబులన్ = నేత్రములయందు, "అంబకంబనేత్రశరయోః" అని వి. ఆగి, తత్ = అవ్యథచేతనైన, మహాశ్రమ = అధికమైన బడలికగల, శోక = ఖేదముయొక్కయు, దైన్యముయొక్కయు, భరమున్ = అతిశయమును, "భరోతిశయభారయోః" అని వి. వహియించుటను, తను, గురువృద్ధులు = భీష్మాదులు, ఒసఁగెడు, బహుళతాప = అధిక పరితాపముతోడ, సహిత = కూడిన, భాషితములను, సెనరుదొరలు = సెనరులుగలరాజులు, గౌరవములు = పూజలను, ఒనర్పఁగైకొంచున్, పితృవియోగచింతన్ = పాండురాజు పోయినవిచారమును, ప్రిదిలి = విడిచి, సన్మానసస్థితిన్ = మంచి మనోవ్యాపారముచేత, ధార్తరాష్ట్ర = దుర్యోధనాదులయొక్క, లీలఁదగిలి క్రీడసలిపిరి.

మ. అమితప్రౌఢిగ ధార్మికాగ్రియపితృవ్యాదిష్టవృత్తిన్ మహో
త్తమభక్తిన్ గ్రహియించి శాంతనవసత్త్వశ్రీచమత్కారప
క్త్రిమసౌభాగ్యధురీణతన్మహిమహర్షిస్వాంతరాలోదితో
త్తమసత్క్రీడ లొనర్చి రక్కుమరు లాత్మజ్ఞాతిసఖ్యాభిముఖ్యులై.

రా. అమితప్రౌఢిని, గ = పొందినవాఁడునై, ధార్మిక = విలుకాండ్రలోపల, అగ్రియ = శ్రేష్ఠుఁడైన, "పరార్థ్యాగ్రప్రాగ్రహరప్రాగ్ర్యాగ్ర్యాగ్రీయ మగ్రియ" మని అ. పితృ = దశరథునిచేత, వ్యాదిష్ట = ఆజ్ఞాపింపఁబడిన, వృత్తిన్ = వర్తనను, గ్రహియించి, శాంత = పరస్పరవిరోధములేనివియు, నవ = ప్రాయపువియునైన, సత్త్వ = సింహాది మృగములయొక్క, శ్రీ = సమృద్ధియొక్క, సమూహముయొక్క యనుట, చమత్కార = చెల్లాటములచేత, పక్త్రిమ = పరిపక్వమైన, సౌభాగ్య = ఒప్పిదమును, ధురీణ = వహించిన, తన్మహి = ఆ తపోవనభూమియందున్న, మహర్షి = మునీశ్వరులయొక్క,

స్వాంత=మనస్సుల యొక్క, లీలా=ఉల్లాసమునను, ఉచిత = తగిన, ఉత్తమ సంక్రీడల నొనర్చిరి, ఆత్మజ = బ్రహ్మణ్యులతోడనైన, అతిసఖ్యాఢ్యులై.

భా. అమిత, ప్రౌఢిగన్ = ప్రౌఢియగునట్లుగా, ధార్మిక=ధర్మాత్ముఁడైన, అగ్రియపితృవ్య = పెదతండ్రియైనధృతరాష్ట్రునిచేత, "పితృభ్రాతా పితృవ్యస్స్యాత్" అని అ. ఆదిష్ట-ఉపదిష్టమైన, వృత్తిని, శాంతనవ=భీష్మునియొక్క, సత్త్వశ్రీ = బలసంపదయొక్క, తన్మహిమ = ఆ ధృతరాష్ట్రునిమైశ్వర్యముచేత, హార్ది = సంతోషముగల, ఆత్మజ్ఞాతి = దుర్యోధనాదులతోడనైన, కడమ సరి.

శా. శశ్వద్విస్ఫురిత స్వబాహుబలభీష్మప్రౌఢచాపక్రియల్
విశ్వామిత్రవితానవిఘ్నభయవిశ్లేషం బొనర్పన్ జగ
ద్విశ్వాస్యస్థితిఁ జాలి యున్కి నటులర్వీరార్భకుల్ గాంచి ర
త్యైశ్వర్యాహమికావిశృంఖలవిహారారంభ విస్రంభముల్.

రా. స్వబాహుబలముచేత, భీష్మ = భయంకరములైన, ప్రౌఢచాపక్రియలు, విశ్వామిత్రునియొక్క, వితాన = యజ్ఞముయొక్క, "క్రతువిస్తారయోరస్త్రీ వితానం త్రిషుతూచ్ఛకే" అని అ. అర్వీరార్భకుల్ = ఆరామలక్ష్మణులు, అత్యైశ్వర్య = ఈశ్వరకృత్యము నతిక్రమించిన, 'అత్యాదయః క్రాంతాద్యర్థే ద్వితీయయా" అని ద్వితీయాతత్పురుషము. ఐశ్వర్యశబ్దము "గుణవచన బ్రాహ్మణాదిభ్యః ష్యఞ్" అని కర్మధారయమందలి ష్యఞ్ప్రత్యయాంతము. అహమికా = అహంకారముచేత, విశృంఖల = అనివారితములైన, విహారారంభ = క్రీడోద్యోగములయందుఁగల, విస్రంభములు = అసంకోచవృత్తుల ననుట, కాంచిరి.

భా. భీష్మునియొక్క, విశ్వ=సమస్తమైన, అమిత్ర=శత్రువులయొక్క, వితాన=సమూహముచేతనైన, అర్వీరార్భకుల్=కౌరవపాండవులు, అత్యైశ్వర్యమును, అహమికా = పరస్పరాతిశయాహంకారమును, విశృంఖలవిహారము

లను, ఆరంభములయందుఁగల, విస్రంభములు = విశ్వాసములను, "సమౌవిస్రంభవిశ్వాసౌ" అని అ. సిద్ధఫలములైన యుద్యోగముల ననుట, గాంచిరి.

సీ. ఇక్ష్వాకుని నయ్యన్నదమ్ములపాపల
వార్యఖేలల నతివ్యాప్తమైన
యాసవనక్షోణియందును సరసుల
గరిడి నిష్టపురాణపరిచితిఁ బ్రియ
మందెడుసమయంబునం దాటకాకుమా
రులలోలసద్బలరూక్షి నెందు
మాఱుగ్గడికే గొప్పమాఱుభీమోద్ధతి
ప్రబలంగఁ దారాసరణి మెలంగఁ
ఆ. గడఁక చాలక కడుఁ గలఁగెడు తాపస
నాథహృదయవర్తనంబు పరము
గాఁగఁ దేర్చి బాధకలితసుయోధనా
దు లగు రాజసంసదులు గడంగి. 19

రా ఇక్ష్వాకుని, అయ్యన్నదమ్ములు = ఆరామలక్ష్మణులు, అపాపలవ = పాపలేశరహితులైన, ఆర్య = పెద్దలయొక్క, ఖేలలన్ = విహారములచేత, అతివ్యాప్తమైన, ఆసవనక్షోణియందున్ = ఆయజ్ఞభూమియందు, సరసులగరిడిన్ = రసికులవెంబడిని, ఇష్ట, పురాణపరిచితిన్=పురాణశ్రవణము వలన, ప్రియమందెడు సమయంబున, తాటకాకుమారులు = సుబాహుమారీచులు, అలోల=చలింపని, సద్బల=మంచిసేనయొక్క, భీమ=భయంకరమైన, తారాసరణిన్=ఆకాశమున, మెలంగఁగా, తాపసనాథ=విశ్వామిత్రునియొక్క, హృదయవర్తనంబు తేర్చి, బాధకలిత = మిక్కిలిఁ జేయఁబడిన, సుయోధ = శూరులయొక్క నాదులు = సింహనాదముగలవారనుట, కలితప్రారంభులై రని ముందటిపద్యములోఁ గ్రియ.

భా. ఇమ్మాడ్కిని, అన్నదమ్ములపాపలు = కౌరవపాండవులు, అవార్య = విశృంఖలమైన, ఖేలలన్ = విహారములయందు, ఆసన్ = అపేక్షచేత, వన క్షోణియందున్ = ఉద్యానవనభూమియందు, సరసులన్ = కొలఁకులయందును, గరిడియందును, ఇష్టపురాణ = వేడుకయొక్క, పరిచితిన్ = ఎడతెగమిచేత, సమయంబునందున్, ఆటను నా కుమారుల లోలసద్బలనిరూఢిచేత, భీమోద్ధతి= భీముని యౌద్ధత్యము, ప్రబలంగన్, తారు = తాము, అసరణిన్ = అరీతిని, మెలంగ, కడఁక = ధైర్యము, చాలక, తాపసనాథ = విచారయుక్తమైన, హృదయవర్తనంబు తేర్చి, బాధ = సంహరించెదమనెడి ప్రతిజ్ఞచేత, 'భృశప్రతిజ్ఞయోర్బాధ" మని అ కలిత = కూడిన, సుయోధనాదులు = దుర్యోధనాదులు.

మ. అసమామ్నాయనయాధ్వరక్షణవిభూతాపాదిస్తైు మించు రా
క్షసకర్మంబునకుం దలంకక సమగ్రస్థైర్యధౌరేయమా
నసులై డెందములోనధర్మపటిమం దద్భీమసేనాంగద
ర్పసముద్రేకము రూపుమాపఁ గలితప్రారంభులై రంతటన్.

రా. అసమమైన, అమ్నాయనయ = వేదవిధిగల, "శ్రుతిః స్త్రీ వేద ఆమ్నాయః" అని అ. అధ్వరక్షణ = యజ్ఞోత్సవముయొక్క, "నిర్వ్యాపార స్థితౌ కాలవిశేషోత్సవయోః క్షణః" అని అ. రాక్షసకర్మంబునకున్ = రాక్షసుల యత్నములకు, తలంకక, ధర్మపటిమన్ = వింటినేర్పుచేత, తత్ = ఆరాక్షసుల యొక్క, భీమ = భయంకరములైన సేనలయొక్క, అంగ = అంగములైన రథకరితురగపదాతులయొక్క, దర్పసముద్రేకమును రూపుమాప డెందములోన, కలితప్రారంభులైరి = ఉద్యోగించి రనుట.

భా. అసమ = సరిలేని, ఆమ్నాయ = కులముయొక్క, "ఆమ్నాయ స్సంప్రదాయకః" అని అ. నయాధ్వ = నీతిమార్గముయొక్క, రక్షణమునకు,

రాక్షసకర్మంబునకున్ = క్రూరకృత్యమునకు, లోను, అధర్మపటిమన్ = అధర్మప్రవేర్పుచేత, కడమ సులభము.

ఉ. తోరపుటల్క నారిపులు దోష్మిగఁ బైపయిఁ గ్రమ్మ వారిలీ
లారణవృత్తిఁ గిట్టి కడు లావరి భీముఁడు రామభద్రుఁ డే
పారెడువేడ్కతో నెరసె నప్పుడు కాండపటుప్రహారదు
ర్వారవిధిన్ సుబాహుఁడనువాఁడిలసద్గతి గాంచి మించఁగన్.

రా. అరిభీముఁడు = రామభద్రుఁడు, అప్పుడు, కాండ = బాణముల యొక్క, సుబాహుఁడనువాఁడు, ఇలసద్గతి గాంచి మించఁగా, కడున్, లావు = బలిమిని, నెరపెనని యన్వయము.

భా. తోరపుటల్కను, అరిపులు = దుర్యోధనాదులు, వారిలీలా = జలక్రీడయందగు, రణవృత్తిన్ = పోరాటముచేత, పైపయిఁ గ్రమ్మఁగాఁగడు లావరి, రామభద్రుఁడు = మంచియుదృష్టముగల, "స్వశ్రేయసం శివంభద్ర" మని అ. భీముఁడు, సుబాహుఁడను = లెస్సభుజములు గలవాఁడనెడి, వాఁడి = ప్రతాపము, లసద్గతిగాంచి = ప్రఖ్యాతినిగాంచి, మించఁగా, కాండ = ఉదకముయొక్క, "కాండో స్త్రీదండబాణార్వవర్గావసరవారిషు" అని అ. పటుప్రహారవిధిని నెరపెనని క్రిందటి కన్వయము.

వ. అప్పు డతండు మఱియును. 22

క. వెసఁ దజ్జ్యేష్ఠుని నతిసా
హసుని హ్యాదర్పితమహాశుగాశుగవేగో
ల్లసనప్రసభాచరితా
ధిసముద్రనిపాతుఁ జేసె దృఢదోశ్శక్తిన్. 23

రా. తజ్జ్యేష్ఠునిన్ = మారీచుని, ఆశుగాశుగ = వాయవ్యాస్త్రముయొక్క, "ఆశుగౌవాయువిశిఖౌ" అని అ. ఆచరితమైన, అధిసముద్ర = సముద్రమందు, అవ్యయీభావము, నిపాతున్ = పాటుగలవానిఁగా, చేసెను.

భా. వెసను, తత్ జ్యేష్ఠునిన్=దుర్యోధనుని, మహాశుక్ = అధికశోకమనెడి, "మన్యుశోకౌతు శుక్ స్త్రియాం" మని అ. ఆశుగ=బాణములయొక్క, ఆధిసముద్ర = చింతాసముద్రమందు, నిపాతున్=పాటుగలవానిఁగా, చేసెను.

వ. అతఁడును నట్లు బాల్యవేళ యందుఁ గడుం బిఱుదైన యాబలా
ద్ధృతునిదురంబరిస్ఫురణదూలఁ బ్రవర్తిలువేళఁ గ్రొత్తని, త్తతఁ
ననమూఁకతోఁ బాఁపి తాఁ దదజయ్యతాఁ జూచుటన్
భయ్యాపహతమతిఁ గట్టి వైచె వెస నాపగలోన వారితం
బుగన్. 24

రా. అతఁడును = ఆమారీచుఁడును, అబలాద్ధృతుని=రామునియొక్క, దురంబు = యుద్ధము, పరిస్ఫురణ = శత్రుసామర్థ్యము, దూలన్ = కొంచెము పడునట్లుగా, ప్రవర్తిలువేళ, తత్ = ఆరామునియొక్క, అజయ్యత = జయింప శక్యముగాకుండుటను, "క్షయ్యజయ్యౌ శక్యార్థే" అని నిఘంటువు. చూచుటవల్ల, లోనన్ = మనసులోన, ఆపగ=భ్రాతృవధద్వేషమును, అతఁడు, కట్టివైచెను = అణఁచెను, అని యన్వయము.

భా. అతఁడును = దుర్యోధనుండును, అట్లు=పూర్వోక్తప్రకారమున, బలాద్ధృతున్ = భీముని, నిదురన్ = నిద్రచేత, పరిస్ఫురణదూలఁ బ్రవర్తిలు వేళ = ఏమఱి యుండునప్పు డనుట, ఆపగలోనన్ = నదియందు, "స్రవంతీ నిమ్నగాపగా" అని అ. వారితంబుగన్, కట్టివైచెన్ = బంధించిపడవేసెను, కడమ సులభము.

వ. అప్పుడు. 25

క. ఘనవిగ్రహజృంభణమున
ననయము దనకట్లు దెగఁగ నవ్వాహినిఁ గ్రీ

డన గెలిచి వచ్చునబ్బా
లుని గని వెలుఁగంది రత్నలోచనుజనుల్. 26

రా. విగ్రహజృంభణమునన్ = యుద్ధాతిశయముచేత, అవ్యాహినిన్ = రాక్షససేనను, తనరున్, ట్లు = అరీతిని, తెగఁగన్ = తెగిపోఁగా.

భా. విగ్రహ = శరీరముయొక్క, "విగ్రహస్సమరే కాయే విస్తార ప్రవిభాగయోః" అని వి. జృంభణమునన్ = నీల్గుటచేత, కట్లుతెగఁగా, అవ్యాహినిన్ = అనదిని, "స్రవంత్యా మపివాహినీ" ని ఇ. గెలిచివచ్చు = తరించి వచ్చుచున్న.

క. ఆతఁడు చతురాత్మ
భ్రాతృసహాయతఁ గరంబు రంజిలుచుం ద
ద్జ్ఞాతులయాగస్ఫుటవిధు
లీతెఱఁగున జరుగ నిర్వహించె విజయతన్. 27

రా. ఆతఁడు = రాముఁడు, చతుర = సమర్థుఁడైన. ఆత్మభ్రాతృ = లక్ష్మణునియొక్క, తద్జ్ఞ = విశేషజ్ఞుఁడైనవిశ్వామిత్రునియొక్క, అతుల = సరిలేని, యాగముయొక్క, స్ఫుటవిధులను, విజయతన్ = విశిష్టజయముకలవాఁడౌటచేత, నిర్వహించెను.

భా. ఆతఁడు = భీముఁడు, చతుః = నలుగురైన. ఆత్మభ్రాతృ = ధర్మాదుల యొక్క, తద్జ్ఞాతుల = ఆదుర్యోధనాదులయొక్క, ఆగః = అపరాధముల యొక్క, "ఆగోపరాధో మంతుశ్చ" అని అ. స్ఫుటవిధులు = కనిపించుకొని చేయుటలు, "శర్పరేఖరివావిసర్గలోపః" అని విసర్గలోపము జరుగఁగా, విజయతన్ = విజయత్వమును, నిర్వహించెను.

సీ. అతఁడు దానవిహత యైనవసుధయంద
  మును మించు ప్రఖ్యాతి ఘనసమృద్ధిఁ
బనర విశ్వామిత్ర తాపసుహృత్ప్రమో
  దస్ఫూర్తి సాధించి తద్గురుత్వ
శక్తిసంబకఘనాశనిగదాస్యాదులు
  వర్ణింప నెక్కుడై పఱలఁ గాంచెఁ
గావున నవీర్య కలితుఁ డాశత్రుల
  యమ్మనాకులవృత్తి నిమ్ముకొనఁగఁ
తే. జనె నంత ఘనఖ్యాతి భాసిలఁ గృప
నామునిఁ బురస్కరించి నానామహాస్త్ర
గరిమ వడసి రాకుమారు లాగురునిరూఢిఁ
సముకొలిచెఁ దదచ్యుత తేజ మిలను. 28

రా. అతఁడు = రాముఁడు, దానవి= తాటక, హతయైన వసుధయందు= నొచ్చిపోయినభూమియందే, మను = మునుపు, విశ్వామిత్రతాపస = విశ్వామిత్రునియొక్క, హృత్ = హృదయమునకు, ప్రమోదస్ఫూర్తినిసాధించి, తద్గురుత్వశక్తిన్ = ఆయనయొక్కగురుత్వముతోఁ గూడిన సామర్థ్యముచేత, వర్ణింప నెక్కుడై పఱల, అంబక = బాణములైన, ఘన = మేఘములును, అశని = పిడుగులును, గదా=గుదియలును, అసి=చంద్రహాసమును, ఆదులు= మొదలుగాఁ గలవాని, వారుణాస్త్ర-ఇంద్రాస్త్ర-యామ్యాస్త్ర-రౌద్రాస్త్రములు మొదలైనయస్త్రము లనుట, "చంద్రహాసారిష్టయః" అని అ. కాంచెన్ = పరిగ్రహించెను, కావున, అవీర్యకలితుఁడు = రాముఁడు, శత్రులయమ్ము = శత్రుసంహారమును, అనాకులవృత్తిన్ = అనాయాసముననే, చేసెను, స్వతః సిద్ధమైన మహిమగలరఘునాథుఁడు విశ్వామిత్రునివల్ల నస్త్రముల నభ్యసించి శత్రుజయమును జేయుటకు హేతువుఁ జెప్పుచున్నాఁడు, తత్ =ఆ, అచ్యుత=

విష్ణువుయొక్క, తేజము = అంశమయిన రాముఁడు, అంత = అంతైన, రఘునాథునికిని గురువనెడి యనుట, ఘనఖ్యాతిభాసిలన్, కృపన్ = తనదయవలన, ఆమునిన్ = విశ్వామిత్రుని పురస్కరించి యస్త్రగరిమనుబడసి, రాకుమారు = పుత్రునియొక్క, లాగు = రీతిని, ఉరునిరూఢిచేతఁ దిరముకొలిపెను, తాను శిష్యుఁడై విశ్వామిత్రునికిఁ బ్రసిద్ధి గల్పించె ననుట.

భా. అతఁడు = భీముఁడు, తాను, ఆవిహాతయై, నవసుధయందమును = అమృతరీతిని, మించు, ప్రఖ్యాతి = కీర్తి, తనరన్, విశ్వామిత్రతాప = అఖిల శత్రుతాపముయొక్కయుం, సుహృత్ప్రమోద = మిత్రసంతోషముయొక్కయుం, స్ఫూర్తిని సాధించి, తత్ = ఆస్ఫూర్తియొక్క, గురుత్వశక్తిచేత, అఘునాశనిగన్ = దుఃఖము విడిచిన దగునట్టుగా, అంబకున్ = తల్లియైన కుంతికి, దాస్యాదులు = సేవాదులను, కాంచెఁగావున, అవీర్యకలితుఁడు = భీముఁడు, ఆశత్రుల = దుర్యోధనాదులయొక్క, అమ్మను = గాంధారిని, అతులవృత్తి నిమ్ముకొనఁగఁ జేసెన్ = విచారపడఁజేసెను, అంతన్, ఆకుమారులు = కౌరవపాండవులు, కృపనామునిన్ = కృపాచార్యుని, పురస్కరించి యస్త్రగరిమను బడసిరి, తత్ = ఆకుమారులయొక్క, అచ్యుత = జారని, తేజము, ఆగురుని = కృపునియొక్క, రూఢిన్ = ప్రసిద్ధిని, తిరముకొలిపెను, అని యన్వయము.

వ. అంత 29

సీ. సంయమిదివ్యతేజమునఁ గుంభిని జనిం
చినయాదిలక్ష్మి నజేయుఁ డైన
విమలశీలునిరఘువీరకులోత్తంసుఁ
దాగూర్చువాఁ డయితన్నృపాల
వరకుమారకులకుగురువై మనఃప్రీతి
దనర నశ్వత్థామజనకధామ

భీమబాణాసనస్థేమవార్తాప్రవ
ర్తనమనుభవ్యసుధన్వినూత్న
తే. విరచితావధానశ్రుతివీథికలను
ద్రోణులసదాదరైకధురీణుఁ డగుచుఁ
బ్రౌఢి మన్నించె మేదినీపతిసుతులును
దద్ధనుశ్శిక్షపస గాంచుతనముఁ బొదలె. 30

రా. సంయమి = విశ్వామిత్రుఁడు, కుంభినిన్ = భూమియందు, దివ్యతేజమున, జనించినయాదిలక్ష్మిన్ = సీతను, రఘువీరకులోత్తంసున్ = రామునిని, కూర్చువాఁడయి = వివాహము చేయించు యత్నము చేసినవాఁడై, మనః ప్రీతి, గుర్వై = అధికమై, తనరెన్, జనక = జనకుని యొక్క, ధామ = గృహమందున్న, భీమ = పరమేశ్వరుని యొక్క, బాణాసన = వింటియొక్క, స్థేమ = బలిమియొక్క, స్థిరశబ్దముమీఁద నిమన్ప్రత్యయము. వార్తాప్రవర్తనము, అను = అనెడి, సుధన్ = అమృతమును, శ్రుతివీథికలను = కర్ణరంధ్రములనెడు, ద్రోణులన్ = దొన్నెలయందు, "ద్రోణీకాష్ఠాంబువాహినీ" అని అ. ప్రౌఢిమను, నించెన్ = నిండించెను-నిలిపె ననుట.

భా. సంయమిదివ్యతేజమునన్ = భరద్వాజమునివీర్యమున, కుంభిన్ = కలశమందు, జనించి, నయాదిలక్ష్మిన్ = నయాదిగుణసంపదచేత, అజేయుఁడైన విమలశీలుని, నిరఘున్ = అఘరహితుఁడైనవాని, అత్యాశ్చర్యజనకమైన, ధామ = ప్రతాపముచేత, భీమ=భయంకరమైన, బాణాసన = వింటివల్లనైన, స్థేమ=స్థైర్యగుణముయొక్క, వార్తాప్రవర్తనచేత, మను = ఒప్పుచున్న, భవ్యసుధన్వి = మంచి విలుకాఁడైనవాని - ధనుర్ధరుని ననుట, నూత్నమానట్టుగా విరచితమైన, అవధాన = ఎచ్చరికగల, శ్రుతివీథికలనున్ = వేదమార్గవిచారముగలవాని, ద్రోణున్ = ద్రోణాచార్యుని, తన్నృపాలవర

కుమారకులకున్ = కౌరవపాండవులకు, తాను, తూర్పునాఁడయి=ఆప్తుఁడై, గురువై = ఆచార్యుఁడై, తనరన్, మేదినీపతి=ధృతరాష్ట్రుఁడు. మన్నించెను, అని యన్వయము. సుతులును, కాంచుతమిన్ = అభ్యాసాపేక్షచేత, పొదలిరి = వర్తించిరి, కడమ సులభము.

వ. అంతట. 31

మ. గురుసంకల్పము చొప్పు దప్ప కడిమిన్ క్షోణీజనాశ్చర్యవి
స్ఫురణం బొందఁగ నుగ్రకార్ముకవరంబున్ వంపఁగా నెంతే మహా
శరసోత్కర్షరయప్రయుక్తిఁ బొదలన్ సామర్థ్యసంపద్ధురం
ధరుఁ డారామవిభుండు జిష్ణుఁడు సముద్భాసిల్లె నత్యంత
మున్. 32

రా. గురు=విశ్వామిత్రుని యొక్క, సంకల్పము చొప్పు, ఆశ్చర్యవిస్ఫురణము=వింతైన కాంతిగల, క్షోణీజను=సీతను, పొందన్=వరించు నట్లుగా, ఉగ్రకార్ముకవరంబున్=రుద్రచాపమును, వంపన్ = ఎక్కుఁబెట్టుటకును, మహాశరసోత్కర్షరయప్రయుక్తిన్ = అనురాగమహిమ వేగప్రేరణచేత, ఎంతేన్=మిక్కిలి, పొదలన్, అత్యధికమై యుండఁగా ననుట, జిష్ణుఁడు=జయశీలుఁడు, రామవిభుండు, సముద్భాసిల్లెను=సంతసిల్లెను, సామర్థ్యసంపద్ధురంధరుఁడు గనుక నీశ్వరునివిల్లువంచి సీతను వరించెద నని మిక్కిలి తెలివిగలిగియుండె ననుట.

భా. జనాశ్చర్యమైన, విస్ఫురణంబు = ఖ్యాతిని, పొందను, శర=బాణములయొక్క, రామవిభుండు=మనోజ్ఞ కాంతిగలవాఁడు, జిష్ణుఁడు=అర్జునుఁడు, సముద్భాసిల్లెన్=లెస్సగాఁ బ్రకాశించెను క. 'సల్లలితైకపదముపై, నిట్లుండుట యగుట యనఁగ నొల్లెడఁ జను రా, జిల్లుట ప్రభవిల్లుట శో, భిల్లుట వర్తిల్లుటనఁగఁ బెనుపై యగునికి' నని యాంధ్రభాషాభూషణమందుఁ గ్రియాపదములలోఁ బ్రభవిల్లుట యని యెత్తినాఁడు గనుక నుపసర్గముతోఁ గూడ జెప్పినాఁడు.

సీ. అప్పు డేమి చెప్ప నన్యాసాధ్యతద్ధను
ర్వ్యాప్తి సర్వక్షత్రవంశ్యులందు
మిగులఁ గర్త్రాసహ్యముగఁ బర్వె నతఁడు త
న్మహిమపెంపునరాతి మత్సరవిధి
నాత్మలోఁ సరకు సేయక సంభ్రమించె స
న్మునికృప జనకునింటను వివాహ
మగుటకు మున్ను తదంబకాశ్చర్యమం
త్రమహాత్త్వకృతచండధామయుక్తి
తే. నుదయ మందినమేటి నన్యులకలఁగునె
యరయ ని ట్లర్కసంతతి ఖ్యాతిమహిమ
ధాత్రిపైఁ గుంద సూతసంతానభావ
గణనఁ బ్రబలుట తత్పోషకారణమున. 33

రా. అతఁడు = రాముఁడు, తత్ = ఆవింటియొక్క, మున్ను = మునుపు, మహిమపెంపును, అరాతి = శత్రులయొక్క, మత్సరవిధిన్ = తనజయమును సహింపనివారితోడిద్వేషమును, సరకుసేయక జనకునింట వివాహమగుటకు, సంభ్రమించెన్ = త్వరపడెను, ఇంకఁ గవివాక్యము. తదంబక = ఆవిశ్వామిత్రుని బాణములయొక్క, ధామయుక్తిన్ = ప్రతాపయోగముచేత, ఉదయ = అభ్యుదయమును, అందిన మేటి = రఘునాథుఁడు, అన్యులకున్ = పరులకు, అలఁగునె = లోపమునా, ఇట్లు, అర్కసంతతి = సూర్యవంశముయొక్క, ఖ్యాతి = మహిమ, తత్పోషకారణమునన్ = ఆరాముఁడు పోషించుటవల్ల ధాత్రిపైన్, కుంద = మొల్లలయొక్కయు, "మాఘ్యంకుంద" మని అ. సూత = పాదరసముయొక్కయు, "రసస్సూతశ్చ పారదే" అని అ, సంతాన = కల్ప వృక్షములయొక్క, భా = కాంతియొక్క, అపగణనన్ = తిరస్కారమువల్ల ప్రబలుట.

భా. తత్=ఆయర్జునునియొక్క, ధనుర్వార్త మిగుల, కర్ణాసహ్యముగఁ బర్వన్ = కర్ణునికి నసహ్యము గాఁబరఁగ, అతఁడు = ఆకర్ణుఁడు, తన్మహిమ = ఆధనుఃప్రావీణ్యముయొక్క, పెంపును, నర=అర్జునుమీఁదనున్న, మత్సరవిధిచేత సరకుసేయక సంభ్రమించెను, ఇంకఁ బూర్వకథాసూచనముగాఁ గవివాక్యము- తత్ = ఆయర్జునునియొక్క, అంబన్ = తల్లియైనకుంతికి, వివాహముగుటకు, మున్ను = మునుపే, జనకుని = కుంతిభోజునియొక్క, ఇంటను, సన్ముని= దూర్వాసునియొక్క, కృపన్=అనుగ్రహమువల్ల, ఆశ్చర్యమంత్రమహత్త్వకృతమైన, చండధామయుక్తిన్ = సూర్యయోగముచేత, ఉదయమందిన = పుట్టిన, మేటి = కర్ణుఁడు అన్యుల కలఁగునె, కాకుస్వరము. అర్కసంతతి = సూర్యపుత్త్రుఁ డనెడి, ఖ్యాతి = మహిమ, కుందన్ = అణఁగఁగా, సూతసంతానభావ = సూతపుత్త్రత్వముచేతనైన, గణనన్ = ఎన్నికచే, ప్రబలుట, తత్ = ఆసూతునియొక్క, పోషకారణమున.

చ. అది యటు లుండెఁ గన్గొనుసమస్తజనుల్ దమలోన ఫల్గును
న్మదఘనశత్రుభంగగరిమన్ గురుదక్షిణ సేసి యొప్పుశ
శ్వదనఘుఁ జారుమూర్తి మనువంశవతంసు నుతించి రిమ్మహా
భ్యుదయునిఁ గన్న నెంతలరునో జనకుం డనుచింత సంధిలన్

రా. జనులు, తమలోను, అఫల్గున్=సారవంతుని, "అసారం ఫల్గు" అని అ. ఉన్మదఘన, గురు = విశ్వామిత్రునికి, మనువంశమునకు, యోజన సులభము.

భా. మదఘన = గర్వపూర్ణుఁడైన, శత్రు = ద్రుపదునియొక్క, భంగ= పరాజయముయొక్క, గరిమన్ = అతిశయముచేత, మను = మనెడి, వంశవతంసున్ = తనవంశమునకు శేఖరమైనవాని, ఫల్గునున్ = అర్జునుని, కన్నన్ = చూచినను, జనకుండు=పాండురాజు, ఎంతలరునోయనను, చింత=

విచారము, సంధిలఁగా నుతించిరి, అర్జునుఁడు ద్రుపదునిఁ బట్టితెచ్చి ద్రోణునకు గురుదక్షిణచేసినాఁడని విస్తారముగా నాదిపర్వమందుఁ జెప్పినారు గనుక.

వ. అంత. 35

సీ. తనయకలుషయత్న ఘనతరనిర్బంధ
మున రాజు పనుచుటయును గపటధు
రావారణావతారచితాతిమంజులా
క్షామయశోభిప్రశస్తధామ
ఘనకేళికలనుండఁ గణ్యుఁ డాత్మస్వామి
యనియు నిజోచితియును గణించి
యురుతరాదరము సేయుచు భ్రాతృయుతముఁగా
నమ్మనువంశరత్నమ్ముఁ గొంచు
తే. నరిగె సపరిచ్ఛదముగ రాజాన్వయముని
తనదుసుఖదుఃఖవిరహవర్తనలు సరకు
గొనక సమవర్తితనయుండుజనకుఁ డేలు
పురమున కరాళగతివాసిసరళసరణి. 36

రా. తన, అకలుష=ధర్మార్థమైన, యత్నముయొక్క, నిర్బంధమునన్= బలాత్కారముచేత, రాజు = దశరథుఁడు, పనుచుటయును, కపటధురా= కపటభారమును = అధర్మమును, "ఋక్పూరబ్ధూఃపథామానక్షే" అనుసూత్రమున అకారాంతము. వారణ=మాన్పనటువంటి, అవతార = మత్స్యాద్యవతారములచేత, చిత = సంపాదింపఁబడిన, మంజుల = సుందరమైన, అక్షామ= అధికమునైన, యశస్సుచేతను, అభిప్రశస్తమైన, ధామ = మహిమచేతను, "గృహదేహత్విట్ప్రభావా ధామాని" అని అ. ఘనమైన, కేళికలనుఁడు =

క్రీడావిధిగలవాఁడు, అగణ్యుఁడు = అమేయుఁడైన. ఆత్మస్వామి = పరబ్రహ్మమైనవాఁడు. అనియు గణించి, అమ్మనువంశరత్నమ్ముఁ = రాముని, భ్రాతృయుతముగాఁ = లక్ష్మణసహితముగా, రాజాన్వయముని = విశ్వామిత్రుఁడు, సపరిచ్ఛదముగఁ = నిజపరిజనముతోఁగూడ, కొంచు నరిగెఁ = తోడ్కొని పోయెను, తనకు, సుఖదుఃఖవిరహవర్తనలు, "ద్వంద్వాంతే శ్రూయమాణం పదం ప్రత్యేకమభిసంబధ్యతే" అను న్యాయమున, సుఖవిరహదుఃఖముయొక్కయు విరహసుఖముయొక్కయు వర్తనలను, సరకుగొనక, సమవర్తితన = సమవర్తిత్వమునే, ఉండు, జనకుఁ డేలుపురమునకుఁ = మిథిలకు, అరాళగతివాసి = వక్రమార్గమును బాసి, సరళసరణిఁ = చాయ తెరువున, అరిగె నని క్రిందటి కన్వయము.

భా. తనయ = దుర్యోధనునియొక్క, కలుషయత్న = పాపయత్నము కొఱకు, ఘనతరమైన నిర్బంధముచేత, రాజు = ధృతరాష్ట్రుఁడు, కపటధురా = కపటభారముచేత, వారణావతమందారచిత్రమైన, అతిమంజు = అతిమనోహరమైన, లాక్షామయ = లక్కచేత నిబిడమైనదై, ప్రాచుర్యార్థమున మయట్టు, శోభి = ప్రకాశించుచున్న, ప్రశస్త = యోగ్యములునైన, ధామ = గృహములయందుఁ గల, ఘనకేళికలను = అధికక్రీడలచే, ఉండఁ = ఉండెడు కొఱకు, పనుచుటయుఁ = అంపుటను, ఆత్మస్వామి = తనకుఁగర్తయైన ధృతరాష్ట్రుఁడు, గణుఁడు = ఆదరణీయుఁడు, అనుటను, నిజోచితియుఁ = ధార్మికుఁడైన తనకు నుచిత మాటను, గణించి, భ్రాతృయుతముగాఁ = భీమార్జుననకులసహదేవ సహితముగా, వంశరత్నమైన, అమ్మఁ = కుంతిని కొంచుఁ = తోడ్కొంచు, రాజాన్వయముని = రాజర్షి, సమవర్తితన యుండు = ధర్మజుఁడు, జనకుఁడేలుపురమునకుఁ = పాండురాజేలినవారణాపట్టణమునకు, పాండురాజు వారణావతము నేలినవాఁడని భారతమం దున్నది గనుక, అరాళ గతివాసి = విచారపడక, సరళసరణిఁ = ఋజువర్తనచే, అరిగెను.

తే. పరమమునియతివశతమన్యుగతిహేతు
వున మహాశాపహతిఁ జేసి తనువికృతిగ
నున్న నేల యంత వచింపనొగి నరు దని
తత్కథల్ రుచిగొనుచు రాట్తనయులంత. 37

రా. పరమముని=గౌతమమునియొక్క, శివ = అహల్య, శతమన్యు= ఇంద్రునియొక్క, రతిహేతువగుమహాశాపహతిఁజేసి, తనువికృతిగ నున్న= దేహవికారతఁ జెందియున్న. నేల=భూమి, అంత వచింపన్ =అంతటను జెప్పఁగా, రాట్తనయులు, అందుఁగన్ = ఆభూమియందు, తత్కథల్ =ఆవిశ్వామిత్రుఁడు చెప్పినయహల్యాజారత్వప్రసంగములను, రుచిగొనుచు.

భా. నియతివశత = దైవాధీనత, పరమము=అలంఘ్యమనుట, మన్యు= శోకమును, రతి= వేడుకయును గల్గి, హేతువునన్ =కారణము చేతను, మహాశా= పేరాసయొక్క, అపహతిఁజేసి = వ్యర్థతఁజేసియుండియు, తనువికృతిగన్ = దేహవైవర్ణ్యముగా, ఉన్నన్ = ఉండినను, ఏల = ఏమిటికి, అరుదని = ఆశ్చర్యమని, అంత వచింపఁగా, అందున్ = ఆమార్గమందు, తత్కథల్ = ఆ ధర్మరాజుకథలను, రుచిగొనుచున్ = ఆదరింపుచు, రాట్తనయులు = రాజకుమారులు, అరుగునప్పు డని ముందరిపద్యమున కన్వయము.

సీ. ఆలీల నలరుచు నరుగునప్పుడు తత్పు
రస్ఫూర్తి మిగులఁ జిత్రం బొనర్చె
రమణీయ మైనయా రామపాదపరాగ
మాశాపవారణ మాచరింప
నాయతవసుశోభ నాకృతియును సర
సీకృతమానస ప్రీకలనయు
ఘననవరత్నకాంచనధామశోభన
వన్యాభరణవైభవస్ఫురితయు

ఆ. విపులతరపయోధరపదవ్యతిక్రమ
కరనవాంశుకాంతవరణనిరతి
శయసముపన్నతియును నయి వారలందఱు
గౌరవమునఁ దన్నుఁ గనుఁగొనంగ. 33

టీ. అప్పుడు, తత్ = వారియొక్క, స్ఫురత్ = మెఱయు, స్ఫూర్తిక్ = ప్రకాశించుటచేత, ఆరామపాదపరాగము ఆశాపవారణమును నాచరింపఁగా, ఆయతివ = అహల్య, సరసీకృతమానసహ్రీకలనయుక్ = పచ్చిగాఁ జేయఁబడినమనోలజ్జాస్థితిగలది, రత్నములయొక్కయు, కాంచన=బంగారుయొక్కయు, ధామ = కాంతివంటికాంతిగలది, పద్మరాగమూర్తిచ్ఛాయగల యధరదంతము లును, సువర్ణచ్ఛాయగలదేహమును గలది, శోభనములైన. వస్త్ర = వస్త్రవము లైన నారచీరెలు మొదలయిన, ఆభరణ = అలంకారముయొక్క "అలంకారస్త్వాభరణ" మని అ. వైభవముచేత స్ఫురితయు, "సరసిజమనువిద్ధం శైవలేనాపిరమ్యం మలినమపిహిమాంశోర్లక్ష్మలక్ష్మీంతనోతి, ఇయమధికమనోజ్ఞావల్కలేనాపి తన్వీ కిమివహిమధురాణాం మండనంనాకృతీనా" మ్మని కాళిదాసును శాకుంతలమందుఁ జెప్పినాఁడు గనుక, పయోధరపదవ్యతిక్రమకర = కుచస్థలాతిక్రమమును జేయుచున్న - జాఱుచున్నదనుట, నవ = మనోహరమైన, అంశుకాంత = పైఁటయొక్క, వరణ = కప్పుటయందు, నిరతి = ఆసక్తిగల, శయ = హస్తములయొక్క, "పంచశాఖశ్శయః పాణిః" అని అ. సముపన్నతియును = ఉపచారముగలదియు, ఐ, చిత్రంబొనర్చె నని క్రిందటి కన్వయము.

భా. అలరుచుక్ = వికారరహితుఁడై, తత్పూర = ఆవారణావతము యొక్క, స్ఫూర్తి, ఆరామ = ఉద్యానవనములయందున్న, పాదప = వృక్షములయొక్క, రాగము = వర్ణము, 'రాగోనురక్తౌమాత్సర్యే క్లేశాదౌ లోహితాదిషు" అని వి. ఆశా = దిక్కులయొక్క, అపవారణము = ఆచ్ఛాదనమును, "అంతర్ధిరపవారణ" మని అ. ఆచరింపక్, ఆయతి=ఉత్తరకాలఫలము

చేతను, శోభనాకృతియు, సరసీ = కొలంకులచేత, కృతమైన, మానస=మానస సరస్సుయొక్క, శ్రీలనయుక్ = లక్ష్మీస్థితిగలదియు, రత్న కాంచనముల యొక్క, ధామ = గృహముయొక్క, శోభక్ = శృంగారముచేత, అవని = భూమికి, ఆభరణములైన వైభవములచేత, స్ఫురితయు, పయోధరపదవీ = మేఘమార్గముయొక్క, అతిక్రమమును, కర = చేయుచున్న, నవాంశువుల చేత కాంత = మనోహరమైన, వరణ=కోటయొక్క, నికరికయు, సమున్నతి యుక్ = ఔన్నత్యముగలదియు,ఐ, పురసూక్తి చిత్రంబొనర్చె ననియన్వయము.

తే. హరిపురాభోగవార్త పెంపున వారి
మదిఁ బొడమఁ దలపోసి పట్టిది యటంచుఁ
జెలువసంకోచవిభవవైచిత్రిఁ బరఁగఁ
బరఁగు నానగరంబు గన్పట్టఁ జూచి. 39

రా. హరి=ఇంద్రునియొక్క, పురాభోగ=తొంటిసంభోగముయొక్క, వార్త పెంపు, వారి=రామానుగులయొక్క, మదిఁబొడమఁగా, పట్టు = పరపురుష సంగతివల్లనైనదూషణ, ఇది యటంచుఁజెలువ, సంకోచవిభవ = మిక్కిలి కొంకుచేతనైన, వైచిత్రిక్ = వింతలాగుచేత, పరఁగు = ప్రవర్తిల్లుచున్న, ఆన = ఆజ్ఞ, కన్పట్టఁజూచి, నుతిచేసి రని ముందటిపద్యమున కన్వయము.

భా. చెలువు = ఒప్పిదము, పరఁగక్, ఆనగరంబును జూచి, హరిపుర = అమరావతియొక్క, ఆభోగ=విరివియొక్క, వార్త పెంపు మదిఁబొడమ. "సదృశాదృష్టచింతాద్యాః స్మృతిబీజస్యబోధకాః" అను న్యాయముగనుక, అట్టిది= అమరావతివంటిది, అటంచుఁ దలపోసిరి.

తే. అనిశశివవాస మైనపుణ్యపురమణివ
ఘూపహాస్మృతి వనుచు నాయవకలంక
మానసోత్కర్షయుక్తులనూనసుతులు
సేసి యందఱు తత్పురస్థితినిఁ బరఁగ. 40

రా. అనిశశివవాసమైన = నిరంతరశుభప్రదమైన, పుణ్యపురమణివి = పుణ్యాంగనవు, అఘాపహస్మృతివి = పాపహరణమైన స్మరణగలదానవు; "అహల్యా ద్రౌపదీ సీతా" అని స్మృతిగనుక, అనుచున్, అయప = అయమ యొక్క, కలంక = కలఁక, మానన్ = మానునట్లుగా, సోత్కర్షయుక్తులచేత, ఊనన్ = మనస్సున స్థిరమగునట్లుగా, నుతులు సేసి, తత్ = ఆయహల్యయొక్క, పురస్థితినిబరఁగన్ = ముందర నుండఁగాను, ఉనిరి.

భా. శివవాసమైన = రుద్రనివాసమైన, పుణ్యపురమణివి, కాఁగా, అఘాపహస్మృతివి యనుచున్, అపకలంక = నిష్కళంకమైన, మానస = హృదయముయొక్క ఉత్కర్షతోడ, యుక్తులు = కూడినవారు పాండవులు, అనూననుతులు=అధికస్తోత్రములను, చేసి, తత్పురస్థితిని బరఁగన్ = ఆపట్టణమున నుండఁగా.

క. చనునెడ శ్రీరాముఁడు పా
వనినవనిజరూపవైభవశ్రీ నుల్లం
బున నిడి దానవిచిత్రా
తనురాగప్రౌఢి వచ్చి తనుఁ బైకొనఁగన్. 41

రా. శ్రీరాముఁడు, పావనిన్ = పవిత్రమైనదాని, అవనిజ = సీత యొక్క, రూపవైభవశ్రీని, ఉల్లంబుననిడి, దానన్ = ఆమనస్సుననుంచుటచేత, విచిత్రమైన, అతనునివల్లనైన, రాగప్రౌఢి = మోహాతిశయము, తనుఁబై కొనఁగా, అనుమతించెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. శ్రీరాముఁడు = కాంతిచేత నొప్పెడువాఁడు, పావని=భీముఁడు, నవ, నిజ = స్వకీయమైన, శ్రీని, చిత్రమైనయతనురాగప్రౌఢిగలదైన, దానవి = హిడింబ, పైకొనఁగా.

సీ. ఆసమయమున నే మని చెప్ప నరుదెంచి
చూడ నద్భుతతమస్ఫూర్తి యగుచుఁ
దజ్జ్ఞాతియమితచేతఃకళంకుండు త
ద్గృహామేధితద్వేషమహిమపేర్మి
ననలసముత్ప్రీతిహతముఁ గావింపంగ
నంచితానఘవిధి నంచితార్థ
సందర్శనుఁడు గామినిఁ గామించి సహింప
నొప్పంగఁ జేకొనియెను రాకొమరులు

తే. నతనియాదరక్రియ గాంచి యంతఁ జనిరి
స్వీయగురువరోత్తముఁగఁ బిమ్మట విసృష్టు లగుచు
విదురజనదర్శితోదితవిపినవీథి
నలఁత యెఱుఁగక దక్షిణానిలజధృతిని. 43

రా. ఆ సమయమున, సత్ = అశాపమోక్షప్రకారమును, జ్ఞ = ఎఱిఁగినవాఁడై, తద్గృహామేధ = ఆయహల్యాపతిగౌతముఁడు, చూడనద్భుతతమస్ఫూర్తియగుచున్ = చూడరాని తేజస్సుగలవాఁడౌచును, అనలస=అధికమైన, ముత్ = సంతోషముయొక్క, "ముత్ప్రీతిః ప్రమదోహర్షః" అని అ. వృత్తి, తత్ = ఆయహల్యయందుఁగల, ద్వేషమహిమపేర్మి నిహతముగావింపఁగా, అంచిత = పూజితమైన, అనఘవిధిచేత, సంచిత = సంపాదింపఁబడిన, అర్థసందర్శనుఁడు = తత్త్వజ్ఞానముగలవాఁడు, "అర్థోభిధేయరైవస్తుప్రయోజననివృత్తిషు" అని అ. "దర్శనంనయనస్వప్నబుద్ధిధర్మోపలబ్ధిషు" అని వి. కామినిన్ = అహల్యను, చేకొనియెను, రాకొమరులు = రామలక్ష్మణులును, అతని = గౌతమునియొక్క, ఆదరక్రియ = ఆదరణను, కాంచి, స్వీయగురుయుత్తముగన్ = విశ్వామిత్రునితోఁగూడ, తత్ = ఆ గౌతమునిచేత, విసృష్టులగుచు, దక్షిణానిలమువల్ల, జ = పుట్టిన, ధృతిన్ = సంతోషముచేత, అలఁత

యొక్కఁ, విదురఁడన = తెలివిగలవారిచేత, "జ్ఞాతా తు విదురో విందః" అని అ. దర్శిత = చూపఁబడిన, ఉచితమైన, వి = విశేషించిన, పరసరణిక = మంచి త్రోవయందు, చనిరి.

భా. ఎంచి చూడఁదగును, ఇది కవివాక్యము అమితచేతఃకళంకుఁడు, తత్ = ఆధర్మజునియొక్క, జ్ఞాతి = దుర్యోధనుఁడు, అద్భుతమైన తమోగుణముయొక్క, స్ఫూర్తి = ఉద్రేకము గలవాఁడు, అగుటచేత, తత్ = ఆధర్మజునియొక్క, గృహాముల, వృధత్ = వృద్ధిఁబొందిన, ద్వేషశిఖాడయొక్క, పేర్మిక = ఆధిక్యముచే, అనల = అగ్నియొక్క, సముత్పత్తిక = దరికొల్పుటచేత, పాపమును పొందక, అంట = ... యుండిన, లాను, విధిక = ... సుచిత = సూచింపఁబడిన, అర్థసాధ్యమును = ప్రయోజనప్రాప్తి గలవాఁడు, కామిత = కోరుటచేత, నింపన = ... దేవునియొక్క, తత్ప్రవృష్టులగు ... యగ్నిభయము చేత విడువఁబడ్డ ... అగ్నిభయమును తప్పించుకొన్నవారై యనుట, విదురని యొక్క, జన = దూతచేత, గుప్తమైన, వివరసరణిక = బిలమార్గమున, "సుషిరం వివరంబిల" మని అ. దక్షుణ = సమర్థుఁడైన, 'దక్షిణాస్సరళోదారపరచ్ఛందానువర్తిషు' అని వి. అనిలజ = భీమునియొక్క, ధృతిక = ధారణముచేత, ఆరాకొమరులు = పాండవులు, అశని = దుర్యోధనునివల్లనైన, అ, దర = భయముయొక్క, "దరోఽస్త్రియాంభయే శ్వభ్రే" అని అ. క్రియను, కాంచి = ఎంచి, స్వీయగురుయుక్తముగ = తమతల్లితోఁగూడ, ఆవలఁ జేరిరియనుట ముందరిపద్యమునఁ గ్రియ.

ఆ. తొడఁగి యపుడు దాని తోఁబుట్టుగురుతర
సంగరసముదీర్ణ సరణిఁ బరఁగ
వాని నంత గెలిచి స్వగురుకథావర
మమరఁ బ్రమదయుక్తి కనుమతించె. 35

రా. దానితోఁబుట్టు = రాగప్రౌఢితోఁగూడఁ బుట్టునట్టి, గురుతర, సంగరసము = ఆపేక్ష, ఉత్తీర్ణసరణిఁబరఁగ, వానిన్ = అమన్మథరాగసంగ వాంఛలను, గెలిచి = అణఁచి, స్వగురుకథా = విశ్వామిత్రుని గంగాసంభవాది కథలయందుఁగాఁ, ఆదరము, అమరఁగా, ప్రమద = సంతోషముయొక్క, యుక్తికి సనుమతించెను.

భా. దానితోఁబుట్టుగు = హిడింబుఁడు, ఉరుతర, సంగర = యుద్ధమందు, బరఁగ వాని గెలిచి, స్వగురుకథా = సంతిధర్మజులమాటమీఁదనైన, ప్రమద యుక్తికి = హిడింబాసంయోగమునకు, అనుమతించెను.

వ. అంత. 44

తే. ఉరుగుణాద్భుతజనకసుతోదయమహి
మాతిశయము సాధించి పుణ్యజనకాంత
సుగుణ యనిపించుకొనిన భాసురపురమణిఁ
జూపుతగులు వహించె నుత్సుకత నతఁడు. 45

రా. ఉరుగుణాద్భుతుఁడైన, జనకునికి, సుతా = కొమార్తెయైన సీత యొక్క, ఉదయ=పుట్టుటచేతనైన, మహిమాతిశయమును సాధించి. పుణ్యజన= సుజనులచేత, కాంత = మనోహరమైనది, భాసురపురమణిన్ = పురశ్రేష్ఠమైన మిథిలయందు, అతఁడు = రాముఁడు, చూపుతగులు వహించెను.

భా. ఉరుగుణుఁడైన యద్భుతజనకుఁడైన, సుత = ఘటోత్కచుని యొక్క, పుణ్యజనకాంత = రాక్షసస్త్రీ హిడింబ, "యాతుధానః పుణ్యజనః" అని అ. అనిపించుకొనినన్ = పోయినను, అతఁడు = భీముఁడు, భాసురపు రమణిన్ = హిడింబయందు, చూపుతగులు వహించెను = అనురాగము నిలిపెను.

ఉ. అన్నగరంబు ప్రోది దన రారఁగఁ దమ్ములఁ గన్నతల్లి నా
సన్నుతఖేలనుండు వికసన్నయనైకవిలాసగౌరవా

భ్యున్న తిఁ దద్వనాంతమునఁ బ్రోచెఁ గడుం దనశ్రాంతి యాత్మ
లోఁ, నన్నె యయంగణింపఁడు మనస్థిరతన్ వివరించుపూనికన్.

రా. అన్నగరంబు = మిథిలాపురి, ప్రోదిఁదనరారఁగ, తమ్ములఁగన్న తల్లి
నాన్ = పద్మముల కుత్పత్తిస్థానమనఁగా, సన్నుత= ప్రశస్తమైన, ఖేలన్ =
లీలచేత, ఉండు = ఉండెడి, వికసన్నయన = తెలిఁకన్నులయొక్క, ఏక =
ముఖ్యమైన, విలాసగౌరవ = శృంగారాతిశయముయొక్క, అభ్యున్నతిచేత,
తత్ = ఆ పట్టణముయొక్క, వనాంతమునన్ = ఉద్యానవనమందు, ప్రోచెను.
పద్మకాంతిగల నయనములచేతఁ బ్రోచె ననఁగాఁ గటాక్షించె ననుట. లక్షణా
ప్రయోగము. "గిరానుజగ్రాహతరాంనరాధిపః" అని నైషధమందు. తన
శ్రాంతిని, మనస్థిరతన్విన్ = మనస్సున లగ్నమైన స్త్రీని సీతను, వరించు
పూనికన్ = వివాహ మగుయత్నమున, శ్రాంతిని గణింపఁడని యన్వయము.

భా. అన్న=ధర్మరాజు, కరంబు = మిక్కిలియు, తమ్ములను గన్నతల్లిని,
ఆసన్నుతఖేలనుండు = భీముఁడు, నయ = నీతియొక్క, నైక = ఉన్నతిచేత,
ప్రోచెను = రక్షించెను. తన, శ్రాంతి = అలమటను, ఆత్మలోనన్ = మనస్సు
నందు, తెలియ, గణింపఁడు=ఎంచఁడు, పూనికన్ = యత్నముచేత, మనస్థిర
తన్ = మనస్స్థైర్యమును, వివరించును, ఆయనపూనికఁ జూచినను మనస్థైర్య
మేర్పడు చున్న దనుట.

వ. అది యట్లుండె వారలందఱు తత్ప్రకారంబున విపినమార్గ
వర్తనంబునడపి యథోచితగమనంబున. 47

రెంటికి సరి - సులభము.

క. చనిరి పురసవిధిమార్గం
బున సద్ద్విజలీలలు నడపుచు మాధుకరా

శన మొనఁగూర్చుచు నపుడుప
వనసంతతి యలరఁ జేసె వారలయాత్మన్. 48

రా. పుర = మిథిలయొక్క, సవిధ = సమీపమైన. "సదేశాభ్యాససవిధ సమర్యాదసదేశవ" త్తని అని అ. మార్గమందుఁ జనిరి, అపుడు, సత్ = లెస్సైనవి, ద్విజ=పక్షులయొక్క, లీలలను, నడపుచున్ = చేయుచును, భ్రమర సంబంధమైన, "తస్యేద" మ్మని అణ్ప్రత్యయాంతము. ఆశనము = పూఁదేనె ననుట, ఒనఁగూర్చుచు, ఉపవనసంతతి = ఉద్యానపరంపర, వారల=రామాదుల యొక్క, ఆత్మన్ = మనస్సును, అలరఁజేసెను.

భా. పుర=ఏకచక్రపురముయొక్క, ద్విజలీలలు=బ్రాహ్మణవిశేషములను మాధుకరాశనము = భైక్షమును, పవనసంతతి = భీముఁడు, కడమ సరి.

ఆ. అందుదారవృత్తి నందితానేకచ
క్రాగ్రహారహితవిహారమహిమఁ
బ్రచురసారసమదబకదర్పహారితఁ
దనరె సరసు లందఱును నుతింప. 49

రా. అందున్ = ఆ పట్టణమందు, దారవృత్తి = భార్యావర్తనచేత, నందిత = సంతోషితములైన, అనేక చక్రవాకపక్షులయొక్క, "కోకశ్చక్రవాకః" అని అ. ఆగ్రహ=కోపముచేత, అరహిత = విరహితమైన, ఔత్సుక్యముగల దనుట, విహారమహిమన్ = సంచారాతిశయముచేతను, సారస = బెగ్గురులయొక్కయు, మదబకములయొక్కయు, దర్ప = విశృంఖలసంచారము చేతనైన, హారితన్ = మనోహరత్వముచేతను, సరసులు = కొలఁకులు, ఈకారాంతము, తనరెను.

భా. అందున్ = ఆవర్తనలందు, ఉదారవృత్తినంది = సాహసవృత్తిని బొంది యనుట, తాన = భీముఁడు ఏకచక్రాగ్రహారమునకు, హిత = ప్రియ

మైన, విహారవహిమచేత, ప్రచురసార = అధికబలముగల, "సారోబలేస్థిరాంశేచ" అ. సమద = గర్వసహితుఁడైన, బక = బకాసురునియొక్క, దర్పహారతన్ = గర్వాపహారిత్వముచేత, చంపుటచేత ననుట, సరసులు = రసికులు, నుతింపఁ దనరెను.

క. జననేత్రచిత్రదారుణ
వనజగతులనిశలసత్త్వవశత నడచుచోఁ
గన నరుదురమారూఢిం
దనరె జితాంగారపర్ణదర్పోదయతన్. 50

రా. ఇంకఁ బురవర్ణన. జననేత్రచిత్రద, అరుణవనజగతులు = కెందామరల ప్రకారములు, అనిశ = ఎల్లప్పుడు, లసత్త్వవశత = శోభావశత్వము, నడచుచోన్ = నడచెడిచోట, నాపట్టణమందు, కననరుదు = చూడ నశక్యము, జిత = జయింపఁబడిన, అంగార = అగ్నిశకలములు గల = రక్తవర్ణములు గలవనుట, పర్ణ = రేకులయొక్క, దర్పోదయతన్ = గర్వోన్నతి గలవౌటచేత, రమారూఢిన్, లక్ష్మీప్రాప్తిచేత, తనరెను, అరుణపద్మములు నిత్యశోభావశత వర్తిల్లెడుపట్టున రమారూఢిచేఁ దనరినది గనుకఁ జూడ నద్భుతమనుట.

భా. జననేత్రములకుఁ జిత్రములును, దారుణ = భయంకరములు నైన, వనజగతులన్ = వనభూములయందు, "జగతీరత్నగర్భాచ" అని అ. నిశలన్ = రాత్రులయందు, సత్త్వవశతన్ = బలవంతుఁడౌటచేత, నడచుచోన్ = నడిచెడునప్పుడు, కనన్ = చూచుటకు, నరుదురము = అర్జునునియుద్ధము, జితమైన యంగారపర్ణుఁడనెడు గంధర్వునియొక్క యహంకారాతిశయము గల దౌటచేతఁ దనరెను.

వ. అంతట వారియంతరంగంబునందు. 51

క. వివిధద్విజాళిభూమా
నవరతసంశ్లాఘితస్వయంవరకల్యా
ణవిధివర ద్రుపదసుతా
నవమంజులతా ప్రవృత్తినడపెఁ గుతుకమున్. 52

రా. వివిధద్విజాళి=పక్షిసమూహములయొక్క, భూమ=బాహుళ్యము చేత, సంశ్లాఘితమైన స్వయంవరకల్యాణవిధిచేత, వర = వరులైన, ద్రు = వృక్షములు, "ద్రు ద్రుమాగమాః" అని అ పదస్థానముగాఁ గలపియునైన, సుతానవ = మంచికోమలత్వముగల, మంజులతా = రమ్యలతలయొక్క, ప్రవృత్తి, కుతుకమును నడపెక్ = సంతోషమును జేసెను, తీఁగెలు తమంతనె చెట్లఁ బ్రాకినను స్వయంవరమున వరించినట్లుంబలె నుండెననుట, ద్విజశబ్దమున బ్రాహ్మణధ్వని. అవృక్షములఁజూచి వివాహాపేక్ష గల రాముఁడు సంతోషించె నని భావము.

భా. ద్విజాలి = బ్రాహ్మణసమూహములయొక్క, భూమ = బాహుళ్య ముచేత, అనవరతమును సంశ్లాఘితమైన స్వయంవరమనెడు కల్యాణవిధిగల, ద్రుపదసుతా = ద్రౌపదియొక్క, నవ=నూతనమైన, మంజులతా = మనోహ రత్వముయొక్క, ప్రవృత్తి = వృత్తాంతము, కుతుకమును నడపెను.

శా. అంతక్ వారలు రామభద్రుపదరాజ్యారూఢిచే నెంతయుం
జింతాతీతవిశేష యై ప్రబలలక్ష్మీన్నించుచంచద్ఘనో
పాంతం దత్పురి గూఢరాజపదవిప్రాకారరేఖక్ శుచి
స్వాంతుల్ సేరిరి తత్పురోహితముఖవ్యాఖ్యాస్వవిష్ణ ప్రసన్నాను లై.

రా. వారలు = విశ్వామిత్రాదులు, రామభద్రు = రామునియొక్క, పదరాజి = పాదవిన్యాసపంక్తియొక్క, ఆరూఢిచేక్ = ప్రాప్తిచేత, చింతా= భావనను, అతీత = అతిక్రమించిన, స్యాచ్చింతాస్మృతిరాధ్యాన" మని అ.

విశేషయై = విచిత్రగుణములు గలవై, ప్రబలన్ = ప్రబలునట్లుగా, భావింప శక్యముగాని శృంగారముల దగునట్లుగా ననుట, లక్షీస్మించు, గూఢ = అప్రకట మైన, రాజపదవి=చంద్రమార్గముగల, రఘువంశమందు "వైదేహిబంధోర్హృదయం విదద్రే" అన్నట్టు, ప్రాకారశ్రేణిగల యసి, తత్పురిన్ = ఆమిథిలను, తత్ =ఆపట్టణమందున్న, పురోహితుఁడు మొదలైనవారిచేత, వ్యాకృష్టసన్మానులై చేరిరి, జనకునిపురోహితామాత్యు లెదురుగా వచ్చి తోడుకొనిపోఁగాఁ బోయి రనుట.

భా. రామ = రమ్యమైన, భ = కాంతిగల, స్త్రియాంపుంవద్భాషిత అను సూత్రమునఁ బుంవద్భావము, ద్రుపదునియొక్క, రాజ్యముయొక్క యారూఢిచేన్ = రాజత్వప్రాప్తిచేత, చింతాతీత, విశేషయై = తాత్కాలి కావస్థ గలవై, "విశేషః కాలికోవస్థా" అని అ. ప్రబలలక్ష్మిన్ = ఉత్కృష్టబలములయొక్క యతిశయముచేత, తత్పురిన్ = ఆద్రుపదునిపట్టణమును, గూఢ మైన, రాజపద=రాజచిహ్నముగల, "పదంవ్యవసితత్రాణస్థానలక్ష్మాంఘ్రివస్తుషు" అని అ. ప్రాకారరేఖన్ = బ్రాహ్మణాకృతి గల సౌందర్యలీలగల, శుచిస్వాంతులు, వారలు = ధర్మరాజాదులు, తత్ = ఆలాగు ప్రసిద్ధులయిన, పురః = ముందటికి, హిత = శ్రేయస్కరములైన, ముఖ సంచారములు గల, "ముఖం నిస్సరణేవక్త్రప్రారంభోదయయోరపి" అని వి. = పక్షులచేత, "విరివిష్కిరపతత్రి పక్షిణి" అని వైజయంతి ఆకృష్ట = మిక్కిలిఁ జేయబడ్డ, సన్మానులై = బహుమానము గలవారై, 'మానశ్చిత్తే సమున్నతౌ' అని అ. మంచిశకునము లవుచుండఁగా ననుట, చేరిరి. తత్పురము ప్రసిద్ధవాచక మైనందున, "అనుభవతి శచీత్థం సాధ్వ్యతాచీముఖాభిః" అని నైషధమున.

ఆ. అంతఁ బెన్నుప్రాలుఁ బాత్మజ కిచ్చి యుండు
వంచు నెక్కడ నియమించినట్టి

కార్ముకోత్తమమునుఘనమైనమూర్తిల
క్ష్యంబు సూచి రాన్నృపాత్మభవులు. 54

రా. ఘనమైన, మూర్తి = కాఠిన్యముచేత, "మూర్తిః కాఠిన్యకాయయోః" అని అ. లక్ష్యంబు = చూడఁదగినదాని, వింటికి విశేషణము, చూచిరి,

భా. పురమునన్ = పట్టణమందు, ఘన = ఘనమైన, మైనమూర్తి=మీన సంబంధమైన యాకృతిగల, లక్ష్యంబు = గుఱి-మత్స్యయంత్రము ననుట, కడమ సులభము.

వ. అట్టియున్న సకలదిగ్దేశాగతులైన రాజకుమారులు నిజశక్తి తారతమ్యంబునం జేసి వస్త్రాన స్పర్శనచాలనో చ్చాలనాది వ్యాపారపారాహంకారు లగుచు శిథిలప్రయత్ను లయి తొలంగిపోనం జేవ మిగులు నమ్మహాకోదండంబు గనుంగొను నప్పుడు వారలందు. 55

రా. వ్యాపారములు పారముగాఁ గలయహంకారము గలవారై, వారలందున్ = రామలక్ష్మణులందు. భారతార్థమునకును నీలాగుననే.

చ. అనుపమదివ్యవిక్రమసమగ్రుఁడు రామవిభుండు జిష్ణుఁడా
యనితరభేద్యరౌద్రధనువశ్రమభంగిగ వంచి బాహులీ
ల నెరపె నభ్రగానిమిషలక్షహృత్సంబకవృత్తి నుర్వరా [న్.
జనహృదయాత్తివర్తనముఁ జాలఁగ నద్భుతవార్ధి ముంచుచు

రా. జిష్ణుఁడు = జయశీలుఁడు, రామవిభుండు, రౌద్ర=రుద్రసంబంధమైన, ధనువును, ఊకారాంతము. 'సోయంధనురజనివక్రః' అని నైషధమందుఁ బ్రయోగము. అశ్రమ = అనాయాసముననే, భంగిగన్ = భంగము గలదానిఁగా, వంచి = విఱిచియనుట, అభ్రగ = గగనచరులైన, అనిమిష = దేవతల

యొక్క, లక్ష = లక్షసంఖ్యలయొక్క, హృదంబకవృత్తిక్ = హృదయము యొక్కయుఁ గన్నులయొక్కయు వ్యాపారము, దుర్భరవార్ధిని ముంచుచును బాహులీలల నెరపెను.

భా. అభ్రగ = ఆకాశమందుఁ జరించుచున్న, అనిమిష = మత్స్యవి మనెడి "సురమత్స్యావనిమిషౌ" అని అ. లక్ష = గుఱి, "లక్ష్యం లక్షం శరవ్యంచ" అని అ. హృత్ = హరించునట్టి, అంబక = బాణముయొక్క, "అంబకం నేత్రశరయోః" అని వై. వృత్తిక్ = వర్తనచేత - ప్రయోగము చేత నగుట, పదము సరి.

వ. ఉదుటున నట్లు తన్మహీపుఁ డొడ్డినయొడ్డు జయించి యేమనం
బదసహాకర్ణశల్యసముదగ్రతర ప్రధనాశ్రితాధికా
భ్యుదయతఁ జెందె భీమభుజపుష్టిసహాయతఁ దజ్జయార్థులై
కదిసిన సర్వభూపతులు గైకొని రంతకమున్న భంగమున్. 57

రా. తత్ = ఆ పల్కు వినుచుటవల్ల, అసహ=ఓర్వనివారియొక్క, కర్ణములకు శల్యమైన, ప్రథక్ = ఖ్యాతిచేత, "ప్రథాఖ్యాతౌ" యని యమర సంకీర్ణవర్గులో. ఆశ్రితాధిక, అభ్యుదయత = అభ్యుదయము నగుట, భీమ = భయంకరమైన, తత్ = ఆపంటియొక్క. పదము సరి.

భా. అట్లు, తన్మహీపుఁడు = ద్రుపదుఁడు, ఒడ్డిన, ఒడ్డు=పందెమును, జయించి, తత్ = ఆజయమును, అసహా = సహింపని, కర్ణశల్యులతోడనగు సముదగ్రతరమైన, ప్రధన = యుద్ధమందు, "ప్రధనం ప్రవిదారణ" మని అ. అధికాభ్యుదయతను = ఉచ్ఛ్రయమును, భీమ = భీమునియొక్క, భుజపుష్టి సహాయతవలనఁ జెందెను, తత్ = ఆ యర్జునునియొక్క, జయార్థులై భూపతులు, అంతకమున్న=ఆకర్ణశల్యుల యుద్ధముకంటె ముందే, భంగమున్=అపజయమును, కైకొనిరి.

ఆ. అతఁడు వీర్యశుల్కయగు రాజసుత నన్ను
దనరఁ బొత్తుఁ జేసికొని భృశప్ర
కాశితాత్మవంశుఁ డై శోభిలెను మామ
కస్వృశప్రమోద మావహిల్ల. 58.

రా. అతఁడు = రాముఁడు, వీర్యశుల్కయగు = పరాక్రమమే యుంకువగాఁగల "శుల్కో స్త్రీస్త్రీధనేపిచ" అని అ. భృశప్రకాశిత, ఆత్మవంశుఁడై = తనవంశమునకు ఖ్యాతిఁ దెచ్చినవాఁడై, శోభిలెను.

భా. అతఁడు = అర్జునుఁడు, భృశ = మిక్కిలియుఁ, ప్రకాశిత = తెలుపఁబడిన, తామును దమవంశమును గలవాఁడై, శోభిలెను.

సీ. అసమానపాండుకీర్తిసమృద్ధిజనకుండు
ధర్మరాజీడితకర్మపరుఁడు
స్వజననీయుక్తియు ననఘుఁడా వ్యాసము
నీశ్వరాజ్ఞయుఁ దనహృన్నయగతియు
నేకమై తనుఁ జాల నెచ్చరింప నిజాను
జులఁ బ్రీతిని బిల్చి తెలియఁ జెప్పి
తనకును సంతసమున నుదారభావంబున
నారయంగ బాత్ర మగుట యెంచి
తే. యనికి నపుడు సుభాపతిజ యోపశోభి
తమ్ము లైనకుమారరత్నములకాభు
జప్రవీణశుల్కయను జలజాతబాంధ
వరుచిఘనహృన్నబ్జామోద గరిమ నొసఁగె. 59

రా. అసమానమై, పాండు = శుభ్రమైన, కీర్తి సమృద్ధి గలవాఁడు, జనకుండు, ధర్మరాజి = ధర్మపంక్తిచేత, ఈడిత = స్తోత్రముచేయఁబడిన,

స్వజన = తనయొక్క ప్రజలయొక్క, నియుక్తికంటె = నియోగమును, వర = వరులయొక్క, గుణవ్యాసము = గుణవిస్తారమును. "విస్తారో విగ్రహో వ్యాసః" అని అ. "శ్రీతోరుర్వ్యాస్వసోమహాభారతసర్గయోగ్యః" అని నైషధ ప్రయోగము. ఈశ్వరాజ్ఞయుం, నిజానుజుడ్ = తన తమ్ముడైనకుశధ్వజుని, ఉదారభావంబునన్ = మహత్త్వముచేత, సుబాహు = సుబాహుండను రాక్షసునియొక్క, జయము చేత, ఉపశోభి = ప్రకాశించెడు రామునియొక్క, తమ్ములయిన, కుమారరత్నములకున్ = లక్ష్మణభరతశత్రుఘ్నులకు, ఆ, భుజప్రవీణ తుల్య = సీతయొక్క, అనుజలన్ = చెల్లెండ్రైనయూర్మిళామాండవీశ్రుత కీర్తులను, జాత = పుట్టిన, బాంధవ = బంధుత్వమునందుంగల, రుచిన్ = ప్రేమ చేత, "అభిషంగేస్పృహాయాంచగభస్తౌచరుచిస్స్త్రియాం" మ్మని. ఘన హృదబ్జామోదగరిమ చేతను నొసంగెను, భరతశత్రుఘ్నులును సమీపమున లేక న్నను వారికి నిచ్చెదనని వెల్లనాడెననుట.

భా పాండు = పాండురాజుయొక్క, కీర్తిసమృద్ధికి, జనకుండు = ఉత్పత్తిస్థానమైనవాఁడు, ధర్మరాజు, ఈడిత = స్తోత్రముచేయఁబడిన, "ఈడిత శస్త పణాయిత పనాయిత ప్రణుత ప్రణిత పనితాని" అని అ. కర్మ = ప్రయోజనములయందు, పరుఁడు, స్వజనని=కుంతియొక్క, ఉక్తియుంన్ = వాక్యమును, పరగుణుండైన వ్యాసమునీశ్వరునియొక్క యాజ్ఞయును, ఎచ్చరింపన్, నిజానుజులన్ = భీమాదులను, తమకు నందఱకును = అయిదుగురికిని, దారభావంబునన్ = భార్యాత్వముచేత, అ, సుబాహుజయోపశోభితమ్ములైన= భుజకార్యశోభితులైన, కుమారరత్నములకున్, రత్నశబ్దమునకు విశేషణము గనుక శోభితశబ్దము నపుంసకము, అభుజద్రవిణతుల్యయను = భుజసత్త్వమె యుంంకువగాఁగల ద్రౌపదియనెడి, "ద్రవిణంతురో బలకార్యాణి" అని అ. జల జాతబాంధవరుచి = సూర్యదీప్తి, హృత్ = హృదయములనెడి, అబ్జ = తామరలకు, ఆమోద = హర్షమనెడిసౌరభ్యముయొక్క, శ్లిష్టరూపకము. 'ఆమోదోహర్ష గంధయోః" అని వి. గరిమన్ = అతిశయమును, ఒసంగెను

వ. అంతఁ దత్ప్రవృత్తి యెట్టిదనిన. 60

క. తనయులు దాను నపుడు త
జ్జనకుం డరుదెంచి చూచు జనులకు ననుభా
వనిరూఢి మానితానం
తనవోత్సవముగ నొనర్చెఁ దత్పరిణయమున్. 61

రా. తత్ = ఆకుమారరత్నములయొక్క, జనకుండు = దశరథుఁడు, తనయులు = భరతశత్రుఘ్నులును, సభావనిరూఢిన్ = ప్రభావమహిమచేత, మానితానంతనవోత్సవ మయియుండఁగా, తత్పరిణయమున్ = ఆరాముని వివాహమును. "తథాపరిణయోద్వాహో పయామః పాణిపీడన" మని అ. ఒనర్చెను.

భా. తత్ప్రవృత్తి=ఆధర్మరాజుయొక్క ప్రవర్తనను-పెండ్లియాడవలె ననెడి ప్రయత్నము ననుట, ఆకర్ణించి. తనయులు, ధృష్టద్యుమ్నాదులు, తత్ = ద్రౌపదియొక్క, జనకుండు = ద్రుపదుఁడు, అరుదు, ఎంచి చూచుజనులకు, అను = అరు దనెడి, భావనిరూఢి = తలఁపుయొక్క దార్ఢ్యమును, మాని = చాలించి, తాను, ఉంత.

వ. అందు. 62

అందు = ఆవివాహమందు.

క. త్రిజగద్భూషణ మగుభూ
మిజనాదృతశీలఁ గృష్ణమృగనేత్రఁ బురం
ధ్రిజనులుగయిచేసిరి సొం
పుజనింపవివాహయోగ్యభూషావిధులన్. 63

రా. భూమిజను = సీతను, ఆదృతశీలను, కృష్ణమృగనేత్రన్ = హరిణాక్షిని, పురంధ్రిజనులు = ముత్తైదువలు, పురంధ్రీశబ్ద మికారాంతమునకు,

'పురంధ్రిభిశ్చక్రమశః ప్రయుక్త" మని కాళిదాసుప్రయోగము. కయిచేసిరి = అలంకరించిరి.

భా. భూమిజవాప్యతశీలను, కృష్ణc = ప్రకటిని. కడమ సులభము.

మహాస్రగ్ధర—

లలనం గైగ నేసి యింతుల్ రమణులగృహమాం మహా
లక్ష్మివై యొప్పి యుండంచు
గలరాశీర్వాదలై యక్కడను మముగురుభాగ్య
గ్విశ్రేతులో మాటల్ సౌ
గ్యలవన్మాలాస్యంగ గా భోగాన సౌ
భాగ్యలక్ష్మీకలైకాం
తలగత్సంసేవలందుం దలcపు మనుచు నుత్
త్కంఠc బ్రాపించిరంతన్. 64

రా. అక్కడమముగ్రుడు = ఉపాధ్యాయాదులు ప్రశంసకీర్తులు, ఈదృక్ = ఈ సీతాలంకారమువంటి. మాంగళ్యగంధమాల్యాభరణాసనములయొక్క, సౌభాగ్య లక్ష్మీకలై = సౌభాగ్యాతిశయముగలవారై, కాంత = పతులయందు, లగత్ = తగిలిన. సంసేవలందుc = పతిసేవలందనుట, తలcపు = కోరికను, మనుచు = పోషించుచున్న, ఉత్కంఠను బ్రాపించిరి = పతిసేవను వేగిరించిరనుట,

భా. లలనంగైగ నేసి రమణులయొక్క గృహములను, మహాలక్ష్మివై = ఒప్పిదమవై, ఉండుమంచుc గృతాశీర్వాదలైరి, ఆకాంతలనెడుమాట, అక్కడc = ఆపతిగృహములయందు, మముc = మమ్మును, గురుభాగ్య, ఈదృక్ = ఇప్పటి శృంగారమువలెనే, సౌభాగ్యలక్ష్మీకలా = సౌభాగ్యసంపత్స మృద్ధియొక్క, ఏకాంత = మిక్కిలియును, లగత్ = తగిలిన-ఆసక్తిగలయట్టివనుట, సంసేవలందుc=అనుభవములయందును,ఫలితార్థము, ఇటువంటియలంకారములు ధరియించెడువేళ ననుc, తలcపు మనుచు నుత్కంఠc బ్రాపించిరి.

వ. తద్భూజనకుండును నత్కాలసముపస్థితంబైనదానిసమాగ
మంబున కత్యంతసంతుష్టుం డగుచు ననంతవిభవసంపదలు
వాటల నెలయకోలు సేయించి తత్ప్రవేశోత్సవంబు నడపు
చుండెను. 65

రెంటికి సరి - సులభము.

సీ. నృపకన్యకల యనిందితనవభ్రమరకా
ళ్యాస్యవిలాసలక్ష్మీనిరస్తపూర్ణ
తారకాధిపతుల కౌసల్యయుం బుత్రాగ్ర
భవసంచితోదయతరగిరిలంబు
లేగుసుమభగుడుభోగాంచితులు వీరి
లీలలం దగఁ బతులై రటంచు
లోకరక్షణార్థచతురుజ్జ్వలద్ధ
సకులతేజోవిలాస మెసఁగ ననుచు

తే. వరి నేతెంచి చూచెఁ బౌరాళి యతుల్య
దాసమణిభూషణోజ్జ్వల దాశరథుల
మాంగలికవస్త్రరత్నభూషాంగరాగ
పాండు సూనుల గన్నులపండువుగను. 66

రా. నృపకన్యకలకు, అనిందిత = నిందింపఁబడని, నవ భ్రమకర = ముంగు రులుగల, "తేలాటే భ్రమరకా" అని అ. ఆస్య = ముఖములయొక్క, విలాస లక్ష్మీచేత, నిరస్త = తిరస్కృతుఁడైన, పూర్ణ తారకాధిపతిగలవారికి, లోక = భువనములయొక్క. "లోకస్తుభువనేజనే" అని అ. రక్షణార్థమైన, చతుః = నాలుగైన, ఉజ్జ్వల = ప్రకాశించుచున్న, దాశరథులన్ = దశరథపుత్రులను, అంగరాగ = మైపూఁతలును, పాండు = శుభ్రములైన, సూనలన్ = పుష్పములును కలవారిని, దాశరథులఁ బౌరాళి చూచెను.

భా. అలకనిందితనవభ్రమరకు "అలకాశ్చూర్ణకుంతలాః" అని అ. ఆస్యవిలాసలక్ష్మీచేత, నిరస్త = తిరస్కరింపఁబడిన, తారకాధిపునియొక్క, తుల కుక్ = సామ్యముగలదానికి, నృపకన్యకుక్ = ద్రౌపదికి, తత్పూర్వభవ = ఆద్రౌపది పూర్వజన్మమందు, సంచిత=సంపాదింపఁబడిన, తపస్సుయొక్క ఫలంబులు, ఏగురుపతులై రటంచును, చతుర=సమర్థములైన, ఆరాగములను, భాక్= పొందిన, దివ్య = ధర్మాసిలశత్రాశ్వగులయొక్క, తేజః = తేజమొక్క మణి భూషణములచేత, ఉజ్జ్వలత్ = ప్రకాశిపుచున్న, ఆశ=దిక్కులుగల, రథులక్ = రథములుగలవారిని, మాంగలిక = శుభార్థములైన, వస్త్రాదులుగల, పాండుసూనులక్ = పాండవులను, కన్నులపండువుగఁ బౌరాళి యుఁ తెంచిచూచె నని యన్వయము. ద్రౌపది పూర్వజన్మమందు నీశ్వరునిఁగూర్చి తపస్సుచేసి యైదుగురుపతుల పడెనని యాదిపర్వములో విస్తారముగాఁ జెప్పియున్నది.

చ. అలఘుతరాజవంశమణులై విలసిల్లెడుకుమారకుల్
నలుగురురూపవైభవకళల్ గను మీఱుచు సద్గుణాతిశీ
తలచతురాకృతిక్ మెఱయు రాజునాన్వయభాగ్యలక్ష్మి నా
నలరెడు పెండ్లికూతులనదాసక మొప్పఁగ నోలిఁ బెండ్లియై.

రా. అలఘుతర, రాజ = అజునియొక్క, వంశమునకు, మణులై = అలంకారమైనవారై, విలసిల్లెడు, నలుగురు=రామలక్ష్మణభరతశత్రుఘ్నులు, చతుః = నాలైన, ఆకృతిక్ = ఆకారములచేత, మెఱయు, తత్ = ఆజనకునియొక్క, అన్వయభాగ్యలక్ష్మినా నలరెడుపెండ్లికూఁతుల = జనకునిభాగ్యలక్ష్మి నాలుగాకారములై యున్నవారి నని యుత్ప్రేక్ష. పెండ్లియై, అతులితానందమునఁ జేర్చిరి యని ముందరిపద్యములోఁ గ్రియ.

భా. అలఘుతక్ = అలఘుత్వమున, రాజవంశ = చంద్రవంశమునకు "రాజా ప్రభౌ నృపే చంద్రే" అని వి. అకుమారకులు= పాండవులు, చతురా

కృతిన్ = మనోహరాకృతిచేత, నలు = నలునియొక్క, గురురూపవైభవకళలను, మీఱుచు, తత్ = ఆ ద్రౌపదియొక్క, జనా, పెండ్లికొంతు లసదాదరమొప్పఁగ, కడమ సరి.

తే. ఆతుఁ[illegible] బేర్చి యంత విదుర
మంత్రి ధృతరాష్ట్రుఁ డత్యంతహర్ష[illegible]
వినిహతమనోవిచారుఁ డై యనిపెఁ బురికిఁ
గొమకులను వధూయుతులుగాఁ దోడ్కొంచు రాఁగ. 68

రా. అంత, విదుర = వివేకమైన, "జ్ఞాతా తు విదురో విందుః" అని అ. మంత్రి = ప్రధానులచేత. ధృత = ధరింపఁబడిన. రాష్ట్రముగలవాఁడు, వినిహతమనోవిచారుఁడై, పుత్త్రుల [illegible]వివాహములాయెను గదా, రాఁగన్ = రాఁగా.

భా. విదురుమంత్రి = విదురుఁడు మంత్రిగాఁగల, ధృతరాష్ట్రుఁడు, అంత = వివాహవృత్తాంతమంతయును, విని, హతమనోవిచారుఁడై, పాండవులేమైరో యను విచారమును విడిచి, తనదుపురికిన్, కొమకులన్ = ధర్మరాజాదులను, వధూయుతముగన్ = ద్రౌపదితోఁగూడ, తోడ్కొంచు రాఁగన్ = తోడి తెచ్చుటకు, అనుప నని ముందఱిపద్యమున కన్వయము.

సీ. ప్రౌఢిఁ బేర్చినవారిభావ మెలర్పంగ
నసుపశాంతాత్మత నరుగుదెంచి
రాకుమారులవైరిలోకాభిగమ్యభు
జావిజృంభణగుణశ్లాఘుసుండు
వీరునర్జునుఁ బరకారులసత్ప్రతా
పాన్వితభీమబాహాసహాయుఁ

దై యోర్చి [illegible]
[illegible] వేర్కు [illegible]

తే. బజ [illegible]
[illegible]
[illegible]
[illegible] (6)

రా [illegible] శత్రు [illegible]
శాంత = శాంతము [illegible], అత [illegible] = బు [illegible] [illegible]
రాకుమారులపై [illegible] శ్లాఘనముగ [illegible] ప్రవర్తిల్లి [illegible]. పరశు=
గండ్రగొడ్డలి [illegible], ఉరు= [illegible], [illegible]తాపముతోడ, స్వ[illegible]=
కూడిన, బాహా=భుజముల. [illegible], ఓర్చినట్టి = [illegible],
రాముండు=పరశురాముండు. [illegible] = [illegible], [illegible], స్థితజన
కదంబకము యొక్క, [illegible]. మహా. దర=భయము [illegible] సంభ్రమము=
[illegible]. [illegible] = [illegible]. [illegible] = రామునిపై. [illegible]
బఱపెను.

భా. ప్రోద్భిద్భేద్భిన్నవరిపి. [illegible]నుపక్ = [illegible]పినను, ఆ[illegible]మారులరుగు దెంచిరి. అవైరిలోకాభిగమ్య = శత్రుజనమునకుం బొందరాని. భుజా=బాహువులయొక్క, "దోః ప్రవిష్టభుజో బాహుర్భుజా సంకధ్వ లేఖుషై" అని యా. విజృంభణగుణని, శ్లాఘన్ = శ్లాఘనచేత, ఉందువీరున్ = అర్జునుని, భీమ= భీమునియొక్క, బాహాసహాయుండై, పరశూరులన్=శత్రువీరులను, ఓర్చినట్టి, ఆహవజ=యుద్ధజన్యమైన, యశఃకీర్తి చేత. అభిరాముండు, [illegible]ని వెదకుచు, అవలల్=చలింపని, ఆశన్ = అపేక్షచేత, పురం=పట్టణమందు, స్థితజనకదంబకము. కర్త.

వ. కొంతంగొని జనులు తమలోనం దలంచి. 70

సీ. ఎంత యీ రామభార్గపరసుభార్గ
వరామలసత్ప్రసిద్ధి యేల చెప్ప
బలవదనేకపతుల నాగుణ్యంబు
జగదేకశ్లోకితంబుగ భజించెఁ
గాంచితే యిట్టివారైన గడచ నేతత్ప్ర
వరపురుషు లన్యోన్యంబు నొరసి యెట్టు
గొలుగాఁగలవారో యిటమీఁద నవాశంక
నుడిఁ బెట్టువారు నక్కొదవ లేల
తే. యనుచు మనభాగ్యమహిమ కయోనిజాత
మహితనయ కృష్ణమృగనేత్ర మంజుగాత్ర
సైరి నాశంబు ప్రోక యాపస్థ యనుచు
నటికి గెల్ప్రోయువారు నై సందడిలిరి. 71

ర. ఈరామభార్గపరాముల, లసత్ప్రసిద్ధి, అనేకప=గజములయొక్క, "ద్విరదోనేకపో ద్విపః" అని అతుల్ =సామ్యముచేత, ఏతత్ = ఈ, వరపురుషులు, మహితనయ, కృష్ణమృగనేత్ర, కడమ సులభము.

భా. ఈరామ= ద్రౌపది, భార్గ=భర్గసంబంధమైన, వర=వరములయొక్క, అమల = నిర్మలమైన, సత్ప్రసిద్ధి=మహాత్మ్యమును, బలవత్ = బలవంతులైన, అనేకపతుల్ = అయిదుగురుభర్తలను, భజించెను. ఏతత్ = ఈద్రౌపదియొక్క, వర = పతులైన, పురుషులు, అన్యోన్యంబునొరసి యెట్టుగాఁగలవారో, జనులు ద్రౌపదితో నెడుమాట, మనభాగ్యమహిమకు నక్కొదవలేలయొదవు, మహితమైన, నయ = నీతిగలదానా, కృష్ణ= ద్రౌపదీ, అనుచు సందడిలిరి.

వ. మఱియును. 72

చ. చనియెఁ బ్రశాంతమై యనలసత్వరహేతివిహారవృత్తిచే
తన యని వింటి మిట్టియతిధర్ము యమోదయుఁ రాజమానశా
సనుఁ గొనివచ్చెఁ దానరజస్స్ఫురణాఢ్యునిఁ జేసి క్రమ్మఱన్
మనపృథగూఢభాగ్యమహిమస్థితి యిట్టిది వో విచిత్రముల్.

రా. అనలస=అమందమైన, త్వర=వేగముగల, హేతి=ఖడ్గముయొక్క, *"రవేరర్చిశ్చ శస్త్రంచ వహ్నిజ్వాలాచ హేతయః" అని అ. విహారమందు, వృత్తి=వర్తనగల, చేతన=బుద్ధి, "ప్రతిపజ్ఞప్తిచేతనా" అని అ. ప్రశాంతమై చనియె నని వింటిమి. ఇట్టి యతిధర్మున్ = మునిధర్మముగలవాని, యమోద యున్ = యమముయొక్క యుదయము గలవాని, "శరీరసాధనాపేక్షం నిత్యం యత్కర్మతద్యమః" అని అ. రాజమానశాసనున్ = క్షత్త్రియగర్వాప హారి యైనపరశురాముని, మన=మనయొక్క, పృథక్ =వేఱువిధముగా, ఊఢ = వహింపఁబడిన, భాగ్యమహిమస్థితి = కర్త, క్రమ్మఱ, నవ=నూతనమైన, రజో గుణముయొక్క, స్ఫురణాఢ్యునిఁ జేసికొనివచ్చెను. అని యనేక లనేక వాక్యములు వలుకనని ముందటిపద్యమున కన్వయము.

భా. గూఢమైన భాగ్యమహిమస్థితిగలది, మనపృథక్ = మంతి, అనల = అగ్నియొక్క, సత్వర=తీవ్రమైన, హేతి = జ్వాలలయొక్క, విహార, వృత్తిచే తన = వర్తనచేతనే, ప్రశాంతమై చనియె ననివింటిమి, యతిధర్మునిన్, యమో దయున్ =ధర్మజుని, రాజమాన=ప్రకాశింపుచున్న, వరజ = తమ్ములయొక్క, "యవీయోవరజానుజాః" అని అ. స్ఫురణాఢ్యుని జేసి క్రమ్మఱ దానుఁ గొనివచ్చెను.

తే. అని యనేకు లనేకవాక్యములు వలుక
నట్లు చనుదెంచినట్టి భీమాగ్రజన్ము

నిజపురస్థాయిగాఁ గాంచి నిఖిలలోకు
లును సముద్వేగవినతులై వినుతిసేయ. 74

రా. భీమ=భయంకరుఁడైన. అగ్రజన్మక=బ్రాహ్మణునిఁ బరశురామునిని "ద్విజాత్యగ్రజన్మభూదేవబాడబాః" అని అ. నిజపురః = తనముందట

భా. సముద్వేగ = సంతోషాతిశయముతోఁ గూడుకొనట్టుగా.

ఉ. శర్మనిగ్రహించినను భీమధనంజయలీలఁ బర్వుత
ద్ధర్మజతేజ మాత్మజునకున్ సమృద్ధి వడంచు నంచు నం
తర్మనుఁడై మహీధవుఁ డతత్సమరాజ్యసమర్పణంబుఁ దా
నిర్మలవృత్తిఁ జేయుటయనీతిగ నెంచెఁ గడుం మనంబునన్.

రా. ధనంజయ = అగ్నియొక్క, "వీతిహోత్రో ధనంజయః" అని అ. లీలఁ బేర్చు, తద్ధర్మతేజము=అపరశురామునివంటివలనఁ బుట్టినశౌర్యము, అంతర్మనుఁడై=ఖిన్నమనస్కుఁడై, "దుర్మనా విమనా అంతర్మనాః" అని అ. మహీధవుఁడు = దశరథుఁడు, తత్ = ఆరఘునాథునియొక్క, సమర = యుద్ధమునందు, ఆజ్యముయొక్క సమర్పణంబుఁ జేయుటను యనీతిగ నెంచెను.

భా. భీమ = భీమునియొక్కయు, ధనంజయ = అర్జునునియొక్కయు, ఆత్మజు=దుర్యోధనునియొక్క, మహీధవుఁడు=ధృతరాష్ట్రుఁడు, తత్ = ఆధర్మజునకు, సమ, రాజ్యసమర్పణంబుఁ జేయుటయు, నీతిగ నెంచెను.

సీ. అట్లాత్మ నెంచినయర్ధరాజ్యమహిమ
తేజప్రదీప్తుఁ డా రాజు ప్రియము
తో నమర్చి యనుపమానసపర్యాప్తి
నెపుడు నాదరోన్మేష మొప్ప
సప్రణతిగ నమ్మహాప్రభునానతి
నైకొని నిలక శీఘ్రింబ యరిగి

ప్రథితమహాచలేంద్రప్రస్థపుటభేద
నప్రభువైశిఖోగ్రప్రతాప

తే. కలితుఁ డురుదండనీతిభార్గవుఁడు నిజభు
జైకవశసర్వధరణిపార్థాఢ్యుఁ డగుచు
నవరజస్స్థితిబంధురాజ్యవిరళరతిఁ
బొదలి యభిరామవర్తనంబునఁ జెలంగె. 76

రా. ఇట్లాత్మ నెంచి, నయ=నీతిచేత, బుద్ధ = వృద్ధిఁబొందింపఁబడిన, ‘అద్గుణః” అని సూ. రాజ్యమహిమచేతను, తేజః=ప్రతాపముచేతను, ప్రదీప్తుఁడు, ఆరాజు = దశరథుఁడు, అనుపమాన=అసమానమైన, సపర్యాప్తిఁ = పూజావిధిని, ‘సపర్యా తర్పణంబలిః’ అని అ. నెరపుచు, సప్రణతిగఁ = ప్రణతిసహితుఁడౌచుచుండఁగా-ప్రణమిల్లుచుండఁగా ననుట, అమ్మహాప్రభునియొక్క, ఆనతి=ఆనమస్కారమును, కైకొని, నిలక=నిలువక, సేవాదులను జేకొనకయనుట, మహాచలేంద్ర=క్రౌంచపర్వతముయొక్క, ప్రస్థ=చరిపట్టుయొక్క, “ప్రస్థోఽస్త్రీ సానుమానయోః” అని అ. పుట=బంధనముయొక్క, భేదనమునను. ప్రభు=సమర్థమైన, వైశిఖ = విశిఖసంబంధమైన, ఉగ్రప్రతాపముతోడ, కలితుఁడు, ఉరుదండనీతి, భార్గవుఁడు, నిజభుజైకవశములైన, ధరణిప = భూపతులయొక్క, అర్థాఢ్యుఁడు, అర్థప్రాణముగలవాఁడు, నవమైన, రజః=రజోగుణముయొక్క, స్థితిచేతను, బంధుర = సమర్థమైన, ఆజి = యుద్ధమందుఁగల, అవిరళరతిచేతను, పొదలి, అభిరామ = రామునికెదురైన, వర్తనంబునఁ జెలంగెను.

భా. అర్థరాజ్యమహిమను, అమర్చి=ఇచ్చియనుట, అనుపఁగా, మానసపర్యాప్తిఁ = మనఃపూర్తిని-సంతోషమునననుట, సప్రణతిగఁ = నమస్కారసహితముగా, అమ్మహిప్రభుని = ఆధృతరాష్ట్రునియొక్క, ఆనతి = వాక్యమును, కైకొని, ప్రథిత=ప్రసిద్ధమైన, మహ = ఉత్సవములచేత, “మహ ఉద్ధవ ఉత్సవః” అని అ. అచల = స్థిరమైన, ఇంద్రప్రస్థమనెడి, పుటభేదన = పట్టణమునకు

"పట్టణంపుటభేదన" మని అ ప్రభువై, శిఖా=జ్వాలభంగి, "అర్చిర్హేతిశ్శిఖా స్త్రియా" మ్మని అ. ఉగ్రమైన ప్రతాపముతోడ, కలితుఁడు=కూడినవాఁడు, ఉరుదండనీతియందు, భార్గవుఁడు-శుక్రుని బోలినవాఁడు ధరణి=భూమి గలవాఁడు, పార్థాగ్ర్యుఁడు = పృథాపుత్రజ్యేష్ఠుఁడు, అవరజస్థితిన్ = తమ్ముల కూటమిచేతను, బాంధురాజి = ఆత్మజనసమూహముయొక్క, అవిరళరతిన్ = అధికానురాగముచేతను, చెలంగెను.

వ. ఇట్లు ప్రవర్తిల్లుచుండ. 77

క. సత్యైక్యముకతమున వీ
రత్యంతము నిర్విభేదు లయ్యు నతనుమా
యాత్యాజితమైత్రిసా
తత్యతఁ బదములోనఁ బోరెదరో యనుశంకన్. 78

రా. సత్య = యథార్థమైన, ఐక్యముకతమునన్ = ఇద్దఱు నావిష్ణువు నవతారములైన నిమిత్తమున, వీరు = రామభార్గవరాములు, నిర్విభేదుల య్యును, అతనుమాయా = అధికమైన మాయచేత, త్యాజిత = విడిపింపఁబడిన, మైత్రియొక్క, సాతత్యతన్ = ఎడతెగమిగలవా రౌటచేత, పోరెదరో యనుశంకను, కయ్యంబుల వేడుకకాఁడు వచ్చెనని ముందటిపద్యముతోఁ గ్రియ.

భా. సతీ = భార్యయొక్క, ఐక్యముకతమున, వీరు = పాండవులు, నిర్విభేదులయ్యున్ = వేరులేనివారయ్యును, అతనుమాయా = మన్మథమాయచేత.

క. కయ్యంబుల వేడుక కాఁ
డయ్యుత్కటకలహకేళికాకాంక్షుకుఁడై
నెయ్యమున వచ్చె నారదుఁ
డయ్యెడ దివినుండి వారి నభిదర్శింపన్. 79

రా. కయ్యంబులవేడుకకాఁడు, = యుద్ధ్యసన్నకలహకేళికిన్, ఆకాంక్షుఁడై, వారికిన్ = రామభార్గవులను, చూచెడికొఱకు.

భా. కయ్యాంబులవేడుకకాఁడయ్యున్ = యుద్ధాపేక్షగలవాఁడై యుండియు, నత = అణఁగినట్టి, కలహకేళికిన్ — కలహక్రీడయందుల, ఆకాంక్షగలవాఁడై, పాండవులమీఁదిదయచేఁ గలహాకాంక్ష విడిచి యుండుట, దివినుండి, వారికిన్ = పాండవులను, ప్రేక్షింపన్ = చూచుటకునిమిత్తమై, నారదుఁడు వచ్చెను.

వ. అప్పుడు. 80

ఉత్సాహ. ఆనరాధిపతికుమారకాగ్రయాయి ధర్ముఁడుం
డా పరశుభాసమానధాముఁడైనమునికిఁ గౌ
రవ నర్ఘ్యముఖ్యవిధులనూనముగ నొసఁగ న
మ్మౌనివరుఁడు నవగణితతదుపచారుఁడై. 81

రా. ఆ నరాధిపతికుమారకాగ్రయాయి = దశరథునికి జ్యేష్ఠపుత్త్రుఁడైన రాముఁడు, పరశు = గండ్రగొడ్డలిచేత, భాసమాన = ప్రకాశించుచున్న, ధాముఁడైన = ప్రతాపముగలవాఁడైన, మునికిన్ = పరశురామునికెదుట, అమ్మౌనివరుఁడును, అవగణిత = ఎంచఁబడని. తత్ = ఆ రామునిచేతనగు, ఉపచారములు గలవాఁడై.

భా. ఆనరాధిపతికుమారకాగ్రయాయి = ఆ రాజకుమారశ్రేష్ఠుఁడైన ధర్మరాజు, పరశుభాసమానధాముఁడైన = పరులకు శుభకరమై యసమానమైన తేజస్సుగలవాఁడైన, మునికిన్ = నారదునికి, అమ్మౌనివరుఁడు, నవ = క్రొత్తవైనట్టుగా, గణిత = ఆదరింపఁబడిన, తత్ = ఆ పాండవులయొక్క, కడమ సరి.

వ. పదంపడి నిజభూరిచలనదూరనిరస్తసమస్తజనుండగుచు నతని
నుపలక్షించి తపనుజనమస్కంబున. 82

క. అకళంకిత నిట్టనుఁ గొం
చక యేమీమానముసమరసముదారక్రీ
డకు నొండొరు మార్కొనుట దొ
రకు నని వచ్చితి నెఱుంగ రావా కినుకల్. 83

రా. ఇట్టనున్ = పరశురాముఁడు రామునితో ననెడుమాట, ఏమీ, మనము = ఇద్దఱమును, సమర = యుద్ధమనెడి, క్రీడకు మార్కొనుట దొరకు నని కొంచక వచ్చితిని, కినుకలు = కలహోద్యోగములు, ఎఱుఁగరావా = తెలియఁబడవా. భర్త్సనావాక్యము.

భా. ఇట్టనున్ = నారదుఁడనెడుమాట, ఏను, మీమానము = అన్నదమ్ములైన మీమానస్సు, దారక్రీడకున్ = ద్రౌపదీసంభోగమునకు, సమరసము = సమానరాగమైనది, "శృంగారాదారసేవీర్ష్యే గుణేరాగేద్రవేరసః" అని ఐ. అటుగనుక. ఒండొరు మార్కొనుట = మీరొకరొకరితోఁ గలహించుట, దొరకున్ = సంభవించును, అని, వచ్చితిన్ = ప్రతీకారము సేయ వచ్చితిననుట, ఎఱుంగరావు, ఆకినుకలు = ఆలాగుస్త్రీ మూలమైనకోపములు, చెప్పినట్టు రావనుట.

క. చేతశ్చిత్రము గాదె స
మాతతగుణసార్థసిద్ధిమద్రామమహా
ఖ్యాతిపతివ్రత యిట్లవి
ఘాతముగ ననేకభర్తృకత నడపు టిలన్. 84

రా. సమాతతగుణములచేత, సార్థసిద్ధి = అర్థసిద్ధిసహితమైనది, మత్ = నాయొక్క, రామ = రాముఁడనెడి, మహాత్ = అధికమైన, ఆఖ్యా = నామధేయమనెడి, అతిపతివ్రత, అనేకభర్తృకతన్ = అనేకభర్తలు గలదౌటను, నడపుట = అసాధారణముగా నాయందుండెడి రామాఖ్య మఱియొకరియందుండుట, చిత్రముగాదె.

భా. సమాత్రజా = ప్రశస్తమైన, గుణసార్థ = గుణసమూహముయొక్క, "సంఘసార్థౌ" అని కో. సిద్ధిమత్ = సిద్ధిగల, రామా = రమణి ద్రౌపది, మహాఖ్యాతి = అధికఖ్యాతి గలది, పతివ్రత, అత్యభిమానముగ, అనేకభర్తృకత = పెక్కండ్రు భర్తలు గలదౌటను, నడపుట, చేతశ్చిత్రముగాదా.

ఆ. ఇదియ నాకు మీకు నితరేతరద్వేష
హేతు వనుచుఁ దోఁచె నేకతన్వి
భూతినెఱపు నేను బుంవ్యక్తులకు నాలి
తనముతో సమాఖ్య మనుచు టెట్టు. 85

రా. ఇదియ = ఈరామశబ్దమే, నాకును మీకును ద్వేషహేతువనుచుఁ దోఁచెను, ఏకతః = ముఖ్యత్వమున, విభూతి = ఐశ్వర్యమును, నెరపునేను పుంవ్యక్తులకున్ = పురుషులకు, నాలితనముతోన్ = కొంచెపుతనముతో, సమాఖ్య = సమమైనయాఖ్యను, మనుచు టెట్టు, అందువారికి రామాఖ్యగాక నాముండవటఁ బురుషులకునా యనుట.

భా. ఇదియ = ఏకపత్నీభోగము, మీకు నన్యోన్యవైరమూలమనుచు నాకుఁదోఁచుచున్నది. ఏకతన్వి = ఏకయైన కాంత, భూతి నెరపునేను బుంవ్యక్తులకున్ = ఐశ్వర్యమును నెరపెడియయిదుగురు పురుషులకును, ఆలితనముతోన్ = భార్యయయి, సమాఖ్యమనుచుటెట్టు = కీర్తిచెడకుండ నిర్వహించుటెట్లాగు?

చ. భవదుపయామకాలమునఁ బర్విన సుద్దులు విన్నవాఁడ నా
భవద్రుపదధర్మ మట్టిగుట భాసములో నిడి మాకు శంక లె
య్యవి యని యుబ్బు టొప్పదవి యాంతరశక్తికి లోనుగా వశ
క్యవిజయముల్ మనీరితమహాశరమణ్యవరుద్ధయుద్ధముల్. 86

రా. నాథవు=నాగురువైన యీశ్వరునియొక్క, వరధర్మము = దొడ్డ విల్లు, అట్టగుట = విఱువఁబడుటను, ఆవరశక్తికిన్ = అవిల్లువిఱిచిన సత్త్వమునకు, మత్ = నాచేత, ఈరిత = ప్రయోగింపఁబడిన, మహాశరమణి = మహాస్త్రశ్రేష్ఠములచేత, అవరుద్ధ = నిలుపఁబడ్డ - చేయఁబడ వనుట.

భా. భవత్ = మీయొక్క, ఉపయామకాలమునన్ = వివాహసమయమందు, పర్వినసుద్దులు = వ్యాసులుచెప్పిన పంచేంద్రోపాఖ్యానము మొదలయినవార్తలను, విన్నవాఁడను, అథిపు = అయీశ్వరునియొక్క, వరధర్మము = పరమురీతి, అట్టగుట = అయిదుగురు పతుల నిచ్చుటను, ఇవి = స్త్రీమూలములైన వైరములు, ఆవరశక్తికిన్ = ఈశ్వరపరమామాహాత్మ్యమునకు, లోనుగావు, జగడాలుపుట్టకుండ వరము లేదనుట, అటుగనుకనే, అశక్యవిజయముల్ = జయింపరానియట్టివి, మత్ = నాచేత, ఈరిత = పలుకఁబడిన, సుందోపసుందోపాఖ్యానమనుట, మహాశ = అధికసురతాపేక్షగల, రమణీ = స్త్రీలచేత, అవరుద్ధ = నిలుపఁబడిన = కల్పింపఁబడినవనుట. యుద్ధము లశక్యవిజయములని, యన్వయము.

క. విను మంతపనులరాకకు
మునుపుగఁ దచ్ఛాంతిమార్గముం దెలిపెద నోం
డొనరింపుము సమయము ధరఁ
గొనసాఁగి తనర్చెద మనుకోర్కి గలిగినన్. 87

రా. సమయము = నొవ్వము, ధరన్ = భూమియందు, కొనసాఁగి తనర్చెదము = ఉత్తరోత్తరముగా నుండెదము అనుకోర్కి గలిగినను, ఒండు = ఒకటిని, ఒనరింపుమని క్రిందటికన్వయము.

భా. ఒండు = ఒకటైన, సమయము = సంకేతమును, ఒనరింపుము.

చ. సమరసరూఢిమచ్చరితసాధ్వసమాకృతిఁ బర్వరాజస
త్వమదనిరాసివక్రమగు వందనధర్మము పూని కొల్వ సే

యు మనుము నీకుఁ దమ్ములకు నొక్కనియొక్కనియింట
నేఁడు పూర్ణముగ వసించి సొంపు లమరఁగ సమయం బిటు
సేయు టొప్పగున్. 88

రా. సమర = యుద్ధమందు, సరూఢి = ప్రసిద్ధితోఁగూడిన, మత్ = నాయొక్క, చరిత = చరిత్రమువల్లనైన, సాధ్వసము = భయము, ఆకృతిఁ బర్వఁగ = ఆకారమునఁ గానరాఁగా, రాజసత్వ = రజోగుణముచేతనైన, మద = మదమును, నిరాసి = విడిచిన, వక్త్రమగు = ముఖముగల - ఆరంభము గలదైనయనుట, వందనధర్మముఁబూని కొల్వుసేయుము, మనుము = బ్రతుకుము! నీకుఁదమ్ములకు నొక్కనియొక్కనియింట, నేఁడు = ఈ ప్రొద్దు, నేఁడని యర్ధబిందువున్నందుకు, ఉ. 'వాఁడిమయూఖము ల్గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె ధేనువు, ల్నేఁడిట వచ్చె' నని నన్నయభట్టు ప్రయోగము. సొంపులు = విలాసములు, అమరఁగ = అమరుటకు, సమయంబు = వేళ, ఇటుసేయుం టొప్పగుఁగ = వందనముసేయునది మేలు.

భా. సమరసఁగ = సమానరాగము గలదాని, రూఢిమచ్చరితను = ప్రసిద్ధిగల చరిత్రగలదాని, సాధు = సుందరమునై, అసమ = సరిలేని, ఆకృతి గలదాని, పర్వరాజ = పున్నమచందురునియొక్క, సత్వమద = చారుత్వ గర్వమును, నిరాసివక్త్రఁగ = తిరస్కరించెడు ముఖముగలదాని, మగువఁగ = ద్రౌపదిని, తనధర్మముపూని = పతివ్రతా ధర్మముఁబూని, ఒక్కనియొక్కని యింటను, ఏఁడు = వత్సరము, పూర్ణముగ నమరఁగొల్వుసేయుమనుము.

వ. మఱియు నొక్కనియమం బెఱింగించెద. 89

క. విను రామ యొరునికాంతం
బున సేవయొనర్చుకాలమున నెవ్వఁడు దాఁ
జను దండకార్యగతి నా
యమన వర్షాచరితతీర్థయాత్రుఁడుగఁ దగున్. 90

రా. రామ = సంబుద్ధి, శాంతంబునన్ = శాంతిచేత, "కర్తరి క్తః" అని అ. సేవయొనర్చు కాలమున, ఒరుని, దండకార్యగతిన్ = దండోపాయమున, ఎవ్వఁడు, చనున్ = ప్రవర్తించును, ఆయన, వర్ష - వర్షకాలమందు, ఆచరిత = చేయఁబడిన, తీర్థయాత్రగలవాఁడు గాఁదగును. "వర్షాకాలే ప్రయాణ" మ్మని యతిక్లేశము గనుక.

భా. రామ = ద్రౌపది, ఒరు = ఒకరియొక్క, నిశాంతంబునన్ = గృహమందు, "నిశాంతవస్త్యసదన" మని అ. దండకున్ = సమీపమునకు, ఎవ్వఁడు దాఁజనును, ఆయన, అర్యగతిన్=సన్మార్గమున, వర్ష=సంవత్సరమెల్ల.

క. అనిశమదమహిమవర్తనుఁ
డనిపించుకొని చనియెను సహస్రకరుఁడు నా
యనలసమానౌజస్స్ఫూ
ర్తిని జిత్రపతంగలీలఁ జెందెఁ జనునెడన్. 91

రా. అనిశ = ఎల్లప్పుడును, మదమహిమ = గర్వాతిశయముచేత నగు, వర్తనగలవాఁడు, అనిపించుకొని = ఖ్యాతిగని - ఎంచఁబడినవాఁడై యనుట, సహస్రకరుఁడు = కార్తవీర్యుఁడు, చనియెను = నొచ్చెను, నా = నాయొక్క, అనల = అగ్నికి, సమానమైన, ఓజః = తేజస్సుయొక్క, స్ఫూర్తిచేత, చను నెడన్ = నొచ్చునపుడు, చిత్ర = అద్భుతమైన, పతంగ = మిడుతయొక్క, "సమౌ పతంగశలభౌ" అని అ. లీలన్ = సామ్యమును, చెందెను, ప్రియము చెప్పనందువలన నా ప్రతాపాగ్నియందుఁ గార్తవీర్యుఁడు మిడుతవలెనే పడ్డది వినియుండవా యనుట.

భా. అని = పూర్వోక్తప్రకారమునఁ జెప్పి, శమ అంతరింద్రియ నిగ్రహముచేతను, దమ = బహిరింద్రియనిగ్రహముచేతను, హిమ = చల్లనైన, "తుషారశ్శీతలశ్శీతో హిమః" అని అ. వర్తనముగలవారదుఁడు, అనిపించుకొని=

అంపించుకొని, చనియెను. చనునెడన్ = నారదుఁ డాకాశగమనమునఁ బోవు నప్పుడు, సహస్రకరుఁడును = వేయికిరణములు గలసూర్యుఁడును, ఆయన యొక్క, లసమాన = ఒప్పుచున్న, ఓజస్స్వ ర్ధిని = తేజస్స్వర్శ, చిత్ర పతంగ = చిత్రరవుసూర్యునియొక్క, "పతంగః పక్షిసూర్యయోః" అని అ. లీలఁ జెందెను.

ఉత్సాహ. అంతరహితసమయవృత్తినర్జునుండు ధర్మరా
జాంతికమున కరిగె దృఢనిజాయుధగ్రహేచ్ఛన
త్యంతము గురుధేనుదస్యుతాపితాతిమన్యుమ
త్స్వాంతబాడబప్రశాంతిసలుపనేర కొండుమైన్. 92

రా. ఇంక = రెండుపద్యములఁ గార్తవీర్యార్జునుని భంగమునెఱయు త్పే)క్షించుచున్నాఁడు. అంత రహిత = అంతశ్శత్రువులయొక్క సమయవృత్తిన్ = సమష్టి వ్యాపారముచేత, అర్జునుండు = కార్తవీర్యార్జునుఁడు, దృఢమైన, నిజాయుధగ్రహేచ్ఛన్ = తన యాయుధగ్రహణమును మానకయనుట, గురు= తమతండ్రి జమదగ్నియొక్క, ధేనువుయొక్క, దస్యుతా = చౌర్యముచేత, ఆపిత = పొందఁబడిన, అతిమన్యు = మిక్కిలికోపముగల, మత్ = నాయొక్క, స్వాంతమనెడి బడబాగ్నికిఁ బ్రశాంతిని, ఒండుమైన్ ఉపాయాంతరమున, చలుపనేరక ధర్మరాజ=యమునియొక్క, అంతికమునకు నరిగెను, మాకాగ్రహ మును బుట్టించి మఱి భూలోకమున నిలువఁగూడదు గనుక ననుట,

భా. అంతర్ = అంతట, రహిత=విడువఁబడిన, సమయ=సంకేతముగల, "సమయాశ్శపథాచారకాలసిద్ధాంతసంవిదః" అని అ. వృత్తిన్ = వర్తన చేత, అర్జునుండు, గురు = పూజ్యములైన, ధేను = పాడియావులయొక్క, "ధేనుస్స్యాన్నవసూతికా" అని అ. దస్యు = దొంగలచేత, "దస్యుతస్కర మోషకాః"అని అ. తాపిత=తపింపఁజేయఁబడ్డట్టియు, అతిమన్యుమత్ =మిక్కిలి శోకవంతమైన, స్వాంతముగల, బాడబ = బ్రాహ్మణునికి, "ద్విజాత్యగ్రజన్మ భూదేవబాడబాః" అని అ. ప్రశాంతిన్ = చిత్తశాంతిని, కడమ సులభము.

క. ఉదుటున న ట్లరిగి యతం
డది ప్రాయశ్చిత్తతీర్థయాత్రాలీలఁ
వదలక పూతము సేయఁగ
సదమలగతి పూనె వృథయె సత్సంగరముల్. 93

రా. అతండు = కార్తవీర్యుఁడు, అది=ధేనుచౌర్యదోషమును, పూతము సేయఁగ, ప్రాయశ్చిత్త = పాపపరిహారకర్మమునకు, తీర్థ=రేవైన-ప్రవేశాస్పద మైన దనుట. "యోనా జలావతారేచ మంత్రాద్యష్టావశస్వపి, పుణ్యక్షేత్రే తథా పాత్రే తీర్థంస్యాచ్చ" అని హలాయుధ. యాత్రా=యుద్ధయాత్రయొక్క, లీలచేత, సదమలగతి = సద్గతిని, పూనెను, సత్సంగరముల్ = లెస్సయుద్ధములు, వృథయె, ఎంత పాపాత్ముఁడేనియు యుద్ధమందు బడినను సద్గతిని బొందును గనుక, ఇందుకు స్మృతి. "ద్వావిమౌపురుషౌలోకే సూర్యమండలభేదినౌ, పరివ్రాడ్యోగయుక్తశ్చ రణేచాభిముఖోహతః" ఇట్లనఁగాఁ బ్రియముఁ జెప్పవలె లేదా లెస్సగాఁ బోట్లాడవలె ననుట

భా. అతండు = అర్జునుఁడు, అది = పడకింటిలోని ధర్మరాజునొద్దికిఁ బోయిన ప్రతిజ్ఞాభంగదోషమును, 'తే ప్రాణిపదములు వెలిగాఁగఁ బ్రథమలెల్ల, వరయ నొక్కొక్కచో ద్వితీయార్థ మిచ్చు,' పూతముసేయఁగ = పరిశుద్ధము చేయఁగ, గతి=గమనమును, పూనెను, సత్సంగరముల్=సత్పురుషుల ప్రతిజ్ఞలు "ప్రతిజ్ఞాజిసంవిదాపత్సు సంగరః" అని అ. వృథయె = వ్యర్థముగాదు, అని యర్థాంతరన్యాసాలంకారము.

వ. అందు. 94

తే. అతనురణరసభోగికనార్థపరతఁ
దా నిలావంతుఁ డనుమహాద్రవిణనిధిని
సుతులసద్వృత్తిఁ బడసెదమితయశస్స్వ
లీల సుఖయింతు ననుచింత లే దెపుడును. 95

రా. అతనురణరసభోగికిన్ = అనల్పమైనయుద్ధము చవియెఱిఁగినవానికి, అన్యమైన, అర్థ=ప్రయోజనము మీఁదిదైన, పరతన్ = తాత్పర్యముచేత, తాను, ఇలావంతుఁడను = భూమిగలవాఁడను, "గౌరిలాకుంభినీ క్షమా" అని అ. ద్రవిణనిధిని = ధనవంతుఁడను, "ద్రవిణంతుధనంబల" మ్మని అ. సుతులను సద్వృత్తిఁబడసెదను, మితమైన, యశః=కీర్తిగల, స్వలీలన్ = తనవిలాసముచేత, సుఖియింతు ననుచింతలేదు, యుద్ధప్రియునకు జయతృప్తి లేదనుట.

భా. అతను=మన్మథుని యొక్క, రణ=యుద్ధమందు, రస=వేడుకగల, భోగికన్యా=నాగకన్యయైన ఉలూచియొక్క, అర్థపరతన్ = ప్రయోజనవశత చేత, తాను, ఇలావంతుఁడనెడు, ద్రవిణనిధిని = బలాఢ్యుని, లసద్వృత్తిని సుతుఁబడసెను, దమిత=అణఁపఁబడ్డ, యశః=కీర్తిగల, స్వలీలన్=తనక్రీడచేత, సుఖియింతు ననుచింతలేదు, కీర్తివిడిచి తీర్థయాత్రసునడుమ స్త్రీభోగము గోరఁడని భావము.

సీ. తీర్థయాత్రాసమాప్తిఁ గరంబు దనరి రా
    జోపభోగ్యం బైనయుద్ధవసుధ
నతిసరస మగుచిత్రాంగదానామల
    తాంగీకృతసుర తావాప్తిఁ జేసి
భాసురనందన ప్రసవభూషితవర
    వర్ణనీగురుచిత్రవాహనుండు
తదదూరదేశసిద్ధసరసీపుణ్యతీ
    ర్థోపసేవల మహాశాపకలుష
తే. నైకనిర్జరీధృతమకరీకలాప
రూపలోపకృజ్జలవిహారుఁడును దివ్య
ధామకలితుండు నై శోభఁ దగునరుఁ
డొప్పెసగురుచిరయశోమహోదయతను. 96

రా. తీర్థయాత్రకు, సమ=సమానమైన, ఆప్తిక్=వ్యాప్తిచేత, యుద్ధవసుధక్ = రణభూమియందు, అతిసరసమగు = మిక్కిలిప్రియమైన, చిత్ర= ఆశ్చర్యమైన, అంగదాన = శరీరచ్ఛేదమువల్లనైన, "దోఅవఖండనే" అను ధాతువున నిష్ఠాంతశబ్దము. అమలతా = నిష్కల్మషత్వముచేత, అంగీకృతమైన, సురతా=దేవత్వముయొక్క, అవాప్తిఁజేసి=ప్రాప్తిచేత,శూరతరుఁడైన,నరుఁడు=పురుషుఁడు, నందన=నందన వనముయొక్క, ప్రసవ=పుష్పములచేత, భూషితములునై, వరవర్ణినీ=ఉత్తమస్త్రీలచేత, గురు = శ్రేష్ఠమైన, చిత్రవాహనుండు = చిత్రరువుతోఁగూడిన విమానములు గలవాఁడు, తత్=ఆనందనవనములకు, అదూరదేశ=సమీపదేశమందున్న, సిద్ధసరసీ = ఆకాశగంగయొక్క, మహాశ=అధికాశగలవారైన, అపు లుష, మకరీకలాప = మకరికాపత్రాలంకారముచేతనైన, 'కలాపోభూషణేబర్హేతూణీరేసంహతావపి" అని అ. రూప= సౌందర్యముయొక్క, "రూపం స్వరూపే సౌందర్యే" అని అ. దివ్యధామ = దివ్యగృహములయందు, ఒప్పెసగుక్ = క్రియ, కడమ సులభము,

భా. తీర్థయాత్రాసమాప్తిక్=వత్సరపరిపూర్తిచేత, ఉద్ధవసుధక్=ఉత్సవావృతముచే, చిత్రాంగద యనెడినామముగల, లతాంగీ=స్త్రీయందు, కృతమైన,సురత=సంభోగముయొక్క ఆవాప్తచేత,నందన=పుత్త్రుఁడైన బభ్రువాహనునియొక్క, ప్రసవ=పుట్టుకచేత, భూషిత = అలంకరింపఁబడిన, వర్ణినీగురు= చిత్రాంగదాజనకుఁడైన, చిత్రవాహనుఁ డనెడిరాజుగలవాఁడు, చిత్రాంగదకుఁ బుట్టినవానిఁ జిత్రవాహనునికి నర్జునుం డిచ్చెద నన్నాఁడని యాదిపర్వమందుఁ జెప్పియున్నదిగనుక, తత్=ఆచిత్రవాహనునిపట్టణమునకు, అదూరదేశ=సమీపదేశమందు, సిద్ధమైన = కలిగిన, సరసియొక్క, పుణ్య=మనోహరమైన, తీర్థ= రేవుల, ఉపసేవలక్ = స్నానములచేత, మహాశాపకలుషలైన, నైకనిర్జరీ= అనేకదేవతాస్త్రీలచేత, ధృత=ధరింపఁబడిన, మకరీకలాపరూప=మకరీసమూహదేహములయొక్క, లోపకృత్=నాశమును జేసినట్టి, జలవిహారముగలవాఁడు,

వారి మకరీరూపశాపమోక్షమును జేసియనుట. దివ్య=మనోహరమైన, ధామ = తేజస్సుతోడ, కలితుండు = కూడినవాఁడు, నరుఁడు = అర్జునుండు, నగురుచిర యశోమహోదయతఁ = ఘనమైన చిరకీర్త్యతిశయముతోడఁ గూడినవాఁడౌటచేత, ఒప్పెను.

తే. అంత శౌర్యాశ్రయం బైన యట్టిమేటి
పీడు నాకాహవస్పృహాన్వితధామ
కాంతిఁ జూచిపోయెద నని కదలి వచ్చి
నాఁడ నెదురు సూపుమదనుగుణక్రమమున. 97

టా. అంతయైన, శౌర్యాశ్రయంబైనయట్టిమేటివి, ఈడు నాకు=నాకు సరియైనవాఁడవు, ఆహవస్పృహ = యుద్ధవాంఛతోడ, అన్విత = కూడిన, శౌర్యముతోఁ గూడినదనుట, ధామ=ప్రతాపముయొక్క, కాంతిఁ =స్ఫురణచేత, ఈడైనవాఁడవని క్రిందటి కన్వయము, కాంతిపదము. కముకాంతో = అన్న యుదాహరణమున నిచ్ఛాపరమైన నపుసు. యుద్ధవాంఛను బ్రతాపవాంఛను నీడైనవాఁడవు అటుగనుక నే వచ్చినాఁడను, మత్=నాకు, అనుగుణక్రమమున, నెదురుసూపు = ఎదిరింపుమా.

భా. అంతట, శౌరి=కృష్ణునికి, ఆశ్రయంబైనయట్టి మేటిపీడు=ద్వారకను, నాక = స్వర్గముతోడనగు, ఆహవ = యుద్ధముయొక్క, స్పృహ = కోరికతోడ, సామ్యముతోడననుట, అన్విత = కూడిన, ధామ = గృహములయొక్క, కాంతిగలదాని, చూచి పోయెదనని వచ్చి, నాఁడ=నాఁడే, మదనునియొక్క, గుణక్రమమునఁ =గుణానుసారమున, చేరి యని ముందటిపద్యమునకన్వయము.

క. తెరలక మనము సుభద్రా
కరనాళీకగ్రహేచ్ఛ గప్పఁగఁ జనునా
దొరయదుపురిఁ జేరి జనవి
సరముల కెఱుకపడనీక శౌర్యతనుఘృణిన్. 98

రా. మనము = ఇద్దఱమును, సుభద్రాకర = శుభాస్పదమైన, నాళీకగ్రహేచ్ఛ = శరగ్రహేచ్ఛను - యుద్ధవాంఛననుట, "నాళీకం శరపద్మయోః" అని. వి. కప్పఁగఁ జనునా = అణఁపవచ్చునా, నీకు, అశౌర్యతన్ = శౌర్యహీనత్వము చేతను, ఘృణన్ = జుగుప్సచేతను, పురిన్ = అయోధ్యను, చేరి జనవిసరములకు, ఎఱుకపడన్ = కనుపట్టునట్టుగా, దొరయదు = యుక్తము గాదు.

భా. మనము = మనస్సును, సుభద్రా = సుభద్రయొక్క, కరనాళీకగ్రహేచ్ఛ = హస్తపద్మగ్రహణవాంఛ, వివాహేచ్ఛయనుట, కప్పంగన్ = ఆక్రమింపుచుండఁగా, చనునా దొర = చనుచున్న యర్జునుఁడు, యదుపురిన్ = ద్వారకను, శౌరి = కృష్ణునియొక్క, అతను అనల్పమైన, ఘృణన్ = దయను, "ఘృణా జుగుప్సాకృపయోః" అని వి. ఎఱుకపడనీక, చిరంబైపోయె నని ముందటిపద్యములోఁ గ్రియ.

మ. అనయంబున్ మదనామితాస్త్రకలనాత్యంతార్తి రాకుండఁ జ
య్యన మానిత్వకృతేష్టసిద్ధిఁ జిరంబై పోయె దేదీప్యమా
ననిరూఢిం బయిఁబడ్డయాదవులనానావీరధర్మప్రవృ
త్తి నొక్కం బనిపించి యాత్మపురికిం దేవేరితోఁ గూడఁగన్. 99

రా. మత్ = నాయొక్క, అనామిత = అణఁపఁబడని, అస్త్రకలన = బాణప్రయోగముచేతనైన, అత్యంతార్తి రాకుండ, మానిత్వ = నిరుత్తరత్వముచేత, కృత = చేయఁబడ్డ, ఇష్టసిద్ధిన్ = అభీష్టసిద్ధిగలుగుటచేత, దీప్యమాననిరూఢిచేత, పయిఁబడ్డ = ఆరోపితమైన, ఆ, దవుల = దూరములనున్న, నానావీరధర్మప్రవృత్తి = వార్త, ఆత్మపురికిన్ పోయెదే = పోయెదవా.

భా. మదన = మన్మథునియొక్క, అమితమైన, అస్త్రకలనా = బాణవిద్యచేతనగు, మానిత్వ = మునిత్వముచేత, కృతేష్టసిద్ధిను, సన్న్యాసివేషమున సుభద్రను వరించినవాఁడై యనుట. దేదీప్యమాననిరూఢింబయిఁబడ్డ, యాదవుల యొక్క, దేవేరితోన్ = భార్యతోఁగూడ, పోయెను.

చ. అనికృతధర్మవీక్షుఁ డయియాపరవర్ణి నికామసంభ్రమం
బు నడపుచుం గరం బమరపూజ్యసమిజ్జయశోభిమన్యునా
మునిసుతుఁ గాంచి లక్ష్మణుఁ డముద్రితదీప్తిధనంజయుండు నే
ర్పునయగభీరవీరసమపేక్ష్యతరోచ్చరణప్రగల్భతన్. 100

రా. అని=ఈలాగునఁబలికి, కృతమైన, ధర్మవీక్షుఁడయి=వింటియందు దృష్టిగలవాఁడై, విల్లెక్కుఁబెట్టనిశ్చయించినవాఁడై యనుట, ఆవరవర్ణి = ఆనైష్ఠికబ్రహ్మచారి పరశురాముఁడు, "వర్ణినో బ్రహ్మచారిణః" అని అ. నికామ=అత్యంతము, సంభ్రమంబునడపుచును, కరంబు=మిక్కిలి, అమరఁగా, అముద్రితదీప్తిచేత, ధనంజయుండు = అగ్నినిబోలినవాఁడు, లక్ష్మణుఁడు, పూజ్య=శ్లాఘ్యమైన, సమిజ్జయ = యుద్ధజయములచేత, శోభి = ఒప్పుచున్న, మన్యున్=క్రోధముగలవాని, ఆమునిసుతున్ = పరశురాముని, నేర్పునయన్ = చాతుర్యయుక్తముగా, ఉచ్చరణప్రగల్భతన్ = ఉచ్చారణశక్తిచేత, ఇట్లను నని ముందటిపద్యమునఁ గ్రియ.

భా. అనికృత=తిరస్కరింపఁబడని, ధర్మవీక్షుఁడయి = ధర్మదృష్టిగల వాఁడై, ఆపరవర్ణిని=సుభద్రయందు, కామసంభ్రమంబునడపుచును అమర పూజ్య=దేవతాశ్లాఘనీయమైన, సమిజ్జ=యుద్ధమందుఁబుట్టిన, యశః=కీర్తిగల, అభిమన్యుఁ డనునామము గలవాని, సుతున్=పుత్త్రుని, కాంచి, లక్ష్మణుఁడు= లక్ష్మీవంతుఁడు, "లక్ష్మీవాన్ లక్ష్మణః శ్రీలః" అని అ. అముద్రితదీప్తి = అన ర్గళమైనదీప్తిగలవాఁడు, ధనంజయుండు = అర్జునుఁడు, నయ = నీతిచేత, గభీరములై, వీరులచేత, సమపేక్ష్యతర = మిక్కిలి వాంఛింపఁదగిన, ఉచ్చ= ఉన్నతమైన, రణమందుఁగల, ప్రగల్భతన్ = ప్రౌఢిమను, నేర్పెన్ = ఉపదేశించెను.

తే. కొసర నిట్లనుభావంబు పస నెరపుచు
నమ్మహాత్ముతో జిష్ణుతేజోతిశయము

మిక్కిలిఁ బ్రకాశముగ భ్రాతృమిత్రబంధు
సచివులసమాదృతిని జూపి రుచితసరణి. 101

రా. జిష్ణు = జయశీలమైన, సమాదృతిన్ = అత్యాదరమున, రుచిత = ఒప్పెడి, సరణిచేత.

భా. ఇట్లు, అనుభావంబు, ఆమ్మహాత్ముతోన్ = అభిమన్యునితోఁ గూడి, జిష్ణు = అర్జునునియొక్క, ప్రకాశముగన్ = ప్రకటముకాఁగా, సచివులు, అసమ = అతులమైన, ఆదృతిన్ = ఆదరమును, చూపిరి, ఉచితసరణిన్ = తగినరీతిని.

క. మగలయిలువరుస గలపెను
దగవరు లొకఁడొక డొకొక్కతనయు రుచిరశౌ
ర్యగతిని నుతిఁ జెంద ఘనకీ
ర్తిగ నలరంగలరు ద్రోవదివర క్రమతన్. 102

రా. మగలయిలువరుసగల = వంశానుగపౌరుషముగల, పెనుదగవరులు = మంచినేర్పరులు, ఒకఁడొకఁడు = ఒక్కొక్కపురుషుఁడే, ఒక్కొక్క = ఒకానొకటైన, వింతైనదనుట. ఉరు = అధికమైన, చిర = స్థిరమైన, శౌర్యగతి = శౌర్యవర్తనము, నుతిఁజెందన్ = ప్రసిద్ధమగునట్లుగా, అలరంగలరు = ప్రకాశింపఁగలరు, అక్రమతన్ = క్రమముదప్పి, త్రోవ దివరు.

భా. ఘనకీర్తిగ, అల, రంగలరు = రంగుమీఱు, ద్రోవది = ద్రౌపది, తద్భవపదము. ఉ. 'ద్రోవదిబంధురం బయినక్రొమ్ముడి గ్రమ్మనవీడ్చి వెండ్రుకల్, దావలకేలఁబూని యసితచ్ఛవిఁ బొల్చుమహాభుజంగియో, నావిలసిల్లి వ్రేలఁగ మనంబునఁ బొంగ విషాదరోషముల్, గావఁగలేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గునలేచి యార్తయై' అని యుద్యోగపర్వమందుఁ బ్రయోగము. తగ, వరులు = పతులు, రుచిర = ప్రకాశించుచున్న, శౌర్యగతి = శౌర్యవర్తనచేత

నైన, నుతి = స్తుతిగలవాని, ఒకొక్క, తనయుఁ = కుమారుని, చెందఁగా, వరక్రమతఁ = పెద్దపిన్నవరుసను, లేక, వర = శ్రేష్ఠమైన, క్రమతఁ = మర్యాదగలదాటచేత, మగలయిలువరుసగలపెను.

సీ. అంత శౌర్యాప్తిచే నధిక ప్రఖ్యాసం
  పన్నత దగఁ గాంచియున్నతమగు
దండితనమున నీరుండ నేనస్ఫుట
  పటుశక్తి విజయుండ బాలిశుండ
నీకాభిముఖ్యంబు గైకొని సుమనోబ
  లంబుతోఁ దగ నుత్తరంబుఁ జెప్పఁ
జతురుండ నాతపస్స్థితివి నాదృతవివి
  ధవిహారభోగవర్తనల నొసరి
తే. తనరునచ్యుతయోగశోభనత నుండ
వనికిఁ బనివడి విప్రుఁడై యనలుఁ డేఁగు
దెంచె ననవరదీప్తి నేతెంచి యిట్లు
పలికె దీవనలసగర్వకళ నెరపుచు. 103

రా. అంతైన = పూర్వోక్తమైన, దండితనమున, నీరుండఁ = ఈ బంధుమిత్రాదులుండఁగా, నేను, అస్ఫుట = వ్యక్తముగాని. పటుశక్తియుం విజయముగలవాఁడను, బాలిశుండను = బాలకుండను, నీకు, అభిముఖ్యంబు గైకొని, సు= లెస్సైన, మనోబలంబుతోఁ = బుద్ధిబలముతో, ఉత్తరంబుఁ జెప్పఁ జతురుండనా, తపస్స్థితివి = తపస్సునందు నిలుకడగలవాఁడవు, అనాదృత = ఆదరింపఁబడని, వివిధవిహారభోగములు గలవర్తనలనొసరి తనరెడి, అచ్యుత = నిలుకడైన, యోగ = అష్టాంగయోగముచేత, శోభనమైన, తనుండవు = మేలు గలవాఁడవు, అనికిఁ బనివడి విప్రుఁడై యనలుఁ డేఁగుదెంచెనన, ఈవు, అనలస = అమందమైన, గర్వకళఁ = గర్వప్రాప్తిని, నెఱపుచుఁ బలికెదవు.

భా. అంతట, శౌరి = కృష్ణునియొక్క, ఆప్తిచేఁ = ఆగమనముచేత, వీరుండు, అనేన = పాపరహితమైన, "కలుషంవృజినైనోఘ" మని అ. స్ఫుటమైనపటుశక్తిగలవాఁడు, అబాలిశుండు = బుద్ధిమంతుఁడు, విజయుండు = అర్జునుఁడు, ఆనీక = యుద్ధమునకు, "సమరానీకరణాః" అని అ. సుమనో బలంబుతోఁ = దేవబలముతోడ, చతురుండు, అనాతపస్థితి = ఆతపస్థితిలేని, వన = వనమందు, ఆదృత = ఆదరింపఁబడి, తనరు = ఒప్పుచున్న, అచ్యుతయోగ = కృష్ణసఖ్యముచేతనైన, శోభనతను = శోభనత్వమున, ఉండఁగా, అనవర = శ్రేష్ఠమైన, దీప్తిచేత, అసగర్వ = గర్వయుక్తముగాని, కళఁ = వర్తనచేత, దీవనలను, నెరపుచుఁ = ఇచ్చుచు, పలికెను.

క. విను విజయశక్తిమీరితి
నను గాఢాహామిక చెల్లునామదిలో నెం
దును బహుతరాశనుండం
జను నే మిమ్మడుగవలయు సకలార్థంబుల్. 104

రా. విను, విజయశక్తిమీరితిని, అను = అనెడి, గాఢాహామికచెల్లునా, ఇక్కడ-ప్లుతయతి. మదిలోఁ, బహుతరాశఁ = అధికాపేక్షచేత, ఉండఁజను నే, సకలార్థంబులు = సకలప్రయోజనములు, మిమ్మడుగవలయుఁ = మిమ్ముసడిగి తెలిసికొనవలెను.

భా. విజయ = సంబుద్ధి, తినఁ = భక్షించునట్లుగా, గాఢాహామిక, నామదిలో, చెల్లుఁ = చెలంగుచున్నది, బహుతరాశనుండఁ = బహ్వాశనుండను, నే = నేను, వలయు = వలసినట్టి సకలార్థములను మిమ్మడుగఁ, చనుఁ = తగుదుననుట.

మ. అని వాలాయముగా నభీష్టతమమా నన్నం బొసంగఁ
స్వనీతిని ము న్నెంతయు నియ్యకొల్పి మఱి యుద్వృత్తిం.

ప్రవర్తిల్లుము, జనితోల్లాసముతోడఁ బల్కె సముదంచ
త్ఖాండవాస్వాదవర్తన మిష్టం బని రాజపుత్త్రునకు శస్తం
బౌశుచిత్వంబునన్. 105

రా. అని = యుద్ధము, అభీష్టతమమగును, అన్న = అన్నట్టాయెనా, స్వనీతిన్ = బ్రాహ్మణధర్మమును, పొసంగన్, ప్రవర్తిల్లుము, ఉజ్జనితోల్లాసముతోడన్, పల్కె = భాషణమె, సముదంచత్ = ప్రకాశించుచున్న, ఖాండ = ఖండశర్కరాసంబంధమైన, "స్యాత్ఖండశర్కరలే చేక్షువికారమణిదోషయోః" అని వి. "తస్యేద"మ్మని అణ్ప్రత్యయాంతము. వాః = ఉదకముయొక్క, "వార్వారి సలిలం కమలం జల"మ్మని అ. స్వాద=రుచివంటిరుచిగల, వర్తనము = వర్తనగలది, శస్తంబౌ, శుచిత్వంబునన్ = అప్రతిహతుఁ డౌటచేత, "శుచిశ్శుద్ధేనుపహతే శృంగారాషాఢయోరపి, గ్రీష్మేహుతవహేపిస్యా" త్తని వి. అని = యుద్ధము, ఇష్టంబు=ప్రియమైనది. రాజపుత్రునికి వాఙ్మాధుర్యమును యుద్ధకార్కశ్యమును స్వతస్సిద్ధమైనదిగాదా యనుట.

భా. అని = ఇటని, అన్నంబును, ఒసంగన్ = ఇచ్చెడివాఁడవు, అన్నశబ్దము - అదభక్షణే, అనుధాతువున నిష్పన్నము గనుక ఆహారవాచకము. స్వనీతిన్ = తన బ్రాహ్మణాకృతిధర్మముననే, ఇయ్యకొల్పి = అలాగుననే ఇచ్చెదమనిపించి, మఱి = అనుపించుకొన్నపిమ్మట, ముత్ = సంతోషముచేత, జనిత = పుట్టిన, ఉల్లాసముతోడ, శస్తంబౌ=చెప్పఁబడిన, శుచిత్వంబునన్ = అగ్నిత్వము గలవాఁడై, పల్కెన్ = పలికెను.

ఉత్సాహ. ఈవిధమునఁ బల్కి మఱియు నిట్టులనియె నట్టికాం
తావిధి నొకవిఘ్న మిపుడు గలదు నిన్ను నారయం
గా వినుమునివారణాధికారమునకు దగుదువే
తావదర్థగతియు మున్ను దలఁచినాఁడ నామదిన్. 106

రా. విను, మునివి, ఆరణాధికారమునకుఁ, తగుదు వేఁ=తగుదువా, తావదర్థగతియుఁ = అంతైనకార్యరీతిని, మఱీశ్వరుఁడవని తాళుకొన్నాఁడనని తాత్పర్యము.

భా. అట్టికాంతారవిధికిఁ = ఖాండవవనభక్షణ వాంఛకు, నిన్ను నారయంగా వినుము, నివారణాధికారమునకుఁ = ఆవిఘ్నము మాన్పెడుపనికి, తగుదువు, ఏతావదర్థగతియుఁ = ఇంతపూనికను, మున్న = మును పె, తలఁచినాఁడను.

తే. వఱలునచ్యుతసఖ్యాతివర్ణితాతు
లప్రదీప్తి నిట్లలరు నీ విప్రభావ
మెందుఁ బెట్టనికోటగా నెసఁగుచుఁ గడ
చేర్తువస్మన్మహాశరాజితనిరూఢి. 107

రా. అచ్యుత=స్థిరమైనయోగముచేత, సఖ్యాతి = ఖ్యాతిసహితమైన, వర్ణితా = బ్రహ్మచారిత్వముయొక్క, అతులప్రదీప్తిఁ = అత్యంతప్రసిద్ధిచేత, నీ, విప్రభావము = విప్రత్వము, అస్మత్=మాయొక్క, శర = బాణముల యొక్క, అజితనిరూఢిఁ = అప్రతిహతమైన శక్తిని, కడచేర్తువు = అతిక్రమింతువు, నీవు బ్రాహ్మణుఁడవు గాఁబట్టి కొంకుచున్నామనుట.

భా. వఱలు = ఒప్పెడి, అచ్యుత = కృష్ణునియొక్క, సఖ్యముచేత, నతివర్ణితమైన, యతులమైన ప్రదీప్తిఁ = తేజస్సుచేత, ఇట్లలరునీవు, ఇది కృష్ణునిసాంగత్యమును జూచి చెప్పెడిమాట, ఇప్ప్రభావము = ఈమహిమ, రాజితనిరూఢిఁ = మంచి యస్త్రాభ్యాసమందలి నేర్పుచేత, అస్మత్ = మాయొక్క, పూజాబహువచనము, మహాశఁ = అధికాపేక్షను, కడచేర్తువు= సఫలము చేతువు.

ఉత్సాహ. ఎన్న నేవరించువరసమిన్మహావనంబులో
నన్నగారి గినిసినను ఘనాతిచండకాండవృ

ష్టి న్నలంప వచ్చు జగదజేయదండ నుండుమా
యన్న బ్రాహ్మణునకు విరచితాంజలి యగుభ క్తితోన్. 108

రా. ఎన్న నే= ప్రసిద్ధమగునట్లుగానే, వరించు=స్వీకరించు, వరసమిత్ = మహాయుద్ధమనెడి, మహ = ఉత్సవముయొక్క, "సమిత్యాజిసమిద్యుద్ధః మహాస్తూత్సవతేజసోః" అని అ. అవనంబులోనన్ = రక్షణములోపల, నగారి గినిసినన్ = ఇంద్రుఁడెదిరించినప్పటికిని, కాండవృష్టిన్ = శరవర్షముచేత, జగదజేయదండనుండు = జగములకు నతిక్రమింపరాని యాజ్ఞగలవాఁడు, మాయన్న = రఘురాముఁడు, నలంపవచ్చున్ = అణఁచు యత్నముచేయును, అట్లైనను దాశినందునకు హేతువు, బ్రాహ్మణునకు విరచితాంజలి యగును, "గవాగ్రజన్మనామగ్రేన శూరో రోషవానయ" మ్మని రామవాక్యము గనుక.

భా. ఎన్న, నేవరించు = నేచుగోరెడి, వర=శ్రేష్ఠమైన, సమిత్ =సమిధలు గల, 'ఇధ్మమేధస్సమిత్ స్త్రియా" మ్మని అ. మహావనంబులోను, అన్నగారి = అయింద్రుఁడు, కినిసి, నన్ = నన్ను, ఘన = మేఘముల యొక్క, అతిచండ = మిక్కిలి నుగ్రమైన, కాండవృష్టిన్ = ఉదకవర్షముచేత, "కాండోస్త్రీదండ బాణార్వవర్గానసరవారిషు" అని అ. నలంపవచ్చున్ = నలగించెడికొఱకు వచ్చును, జగదజేయ = సంబుద్ధి, దండనుండుమా, అన్నన్ = అనినను, బ్రాహ్మణునకున్ = బ్రాహ్మణాకృతి యైనయగ్నికి, విరచితమైనయంజలిగలదైన, ఉంచమిాబహుప్రీహి, భక్తితో, ఇట్లనునని ముందరఁ గ్రియ.

స్రగ్ధర. ఆరాజన్యోత్తముం డిట్లనుదితరభసుం డై భవత్సత్వర
వ్యా, హారం బిట్లొర్చియుంటన్యముగఁగొనకు మూర్త్యాంగ
నాశుల్కతాదృ,క్సారోగ్రేష్వాస మి ట్లశ్రమజిత మగుటెం
చంగ నాచేతికాఁటం,గ్స్రారేష్వాసంబు లేదోకొక్కఁడు గలు
గునె తద్ఘోరయుద్ధంబుస్సైఁపన్. 109

రా. ఆరాజన్యోత్తముండు = రాముఁడు, ఇట్లు, అనుదితరథసుండై = పుట్టనట్టియాగ్రహము గలవాఁడై, భవత్ = నీయొక్క, సత్వర = తీవ్రమైన వ్యాహారంబు = వాక్యమును, "వ్యాహారఉక్తిర్లపిత" మ్మని అ. ఓర్చియుంట నన్యముగ, కొనకుమా=ఎంచకుమా, తాదృశాస్సర=అట్టిచేవగల, ఉగ్రేష్వాసము= ఈశ్వరునివిల్లు, ఎంచంగక, ఆచేతికిక్ =ఆరఘునాథునిహస్తమునకు, అఁటక్ = తాళినట్టుగా, క్రూరేష్వాసంబు = దురుసైనవిల్లు, శరాసనమనినట్టు, లేదు, ఒకొక్కఁడు=ఒకపురుషుఁడు, ఒకఁడు, ఒకొఁడు అని రెండుప్రయోగములు గలవు గనుక, తత్ = అట్టి రఘునాథునియొక్క, కలుగునె క్రియ.

భా. ఆరాజన్యోత్తముండు = అర్జునుఁడు, ఇట్లను, దిత = ఖండితమైన రథసుండై = వేగముగలవాఁడై, త్వరపడక యనుట, ఓర్చియుంట = వించున్న యునికి, నాచేతికి, క్రూరేష్వాసంబు = గట్టివిల్లు, ఒకొక్కఁడు = ఒకటి. ఉ. 'ఇప్పు డేను రాకుండ నొకండు వచ్చి మఱియొండునె' అని పెద్దిరాజు ప్రయోగము. తత్ =ఆయింద్రునియొక్క. కలుగునె=కలిగెడినా, అని క్రియ. నాచేతికిఁ దగినవి ల్లొకటియిచ్చినను నింద్రునితో యుద్ధముసేయఁగల ననుట.

సీ. అనుటయు నాతఁ డాజననాథ వరకుమా
రాగ్రణిఁ జూచి నీయాత్మయందు
నిటువంటితలఁపున్న నిదిగో మహాబలో
ద్దామంబు కమలేశదత్త మయ్యె
నాకీశచాపంబునకు నెక్కు డిది గాండి
వం బనుభారతీవరుధనుర్మ
తల్లిక శేషోగ్రతరగుణప్రాఢి న
త్యధికంబు క్రమమున నన్యదేవ
తే. ధృతము లైనవానిని గణుతింపనేల
దీని నెక్కుడి నీభుజస్థేమఘునవి

జృంభణముఁ జూపు మని తనచేతివిల్లు
దృఢరణస్థితి నరదంబుఁ దెచ్చి యిచ్చె. 110

రా. ఆతఁడు = పరశురాముఁడు, జననాథవరకుమారాగ్రణిన్ = దశరథకుమారజ్యేష్ఠుఁ డైనరాముని, చూచి, అనుమాట, నాకు, కమలేశదత్తమయ్యెన్ = ప్రీతిచేతనియ్యఁబడెను, ఈశచాపంబునకు నెక్కుడిది, ధనుర్మతల్లికిన్ = ధనుశ్శ్రేష్ఠమునకును, అశేషోగ్రతరగుణప్రౌఢిచేత నత్యధికంబు, దృఢరణస్థితి = దృఢమైనరణస్థితిగల, నర = పురుషులను, ద = ఖండించుదాని, "దో అవఖండనే, ఆతోనుపసర్గేకః" అని కప్రత్యయాంతము. తనచేతివింటినిచ్చెను.

భా. కమలేశ = జలాధిపతి యైనవరుణునిచేత, దత్తమయ్యెను = ఇవ్వఁబడెను, నాకీశ = దేవేంద్రునియొక్క, చాపంబునకు నెక్కుడు, గాండివంబును = గాండివ మనెడి, ధనుర్మతల్లిక = ధనుశ్శ్రేష్ఠమైనది, "మతల్లికామచర్చికాప్రకాండముద్ఘతల్లజౌ ప్రశస్తవాచకాని" అని అ. శేషునిభంగి నుగ్రతరమైన, గుణ = నారియొక్క, "మౌర్వీజ్యాశింజినీగుణః" అని అ. ప్రౌఢిచేత నత్యధికంబు, అన్యదేవ = బ్రహ్మాదులచేత, ధృతముల్లైనన్ = ధరించుటలు గలిగినను, వానిన్ = ఆధారణములను, గణుతింపనేల, అని. తనచేతివింటిని, ధృఢమైనరణమందలి, స్థితిన్ = ఉనికిగలదాని, అప్రతిహతమైనదానిననుట, అరదంబును = రథమును, తెచ్చి యిచ్చెను.

మ. నుతశక్తిన్ నృపసూనుఁ డట్టిధనువున్ మోపెట్టి యైంద్రా
యుధోద్ధతిపాథోదనిరాసి యయ్యె నపు డాతండున్ సము
ద్వేగయుక్తతఁ గీర్తించి కృతావృథాగ్రహతదస్త్రక్రామిత
స్వర్గపద్ధతియై యిష్టమహోవనీచరతఁ జెందంగాంచి పొంగెన్
మదిన్. 111

రా. ఐంద్రాయుధోద్ధతిపాథోదనిరాసియయ్యెన్ = ఇంద్రధనుస్సుతోఁ గూడినయున్నతిగలమేఘమును దిరస్కరించినవాఁడాయెను. నీలమేఘ

శ్యాముఁడు గనుక, ఆతండుర్ = పరశురాముఁడును, సముద్వేగయుక్తతర్ = భయ రోగముచేత, కృతమైన, అవృథా = వ్యర్థముగాని, గ్రహా=గ్రహణముగల ఎక్కుఁబెట్టుట గల, తదస్త్ర = ఆరామునిబాణముచేత, క్రామిత=ఆక్రమింపఁ బడ్డ, పోఁగొట్టఁబడ్డదనుట, స్వర్గముయొక్క, పద్ధతి = మార్గముగలవాఁడై, ఇష్టమైన, మహా, అవనీచరతర్ = భూసంచారమును, చెందంగాంచిమదిని, పొంగెర్ = సంతసిల్లెను.

భా. నృపసూనుఁడు = అర్జునుఁడు, అట్టిధనుర్భృత్ = గాండీవమును, ఐంద్రాయుధోద్ధతి=ఇంద్రుని యాయుధములయొక్క యుద్ధతితోఁగూడిన, పాథోద = మేఘమునుల, నిరాసియయ్యెర్ = పోఁగొట్టినవాఁడాయెను. ఇంద్రునివజ్రము మొదలైనయాయుధములను మేఘములనుబోఁగొట్టెననుట. సమున్ = సంతోషముతోఁగూడిన, వేగ = సంభ్రమముతోడనైన, "సమా సంవేగసంభ్రమౌ" అని అ. యుక్తతర్ = కూటమిచేత, అతఁడుర్ = ఆయగ్నియుఁ, కీర్తించి, కృతమైన, అవృథా=వ్యర్థముగాని, ఆగ్రహా=చలము గల, తత్ =ఆయర్జునునియొక్క, అస్త్రములచేత, క్రామితస్వర్గపద్ధతియై=కప్ప బడ్డయాకాశమార్గముగలవాఁడై, అర్జునుఁడుశరపంజరముఁగట్టెఁ గనుక, ఇష్ట మైన, మహా, వనీ = వనముయొక్క, చరతర్ = భక్షణమును.

తే. తనకనలుచేష్ట లంతభీతిని ఘటింప
మగిడి శరణన్నఁ దన్మహిమయుఁ దదాత్త
తన్మహోదైన్యము గణించి దయ దలిర్పఁ
గాచె నేమన నప్పు డారాచపట్టి. 112

రా. తనయొక్క, కనలుచేష్టలు = కోపచేష్టలు, అంతైన, తత్ = ఆపరశురామునియొక్క, మహిమయుర్ = మహిమను, కడమ సరి.

భా. తనకు, అనలుచేష్టలు, అంతభీతిర్ = సాంతభయమును, ఘటింప శరణన్నర్ = శరణువేఁడినను, తన్మహిర్ = ఆ ఖాండవవనభూమియందు,

మయుఁడ్ = మయుఁ డనువాని, తదా = తత్కాలమందు, ఆత్త=పొందఁబడిన, తత్ =ఆమయునియొక్క, మహాదైన్యమును గణించి, ఆరాచపట్టి = అర్జునుఁడు, కాచెన్ = రక్షించెను.

ఉ. ప్రక్కక భూమిభృత్కులవిరోధి కడంక నడంచి యిమ్మెయిం
దక్కక హేతిధారి కుచితం బగు కార్యము నిర్వహించి పెం
పెక్కుడుగాఁగ నాత్మపురి కేఁగె హరిస్నుతకీర్తిఁ గూడిన
ల్దిక్కులఁ బిక్కటిల్లుచుఁ దలిర్చుప్రతాపవిజృంభణంబునన్.

రా. భూమిభృత్కులవిరోధియైన పరశురామునియొక్క, కడంకన్ = గర్వమును, హేతిధారికిన్ = శస్త్రధారునకు, "రవేరర్చిశ్శస్త్రంచ వహ్నిజ్వాలాచ హేతయః" అని అ. హరిత్ = దిక్కులయందు, "ఆశాశ్చ హరితశ్చతాః" అని అ. నుతమైన, ఏఁగెను = క్రియ, కడమ సులభము.

భా. భూమిభృత్కుల = పర్వతసమూహములకు, "భూభృద్భూమిధరే నృపే" అని అ. విరోధియైనయింద్రునియొక్క, హేతిధారికిన్ = జ్వాలావహుఁడైనయగ్నికి, నుతకీర్తిని, హరిన్ =కృష్ణుని, కూడి, ఆత్మపురికిన్ =ఇంద్రప్రస్థపురమునకు, ఏఁగెను.

సీ. సర్వేశ్వరుఁడు కృష్ణు సఖ్యాతిమహిమకు
నెంత పెంపును దగు నేమి చెప్ప
దత్తుఁ డానరుఁ డట్లు దనర రాక్షసకుల
తక్షకుం డతివిచిత్రతరశక్తి
మయుఁ డతిక్రాంతవాఙ్మానసభావిశే
షంబు వైవస్వతసంతతికిని
దనదులీలోదయంబునను సంపాదించి
షెట్టె నత్యంతరంబు పెంపుసొంపు

తే. సంఘటిల మరుచ్ఛ్రుతమఖసంతతుల క
తఁడు గదాదండమును సమిద్ధజయనాది
కంబువరము నిచ్చెను హరికిం బడరఁగఁ
బలుదెఱంగుల నార్యులుఁ బ్రస్తుతింప. 114

రా. కృష్ణ=విష్ణువుయొక్క, సఖ్యాతి = ఖ్యాతితోఁగూడిన, దక్షుఁడు, అనరుఁడు, తక్షకుండు = శాసకుఁడు, శక్తిమయుఁడు, అతిక్రమింపఁబడిన వాఙ్మానస = వాక్కును మానసమునుగల, అవాఙ్మానసగోచరమనుట. భావిశేషంబు = కాంతివిశేషమును, వైవస్వతసంతతికిన్ = వైవస్వతమనువుయొక్క వంశమునకు, తనదు = తనయొక్క, లీలా = విలాసార్థమైన, ఉదయంబునన్ = అవతారముచేత, మరుచ్ఛ్రుత = దేవతాశతకములకును, మఖసంతతులకున్ = యాగసమూహములకును, అతఁడుగదా = ఆ విష్ణువుగదా, దండ = ఆధారము, మును = పూర్వమందు, జయన = జయము, 'జయనేజయః" అని అ. ఆదికంబు = ఆదిగాఁగల, వరమును, హరికిన్ = ఇంద్రునకు, ఇచ్చెను. రఘునాథుని మహిమను వర్ణింప శక్యముగాదనుట.

భా. సర్వేశ్వరుఁడగు కృష్ణునియొక్క సఖ్యముచేతనైన యతిమహిమకు, దక్షుఁడు, అనరుఁడు = ఆ యర్జునుఁడు, అట్లు తనరన్ = అలాగున నొప్పుచుండఁగా, రాక్షసకులముయొక్క, తక్షకుండు, విశ్వకర్మ, "తక్షకోనాగవర్ధక్యోః" అని అ. అనువిచిత్రతరమైనశక్తిగలవాఁడు, మయుఁడు, అతిక్రాంత= అతిక్రమింపఁబడిన, వాక్కులయొక్క, మాన = పరిమాణముగల, వాగగోచరమనుట. సభావిశేషంబును, వైవస్వతసంతతికిన్ = ధర్మజునకు, తనదు, లీలోదయంబునన్ = క్రియాచాతుర్యముచేత, సంపాదించిపెట్టెను, మరుచ్ఛ్రుత మఖసంతతులకున్ = వాయువుయొక్కయు నింద్రునియొక్కయుఁ బుత్త్రులగు భీమార్జునులకు, అతఁడు, మయుఁడు, గదాదండమును, సమిద్ధ = ప్రకాశింపు

చున్న, జయ = జయముగలుగునట్టుగా, సాది = మ్రోసెడి, కంబువరమున = శంఖశ్రేష్ఠమును, "శంఖస్స్యాత్కంబురస్త్రియా" మ్మని అ. హరికిన్ = శ్రీకృష్ణునికి, ఇంబడరఁగన్ = ఇంపగునట్టుగా, "ఇంబడరఁగాభజసనంబు" లని యనంతుని ఛందఃప్రయోగము.

చ. అది యటులుండె నట్టిసభయానతశత్రుదయాళుఁ డాజిదీ
వ్యదరిహృదంతవహ్ని సమవర్తిసుతుం డతిలోకభాగ్యసం
పద లమరంగఁ జేకొనిశుభస్థితిఁ దమ్ములుఁ దాను నెంతయుం
బొదల శుచిత్వశాలి యజపుత్త్రుఁడు మిక్కిలి సంతసిల్లుచున్.

రా. సభయ = భయసహితమానట్టుగా, ఆనత = నమ్రులైన, శత్రువులందు దయాళుఁడు, ఆజి = యుద్ధమందు. దీవ్యత్ = ప్రకాశించుచున్న, అరి = శత్రువులయొక్క, హృత్ = హృదయములయందు, అంతవహ్ని సమ = ప్రళయాగ్నికిసమమానట్టుగా, వర్తించుచున్నవాఁడు, సుతుండు = రఘునాథుఁడు, అతిలోక = లోకముల నతిక్రమించిన, "అత్యాదయఃక్రాంతాద్యర్థేద్వితీయయా" అని ద్వితీయాసమాసము. భాగ్యసంపదలచేతఁ బొదలఁగా, అజపుత్రుఁడు = దశరథుఁడు, పెంపొందెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. అది యటులుండె, అట్టిసభయందు, ఆనతశత్రుదయాళుఁడు, అంతవహ్నియయినవాఁడు, సమవర్తిసుతుండు=ధర్మజుఁడు, శుచిత్వ = ధావళ్యముచేత, శాలి=ఒప్పెడివాఁడు, అజపుత్త్రుఁడు = బ్రహ్మపుత్త్రుఁడైననారదుఁడు, చనుదెంచి యని ముందటిపద్యమునకు నన్వయము.

క. చనుదెంచి సర్వదిగ్వ
ర్తనఁ దేజము మెఱయఁ దత్పురస్థితిఁ బెంపొం
దె నతం డనుజులుఁ దానుం
బొనరించుమహోపచారముల రంజిలుచున్.

తే. సంఘటిల మరుచ్ఛృతమఖసంతతుల క
తఁడు గదాదండమును సమిద్ధజయనాది
కంబువరము నిచ్చెను హరికిం బడరఁగఁ
బలు దెఱంగుల నార్యులుఁ బ్రస్తుతింప. 114

రా. కృష్ణు=విష్ణువుయొక్క, సఖ్యాతి = ఖ్యాతితోఁగూడిన, దక్షుఁడు, అనరుఁడు, తక్షకుండు = శాసకుఁడు, శక్తిమయుఁడు, అతిక్రమింపఁబడిన, వాఙ్మానస = వాక్కును మానసముకుగల, అవాఙ్మానసగోచరమనుట. భావిశేషంబు = కాంతివిశేషమును, వైవస్వతసంతతికిన్ = వైవస్వతమనువుయొక్క వంశమునకు, తనదు = తనయొక్క, లీలా = విలాసార్థమైన, ఉదయంబునన్ = అవతారముచేత, మరుచ్ఛృత = దేవతాళతకములకును, మఖసంతతులకున్ = యాగసమూహములకును, అతఁడుగదా = ఆ విష్ణువుగదా, దండ = ఆధారము, మును = పూర్వమందు, జయన = జయము, 'జయనేజయః" అని అ. ఆదికంబు = ఆదిగాఁగల, వరమును, హరికిన్ = ఇంద్రునకు, ఇచ్చెను. రఘునాథుని మహిమను వర్ణింప శక్యముగాదనుట.

భా. సర్వేశ్వరుఁడగు కృష్ణునియొక్క సఖ్యముచేతనైన యతిమహిమకు, దక్షుఁడు, అనరుఁడు = ఆ యర్జునుఁడు, అట్లు తనరన్ = ఆలాగున నొప్పుచుండఁగా, రాక్షసకులముయొక్క, తక్షకుండు, విశ్వకర్మ, "తక్షకోనాగవర్ధక్యోః" అని అ. అనువిచిత్రతరమైనశక్తిగలవాఁడు, మయుఁడు, అతిక్రాంత= అతిక్రమింపఁబడిన, వాక్కులయొక్క, మాన = పరిమాణముగల, వాగగోచరమనుట. సభావిశేషంబును, వైవస్వతసంతతికిన్ = ధర్మజునకు, తనదు, లీలోదయంబునన్ = క్రియాచాతుర్యముచేత, సంపాదించిపెట్టెను, మరుచ్ఛృత మఖసంతతులకున్ = వాయువుయొక్కయు నింద్రునియొక్కయుఁ బుత్త్రులగు భీమార్జునులకు, అతఁడు, మయుఁడు, గదాదండమును, సమిద్ధ = ప్రకాశింపు

చున్న, జయ = జయముగలుగునట్టుగా, సాది = మ్రోసెడి, కంబువరమును = శంఖశ్రేష్ఠమును, "శంఖస్స్యాత్కంబురస్త్రియా" మ్మని అ. హరికిన్ = శ్రీకృష్ణునికి, ఇంబడరఁగన్ = ఇంపగునట్టుగా, "ఇంబడరఁగాభజసనంబు" లని యనంతుని ఛందః ప్రయోగము.

చ. అది యటులుండె నట్టిసభయానతశత్రుదయాళుఁ డాజిదీ
వ్యదరిహృదంతవహ్ని సమవర్తిసుతుం డతిలోకభాగ్యసం
పద లమరంగఁ జేకొనిశుభస్థితిఁ దమ్ములుఁ దాను నెంతయుం
బొదల శుచిత్వశాలి యజపుత్త్రుఁడు మిక్కిలి సంతసిల్లుచున్.

రా. సభయ = భయసహితమానట్టుగా, ఆనత = నమ్రులైన, శత్రువులందు దయాళుఁడు, ఆజి = యుద్ధమందు, దీవ్యత్ = ప్రకాశింపుచున్న, అరి = శత్రువులయొక్క, హృత్ = హృదయములయందు, అంతవహ్ని సమ = ప్రళయాగ్నికిసమమానట్టుగా, వర్తించుచున్నవాఁడు, సుతుండు = రఘునాథుఁడు, అతిలోక = లోకముల నతిక్రమించిన, "అత్యాదయఃక్రాంతాద్యర్థేద్వితీయయా" అని ద్వితీయాసమాసము. భాగ్యసంపదలచేతఁ బొదలఁగా, అజపుత్రుఁడు = దశరథుఁడు, పెంపొందెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. అది యటులుండె, అట్టిసభయందు, ఆనతశత్రుదయాళుఁడు, అంత పహ్నియయినవాఁడు, సమవర్తిసుతుండు = ధర్మజుఁడు, శుచిత్వ = ధావళ్యముచేత, శాలి = ఒప్పెడివాఁడు, అజపుత్త్రుఁడు = బ్రహ్మపుత్త్రుఁడైననారదుఁడు, చనుదెంచి యని ముందటిపద్యమునకు నన్వయము.

క. చనుదెంచి సర్వదిగ్వ
ర్తనఁ దేజము మెఱయఁ దత్పురస్థితిఁ బెంపొం
దె నతం డనుజులుఁ దానుం
బొనరించుమహోపచారముల రంజిలుచున్. 116

రా. తత్పురస్థితిక్ = ఆపట్టణస్థితిచేత, అతండు = రాముఁడు, అనుజులును దానును పౌనరించుచునుపచారములచేత, దశరథుండు, రంజిలుచును పెంపొందెక్ = సుఖమున నుండెను,

భా. సర్వదిగ్వర్తనను దేజము మెఱయఁగా, తత్ = అధర్మజునియొక్క, పురః = అభిముఖమందు, స్థితిక్ = ఉనికిచేత, పెంపొందెను.

శా. మాహానాథవిహారవాహనకృపామాహాత్మ్యసాహాయ్యకో
త్సాహిశ్లక్ష్ణకటాక్షవిక్షిపితభక్తవ్రాతసంసార శ్రీ
బాహుళ్యప్రదపాదసంస్మరణ పంపాహేమకూటాద్రిఖే
లాహేవాకవిపాకవిస్మరితకైలాసాదికేళీరసా. 117

మాహానాథ = గౌరాజైనవృషభమే, "మాహేయీసౌరభేయీగౌరుస్రామాహాచశృంగిణీ" అని అ. విహారార్థమైనవాహనముగలవాఁడా, కృపా = మాహాత్మ్యమనెడి, సాహాయ్యక = సహాయముచేత, ఉత్సాహి = ఉప్పొంగిన, శ్లక్ష్ణకటాక్ష = కటాక్షలేశముచేత, "శ్లక్ష్ణందభ్రంకృశం" అని అ. "కటాక్షోఽపాంగదర్శనే" అని అ. విక్షిపిత = చెదరమీటబడిన, భక్తవ్రాతముయొక్క, సంసార = జన్మాదిబంధముగలవాఁడా, భక్తులనిత్యులఁజేసెడివాఁడనుట, శ్రీబాహుళ్య = ఐశ్వర్యపరంపరను, ప్రద = చాలాఇచ్చెడి, పాదసంస్మరణముగలవాఁడా, పాదారవిందస్మరణమువల్ల సంపదను ప్రసన్నతవల్ల మోక్షము నిచ్చెడివాఁడుగనుక, పంపానదియందుఁగల, హేమకూటాద్రియందుఁగల, ఖేలా = విహారముయొక్క, "క్రీడా ఖేలా చకుర్దన" మని అ. హేవాక = హృదయంగమమైన, విపాక = పరిచయముచేత, విస్మరిత = మఱువఁజేయఁబడిన, కైలాసాది = కైలాసగంగలయొక్క, కేళీరసా = విహారాపేక్షగలవాఁడా, హేమకూట పంపానదులు కైలాసగంగలకంటె శ్రేష్ఠము లనుట.

క. పెదవేంకటాద్రిహృదయా
స్పదపదవిన్యాసతుంగభద్రావీచీ

మృదుశీకరవిరచితనిజ
సదనాంగణరంగవల్లి సౌభాగ్యకళా. 118

రంగవల్లి = ముగ్గులయొక్క

స్రగ్విణి. బ్రధ్నకోటీసమభ్రాజితేజోఘనా
బుధ్నభావాప్తిసంపుష్టసృష్టిద్రుమా
బుధ్నవద్బోధసంహృష్యదృష్యర్చితా
గృధ్నుతాపూర్వకాకౢప్తశిష్టార్చనా. 119

గద్యము. ఇది నిఖలసూరిలోకాంగీకారకవిత్వవైభవపింగళియ మరనార్యతనూభవ సౌజన్య జేయ సూరయనామధేయప్రణీతం బైనరాఘవపాండవీయంబునందు ద్వితీయాశ్వాసము.

బ్రధ్నకోటీసమ = కోటిసూర్య సమమైనట్టుగా, భ్రాజి = ప్రకాశింపుచున్న, తేజస్సుచేత ఘనమైనవాఁడా, బుధ్నభావ = మూలనూటయొక్క, "మూలంబుధ్నోంఘ్రిరామకః" అని అ. ఆప్తి = ప్రాప్తిచేత, సంపుష్ట = పోషింపఁబడిన, సృష్టియనెడి, ద్రుమా = వృక్షముగలవాఁడా, బుధ్నవత్ = వృద్ధిఁబొందుచున్న, బోధ = జ్ఞానముచేత, సంహృష్యత్ = సంతోషించుచున్న, ఋషులచేత, అర్చితా = పూజింపఁబడ్డవాఁడా, గృధ్నుతా = అపేక్షచేత, "గృధ్నుస్తుగర్ధనః - లుబ్ధోభిలాషుకస్తృష్ణ" క్ర్రని అ అపూర్వకమానట్టుగా, ఆకౢప్త = అంగీకరింపఁబడిన, శిష్టులచేతియర్చనలుగలవాఁడా.

గద్యము. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తసారసారస్వత సంపదానంద నందవరకులక్షీరపారావార తారకాసుధాధామముద్దరాజు గణపయామాత్య పెదరామధీమణి ప్రదర్శితం బైన రాఘవపాండవీయాదర్శంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

రాఘవపాండవీయము

తృతీయాశ్వాసము

శ్రీమద్ద్వారీపరమ
ప్రేమాస్పద యాకుపీటి పెదవేంకటధీ
ధామ సదాలసదసదృ
గ్భూమ విరూపాక్ష హేమకూటాధ్యక్షా! 1

సదా = ఎల్లప్పుడును, లసత్ = ఒప్పుచున్న, అసదృక్ = సరిలేని, భూమ = మహిమగలవాఁడా, "పృథ్వాదిభ్యఇమనిచ్ బహోర్లోపోభూచ బహోః" అనుసూత్రములచే ఇమనిచ్ప్రత్యయముయొక్క యికారమునకు లోపమును బహుశబ్దమునకు భూ అను నాదేశమును.

వ. అవధరింపుమట్లు రంజిల్లుచున్న యయ్యతీంద్రసామ్రాజ్యధౌరే
యుండు. 2

రా. అతీంద్ర = ఇంద్రునతిక్రమించిన, సామ్రాజ్యధౌరేయుఁడు = దశరథుఁడు.

భా. యతీంద్రసామ్రాజ్యధౌరేయుండు = మునీశ్వరోత్తముఁడైన నారదుఁడు.

తే. అతిశుభార్థసంపత్పదంబైనవసుధ
మహిమ నేలుచు వాత్సల్యమధురిమమున
నతని నలరింపుచును బ్రియంబగుసభాజ
నప్రధానహితోక్తిబృందమున నంత. 3

వ. ఇట్లనియె. 4

రా. అతిశుభమైన, అర్థసంపత్ = ద్రవ్యసమృద్ధికి, పదంబైన = స్థానమైన, వసుధ = భూమిని, ఏలుచు, వాత్సల్య = నెనరుచేతనైన, మధురిమమునన్ = ప్రేమముచేతను, "స్వాదుప్రియౌతుమధురౌ" అని అ. సభా = సభయందుఁగల, జన = జనులయొక్కయు, ప్రధాన = సుమంత్రాదిమంత్రులయొక్కయు, హితోక్తిబృందమునన్ = ప్రియవాక్యముచేతను, అతనిన్ = ఆ రాముని, అలరింపుచున్, ఇట్లనియె నని ముందరి కన్వయము.

భా. అతిశుభ = మిక్కిలియునింపైన, అర్థసంపత్ = భావపుష్టిగల, పదంబై = వాక్యములుగలవాఁడై, నవ = నూతనమైన, సుధ = అమృతముయొక్క, మహిమను, ఏలుచున్ = అతిక్రమించుచును, అతనిన్ = ధర్మరాజును, అలరింపుచును, ప్రియంబగు = ప్రియమైన, సభాజన = సన్మానమే, "ఆనందనసభాజనే" అని అ. ప్రధానముగాఁ గలహితోక్తిబృందముచేతను.

క. క్రమమున ధరణీభరణ
క్షమ మగుతద్ధర్మనీతి చాతుర్యవిశే
ష మశేష మరసి యధిక
ప్రమదుఁ డయి ప్రసంగవశత రప్పించి తగన్. 5

రా. తత్ = ఆరామునియొక్క, ధర్మనీతి, ప్రసంగవశతచేత, రప్పించి = రాముని రప్పించి.

భా. తద్ధర్మ = ఆధర్మరాజుయొక్క, ప్రసంగవశతను రప్పించి = ప్రసంగ మును రెప్పించి యనుట.

సీ. బంధురంజనరామభద్ర ధర్మాత్మజ,
యైశ్వర్యశోభిత యన్వయైక
పావన పాండురాజీవరమాధుర్య
శోభననయనవసు ప్రతాప
నిర్మలప్రాఢిమనీతత్త్వవిజ్ఞాన
సౌశీల్యశౌర్యాది సద్గుణములు
విని యుబ్బుచున్నవాఁ డను మోదగరిమఁ ద
త్ప్రేరణఁ జేసి యేఁ దివిరి నిన్నుఁ

తే. బనిచెద సమస్తమహిరాజ్యపాలనము గ
రంబునుతికెక్కఁ జేయుము రాజసూయ
మానచంద్రికాస్ఫూర్తియుఁ బోనికీర్తి
మున్నుగాఁబర్వి కకుబంతములఁ దలిర్ప. 6

రా. బంధురంజన, రామభద్ర, ధర్మాత్మ, జయైశ్వర్యశోభిత, అన్వయైక పావన, పాండురాజీవ = తెల్లదామరథంగి, రమాధుర్య = లక్ష్మినివహించినవై, శోభనములయిన, నయన = కన్నులుగలవాఁడా, వసు = అష్టవసువులయొక్క, ప్రతాపమువంటి ప్రతాపము గలవాఁడా, ఇవి సంబోధనలు, నిర్మలప్రౌఢిమ = కళంకములేని ప్రజ్ఞగలవాఁడవు, నీ = నీయొక్క, తత్త్వ = సిద్ధాంతమైన, విజ్ఞాన = శాస్త్రజ్ఞానమును, "మోక్షేధీర్జ్ఞానమన్యత్ర విజ్ఞానం శిల్పశాస్త్రయోః" అని. అ. సౌశీల్య = సద్వర్తనయు, శౌర్యమునాదిగాఁగల సద్గుణములను విని, మోదగరిమన్ = సంతోషాతిశయముచేత, ఉబ్బుచున్నవాఁడను, తత్ = ఆయా మోదగరిమయొక్క ప్రేరణచేత, ఏనుపనిచెదన్, రాజ = చంద్రుని చేత, 'రాజా ప్రభౌనృపేచంద్రే" అని వి. సూయమాన = సృజింపఁబడుచున్న, క్రొత్తైన

దనుట, చంద్రికాస్ఫూర్తియుంబోని = వెన్నెల నిగ్గుగలిగిన, కీర్తి, కకుబంతములన్ = దిగంతములయందు, 'దిశస్తుకకుభఃకాష్ఠాః' అని అ. కలిర్పన్ = ప్రకాశించునట్లుగా, రాజ్యపాలనము చేయుము.

భా. బంధురంజనముచే, రామ=ఒప్పెడి, భద్ర=శుభములుగలవాడా, "స్వశ్శ్రేయసంశివంభద్ర" మ్మని అ. ధర్మాత్మజ, ఐశ్వర్యశోభిత, పాండురాజు, ఈ=నీయొక్క, వరమాధుర్య, శోభనవయ, నవసుప్రతాప, నిర్మలప్రౌఢి, వినీతత్వ,విజ్ఞాన, సౌశీల్య, శౌర్యాదిసద్గుణములు విని యుబ్బుచున్నవాడు, అనుమోదగరిమచేత, తత్ = ఆ పాండురాజుయొక్క, ప్రేరణఁజేసి = పనుపుటచేత, రాజ్యపాలనము నుతికెక్క, ఆన = ఆజ్ఞ, తద్భవపదము, కీర్తిమున్నుగా = కీర్తికంటె ముందరఁగా, తలిర్పన్, రాజసూయము చేయు మని యన్వయము.

క. అనుటయు ముకుళితకరుఁడై
యనఘా మరి నవధరింపు మంతటిశక్తుం
డనె యే నొండొకపని నా
కనుగ్రహింపు మన మఱియు నతఁ డిట్లనియెన్. 7

రా. భా. రెంటికి సమము. సులభము.

చ. జనకునియాజ్ఞ యన్న నవిచార్యము మున్నిది యెన్నిచూ
డుమ,యనయముఁసన్నిధిన్ నిను సమర్థతరుం డని నిశ్చ
యించి పంచినపని దీని నీవు దగఁ జేయ సదాత్తసుధర్మతన్
సుఖంబున హారికొల్పొనర్తునని పూనినవాఁడనయంబు బుద్ధిలోన్. 8

రా. జనకునియాజ్ఞ, అనన్ =అనినను, అవిచార్య మెన్ని చూడుమా, అనయము=ఎప్పుడును, సన్నిధిన్ =సత్పురుషులకునిధివైన. నిన్ను, సదా, ఆత్త=

స్వీకరింపఁబడిన, సుధర్మతన్ = లెస్సధర్మము గలవాఁడనై, హరిగొల్వ = శ్రీహరిసేవను, ఒనర్తు నని బుద్ధిలో నయంబును బూనితివా యనుట.

భా. జనకునియాజ్ఞ, అన్న, ఎన్నిచూడుము, ఆయన = పాండురాజు, యముసన్నిధిన్ = యమునిసమ్ముఖమందు, పంచినపనిని దీనిన్ = యాగమును, చేయన్=చేసినను, సదా=ఎల్లప్పుడును, ఆత్త=పొందఁబడిన, సుధర్మతన్=దేవసభగలవాఁ డౌటచేత, పూనినవాఁడు = తలఁచినవాఁ డనుట.

క. జను లందఱు నీయం ద
త్యనురాగముకలిమి నెరపెదరు సత్త్వమహా
త్వనిరూఢిఁ బొల్పెసఁగునీ
యనుజులు భవదీయశాసనైకాయత్తుల్. 9

రెంటికి సమము - సులభము.

వ. కావున నమ్మహాకార్యంబు నిర్వహింప. 10

ఆ. అనఘ నీవె తగుదు వనివారితనయాద
రౌచితిఁ గడు నొప్ప నాయతిశుభ
గుణవశుఁ డనిపించుకొని నిజేచ్ఛఁ జనని
యత్యుదారుఁ డఖిలకృత్యవిదుఁడు. 11

రా. దశరథుఁడు రఘునాథునికి నీతియుపదేశించెడిప్రకారము: అనఘ, అనివారితమైన, నయ=నీతియొక్క, ఆదర=అమితమైన, ఔచిత=ఔచిత్యము చేత, "ఋషదర్థేదరంస్మృత" మ్మని అ. కడున్, ఒప్పన్ = ఒప్పుటచే, నీవెతగుదువు, ఆయతి=ఉత్తరకాలఫలముచేత, శుభములైన,గుణములకున్=నిత్యత్వాదిగుణములకు, వశుఁ డనిపించుకొని, నిజేచ్ఛఁజనని=తనయిచ్ఛను నడవనటువంటి, అత్యుదారుఁడు=అతిసమర్థుఁడయినవాఁడు, అఖిలకృత్యవిదుఁడు = సర్వకార్యజ్ఞుఁడు, నీవు నీచెప్పినగుణములుగలవాఁడవు గనుక సకలకార్యములను సేయఁ దగుదు వనుట.

భా. అనఘ, నీవెతగుదువు, అని=పలికి, వారి=పాండవులయొక్కయు, తనయొక్కయు, ఆదరాచితిఁగఁ జునొప్పఁగా, శుభగుణ = సద్గుణవంతులకు, వశుఁడు = విధేయుఁడు, ఆయతి = నారదుఁడు, అనిపించుకొని = అంపించుకొని, చనన్ = పోఁగా, నియతి = నియమముచేత, "నియతిర్నియమే" అని వి. ఉదారుఁడు, అఖిలకృత్యవిదుఁడు, అవనివరేణ్యుఁ డని ముందరిపద్యమున కన్వయము.

ఆ. ఆయవనివరేణ్యుఁ, డాయాగమవ్యయా
గమసముచితధర్మగతి, నడపుట
కై, జయింపవలయు, నాశల నన్నింటి
నని కృతిజనగోష్ఠి నాకళించి.

రా. అవనివరేణ్యుఁడు, ఆయాగమ=ఆదాయప్రాప్తికిని, వ్యయాగమ= వ్యయప్రాప్తికిని, సముచిత = తగిన, ధర్మగతిన్ = ధర్మవర్తనము, నడపుటకై, 'శ్లో. ఆయంబునందు నాల్గవభాగమొండె మూఁడవ భాగమొండె నం దర్ధమొండెఁ, గానివ్యయముసేయరాదు నరపతికిని' అని సభాపర్వములోఁ జెప్పినాఁడు గనుక, ఆశలన్=వాంఛలను, ఆశలను జయింపనివానికి నుచితధర్మము నడవదు గనుక, అనికృతి = శఠత్వము లేని - కపటములేనివా రనుట, జనులతోడి గోష్ఠిచేత, ఆకళించి = తెలిసి, ఆయవ్యయాచిత్యమును, ఆశాజయోపాయమును దెలిసి నడపు మనుట.

భా. ఆ, అవనివరేణ్యుఁడు=ధర్మరాజు, అవ్యయ = నాశములేని, ఆగమ సముచిత = వేదోచితమైన, ధర్మగతిన్ = ధర్మవర్తనచేత, ఆ, యాగమును, నడపుటకై = చేసెడికొఱకు, ఆశలన్ = దిక్కులను, జయింపవలయు నని, కృతి జనగోష్ఠిన్=విద్వజ్జనులతోడి ప్రసంగముచేత, ఆకళించి=తెలిసి, 14-లో రిపు నేలఁ గలిపె ననుపర్యంతము కుళకము;

తే. సత్త్వధర్మకళావిరాజత్ప్రతాప
ఘనుఁడు రాజులలోఁ బెద్ద యనఁగఁ జనుఁ బ్ర
కృష్టతనుజరాసంధుండు కేవలముని
జేష్టకర్మాక్షముం డని యెన్నుమదిని. 13

రా. సత్త్వ=బలిమిచేతను, ధర్మకళా=ధర్మశాస్త్రముచేతను, విరాజత్ = ఒప్పుచున్న, ప్రతాపముచేతను, ఘనుఁడు=అధికుఁడైనవాఁడు, పెద్దయనఁగన్, చనున్ = తగును, ప్రకృష్ట = అధికమైన, తను = శరీరముయొక్క, జరా = ముదిమియొక్క, సంధుండు = సంధానముగలవాఁడైనను, ముదిసినవాఁడైన ననుట, నిజ = తనకు, ఇష్టమైన, కర్మ = ప్రయోజనమందు, అక్షముండు = అసమర్థుఁడు, తనముదిమిచేత నాచారలోపమేకాని పెద్దతనముకలిగియుం నియమములేక యుండును, అని = ఇటని, మదిన్ = మనస్సున, ఎన్నుము, తానుముదివాఁడు గనుక రాజ్యపాలనమునకు నీవె తగుదువని తాత్పర్యము.

భా. సత్త్వ=బలిమిచేతను, ధర్మకళా=ధనుర్విద్యచేతను, ప్రకృష్టతన్ = ఆధిక్యమున, జరాసంధుండు, నిజ = స్వకీయమైన, ఇష్టకర్మ = యాగకర్మమందు, "ఇష్టం యాగాదికర్మస్యా" త్తని అ. కరికలభవత్ప్రయోగము. అక్షముండు = ఓర్పులేనివాఁడు, అని, ఎన్నుమదిన్ = ఎంచెడిమనస్సుచేత.

తే. విహితసన్మంత్రుఁ డగుచు వివేకఘనుఁడు
విహతిలేకొప్పునచ్యుతవిజయసంయు
తప్రహితభీమసేనోద్ధతిప్రవృద్ధి
చేత రిపు నేలఁగలపెను సిరులుగొనుచు. 14

రా. విహితసన్మంత్రుఁ డగుచున్ = మంచివారితో నాలోచనచేసినవాఁడై, వివేకఘనుఁడైన జనుఁడు, అచ్యుత = జాఱని, విజయముతోడ ంయుతమైన, ప్రహిత = అత్యంతసంహితమైన, భీమ = శత్రుభయంకరమైన,

సేనయొక్క, ఉద్ధతి = ఔద్ధత్యముయొక్క, ప్రవృద్ధిచేత, రిపు నేలఁ గల = శత్రువుయొక్క భూమియందుఁ గలిగిన, పెనుసిరులు = అధికసంపదలను కొనుచు, విహతి = నాశము, లేక, ఒప్పునని క్రియ.

భా. విహిత=చేయఁబడిన, సమ్మంత్రుఁడగుచున్ = మంచి యాలోచన గలవాఁ డగుచు, వివేకఘనుఁడు = ధర్మరాజు, ఒప్పుచున్న, అచ్యుతవిజయ సంయుత = కృష్ణార్జునసహితముగా, ప్రహిత = అంపఁబడిన, భీమసేనునియొక్క, ఉద్ధతి=ప్రహారములయొక్క, ప్రవృద్ధిచేత, రిపున్ = శత్రుఁడైన జరాసంధుని, నేలఁగలపెన్ = సంహరించెను.

మ. స్వనిదేశోన్నతి నంతటన్ నెఱయుచున్ శక్తిం జతుర్దిఙ్నరేం
ద్రనికాయంబును గెల్చి తమ్ము లసమానప్రాప్తవిత్తార్పణం
బునఁ దన్ప న్వశు లైన బ్రాహ్మణులతోఁ బూర్ణాధ్వరారం
భుఁడై, యనఘుశ్రీఁ బృథివీశుఁ డొప్పెసఁగురూఢాపూర్వ
సత్కీర్తితోన్. 15

రా. స్వనిదేశోన్నతిన్ = స్వాజ్ఞామహిమచేత, అంతటన్ = అన్ని చోటులను, చతుర్దిక్కులందుఁగల, నరేంద్రనికాయంబును, గెల్చి, తమ్ము, లసమాన=ఒప్పునట్లుగా, ప్రాప్తమైన=ధర్మార్జితమైనదనుట, విత్త=ధనముయొక్క, అర్పణంబునన్ = దానముచేత, తన్పన్ = తనియింపఁగా, తమ్ముఁ దన్పఁగా ననుట, వశులైన = విధేయులైన, బ్రాహ్మణులతోఁగూడ, రూఢ = ప్రసిద్ధమైన, అపూర్వ = వింతైన, సత్కీర్తితోడ, పృథివీశుఁడు, ఒప్పెసఁగున్, క్రియ.

భా. అంతటను, తమ్ములు = భీమాదులు, అసమానమానట్టుగా, పూర్ణ = ఈడేఱిన, అధ్వర = యాగముయొక్క, ఆరంభముగలవాఁడై, సగురు = తండ్రితోఁగూడినట్లుగా, ఊఢ = వహింపఁబడిన, పృథివీశుఁడు = ధర్మరాజు, ఒప్పెన్ = క్రియ.

ఉ. క్లిష్టత యించుకంతయును లేక మనఃప్రమదంబుతోడ నా
యిష్టము నిర్వహించి పృథివీశులలోపల నర్హభీష్మసం
సిష్టి మెయిం గరం బొనరిచెందుదనుత్తమపూజ చక్రికి
త్కృష్టత నుర్విలోనసమతేజుఁడవీవని పల్కి నెమ్మితోన్. 16

రా. నాయిష్టము=నాకోరికను, అర్హ=తగుసైన, భీష్మ=భయంకరమైన, సంసిష్టిమెయిన్ = సమ్యగాజ్ఞచేత, అనుత్తమపూజ = అత్యుత్తమపూజను, చెందుదు = పొందుచున్నాఁడవు, చక్రికిన్ = విష్ణువునకు, సమ = సమానమైన, తేజుఁడవు. అని, పల్కి, నడపెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. ఆయిష్టము = ఆయజ్ఞమును, నిర్వహించి = చేసి, అర్హమైన, భీష్మునియొక్క, సంసిష్టిమెయిన్ = అనుజ్ఞచేత, తుదన్ = యజ్ఞసమాప్తియందు, అసమతేజుఁడవు, ఈవు, అని, చక్రికిన్ = కృష్ణునికి, ఉత్తమపూజ నొనరించెను.

తే. మఱియుఁ దగుమాటలాడి యమర్త్యకార్య
నియత లీలావతారు నన్నీలవర్ణు
స్నేహరసమున నభిషిక్తుఁ జేయ నతఁడు
లలి నడపె నప్డు తచ్ఛుభలగ్నచింత. 17

రా. అన్నీలవర్ణున్ = శ్రీరామచంద్రుని, స్నేహరసముతోడన్, అభిషిక్తుఁజేయన్ = పట్టాభిషిక్తునిఁ జేయుటకు, తచ్ఛుభలగ్నచింత = ఆ పట్టాభిషేకశుభలగ్నవిచారమును, నడపెను.

భా. అన్నీలవర్ణున్ = శ్రీకృష్ణుని, స్నేహరసమున నభిషిక్తుఁజేయన్ = స్నేహరసము వర్షింపఁగాననుట, అభిషిక్తుఁజేసినను, అతఁడు = కృష్ణుఁడు, తత్ = అధర్మరాజుయొక్క, శుభమందు లగ్నమైనచింతను నడపెను.

చ. సువిభవభూతిఁ జెన్నుహరి సొం పవుఁగా దనుశ్రీమదాత్మవై
భవము వెలార్చుచుం బ్రబలభవ్యతదీయసుదర్శనంబుచే
దివిభువినున్న సభ్యవితతిం బరికల్పితసాధులోచనో
త్సవవిధి గ్లైనితాంతముదితత్వముఁ జెందఁగఁ జేసె నంతటన్. 18

రా. హరి = ఇంద్రునియొక్క, సొంపును, అవుఁగాదను = మించిన, శ్రీమత్ = సమృద్ధిమత్తైన, ఆత్మవైభవము = నిజవిభవమును, వెలార్చుచున్ = ప్రకటించుచు, ప్రబలమైన, భవ్య = శుభముగల, "భావుకంభవుకంభవ్య" మ్మని అ. తదీయ=ఆవైభవసంబంధమైన, సుదర్శనంబుచేన్=సుదర్శనముచేత, దివిభువి నున్న=ఆకాశమున భూమిని నుండిన, సభ్యవితతిన్ = సురభూసురసమూహ మును, పరికల్పిత, సాధు=లెస్సైన, లోచనోత్సవవిధిగలదై, నితాంతముదితత్వ మున్ = మిక్కిలిసంతుష్టత్వమును, చెందఁగఁజేసెను, అతఁడు = ఆదశరథుఁడని పూర్వపద్యమునఁ గర్త.

భా. హరి = కృష్ణునియొక్క, సొంపును, అవుఁగాదను = నిందించెడి, శ్రీమద = సంపద్గర్వముతోఁ గూడిన, ఆత్మ = తనయొక్క, వైభవము, ప్రబ లఁగా, తదీయసుదర్శనంబు = శ్రీకృష్ణునిసంబంధమైన చక్రము, వినున్నసభ్య వితతిన్ = తిరస్కరింపఁబడిన సాధుజనసమూహము గలవాని, చేదివిభు = శిశుపాలుని. పరికల్పితమైన, సాధు = సజ్జనులయొక్క, లోచనోత్సవవిధి గలదై, సుదర్శనమునకు విధేయవిశేషణము. నితాంతము = మిక్కిలియు, దితత్వమున్ = ఖండితత్వమును, చెందఁగఁజేసెను = సంహారించె ననుట.

సీ. ఘనధర్మసుతరాజ్య ఘటనయాశల నట్లు
దనరుచునికి గనుఁ గొని యసహ్య
మానతదై వ్యైభవ మందరోన్మథితహృ
ద్వివధివిషాయిత ద్వేషభరత

జననిగర్వాచారమున కోడ కెట్లొ యే
మంద్రో బంధువు లన్వయాదిగుణగు
రుతమాయనాడుదు రోదరం బిట్టిచో
నూహింప నౌచిత్యయుక్త మనక
తే. తద్విధిని హారియించె నత్యంతదుష్ట
మతిని దుర్యోధనుఁడు సపత్నితనయుండ
జాతశాత్రవరాజ్యవిభూతి మీఱు
టుల్లమున నించుకంతయు నోర్వలేక. 19

రా. ఘనధర్మ = అధికధర్మములుగల, సుత = రామునియొక్క, రాజ్యఘటన యందుఁగల, ఆశలన్ = అపేక్షలచేత, ఉనికి = దశరథునియునికిని, అసహ్యమాన = సహింపఁబడని, తద్వైభవ = రామునివైభవముగల, మందరచేత, ఉన్మథిత = మథింపబడిన, హృద్వ్యవధి = హృదయమనెడు సముద్రమునకు, విషాయిత = కాలకూటవిషము భంగినిబుట్టిన, ద్వేషముగలది, భరతజనని = కైకేయి, గర్వాచారమునకునోడక, అన్వయాదిగుణ, గురుత = గురుత్వమును, మాయనాడుదురో = తూలింతురో, దరంబు = భయము, "దరోస్త్రియాంభయేశ్వభ్రే" అని అ. ఔచిత్యయుక్తము = ఉచితము, అనక = ఇటనివిచారింపక, తద్విధిన్ = అపట్టాభిషేకవిధిని, హారియించెన్ = మానిచెను, అత్యంత, దుష్టమతిన్=దుష్టబుద్ధిచేత, దుర్యోధనుఁడు = పోట్లాడశక్యముకానివాఁడు, సపత్ని = సవతియొక్క, తనయుండు, కుమారుఁడు, అజాతశాత్రవ = నిష్కంటకమైన, రాజ్యవిభూతిన్ = రాజ్యైశ్వర్యముచేత, మీఱుట = అతిశయించుట, ఉల్లమున నించుకంతయు నోర్వలేక.

భా. ఘన, ధర్మసుత = ధర్మరాజుయొక్క, ఆశలన్=దిక్కులయందు, తత్ = ఆ ధర్మరాజుయొక్క, వైభవమునిడి, మందర = మందరపర్వతముచేత, ద్వేషభరతన్ = ద్వేషాతిశయముగలవాఁడౌటఁజేసి, జన = లోకులచేత,

నిగర్హ్య = నిందింపఁదగిన, ఆచారమునకునోడక, అన్వయాదిగుణ, గురుత = గురుత్వమును, ఏమంద్రో = ఏమందురో, మాయనాడు = మాయచేతనాడెడి దురోదరంబు = జూదము, "పణేద్యూతేదురోదర" మ్మని అ. ఔచిత = ఔచిత్యముతోడ, అయుక్తము=రహితము, అనుచితమనకయనుట, తద్విధిక = ఆమాయాద్యూతవిధిచేత, సపత్నిత = శత్రువుగాఁజేయఁబడిన, "రిపౌవైరిస పత్నారిద్విషద్ద్వేషణదుర్హృదః" అని అ. నయుఁండు = నీతిగలవాఁడు, దుర్యోధనుఁడు, అజాతశాత్రవ = ధర్మరాజుయొక్క, రాజ్యవిభూతిని మీఁఱుట నోర్వలేక హరియించె నని క్రిందటి కన్వయము.

సీ. అవ్వేళ భవితవ్యతానుసారితఁ బ్రియ
కైతవదాసీకృతాతిమన్యు
గళితప్రమోద యై కృష్ణసారప్రేక్ష
ప్రబలోగ్రతను స్వకపటము దోఁప
మలయుదుశ్శాసన మత్సరంబునశంకి
తత్వంబునొంది సత్వరిత యగుచు
స్వపురస్థితిఁ దనర్చు చక్రిలీలామర్త్య
మూర్తినుద్దేశించి ముదిత వలికెఁ
తే. దా మునుపుగన్న యాత్మనాథవరశక్తి
గడు పరాజిత యై యప్డు గానుపింప
ధర్మపాశసంయుతనిరుత్తరనిజాధి
పతిసదై న్యేక్షితాననపద్మ యగుచు. 20

రా. ప్రియమైన, కైతవ = కపటముగల, దాసీ = మందరచేత, కృత మయిన, అతిమన్యు = అత్యంతక్రోధముచేత, గళితప్రమోదయై, కృష్ణసార ప్రేక్ష = హరిణేక్షణయైన, కృష్ణసారరురున్యంకురంకుశంబరరౌహిషాః' అని అ

మలయుం = మలయుచున్నట్టి, దుశ్శాసన=అణఁపశక్యము గాని, మత్సరంబును, అంకితత్వంబును, మత్సరమునకు విశేషణము, పొంది, స్వపురస్థితిన్ = తనముందట, చక్రి=విష్ణువుయొక్క, లీలామర్త్యమూర్తియైన రాముని, ఆత్మనాథ = దశరథునియొక్క, పరశక్తి=పరసామర్థ్యము, పరాజితయై=పరులచేత నపారణీయమైనదైయనుట, ధర్మపాశముచేత, సంయుత=బద్ధుఁడై, నిరుత్తరుఁడైన. నిజాధిపతి = దశరథునిచేత, కడమ సమము, పలికెను - క్రియ.

భా. భవితవ్యతానుసారితన్ = అదృష్టానుసారముచేత, ప్రియ = ప్రియుఁడైన ధర్మరాజుయొక్క, కైతవ = జూదముచేత, దాసీకృత = దాసిగాఁజేయఁబడ్డదై, అతి మన్యుగళిత ప్రమోదయై = అత్యంతశోకగ్రస్తహర్షయై, కృష్ణ = ద్రౌపది, సారప్రేక్ష = సారమైనబుద్ధిగలది, ప్రబలమైన, ఉగ్రతను = క్రౌర్యముచేత, స్వకపటము=స్వకీయమైన వస్త్రమును, దోఁచన్ = దోఁచుటకు, మలయుం = తీవ్రపడుచున్న, దుశ్శాసన = దుశ్శాసనునియొక్క, మత్సరంబునన్, శంకితత్వంబునొంది = మానభంగమునకు దెసచెడి, స్వపుర = తనపట్టణమందుఁగల, స్థితిచేత, లీలామర్త్యమూర్తిని, చక్రిన్ = కృష్ణుని, ఉద్దేశించి=కూర్చి, తాన్, మునుపు, కన్న=ఎఱిఁగిన, ఆత్మనాథులయొక్క పరమైనశక్తి, నిజాధిపతులచేతను నదైన్యమానట్టుగా. కడమ సులభము.

చ. వినుముదయాభివృద్ధి ప్రభవింపఁగ నిద్ధర యేలురాజు మ
త్తనయుఁడు నాకుమాపతి ముదంబునఁ బూర్వమునం దను
గ్రహిం,చినవరలాభ మిప్పు డిటు సేసె నిజాత్మ నుపేక్ష
మానునీ,సునియతి నిల్పు మానహతి సోఁకక యుండఁగఁజేసి
యుత్తటిన్. 21

రా. వినుము, ఉదయాభివృద్ధి=అభ్యుదయాభివృద్ధి, మత్ = నాయొక్క, తనయుఁడు ధరయేలురాజు, నాకు, మాపతి = మాయొక్కపతిదశరథుఁడు, అనుగ్రహించిన = ఇచ్చిన, వరలాభము = వరప్రాప్తి, ఇప్పుడు, ఇటుసేసెన్ =

రాజ్యము గైకొనునట్టుగాఁ జేసెను, ఆత్మయందు నుపేక్షమాని, ఆన = తండ్రి యాజ్ఞ, హానిసోఁకకయుండఁగఁ జేసి, నీ = నీయొక్క, సునియతి = నియమమును-పుత్త్రధర్మమును, నిల్పుము.

భా. వినుము, దయాభివృద్ధి, ఇద్ధరయేలురాజు = ధృతరాష్ట్రుఁడు, మత్తనయుండు = మత్తునియొక్క నీతివంటినీతిగలవాఁడు - అవివేకి యనుట, నాకు, ఉమాపతి = పరమేశ్వరుఁడు, అనుగ్రహించిన = ఇచ్చిన, వర = పతుల యొక్క, లాభము, ఉపేక్ష సేసెనని యన్వయము. మానినీ = మానవతుల యొక్క, సునియతినిల్పు, మానహాతి = మానభంగము, సోఁకకయుండఁగా.

ఉ. ఏకము నీవెఱుంగనిది యెయ్యది సర్వవిదుండ వీవు సో
త్సేకనిరూఢి నెల్లెడల శ్రీపసనాతనయుం డుదంచితా
స్తోకవిభూతి మీఱ నొరుచొప్పున నీయెడ నుండవచ్చునో
నీకును గావునన్ మది గణింపఁగ నెమ్మెయిఁ గాన దిక్కుఁ గన్.

రా. శ్రీపసన్ = ఐశ్వర్యాతిశయముచేత, నాతనయుండు, ఉదంచిత, ఒరుచొప్పునన్ = అమాత్యాదులరీతిని, కావునన్ = అటుగనుక, కాన = అడవి, దిక్కు, వనవాసమునకుఁ బొమ్మనుట

భా. సోత్సేకనిరూఢిన్ = అతిశయయుక్తప్రౌఢిచేత, శ్రీప-సనాతన-సంబుద్ధులు. ఎల్లెడలనుండుదువు, కావునన్ = నమరక్షింపుమా, ఎమ్మెయిన్ = మఱేరూపముననైనను, దిక్కు గానను.

సీ. ఇట్లు వల్కెడునంత హృదయసాహసమున
దాక్షిణ్యము లవంబు దనకు లేమిఁ
దోరంపుబిరుసున దుశ్శాసనుఁడవని
విభునూరకునికి భావింప నితని

సీ. నన్న పనిసేయు టింతయు నభిమతా
ర్థం బని కని యవారణ మగువన
వాసస్థితినిగూర్పు స్వాంతవ ర్తనమున
నస్వీతగర్హాణభయనిష్ఠఁదోఁప
తే. రామకపటభావం బెందు నేమియునుజ
నింపదేమన నెంతటిపెంపు నీదు
నెమ్మనమునందు నెఱియ నా యమ్మ పాదు
కొలుపుభూతభవద్భవ్యగురుమహాజ్ఞ. 23

రా. ఇట్లు పల్కెడునంత=ఇపుడు తాఁబల్కెడుపాటి, హృదయసాహసమునన్, దాక్షిణ్యము, లవంబుదనకు లేమిన్=ఇంచుకంతేనిఁదనకు లేకుండుటఁ బట్టి, తోరంపు బిరుసున, దుశ్శాసనుఁడవని=శిక్షింపశక్యముకానివాఁడవనియు, విభు=దశరథునియొక్క, ఊరకునికిన్=మాటాడకుండుటను, భావింపన్=విచారింప, ఇతనికిన్=ఈ రాజునకు, ఏనన్నపనిచేయుట=రాజ్యమువిడిచి వనవాసమునకుఁబోవుట, ఎంతయు నభిమతార్థంబని, కని=తెలిసి, అవారణ మగు=అన్యశంకలేకయనుట, వనవాసమనెడు స్థితియందు, అస్వీత=అనుసరింపఁబడ్డ, గర్హాణభయ=పితృవచనోల్లంఘన నిందా భయముగల, నిష్ఠన్=సౌజన్యమనుట, తోఁపన్=ప్రకాశింపఁగా, స్వాంతవర్తనమును గూర్పు మని యన్వయము. వనవాసమునకు, పూనుమనుట, రామ-సంబుద్ధి, నీదు=నీయొక్క, నెమ్మనమునందుఁ గపటభావం బెందు నేమియు జనింపదు, ఇది స్తోత్రపూర్వకముగా వనవాసమునకుఁ బురికొలుపుట, భూత=అయిన, భవత్=నీయొక్క, భవ్యగురు=పూజ్యుఁడైన తండ్రియొక్క, మహాజ్ఞచేత, నెఱియన్=ఇంకఁ బదిలముగా, నాయమ్మ=న్యాయముకొ, ఇది తద్భవపదము. నెమ్మనమునందుఁ బాదుకొలుపుమని యన్వయము.

భా. ఇట్లు పల్కెడు, అంతన్ = అంతటిలోన, దుశ్శాసనుఁడు, అవనివిభుసూరకునికిన్ = ధృతరాష్ట్రునియూరకునికిచేత, ఏను, అన్నపని = దుర్యోధనుని పని, చేయుంట, అవారణన్ = అడ్డగింపులేని, మగువన్ = ద్రౌపదిని, అవాసస్థితిన్ = వస్త్రరహితమైన స్థితిని, కూర్పుస్వాంతవర్తనమునన్ = విగతవస్త్రఁ జేయుంతలఁపునందు, వీత = పోఁగొట్టఁబడిన, గర్హణభయముగల, నిష్ఠన్ = తల పెట్టుటచేత, తోఁచఁగా, రామకున్ = ద్రౌపదికి, అపటభావంబు = వస్త్రరాహిత్యము, ఏమిఁగాను జనింపదు, ఆయమ్మ = ద్రౌపది, పాదుకొలుపు = తలఁచునట్టి, భూతభవద్భవ్యగురు = భూతభవిష్యద్వర్తమానములకుఁ గర్తయైన హరియొక్క, మహాజ్ఞ యెంతటి పెంపునీదు, అని కవివాక్యము.

సీ. తొల్లి యొకప్పు డెందును గన్నయది గాక
తనరునాయరిదివర్తనకు మెచ్చి
స్వావరమహారాజ్యసంపదల్ భూనాయ
కుఁ డొసంగ రామ చేకొన్నదానఁ
దజ్జ్యేష్ఠసుతుఁ డవాప్తవిషాదతను జెంది
మగుడ నమందాక్షమాయచేత
గురుదత్తరాజ్యంబు హరియించె దోదూయ
మాను లై జనులు లోలోనఁ దిట్ట
ఆ. ననికృతాత్మగురువచోనుపాలనునాత
తప్రభావు ననఘు ధర్మసూతి
నంద యోటువఱిచి యాచతుర్దశవర్ష
భోగ్యమగు ప్రవాసమునకుఁ బనిచె. 24

రా. తొల్లి = పూర్వమందు, చేకొన్నదానను, తత్ = ఆదశరథుని యొక్క, జ్యేష్ఠసుతుఁడవు, ఆప్త = పొందఁబడ్డ, అమందాక్ష = లజ్జారహితమైన, "మందాక్షం హ్రీస్త్రపావ్రీడా" అని అ. మాయచేతన్ = కపటవర్తనచేత,

హారియించెదో = తీసికొనెదవా, దూయమానులై = పరితపించుచున్నవారలై, అని, ధర్మసూతిన్ = ధర్మమునకుఁ గారణమైన రాముని, అంద = ఆ మాట యందే, ఓటువఱిచి = ఓడించి-నిరుత్తరుని: జేసి యనుట, ఆ, చతుర్దశవర్ష = పదునాలుగేండ్లు నిండుపర్యంతమును, "ఆఙ్మర్యాదాభివిధ్యోః" అని అభివిధ్యర్థము. భోగ్యమగు ప్రవాసమునకుఁ బనిచెను.

భా. తనరు=ఒప్పుచున్న, ఆయరిదివర్తనకున్=అయతుష్యవస్త్రములకు, మెచ్చి, స్వ = తనయొక్క, వరులను మహారాజ్యసంపదలను, భూనాయకుఁడు= ధృతరాష్ట్రుఁడు, ఒసంగ, రామ, ద్రౌపది, చేకొన్న, దానన్ = ఆచేకొనుటచేత తత్ = ఆ ధృతరాష్ట్రునియొక్క, జ్యేష్ఠసుతుఁడు, అవాప్త, విషాదతన్ = ఖిన్నత్వమును, చెంది, అమందమైన, అక్షమాయచేత, "రక్షోరథస్యావయవేపాంచికేప్యక్షమింద్రియ" మ్మని వి. దోదూయమానులై = మిక్కిలిఁ బరితపించుచున్నవారై, అనికృత = తిరస్కరింపఁబడని, ఆత్మ = తనయొక్క, గురు = అధికమైన, వచోనుపాలనున్ = వాక్యపాలనగలవాని, ధర్మసూతిన్ = ధర్మజుని, అంద = ఆపునర్ద్యూతమునందే, ఆచతుర్దశవర్ష = పదునాలుగవ యేఁటిపర్యంతము, పదుమూఁడేఁడులు నిండుదనుక ననుట, భోగ్యమగు ప్రవాసమునకుఁ బనిచెను.

సీ. అతఁడు తద్వచనాను స్మృతి నాత్మసామ్రాజ్య
మొకవికారము లేక యుజ్జగించి
ప్రియతరానుజకళత్రయుతంబుగా నుగ్ర
కాననంబునకు నేగంగ నంత
వత్సరామలసత్ప్రవర్తనల్ జనులకు
నప్రకాశంబుగ నాచరింపఁ
బూని యరిగె దయ్యు మానెమ్మనంబుల
వేడుక లన్నియు వృథ చనంగఁ

తే. జేసితె కటకటా యంచుఁ జింతఁ జాల
వగచువారును బలిఁ దిట్టువారు నగుచుఁ
బౌరవృద్ధులు వెనువెంటఁ బాయ కరిగి
రతఁడు వారల మగుడంగ ననిచి చనియె. 25.

వ. అంత. 26.

రా. అతఁడు = రాముఁడు, తద్వచనానుసృతిన్ = కైకవాక్యానుసరణముచేత, అనుజకళత్రయుతంబుగాన్ = లక్ష్మణసీతలతోఁగూడ, ఉగ్రకాననంబునకు నేగంగన్ = వనవాసమునకుఁ బోఁగా, అంతన్ = ఆసమయమందు, జనులనెడుమాట, వత్స, రామ-రెండును సంబుద్ధులు. అరిగెదయ్యా = పోవుచున్నావుగదా, మాసెమ్మనంబులన్, అతఁడు = రాముఁడు, వారలను = ఆపౌరవృద్ధులను, మగుడంగ ననిచి చనియెను.

భా. అతఁడు = ధర్మరాజు, తద్వచనానుసృతిన్ = ఆ దుర్యోధనువాక్యానుసారమునను, అంత, వత్సర = పదుమూఁడవయేఁటియందుఁగల, అమలసత్ప్రవర్తనలను, అప్రకాశంబుగ నాచరింపన్ = అజ్ఞాతవాసమునకు-ననుట, అరిగెను, దయ్యామా = జనుల విచారవాక్యము, కడమ సరి.

ఆ. పుత్త్రమోహమున విభుండు పోయినపోక
కును వగచుచు మఱియుఁ గూడ వచ్చి
కడఁ బ్రయాణవిఘ్నకరు లగుభరతము
ఖ్యులఁ బ్రయత్నమున మఁగుడ్చి వెసను. 27

రా. పుత్త్రమోహమున, విభుండుపోయినపోకకున్ = దశరథుఁడు-నొచ్చిపోవుటకు, వగచుచు, ప్రయాణవిఘ్నకరులగు = తిరిగి పట్టణమునకు-రమ్మనువారి ననుట, భరతముఖ్యులన్ = భరతాదులను, కడమ సరి.

భా. విభుండు పోయినపిమ్మటన్ = ధృతరాష్ట్రుఁడు నడచినదవతి కను, ప్రయాణ=శీఘ్రగమనమునకు, విఘ్నకరులగు, వృద్ధులంగనుక, శీఘ్రగమనము గూడదనుట, భరతముఖ్యులన్ = భీష్మబాహ్లికాదులను, ప్రయత్నమున మగుడ్చి, చనియెనని క్రిందటిపద్యమునఁ గ్రియ.

చ. బహువనచిత్రకూటముఖపర్వతచక్ర మతిక్రమించి వి
శ్వహితుఁడు దండకాశ్రమనివాసు లెదుర్కొని కొంచుఁ
బోవఁ దత్ప్రహితసపర్యుఁడై యలరెఁ బావని యాత్మవిశుద్ధ
సత్త్వవిగ్రహఘనలక్ష్మి చూపఱకుఁ గన్నులపండువు గాఁగ
నంతటన్. 28

రా. బహువనములుగల, చిత్రకూటముఖ = చిత్రకూటము మొదలయిన పర్వతములయొక్క, చక్రము = సమూహమును, అతిక్రమించి, విశ్వహితుఁడు = రాముఁడు, దండకాశ్రమనివాసులు=మునులు, కొంచుఁబోవన్ = తోడ్కొనిపోఁగా, తత్ = ఆమునులచేత, ప్రహిత=కృతమైన, సపర్యుఁడై = పూజగలవాఁడై, "సపర్యాతర్పణంబలిః" అని అ. ఆత్మ=తనయొక్క, విశుద్ధ, సత్త్వగుణముగల, విగ్రహ=శరీరముయొక్క, "శరీరంవర్ష్మ విగ్రహః" అని అ ఘనలక్ష్మి, పావని = పవిత్రమైనది. లక్ష్మికివిశేషణము, చూపఱకుఁ గన్నుల పండువుగాఁగ నలరెను.

భా. బహువనములచేతఁ జిత్రములైన, కూటముఖ = శిఖరాదులుగల "కూటోఽస్త్రీశిఖరంశృంగ" మని అ. పర్వతచక్రమును, విశ్వహితుఁడు = ధర్మరాజు, దండకున్ = సమీపమునకు, ఆశ్రమనివాసులు, అలరెను, పావని= భీముఁడు, "పవనస్యాపత్య"మ్మను నర్థమందు అత ఇఞ్ అని యిఞ్ ప్రత్యయాంతము. ఆత్మ=తనయొక్క, విశుద్ధసత్త్వ = మంచిబలిమిగల, విగ్రహలక్ష్మిచేత, కన్నులపండువుగాఁగ, కిమ్మీరునిఁ గూర్చి నను 'పర్యంతము నేఁ యోజన.

క. సతియును దానును సతివి
శ్రుత మగుతనబలిమి నమితసుమనఃకిమ్మీ
రతరశ్రీదృత మగునతి
వితతాటవిఁ గొంకు లేక విహరించుతఱిన్. 29

రా. సతియును దానును = సీతతోఁగూడి, బలిమిన్ = బలిమిచేత, అమితసుమనః = అధికపుష్పములచేత, "స్త్రియస్సుమనసః పుష్ప" మ్మని అ. కిమ్మీరతర = మిక్కిలిఁ గర్బురవర్ణమైన, "చిత్రకిమ్మీరకల్మాషశబలైతాశ్చ కర్బురే" అని అ. కడమ సరి.

భా. సతియును దానును = ద్రౌపదియు దానును, తనబలిమిచేత, అమిత = అణఁపఁబడిన, సుమనః = దేవతలుగల, కిమ్మీర = కిమ్మీరుఁ డనురాక్షసునియొక్క, తరః = బలిమియొక్క, "ద్రవిణంతరస్సహోబలశౌర్యాణి" అని అ. శ్రీ = సంపదచేత, దృత = ఆదరింపఁబడినదైన, అటవియందు.

శా. దోరాస్ఫాలకరాళితోద్ధతివిరాధున్ నీలశైలోపముం
దారధ్వానయుతాట్టహాసవిసరద్దంష్ట్రామయూఖాళిఁ గి
మ్మీరాభిఖ్యఁ దనర్చురాక్షసుమదక్లిష్టోక్తు లాటోపదు
ర్వారాకృష్టమహోజుఁ దైవదరుగర్వగ్రస్తుఁ గూల్చెన్ ధరన్.

రా. దోః = భుజములయొక్క, "దోః ప్రవేష్టోభుజోబాహుః' అని వి. ఆస్ఫాల = మల్లచఱచుటచేత, కరాళిత = అతిభయంకరముగాఁ జేయఁబడిన, ఉద్ధతిన్ = ఔద్ధత్యముగలవాని, తార = అధికమైన, "తారోత్యుచ్చైః" అని అ. ధ్వాన = ధ్వనితోడ, "ధ్వనిధ్వానరవస్వనాః" అని అ. యుత = కూడిన, అట్టహాసముచేత, విసరత్ = వ్యాపించుచున్న, దంష్ట్రా = కోఱలయందుఁగల, మయూఖాళిన్ = జ్వాలాపరంపరలచేత, మయూఖస్త్విట్కరజ్వాలా" అని అ. కిమ్మీరాభిఖ్యన్ = చిత్రవర్ణమైన కాంతిచేత, "అభిఖ్యానామశోభయోః

అని అ. తనర్చురాక్షసుని, ఆటోప=వేగముచేత, దుర్వారమానట్టుగా, ఆకృష్ట= అపహరింపఁబడిన, మహీజుఁడై = సీతగలవాఁడై, మదమువల్ల, మ్లిష్ట = స్పష్టము గాని, "అథమ్లిష్ట మవిస్పష్ట" మని అ. ఉక్తులు = మాటలను, వదరు = వదరెడి, గర్వగ్రస్తుని, విరాధున్ = విరాధుఁడనెడివాని, కూల్చెను.

భా. దోరోస్స్ఫాలకరాళితోద్ధతియొక్క, విరాధున్ = ప్రాప్తిగలవాని, "రాధసంసిద్ధౌ" అనుధాతువున ఘఞంతము, విరాధున్ = ధూర్తుని ననియుఁ జెప్పవచ్చును "రాధోమృగయుదుష్టయోః" అని వి. కిమ్మీరాభిఖ్యఁ దనర్చు రాక్షసున్ = కిమ్మీరుఁడను రాక్షసుని, ఆకృష్ట=లివిచికొనఁబడిన, మహీజుఁడై= వృక్షములు గలవాఁడై. కడమ సులభము.

తే. అనిశాటుఁ డట్లు హతుఁ డయి దేవతా
తుష్టిఁ జేసి వారు దొడఁగినట్టి
విపినవాసకార్య మపవిఘ్నమై సాఁగఁ
బ్రథమహత మగుబలిపశువుఁబోలె. 31

రెంటికి సమము. సులభము.

వ. అది యట్లుండెమహారణ్యంబునటయంజొచ్చియారాజమూర్ధ న్యుండు. 32

రా. ఆరాజమూర్ధన్యుండు = రాముఁడు.

భా. ఆరాజమూర్ధన్యుండు = భీముఁడు.

క. ఈ తెఱఁగున సతితో స
భ్రాతృకుఁ డై వరుసఁ జని ప్రపంచితసుమనో
ద్వైతవనభూములందుఁ బ్ర
భూతామోదమున నెలమి వొందుచు నంతన్. 33

రా. సతితోఁ = సీతతోఁగూడ, సభ్రాతృకుఁడై =లక్ష్మణసహితుఁడై, ప్రపంచిత = విస్తరింపఁబడ్డ, సుమనః=పుష్పములతోడ, అద్వైత = ఐక్యము గల, వనభూములందు, పుష్పితవనములయం దనుట, ఎలమిఁబొందుచు.

భా. సతితోఁ=ద్రౌపదితోఁగూడ, సభ్రాతృకుఁడై = రాజాదులతోఁ గూడినవాఁడై, ప్రపంచిత = ప్రసిద్ధములైన, సుమనః=సజ్జనులుగల, ద్వైతవన భూములందు, ప్రభూత = ప్రచురమైన, కడమ సరి.

చ. మొలచువచఃప్రసంగముల ముందరఁ గాఁగలకార్యరేఖ పెం
పెలయఁ బరాత్మచింతనసుహృచ్ఛరభంగసుతీక్ష్ణకుంభజా
దులహితశాసనక్రమముతోఁ జరియించెను రత్యనూనత
త్కలితబహూపచారతకతంబున రంజిలి యంచు నెంచుచున్.

రా. ముందరఁ గాఁగలకార్యరేఖపెంపు, ఎలయన్ = ప్రకాశింపఁగా, పరాత్మచింతన = పరమాత్మధ్యానమునకు, సుహృత్ = బంధువులైన, ధ్యానముతోఁ గూడినవారనుట, శరభంగ, సుతీక్ష్ణ, కుంభజ=అగస్త్యుఁడు, ఆదుల = మొదలైనవారియొక్క, హితశాసనక్రమముతోన్ =హితోపదేశానుచారమున, రతి= వేడుకచేత, అనూన = అధికమానట్టుగా, తత్కలిత = ఆమునికృతమైన, రంజిలి చరియించెదరు.

భా. ముందరన్ = అజ్ఞాతవాసమునకుఁ దరువాత, కాఁగలకార్యరేఖ= యుద్ధమనుట, పర = పరులైనదుర్యోధనాదులయొక్కయు, ఆత్మ = తన యొక్కయు, చింతన్ = బలాబలవిచారముచేత, అసుహృత్ = శత్రువుల యొక్క, శరభంగమందు, సుతీక్ష్ణ=ప్రచండులైన, కుంభజాదులు=ద్రోణాదులు, అహిత=దుర్యోధనునియొక్క, శాసనక్రమముతోన్, అత్యనూన = పరిపూర్ణముగా, తత్కలిత = ఆదుర్యోధనకృతమైన, రంజలి, చరియించెదరు = శ్రీయు, అంచు=ఎంచుచును.

సీ. కడుఁ దన్మహాశ్రమగమనోదితోత్సాహుఁ
        డయ్యె నాసమయంబునందు నమిత
తుంగహృద్రిపుశరభంగమునీశ్వరు
        నంబకముస్మహిమాస్పదమును
ఘనతపశ్శక్తిఁ దెమ్మని విధి దయచేసి
        వెస జిష్ణుఁ బంచెఁ దద్వేళ వచ్చి
తత్పితామహుఁడు సత్యవిధానుఁ డట్లంప
        నాఘనుఁ డింద్ర కీలాశ్రమప్ర
తే. వేశ మొనరించి యవ్విధివిభుసురేశు
నఖిలనుతుని భజించెద యాత్వరాతి
రాముఁ డాదిత్యకులభర్తరమణ వచ్చి
కరుణ సేయు నంతకుఁ దగుగట్టితాల్మి. 35

రా. తత్ = ఆశరభంగాదులయొక్క, మహాశ్రమములఁగూర్చి, గమన = తర్లిపోవుటకు, ఉదిత = పుట్టిన, ఉత్సాహముగలవాఁడాయెను, నమిత, తుంగ = పొడవులైన, హృద్రిపు = అంతశ్శత్రువులుగలవాని, అంబక = నేత్రములకైన, ముస్మహిమ = సంతోషాతిశయమునకు, ఆస్పదమును, నేత్రోత్సాహమైనవాని ననుట. "అంబకం నేత్రశరయోః" అని వి. ఆస్పదశబ్దము నిత్యనపుంసకము. ఘనమైనతపశ్శక్తిగలవాని, శరభంగమునీశ్వరుని, తెమ్మని = పిలుచుకరమ్మని, విధి = బ్రహ్మదేవుఁడు, జిష్ణుక్ = ఇంద్రుని, పంచెక్ = అంపెను, తద్వేళవచ్చి = తదుచితవేళరాఁగా ననుట, సత్యవిధానుఁడు, తత్పితామహుఁడు, అట్లు - అంపక్ = ఆలాగు చెప్పియంపఁగా, ఆఘనుఁడు = శరభంగుడు, అనుమాట, ఇంద్ర - సంబుద్ధి, కీల = అగ్నిజ్వాల యందుఁగల, "ద్వయోర్జ్వాలకీలా" అని అ. ఆశ్రమప్రవేశ మొనరించి, అవ్విధిక్ = బ్రహ్మదేవుని, భజించెదను, యాత్వరాతి = రాక్షసవైరి, "యాతు రక్షసి" అని అ. రాముఁడు వచ్చి,

కరుణసేయునంతకున్ = నాయెడదన సేవననుగ్రహించుడనుక, గట్టితాల్మి తగన్ = విలంబమును వహింపఁదగు ననుట, ఇందుకు భావము రాముఁడు శరభంగాశ్రమ మునకు వచ్చెడివేళ బ్రహ్మ యింద్రునిఁ బంపి శరభంగునిఁ బిలిపింపఁగా నాయన రాముని సేవించినవెనుక నగ్నిప్రవేశముచేసి బ్రహ్మసన్నిధికి వచ్చెద ననుట.

భా. తత్ = ఆయెన్నికచేత, మహాశ్రమగ = అధికశ్రమమునుబొందిన, మనః = మనస్సుచేత, దితోత్సాహుఁడయ్యెన్ = ఖండితోత్సాహుఁడాయెను, అసమయంబునందు, అమితములైన, తుంగహృత్ = ఉన్నతచిత్తులైన, రిపు = శత్రులయొక్క, శరములను, అమితపవమ శరవిశేషణము, భంగము = భంగించెడిదాని, ఈశ్వరునంబకమున్ = పాశుపతాస్త్రమును, మహిమకు, అస్పదమైన దాని, ఘనతపశ్శక్తిచేత, విధి దయచేసి = మంత్రవిధానము నుపదేశించి, సత్య విభాసుఁడు = వ్యర్థముగాని శాసనముగలవాఁడు, తత్పితామహుఁడు = వ్యాస మునీశ్వరుఁడు, తద్వేళవచ్చి = అధర్మరాజువిచారవేళయందువచ్చి, జిష్ణున్ = అర్జునుని, పంచెనని క్రిందటి కన్వయము. అట్లాపన్ = ఆరీతి నంపఁగా, అఘనుఁడు = ఆయర్జునుఁడు, ఇంద్రకీలాద్రియందున్న యాశ్రమప్రవేశ మొనరించి, అవ్విధిన్ = ఆ మంత్రవిధానముచేత, సురేశున్ = ఇంద్రుని, భజించెను. దయాత్వరగా = కృపాతిశయముచేత, అతిరాముఁడు = మిక్కిలి నభిరాముఁడు, ఆదిత్యకులభర్త = దేవతాపతియైన యింద్రుఁడు, కరుణ సేయునంతకున్ = ప్రసన్నమగునర్యంతము, తగు = తగిన, గట్టితాల్మిచేత, భజించెనని క్రిందటి కన్వయము.

తే. ప్రీతి వచ్చినాకీశుఁడు నాతపోవి
భూతిఫలము దానై యత్యపూర్వవృత్తి
నధికశివమనురూపసన్నిధి యొసంగ
నలసినించి కృతార్థుండ నగుదు ననుచు.

రా. ప్రీతివచ్చి=సంతోషముతో వచ్చి, నాకన్, ఈశుఁడు=రాముఁడు, అధిక శివము=అతిశుభమైన, అనురూపసన్నిధి = నాకుఁ దగినసాన్నిధ్యమును, ఒసంగన్=కృపచేసినతర్వాత, అతనిపంచి = ఆరఘునాథుని నంపినవాఁడనై, కృతార్థుండ నగుచున్=అలాగే బ్రహ్మలోకమునకు వచ్చెద ననుచు.

భా. ప్రీతివచ్చి, నాకీశుఁడు = ఇంద్రుఁడును, ఆతపోవిభూతియొక్క ఫలమును, తాన్=తాను, నైయత్యపూర్వ=నియతత్వపూర్వకమైన, వృత్తిన్ = వర్తనగలదాని, అధికమైన, శివమనురూప = శివమంత్రరూపమైన, సన్నిధి = లెస్సైనవిధానమును, పెన్నిధివంటిపంచాక్షరి ననుట, ఒసంగన్ = ఇచ్చినను, అతనిన్ = ఇంద్రుని, అంచి = అంపి, కృత=చేయఁబడ్డ, అర్థ = శివారాధనరూప ప్రయోజనము గలవాఁడను, అగుదుననుచున్, ఇంద్రుఁడు శివమంత్రోపదేశము చేసినతర్వాత నర్జునుఁ డీప్రకారమున, చింతించెను.

వ. యథోచితవినయోపచారపూర్వకంబుగా నింద్రుని మగుడ ననిచి. 37

క. తనమనమున నెంతయు మిం
చినతాత్పర్యమున రాజశేఖరు శుభవ
ర్ణునిరఘునాథుఁ దలఁచుచు
ననుపమభూయస్సమాధి నతఁడు దలిర్చెన్. 38

రా. రాజశేఖరున్ = రాజశ్రేష్ఠుఁడైనవాని, రఘునాథునిఁ దలఁచుచు, భూయః = మఱియు.

భా. రాజశేఖరున్ = ఈశ్వరుని, నిరఘున్ = నిష్కల్మషమైనవాని, నాథునిఁదలఁచుచు, భూయః = తఱచైన, తపస్సమాధిని దలిర్చెను

చ. అతఁడును దత్తపోమహిమ యచ్చటిమౌనులు వచ్చి చెప్పఁగా
నతికుతుకంబునన్ వినుచు నచ్చటికిం జనియెం బరాజితో

ద్ధతివిలసద్వయోమృగయుతన్ వనలక్ష్మి నశేషలోకసం
స్తుతగుణరున్ ధరాత్మజను జూపియుఁ జెప్పియు వేడ్కసేయు
చున్. 39

రా. అతఁడును = ఆ రాముఁడును, పరాజిత = తిరస్కరింపఁబడిన - లేని దనుట, ఉద్ధతి = ఔద్ధత్యముగల - వైరముగలవై యనుట, విలసత్ = ఒప్పెడి, వయః = పక్షులతోడను, "ఖగబాల్యాదినోర్వయః" అని అ. మృగముల తోడను, యుతన్ = కూడిన, వనలక్ష్మిన్ = శరభంగాశ్రమవిలాసమును, ధరాత్మజను = సీతను, చూపియుఁ జెప్పియు వేడ్కసేయుచును అచ్చటికి చనియెనని క్రియ.

భా. అతఁడును = ఈశ్వరుఁడును, తత్ = ఆ యర్జునునియొక్క తపోమహిమను, అచ్చటికిన్ = అర్జునాశ్రమసమీపమునకు, పర = పరులచేత, అజిత = నివారింపఁబడని, ఉద్ధతి = ఔద్ధత్యముచేత, విలసత్ = ఒప్పుచున్న, వయః = ప్రాయముగల, మృగయుతన్ = కిరాతత్వముచేత, "మృగయుర్లుబ్ధకశ్చసః" అని అ. వనలక్ష్మిని, ధరాత్మజను = పార్వతికి. "ఆహార్యధరపర్వతాః" అని అ. చూపియుఁ జెప్పియుఁ వేడ్కసేయుచును, చనియెనని క్రియ.

చ. వలసినవన్యవర్తన మవార్యగతిన్ జరిగింపుచుం బ్రవ
ర్ధిలుతమిఁ బేర్చుతమ్మునియతిస్థిరభక్తిఁ బ్రమోదసంపదల్
దలకొనఁగా నరణ్యచరతన్ భజియించియతండుముఖ్యభృ
త్యులమనసంయముల్ మునముతో మది మ్రొక్క నటించె
మర్త్యతన్. 40

రా. వన్యవర్తనము = కందమూలఫలాదికమును, జరిగింపుచున్ = ఆహారము చేసికొంచును, ప్రవర్ధిలుతమిన్ = అధికారముచేత, పేర్చు = ఒప్పునట్టి, తమ్ముని = లక్ష్మణునియొక్క, అతిస్థిర, భక్తిన్ = భక్తిచేత, ప్రమోద సంపదల్ తలకొనఁగా, అరణ్యచరతన్ = వనసంచారమును, భజియించి = చేకొని,

అతండు = ఆ రాముఁడు, ముఖ్యభృత్యులు = అత్యంత సేవకులైన, అమరసంయముల్ = దేవమునులు, మది మ్రొక్కన్ = మనస్సులయందే మ్రొక్కఁగా, మనుష్యావతారుఁడై యున్నాఁడు గనుక, మర్త్యతను నటించెను.

భా. వలసిన, వన్యవర్తనము = వనవిహారమును, తమ్ముని, ఆరణ్యచరతన్ = కిరాతత్వమును, భజియించియు = పొందినవారయ్యె, తండుముఖ్యభృత్యులు = నంది ప్రముఖసేవకులును, "తండునందినౌనందికేశ్వరే" అని అ. అమరఁగా, సంయముల్ = మునులు, ముదముతోమదిన్ = సంతోషముతోఁ గూడిన మనస్సుచేత, మ్రొక్క, మర్త్యతన్ = మనుష్యరూపమున, నటించెన్ = వర్తించెను.

వ. అది య ట్లుండె నట్టి సమయంబున. 41

చ. బిరుదునఁ బేర్చు దేవరిపుభీమ వరాహవపుష్కరాక్షసుం
దరసవిశేషధామసముదంచితసత్త్వమయాంగ రాజకుం
జరకుధరాకృతిం బ్రబలుసర్వపలాశిచయంబు గూల్చునం
స్థిరునినుమావిభుం డనుమతిన్ వెనుదొలెదమాదరంబునన్.

రా. దేవరిపుభీమ, వరాహవ = లెస్సయుద్ధముగలవాఁడా, 'సంగ్రామాభ్యాగమాహవాః' అని అ. పుష్కరాక్ష = రాజీవాక్ష, "బిసప్రసూనరాజీవపుష్కరాంభోరుహాణిచ" అని అ. సుందరముసై, సవిశేషధామ = విశేషతేజస్సహితముసై, సముదంచిత = పూజితముసై, సత్త్వమయ = సాత్త్వికగుణప్రధానముసైన, అంగముగలవాఁడా, రాజకుంజర = రాజశ్రేష్ఠుఁడా, "సింహశార్దూలనాగాద్యాః పుంసిశ్రేష్ఠార్థగోచరాః" అని అ. ఇవి సంబుద్ధులు. ప్రబలు = ప్రబలెడి, సర్వ, పలాశిచయంబు = రాక్షససమూహమును, నిను, మావిభుండు = మాధవుఁడు; అను = అనెడి, మతిన్ = మతిచేత, వెనుతొలెదము.

భా. దేవ = దేవతలకు, రిపుః = శత్రుఁడైనవాని, భీమ = భయంకరమైన, వరాహపుష్కర = సూకరాకారముగలిగిన, రాక్షసున్ = మూకాసురుననుట, తరప =

మాంసముయొక్క, "పిశితంతరసంమాంస" మ్మని అ. విశేష = భేదమునకు - క్రొవ్వున కనుట, ధామ=స్థానమైన, సముదంచిత = ప్రకాశింపుచున్న, సత్త్వమయ = బలప్రచురమైన, ప్రాచుర్యమున మయట్టు, అంగరాజకుక్ = శరీరశ్రేష్ఠముగలవాని, చర = చరించెడి, కుధరాకృతిక్ = పర్వతాకారముచేత, ప్రబలెడువాని, సర్వ, పలాశిచయంబు = వృక్ష సమూహమును, "పలాశీద్రుద్రుమాగమాః" అని అ. కూల్చుసుస్థిరుని, వరాహవ పుష్కరాక్షసునని క్రిందటికన్వయము. ఉమావిభుండు = ఈశ్వరుఁడు, దమ = అణఁచుట యందుఁగల, ఆదరంబున వెసదాలెను, రాక్షసుక్ తరసవిశేష, అంగరాజకుక్ చరకుధర, అనెడిదిక్కుల సంధిలక్షణము. క. 'నాంతము లైనపదంబుల, పొంతంబై నున్నశబ్దములకచటతప, ల్గాంతి గజడదబ లగు, న, య్యంతనకారంబు నన్నయభినవదండీ' యని యాంధ్రభాషాభూషణము.

సీ. అని కోర్కి మీఱ నిజాలోకవరు లతీ
తాశ్రమాలయులు దన్ననుసరింప
నవనిభూదారానుయానోచితాధ్వని
క్షిప్తాంఘ్రిగతులను జెన్ను మిగుల
నాత్మభక్తునిసత్త్వ మరసి ప్రోచుటకు రా
జవతంసుఁ డట్లు వత్సలత నేఁగి
యావనక్రోడంబు నం దాతపస్వియుఁ
దానును గూడ సత్ఫలత నొప్పు
తే. నంబకము లేసిరి వహించె నది తదుభయ
సంగరాగమనోర్జితోత్సవధురాని
మిత్తతఁ గరంబు నుతి గాంచి మించె నప్పు
డాగిఁ దదనోన్యజన్యముద్ద్యోతి యగుచు. 43

రా. అని = ఇటని, అవనిభూ = సీతయొక్క, ఉదారమైన అనుయాన = కూడవచ్చుటకు, ఉచితమగునట్టుగా, అధ్వ = మార్గమందు, నిక్షిప్త = పెట్టఁబడిన, అంఘ్రి = పాదములయొక్క, గతులచేతఁ జెన్నుమిగులునట్టుగా, ఆత్మభక్తుని=శరభంగుని యొక్క, సత్త్వము = సత్త్వగుణమును. ఆవనక్రోడంబునందున్ = వనమధ్యమందనుట. "క్రోడస్సూకర సాతంగ్యోః క్రోడః క్రోడంచ వక్షసి" అని అ. ఆతపస్వియుందానునుగూడన్ = శరభంగరాములు సంధింపఁగా, సత్ఫలతన్ = లెస్సఫలము గలవౌటచేత, ఒప్పెడి, అంబకములు=కన్నులు, ఏసిరి= ఏయొప్పిదమును, వహించెను. అది=ఆయొప్పిదము, తదుభయ=ఆయిద్దరియొక్క సంగమందు రాగముగల, మనః=మనస్సుచేత, ఆర్జిత = సంపాదింపఁబడ్డ, ఉత్సవ ధురా = ఉత్సవాతిశయమునకు, "ఋక్పూరబ్ధూఃపథామానక్షే" అనుసూత్రమున టచ్ప్రత్యయాంతము. నిమిత్తతన్ = సూచకమగుటచేత, తత్ = ఆశరభంగరాములయొక్క, అన్యోన్యజన్య = ఒకరిరొకరివలనఁ బుట్టిన, ముత్ = సంతోషముచేత, ద్యోతియగుచున్ = ప్రకాశింపుచున్నదై, ఆదియొప్పిదము మించెనని యన్వయము. ఇందుకుభావము శరభంగుఁడు రాముఁడును గూడఁగాఁ గన్నులవికాసమేదికలదో యావికాసము వారి మనస్సులయందలి యుత్సవమును దెలిపె ననుట.

భా. అని = యుద్ధమందుఁగల, కోర్కి మీఱఁగా, నిజాలోకపరులు, అతీత = విడువఁబడిన, ఆశ్రమములు నాలయములు గలవారు, మునులు, అనుసరింపన్, భూదార=వరాహముయొక్క, "క్రోడో భూదారఇత్యపి" అని అ. అనుయాన=వెంటఁబోవుటకు, ఉచితమౌనట్టుగా, అధ్వని ధ్వనిలేకుండునట్టుగా, క్షిప్త = పెట్టఁబడిన, అంఘ్రిగతులచేత, అవని = భూమి, చెన్నుమీఱఁగా, ఆత్మ, భక్తుని=అర్జునునియొక్క, సత్త్వము=బలమును, అరసి=పరీక్షించి ప్రోచుటకు, రాజవతంసుడు=చంద్రశేఖరుఁడు, ఏఁగి, అవనక్రోడంబునందున్=అడవిపంది యందు, ఆతపస్వియుం దానును = అర్జునుఁడును దానును కూడ, సత్ఫలతన్ =

మంచిముల్లులు గలవోటచేత, "సస్యబాణాగ్రయోఃఫల" మ్మని రత్నమాల. ఒప్పు, అంబకములు = బాణములను, ఏసిరి, ఆది = ఆవేయుట, తదుభయ = ఆయిద్దఱియొక్క, సంగర = యుద్ధముయొక్క. ఆగమనము నెడి, ఉత్సవధురా= ఉత్సవాతిశయమునకు, నిమిత్తతన్ = కారణత్వమును, వహించెనని క్రిందటి కన్వయము. తత్ = ఆకిరాతార్జునులయొక్క అన్యోన్యజన్యము = పరస్పర యుద్ధము, "యుద్ధమాయోధనంజన్య" మ్మని అ. ఉదోృతియగుచున్ = ప్రకాశింపుచున్నదై, నుతిగాంచి మించె నని క్రిందటి కన్వయము.

వ. వారలిద్దఱు గొంతతడవు. 44

క. నుతసత్త్వాధికరణలస
దితరేతరజాత్యుచితసమిద్ధసపర్యా
యతిరోహితభావు లగుచు
ధృతి నెరపుచు ధర్మపటిమ దృఢత నెరపుచున్. 45

రా. నుత, సత్త్వ=సత్త్వగుణమునకు, అధికరణ = స్థానమైనదియునై లసత్ = ఒప్పుచున్న, ఇతరేతరజాతి=అన్యోన్యబ్రహ్మక్షత్త్రజాతులకు, ఉచిత= తగిన, సమిద్ధమైన, సపర్యా=పూజలయొక్క. "సపర్యాతర్హణాంబలిః" అని అ. ఆయతి=నిడివియందు, రోహిత=మొలిపింపఁబడ్డ, భావ=తా ఎర్యముగలవారౌచును, ధృతి=సంతోషమును, 'ధృతిర్యోగాంతరే ధైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని అ. ధర్మపటిమ = ధర్మాతిశయముయొక్క.

భా. నుతసత్త్వ = వర్ణనీయబలముగల, అధికరణ = ఘనయుద్ధముచేత, లసత్=ఒప్పుచున్న, ఇతరేతరజ=ఒకరొకరివలనఁబుట్టిన, అత్యుచితమానట్టుగా, సమిద్ధ=ప్రదీప్తమైన, సపర్యాయ = పర్యాయముతోఁగూడిన, తిరోహితభావు లగుచున్=తిరోహితత్త్వముగలవారై-ఓటమిగలవారౌచునుటు, ధృతి=ధైర్యమును, నెరపుచును, ధర్మపటిమ = వింటినేర్పుయొక్క, దృఢత=దార్ఢ్యమును, నెరపుచును.

వ. ప్రవర్తిల్లి రయ్యవసరంబున. 46

మ. అరుదారన్నరభావవిస్ఫురితశౌర్యాలోకఖేలన్మనో
హరమాహాత్మ్యము మీఱ లుబ్ధకరణవ్యావర్తనాశక్తిని
ర్భరుఁడై తాపసుఁ డంపలేమిఁ బ్రకటింపం జూచి యీరా
ట్కులాభరణం బిందునె చిక్కునో యని నిలింపవ్రాత మెంచె
న్మదిన్. 47

రా. అరుదారన్ = అరుదగునట్టుగా, నరభావ = మనుష్యత్వముచేత, విస్ఫురితుఁడైన, శౌరి = విష్ణువైన రామునియొక్క, ఆలోక=సందర్శనమనెడి, ఖేలన్ = క్రీడచేత, మనోహరమైన మాహాత్మ్యము మీఱఁగా, భావము విష్ణుసందర్శనముకల్లఁ దపోమహత్త్వము ప్రకాశింపఁగా ననుట, లుబ్ధ = ఎడఁబాయఁజాలని, కరణ = ఇంద్రియముయొక్క, లోభముయొక్క యనుట. "కరణంసాధకతమక్షేత్రగాత్రేంద్రియేష్వపి" అని అ. వ్యావర్తన = త్రిప్పుట యందుగల, అశక్తిచేతనిర్భరుఁడై, అశక్తి యధిక మనుట, తాపసుఁడు=శరభంగుఁడు, అంపలేమిన్ = అంపలేకుండుటను, ఈరాట్కులాభరణంబు= ఈరామచంద్రుఁడు, ఇందునె = ఈయాశ్రమమందే, చిక్కునో=రాక్షససంహారము చేయక నిలుచునో, అని = ఇట్లని, నిలింపవ్రాతము = దేవతాసమూహము, ఎంచెను

భా. నర = అర్జునునియొక్క, భావమందు విస్ఫురితమైన శౌర్యముయొక్క, ఆలోక = పరీక్షయందు, ఖేలత్ = విహరింపుచున్న, మనః=మనస్సుగల, హరునియొక్క, మాహాత్మ్యము = జయము, మీఱఁగా, లుబ్ధక = కిరాతరూపమైనహరునియొక్క, "మృగయుర్లుబ్ధకశ్చసః" అని అ. రణ=యుద్ధమును, వ్యావర్తన=మార్చుటయందుఁగల, అశక్తి=శక్తిరాహిత్యముచేత, నిర్భరుఁడై = అతిశయములేనివాఁడై, "భరోతిశయభారయోః" అని వి. తాపసుఁడు = అర్జు

నుఁడు, అంపలేమిఁ = అమ్ములయొక్క లేమిని, ప్రకటింపఁ = ప్రకాశము చేయఁగా, అమ్ములు పొదులలోఁగానక వెదుకులాడఁగా ననుట, ఈరాట్కులాభరణంబు = ఈయర్జునుఁడు, ఇందునె = ఈబాణములేమిచేతనే. కడమ సులభము.

క. తనకును శరభంగమునీ
శునకును సమరసత్త్వభరము సొరిది నొదవుచుం
దనరుట గడు నెన్నికలం
గని ప్రబల ధృతిం దనర్చు క్షత్త్రియుఁ డంతన్. 48

రా. తనకును, శరభంగమునీశునకును, సమ = సమానమైన, రసత్వభరము = అనురాగాతిశయము, ఎన్నికలఁ = కొనియాడుటచే, బలధృతిఁ = అధికసంతోషముచేత, క్షత్త్రియుఁడు = రాముఁడు.

భా. క్షత్త్రియుఁడు = అర్జునుఁడు, తనకుఁ, శరభంగము = బాణములు లేకపోవుటయు, ఈశునకు సమరసత్త్వభరము, ఎన్ని, కలంగని = చలింపని.

సీ. అతిదృఢంబైనట్టి యాత్మసఖ్యాతిచా
పలత యెంతయుఁ దనబలిమిఁ ద్రిప్ప
ఘనతేజు నమ్మహాత్ముని నీకు నలబ్రహ్మ
కట్టడ యె ట్లట్ల కాక దాఁట
నగునె పో మ్మనుచుఁ దా ననిపెనుగడఁక మొ
త్తంబై నిలింపసంఘంబు విరులు
గురిసె నప్పుడు నిజస్థిరచండహేతిపా
తమునవికారలేశముఁ బొందక

తే. మెఱయునారణ్యకేంద్రుపై మెచ్చుదనర
నర్హగతివిధిఁ జేరంగ నరిగె నాస
మిద్ధశౌర్యుఁడు శుభమానియుద్ధవశత
ఘనపదవి నెల్లఖచరులు వినుతిసేయ. 49

రా. ఆత్మ = తనయొక్క, సఖ్య = చెలిమియందుగల, అతిచాపలత = అత్యంతచపలత్వమును, త్రిప్పి=మరలించి, రాముఁడ నెడుమాట,అమ్మహాత్మునిక్ = శరభంగుని, నీకు, బ్రహ్మకట్టడ = బ్రహ్మదేవుని యాజ్ఞ, అగుచు నని పెను, నిజ=స్వకీయమైన, స్థిర = నిత్యకృత్యమైన, చండ, హేతి = అగ్నిహోత్రుని యందగు, ఔపాసనాగ్నియందలి యనుట, పాతమునక్ = ప్రవేశించుట చేత, మెఱయు, ఆరణ్యకేంద్రు పైక్ = మునిశ్రేష్ఠుఁడైన శరభంగునిమీఁద, నిలింప సంఘంబు, అర్హాగతిక్ =తగినక్రమము చేత, విధిక్ = బ్రహ్మదేవుని, చేరంగక్ = చేరుచుండఁగా, విరులు గురిసెనని క్రిందటి కన్వయము. ఆసమిద్ధ శౌర్యుఁడు = ప్రదీప్తమైన శౌర్యముగల రాముఁడును, శుభ, మాని = శరభంగునియొక్క, ఉద్ధవ = సంతోషములయొక్క, శతములచేత ఘనమైన పవనిని నెల్లఖచరులు విరులిసేయఁగా నరిగెనని యన్వయము. ఫలితార్థము రాముఁడు శరభంగునికి ముక్తికి ననుమతించి యాముని దివ్యపుష్పవర్షములతో బ్రహ్మలోకమునకుఁ బోవుచుండఁగాఁ దాను సుతీక్ష్ణునియాశ్రమమునకు సాఁగివచ్చె ననుట.

భా. ఆత్మ = తనయొక్క, సఖ్యాతి = ఖ్యాతితోఁగూడిన, చాపలత = ధనుర్లతను గాండీవమును, తనబలిమిచేత, త్రిప్పి = విసరి, అమ్మహాత్మునిక్ = ఈశ్వరుని, నీకు, బ్రహ్మకట్టడ = బ్రహ్మవ్రాఁత, దాఁటనగునె పొమ్మనుచుక్ = శిక్ష పెట్టుదగిలించుకొనియుండునట్టుగా నీవ్రాఁతయుండెననుచు, తాను = అర్జునుఁడు, అని పెను గడఁకక్ =యుద్ధమందలి యధికరోషము చేత, మొత్తక్ = కొట్టఁగా, పైక్ = అర్జునునిపై, నిలింపసంఘంబు విరులు గురిసెను, నిజస్థిరచండ హేతి = గాండీవముయొక్క, 'రవేర్చిశ్చశస్త్రాచవహ్నిజ్వాలా చ హేతయః' అని అ. పాతమునక్ = పెట్టుచేత, మెఱయుచున్న, ఆరణ్యకేంద్రు పైక్ = కిరాతరూపమున నున్న యీశ్వరునిమీఁద, మెచ్చు దనరఁగా, అర్హాగతి విధిక్ = సమయోచితగతి విధానము చేతను వేగముగా ననుట, ఆసమిద్ధ

శౌర్యుఁడు = అర్జునుఁడు, శుభశూ. శుభమగునట్టి, నియుద్ధవశతన్ = బాహుయుద్ధపరబచేత, "నియుద్ధం బాహుయుద్ధేస్యా" త్తని అ. ఘనపదవిన్ = ఆకాశమార్గమున, ఎల్ల, ఖచరులు = దేవతలు, వినుతిసేయుఁగాఁ జేరఁగ నరిగెను.

వ. అంత. 50

శా. మాయామర్త్యుఁడుమాధవుం డవిచల న్మైత్రిన్ సుతీక్ష్ణా
 శ్రమ,స్ఫాయత్సత్త్వవిహారమప్రవిశదీ షద్ద్వేషరోషాంకురం
 బై యేపారఁగఁ జూచుచుం బరువడిన్ హర్షోదయం
 బెక్కఁగా, జాయం దమ్మునిరూఢదృష్టిఁ గన భూరిసంజ్ఞన్
 నియోగించుచున్. 51

రా. మాయామర్త్యుఁడైన మాధవుండు = రాముఁడు, సుతీక్ష్ణాశ్రమమందు, స్ఫాయత్ = వృద్ధిఁబొందుచున్న సత్త్వ = జంతువులయొక్క, విహారము, మైత్రిచే తనప్రవిశదీషద్ద్వేషరోషాంకురంబై యేపారఁగా, జాయన్ = సీతను, తమ్మునిన్ = లక్ష్మణుని, రూఢ, కడమ సులభము.

భా. ఉమాధవుండు, అవిచలత్ = చలింపని, మైత్రిన్ = అర్జునునిమీఁది మైత్రిచేత, సుతీక్ష్ణమై, అశ్రమ = శ్రమరహితమైన, స్ఫాయత్ = పెరుఁగుచున్న, సత్త్వ = బలిమియొక్క, విహారము = పెనఁగులాటయనుట, అప్రవిశత్ = ప్రవేశింపని, ఈషద్ద్వేషరోషాంకురములుగలదై, పరువడిన్ = అర్జునునియొక్క వడిచేత, జాయన్ = పార్వతిని, తమ్మున్ = అర్జునుని దన్నును, నిరూఢదృష్టిన్ = సావధానదృష్టిచేత, కనన్ = చూచునట్లుగా, నియోగించుచును.

క. ప్రీతి దనర భూరితప
 శ్చాతుర్యసుతీక్ష్ణసత్త్వసందర్శనసం
 జాత మగు వేడ్క [illegible]యంతటఁ
 జేతోరంజనము మిగులఁ జేయ నలరుచున్. 52

రా. సుతీక్ష్ణమునియొక్క సత్త్వగుణముయొక్క సందర్శనమువలన, అలరుచును.

భా. తపశ్చాతుర్యముయొక్కయు, సుతీక్ష్ణ = తీవ్రమైన, సత్త్వ = బలిమియొక్కయు, కడమ సరి.

క. భద్రగతి నరుగ లోపా
ముద్రానందస్వరూపమునిదర్శితని
ర్ణిద్రప్రసన్నతాసం
పద్రుచిరత మెఱయ నేత్రపర్వ మొనర్చెన్. 53

రా. భద్రగతిన్ = మంచిగమనముచేత, అరుగన్ = పోఁగా, లోపాముద్రానందస్వరూపముని = లోపాముద్రకానందస్వరూపమైనముని - అగస్త్యుఁడు, దర్శిత = చూపఁబడిన, నిర్ణిద్ర = స్ఫుటమైన ప్రసన్నతాసంపదయొక్క రుచిరతమెఱయన్, నేత్రపర్వమొనర్చెన్ = కనుపట్టెను, రాముఁడగస్త్యాశ్రమమునకుఁ బోయె ననుట

భా. భద్రగతిన్ = శుభలీలచేత, అరుక్ = నిరామయమైన, ఆలోప = అక్షయమైన, అముద్ర = నిరవధికమైన ఆనందముగల, స్వ = తనయొక్క, రూపము, నిదర్శిత, రుచిరతచేత మెఱయఁగా, ఉమాధవుండు, నేత్రపర్వమొనర్చెన్ = ప్రత్యక్షమాయెననుట.

వ. అప్పుడు. 54

సీ. ఉవిమోచి యున్నయద్రిని ధర్మకార్యార్థ
మానతంబుగఁ జేసి నట్టిఘనుని
మించిలోకము నావరించినవిషరాశి
నాపోశనము గొన్నయద్భుతాత్ము

జీవనదోషవిద్రావణజ్యోతిర్మ
యస్వమూర్త్యాలోకుఁ డగుమహాత్ము
నఖిలవేదాంతవేద్యాత్ముఁ డై భువనవం
ద్యతఁ బెంపు మీఱుమహానుభావు
తే. సమర నిమ్నగానిత్యసేకముల నెలయు
జడల లేఁగెంపు విమలతఁ గడు మెఱయఁగ
మెకముతోలు విభూతి సమిద్ధతనువు
నొండొకటి కంప మై యొప్ప నొప్పువాని. 55

రా. దివి మోచియున్న = మిన్నుముట్టిన, అద్రిన్ = వింధ్యమును, ధర్మ కార్యార్థము = సంధ్యావందనాదిధర్మములు నడిపెడికొఱకు, అనతంబుగన్ = అణఁగనట్టుగా, విషరాశిన్ = సముద్రమును, జీవనదోష = నీళ్లకళంకము, "జీవనం భువనం వన"మ్మని అ. విద్రావణ = మాన్పెడి, జ్యోతిర్మయ = నక్షత్రరూపమైన, స్వమూర్తియొక్క, ఆలోక = ప్రకాశము గలవాఁడగు, 'ఆలోకాదర్శనోద్ద్యోతౌ" అని అ. "ప్రససాదోదయాదంభః కుంభయోనేర్మహౌజసః" అని రఘు. వేదాంతములను, వేది = తెలిసిన, ఆత్మ = బుద్ధిగలవాఁడై, అమరునట్లుగా, ఎలయుఁ = పుట్టుచున్న, కడవ సరి.

భా. దివి = స్వర్గమును, మోచియున్న, అద్రిన్ = మేరువును, ధర్మ = వింటియొక్క, "ధర్మపుణ్యేయమేన్యాయే స్వభావాచారయోః క్రతౌ, ఉపమాయామహింసాయాం చాపే చోపనిషద్యపి" అని వి. కార్యార్థము, ఘనునిన్ = బలవంతుని, విషరాశిన్ = కాలకూటమును, అద్భుతాత్మున్ = విచిత్రధైర్యము గలవాని, 'ఆత్మాయత్నోధృతిర్బుద్ధిస్స్వభావో బ్రహ్మవర్ష్మచ" అని అ. జీవనదోష = సంసారదోషమును, విద్రావణ = పోమొత్తెడి, జ్యోతిర్మయమైన స్వమూర్తియొక్క, ఆలోక = సందర్శనముగలవాఁడగు, మహాత్మున్ = పవిత్ర

రూపుని, వేదాంతవేద్యాత్ముఁడు, మహానుభావుఁ = ప్రభావముగలవాని, నెలయుఁ = చంద్రుఁడును, కడమ సులభము.

తే. చూచి యాదిత్యకుల రాజసుతుఁడు హర్ష
వినయభక్తులసాష్టాంగవినుతి సేసె
నపుడు గాకున్న యట్టితదస్త్రసిద్ధి
దమప్రయోజన మని సురల్దనరి రాత్మ. 56

రా. ఆదిత్యకుల = సూర్యవంశమందుఁ బుట్టిన.

భా. ఆదిత్యకులరాజ = దేవేంద్రునియొక్క, దమప్రయోజనమని = నివాతకవచకాలకేయాదిసంహారహేతు వని.

వ. అట్టిసమయంబున. 57

క. స్వతపఃఫలసాక్షాత్కా
రతఁ గృతసాన్నిధ్యుఁ డైనరాజవతంసుఁ
హతకలుషుఁడు తపసి ముద
న్వితమగుచిత్తమున నిట్లని ప్రశంసించెన్. 58

రా. చిత్తమునఁ = చిత్తమునందు.

భా. రాజవతంసుని, తపసి = అర్జునుఁడు, చిత్తముతోడ.

క. విశ్వేశ్వరవిశ్వాత్మక
విశ్వాధిష్ఠాన యఖిలవేదాంతవచ
శ్శశ్వదభివర్ణ్యమానమ
హైశ్వర్య నిరీహనిత్యయభవశుభమయా. 59

రెంటికి సమము. సులభము.

మ. నిశితప్రజ్ఞతఁ జూడ నేవికృతియున్నే దంద్రు నీయందు నీ
దశరూపాశ్రయణం బొనర్చుట మదిం దర్కింప లోకంబులం
దశుభప్రక్షయముం శుభోదయ మునుద్యద్భక్తవాత్సల్యతా
తిశయాయత్తతఁ జేయ నింతియు గుణాతీతా ప్రసన్నాత్మకా.

రా. నీ, దశరూప = దశావతారములయొక్క, ఆశ్రయణంబును, ఒన ర్చుట = వహించుట.

భా. కుదశకు = కుప్రకారమున.

క. అవి సకలసదాచారం
బది సర్వజ్ఞాన మది సమస్తజనిఫలం
బొదవినకొలఁది నొకప్పుడు
హృదయము నీయందుఁ జేర్తురేని మహేశా. 61

రెంటికి సరి. సులభము.

క. అతివాఙ్మనసాస్పద యీ
నుతికొగ్గినసాహసమ్మును సహింపు దయం
మతి నాకు నేన లజ్జిం
చితి నోయచ్యుత యనంత శివగుణరాశీ. 62

రా. శివగుణరాశీ=మంగళకరమైన గుణములసమూహముగలవాడు.

భా. అతివాఙ్మనసాస్పద = వాఙ్మనస్సులకు గోచరముగాని స్థితిగల వాడా, వాఙ్మనసపదము-అచతురాదిసూత్రమున నిపాతము,అచ్యుత=స్థిరా,శివ.

క. అనుచుఁ బునః పునరభివం
దనములు నెమ్మనమునం దుదంచితసమ్మో
దనితాంతభక్తిసంతత
వినయంబులు సందడింప వేమఱుఁ జేసెన్. 63

భా. నెమ్మనమునందు వేమఱుఁ జేసెనని యన్వయము, కడమ రెంటికి సమము.

వ. తదనంతరంబ. 64

క. విమలుఁడు రాజన్యోత్తముఁ
డమితతపశ్శక్తిమహిమమహర్షీశకృపా
సమవాప్తినిష్టదివ్యా
స్త్రమతల్లీసిద్ధి గని ముదం బందెఁ గడున్. 65

రా. తపశ్శక్తికి, మహి=స్థానమైన, మహర్షీశ = అగస్త్యునియొక్క, దివ్యాస్త్రమతల్లీ=వైష్ణవచాపబ్రహ్మాస్త్రములయొక్క, సిద్ధి=ప్రాప్తిని.

భా. తపశ్శక్తిమహిమచేత, హర్షి = హర్షముగల, ఈశ = ఈశ్వరుని యొక్క, అస్త్రమతల్లీ = పాశుపతముయొక్క, కడమ సులభము.

శా. అక్షుద్రప్రథమానదివ్యశరసంప్రాప్తిం బ్రకాశించునా
కుక్షిద్వంశవతంసుఁ గన్గొని మహాగోదావరీతీరస
ద్రక్షోపాయపథంబు నేఁడు దొరకెన్రండంచు సంరక్షణా
పేక్షం దద్వనభూమిదేవతలుసంప్రీతిం గడు న్మూఁకలై. 66

రా. కుక్షిద్వంశవతంసున్ = రాముని, మహాగోదావరీతీరమందున్న, సత్ = సజ్జనులయొక్క, రక్షా = సంరక్షణముయొక్క, ఉపాయమార్గము, తద్వనమందున్న, భూమి దేవతలు = బ్రాహ్మణులు, పొడచూపి యుపచార మొనర్చి రని ముందరికన్వయము.

భా. కుక్షిద్వంశ = భూపవంశమునకు, "గోత్రాకుఃపృథివీపృథ్వీ" అని అ. వతంసున్ = అర్జునుని, మహాగః = అధికాపరాధములచేత, "ఆగోపరాధో మంతుశ్చ" అని అ. దావరీతి = దవాగ్నిభంగిని, "దవదావౌవనారణ్య వహ్నౌ"అని అ. రీతిశబ్ద మీ కారాంతమైనందుకు, క్తిచ్ క్తౌచసంజ్ఞాయా

ష్మనికిన్-రాశ క్తిచ్-వచ్చినదిగనుక, "సర్వతోశ క్తిన్నర్థాదిత్యేకే" అని ఙీష్ వచ్చియీకారాంతమైనది. రసత్ = మ్రోయుచున్న, రక్షః = రాక్షసులయొక్క, అపాయపథంబు = వధోపాయపథము, తద్వనభూమియందు, దేవతలు = ఇంద్రాదులు, పొడచూపి.

వ. యథోచితప్రకారంబునం బొడసూపి యతని ప్రణామాది
వినయకృత్యంబులు గైకొని. 67

క. అరుదుగ నుపచార మొన
ర్చిరి దీవన లెలమి నిచ్చిరి తమతమమహో
శరసాదరార్పణంబులఁ
గర మమరుచు నుండ వేడుకను సప్రభులై. 68

రా. తమతమ, మహశ = అధికకాంతుల, రస = అనురాగముయొక్కయు, ఆదరముయొక్కయు, అర్పణంబులన్ = ప్రకటనములచేత, నసుట, అమరుచు నుండఁగా, సప్రభులై = ప్రభాసహితులై, దీవనలిచ్చిరి.

భా. తమతమ, మహాశర = దివ్యాస్త్రములయొక్క, సాదరార్పణంబుల వల్ల, సప్రభులై = ఇంద్రసహితులై దీవనలిచ్చిరి.

తే. అంత నాత్మపురస్స్థితిఁ గొంతకాల
ముండి తమకార్యములకొద లుడిపి చనుట
గోరి వారలు దనుఁ దోడుకొంచుఁ జనఁగఁ
జనియె వేడ్కఁ దదావాసజగతి కతఁడు. 69

రా. ఆత్మపురః = తనముందర నగు, స్థితిని, వారలు = ఋషీశ్వరులు, కడమ సులభము.

భా. ఆత్మపురస్స్థితిన్ = స్వర్గస్థితిచే.

క. అందు సమందశుభోదయ
మొందఁ గనిబిడౌజుఁ డలరు చుండె సుమిత్రా

నందనజనకసుతానిశ
సందర్శితనవనవోల్లసద్భజనరతిన్. 70

రా. అందుఁ = ఆవనమందు, నిబిడ = సాంద్రమైన, ఓజుఁడు = తేజస్సుగలరాముఁడు, కడమ సులభము.

భా. అందుఁ = ఆస్వర్గమందు, కని, బిడౌజుఁడు = ఇంద్రుఁడు, "బిడౌజాఃపాకశాసనః" అని అ. సుమిత్ర = సన్మిత్రులకు, ఆనందనజనక = ఆనందకరుఁడైన, సుత = కుమారుఁడైన యర్జునుని చేత, అనిశ = ఎల్లప్పుడు, సందర్శితమైన భజనరతిచేత నలరుచుండెను.

సీ. ఆసక్తిఁ దనరిననాసవసేవామి
షానుభవనిరంతరానువృత్తి
నడఁగక పేర్పుపేరాసఁ గుందెడియుర్వ
శీతలోదరిపరిస్ఫీతతరస
కామసంభ్రమత నొక్కతె యహిమాంశువం
శాకల్పమైనయాకుమారుఁ
డున్నచోటికిఁ దమి నొక్కనాఁ డేతెంచి
కెళవున నుండి యాకృతివిలాస
తే. మరసి చూచి విశృంఖలస్మరశరార్తిఁ
బూనె నాసురవనిత దాఁ గాన యోగ్య
మైనకాంతాకృతి వహించి కానుపించె
సిగ్గుఁ జెఱునవ్వుఁ జూడ్కులఁ జెన్ను మీఱ. 71

రా. ఆసక్తిఁదనరి, నవమైన, ఆసవసేవా = మద్యపానముయొక్కయు, ఆమిషానుభవ = మాంసభక్షణముయొక్కయు, "పలలంక్రవ్యమామిష" మ్మని అ. నిరంతరానువృత్తిచేత, పేరాసఁ = అధికాశచేత, ఊరు-అశీతలోదరి = గొప్ప

యుండునై చల్లగాని కడుపుగలది, తనియనిది యనుట, ఒక్కతె = ఒకరాక్షసి, పరిస్ఫీత = సమగ్రమైన, తరస = మాంసమందుఁగల, కామ = కోరికయొక్క, సంభ్రమతన్ = త్వరచేత, అహిమాంశు = సూర్యునియొక్క, వంశమునకు, ఆకల్పమైన = అలంకారమైన, రాకుమారుఁడు = రాముఁడు, ఉన్నచోటికిన్, కెలవునన్ = సమీపమున, ఆర్తినిబూనెను, అసురవనితతాఁ గాన్ = తాను రాక్షసస్త్రీ గాఁబట్టి, కానుపించెను.

భా. ఆసక్తిఁదనరినవాసవసేవయనెడి, మిష = వ్యాజముచేతనైన, అనుభవ = సందర్శనముయొక్క, ఊర్వశీతలోదరి = ఊర్వశియనెడువనిత, పరిస్ఫీత తరఃఘనమునై, సకామ=మన్మథసహితమైన, సంభ్రమతన్ = సంభ్రమముగలది యాటచేత, ఒక్కతెయ = ఒకతెయే, హిమాంశువంశ = చంద్రవంశమునకు, ఆకల్పమైన = భూషణమైన, "ఆకల్పవేషౌనైపథ్య" మ్మని అ. రాకుమారుఁడున్నచోటికిన్ =అర్జునునివద్దికి, తమిన్ =రాత్రియందు, "రజనీయామినీతమీ" అని అ. ఏతెంచి అసురవనిత = అయప్సరస, కానయోగ్యమైన = వర్ణనీయమైన, కాంత = ఒప్పుచున్న, ఆకృతివహించి, కానుపించెన్ = వచ్చెననుట.

వ. ఇట్లు గానుపించి పరస్పరసందర్శనసమయసముచితసంభాషణంబులునడపి తనమదిం బొదలెడుమదనవికారంబు తెఱంగెఱింగించిన నతండు. 72

రెంటికిని సరి.

తే. తనకుదారయోగితకల్మి తగఁ దెలుపుచు
మదనుజవశకలితనిజమతిని బ్రబలు   మత్ + అనుజ + వశ
మనసుచేత నాచతురగామిని నెఱయఁగ
నానలేకతన్నదియ రా మానుపుచును. 73

రా. తనకున్, దారయోగితకల్మి = భార్యాసంగతికలుగుటను, తెలుపుచును, మత్ =నాయొక్క, అనుజ = తమ్ముఁడైన, లక్ష్మణునికి, వశకలిత = అధీన

ముగాఁ జేయఁబడిన, నిజమతిచేత, లక్ష్మణునిఁగోరి యనుట, 'ప్రబలు మనఁగా, సుచేతసా=మంచిబుద్ధిచేత. 'ప్రతిపద్జ్ఞప్తిచేతసా' అని అ. చతుర, కామిన్ = కాకుండుటచేత, చతురగామి ననుదిక్కున సంధికి లక్షణము. క. ప్రథమాంత విభక్తులపైఁ, గథితములగుకచటతపలు గసడదవ లగు' నని యనంతునిఛందము, నానలేక కదియరాఁగా, లక్ష్మణుఁడు పల్కెనని ముందరిపద్యములోఁ గర్తయుఁ క్రియయు.

భా. ఉదారమైన, యోగిత = యోగిత్వముయొక్క, కల్మి నిదెలుపుచును. మదను=మన్మథునియొక్క, జవ=వేగముచేత. శకలిత = భేదింపఁబడిన, నిజమతి గలదాని, ఆచతురగామిన్ = ఊర్వశిని, ప్రబలుమనసుచేత, ఆనలేక=తాళలేక, తన్గదియ రాఁగా మానుపుచును, ఆచతురగామినిన్, పల్కె నని ముందరి పద్యమునఁ క్రియ.

సీ. జ్యేష్ఠసౌభ్రాత్రసుస్థితిలక్ష్మణుఁడు వల్కె
నరయక యిటువచ్చి తబల నన్ను
బ్రహ్మచర్యస్థితి భజియింపఁ బరమతా
పసనాథసత్యాజ్ఞ పసఁ బనిచిన
నాయగ్రజుని యోగమీ యోజఁ జెఱుచుకో
నర్హమె మగిడిపొమ్మనినవలపు
పొలుపుగా రాము నూల్కొలుపుచుఁ గదిసి య
తం డట్లు పలుక నెందాఁక గుట్టు

ఆ. జరిపె దనుచుఁ దిరిగి తిరిగి పై కొనుకోర్కె
నతనినతనిమదవదసమవిశిఖ
దళితహృదయ యగుచుఁ దెలచియందు నొకింత
గలఁక లేమి చూచి నెలఁత గనలె. 74

రా. జ్యేష్ఠునితోడి సౌభ్రాత్రమందలి సుస్థితిగలవాఁడు లక్ష్మణుఁడు పల్కెను, బ్రహ్మచర్యస్థితిగలవాని నను భజియింపవచ్చితివి, తాపముతోడ,

సనాథ = కూడిన, సతీ=భార్యయొక్క, ఆజ్ఞయొక్కపనచే, పనిచిననాయగ్రజునియొక్క యోగము, రాముని నూల్కొలుపుచును, రాముఁడును, అట్ల = మునుపటివలెనే, పలుకఁగా, ఎందాఁకగుట్టు, జరిపెదు=జరిపెదవు, అనుచుఁన్, తిరిగితిరిగి=రామునివద్దికిని లక్ష్మణునివద్దికిని దిరిగితిరిగి, మదవంతుఁడైన, అసమవిశిఖ=మన్మథునిచేత, దళితహృదయయగుచు, అతని నతనిన్ = రాముని లక్ష్మణుని, తెలచి=తెల్పి.

భా. లక్ష్మణుఁడు = లక్ష్మీవంతుఁడైన యర్జునుఁడు, "లక్ష్మీవాన్లక్ష్మణః శ్రీలః" అని అ. పల్కును, కన్నరయక యిటు, వచ్చితి = వచ్చితివి, పరమతాపసనాథ = వ్యాసులయొక్క, ఆజ్ఞపనచేత, బ్రహ్మచర్యస్థితిని భజియింపఁబనిచిన, నాయగ్రజు=ధర్మజునియొక్క, నియోగమునని యన్వయము, బ్రహ్మచర్యమునఁ దపముచేయుమన్న పనుపునటు, వలపుపొలుపు రాగాతిశయమును, గారాము=నెనరును, నూల్కొలుపుచున్ = ప్రకటించుచును, కదిసి=డాయవచ్చి, తిరిగితిరిగి = మఱిమఱి, పైకొనుకోర్కెన్ = పైకొనెడికోరికచేత, అతనిమ = తనుత్వములేని, దవత్=దవాగ్నివలె నాచరింపుచున్న, అసమవిశిఖ, అతనిన్ = అర్జునుని, తెలచి యని యన్వయము.

సీ. ఏమని చెప్ప నిం పెసఁగెడునునుఁబల్కు
లలర నేత్రైకపర్వాంగలక్ష్మి
నొప్పు రాకాసితద్యుతిమానితానన
యంబుజాత్యుచితరూపంబులైన
దృక్పాణిపదగతుల్ దీపింపఁగ మహాస్ర
గూఢగంధంబులు రూఢిఁ బర్వ
మేను సాంద్రతరసార్ద్రానులేపనముచే
నవగుణాధిక్యవైభవము సూపఁ

తే. ప్రేమమునదనలీలలపయిఁ బెరిఁగి పెరిఁగి
మది గలంపంగ నిట్టట్టు గదిసి కదిసి
సప్రకర్షబీభత్సాత్మక ప్రజనిత
వికృతియై తుదఁ గోపంబు వెలయఁ బలికె. 75

రా. ఏమునిచెప్ప, ఒప్పురాకాసి = శూర్పణఖ, తద్ద్యుతి = అమానుష స్త్రీరూపకాంతిని, మాని, తాను, అనయంబు, జాత్యుచితరూపంబులైన = రాక్షసజాతికిఁదగిన యాకారముగలవైన, మహాస్ర = బలునెత్తురులచేత, 'అస్రమస్రు శోణితే" అని అ. గూఢ = ఆవృతమైన, సాంద్రమైన, తరస = మాంసముయొక్క, అనులేపనముచేత, అవగుణాధిక్యవైభవమును ప్రేమము, అదనలీలలపయిక్ = భక్షణక్రియలపై, బీభత్సాత్మక = జుగుప్సారూపమగునట్టుగా.

భా. నేత్రైకపర్వ = నేత్రోత్సవమైన, అంగలక్ష్మిచేతనొప్పెడి, రాకాసితద్ద్యుతి = పున్నమచంద్రునిభంగిని, మానిత = బహూకరింపఁబడిన, ఆనన = ముఖముగలది, అంబుజ = పద్మములకు, అత్యుచితరూపంబులైన = మిక్కిలిఁదగినసౌందర్యముగలవైన, దృక్పాణిపద = నేత్రహస్తపదములయొక్క, గతులు = విలాసరీతులు, దీపింపఁగా, మహాస్రక్ = కల్పవృక్షపుష్పమాలికలచేత, ఊఢ = వహింపబడిన, గంధంబులు, పర్వక్ = ప్రకాశింపఁగా, మేను, సాంద్రతర = మిక్కిలిదట్టమునై, సార్ద్ర = సాత్త్వికస్వేదముగల, అనులేపనముచే, నవ = క్రొత్తైన, గుణాధిక్యవైభవముసూప, చెమటను దడిసిన మైపూఁతయందుఁ బరిమళమెచ్చు గనుక, మదనలీలలపయిక్ = మన్మథవిలాసములపై, ప్రేమ పెరిఁగి పెరిఁగి, సప్రకర్ష = ధైర్యసహితమైన, బీభత్సాత్మకుక్ = అర్జునిమనస్సునకు, అప్రజనిత = పుట్టింపఁబడని, వికృతయై = వికారముగలదై, వికారమును బుట్టింపలేనిదై యనుట, కోపంబు వెలయఁబలికెను.

చ. అలవి యెఱుంగకలేక యితరాంగనలం బలెనన్ను నిమ్మెయిం
గలఁచుట యుక్తమే యొదవుఁ గాక భవత్కృతదుష్టచేష్టితం

బులకు ఫలంబు నేఁడొకటి పూర్ణముగానుపభోగ్యమైకడుఁ
జలమున నెందు నీమగతనంబు కడంకలరూపుమాలుటల్. 76

రా. భవత్కృతదుష్టచేష్టితంబులకు, నేఁడు, ఉపభోగ్యమై ఫలంబొదవుఁ గాక, అట్టిఫలమేదనఁగా, మగతనంబు కడంకల = పరాక్రమములయొక్క, రూపుమాలుటలు, చంపెద ననుట.

భా. ఫలంబును = ఫలమును. ఏఁడొకటిపూర్ణముగాన్ = ఏఁడాదినిండు పర్యంతము, మగతనంబుకడంకలరూపుమాలుటల్ = పేడితనమువచ్చుట యనుట, ఒదవుఁగాక.

వ. అని పలికి తదనంతరంబ. 77

సీ. మనిచపలతఁ దన్ను నెదిరిఁ గానమిని సీ
తాదేవరాచులా స్యాదితత్వ
విశ్రుతివాస మై వేల్పులు దనరాక
పోకలు గాంచి యుబ్బునఁ జెలంగ
నుండనేరక మ_ర్త్యయోగేచ్ఛఁ జని యిట్లు
వచ్చెనే యని కన్నవారు నవ్వ
సిగ్గు లే కేమని యగ్గలికను జన
స్థానంబు చేరి తత్సంశ్రయఖర
తే. దూషణాదులచేత నా దుర్లలితము
లంతకంతకు దీపింప నాత్మవార్త
జరిపెదను జాతివికృతిచేష్టలు దివిజుల
ప్రీతి నుడిగించె ననుచింతఁ బెట్టి మదిని. 78

రా. కానమిని, సీతాదేవర = సీతకు మఱఁదియైన లక్ష్మణునియొక్క, "స్యాలాస్స్యుశ్భ్రాతరః పత్న్యాః స్వామినోదేవృదేవరౌ" అని అ. అమల=

స్వచ్ఛమైన, అసి = ఖడ్గముచేతనైన, "చంద్రహాసోసిరిష్టయః" అని అ. అది తత్వ = మిక్కిలి ఖండితత్వముచేత, అంటఁబట్టి కోయఁబడినదాటచేతననుట, విశ్రుతినాసయై = చెవులుముక్కు లేనిదై, సిగ్గులేక, ఏను, మని = బ్రతికి, జనస్థానంబుచేరి = ఖరునిపట్టణమునకుఁబోయి, తత్సంశ్రయ = అందున్న, ఖరదూషణాదులయొక్క, చేతనాదుర్లలితములు = బుద్ధిదుశ్చేష్టలు, "ప్రతిపద్జ్ఞప్తిచేతనా" అని అ. దీపింపన్, ఆత్మవార్త=తనవృత్తాంతమును, "వార్తా ప్రవృత్తిర్వృత్తాంతః" అని అ. జరిపెదన్ = నడిపించెదను. చెప్పెద ననుట, అనుచింతన్ = అనుగతవిచారమును, అను - ఉపసర్గము, మదిన్ = దేవతల మనస్సున, పెట్టి = పెట్టినదై, దివిజులప్రీతి నుడిగించెను.

భా. కానమిని, ఇసీ = నిందావాక్యము, తా - దేవరామ = తాను దేవతాస్త్రీ, లాస్యాది = నృత్తగీతవాద్యములయొక్క, తత్త్వ = సిద్ధాంత జ్ఞానముయొక్క, విశ్రుతిన్ = ప్రసిద్ధిచేత, అసయై = ఆసపుట్టియనుట, వచ్చి నేయని, కన్నవారు = చూచినవారు, నవ్వసిగ్గులేక యేమని, జనస్థానంబుచేరి, సభకుఁ బోయి, తత్సంశ్రయ = ఆసభయాశ్రయముగాఁగల జనులయొక్క, ఖర = క్రూరములైన, దూషణాదులచేత, నా, దుర్లలితములు = చెడ్డవలపులు, దీపింప, ఆత్మవార్త = ఆత్మభరణమును, జరిపెదను, జాతివికృతి చేష్టలు = అప్సరోజాతికిఁ దగనిచేష్టలు, దివిజులప్రీతి నుడిగించెను, అనుచింతన్ = అనెడి విచారమును, మదినిబెట్టి నివాసమున కరిగెనని ముందరిపద్యమునఁ గ్రియ.

క. అనివార్యముఖరవాహిని
దనవార్తపురఃప్రయాణతన్ వెడలఁగ రా
మనివాసమున కరిగె మ
న్యనిరూఢతఁ గదలి యుద్ధ్రతోత్సాహగతిన్. 79

రా. అనివార్యము = అణఁపరానిది, ఖరవాహిని = ఖరునిసేన, "వాహినీపృతనాచమూః" అని అ. తనవార్త=తా వచ్చెడువార్త, పురఃప్రయాణతన్

వెడలఁగన్ = ముందుగానె వినఁబడఁగా, మన్యు = రోషముయొక్క, నిరూఢ శక్ = పూర్తిచేత, 'మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి' అని అ. యుత్ = యుద్ధమందు, 'సమిత్యాజిసమిద్యుధః" మని అ. ధకారాంతము, ధృతమైనయుత్సాహగమనముచేత రామునివాసమునకు నరిగెను.

భా. అనివార్య = వారింపశక్యముకానిదై, ముఖర = మ్రోసిపాఱునట్లుగా, వాహిని=ప్రవహించుచున్న, ఎంతగుప్తముచేసినను వినఁబడునదియనుట, తనవార్త, మన్యు=శోకముయొక్క, ఉద్ధృత=పెకలింపఁబడిన, రామ=ఊర్వశి, కడమసులభము.

సీ. అది యంతయును విని యప్పుడు వేఱొకచంద
మైచింత నున్నయత్యాత్మ ఖేద
జనకుననుంగుపట్టిని దగఁ బిల్చి నీ
యీశాపవాదంబు నేనెఱుఁగుదు
మదిచింత వలదు నీకిది యనిష్టసమాగ
మము గాదు నాదగుమాటఁ జేసి
ఘనమోదమున నుండు మనుచు జిష్ణుఁడు సుమి
త్రానందనుండు దేర్చెఁ బూనియంత
ఆ. సారతరబలారి శాసనోద్దీప్తసం
రంభవిభవుఁ డగుచు రామవిభుఁడు
భుజవశీకృతాజివిజయుండు వేల్పుల
జయజయస్వనాతిశయము నిగుడ. 80

రా. అత్యాత్మఖేదన్ = చాలవిచారముగల, జనకుననుంగుపట్టిన్ = సీతను, లక్ష్మణుఁడనెడుమాట, నీ=నీయొక్క, ఈశ = రామునియొక్క, అపదానంబు = పౌరుషమును, "ఆపదానంకర్మవృత్త"మ్మని అ. అనిష్టముయొక్క, సమాగమము=రాక, కాదు, అనుచు, జిష్ణుఁడు=జయశీలుఁడు, సుమిత్రయొక్క

నందనుఁడు, తేర్చెన్ = తెలియఁజెప్పెను, అంత, సారతరబలముగల, అరి = శత్రువులయొక్క, శాసన = శిక్షయందు, ఆజివిజయముగలవాఁడు, రామవిభుఁడు = రఘునాథుఁడు, కడమ సరి.

భా. ఆత్యాత్మఖేదజనకున్ = ఆత్మఖేదమునుబుట్టించుచున్నవాని, అనుంగుపట్టిన్ = అర్జునుని, పిల్చి, ఇంద్రుఁడనెడుమాట, శా. శాపదానంబు=శాపమిచ్చుటను, ఇది = శాపము, అనిష్ట = ప్రియముగాని, సమా = సంవత్సరమందు, ఆగమము = రాకగలది, కాదు, ఉండుమనుచున్, సుమిత్రానందనుఁడు = సుమిత్రులకానందకారి, జిష్ణుఁడు = ఇంద్రుఁడు, తేర్చెన్ = ఊరడించెను, అంతట, సారతరమైన, బలారి = ఇంద్రునియొక్క, శాసనముచేత, రామవిభుఁడు = మంచికాంతిగలవాఁడు, రామునివంటి కాంతిగలవాఁడనియుఁ జెప్పవచ్చును, భుజవశీకృతమైన, ఆజి = యుద్ధముగలవాఁడు, విజయుండు, చెండుబెండాడెనని ముందరఁ గ్రియ.

తే. సర్వదివ్యాస్త్రదుర్వారసారయుతని
వాతకవచాదికక్షోర్జితాతులరణ
విహరణోత్సాహదైవతవిమతసేన
పైఁ నడరిచెండుబెండాడెఁ బ్రభుయుతముగ. 81

రా. సర్వదివ్యాస్త్రదుర్వారమైన, సార = బలముతోడ, "సారోబలే స్థిరాంశేచ" అని అ. యుతములైన, నివాత = గాలిదూఱని, "నిర్నిశ్చయనిషేధయోః" అని అ. కవచాదులచేతిరక్షచేత నూర్జితమైనయతులరణవిహరణోత్సాహముగల, దైవతవిమతసేనపైన్ = రాక్షససేనపై, అడరి = లంఘించి, ప్రభుయుతముగన్ = ఖరాదియుతముగా, చెండుబెండాడెను.

భా. సారయుతులైన, నివాతకవచాదిరాక్షసులచేత, అర్జిత = సంపాదింపఁబడిన, కడమ సులభము.

క. తమిఁ దద్ధ్వంసనిమిత్త
ప్రమదదశాస్యుఁ డగునాసురప్రభుకడ కేఁ
గి మనోమోదోచితసం
భ్రమతం బ్రణమిల్లె నతని పాదంబులకున్. 82

రా. తద్ధ్వంసనిమిత్తప్రమద = ఖరాదులవధకారణమైనస్త్రీ-శూర్పణఖ, దశాస్యుఁడగు=పదితలలుగల, ఆసురప్రభు = రాక్షసేంద్రుఁడైన రావణునియొక్క, మనస్సునందుఁగల, అమోద=దుఃఖమునకు, కడమ సులభము.

భా. తద్ధ్వంస=ఆరాక్షససంహారము, నిమిత్త=కారణముగాఁగల, ప్రమదశ=సంతోషావస్థగల, ఆస్య=ముఖము గలవాఁడగు, ఆ, సురప్రభు=ఇంద్రునియొక్క, కడకున్=వద్దికి, ఏఁగి, మనోమోదోచిత = మనస్సంతోషమునకుఁ దగిన, సంభ్రమతన్=సంభ్రమముగలవాఁడౌటచేత, ప్రణమిల్లెను.

ఆ. అతఁడు తన యవరజయాకర్ణనాసాస్ర
ములు నిజాక్షులవఘువిలసనమ్ము
గడు నిగుడ్చ నడిగి యడిగి తత్కథితస
భార్యరామవృత్తకార్యుఁ డగుచు. 83

రా. అతఁడు=రావణుఁడు, తన, అవరజ = చెల్లెలైన శూర్పణఖయొక్క, ఆకర్ణనాసాస్రములు= చెవుల ముక్కున నంతటనుండెడు నెత్తురులు, 'అస్రమస్రు శ్శోణితే" అని వి. నిజాక్షులన్ = తననేత్రములయందు, అఘవిలసనమ్ము=దుఃఖోద్రేకమును 'దుఃఖాంహోవ్యసనేష్వఘ'మ్మని అ. నిగుడ్చన్, అడిగియడిగి, తత్=ఆశూర్పణఖచేత, కథిత = తెలుపఁబడిన, సభార్య = సీతాసమేతుఁడైన, రామునియొక్క, వృత్త=అతీతమైన. కార్యముగలవాఁడగుచు, తదాశ్రమంబునకు వచ్చెనప్పుడని నాలుగుపద్యములతర్వాతఁ గ్రియ.

భా. అతఁడు, ఇంద్రుఁడు-తనయ=అర్జునునియొక్క, వర=శ్రేష్ఠమైన, జయముయొక్క, ఆకర్ణనా=వినుటచేత, సాస్రములు=ఆనందబాష్పములతో,

గూడిన, నిజాక్షులు, అనఘవిలసన్మ్ము, తత్కథిత = ఆయర్జునుని చేతఁ జెప్పఁ బడిన, సభార్య = సభయందలి పెద్దలకు, రామ=హృద్యమైన, వృత్త, కార్య= రక్షోయుద్ధము గలవాఁడౌచును, ఒసఁగెనని ముందరఁ గ్రియ.

క. తనకారుణ్యము మిక్కిలిఁ
గనుదామరగమిఁ దలిర్పఁగాఁ గ్రక్కున లే
చి నిజాసనార్ధభాగం
బునఁ దనయున్నతగభీరమూర్తినునుచుచున్. 84

రా. తనకు, ఆరుణ్యము=రక్తిమ, కనుదామరగమియందుఁ దలిర్పఁగా - కోపమునఁ గండ్లెఱ్ఱచేసికొని యనుట, ఆసనార్ధభాగంబునన్ = పీఠార్ధమందు, తనయొక్కయున్నతమునైన, మూర్తిన్ = శరీరమును, ఉనుచుచును, అప్పుడే యుద్ధయాత్రకులేవ నుద్యోగించి యనుట.

భా. తన, కారుణ్యము = దయ, నతగభీరమూర్తిన్ = వినయావనత మైన గంభీరమూర్తిగలవాని, తనయున్ = అర్జునుని, కడమ సులభము.

తే. దివ్యకోటీరమాహారతీవ్రశక్తి
యుద్ధసహునకు నాకీశుఁడొసఁగె నీన
రుండు మద్బంధువై రమారూఢి నిర్వ
హించె నెఱవేరెఁ జెప్పెడిదేమి యనుచు. 85

రా. రావణుఁడనుకొనుమాట, దివ్యకోటి=దేవతాకోటియొక్క, రమా= సంపదను, హార=హారించెడి, తీవ్రశక్తిన్=అధికశౌర్యమును,యుద్ధసహునకున్= యుద్ధక్షముఁడైన, నాకున్ = తనకు, ఈశుఁడు = ఈశ్వరుఁడు, ఒసఁగెను, ఈనరుండు = రాముఁడు, మద్బంధువైరము = నాజ్ఞాతులతోడి ద్వేషమును, నిర్వహించెను, మనుష్యుఁడు రాక్షసద్వేషము చేసికొనెనుగదా చెప్పెడిదేమి యనుచు.

భా. దివ్యమైన, కోటీరము = కిరీటమును, ఆ - హారతీవ్రశక్తియుద్ధ సహాయనరుక్ = ఆహారునియొక్క తీవ్రశక్తిగలయుద్ధము నోర్చినవానికి నర్జునునికి, నాకీశుఁడు = దేవేంద్రుఁడు, ఒసఁగెను, ఈనరుండు, మత్ = నాకు, బంధువై = ఆప్తుఁడై, రమారూఢి నిర్వహించెను = తనయైశ్వర్యమును నిలిపెను, అనుచుఁ గోటీర మొసఁగుననిక్రిందటి కన్వయము.

సీ. అప్పుడు దనమదియందుఁ దద్విజయవా
ర్తాశ్రవణంబుచే నశ్రమోత్థ
మగుమన్యుకలనని లాత్మజయమలస
ద్రూపప్రవృత్తిమాధుర్య మడఁపఁ
ద్వరితభవ్యస్వాంతవర్తనోచితతీర్థ
యాత్రసల్పితపోమహత్త్వసాధు
సహచరీకృతసింహశరభశార్దూలకు
మారీచరాక్షసుమత్తతరుణ

తే. హారిణమై రామపర్ణశాలాంచితవన
భూములబెడంగుదృక్పర్వముగ మెలఁగుచుఁ
బ్రబలుమార్తాండసంతతిప్రభువు మోస
పుచ్చుటకు నంచితామోద మచ్చుపడఁగ. 86

రా. అప్పుడు, తత్ = ఆ రామునియొక్క, విజయవార్తయొక్క శ్రవణంబుచేక్ = వినుటవల్ల, మన్యుకలనక్ = కోపమహిమను, ఇలాత్మజ = సీతయొక్క, తెనుగుషష్ఠి. అమల=నిర్మలమైన, సద్రూప, ప్రవృత్తి = వార్తయొక్క, మాధుర్యము, అడఁపక్=అణచఁగా, అప్పుడు పుట్టినకోపమును సీత సౌందర్యమును విని యణఁచెననుట, త్వరిత = శీఘ్రముగా, భవ్య = కాఁగల, స్వ=తనయొక్క, అంతవర్తనా=నాశవర్తనకు, ఉచిత = తగిన, తీర్థ=రేవైన - ద్వారమైన దనుట, యాత్ర = ప్రయాణమును, చల్పి, తపోమహత్త్వముచేత

సాధువైనవాని, సహచరీకృతములైన సింహశరభశార్దూలములు గలవాని, స్వార్థకప్రత్యయము. మారీచరాక్షసుఁ = మారీచుఁడనురాక్షసుని, మత్తతరుణహరిణమై = హరిణరూపముచేత, రామునియొక్క పర్ణశాలాంచితవనభూములందు మెలంగుచున్న, ప్రబలుఁ = బలవంతుఁడైనవాని, మారీచునికి విశేషణము. మార్తాండ సంతతిప్రభువుఁ = సూర్యవంశపురాజైనరాముని, మోసపుచ్చుటకు, అంచి = అంపి, తాఁ = తాను.

భా. అప్పుడు = అర్జునుఁ డింద్రునియొద్ద నుండెడుసమయమందు, తద్విజయవార్తా = ఆయర్జునుని వృత్తాంతముయొక్క, అశ్రవణంబుచేఁ = వినకుండుటచేత, అశ్రమ = తగ్గుపడక, ఉత్థమగు = పుట్టిన, మన్యుకలఁ = శోకాతిశయమును, "మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి" అని అ. "కళాశిల్పే గౌరవేచ" అని పి. అనిలాత్మజ = భీమునియొక్కయు, యమ = నకులసహదేవులయొక్కయు, లసత్ = ఒప్పుచున్న, రూప = సౌందర్యముయొక్కయు, ప్రవృత్తి = నడకలయొక్కయు, మాధుర్యము = మనోహరత్వము, అడఁపఁ, అర్జునవియోగదుఃఖమును భీమాదిసందర్శనమున నణఁపగాననుట, త్వరిత = తీవ్రపడుచున్న, భవ్య = శుభమైన, స్వాంతవర్తన = మనోవ్యాపారమునకు, ఉచిత = తగిన, తీర్థయాత్రసల్పి, తపోమహత్త్వముచేత, సాధు = లెస్సగానట్టుగా, సహచరీకృత = సహాయముగాఁ జేయఁబడిన, సింహశరభశార్దూలములయొక్క, కుమారీ = పెంటిపిల్లలయందు, చరాక్ష = తగులుచున్న కన్నులుగల - సాదరముగాఁ జూచునని యనుట. "సక్థ్యక్ష్ణోః స్వాంగాత్ షచ్" అనెడుసూత్రమున బహువ్రీహియందు టకారాంతము. సుమత్త = లెస్సగా మదించిన, తరుణహరిణమై = లేఁడిపిల్లలు గలదై, ఫలితార్థము తపోమాహాత్మ్యముచేత జాతివైరము విడిచి కూడియున్న సింహాదుల పెంటిపిల్లలమీద లేఁడిపిల్లలెక్కు ననుట, ఒప్పునట్టి, పర్ణశాలలయొక్క సమీపమైన వనభూములయొక్క, బెడంగు = ఒప్పిదము. దృక్పర్వము గఁ = నేత్రపర్వమౌచునుండఁగా, మెసఁగుచుఁ = చరించుచును, ప్రబలెడి

మార్తాండసంతతిప్రభువుకా=ధర్మజుని, ప్రభుశబ్దము పుత్త్రవాచకము, మోస పుచ్చుటకు సంచితామోద మచ్చుపడఁగన్, జటుఁడువచ్చె నని ముందరిపద్యమున కన్వయము.

క. ఘనదర్పోన్మూలితబహు
మునిజటుఁ డనుపరమకలుషమూర్తి యసురకాం
తినికేతనమై యతిభా
వనియతిఁ బ్రకటించునట్టి వర్ణ్యాకృతితోన్. 87

రా. ఘనదర్ప = అధికమైనతృష్ణచేత, ఉన్మూలిత = పెకలించిపాఱ వేయఁబడిన, బహుమునిజటుఁడు = అనేకమునులయొక్క జడలుగలవాఁడు, అనుపరమ=అణఁగుటలేని, కలుష = పాపముగల, మూర్తి=శరీరముగలవాఁడు, అసుర = రాక్షసుఁడు, కాంతికిన్, నికేతనమైన=నివాస మయి, యతిభావనియతిన్ = సన్న్యాసిత్వనియమమును, ప్రకటించునట్టి, వర్ణ్య = వర్ణింపఁదగిన, ఆకృతితో.

భా. ఘనదర్పముచేత, ఉన్మూలిత = చెఱుపఁబడిన, బహుమునులుగల వాఁడు, జటుఁ డను=జటాసురుఁ డనెడి, పరమకలుషమూర్తి = పాపాత్ముఁడు, వర్ణి = బ్రహ్మచారియొక్క, ఆకృతితో వచ్చెనని మూఁదరిక్రియ.

వ. తదాశ్రమంబునకు వచ్చె నప్పుడు. 88

క. కుతుకంబున మహితనయా
పతితదనుజవంచనప్రపంచనమృగధీ
చతురిమము లేకతానా
శ్రితబుద్ధిం జూచి యుల్లసిల్లెడుమదితోన్. 89

రా. మహితనయా = సీతయొక్క, పతి = ప్రియుఁడైన రామునియొక్కయుఁ, తదనుజ = ఆయనతమ్ముఁడైన లక్ష్మణునియొక్కయుఁ, వంచన =

మోసపుచ్చుటను, ప్రపంచన = ప్రకటింపుచున్న, "పచవిస్తారే" అను ధాతువునఁ గర్తరి లుడంతము. మృగ=మృగరూపమైన మారీచునియొక్క, ధీచతురిమములను, ఏకతానాశ్రితబుద్ధిన్ = ఏకాగ్రచిత్తమౌనట్టుగా నాశ్రయింపఁబడినబుద్ధిచేత, చూచి, "ఏకతానోనన్యవృత్తిః" అని అ. సావధానుఁడై చూచి యనుట, క్షితిజను జేరనని ముందరి కన్వయము.

భా. మహిత=శ్రేష్ఠమైన, నయ = ధర్మమార్గముచేత, అపతిత=అగతుఁడైన, దనుజ=జటాసురునియొక్క, వంచనప్రపంచన = కపటప్రతిపాదకముయొక్క, మృగ= తెలియుటయందుగల, 'మృగఅన్వేషణే' అను ధాతువుమీఁద, అచ్ప్రత్యయాంతము. ధీ = బుద్ధియొక్క, చతురిమము = సామర్థ్యము, లేక, జటాసురుఁడు బ్రహ్మచారియై రాఁగా రాక్షసుఁ డని తెలియ కనుట, తాను, ఆశ్రితబుద్ధిన్ = ఆప్తుఁ డనెడు బుద్ధిచేత, చూచి, క్షితిజనపతి చేర ననుకూలించె నని ముందరిపద్యమునఁ గర్తయుఁ గ్రియయుఁ.

క. క్షితిజనపతి సన్నిధియం
దతనిమహితవృత్తిఁ జేర ననుకూలించెన్
మతియుతి విశ్వాససమ
న్వితగ దృఢత రాఘువసతి నిశిచరుఁ డంతన్. ౯౦

రా. క్షితిజన్ = సీతను, అపతిసన్నిధియందున్ =పతిసన్నిధిలేనియెడ, అతనిమ = తపుత్వములేని, హితవృత్తిన్ = మంచివాఁడుంబలెననుట, చేరన్ = దగ్గఱకిరాఁగా, రాఘువసతి=సీత, మతి = బుద్ధి, యతివిశ్వాస = సన్న్యాసియనెడు విశ్వాసముతోడ, సమన్వితగతిన్ =కూడిన దోచు నుండఁగా, దృఢతన్ = ధైర్యముచేత-వెఱపులేకయనుట, అనుకూలించెనని క్రిందటి కన్వయము. ఉపచరించెననుట, నిశిచరుఁడు = రావణుఁడు, అంతట, హరించె నని ముందరి పద్యమున కన్వయము.

భా. క్షితిజనపతి = ధర్మరాజు, సన్నిధియందు, అశనిన్ = జటాసురుని, చేరను, అనుకూలించెన్ = సమ్మతించెను, మఱి, అతివిశ్వాససమన్వితగతిన్ = అధికవిశ్వాస యుక్తము గాఁగా, అనుకూలించెనని యన్వయము, అంత, దృఢతర = ఘనమైన, అఘ = పాపములకు, వసతియైనవాఁడు, నిశిచరుఁడు = జటాసురుఁడు.

న, ధ, శ, స, ఝ, ఘ, - . 12

తరళ. గుణవిదూరత సంధిలన్ శ్రుతి ఘోరనిష్ఠురదుష్టభా
షణము లాడుచుఁ దద్వసత్యుటజంబుఁ జొచ్చి స్వరూపభీ
షణతనాయమనంచనున్నతశౌర్యవిశ్రుతితో సగ
ర్హ్వణతఁ బట్టి హరించెఁ దత్ప్రియదాపహారము మున్నుగాన్.

రా. ఆయమన్ = సీతను, అందున్ = ఆపర్ణశాలయందు, అనున్నత = నీచమైన, శౌర్యప్రసిద్ధితోడ, తత్ప్రమద = సీతాసంతోషముయొక్క, అపహారము మున్నుగా హరించెను, దిగులుపడఁ జేసి హరించె ననుట, కడమ సరి.

భా. గుణవిదూరతసంధిలన్ = భీముని యొక్క దూరముపోవుట కలుగఁగా, భీముఁడు దగ్గఱ లేకుండఁగా ననుట; "గుణః ప్రధానేశబ్దాదౌ మౌర్వ్యాం సూదేవృకోదరే" అని వి. తత్ = ఆధర్మజునికి, వసతి = నివాసమైన, ఉటజంబున్ = పర్ణశాలను, "సంస్త్యాయముటజాధామ" అని అ. చొచ్చి, స్వరూప = తనరాక్షసరూపముచేతనైన, భీషణతన్ = భయంకరత్వముచేత, నత = అణఁగిన, శౌర్యముయొక్క, విశ్రుతితోన్ = ఖ్యాతితో - వంచనతోడ ననుట, సగర్హ్వణన్ = నిందతోఁగూడినవాఁడై యనుట. ఆయమనందనున్ = ధర్మజుని, తత్ప్రమదా = ఆ ద్రౌపదియొక్క, అపహారము మున్నుగా హరించెను, ధర్మరాజును ద్రౌపదీసహితముగాఁ బట్టుకపోయె ననుట.

క. నానాప్రకారదీనవ
చోనిచయము నడపుధర్మసూతిని సతి న

ద్దానవవరుఁ డట్లు నిజ
స్థానమునకుఁ గొనుచు గగనసరణిం జనఁగన్. 92

రా. ధర్మసూతిన్ = ధర్మమునకుఁ గారణమైనదాని, సతిన్ = సీతను.

భా. ధర్మసూతిని, సతిన్ = ద్రౌపదిని, కడమ సులభము.

వ. అది యంతయు విని క్రోధోద్దీపితుం డగుచు నడ్డంబు పఱ తెంచి. 93

రెంటికి సరి.

చ. తిరుగుము పోకుపోకు మని తిట్టుచు వాని నెదిర్చి విక్రమో
ద్ధురుఁ డగుచున్ మహాబలసుతుండపతత్రపదోర్జితప్రహా
రరభసభీషణం బగుదురం బొనరించె జటాయు వంత నా
నిరుపమబాహుసాహసవిని గ్రనిచేత నడంగె నెంతయున్. 94

రా వానిన్ = రావణుని, ఎదిర్చి, మహాబల = అధికబలముగల, సు = లెస్సైన, తుండ = ముఖముయొక్కయు, "వక్త్రాస్యేవదనంతుండ" మని అ. పతత్ర = ఱెక్కలయొక్కయు, "గరుత్పక్షచ్ఛదాఃపత్రం పతత్రంచ తనూరుహా" మ్మని అ. పద = పాదములయొక్కయు, ఊర్జిత = దృఢములైన, ప్రహారములయొక్క, దురంబును జటాయు వొనరించెను, అంత, అడంగెన్ = రావణునిచేత నొచ్చెను.

భా. వానిన్ = అజటాసురుని, మహాబల = వాయువుయొక్క సుతుండు = భీముఁడు, అపతత్ = జాఱనట్టి, త్రప = లజ్జగల-శౌర్యముగల యనుట, దోః=బాహువులచేత, "భుజబాహూ ప్రవేష్టోదోః" అని అ. జిత = అభ్యస్తములైన, ప్రహార = గ్రుద్దులయొక్క, రభస = వేగముచేత, భీషణం బగు, దురంబు = యుద్ధమును, ఒనరించెను, అంతన్, ఆనిరుపమబాహుసాహస

వినిద్రునిచేత, జటాయువు = జటునియొక్క యాయువు, అడంగెను, జటాయు రుఁడు చచ్చె ననుట.

వ. అక్కాలంబునందు. 95

సీ. తన ప్రియమును వేడ్క పెనుపు శోభిలఁ గృష్ణ
సారంబు సౌవర్ణ సారసమధి
కశ్రీలఁ గ్రాల నొక్కటి దైవగతిఁ జూచి
తాదృగబ్జముల కుత్కంఠ వెంచి
నలిఁ దదానయనంబునకుఁ బంప దానిజే
యంగ నబ్బకదానవాంతకుండు
రామభద్రుండు గరంబు దూరంబుగా
నరిగి యంతటను దామరలు దృష్టి
తే. కొనరు గైకొని పౌలస్త్య ఘననియుక్త
తచ్ఛమూరుదర్పమడంచి త్రాసచకిత
దారవచనాగతభ్రాతృదర్శనమున
మానసములోన మోదంబు పూనె నంత. 96

రా. తనప్రియ=సీత, మురు=మురుపు, కృష్ణసారంబు=లేఁడి, సౌవర్ణ=సువర్ణవికారభంగిని, సార=శ్రేష్ఠములైన, సమధికములైన, శ్రీలన్=కాంతుల చేత, క్రాలన్ = ఒప్పఁగా, చూచి, తాన్ = తాను, దృగబ్జములకున్ = నేత్రపద్మములకు, ఉత్కంఠ వెంచి = అపేక్షించి యనుట, తత్ = ఆమృగముయొక్క, ఆనయనంబునకున్ = తెచ్చుటకు, పంపఁగా, అబ్బక = కూడక, దానవాంతకుండు = రామభద్రుండు, తాన్ = తాను, మరలు దృష్టికిన్ = తిరిగివచ్చెదుయత్నమునకు, ఒనరు గైకొని = ఇంపుఁబూని, పౌలస్త్య=రావణునిచేత, ఘనమానట్టుగా - నిర్బంధించి యనుట. నియుక్త

వినియోగింపఁబడిన, తచ్చమూరు=ఆమాయామృగముయొక్క, "చమూరుశ్చ హరిణః" అని అ. దర్ప మడంచి = సంహరించి, త్రాస = భయముచేత, "మణిదోషభయేత్రాసః" అని అ. చకిత = భయపడిన, దార = సీతయొక్క, వచనములవలన నాగతుఁడైన, భ్రాతృ = లక్ష్మణునియొక్క, దర్శనమున, మానసములో, అమోదంబు=ఖేదమును, పూనెను.

భా. తనప్రియమును వేడ్క పెంపును శోభిలఁగా, కృష్ణ = ద్రౌపది, సారంబు=శ్రేష్ఠమైన, సౌవర్ణసారసము = బంగారుతామర, అధికశ్రీలచేతన్, తాదృక్ = అట్టి, అబ్జములకున్ = పద్మములకు, అబ్బకదానవాంతకుండు = బకాసురశత్రుఁడైన భీముఁడు, రామభద్రుండు = ఒప్పెడి భద్రము గలవాఁడు, తామరలు = పద్మములను, దృష్టికొనరు = కంటికి కింపైనవాని, తామరలకు విశేషణము, కైకొని, పౌలస్త్య=కుబేరునిచేత, ఘనమానట్టుగాన్, నియుక్త= అంపఁబడిన, తత్ = అలాగున సన్నద్ధమై వచ్చిన, చమూ = సేనయొక్క, "ధ్వజినీసేనాపృతనానీకినీచమూః" అని అ. ఉరు=అధికమైన, దర్పము నడంచి, త్రాసచకితులునై, దారవచన = ద్రౌపదివాక్యమువల్ల, అగత = వచ్చిన, భ్రాతృ = అన్నదమ్ములయొక్క, దర్శనమున, మోదంబు = హర్షమును, పూనెను, అంతన్ = అతర్వాత.

క. ముగుద యెఱుంగక పంచినఁ
దగునే యిట్లేగుదేరఁ దమ్ముఁడ యాద్ధ
త్యగరిష్ఠయత్నరక్షో
విగాఢ మీయడవి యిది వివేకము తెలఁగే. 97

రా. భా. రెంటికిసమము-సులభము.

వ. అని యతనిం బలుకుచు. 98

ఆ. అంత నిజమహాశుగాధిక్యసంప్రాప్తి
శంసిసవ్యసాచిస్వముపగమువి

యోజితవ్యథత్వ మొదవ వైవస్వత
సంతతిన్నృపలోక సత్తముండు. 99

రా. అంతటన్, నిజ = స్వకీయమైన, మహాశుక్ = అధికశోకము యొక్క, "మన్యుశోకౌతుశుక్స్త్రియా" మ్మని అ. ఆధిక్య = అతిశయము యొక్క, సంప్రాప్తిని, శంసి=చెప్పుచున్నవై, సవ్య=ఎడమదిక్కునకు, సాచి = అడ్డముగా, సముపగమ = రాకగల, వి = పక్షులచేత, అవశకునములచేత ననుట, యోజిత = కూర్పఁబడిన, వ్యథత్వము = వ్యథగలవాఁడౌట, ఒదవఁగా, వైవస్వతసంతతి = సూర్యవంశమందుఁగల, నృపలోకసత్తముండు=రాజేంద్రుఁడైన రాముఁడు, తిరిగివచ్చి యని ముందరిపద్యమున కన్వయము.

భా. అంతక్ = అటుతర్వాత, మహాశుగ = పాశుపతాద్యస్త్రముల చేత నగు, అధికసంప్రాప్తి = మహత్త్వసిద్ధిని, శంసి=చెప్పుచున్న, సవ్యసాచి = అర్జునునియొక్క, సముపగమ = రాకచేత, వియోజిత = పోఁగొట్టఁబడిన, వ్యథత్వము=వ్యథగలవాఁడౌట, వైవస్వతసంతతి=ధర్మజుఁడు.

సీ. తిరిగి వచ్చి యొకప్డు దీర్ఘకాలాదర్శ
నావస్థఁ జెందనియతివశకలి
తార్తిఁ బావనిఁ గాన కడవులవెదకుచు
నంతఁ గానంబడి యాత్మహితత
నెరపుజటాయుర్వినేతపదంబుల
జాడను జనిచని సకలకాన
నోగ్రజంతుత్రాసయోజనాయతదోః ప్ర
భావభీమాంగకబంధమర్ద
తే. నాతిదీప్తబలాధిక్యుఁ డగుచు నున్న
దారుణాహితాద్భుతదేహుఁ దత్ప్రదుష్ట

రూపభరణనిమిత్తర్షిశాపశంసిఁ
త్రిదశపదవాసిఁ జూచి పార్థివవరుండు. 100

రా. తిరిగివచ్చి యొకనాఁడు, దీర్ఘకాలాదర్శనావస్థఁ జెందని = తడవుచూడకుంటలేని, అతివఁ = సీతను, శకలిత = ఖండింపఁబడిన, ఆర్తిగలదానిఁ = సకలమైనయూపదలను మరలించుదాని ననుట, పావనిఁ = పవిత్రమైనదాని, కానక, అంతఁ, కానఁ = అడవిలో, పడి, జటాయుర్వినేత = జటాయువనెడి పక్షిరాజుయొక్క, పదంబులజాడఁ = వాక్యసరణిని, సకలకానన = సమస్తాటవులయందున్న, ఉగ్రజంతు = సింహాదిమృగములను, త్రాస = వెఱపించెడి, యోజనాయతదోః = దీర్ఘబాహులయొక్క ప్రభావముచేత భీమాంగుఁడైన కబంధునియొక్క మర్దనచేత నతిదీప్తమైన బలాధిక్యము గలవాఁడగుచు, ఉన్న=పోమొత్తఁబడిన, దారుణమైన యహితమైన యద్భుతదేహముగలవానిఁ = రాక్షసదేహము గలవాని ననుట, తత్ప్రిమష్ట=ఆలాగు మిక్కిలిఁ గష్టమైన, రూపభరణమునకు నిమిత్తమైన ఋషిశాపమును, శంసిఁ = చెప్పెడువాని, త్రిదశపదవాసిఁ = ఆకాశమందు నిలిచినవాని - గంధర్వరూపమును బొందిన యాకబంధుని ననుట. చూచి, పార్థివవరుండు = రాముఁడు.

భా. తిరిగివచ్చి, ఒకప్డు = ఒకనాఁడు, దీర్ఘకాల = తడవుగా, అదర్శనావస్థఁ జెందఁ = కానకుండుటఁ బట్టి, నియతివశ = అదృష్టవశముచేత, కలిత = పొందఁబడిన, ఆర్తిఁ = పీడగలవాని, జటాయుః = జటునియొక్క యాయువును, వినేత = పోమొత్తిన భీమునియొక్క, పదంబుల = అడుగులయొక్క, జాడను, జంతువులకు, త్రాస=భయముయొక్క, యోజన=పుట్టించుటయందు, ఆయత = అధికమైన, దోః ప్రభావ = భుజశక్తిగల, భీమునియొక్క, అంగక = శరీరముయొక్క, బంధ = కట్టుటయందును, మర్దన=పీడించుటయందును, అతిదీప్తమైన బలాధిక్యము గలవాఁడై, ఉన్న = ఉండిన, దారుణ =

భయంకరమైన, అహితా = సర్వత్వముచేత, అద్భుతదేహుని, తత్ = ఆ, ప్రదుష్టమైన రూపభరణమునకు నిమిత్తమైన, ఋషిశాప = సప్తర్షి శాపమును, శంసిక్ = చెప్పుచున్నవాని = నహుషుని నసుట, పార్థివవరుండు=ధర్మరాజు, జరిపెనని ముందరికన్వయము.

(తే) అతనిఁ బూర్వనామాదిక మడిగి వినుచు
సరవితోడఁ దచ్ఛాపమోచననిమిత్త
ము లగుప్రశ్నోత్తరములు వొల్పలరఁ బ్రీతి
జరిపెఁ గృతకృత్యత నతండు సనియె దివికి. 101

రా. అతనిక్ = కబంధుని, ప్రశ్నోత్తరములు = రాముఁడడుగఁగాఁ గబంధుఁడు వినుపింపఁగా, అతఁడు=కబంధుఁడు, చనియెను.

భా. అతనిక్ = ఆనహుషుని, తత్ = ఆనహుషునియొక్క, శాప మోచననిమిత్తములు = శాపపరిహారహేతువులు, అయిన ప్రశ్నోత్తరములు-నహుషుఁ డడుగఁగా ధర్మరాజు చెప్పఁగా, అతండు = నహుషుఁడు.

క. వనదేవత లర్చించిరి
పనుపడఁ దచ్ఛాపమోక్షపరిమోచితభీ
మునిజననుతు నానృపనం
దనునిశుభానిలతఁ జలలతాకుసుమములన్. 102

రా. తత్ = ఆకబంధునియొక్క, శాపమోక్షముచేత, పరిమోచితభీ= విడిపింపఁబడిన భయముగల, మునిజనులచే నుతుఁడైన, ఆనృపనందనునిక్ = రాముని, అర్చించిరి.

భా. తత్ = ఆనహుషునియొక్క, శాపమోక్షముచేత, పరిమోచిత = విడిపింపఁబడిన, భీముఁడుగలవాని, ఆనృపనందనునిక్=ధర్మరాజును, అర్చించిరి.

వ. ఇవ్విధంబున. 103

తే. అడవులఁ జరించునాథవ్య నరయ వచ్చె
నంతటను శివతేజోమయస్వరూపుఁ
డై వెలయుహరి యాత్మేశుఁ డనుపమహిత
బుద్ధివర్తన మెంతయుఁ బొల్పుమీఱ. 104

రా. శివతేజోమయస్వరూపుఁడై = రుద్రవీర్యజనితుఁడై, వెలయు, హరి = వానరుఁడు - హనుమంతుఁ డనుట. ఆత్మేశుఁడు = సుగ్రీవుఁడు, అనుపగా, అధవ్యక్ = రాముని, అరయక్ = తెలియ వచ్చెను.

భా. శివ = శుభమైన, "శ్వశ్శ్రేయసం శివంభద్ర" మని అ. తేజోమయ = జ్యోతిర్మయమైన, స్వరూపముగలవాఁడు, హరి = శ్రీకృష్ణుఁడు, ఆత్మ = జీవులకు, ఈశుఁడు = కర్త, అనుపమ = సరిలేని, కడమ సులభము.

క. వచ్చి తగురీతి దర్శన
మిచ్చి తదీయ మగువృత్త మెల్ల వినియెఁ దాఁ
జెచ్చెరఁ గుశలప్రశ్నస
ముచ్చారణపూర్వకముగ నుచితప్రౌఢిన్. 105

రా. తదీయ మగు = ఆరామునిసంబంధమైన, వృత్తమెల్లక్ = దశరథుఁ డంపినది మొదలుకొని రావణ కయినవృత్తాంతమంతయుం, తాను వినియెను, కుశలప్రశ్న = తీర్పుగా క్షేమవార్త నడుగుటయొక్క, సముచ్చారణవాక్య పురస్సరముగా.

భా. సులభము.

క. విని తనదువృత్త మంతయు
వినిపించి పరస్పరార్హవిధి నిష్టాలా

పనిరూఢి జరుగ నప్పుడా
తనిమది మాటబడిఁ దెలిసి తనమదిలోనన్. 106

రెంటికి సరి.

చ. అనిమిషరాట్తనూభవభుజాతిశయప్రతికారనిత్యచిం
తను రవినందనుం దనకు నచ్చినబంటుగ నేలి తత్ప్రియం
బనయము సల్పుచుం బ్రబలు నాత్మరిపుం దుదిఁ దా జయింపఁ
జాల ననుమతి న్భజించుట యలంఘ్యత నీతనియందుఁ దోఁ
చెడున్. 107

రా. హనుమంతుఁ డెంచినప్రకారము, అనిమిషరాట్తనూభవ = వాలి యొక్క, భుజాతిశయ=బాహుబలిమియొక్క, ప్రతికార=ప్రతిక్రియయందుఁ గల, నిత్యచింతనుక్ = నిత్యవిచారముగలవాని, రవినందనుక్ = సుగ్రీవుని, బంటుగనేలి, తత్ప్రియంబు = ఆసుగ్రీవునికిఁ బ్రియమును. సల్పుచుక్ = చేయుచు, ప్రబలుక్ = బలవంతుఁడైన, ఆత్మరిపుక్ = రావణుని, తుదిక్ = ఆతర్వాత, జయింపక్ = సంహరించుటకు, చాలక్ = మిక్కిలి, అనుమతిక్ = అనుసరించిన బుద్ధితోడ, భజియించుట దోఁచెడును.

భా. అనిమిషరాట్తనూభవ = అర్జునునియొక్క, భుజాతిశయ ప్రతికారముయొక్క, నిత్యచింతక్ = నిత్యవిచారముచేత, రవినందనుక్ = కర్ణుని నచ్చినబంటుగ నేలి=ఆత్మభృత్యునిఁగా నేలినవాఁడై, తత్ప్రియంబు=ఆకర్ణునికిఁ బ్రియమును, చల్పుచుక్, ప్రబలు=ప్రబలెడునట్టి, ఆత్మరిపుక్=దుర్యోధనుని, తుదిక్ = అజ్ఞాతవాసాంతమందును, జయింపఁ జాలను, అను = అనెడునట్టి, మతిని భజియించుట యీతనియందుఁ దోఁచెడును.

వ. అని యూహించి యతనితోడ. 108

రెంటికి సరి.

మ. నలు వొప్పన్పవమానసూతి యనియె న్నందన్మనస్థైర్యభం
గులు భావింపఁగ భూచరప్రవర మీకున్ మాకు వర్థిల్లుని
శ్చలసౌహార్దవిశేషవర్తన లిఁకం జర్చింపఁగా నెట్టిశ
త్రులనుం ద్రుంచుట యెంతకార్య మని చేతోవృత్తిఁ దర్కిం
చెదన్. 109

రా పవమానసూతి యనియెన్ = హనుమంతుఁడు పలికెను, నందత్ = సంతోషించుచున్న, మనః = మనస్సుయొక్క, స్థైర్యభంగులు భావింపఁగా, అర్థాంతరమునన్ = నన్నును, తగు = ఆ సుగ్రీవుని, కడమ సులభము.

భా. కృష్ణుఁ డనెడుమాట, పవమానసూతి = భీమునియొక్క, అని = యుద్ధమును, ఎన్నన్ = యోజించినంగాని, తత్ = ఆభీమునియొక్క, కడమ సులభము. అందఱము సుఖమున నుండెదము విచారపడకు మనుట.

మ. ఇటుము స్నుర్వఁ బఱ్వుచున్న విజయోదీర్ణప్రతాపాద్భుతో
త్కటవార్తల్ రిపుకోటికిం బిడుగులై గర్జిల్లెను న్నీకు నెం
తటివాఁడైన నెదిర్చి ప్రాణములతోఁ దాఁ గ్రమ్మఱన్ లేమి ప్ర
స్ఫుట మోభూపయరాతిచేష్టలు భవ ద్భ్రూభంగపర్యంత
ముల్. 110

రా. ఉర్వరన్ = భూమియందు, విజయ = విరోధాదిజయముగల దాటచేత, ఉదీర్ణ = ప్రకటములైన.

భా. విజయ = అర్జునునియొక్క, కడమ సరి, స్తుతి.

క. అని పలికి యంత రవినం
దనచింతాభారనిగసవనిమిత్తములై
తనరారెడువాక్యములా
యనవలనన్ వినుచు నలరె నజ్జనవిభుఁడున్. 111

రా. రవినందన = సుగ్రీవునియొక్క,

భా. రవినందన = కర్ణునివల్లనైన, కడమ సరి.

చ. మన ముల రారఁగాఁ దనరు మాధవుమైత్రికి యుక్తమైనప
ల్కెనయఁగఁ బల్కి వీడ్కొలిపి యీహనుమంతుఘనార్య
ధర్మవ,ర్తనభృశఖిన్ను నన్నుఁ గడు రంజిలఁ జేసె నితండు ని
వచ్చి యిట్లనుఁగుఁదనంబు సూపునె యటంచుఁ దడుత్సు
కతం బ్రవర్తిలెన్. 112

రా. తసయొక్క, రుమాధవు = సుగ్రీవునియొక్కయు, మైత్రికిన్,
ఈ హనుమంతునియొక్క, ఆర్య = శ్రేష్ఠమైన, తత్ = ఆహనుమంతునితోడి
బంధుత్వమందుఁగల.

భా. తనరు = ఒప్పెడి, మాధవు=కృష్ణునియొక్క, వీడ్కొలిపి, కృష్ణుని
నంపి, ఈహాన్ = కోరికచేత, ఇతండు, మంతు = అపరాధముచేత, ఘనమైన
అరి=శత్రువైన దుర్యోధనునియొక్క, ఆ ధర్మవర్తనచేత, భృశ=మిక్కిలిగాను,
ఖిన్నుఁడైనవాని, రంజిలఁజేసెన్, అనుఁగుఁదనంబు = బంధుత్వమును, అంచున్,
తత్ = ఆకృష్ణునియందుఁగల, ఉత్సుకతన్ = వేడుకచేత, ప్రవర్తిల్లెను.

తే. అంతటను భవ్యనవ్యసఖ్యప్రకటన
భృశసుఖితకర్ణశకునివాగ్వశగుఁ డగుచు
వాలితమ్ముఁడు నిజకార్యవర్తనలకుఁ
గడుఁ బ్రధానమంత్రస్థితి నడపుచుండ. 113

రా. అంతటన్, వాలితమ్ముఁడు, సుగ్రీవుఁడు, భవ్య = కాఁగల, నవ్య=
నూతనమైన, సఖ్య = రామసఖ్యముయొక్క, ప్రకటన=తెలుపుటచేత, భృశ=
మిక్కిలి, సుఖిత = సుఖింపఁజేయఁబడిన, కర్ణములుగల = వినవింపైన వనుట,
శకునివాక్ = పక్షివాక్కులయందు, వశగుఁడగుచున్ = ప్రసంగపరుఁడై,

ప్రధాన=ప్రధానులతోడనగు, మంత్రస్థితి=ఊహాపోహణలను, నడపుచుండఁగా, తెలిపెనని మీఁదటిపద్యమునఁ గ్రియ.

భా. అంతటఁగా, దుర్యోధనుండని మీఁదటిపద్యములోనున్నది కర్త, వాలి = మీఱి, తమ్ముఁడు, దుశ్శాసనుఁడు, సులభము.

సీ. ఎలమిఁ బొంగుచు మహా బలసంతతిసమగ్ర
సంభ్రమ మొప్పఁగఁ జని వినిశ్చ
లత రాఘవేశుఁ డుద్ధతహృదయారిదు
ర్యోధనుండు కళత్రయుతుఁడు నసుజ
యుతుఁడు నై నిజనితాంతోజ్జ్వలతేజోమ
హాస్ఫూర్తిభీమన రాదుల నుడి
కింపఁ దదాప్పదీకృతవనంబులఁ బ్రవ
ర్తిలుచుండ నతని దేవులఁ జెఱ యసు
తే. రాయణార్తి చెందుటయు నా ధర్మసూతి
తప్పిము క్త్రీకై తమ్ముల సవ్విధి నల
రించి యప్పుడు ఘనయశశ్శ్రీల నేల
వచ్చుటయు యుక్త మగుటయు వరుసఁ దెలిపె. 114

రా. మహాబలసంతతి = హనుమంతుఁడు, సుగ్రీవునితోనడుమాట, రాఘవేశుఁడు = రాముఁడు, ఉద్ధతహృదయులైన, అరి = శత్రువులచేత, దుర్యోధనుండు = యుద్ధముసేయ శక్యముగానివాఁడు, కళత్రయుతుఁడు, సీతాసమేతుఁడును, అనుజయుతుఁడు = లక్ష్మణసహితుఁడునై, నిజ = స్వకీయమైన, నితాంత=మిక్కిలి, ఉజ్జ్వలమైన, తేజః=ప్రకాశముయొక్క, మహాస్ఫూర్తి = స్ఫురణము, భీమ=భయంకరులైన, నరాదులఁగా = నరభోజులను, ఉడికింపఁగా = పీడించునట్లుగా, తత్ = ఆరాక్షసులచేత, ఆస్పదీకృతములైనవనంబులయందుఁ బ్రవర్తిలుచుండఁగా, అతనిదేవులఁగా=సీతను, చెఱయను = చెఱఁబెట్టుటయు నెడి,

ఆర్తి = పీడనుపొందుట, అధర్మసూతి = ధర్మమునకుఁ గారణమైన రాముఁడు, తత్ = ఆసీతయొక్క, విముక్తికై, తమ్మును, యశశ్శ్రీలతోడన్, ఏలవచ్చుట య్యున్ = రక్షింపవచ్చుటను, వరుసఁ దెలిపెను.

భా. బలసంతతి = చతురంగబలసమూహముయొక్క, వినిశ్చలతర = స్థిరతరములైన, అఘవేశుఁడు = పాపప్రవేశములుగలవాఁడు, ఉద్ధతములైన యంతశ్శత్రువులు గలవాఁడు, స్ఫూర్తిన్ = స్ఫురణచేత, భీమనరాదులన్ = భీమార్జునులు మొదలైనవారిని, ఉడికింపన్ = విచారము పెట్టునిమిత్తమై, ప్రవర్తిలుచుండఁగా, అతనిన్=దుర్యోధనుని, దేవులన్ = అతని స్త్రీలను, చెఱ యనునార్తి, చెందుటయున్ = పొందుటవల్ల, వారికిఁ జెఱరాఁగా ననుట. తమ్ములన్ = భీమాదులను, యశశ్శ్రీల నేలవచ్చుటయున్ = శత్రునికి నాపద నివర్తింపఁజేయుట కీర్తి యనియు, యుక్త మగుటయుఁ దెలిపెను. స్వకులాభిమానరక్షణము యుంక్తము గనుక.

వ. తెల్పి యిట్లనియె. 115

మ. మును తత్పార్థివుచేసినట్టిచరితంబుల్ రాక్షసౌద్ధత్యఖం
డనపాండిత్యధురంధరంబు లవి యెన్నం బెక్కు తాదృక్ప్రవ
ర్తనుకార్యంబున కిట్టివేళ మనకార్యప్రస్తుతత్వం బెల [మే.
ర్ప నొగిం గూడుకొనంగఁ గల్గుట మహాభాగ్యంబుగా కల్ప

రా. మును, తత్పార్థివు = రామునియొక్క, మనకార్యప్రస్తుతత్వంబు ప్రయోజనప్రసక్తి, అల్పమో.

భా. మును, తత్పార్థివుచేసినట్టి చరితంబుల్ = దుర్యోధనునియొక్క చేసిన కృత్యములు, రాక్షసౌద్ధత్యమును, ఖండన=అతిక్రమించిన, పాండిత్య = నేర్పుయొక్క, ధురంధరంబులు = బలిమిఁబొందినవి, రాక్షసకృత్యములకంటె మించినవి యనుట, తాదృక్ప్రవర్తను=అట్టినడవడిగల దుర్యోధనునియొక్క,

కార్యంబునకు, ఇట్టివేళన్ = ఈచెఱనున్నసమయమున, మనకు, అర్యప్రస్తుతత్వం బెలర్పన్ = ఘనులను ప్రసిద్ధిరాఁగా, అల్పమే.

తే. అని యనుపమానదోర్బల ఘనతఁజేసి
యొకడ యాచెఱ విడిపింప నోపు నమర
శూరుఁ డాదిత్యకులరాజసూనుఁ డేమి
చెప్ప సయిదోడు ప్రాపు సుస్థిరతఁ దనర. 117

రా. అనుపమాన = సరిలేని, దోర్బలఘనత చేత, అని = యుద్ధమును, చేసి. ఆదిత్య కులరాజసూనుఁడు = రాముఁడు, సయిదోడు = లక్ష్మణునియొక్క, కడమ సులభము.

భా. అని=ఇట్లని, అనుపన్ = అంపఁగా, మాన=ధైర్యముయొక్కయు, "మానశ్చిత్తసమున్నతిః" అని అ. దోర్బల = భుజములయొక్కయు, ఘనతఁ జేసి. విడిపింపనోపు=విడిపింపసమర్థుఁడైన, ఆదిత్యకులరాజసూనుఁడు=అర్జునుఁడు, సయిదోడు = భీమునియొక్క, ప్రాపు తనరఁగా, విడిపించెనని రెండర్థములకు మీఁదటిపద్యమునఁ గ్రియ.

శా. దుర్వారస్వచమూఘనధ్వజమరుద్ధూతాభ్రతిగ్మాంశుగం
ధర్వున్ దర్పితుఁ జిత్రసేను ఖరునిన్ దండించి విడ్పించె హృ
ద్గర్వాసాధుసుయోధను న్నిజభుజౌద్ధత్యప్రథల్ దిక్కులం
బర్వంగా సకళత్రసోదరపరిప్రాప్తవ్యథాసంగమున్. 118

రా. తిగ్మాంశుగంధర్వున్ = సూర్యునిగుఱ్ఱములవంటి గుఱ్ఱాలుగలవాని, చిత్రసేనున్ = చిత్రములైనసేనలుగలవాని, ఖరునిన్ = ఖరుఁడనురాక్షసుని, దండించి = సంహరించి, హృద్గర్వముచేత, అసాధు=ధూర్తులయిన, సుయోధ = సద్భటులను, నుత్ =విరియఁగొట్టెడి, "నుదరప్రేరణే" అనుధాతువునఁ గృదంతము నిజభుజౌద్ధత్యములయొక్క, ప్రథల్ = ప్రసిద్ధములు, పర్వంగా, సకళ =

సమస్తమైన, లకలకభేదము, త్రస = ప్రాణములయొక్క, "త్రసలింగం చరాచరే" అని అ. ఉదర = కడుపులయందున్న, వ్యథయొక్క సంగము విడ్పించె నని క్రిందటి కన్వయము. ఖరునిఁ జంపి చరించెడి జంతువుల కన్నిటికిని గడుపులోనివ్యథను మాన్పె ననుట, అర్థాంతరము. సకళత్రసోదర= కళత్రసోదరులయందు, పరిప్రాప్త = పొందిన, వ్యథయొక్క, అసంగమున్ = పొందమిని, విడిపించెను, ఖరునిఁజంపి వానిసోదరకళత్రాదుల సంతోషమును పోఁగొట్టెననుట, పూర్వపద్యములతోఁ గుళకము.

భా. దుర్వారమైన, స్వచమూ = తనసేనయందున్న, ఘనధ్వజముల యొక్క, మరుత్ = వాయువుచేత, ధూత = చలింపఁజేయఁబడిన, అభ్రమందున్న, తిగ్మాంశున్ = సూర్యుఁడుగలవాని, ఆయనసేనవల్ల సూర్యునికిని గగనమందు నిల్వరా దనుట, ఖరునిన్ = క్రూరుని, చిత్రసేనుఁడను గంధర్వుని, దండించి = శిక్షించి, హృదయమందలిగర్వముచేత, అసాధు = చెడ్డవాఁడైన, సుయోధనున్ = దుర్యోధనుని, సకళత్రసోదర = పెండ్లాముఁదమ్ములతోఁగూడ, పరిప్రాప్త = పొందఁబడిన, వ్యథాసంగమును, విడిపించెన్ = పోఁగొట్టెను

సీ. అతనిమహితబలోపగ్రత్వమున వాలి
 క్రొవ్విననతనయసంకోచిత మగు
మహిమఁ బేర్చినవాఁడుమసు జేశవరుఁ డూ
 ర్జితశాసనప్రౌఢిసింధురాజు
తద్భార్య నొకనాఁడు దళశాల నొంటిను
 న్నపుడు గోరికచేష్టనాక్రమించి
ఘనమనోవిభ్రాంతి గాక వయోరూప
 ధావణంబున మించు దానవుండు
తే. దావవానిమిషావార్యతన్మహాశు
గానలజ్వాల వెనుకొనఁగా నటవిని

వర్తనకు నొండుగతి లేక వందురుచును
గావున న్రామ నన్నేలు కరుణ ననుచు. 119

రా. అతని = రామునియొక్క, మహితబలోదగ్రత్వమున, వాలి క్రొవ్వు=వాలిగర్వము, ఇనతనయ-సుగ్రీవ-సంబుద్ధి, సంకోచితమగున్ = అడఁగు ననుట, మనుజేశవర్యుఁడు = రాముఁడు, శాసన = శిక్షావిధియొక్క, ప్రౌఢి యందు, సింధురాజు = వరుణునిఁ బోలినవాఁడు, ఆటు గనుక వాలి నణఁపఁ గలఁడనుట, తత్ = ఆరామునియొక్క, భార్యను, దళశాలన్ = పర్ణశాల యందు, గోరికుచేష్టన్ = నఖదుశ్చేష్టచేత, ఆక్రమించి = చీరి, ఘనమైన మనోవిభ్రాంతిగలవాఁడు, కాకవయోరూప = కాకియనెడు పక్షిరూపము యొక్క, "ఖగబాల్యాదినోర్వయః" అని అ. ధారణంబునమించుదానవుండు= కాకాసురుఁడనుట, దానవులకును, అనిమిష = దేవతలకును, అవార్యమైన, తత్ =ఆరామునియొక్క, మహాశుగానలజ్వాల = బాణాగ్నిజ్వాల, "ఆశుగౌ వాయువిశిఖౌ" అని అ. వెనుకొనఁగా, అట, వినివర్తనకున్ = ఆబాణాగ్నిని త్రిప్పుటకు, ఒండుగతిలేక, వందురుచును = విచారపడుచును, నన్ = నన్ను, కావు = రక్షింపుము, రామ-సంబుద్ధి. కరుణన్ = దయచేత, నన్నేలుమనుచు, శరణాగతుండయి యని ముందటిపద్యమున కన్వయము.

బా. అతనిమ = తనుత్వములేని, వాలి=మీఱి, క్రొవ్విన, తనయొక్క, అసంకోచితమగు = స్ఫుటమైన, ఊర్జితమైన, శాసనప్రౌఢిగలవాఁడు, సింధురాజు = సైంధవుఁడు, తత్ = ఆపాండవులయొక్క, భార్యన్ = ద్రౌపదిని, కోరి = కామించి, ద్రౌపదితో ననెడుమాట, ఘనమనోవిభ్రాంతిగాక, వయస్సుయొక్కయును, రూప = సౌందర్యముయొక్కయును, ధారణంబునమించుదానవు, ఉండుదానవా = ఉండఁగలవా, నిమిష = క్షణమేని, అవార్యతన్ = వారింపశక్యముగాని దాటచేత, మహాశుక్ = అధికశోకమనెడి, అనలసంబంధమైన జ్వాల వెనుకొనఁగా, అటువిని, వర్తనకున్ = జీవనమునకు, ఒండుగతి లేక

వంచురుచుచు, ఉండుదానవా యని క్రింపటికన్వయము, కావునన్ = అటు గనుక, రామ = ద్రౌపదికిఁ-నరబుద్ధి, కరుణను, ననుచు = అంకురింపఁ జేయుచూ, ముంపటిపద్యములోఁ గుళికము.

సీ. అసమాస్త్రశిఖినిదయావృష్టి నార్చి హృ
త్తాప మెల్లను దీఱఁ దన్ను మనుచు
నాథులు లేమి నెంతయుఁ బ్రేలుచును సాధ్వ
సమ్మతివిక్రుతోక్తిముమ్మరముగ
శరణాగతుం డయి సరగునఁ దద్రాము
ఘనఘృణార్ణవ మన మునుఁగఁబట్టి
కొనిపోయె నాత్మీయతనువును మగుడ నా
వింటిబల్మిఁ బరిభవించి త్రిప్పఁ
ఆ. గలఁడె భీముఁ డైనబలభేదిసుతుఁ డైన
నితరుఁ డైన వీరుఁ డెవ్వఁ డైన
నని కడంక నమ్మహాబలాన్వితుఁడు రా
జన్యవరుఁడు యాత్ర సలుపునపుడు. 120

రా. అసమాస్త్రశిఖన్ = అధికమైన బాణాగ్నిని, ఆర్చి, తన్ను, మనుచు నాథులు లేమిన్ = రక్షించెడివారు లేకుండుటచేత, సాధ్వసమ్ము = భయము, "భీతిర్భీస్సాధ్వసంభయ" మ్మని అ. అతివిక్రుతోక్తిన్ = అధికదైన్యవిక్రుతోక్తిచేత, ముమ్మరముగన్ = మించి కానరాఁగా ననుట, శరణాగతుండయి, తద్రామ = ఆ రామునియొక్క, ఘనమైన, ఘృణా = దయయనెడి, "ఘృణాజుగుప్సా కృపయోః" అని వి. అర్ణవమున, మునుఁగఁబట్టి = మునుఁగుటవలన, రాముఁడు దయదలఁపఁగా ననుట, ఆత్మీయతనువున్ = తనశరీరమును, మగుడఁగొని పోయెను. నాన్ = అనఁగా, వింటిచే, భీముఁడైన = భయంకరుఁడైన, బలభేది సుతుఁడైనన్ = వాలియైనఁగాని, రాజన్యవరుఁడు = రాముఁడు, యాత్ర = జయ

యాత్రను, చలుపునపుడు, అనికడంకన్ = యుద్ధసన్నాహమును, త్రిప్పఁగలఁడే యని యన్వయము.

భా. అసమాస్త్ర = మన్మథుఁ డనెడి, శిఖిన్ = అగ్నిని, దయావృష్టిచేత నార్చి తన్నుము, అనుచు, పాదప్రహారము శృంగారచేష్టయైనందుకు, "సాలక్తకేననవపల్లవకోమలేన పాదేననూపురవతా మణిశింజితేన, యస్తాడ్యతే దయితయా ప్రణయాపరాధాత్సోంగీకృతో భగవతా మకరధ్వజేన" అని యమరుకశ్లోకము. సాధు = సత్పురుషులకు, అసమ్మతి = సమ్మతిరహితమైన, శరణాగతుండయి = ఇల్లుచొచ్చినవాఁడై, 'శరణంగృహరక్షిత్రోః' అని అ. తద్రామన్ = ఆద్రౌపదిని, ఘృణార్ణవమునన్ = జుగుప్సా సముద్రమందు, మునుఁగన్ = మునుఁగుచుండఁగా, పట్టికొనిపోయెను, అప్పుడు సైంధవుఁ డనుకొనెడుమాట, నావింటిబల్మిని, పరిభవించి = అణఁచి, భీముఁడైనను, బలభేదిసుతుఁడైనన్ = అర్జునుఁడైనను, ఇతరుఁడైనవీరుఁ డెవ్వఁడైనన్ = ధర్మజనకులసహదేవులలో నెవ్వరైనఁగాని, ఆత్మీయతనువున్ = నిజస్త్రీని, త్రిప్పఁగలఁడె యని యాత్రసలుపునపుడు, ముందటిపద్యములతోఁ గుళకము. "బహ్వాదిభ్యశ్చ" అను సూత్రమున ఙీష్వికల్పము గనుకఁ దన్వియన్నట్లు తనుశబ్దమును స్త్రీవాచకముగా, బ్రయోగించినాఁడు. ఇందుకుఁ బ్రయోగము నలోదయమందు, "తనుచ్ఛటోత్తమాలయా తయాథవోత్తమాలయా, అహాని శీతమాలయా యనిలావధూతమాలయా" అనుశ్లోకమునందుఁ దనుచ్ఛటశబ్దము స్త్రీసమూహ మని వ్యాఖ్యానమందుఁ జెప్పఁబడినది.

క. అనివారితవ్యథాసం
జననం బగురామవార్త స్వజనముఁ జెప్పన్
విని సంభ్రమ మొదవఁగఁ జ
య్యననాసుగ్రీవకపిహితాధికచింతన్. 121

రా. అని=ఇట్లని, వారిత=వారింపఁబడిన, వ్యథా = విచారముయొక్క, సంజననంబు =పుట్టువుగల, రామవార్త = రఘుపతివృత్తాంతమును, స్వజనము = హనుమంతుఁడు, చెప్పఁగా విని, సుగ్రీవకపి, హితాధికచింతను, అరిగి యని ముందటికన్వయము.

భా. అనివారిత, రామవార్త=ద్రౌపదివృత్తాంతమును, అసుగ్రీవకున్ = మంచి కంఠముగలద్రౌపదికి, అపిహిత = ప్రకటమైన, అధికిన్ = మనోవ్యథ గలదానికి, "పుంస్యాధిర్మానసీవ్యథా" అని అ. అచింతన్ = సంతోషము చేత, ఎంచుచునని ముందటికన్వయము.

సీ. శుభమగుచంద మెంచుచు మంగళావహ
స్వనపత్త్రరథగతిసౌష్ఠవమునఁ
జిత్తంబు రంజిల్ల శీఘ్రయానంబున
నరిగి యానృపునిఁ బ్రహర్ష మొప్ప
గనియప్డు భీమవిక్రమశక్రసుతపర్వ
యమనవరణనిష్ఠసమధిక మగు
తద్బలవిభవంబు తాఁ జూడఁగా మించి
వర్తిల్ల మానవేశ్వరవరుండు
తే. ధర్మరాజితజయమహోత్సాహుఁ డగుచు
నుగ్రజవనైకబాణప్రయోగమహిమ
నచలసంఖ్యాతాలంబుల నధికసార
తరుల ధరఁ గూల్చెఁ జూపఱు వెఱఁగుపడఁగ. 122

రా. శుభ మగుచంద మెంచుచు మంగళావహము లయిన, స్వన = వాక్కులుగల, పత్త్రరథ = పక్షులయొక్క, "పతత్పత్త్రరథాండజాః" అని అ. గతిసౌష్ఠవమునన్ = మంచిగతులచేత, శకునములు లెస్సగా నౌచు నుండఁగా ననుట, ఆనృపునిన్ = రాముని, భీమవిక్రముఁడైన, శక్రసుత =

వాలియొక్క, దర్పమును, యమ=అణఁచెడి, నవ రణనిష్ఠచేత, తత్=ఆరాముని యొక్క, బలవిభవంబును, చూడన్=పరీక్షింప, కామించి = కోరి, వర్తిల్లఁగా, మానవేశ్వరవరుండు = రాముఁడు, ధర్మ = వింటిచేత, రాజిత = ఒప్పుచున్న, జయముచేత మహోత్సాహుఁడగుచు, అచలసంఖ్య = గిరిసంఖ్యగల=ఏడైనవి యనుట, తాలంబులన్=తాటిచెట్లను, అధికసారతరులన్ = మంచిచేవ మ్రాఁకులైనవానిని కూల్చెను.

భా. శుభమగుచంద మెంచుచు, మంగళావహ = శుభసూచకములైన, స్వన=సకిలింతలుగల, పత్త్ర = గుఱ్ఱములుగల, 'పత్త్రంవాహనపక్షయోః' అని అ. రథములయొక్క గరిసౌష్ఠవమును, అన్నపునిన్ = సైంధవుని, కని, భీముని విక్రమమును. శక్రసుత = అర్జునునియొక్క, దర్పమును, యమ=అమడలైన నకులసహదేవులయొక్క, నవమైనరణమందుఁగల, నిష్ఠ= తాత్పర్యమును, తత్ = ఆసైంధవునియొక్క, బలవిభవంబు = బలాతిశయము, చూడఁగా, మించి, వర్తిల్లన్, ధర్మరాజు, ఇత = పొందఁబడిన, జయముచేత, మహోత్సాహుఁడగుచున్ = చాలనుత్సాహముగలవాఁడై, ఉగ్రముసై, జవన= వేగము గల, "ప్రజవీజవనోజవః" అని అ. ఏక = ముఖ్యమైన, 'ఏకేముఖ్యాన్యకేవలాః' అని అ. బాణములయొక్క ప్రయోగమహిమచేత, అచలసంఖ్యతా=చలింపని యుద్ధముగలవారౌటను, ఆలంబులన్=ఆవలంబించినవారిని, అధికసారతరులన్ = ప్రబలశ్రేష్ఠులను, కూల్చెను.

సీ. అకలుషాత్మప్రమదాప్తి నుబ్బుచు వాలి
తమ్ముఁ డాసింధు భూధవకుమారు
సఖ్యాతిబలముపసం దగుల్పడఁజేసి
యన్నయహీనదర్పాధికతలు
మనుజాధినాథుసమ్యక్ప్రియయుక్తవిశిఖ
త్వంబున భంగించి తప్పకతన

పసుపునఁ గ్రమ్మఱఁ దనకీశబల మెందుఁ
గడు ననుకూల మై నడచుటకును
తే. రంజిలుచు రామకార్యవర్తనకుఁ దగిన
యట్టిమాటల నాహ్లాద మాచరించె
నంత మరువనవాసకాలాంత మగుడు
నుపరికృత్యంబునకు మహోద్యోగుఁ డయ్యె. 123

రా. అకలుష, ఆత్మ = తనయొక్క, ప్రమద = సంతోషముయొక్క, ఆప్తిని, వాలితమ్ముఁడు = సుగ్రీవుఁడు, ఆసింధుభూధవకుమారు = చతురుదధివేష్టితభూపతియైనరాముని, సఖ్య = స్నేహముయొక్క, అతిబలముపసను, అన్నవాలియొక్క, అహీనములైన, దర్పము నధికత్వమును, మనుజాధినాథు= రామునిచేత, సమ్యక్ప్రయుక్త=లెస్సఁగాఁ బ్రయోగింపఁబడిన, విశిఖత్వమునన్ = బాణముగలవాఁడౌటచేత, విశిఖ సమ్యక్ప్రయోగముచేత ననుట, భంగించి = రామునిబాణముచే వాలినిజంపించియునుట, కీశబలము=వానరసేన, "మర్కటో వానరః కీశః" అని అ. రామ = రఘుపతియొక్క, కార్యవర్తనకుఁ దగినయట్టిమాటలన్ = దండెత్తిపోయి సీతను హరించినవాని సంహరింత మనెడుమాటలచేత, అంత, ఉరువన=అధిక జలమునకు-వృష్టికి ననుట, వాస = నివాసమైన, కాలముయొక్క, అంతము=శరత్కాలము, అగుడున్ = అవుటవలన, కడమ పులభము.

భా. అకలుషా = పతివ్రతయైన, ఆత్మప్రమదా = ద్రౌపదియొక్క, ఆప్తిన్ = ప్రాప్తిచేత, విడిపించుకొనుటచేత ననుట, వాలి=మీఱిన, తమ్ముఁడు= భీముఁడు, ఆసింధుభూధవకుమారున్ = సైంధవుని, సఖ్యాతితోఁగూడిన, బలముపసను, నయహీనమైన దర్పముచేత నధికమైన, తలున్ = స్వరూపముగలవాని, "అథస్స్వరూపయోరస్త్రీతల" మ్మని అ. మనుజాధినాథున్=సైంధవుని, మ్యక్ప్రయుక్తవిశిఖత్వంబునన్ = శిఖారహితత్వముచేత, భంగించి-శిఖగోసి

యనుట, తనపనుపునన్, క్రమ్మఱన్ = తిరిగి రాఁగా, తనకున్, కాలబలము = కాలశ్వ రానుగ్రహ మనుట, ఆర్యవర్తనకున్ = సద్వర్తన గలదానికి, రామకున్ = ద్రౌపదికి, తగినయట్టి మాటలచేత, ఆహ్లాద మాచరించెన్ = చెలఁబోయెనను విచారమును మాన్పెననుట, వనవాసకాలముయొక్క, అంతమగుడున్ = సమాప్తి యగుటచేత, ఉపరికృత్యంబునకున్ = అజ్ఞాత వాసమునకు, మహోద్యోగుఁ డయ్యెను.

వ. అప్పుడు. 124

క. చూపట్టె నిర్నిరోధది
శాపతితాభినుతభానుసంతతిచోద్యం
బై పరఁగ హారిణభావము
కైపుపడసిమిగుల వింతగతినెలయించెన్. 125

రా. ఇఁక మూఁడుపద్యముల శరత్కాలవర్ణనము: నిర్నిరోధ=అవిచ్ఛిన్నముగా, దిశా=దిక్కులయందు, పతిత=వ్యాపించిన, అభినుత = స్తుతింపఁబడిన, భానుసంతతి = కిరణసమూహము, "భానూరశ్మిదివాకరౌ" అని అ. చోద్యంబై పరఁగఁగా, హారిణభావము=ధావళ్యముయొక్క, 'హారిణః పాండురః పాండుః' అని అ. కైపు=విలాసమును, పడసి, వింతగతిచేత, నెల=చంద్రుఁడు, ఇంచెన్=ఇంపాయెను.

భా. నిర్నిరోధ = అవరోధములేని, దిశాపతితా = దిక్పతిత్వముచేత, అభినుతుఁడయిన, భానుసంతతి = యముఁడు, హారిణభావము = లేఁడిరూపము యొక్క, కైపువడసి, ఎలయించెన్ = బ్రాహ్మణుని మోసముపుచ్చెను.

సీ. భాసురశృంగలీలాసముత్కృష్టమ
హారణితాఖిన్నసారసద్దివ

జప్రార్థితవ్యవస్థాపనం బై కడు
నాహారిణము దిరం బగుపొలుపున
విలసిల్లుచున్న యావేళయందును రాజు
దమ్ములు నతులితోత్కర్ష శాలి
బాణాసనశరప్రపంచంబు విస్ఫూర్తిఁ
బరఁగంగఁ దవిలి వెంబడి నలసిరి

తే. మిపుల వర్తిల్లెఁ దచ్ఛరదవసరభస
లీల సత్కృష్టసారరత్నాలఘుమహి
మకుఁ దృణకణాయమానమై మానసంబు
గడుఁజలింపంగ నివ్వెఅపడియె నృపుఁడు. 126

రా. భాసుర = ఒప్పుచున్న, శృంగ = ప్రాధాన్యముయొక్క, 'శృంగం ప్రాధాన్యసాన్వోశ్చ' అని అ. లీలా = విలాసముచేత, సముత్కృష్ట = మిక్కిలి నుత్కృష్టములయిన, మహారణిత = అధికస్వరముగల, అఖిన్న = సంతోష పడుచున్న, సారసద్విజ = బెగ్గురుల నెడుపక్షులయొక్క, "పుష్కరాహ్వాస్తుసారసః దంతవిప్రాండజాద్విజాః" అని అ. ప్రార్థిత = కోరఁబడిన, వ్యవస్థాపనంబై = నిలుపుటగలదై, ఫలితార్థము. ప్రాధాన్యముచేత మ్రోయుచున్న సారసపక్షు లింకను నీశరత్కాలమొప్పుచునుండవలెనని కోరెనుట, కడుఁ, హారిణ = శుభ్ర మైన, ముదిరంబు = మేఘము, "ఘనజీమూతముదిర జలముగ్ధూమయోనయః" అని అ. అగుపొలుపునఁ = అవుచున్నయొప్పిదముచేత విలసిల్లుచున్న, ఆవేళ యందుఁ = శరత్కాలమందు, రాజు = చంద్రుఁడును, "రాజాప్రభౌనృపే చంద్రే" అని వి. తమ్ములును = పద్మములును, అతులితోత్కర్షముగల, శాలి = రాజనముయొక్కయు, "శాలయఃకలమాద్యాశ్చ" అని అ. బాణా = గోరంట యొక్కయుఁ, 'నీలీఝింటీద్వ[illegible]" అని అ. అసన = వేగిమ్రాఁకుల యొక్కయుఁ, "సర్జకాసనబంధూక పుష్పప్రియకజీవకాః" అని అ. శర =

శిల్లురయొక్కయు, "రుద్రంస్తే జనకశ్శరః" అని అ. ప్రపంచంబు = మహిమ, విస్ఫూర్తిచేతఁ బరఁగంగన్, తవిలి = లగ్నమై, వెంబడిని, అల సిరి = ఆకాంతి, మిపుల వర్తిల్లెను, చంద్రాదులయందును మిగుల లక్ష్మి గలిగి యుండె ననుట. తత్ = ఆ, శరదవసర = శరత్కాలమందున్న, భసలీ = భృంగ స్త్రీలకెడి. "బంభరశ్చ మిళిందశ్చ హిందోళభసళౌసమా" అని హలాయుధము. లసత్ = ఒప్పుచున్న, కృష్ణ = నీలవర్ణములైన, సారరత్న = శ్రేష్ఠరత్నములయొక్క, అలఘుమహిమను, తృణకణాయమానమై = హరింపబడ్డదియై యనుట, నీలాలు తృణగ్రాహులుగనుక, మానసంబు చలింపఁగ, నృపుఁడు = రాముఁడు, నివ్వెఱపడియెను, విరహిగనుక.

భా. శృంగ = కొమ్ములయొక్క, లీలా = క్రియచేత - రాచుకొనుటచేత ననుట, సముత్ = బ్రాహ్మణునియొక్క సంతోషముతోఁగూడునట్టుగా, కృష్ణ = హరింపఁబడిన, మహాత్ = అధికమైన, అరణితా = అరణిగలవాఁడౌటచేత, ఖిన్నుఁడైన, సార=శ్రేష్ఠుఁడైన, సద్ద్విజునిచేతఁ బ్రార్థితమైన, వ్యవస్థాపనంబై = నిలుపుటగలదై, భావము = కొమ్మున నరణిఁ దగిలించుకపోయెడి హరిణమును నిలుపుటకు బ్రాహ్మణుఁడు ప్రార్థించెననుట, ఆహరిణము, తిరంబగుపోలుపున విలసిల్లుచున్న, రాజు = ధర్మరాజును, తమ్ములు = భీమాదులును, అతులితమైన యుత్కర్షచేత, శాలి=ఒప్పుచున్న, బాణాసన=విండ్లయొక్కయు, శర = బాణములయొక్కయు, ప్రపంచంబు=వ్యాపారము, విస్ఫూర్తిఁబరఁగంగన్, తవిలి= వెంటఁదగిలి, అలసిరి, తత్ = ఆపాండవులయొక్క, శరదవ = దావాగ్నివంటి బాణములయొక్క, ఉపమానోత్తరపదము, సరభసలీల = శీఘ్రవ్యాపారము, సత్ = లెస్సైనన, కృష్ణసారరత్న = మృగశ్రేష్ఠముయొక్క, "రత్నంస్వజాతి శ్రేష్ఠేపి" అని అ. అలఘుమహిమలు, తృణకణాయమానమై=తృణప్రాయమై, మిపుల వర్తిల్లెనని క్రిందటికన్వయము. నృపుఁడు=ధర్మరాజు, నివ్వెఱపడియెను.

సీ. విప్రకార్యము గాని వెతఁ జేసి కరము దు
స్సహమైనకాండవర్షశ్రమమున

నద లేది కలఁకనీరాని తమ్ములు ఘన
  కాలమహిమచేసి నోలిఁ బొలియ
మగుడంగ మనిపె వారిగురుప్రసాదంబు
  దనయుక్తిసామర్థ్యఘనతచేతఁ
జాలంగఁ బడసి తత్సమయంబునందిత
  కామాళి యాగుణఘనతనుండు
తే. విరహితాపకారంబు తద్విభవ మతను
  వికసనము నెవ్వరిమనంబునకు నొనర్ప
దారయఁగ నది యట్లుండె నపుడు నృపుని
యుపరికృత్యంబునకుఁ దగఁ దపనసుతుఁడు. 127

రా. విప్రకార్యముగాని = మానుష శక్యముగాని, వెతఁజేసి, కరము = మిక్కిలి, దుస్సహమైన, కాండవర్షశ్రమమునన్ = ఉదకవృష్టివలని యలమట చేత, అదలేది = బిరుదుచెడి, కలఁకనీరు = కలఁగినయుదకమును, ఆని = పొంది, తమ్ములు = పద్మములు, ఘనకాల = వర్షకాలముయొక్క, మహిమచేత, నోలిని, పొలియన్ = అణగిపోఁగా, వర్షాకాలమందుఁ బద్మములప్రకాశము చెడును. గనుక, వారి = ఉదకముయొక్క, గురుప్రసాదంబు = లెస్సగాఁదేఱుటను, తన యొక్క, యుక్తిసామర్థ్య = సంసర్గసామర్థ్యముయొక్క, ఘనతచేతఁ జాలంగఁ బడసి, శరత్సంసర్గముగలిగినే నుదకము తేఱునుగనుక, తత్సమయంబు = ఆశరత్కాలము, నందితకామాళి = సంతోషింపఁజేయఁబడిన, మన్మథుఁడు = తుమ్మెదలునుగలది, శరద్విశేషణము. పద్మములను నిట్టిశరదృతువు మగుడంగ మనిపె నని క్రిందటికన్వయము. ఇట్టిపద్మపోషణముచేత, మన్మథుఁడు దుమ్మెదలను నోఱయించె ననుట, గుణఘనతను = గుణాధిక్యమునను, ఉండున్ = ఉండెడిది, విరహితాపకారంబు = విరహులకుఁ దాపము చేసెడిది, తత్ = ఆశరదృతువుయొక్క, విభవము, అతనువికసనమున్ = మన్మథునివికాసమునను,

ఎవ్వరిమనంబునకు నొనర్పదు=ఆరయఁగ నది యట్లుండెను. అపుడు = శరత్కాలమందు, నృపుని, ఉపరికృత్యంబునకున్ = రావణునిమీఁది దండయాత్రకు, తపనసుతుఁడు=సుగ్రీవుఁడు, అనిపెనని ముందరిపద్యములోఁ గ్రియ.

భా. విప్ర=బ్రాహ్మణునియొక్క, కార్యమును, కానివెతఁజేసి, కాండ=బాణములయొక్క, వర్ష=వర్షించుట వల్లనైన, శ్రమమునన్ = బడలికచేత, కలఁకన్=ఆకులత్వమున, నీరాని=నీట్లద్రాగి,తమ్ములు=భీమాదులు, కాల=యముని యొక్క, మహిమచేత, పొలియన్ = నొచ్చిపోఁగా, వారిన్ = ఆతమ్ములను, గురుప్రసాదంబు = తమతండ్రియైనయమునియొక్క యనుగ్రహమును, తన యొక్క, ఉక్తిసామర్థ్యమునతచేత = ఆయన ప్రశ్నములకుఁ దాను త్తరములు చెప్పియనుట, పడసి=పొంది, దిత=ఖండింపఁబడిన, కామ = కోరికలయొక్క, ఆళి = సమూహముకలవాఁడు, యోగిసముఁ డనుట, ఆగుణమునతనుఁడు = ధర్మజుఁడు, మనిపెనని క్రిందటికన్వయము. ఇదిగాక కవివాక్యము విరహిత మైనయపకారముగలది=ఎవ్వరికిని గీడుసేయనిదనుట, అజాతశత్రుఁడు గనుక, తద్విభవము=ఆధర్మరాజుప్రభావము, అతను = ఆనల్పమైన, వికసనమున్ = వికాసమును, ఎవ్వరిమనంబునకు నొనర్పదు = అందఱిమనమున కాహ్లాదము చేయుననుట, నృపుని = ధర్మరాజుయొక్క, ఉపరికృత్యంబునకున్ = అజ్ఞాతవాసాదికృత్యములకు, తగన్=ఉచితమానట్లుగా, తపనసుతుఁడు = యముఁడు, అనిపెనని ముందటిపద్యములోఁ గ్రియ.

క. అజ్ఞాతవాసమహితన
యాజ్ఞాపనరామభాషణార్పితకార్య
ప్రజ్ఞులను జేసి యనిపె ని
జాజ్ఞాకరణైకశరణు లగువారిఁ దగన్. 123

రా. అజ్ఞాతవాస = తెలియఁబడని యునికిగల, మహితనయా=సీతాదేవికి, జ్ఞాపన = గుఱుతులు చెప్పెడి, రామభాషణములచేత, అర్పిత =

పెట్టఁబడిన, కార్యప్రజ్ఞలుగలవానిఁజేసి, రామునిచేతఁ జెప్పింపవలసినయుక్తులు చెప్పించి యనుట. నిజాజ్ఞాకరణమే, ఏకశరణ = ముఖ్యాధారముగఁ గలవారిని, తనకు నధీనమైనవారి ననుట అనిపెను.

భా. అజ్ఞాతవాసమందలి మహితమైన, నయ = నీతియొక్క, ఆజ్ఞాపన = ఉపదేశించుటచేత, రామ = మనోహరములైన, భాషణములచేత, అర్పితమైన కార్యప్రజ్ఞగలవారిఁజేసి = అందుకుఁ దగిననీతి చెప్పి పరమిచ్చియనుట. వారిన్ = ఆ పాండవులను, అనిపెను.

ఆ. అపుడు వారుమహిజనావిధితస్థితిఁ
జేయుటకుఁ దదుక్తి చేకొని కడు
నుల్లముల నుదంచితోత్సాహు లగుచును
వివిధదిక్పురముల వెదకి చూచి. 129

రా. మహిజను = సీతను, అవిదితస్థితిన్ = మిక్కిలిఁ దెలియఁబడ్డ స్థితిగలదానిఁగా, చేయుటకు, సీతయున్నదిక్కు తెలియుటకొఱకనుట. తత్ = ఆయమునియొక్క, ఉక్తిఁజేకొని, వివిధదిక్పురములన్ = అన్నిదిక్కులపట్టణముల యందును, వెదకి చూచి.

భా. మహిజనులచేత, అవిదిత = తెలియఁబడని, స్థితిన్ = అజ్ఞాతవాసమును, చేయుటకు, తత్ = ఆయమునియొక్క, ఉక్తిఁజేకొని, వివిధదిక్పురముల నుల్లముల వెదకిచూచి = ఏపట్టణమునకుఁ బోదమని యెంచుకొని యనుట. మీఁదటిపద్యముతోఁ గుళకము.

క. అతిసత్త్వస్థవిరాటవి
తతనగరచిత్రప్రచారతను మది కెక్కన్
ధృతి నరసి రామభార్యను
సతిఁ గానక కాంతిభంగచంతనులీలన్. 130

రా. అతిసత్త్వ = మిక్కిలి జంతువులుగల, స్థవిరాటవి = జీర్ణారణ్యములచేత, తత = వ్యాపింపఁబడిన, నగ = పర్వతములయందు, రచిత = చేయఁబడిన, ప్రచారతఁ = ప్రచారములు గలవారౌటచేత - ఉపచారముగలవారై యనుట. రామభార్యఁ = సీతను, కానక, కాంతిభంగచణ = కాంతిహానిచేతఁ దెలియఁబడిన, "తేనవిత్తశ్చంచుప్చణపౌ" అని చణప్రత్యయాంతము. తను = శరీరములయొక్క, లీలచేత, వివర్ణులై యనుట. చనిరని ముందరఁ గ్రియ.

భా. అతిసత్త్వస్థ = అత్యంతసాత్త్వికగుణవర్తియైన, విరాట = విరాటరాజుచేత, వితత = విస్తరింపఁబడిన - పోషింపఁబడిన దనుట. నగర = మత్స్యపురమందు, చిత = సంపాదింపఁబడిన, ప్రచారతఁ = ప్రచారము గలవారౌటను, తత్పురనివాసము ననుట మదికెక్క ధృతి నరసి = అక్కడికిఁబోవుదమని నిశ్చయించి యనుట. రామను = ఒప్పెడిదాని, భార్యను = ద్రౌపదిని, సతిఁ = పతివ్రతను, కానక కాంతి = కనకసంబంధమైన కాంతియొక్క, భంగచణ = జయించుటచేతఁ బ్రసిద్ధమైన, తనులీలఁ = దేహవిలాసముగలదాని, కనుఁగొని యని మీఁదటి కన్వయము.

క. వనితామణి సురుశుభగుణఁ
గనుఁగొని దాస్యోచితవిధిగరిమము మిగులం
జనలేమ యకట యిఁకఁ దద
వనిపాలపురస్థితిం బ్రవర్తిలు టెట్టో. 131

రా. వనితామణిఁ = సీతను, కనుఁగొని, చనలేమ = పోలేముగదా, అంపినచోటఁ గార్యముచేసికొని పోవుట కొలిచెడువారిధర్మము, తదవనిపాల = ఆరామసుగ్రీవులయొక్క, పురస్థితిఁ = ముందట నిలిచియుండుటచేత, ప్రవర్తిలు టెట్టో.

భా. వనితామణిని, శుభగుణను, ద్రౌపదికి విశేషణములు. కనుఁగొని, దాస్యోచితవిధిన్ = దాస్యమునకుఁ దగిన వ్యాపారముచేత, గరిమము = గౌరవము, మిగులఁ జనన్ = మిక్కిలిఁబోఁగా, లేమ = ఈద్రౌపది, తదవనిపాలపురస్థితిన్ = ఆరాజుపట్టణమున నుండుటచేత, ప్రవర్తిలు బెట్టో.

తే. ఏము వనివార మనుచుఁ దద్భూమిపాలు
కడకు వన నేఁగువార మేకరణి నతని
యుల్లమున కెడయక ప్రవర్తిల్ల నేర్తు
మనువిచారంబుచే నాకులాత్ము లగుచు. 132

కింటికిని సరి.

వ. వదంపడి తమతోఁచినయుత్తరంబులచే నొండొరులచింత డిందుపఱుచుచుం దద్దిశాభిముఖు లై చని రప్పుడు. 133

కింటికిని సరి.

క. మరుదాత్మజముఖ్యులు ధ
ర్మరాజుదెసనరయువారుమగుడక యంతః
కరణములఁ బర్వుచింతా
భరములతోఁ జలిపి రగ్రపథగమనంబున్. 134

రా. ధర్మరాజు దెసన్=దక్షిణపుదిక్కునందు, అరయువారు=వెదకెడువారు, మరుదాత్మజముఖ్యులు=హనుమదాదులు, మగుడక = తిరుగక, కడమ సులభము.

భా. ధర్మరాజుదెస నరయువారు = ఈయన యేగతిఁ బరునిఁ గొల్చెడినోయని విచారించుచునసుట. మరుదాత్మజముఖ్యులు=భీమాదులు, మగుడక= ఉడుగక, పర్వుచింతాభరములతో.

క. ఈశైలంగున జనునంతటఁ
జేతోవీధి న్నిజార్థసిద్ధ్యనుగుణసం
పాతిఖగోక్తులముద ము
ద్భూతంబుగవింత లగునపుంభిఖ్యలతోన్. 135

రా. సంపాతియనుపక్షియొక్క. అభిఖ్యలతోన్ = కాంతులతోడ.

భా. అర్థసిద్ధి కనుగుణ మానట్టుగా, సంపాతి = సంచరింపుచున్న, గమనముచేత, శకునమునిచ్చుచున్నదనుట. ఖగ = పక్షులయొక్క, కడమ సులభము.

వ. ముందరికిం జనిచని 136

క. వారలు గనుఁగొని రతివి
స్తారసంభృతమత్స్యరాజధానిన్ లవణాం
భోరాశిఁ గాళిమగుణో
దారతచే మించువనచయముగలదానిన్. 137

రా. అతివిస్తారముచేత సంభృతము లయిన, మత్స్యరాజ=మీనశ్రేష్ఠము లయిన తిమితిమింగిలాదులకు, ధానిన్ = స్థానమైనదాని, కాళిమగుణ = నైల్యగుణముయొక్క, ఉదారతచే, మించు = మించెడి, వనచయము = ఉదకసమూహము. కలదాని, లవణాంభోరాశిని గనుఁగొనిరి.

భా. వారలు = ధర్మాదులు. విస్తారముచేత సంభృతమైనదాని, కాళిమగుణోదారత్వముచేత, లవణాంభోరాశిని, మించు=జయించెడి, వనచయము = తోఁటలు, కలదాని, సముద్రమువలెనే నల్లనైయున్నతోఁపులుగలదాని మత్స్యరాజధానినిఁ గనుఁగొనిరి.

వ. అంత. 138

ఉ ఆవనరాశి దాఁటి తగునట్టిక్రమంబున విశ్వవిద్విష
ద్ద్రావణపాలితం బగుపురంబు జనాంతరదుర్గమస్వతే

జోవిభవాభిగుప్తిమయిఁజొచ్చి మరుత్తనయుండు తద్విభుం
డేవెత లేక యుండఁ బ్రజనేలు తెఱంగున కాత్మ మెచ్చు
చున్. 139

రా. అవనరాశిన్ = సముద్రమును, దాఁటి, విశ్వవిద్విషత్ = సకల లోకములకు శత్రువైన, రావణునిచేత, పాలితంబగుపురంబు = లంకను, మరుత్తనయుండు = హనుమంతుఁడు, చొచ్చి, కడమ సరి. ముందరి పద్యములతోఁ గుళకము.

భా. అ, వనరాశిన్ = వనసమూహమును, దాఁటి, తగునట్టిక్రమంబు, నన్ =వేషాంతరములచే ననుట, విశ్వవిద్విషత్ = సమస్తశత్రువులయొక్క, రావణ = పాఱద్రోలుటచేత, పాలితంబగుపురంబు = విరాటునగరమును, జనాంతరదుర్గమ = అన్యజనులకు భేదింపరాని, స్వతేజోవిభవముల యొక్క, అభిగుప్తిమయిన్ = గోపనముచేత, చొచ్చి = ప్రవేశించి, మరుత్తునియొక్క నయమువంటి నయముగలవాఁడు, తత్ = ఆ నగరముయొక్క, విభుండు, కడమ సులభము. ఆశ్రయించి రని ముందరిపద్యములలోఁ గ్రియ.

సీ. అతనిలీలాద్భుతకతి రాజనీతిశా
    స్త్రప్రసంగాదులు సలుపునెడలు
నభిమతభక్ష్యభోజ్యాదిపాకవిశేష
    చణసూదకర్మప్రసక్తియెడలు
శుద్ధాంతకన్యల సురుచిరనాట్యశి
    క్షణవినోదంబులు జరుపు నెడలు
గాంధర్వగతిశిక్ష గావించు నెడలు న
    త్యంతమాహారక్షణాదివిధులఁ
తే. గ్రాలు నెడలును గ్రమమునఁ గాంచి తత్త
దర్హగతి నాశ్రయించి నయంబుమీఱ

నవనిజాతను నైపుణీవిస్మృతి మెఱపి
పను లెఱుఁగకుండ నేగురు భవ్యధృతిని. 140

రా. అతని=రావణునియొక్క, రతిరాజనీతిశాస్త్ర=శృంగారశాస్త్రముల యొక్క, ప్రసంగాదులఁ జలుపునెడలను, గాంధర్వగతి = సంగీతవిద్యయొక్క, శిక్ష=అభ్యాసమును, అత్యంతము, ఆహార, క్షణాది = ఉత్సవాది, తత్తదర్హమైన, గతిచే = ప్రకారముచేత, కాంచి=చూచి, రయంబుమీఱన్, అవనిజాతను = సీతను, ఆశ్రయించి = ఉద్దేశించి, పనులెఱుంగకుండనే, గురుభవ్యధృతిని, చరియించునని మీఁదిపద్యమున కన్వయము కడమ సులభము.

భా. అతని = విరాటునియొక్క, లీలాద్భుతమందైన, రతి = ప్రీతి యొక్కయు,రాజనీతిశాస్త్రములయొక్కయు, ప్రసంగాదులను జలుపునెడలను, ధర్మరాజును, సూదకర్మ = పాకప్రయోజనముయొక్క ప్రసక్తియెడలు = సమయములను, భీముఁడును, "సూదా ఔదనికా గుణాః" అని అ. నాట్యకశిక్షణ వినోదంబులు జరుపునెడలను, అర్జునుఁడును, గాంధర్వగతిశిక్ష = అశ్వసంబంధ మైన గమనశిక్షను, కావించునెడలను, నకులుఁడును, "వాజివాహార్వగంధర్వ హయసైంధవసప్తయః" అని అ. అత్యంత, మాహాః = ఆవులయొక్క, "గౌరు స్రామాహేచశృంగిణీ"అని అ. రక్షణాదివిధులఁగ్రాలునెడలను, సహదేవుఁడును, క్రమమునఁగాంచి, తత్తదర్హగతిచే = అందుకందుఁ దగినరూపవర్తనలచేత, అయంబుమీఱన్ = భాగ్యవశమున నన్నియు నిచ్ఛానుకూలముగాచునుండఁగా ననుట. నవమైన, నిజ = స్వకీయమైన, అతను = అనల్పమునైన, నైపుణీ = నేర్పుయొక్క, విస్మృతిచే = విశేషగోపనముచేత, మెఱసి, పనులెఱుఁగకుండ, ఏగురు = అయిదుగురును, ఆశ్రయించిరి.

క. అంతటఁ దద్రామనృపతి
కాంతాసందర్శనాభికాంక్షాసహిత

స్వాంతతఁ దరియించుచు శు
ద్ధాంతక్రీడావనస్థ యగుతద్దేవిన్. 141

రా. అంతట, తద్రామనృపతికాంతా = సీతయొక్క, కడమ సరి.

భా. అంతట, తద్రామ=ద్రౌపది, నృపతికాంతా = సుధేష్ణయొక్క, కడమ సులభము.

క. చేరి పొడగాంచి యాయమ
చేరిక నతిగూఢతను భజించి వసించెన్
సైరంధ్రీభావమునఁ ద
దారూఢప్రీతి మొగము దగఁ గైసేయన్. 142

రా. చేరి పొడగాంచి, ఆయమ = సీతయొక్క, చేరికను, సైరంధ్రీభావమునన్ = సైరంధ్రియొక్కరీతిచేత-సైరంధ్రిభావనలచేతననుట. తదా = అప్పుడు, రూఢ= మొలిచిన, ప్రీతి=సంతోషము, మొగముదగఁ గైసేయన్ = సీతాసందర్శనమువల్లనైన వేడుక ముఖమునకు శృంగారము చేఁగాననుట.

భా. సైరంధ్రీత్వము, మొగముదగఁ గైసేయన్ = తిలకాదులు పెట్టునట్టుగా, ఆయమ = సుధేష్ణయొక్క, చేరికను వసించెను

శా. పారేమాయవిజృంభమాణపరమబ్రహ్మాత్మ మధ్యేహృద
బ్జారాధ్యామలదివ్యమంగళనిజాంగాజస్రసాక్షాత్క్రియా
ధౌరంధర్యమహత్త్వపాత్రితగుణాధగకారితాష్టాంగయో
గారూఢిప్రథమాన మానిజనభాగ్యశ్రీసముజ్జృంభణా. 143

పారేమాయ=మాయనతిక్రమించినతర్వాత, "పారేమధ్యేషష్ఠ్యావా" అని షష్ఠీసమాసము. విజృంభమాణ = ప్రకాశించుచున్న, పరమబ్రహ్మాత్మ = నిర్గుణబ్రహ్మస్వరూపమైనవాఁడా, మధ్యేహృదబ్జ = హృత్పద్మమధ్యమందు, ఆరాధ్య = భజింపఁదగిన, అమల = స్వచ్ఛమైన, దివ్యమంగళ = దివ్యశుభ

స్వరూపమైన, నిజాంగ = నిజస్వరూపముయొక్క, అజస్రసాక్షాత్క్రియా = నిత్యసాక్షాత్కారముయొక్క, ధౌరంధర్య = వహించెడుచాతుర్యముచేతనైన, మహత్త్వ = మహిమను, పాత్రిత = పాత్రముగాఁ జేయఁబడినవారై, గుణాధఃకారితా = త్రిగుణములను దిరస్కరించెడువారౌటచేత, అష్టాంగయోగ= సాంఖ్యయోగమందుఁగల, ఆరూఢి = అతిపరిచయముచేత, ప్రథమాన = ప్రసిద్ధులైన, మౌనిజన = మునీశ్వరులయొక్క, భాగ్యశ్రీ = అదృష్టాతిశయమును, సముజ్జృంభణా = ప్రకాశింపఁజేసెడువాఁడా!

క. ఆధునికసాధునికరస
మాధిదురారాధితామహత్తరవార్తా
రోధార్థవిహితమచ్చి
త్తాధిగమా పెద్దవేంకటాధిపసుగమా. 144

ఆధునిక = ఇప్పటివారైన, సాధు = సజ్జనులయొక్క, నికర = సమూహమునకు, సమాధి = యోగనిష్ఠచేతను, దురారాధితా = ఆరాధింపశక్యముగానివాఁడౌటయనెడి, మహత్తరవార్తా = అధికతరమైనప్రసంగములయొక్క, రోధార్థ = నిరాకరణనిమిత్తమై, విహిత = చేయఁబడిన, మచ్చిత్తాధిగమా= నాదుహృదయసంగతిగలవాఁడా! నావంటివానికిఁ బ్రసన్నమైస్వామిని సకలమైనవారికినిఁ బ్రసన్నుండవౌదువు గనుక నిన్ను నారాధింప శక్యముగా దను వాక్యము సిద్ధాంతము గాదు, అటు గనుకనే, పెద్దవేంకటాధిప = పెదవేంకటాద్రి చేత, సుగమా = లెస్సగాఁ దెలియఁబడినవాఁడా!

మత్త. భూధరాధిప కన్యకామణి పుణ్యపాదపయోజలా
క్షైధితారుణ గైరికద్యుతి హేమకూట విహారలీ
లాధికాదర సాధుసాధిత హైమవత్యనురంజనా
రాధితస్మర మోచితాత్మ పురాతనాప కృతిస్మృతీ. 145

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ పింగళియమరనార్యతనూభవ సౌజన్య జేయసూరయనామధేయప్రణీతం బైన రాఘవపాండవీయమునందుఁ దృతీయాశ్వాసము.

భూధరాధిప=హిమవంతునియొక్క, కన్యకామణి=కుమారియైన పార్వతియొక్క, పుణ్య=పవిత్రములైన, పాదపయోజ=పాదపద్మములందున్న, లాక్షా=లత్తుకచేత, ఏధిత = వృద్ధిపొందఁబడిన, అరుణములైన గైరికద్యుతి = జేగురులకాంతిగల, హేమకూటపర్వతమందగు, విహారలీలా = క్రీడావిలాసమందు, అధికాదర=మిక్కిలియు నాదరముగలవాఁడా! సాధు=సత్పురుషులచేత, సాధిత = వశముగాఁ జేసికొనఁబడినవాఁడా! హైమవతీ = గౌరియొక్క, అనురంజన = ప్రేమపురస్సరముగా నడుగుకొనుటచేత, ఆరాధిత = ప్రార్థింపఁబడినవాఁడవై, స్మర=మన్మథునినిమిత్తమై, మోచిత = విడిపింపఁబడిన, ఆత్మ = తన నిమిత్తమైన, పురాతన = పూర్వకృతమైన, అపకృతి = అపకారముయొక్క, స్మృతీ = స్మరణగలవాఁడా! పార్వతీప్రార్థనవలన మన్మథునిఁ దిరుగ బ్రతికించినవాఁ డనుట.

గద్యము. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తసారసారస్వత సంపదానందనందవరకులక్షీరపారావారరాకాసుధాధామ ముద్దరాజ గణపయామాత్య పెదరామధీమణిప్రణీతం బైన రాఘవపాండవీయాదర్శంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు

రాఘవపాండవీయము

చతుర్థాశ్వాసము

శ్రీరుచిరతుంగభద్రా
తీరాస్పద యాకువీటితిష్ఠాగ్రతనూ
జారాధితనిత్యదయాం
కూర విరూపాక్ష హేమకూటాధ్యక్షా! 1

వ. అవధరింపు మక్కాలంబున. 2

క. తనయేలికసానికడకుఁ
దనరుఘనైశ్వర్యరక్షితదనుజుఁ డఘువ
ర్తనుఁ డేతెంచిన నప్పా
వని పతిహితవృత్తి నడఁగి వర్తిలె మిగులన్. 3

రా. తనయేలికసానికడకున్ = సీతవద్దికి, ఘనైశ్వర్యముచేత, రక్షిత = రక్షింపఁబడిన, దనుజుఁడు=రాక్షసులు గలవాఁడు, అఘువర్తనుఁడు = పాపకర్ముఁడైనరావణుఁడు, ఏతెంచినన్ = రాఁగా, పావని = పవనపుత్త్రుఁడైన హనుమంతుఁడు, పతిహితవృత్తినడఁగివర్తిల్లెను-పతిహితవృత్తియైనవానికిఁ దద్భార్యా చిత్తశుద్ధిని శోధించెడుచోట నణఁగియుండుట ధర్మమేగనుక, రావణుని

యొక్కయుఁ, నాసీతయొక్కయు సంభాషణప్రకారము వినఁగోరి యెఱింగించు కొనక యుండె ననుట.

భా. ఘనైశ్వర్యమును, రక్షి = రక్షించెడువాఁడు, తదనుజుఁడు = సుధేష్ణతమ్ముఁడయిన కీచకుఁడు, ఏతెంచినన్, అప్పావని = ద్రౌపది, మిగుల నడఁగివర్తిలెన్ = అణఁకువతో నుండెను.

రెంటికి సరి.

వ. అప్పుడు. 4

చ. అతనుఁడు తత్సతిద్యుతిసహాయత నెంతయుఁ గ్రొవ్వి యవ్విని
ర్జితరిపు నింద్రజిద్గురువిజృంభితవైభవు దేహసారత
ర్జితశతకోటిసింహబలు సిగ్గు సెడం గడుఁ గాసి సేసె న [న్.
ద్భుతముగఁదా యెసంగునెడఁ బొల్లగు నెవ్వరియొట్టిపెంపులు

రా. అతనుఁడు=మన్మథుఁడు, దేహసారముచేత, తర్జిత = జయింపఁబడిన, శతకోటి సింహములయొక్క బలముగలవాని, ఇంద్రజిద్గురున్ = రావణుని, గాసిచేసెను.

భా. ఇంద్రుని, జిత్ = గెలిచిన, గురు=అధికమానట్టుగా, విజృంభిత=విస్తరించిన, వైభవముగలవాని, దేహసారతర్జితమైన, శతకోటిన్ = వజ్రాయుధముగలవాని, సింహబలున్=కీచకుని, గాసిచేసెను, ఈపద్యమునం దర్థాంతరన్యాసము.

సీ. అట్లనంగుఁడు నొంప నగ్గురాత్ముండు పా
తివ్రత్యనిధి నాసతీలలామ
ననుచితోక్తులు పెక్కులాడి యల్గించియు
దీని నెట్లైన సాధించి నాదు
ప్రాణంబు రక్షింపుఁ డని దూతికల స్వాస
న్మానగాంభీర్యహీనత నెరఁగుచుఁ

దా వెండియును జెప్పఁ దగునట్టిసద్బుద్ధు
లప్పనివారించి చెప్పవెఱచి
తే. తనకు ననుకూల మయినచందంబు నడపెఁ
బెచ్చు పెరిఁగెడుతమకంబు పేర్కొఁ దాన
యాకెఁ బలుమాఱుఁ జేరి పేదఱపు లఱచి
యును మనోజవికారవర్తనలు సలిపె. 6

రా. అట్లనంగుఁడు, అద్దురాత్ముండు = రావణుఁడు, ఆసతీలలామన్ = సీతను, దూతికలను, సన్మాన = అభిమానముయొక్కయు, గాంభీర్య = గాంభీర్యగుణముయొక్కయు, హీనతచేత, ఎరఁగుచు ననుట. సద్బుద్ధులు=మంచిబుద్ధులును, అప్పనిన్ = ఆప్రయోజనమును, మనోజవికారవర్తనలు సలిపెను.

భా. అట్లనంగుఁడు. అద్దురాత్ముండు=కీచకుఁడు, పాతివ్రత్యనిధిన్ = ద్రౌపదిని, దీనిసెట్లైన, సాధించి = చేకూర్చి, నాదుప్రాణంబు రక్షింపుఁడని, ప్రాణశబ్దమునకు-ప్ర. ఉపసర్గము గనుక యతికి సత్వమేచెల్లెను, దూతికలను, స్వసన్ = అక్కయైన సుధేష్ణను, "భగినీస్వసా" అని అ. సద్బుద్ధులు=మంచిబుద్ధులను, అప్ప=అక్క, ఆకెన్ =ఆయమను, వికారవర్తనలు సలిపెను.

వ. అప్పు డప్పతివ్రతాతిలకంబు. 7

సీ. ఓరిమూఢాత్మ దుశ్చారిత్ర నీత్రుళ్లు
టయ కాని బుద్ధి నేమియు నెఱుఁగవు
బ్రతికెడుచందంబు భావింప వేవురు
నాకేశు లైన గంధర్వవరులు
చర్చింప బహులక్షశతసంఖ్యు లైనరా
క్షసయక్షముఖు లెన్నికకు మిగిలిన

మన్నాథదోర్బలాభ్యున్నతి నడఁగక
మించఁ జాలరు నిగ్రహించిరేనిఁ
తే. దత్పరాక్రమ మిదె నీమదంబు నడఁప
నున్నయది నీకు మననాస యుండెనేని
శరణు చొరుము తదంఘ్రిసారసములకుఁ
దడయ కిపు డిట్లు కృత మైన తప్పు గావ. 8

రా. ఓరిమూర్ధాత్మ, బ్రతికెడుచందంబు, భావింపక = విచారించుకొను టకు, ఎఱుంగ వని క్రిందటి కన్వయము. వేవురు = వేలసంఖ్యలైన, నాకిశు లైనక = దేవేంద్రు లైనఁగాని.

భా. బ్రతికెడుచందంబు భావింపవు, ఏవురు=అయిదుగురు, నాకు, ఈశులైన గంధర్వవరులు, కడమ యేకార్థము సులభము.

వ. అనుమాటలు విని వాఁ డనాదరదుర్విలాసంబున వెడనవ్వు నివ్వటిల్ల నప్పరవర్ణిం గనుంగొని. 9

రెంటికి సరి.

ఉ. చేలవు గావె నీవు వెఱపించెదు వీరినివారిఁబోలె న
న్నోలలితాంగి నాకు నిలనోపరు రుద్రముఖానిలామర
ల్నాలుఁ గుయుక్తు బిందులఁ దలంకఁ దలంకెదఁ గాని తావక
భ్రూలతికాధనుస్స్ఫురదపూర్వవిజృంభణమన్మథోద్ధతిన్.

రెంటికి సరి.

చ. విను మిఁకఁ బెక్కు లేల యలివేణి నిజంబుగ నీకృపావలో
కన మిపు డబ్బకున్న రతికాంతునిచే నిమిషంబు నిల్వనో
ప నని రసోద్ధతిం బలుకఁ బావని యాసతి వాఁడు బల్మిఁబ

ట్టునో యనుశంక యప్పుడు గడుం బొడమం దనయాత్మలో
పలన్. 11

రా. వినుము. పలుకక్, పావని = పవనపుత్త్రుఁడైన హనుమంతుఁడు, అసతిక్ = అసీతను, బల్మిఁబట్టునో యనుశంక, తనయాత్మలోపలక్, అను కొనెడుమాట.

భా. వినుము. అలివేణి = ఓ ద్రౌపదీ! పలుకక్ = పలుకఁగా, పావని = పవిత్రురాలయిన, అసతి = అద్రౌపది, వాఁడు = కీచకుఁడు, బల్మిపట్టుననుశంక పొడమ, తనయాత్మలోపలను, ముందరిపద్యమున కన్వయము.

క. తతభీమభుజబలంబున
నితనిమదం బడఁపకున్న నెంతయు విపరీ
తత వచ్చుఁ దప్ప దిపుడను
మతిఁ బూని మరల్చె దమిత మన్యుత్వరతన్. 12

రా. భీమ = భయంకరమైన, అను = అనెడి, మతిని:బూని, దమిత మన్యుత్వరతక్ = అణఁచఁబడిన రోషాతిశయముగలవాఁడౌటచేత, మరల్చెక్ = ఆతలంపును ద్రిప్పుకొనియెను.

భా. భీమ = భీముని యొక్క, భుజబలంబున, అనుమతిక్ = అంగీకార మును, పూని, దమితమైన, మన్యుత్వరతక్ = కోపముగలదానవౌటచేత, మరల్చెదక్ = కీచకుని దిరుగనంపెదను, ఇప్పు డంగీకరించి భీమునిచేత సంహ రింపించెద ననుట.

క. అనివార్యమాణరోషం
బున నవనిజయుక్తిధార్ష్ట్యము దలిర్పఁగ న
మ్మనసిజవశు ఖలు మగుడిం
చె నితాంతము నడలె నతని చేతకు నంతన్. 13

రా॥ అనివార్యమాణ=నివారింపశక్యముగాని, రోషంబుచేత, అవనిజ = సీత, కడమ సరి. రావణుని దిట్టిపొమ్మనె ననుట.

భా. అని = ఈలాగు ద్రౌపదిమనస్సులోనఁదలఁచుకొని, వార్యమాణ రోషంబునన్ = రోషము నణఁచుచును, నవ = నూతనమైన, యుక్తిధార్ష్ట్యము = మాటలదిట్టతనము, తలిర్పఁగాన్, వనసిజవశున్ = మన్మథవశుఁడైనవాని, మగుడించి, అతనిచేఁతకు, అడలెన్ = విచారపడెను.

ఆ. సూపకారవృత్తి దీపింప మారుతి
యున్నవాసమూర్తిఁ జెన్నుదొరుఁగు
సద్గుణాభిరామ డగ్గఱి తద్దర్శ
నము యథోచితవిధి నమరఁ జేసి. 14

రా. సు = లెస్సైన, ఉపకారవృత్తి = ఉపకారవర్తనము, దీపింపన్ = ప్రకాశించునట్లుగా, మారుతియున్ = హనుమంతుఁడును, నవమైన, అసమ = అధికమైన, ఆర్తిన్ = పీడచేత, "ఆర్తిః పీడాధనుఃకోట్యోః" అని అ. చెన్ను దొరుఁగు = ఖిన్నురాలైన, అగ్గుణాభిరామన్ = సీతను, తద్దర్శనము చేసి.

భా. సూపకారవృత్తి = వంటలవానిరీతి, మారుతియున్న = భీముఁడుండెడి, వాసము=గృహమును, గుణాభిరామ=ద్రౌపది, డగ్గఱి తద్దర్శనమును.

వ. నిజవృత్తాంతం బెల్ల నెఱింగించి తనరాకచందంబు వివరించి యి
ట్లనియె. 15

శా. కల్యాణీభవదీశ్వరాజ్ఞమహిమం గల్గెన్నిరాఘాటబా
హుశ్లాఘ్యత్వుద్ధతజంతుఘోరవనవాసోదన్వదుల్లంఘనా
కల్యాణాతిశయంబు నాకుఁ దుద వాక్సంకోచనం బేల ని
స్తుల్యత్వద్వరశక్తి గల్గ మన కెందుం దేవసాధ్యార్థముల్.

రా. కల్యాణీ-సంబుద్ధి. భవదీశ్వర - నీపతియైన రామునియొక్క, ఆజ్ఞ మహిమచేత, నిరాఘాట = తడలేని, బాహుళ్యముచేత నత్యుద్ధతములైన జంతువులచేత ఘోరమైన, వన = ఉదకమునకు. "జీవనంభువనంవన" మ్మని అ. వాస = స్థానమైన, ఉదన్వత్ = సముద్రముయొక్క, ఉల్లంఘనా=దాఁటుట యనెడి, కల్యాణ=శుభముయొక్క, అతిశయంబు నాకు, కల్గెనని యన్వయము. త్వదప్వర = నీకుఁ బ్రియుండైన రామునియొక్క, కడమ సరి.

భా. కల్యాణీభవత్ = శుభమవుచున్నట్టి, వనవాసమనెడి, ఉదన్వత్ = సముద్రముయొక్క, దాఁటుటయనెడి, కల్యాణాతిశయంబు, కల్గెనని క్రిందటి కన్వయము, నాకు వాక్సంకోచనం బేల, త్వత్ = నీయొక్క, వర = శ్రేష్ఠమైన, శక్తి = సామర్థ్యము, వల్లన్, అసాధ్య = సాధింపశక్యముగాని, అర్థముల్ = ప్రయోజనములు, లేవు.

క. అతిశీఘ్రమె తెగఁజూడుము
హతగుణు నీద్రోహి నోర్చు నదియే యకటా!
యతివ భవత్ప్రియబాహా
ధ్ధతిదురహంకారు లైనదస్యులచేతల్. 17

రా. హతగుణున్ = చెడ్డగుణముగలవాని, ఈద్రోహిన్ = రావణుని, తెగఁజూడుము = చావంజూడుము, అతివ - సంబుద్ధి, భవత్ప్రియునియొక్క, బాహూద్ధతి=భుజబలము, దస్యుల=శత్రువులయొక్క, చేతలు = దుశ్చేష్టలను ఓర్చునదియే.

భా. ఈపద్యమందును ద్రౌపది భీమునితో ననెడుమాట, ఈద్రోహిన్ = కీచకుని, తెగఁజూడుము=సంహారింపుము, భవత్ప్రియ=నీప్రియురాలైన, అతివ, బాహూద్ధతిచేత దురహంకారులైన, కడమ సరి.

సీ. ఇదియొండు నాపల్కు మదిఁ జేర్చు మాత్మ బ
లఖ్యాతిసంపద ల్దనర వచ్చి

దృఢదర్పు నీద్రోహిఁ దెగటార్చు నీవార్త
వినఁబడినప్పుడ మనవిభుండు
మనతోడఁగూడఁ గ్రమ్మఱ నగణ్యమహావ
నీరాజ్యసౌఖ్యసంచారములకుఁ
జనుట ధ్రువం బిది సమయంబు గావున
నీ వంతవట్టును నెమ్మనమున
ఆ. మఱువ కోయవార్యమానసతీవ్రతా
ధిక్య మేర మీఱు తెగువ కిపుడు
పొరకతునుమవలయుఁ జుమ్ములోలోన న
త్యంతమన్యుసంభ్రమాతిశయము. 18

రా. మనవిభుండు=రాముఁడు, ఈవార్త = నీవిక్కడనుండెడువార్త: వినఁబడినప్పుడ, ఆత్మ=తనయొక్క, బల=సేనలయొక్క, ఖ్యాతిసంపదలుతనర వచ్చి, ఈద్రోహిన్=రావణుని, తెగటార్చును,అనియన్వయము. అవనీరాజ్యము యొక్క, సౌఖ్యసంచారములకు, సమయంబుగావున, పదునాలుగేండ్లు కావచ్చె. గనుక, మఱవక, ఓ, అవార్యమైనమానసమును, సతీవ్రత = పాతివ్రత్యము యొక్క, ఆధిక్యముగలదానా! మేరమీఱుతెగువకున్ = మరణసాహసమున కనుట. చొరక, మన్యు=శోకరోషములయొక్క, "మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి" అని అ. సంభ్రమ = తీవ్రతయొక్క, "సమాసంవేగసంభ్రమా" అని అ. అతిశయము=ఆధిక్యమును, లోలోనఁ దునుమవలయునని యన్వయము.

భా. ఆత్మ=నీయొక్క, బలముచేతనైన, ఖ్యాతిసంపదల్ = అధికప్రసిద్ధులు, తనరన్=ప్రకాశముకాఁగా, ఈద్రోహిన్=కీచకుని, తెగటార్చు-సంహరించునట్టి నీయొక్కవార్తవినఁబడినప్పుడ, మనవిభుండు=ధర్మరాజు, మహాన్=ఘనములైన, వనీరాజీ=వనపంక్తులయందగు, అసౌఖ్య = సౌఖ్యరహితమయిన,

సంచారములకు: జనుట ధువంబు, ఇదిసమయంబుగావునన్ =మనముచేసికొన్న కట్టడ యిది గనుక, మఱువక = ఎచ్చరికదప్పక, ఓయవార్యమానసతీవ్రతాధిక్య-సుబుద్ధి. వారింపశక్యముగాని మానసమందలి తీవ్రతయొక్క-యాధిక్యము గలవాఁడా, లోలోనన్ =రహస్యముగా, అస్య=సింహబలునియొక్క-, సంభ్రమాతిశయమును దునుమవలయుఁజుమ్ము.

ఆ. తగదు మిగుల నిచటఁ దడయఁగ సంకేతి
తం బగుసమయంబు దప్పకుండ
నే దరిగి యరిగెద నీవు నావెంబడి
నడువవలయుఁ దాల్మి సడలనీక. 19

రా. తగదు, సంకేతితంబగుసమయంబు = రాముఁడు మితిఁగట్టిన సమయము, తప్పకుండదిరిగి నే నరిగెదను. నీవు, ఆవెంబడిన్ = నేఁజెప్పినప్రకారమునఁ దెగఁపడుఁ జోరకయుంట. తాల్మిసడలనీక నడువవలయును.

భా. తగదు, సంకేతితంబగు=వచ్చెదననివానితోఁ జెప్పిన, సమయంబు=వేళ, తప్పకుండ, నీవు, తాల్మిసడలనీక కోపములేక=కోపముగలిగినను నారోషమున విజృంభించి పరాక్రమముఁజూపు బయలుపడుదువుగనుక, నావెంబడిన్= నావెంట, నడుపవలయున్=రావలెను.

ఆ. అని పలికి భవద్వరాత్మకు నామాట
యొప్పుగుట కొక గుఱు తొసఁగు మనియె
నిచ్చెఁ దత్పతి ప్రహిత మైనసమ్మిక
యుంగరంబు సతికి నుబ్బు మెఱయ. 20

రా. అనిపలికి, భవద్వర=నీపతియైనరామునియొక్క-, ఆత్మకున్=మనమునకు, నామాట = నేఁజెప్పినమాట, ఒప్పుగుటకున్=నమ్మికయగుటకు, ఒక గుఱుతునొసఁగు మనియెను, తత్పతి=ఆసీతాపతి చేత, ప్రహితమైన=అంపఁబడిన,

నమ్మిక=నమ్మకమునకొఱకైన, ఉంగరంబు = ముద్రికను, సతికిన్=సీతకు, ఇచ్చెను. అనియెను, ఇచ్చెను, అనురెండుక్రియలకును హనుమంతుఁడే కర్త.

భా. అని పలికి, భవత్ = నీయొక్క, వరమైనయాత్మకు, నామాట యొప్పగుటకున్ = నేఁజెప్పినమాట సమ్మతియగునందులకు, ఒక, గుఱుతొసఁగు మనియెన్ = అడయాలము నిమ్మనియెను, తత్పతి = ఆభీమునిచేత, ప్రహితమైన= ఇవ్వఁబడిన, నమ్మికయుంగ్=నమ్మకమును, కరంబు=మిక్కిలియుఁ, సతికిన్=ద్రౌపదికి, ఉబ్బు=సంతోషమును, మెఱయఁగా, ఇచ్చెనని క్రిందటికన్వయము. గుఱుతిమ్మని ద్రౌపదియడిగినను భీముఁ డిచ్చిననమ్మిక ద్రౌపదికి సంతోషముచేసెననుట.

క. అనిలజుఁ డధికతమస్స్థితి
నొనరెడితమి రామదుఃఖ ముడుపుటకు నయం
బునఁ దత్సతీశిరోమణి
గొని చనఁగనియమితదర్పగురుసంభ్రముఁడై. 21

రా. అనిలజుఁడు = హనుమంతుఁడు, అధికతమ=మిక్కిలి యధికమైన, స్థితిన్ = మర్యాదచేత, "మర్యాదాధారణాస్థితీ" అని అ. ఒనరెడి, తమిన్= వేడుకచేత, రామునియొక్క దుఃఖముడుపుటకు, తత్సతీ = ఆసీతయొక్క, శిరోమణినిగొని, చనఁగని = పోవువాఁడై, అమితమైన, దర్ప=గర్వముచేత, గురు = ఘనమైన, సంభ్రమముగలవాఁడై, అరిగెనని మీఁదటిపద్యమునఁ గ్రియ.

భా. అనిలజుఁడు=భీముఁడు, అధికమైన, తమః = అంధకారముయొక్క, స్థితిన్=నిలుకడచేత, తమిన్ = రాత్రియందు, "రజనీయామినీతమీ" అని అ. రామ = ద్రౌపదియొక్క, తత్సతీశిరోమణిక్ = ఆపతివ్రతారత్నమైన ద్రౌపదిని, నియమిత = అణఁపబడిన, కడమ సరి.

క. పోరికిఁ దివిరి యరిగె బ
ల్బీరముచే వనవిఘాతలీల నెఱపుచున్

ధీరత దనరఁగ లంకా
ద్వారగతుం డగుచుఁ బేర్చె వైరివధరతిన్. 22

రా. బల్విరముచే. వనవిఘాతలీల = అశోకవనభంగక్రియను, సెఱపుచు. తనరఁగ, లంకా=లంకయొక్క, ద్వారమును, గతుండగుచున్=పొందినవాఁడై, కడమ సరి.

భా. బల్విరముచేవన్=అహంకారసారమును, ఆవిఘాతలీల సెఱపుచును, కలంక=అపవాదమునకు, అద్వార=ప్రవేశహేతువుగాని, గతుండు = గమనము గలవాఁడు, అగుచున్, గూఢగమనుఁడై యనుట, అపవాదమనఁగా, భీమునిచేతఁ బాండవులకుఁ దిరుగ వనవాసప్రాప్తియగెడి యపవాదము. అది ప్రకాశగమనమైన వచ్చును. వైరివధమందగు, రతిని = వేడుకను, పేర్చెన్ = పెంచెను.

వ. అంత. 23

ఉత్సాహ. తమముచే నొకించుకంగనుఁ దలము గానమి న్నితాం
తము నిజాంగనాశనఫలదర్పకోపక్లృప్తసం
భ్రమముతోడఁ దస్సుఁ జెనకఁ బరఁగుసింహబలులస
త్సమరమతులలీల మెఱయఁ జంపెఁ జిత్రవధరతిన్.

రా. తమముచేన్=అజ్ఞానముచేత, తలము గానమిన్ = స్వరూపమును, దెలియమిచేత, నిజాంగ = తమశరీరములయొక్క, నాశనము ఫలముగాఁగల, దర్ప = గర్వముచేతను, కోపముచేతను, క్లృప్త = చేయఁబడిన, సంభ్రమము. తోడన్ = సంభ్రమముగలవారై, చెనకఁబరఁగు, సింహబలులన్ = సింహముల యొక్క బలమువంటి బలముగలవారిని, సత్సమరమతులన్=లెస్సయుద్ధమందుల బుద్ధిగలవారైన రాక్షసులను, చంపెను.

భా. తమముచేన్ = చీఁకటిచేత, తలముగానమిన్ = స్త్రీపురుషుల స్వరూపముగానరాకుండుటచేత, "అథస్స్వరూపయోరస్త్రీతలంస్యా" త్తని అ.

నిజాంగనా=ద్రౌపదియందలి, ఆశను=అపేక్షచేత, ఫల=నిష్ఫలమైన, దర్పకోప క్లిష్ట=మన్మథకృతమైన, సంభ్రమముతోడన్=అధికభ్రమతోడఁగూడి, తన్నుఁ జెనకఁబరఁగు సింహబలుని, లసత్సమరము, అతులలీలచేత మెఱయ, చంపెను.

వ. తదనంతరంబ మఱియును. 25

ఆ. శక్తిమత్తదనుజసంఘ మక్షాంతమై
పొలిసెఁ బవనపుత్త్రుభుజబలమున
సతనికాంతకాగ్రహప్రేరణంబుచేఁ
గరము కీడొనర్పఁ గడఁకఁ జేసి. 26

రా. శక్తి = బలిమిచేత, మత్త=మదించిన, దనుజ=రాక్షసులయొక్క, సంఘము=సమూహము, అక్షాంతమై = అక్షకుమారుఁడు కడగాఁగలదై, పవన పుత్త్రు = హనుమంతునియొక్క, భుజబలమునన్ = పరాక్రమముచేత, పొలిసెన్=నొచ్చిపోయెను, అక్షకుమారసహితముగా నొచ్చెననుట, అంతక=యముని సంబంధమైన, ఆగ్రహముయొక్క, ప్రేరణంబుచేన్ = యమప్రేరణచేత, అతనికిన్ = ఆ హనుమంతునికి, కీడొనర్పఁగడఁకఁజేసి = కీడుచేసెద నను యత్నము నడపుటచేత, పొలిసె నని యన్వయము.

భా. శక్తిమత్ = బలిమిగల. తదనుజసంఘము = కీచకు ననుజసమూహము, అక్షాంతమై=ఓర్పులేనిదై, అతనికాంతకున్=భీముని స్త్రీయైన ద్రౌపదికి, కీడుచేసి, పవనపుత్త్రుభుజబలమునన్=భీమునిబలముచేత, పొలిసెను.

తే. విబుధకంటకకీచకవిపినమునకు
దావవహ్ని గా నాత్మప్రతాపమహిమ
నెఱపె వాయుజుఁ డన్యుల కెఱుకపడక
యుండ లోలోనఁ బొగడె బుధోత్కరంబు. 27

రా. విబుధకంటక=రాక్షసుల నెడి, కీచకవిపినము నకున్=వెదురుటడవులకు. "వేణవః కీచకాస్తే స్యు ర్యేస్వనంత్యనిలోద్ధతాః" అని అ. దావవహ్నిగా వాయుజుండు ప్రతాపమహిమను చెలఁగెను, బుధోత్కరంబు=దేవసమూహమును, "జ్ఞాతృచాంద్రిసురాబుధాః" అని వై. అన్యులకున్=శత్రువులైనరాక్షసులకు, ఎఱుఁగఁబడకుండ లోలోనఁ బొగడెను, రావణభీతులు గనుక.

భా. విబుధకంటక=సజ్జనద్వేషులైన, కీచకుల నెడి, విపినమునకున్=అడవికి, దావాగ్నిభంగిని వాత్మప్రతాపమహిమను చెలఁగెను, వాయుజుఁడు, అన్యులెఱుఁగకుండ, లోలోన=రహస్యముగా, చెలఁగెను, పొగడెను బుధోత్కరంబు.

తే. తత్సహోదరసంప్రవర్తనము జరిగె
నప్పురములోనగూఢమై యంత నేఁడు
ముగిసివచ్చె దానవరాజి మోదకాల
మనుచు సంతస మందె వాతాత్మజుండు. 28

రా. తత్ = ఆహనుమంతునియొక్క, సహః = బలిమివల్లనైన, "ద్రవిణంతరస్సహోబలశౌర్యాణి" అని అ. దర = భయముయొక్క, "దరోస్త్రియాంభయేశ్వభ్రే" అని అ. సంప్రవర్తనము = వృత్తాంతము, అప్పురములోను = లంకయందు, అగూఢమై, జరిగెను, అంత, దానవ = రాక్షసులయొక్క, రాజి = పంక్తులయొక్క, మోదకాలము = సంతోషకాలము, నేఁడు = ఈప్రొద్దు, ముగిసివచ్చె ననుచు, వాతాత్మజుండు = హనుమంతుఁడు, సంతసమందెను = సకలరాక్షసులను నేఁడే సంహరించెద నని తలంచెను.

భా. తత్సహోదర= ఆభీమునితోఁబుట్టులైనధర్మరాజాదులయొక్కయు, సంప్రవర్తనము = నడక, అప్పురములోనన్ = విరాటపట్టణమందు, గూఢమై= ప్రచ్ఛన్నమై, జరిగెను = నడచెను, అంతను, ఏఁడు = అజ్ఞాతవాససంవత్సరము, ముగిసివచ్చెను, దానన్ = అముగియుంటవలన, వర=శ్రేష్ఠమైన, ఆజి=యుద్ధము

చేతనైన, మోద కాలము=సంతోషకాలము, అనుచు, వాతాత్మజుండు=భీముఁడు, సంతసమందెను, అజ్ఞాతవాససంవత్సరము ముగిసె గనుక విజృంభించి యుద్ధమునందు శత్రుసంహారముచేసి రాజ్యము చేకొనవచ్చునని సంతోషపడె ననుట.

సీ. వ్యర్థఁ జేయుతత్సత్త్వవార్తాశ్రుతినిగ్లేశ
పడుచుఁ దత్సంగరభంగపరత
నుత్తమద్రవిణసంపత్తిపౌలస్త్యుండు
దుర్యోధనుఁడు రోషదూషితుండు
తత్పురిలోపల ధర్మజభీమసం
క్రందనజయముల కలిమి యెంచి
జనులు మెచ్చఁగఁ జేయు శౌర్యాఢ్యునాహవ
కృతిసుశర్మబలోపచితధనుఃప్ర
తే. ణాంచితులితాంబునిధి మేఘనాదుఁ బనిచె
నతఁడు నేఁగి హరిస్నుతోఁ బ్రాజిఁ బట్టె
నవ్విరటుఁడాసిగెలుపుఁ బ్రొవ్వుభటులు
దన్మహోగ్రగణాగ్రహోద్భటత నడువ. 29

రా. తత్ = ఆ హనుమంతునియొక్క, సత్త్వవార్తా = బలవృత్తాంతము యొక్క, శ్రుతిని = వినుటచేత, తత్సంగర = ఆహనుమంతుని యుద్ధముయొక్క, భంగపరతన్ = చెఱుచుటకోఱకనుట, ఉత్తమమైన, ద్రవిణసంపత్తి = బలసంపత్తి కలవాఁడు, దుర్యోధనుఁడు = పోరశక్యముగానివాఁడు, పౌలస్త్యుండు = రావణుఁడు, తత్పురిలోపల, ధర్మజ = వింటివలనఁ బుట్టిన, భీమ = భయంకరములైన, సంక్రందనజయముల = ఇంద్రజయములయొక్క, ఆహవకృతిన్ = యుద్ధక్రియయందు, సు = లెస్సైన, శర్మన్ = సుఖముగలవాని, అనాయాసముగ యుద్ధములు సేయువానిననుట, బలముచేత, ఉపచిత = వృద్ధిఁ బొందింపఁబడిన,

నమ్మిక=నమ్మకముకొఱకైన, ఉంగరంబు = ముద్రికను, సతికిన్ = సీతకు, ఇచ్చెను. అనియెను, ఇచ్చెను, అను రెండు క్రియలకును హనుమంతుఁడే కర్త.

భా. అని పలికి, భవత్ = నీయొక్క, వరమైనయాత్మకు, నామాట యొప్పగుటకున్ = నేఁజెప్పినమాట సమ్మతియగుటకొఱకు, ఒక, గుఱుతొసఁగుమనియెన్ = అడయాలము నిమ్మనియెను, తత్పతి = ఆభీమునిచేత, ప్రహితమైన= ఇవ్వఁబడిన, నమ్మికయున్ = నమ్మకమును, కరంబు= మిక్కిలియు, సతికిన్ = ద్రౌపదికి, ఉబ్బు=సంతోషమును, మెఱయఁగా, ఇచ్చెనని క్రిందటికన్వయము. గుఱుతిమ్మని ద్రౌపదియడిగినను భీముఁడిచ్చిననమ్మిక ద్రౌపదికి సంతోషముచేసెననుట.

క. అనిలజుఁ డధికతమస్స్థితి
నొనరెడితమి రామదుఃఖ ముడుపుటకు నయం
బునఁ దత్సతీశిరోమణి
గొని చనఁగనియమితదర్పగురుసంభ్రముఁడై. 21

రా అనిలజుఁడు = హనుమంతుఁడు. అధికతమ=మిక్కిలి యధికమైన, స్థితిన్ = మర్యాదచేత, "మర్యాదాధారణాస్థితీ" అని అ. ఒనరెడి, తమిన్ = వేడుకచేత, రామునియొక్క దుఃఖముడుపుటకు, తత్సతీ = ఆసీతయొక్క, శిరోమణినిగొని, చనఁగని = పోవువాఁడై, అమితమైన, దర్ప=గర్వముచేత, గురు = ఘనమైన, సంభ్రమముగలవాఁడై, ఒరిగెనని మీఁదటిపద్యమునఁ క్రియ.

భా. అనిలజుఁడు=భీముఁడు, అధికమైన, తమః = అంధకారముయొక్క, స్థితిన్=నిలుకడచేత, తమిన్ = రాత్రియందు, "రజనీయామినీతమీ" అని అ. రామ = ద్రౌపదియొక్క, తత్సతీశిరోమణిన్ = ఆపతివ్రతారత్నమైన ద్రౌపదిని, నియమిత = [illegible]ఁబడిన, కడమ సరి.

క. పోరికిఁ దివిరి యరిగె బ
ల్బీరముచే వనపిఘాతలీల నెఱపుచున్

వ. అంత 30

ఉత్సాహ. సర్వపూజ్యు డైనిజాజ్ఞ జరుగ నాతనిం జటా
యుర్విఘాతి యమరణక్రియోత్కతాసహాయుఁ డై
పర్వుచు విడిపించెఁ దద్విపక్షమృత్యువాల ము
గ్దర్వుఁ డగుచు శుష్మదీపితముగఁ జేసి వేడ్కతోన్.

రా. సర్వపూజ్యుడై, నిజాజ్ఞ = తనయాజ్ఞ, జరుగ, ఆతనిన్ = హనుమంతుని, జటాయుర్విఘాతి = రావణుఁడు, అమరణ = మరణరహితమైన, క్రియా = ప్రయోజనమందుఁగల, చంపుటతక్క నేమైన నొకదండన చేయుటయం దనుట, ఉత్కతా = ఉత్సుకత్వమే, సహాయుఁడై = ఔత్సుక్యముతోఁ గూడినవాఁడనుట, తత్ = ఆ, విపక్షమృత్యు = విపక్షులకు మృత్యువయిన హనుమంతునియొక్క, వాలము = తోఁకను, శుష్మ = అగ్నిచేత, "బర్హిశ్శుష్మాకృష్ణవర్త్మా" అని అ. దీపితముగఁ జేసి విడిపించెను.

భా. సర్వపూజ్య = సకలజనపూజ్యమైన, ఐనిజ = యమపుత్రుఁడైన ధర్మరాజుయొక్క, ఆజ్ఞ, ఆతనిన్ = విరటుని, జటాయుర్విఘాతి = జటాసురవైరియయిన భీముఁడు, యమ = నకుల సహదేవులయొక్క, రణ = యుద్ధముయొక్క, క్రియయందుఁగల, ఉత్కతా = ఉత్సాహమే, సహాయముగాఁగలవాఁడై, తత్ = ఆవిరటునియొక్క, విపక్ష = శత్రువులకు, మృత్యువైనవాఁడు, భీమునికి విశేషణము. ఆలము = యుద్ధమును, శుష్మ = పరాక్రమముచేత, "ద్రవిణాంతరస్సహో బలశౌర్యాణి స్థామశుష్మంచ" అని అ. దీపితముగఁ జేసి, ఆతని విడిపించె నని క్రింది కన్వయము.

సీ. మహితధర్మనియమ మాహాత్మ్యభూతన
యానుగ్రహాభిగుప్తాంగుఁ డగుచు

శూరోత్తముఁడు వాయుసుతుఁ డంత నిల కతి
గాఢప్రమోదసంఘటనదొరక
లంకపెం పెల్ల డీల్పడఁజేసె నిశ్చలజయ
వైభవోదయ మహావాలహస్త
చండహేతివిలాస సరభసగ్రస్తస
మస్తవిద్వేషిధామౌఘుఁ డగుచు
ఆ. సత్యనల్పదర్ప మమర విపక్షయూ
థపునిఁ బట్టి బలకదంబకమును
సరకుఁగొనక ప్రబలసత్త్వసాహసములు
చూపఁబడుఁ గరంబు చోద్యపడుప. 32

రా. మాహాత్మ్యముగల, భూతనయా=సీతయొక్క, అనుగ్రహముచేత, అభిగుప్త=రక్షింపఁబడిన, అంగముగలవాఁడౌచు, వాయుసుతుఁడు = హనుమంతుఁడు, ఇలకున్=భూమికి, దొరకునట్లుగా, నిశ్చలజయవైభవోదయముగల, మహా, వాలహస్త=పుచ్ఛమందున్న, "వాలహస్తశ్చవాలధిః" అని అ. చండహేతివిలాస=తీవ్రాగ్నిప్రకాశముచేత, సరభసగ్రస్త = శీఘ్రముగా దహింపఁబడిన, సమస్తవిద్వేషులయొక్క, ధామౌఘుఁడగుచున్ =గృహసమూహములు గలవాఁడౌచు, "గృహదేహత్విట్ప్రభావాధామాని" అని అ. దర్పము = తనగర్వము, అమరవిపక్షయూథపుని=రావణుని, పట్టిని=రావణుని కుమారుఁడైన యింద్రజిత్తును, సరకుఁగొనక ప్రబలఁగా, లంకపెంపుసెల్ల డీల్పడఁజేసె నని యన్వయము.

భా. మహితమైన, ధర్మ=యమునియొక్క, నియమ = కట్టడయొక్క, మాహాత్మ్యమువలన, భూత=పొందఁబడిన, "భూప్రాప్తౌ" అని ధాతువు, నయ=నీతియొక్క, అనుగ్రహ=అనుకూల్యముచేత, అభిగుప్త = దాఁపఁబడిన, అంగముగలవాఁడౌచు, వాయుసుతుఁడు = భీముఁడు, అంత నిలక=అవిరటునిఁ, విడిపించినమాత్రానసే నిలుపక, సంఘటనచేత, దొర=విరటునియొక్క, కలంక

పెంపెల్ల = విచారాతిశయమునంతయును, డీల్పఱిచెన్ = శమింపఁజేసెను, వైభవోదయమునకు, మహత్ = అధికమైన, ఆవాల = పాదయిన - స్థానమైన దనుట. "స్యాదాలవాలమావాల" మ్మని అ. హస్తమందున్న, చండహేతి విలాసముచేత, "రవేరర్చిశ్చశస్త్రంచ వహ్నిజ్వాలా చ హేతయః" అనిఅ.నరభస మానట్లుగా, గ్రస్త=మ్రింగఁబడిన, విద్వేషిధామాఘుఁడగుచు=శత్రుప్రతాప సమూహముగలవాఁడగుచు, విపక్షయూథపుని = సుశర్మను, పట్టి = పట్టుకొని, కలంకపెంపెల్ల డీల్పఱిచె నని క్రిందటి కన్వయము.

క. ఈగతి దక్షిణదిశయం
దాగోగ్రహదుష్టచేష్టు నధిపప్రమదై
కాగారికు నిర్ధామునిఁ
గా గర్వ మడంచి విడిచె గాడ్పుకొడుకొగిన్. 33

రా. ఈగతిన్, దక్షిణదిశయందున్ = అన్నిదిక్కులను కపులు వెదకఁ బోయినారు గనుక నందులో దక్షిణపుదిక్కనదనుట, ఆగః = పాపము చెడి, గ్రహ=భూతావేశముచేత, దుష్టమైన చేష్టగలవాని, అధిప = రామునియొక్క, ప్రమదకున్ = సీతకు, "ప్రమదాభామినీకాంతా" అని అ. ఏకాగారికుని = చోరుఁడైనవాని, సీత నపహరించినవాని ననుట, నిర్ధామునిఁగా = గృహ రహితునిఁగా, లంకను గాల్చెఁగనుక, గర్వమడంచి విడిచెను, గాడ్పుకొడుకు = హనుమంతుఁడు.

భా. ఈగతిన్=ఈప్రకారమున, దక్షిణదిశయందు, ఆ-గోగ్రహదుష్ట చేష్టుని = ఆదక్షిణగోగ్రహణము చేసినసుశర్మను, అధిప = ఏలికయైన విరటుని యొక్క, ప్రమదమునకు, ఏకాగారికుని = చోరుఁడయినవాని 'చోరైకాగారి కస్తేన దస్యుతస్కరమోషకాః" అని అ. నిర్ధామునిఁగాన్=నిస్తేజస్కునిఁగా, గర్వమడంచి విడిచెను, గాడ్పుకొడుకు = భీముఁడు.

తే. ఇట్లు రిపుభయంకరబలోద్దీర్ణుఁ డగుచు
నవనిజశుభ ప్రవృత్తిమానవవిభునకుఁ
బరమసంతోష మొనరింప మరలెఁ బురికి
హర్ష మొదవంగ సప్రభుం డగుచు నతఁడు. 34

రా. అవనిజ=సీతయొక్క, శుభప్రవృత్తిని = శుభవార్తచేత, పురికిన్ = లంకకు, హర్ష మొదవంగన్ = తిరిగిపోఁగంటిని గా నని సంతోషముగాఁగా, సప్రభుండగుచున్ = ప్రభాసహితుఁడై, మరలెను = క్రియ.

భా. నవమైన, నిజ = తనయొక్క, శుభప్రవృత్తి=శుభప్రవర్తనము, వంటలుగాక యుద్ధమును జేయుం ననుట వింత యనఁగా, సప్రభుండగుచున్ = ప్రభువుతోఁ గూడుకొని, పురికి మరలెను.

వ. అట్టిసమయంబున. 35

క. ఉత్తరగోగ్రహరిపుసుమ
హత్తరవార్తాప్రచార మప్పురిప్రజకున్
దత్తామోదంబై బల
వత్తరతాపమును మదిని వర్తిలఁ జేసెన్. 36

రా. ఉత్తరగ=ఉత్తరపుదిక్కుఁగూర్చి పోవునట్టి, ఉగ్ర=భయంకరుఁడైన, హరిపు = వానరశ్రేష్ఠుఁడైన హనుమంతునియొక్క, సుమహత్తర = మిక్కిలిఁ దఱచైన, వార్తాప్రచారము = ప్రసంగము, అప్పురిప్రజకున్ = లంకలోనివారికి, దత్తమైన, ఆమోదంబై=హర్షముగలదై, "ఆమోదోహర్ష గంధయోః" అని అ. తాపమును, నివర్తిలఁజేసెను = పోఁజేసెను.

భా. ఉత్తరగోగ్రహరిపు = ఉత్తరగోగ్రహణముచేసిన దుర్యోధనుని యొక్క, వార్తాప్రచారము=వృత్తాంతము, అప్పురిప్రజకున్ = అవిరాటరాజు

పట్టణములోనుండుజనులకు, దత్త = ఇయ్యఁబడిన, ఆమోదంబై = సంతోష రహితమై, బలవత్తరతాపమును, మదిని, వర్తిలఁ జేసెను, మనసు కలఁగఁజేసె ననుట.

ఉ. ఆతతవేగయానమున నంతట నావిలసద్బలుండు గో
త్రాతనయాభిదర్శనవిధానముదంచితవృత్తి యై సము
ద్యోతిల నేఁగి కాంచి రయమొప్పఁగఁ బల్కె నృపాలసూను ని
ర్ఘాతతరాఘు నుత్తరుగురుస్ఫుటసంభ్రమచిత్తుఁ జేయుచున్.

రా. ఆతతవేగ = అధికవేగముగల, యానమునన్ = గమనముచేత, ఆ, విలసద్బలుండు = లెస్సబలిమిగలహనుమంతుఁడు, గోత్రాతనయా = సీతయొక్క, "గోత్రాకుః పృథివీపృథ్వీ" అని అ. అభిదర్శనవిధాన = సందర్శనవిధిచేతనైన, ముత్ = సంతోషముచేత, అంచిత = ఒప్పెడి, వృత్తియై = వర్తనగలవాఁడై, సముద్యోతిలన్ = సముద్యోతించునట్లు, నృపాలసూనుని = రాముని, నుత్త = పోమొత్తఁబడిన, రుక్ = తాపముగలదై, ఉరు = ఘనమునై, స్ఫుటమైన సంభ్రమముగల చిత్తముగల వానింగాఁ జేయుచును బల్కెను.

భా. ఆతతవేగ, యానమునన్ = రథముచేత, "యానంగతౌ వాహనేచ" అని వి. అవిల = అమలమైన, సద్బలుండు = సత్త్వముగలవాఁడు, గోత్రాత = గవాధ్యక్షుఁడు-కీలారము పారుపత్తెముగలవాఁడనుట, నయ = నీతిచేతనైన, అభిదర్శనవిధానము, నయమనఁగా ద్వారపాలాదుల యుపసరణము, ఉదంచితమైనవృత్తియై = మర్యాదగలదై, సముద్యోతిలన్ = శోభిల్లఁగను, ఏఁగి, కాంచి = పొడగని, నిర్ఘాతతర = మిక్కిలిలేని, అఘు = దుఃఖముగల వాని, ఉత్తరుఁడనెడు విరాటపుత్త్రుని, గురుస్ఫుట = మిక్కిలిఁ బ్రకాశమైన, సంభ్రమ = ఆగ్రహముగల, "సమాసువేగసంభ్రమా" అని అ. చిత్తముగల వానిఁగాఁ జేయుచును బల్కెను.

సీ. వ్యథ లెల్లఁ దీఱ దేవరమహామహిమ వి
లోకింపఁ గంటి నస్తోకగుణాతఁ
బరఁగుభూమిజనాధిపతనయాయకలంక
నున్న దిశాంతద్విషన్నికాయ
వెసమన మొదవులాలసమానకురుబల
యత్నావరుద్ధంబు లగుచుఁ జనని
తాంతాకులీభవత్ప్రాణవాయువులతో
వనరెడునేను నివ్వార్తఁ జెప్పఁ

ఆ. బౌలు తెంచితి నని ప్రత్యభిజ్ఞానస
మర్పణమున నతనిమదియొడఁబడఁ
దా నెఱిఁగినకొలఁది నానారివృత్తాభి
ధానకథ లొకింతతడవు నడపె. 38

రా. దేవరయొక్క మహిమ చేత, భూమిజను = సీతను, విలోకింపఁ గంటిని = చూచితిని. "దృష్టాసీతేతితద్వతః" అన్నాఁడుగనుకఁ గంటి ననెడిపదము ముందుగాఁ జెప్పినాఁడు, ఆధి = మనోవ్యథయందు, పతన = పాటుగలది, తన్మగ్న యనుట, ఆయక = ఆయమసీత, లంకను = లంకయందు, శాంతద్విషన్ని కాయ = అణఁపఁబడినశత్రుపుంజము గలవాఁడా — సంబుద్ధి. మనము, వెసను = వేగిరముగ, ఒదవులాలసను = ఒదవెడికోఱికే, మానక, ఉరు, బల = బలవంతమైన, యత్నముచేత, అవరుద్ధంబులగుచుఁ జనని, తాంత = బడలినవై, ఆకులీభవత్ = వ్యాకులములౌచున్న, ప్రాణవాయువులతోఁడఁగూడ, వనరెడును = విలపించుచున్నది, మనము వత్తు మని బలవంతమునఁ బ్రాణమును బెట్టుకొని యున్నదనుట, ఏను = నేను, ప్రత్యభిజ్ఞాన = గుఱుతుయొక్క - ఆయన శిరోరత్నముయొక్క, అభిధాన = చెప్పెడునందుగల, కథలు = మాటలును, ఒకింతతడవు = ఆయనకు సమ్మతమయ్యెడుపర్యంతము, నడపెను.

భా. దేవరమహామహిమను విలోకింపఁగంటిని, భూమిజనాధిపతనయా-సంబుద్ధి. అకలంకమానస్థ్సుగా, నున్న = పోమొత్తఁబడిన, దిశాంత = దిగంతములయందుఁగల, ద్విషన్నికాయ=శత్రుసమూహముగలవాఁడా, ఇది స్తోత్రరూపముగా యుద్ధమునకుఁ బురిగొల్పుట, మన మొదవులు = ఆవులు, అలసమాన = మిక్కిలియుఁ బ్రకాశింపుచున్న, కురుబలయక్షములచేత నవరుద్ధంబులగుచుఁ, చనక్=పోఁగా, నితాంత = మిక్కిలి, ఆకులీభవత్ = తొట్రుపడుచున్న, ప్రాణవాయువులతో, వనరెడు=వనరుచున్న, నేను, ప్రత్యభిజ్ఞాన=గుఱుతులయొక్క. సమర్పణమునన్ = తెలుపుటచేతననుట, నానావిధములైన, అరి = శత్రువులయొక్క, వృత్త=వర్తనలయొక్కయు, అభిధాన = పేళ్లయొక్కయు, కథలు నడపెను, తానెఱిఁగినకొలఁదిని గురుబలముగా గుఱుతులు సెప్పెననుట.

వ. పదంపడి యిట్లనియె. 39

రా. మఱియు హనుమంతుఁ డనెడుమాట.

భా. కీలారమువాఁడు మఱియు నుత్తరునితో ననెడుమాట.

ఆ. అలఘుమాననీయబల విడిపింపుమా
యావులబలు మేటిగ్గైనతపప
హారిఁ గలుపకలుషితాత్మునుయోధను
న్మదవిమూఢుదురమునను వధించి. 40

రా. అలఘుమాన-సంబుద్ధి. మాయావులబలుమేటి=మాయావంతులలో శ్రేష్ఠుఁడయినవాని, సుయోధ = మంచియోధులను, నత్ = ఓడించెడునట్టి, మదముచేత విమూఢుఁడయినవాని, తపపహారిని = సీతాపహారి యైనరావణుని, వధించి నీయబలను విడిపింపుము.

భా. అలఘుమానసీయబల-సంశుద్ధి. తదపహారిని=ఆయాగావులనపహరించిన వాని, సుయోధనుని = దుర్యోధనుని, వధించి యాయావులను విడిపింపుమా యని యన్వయము.

ఆ. విను మొకింత దడసినను గార్య మీఁకఁ దప్పుఁ
గాన వేగఁ గదలి వాని గెలుము
గర్వయుక్తదనుజకర్ణభీష్మేష్వాస
గురురణాతిమహిమఁ గరము మించి. 41

రా. వేగక = ఉ.యానసే, కదలి, గర్వయుక్తు లయినదనుజులకు కర్ణభీష్మ = శ్రవణకఠోరమైన, ఇష్వాస = వింటియొక్క, గురురణ=అధికగుణ ధ్వనియొక్క, "రణోస్త్రీయుధినాధ్వనా" అని నానార్థరత్నమాల. అతిమహిమ చేత, వానిక, రావణుని, గెలుము.

భా. వేగక కదలి = శీఘ్రముగాఁబోయి, గర్వయుక్ = గర్వముతోఁ గూడిన, తదనుజ = దుశ్శాసనునియొక్కయు, కర్ణ, భీష్మ, ఇష్వాసగురు= ద్రోణునియొక్కయు, రణాతిమహిమను మించి, వాని=దుర్యోధనుని, గెలుము.

క. అకట భవద్గురుసేనా
దిక మిపు డేమియుఁ బురస్థితిం బరఁగమి ని
న్నొకయించుకయును గుఱిసే
యక యిమ్మెయిఁ జెనకి తలఁకఁ డతఁడు సెడు మదిన్. 42

రా. అకట, భవత్ = నీయొక్క, గురు=ఘనమైన, సేనాదికము, పురస్థితిం బరఁగమిని = ముందరఁగనిపింపకుండుటచేత, ఇమ్మెయిఁ జెనకి = ఈలాగు ద్రోహము చేసియు.

భా. అకట, భవద్గురు = నీతండ్రియు, సేనాదికము=సేన మొదలైన చతురంగబలములును, పురస్థితింబరఁగమిని=పట్టణములో లేకయుండుటచేత, అతఁడు= దుర్యోధనుఁడు, ఇమ్మెయిఁ జెనకి= ఈలాగు చెనకియు, తలఁకఁడు.

ఆ. అని యతండు దీపితౌద్ధత్యభాషలు
వలుకఁ దనబలంబుకొలఁదిగాన
కధిక మై తనర్పనాహవోత్సాహంబు
పూనె రాచపట్టి మేనువాంగ. 43.

రా. అని, అతఁడు = హనుమంతుఁడు, పలుకన్, తనబలంబుకొలది, కానకున్ = అడవికి, అధికమైతనర్పన్, రాచపట్టి = రాముఁడు, ఆహవోత్సాహంబును బూనెను.

భా. అతఁడు = గొల్లవాఁడు, పలుకన్, బలంబుకొలఁది గానక = బలాబల చింతలేక, రాచపట్టి = ఉత్తరుఁడు. పూనెను.

సీ. ఈరీతిఁ బగఱపై నేఁగ ససంభ్రమ
స్వాంతుఁడై తద్వేళ యంత నరయ
జోకమై దొరకెఁ దచ్ఛుభలగ్నమటిజిష్ణుఁ
డాయుత్తరుఁడు జయయాత్రఁగదలె
మహనీయశుద్ధాంత మంజులాస్యప్రవ
ర్తనగురుభావార్హ తనువికారు
ననఘుడుత్రాచారమునకు నానాకీశ
సంతతిఁ గొని యాత్రసలుపువాని

తే. నానృపాలకుమారకు నంతట రణ
సాధ్వసమశక్తికతమున సంశ్రయించె
దృష్టి కరుదైన యొకవింతతేజ మమరఁ
రిపులయౌద్ధత్యవప్పలశ్రేణి మెఱయ. 44

రా. అంతనరయన్ = లెస్సగా విచారింపఁగా, తత్ = ఆయాత్రకు, శుభలగ్నముదొరకెను అతి, జిష్ణుఁడు = జయశీలుఁడు, ఆయుత్తరుఁడు = శ్రేష్ఠుఁ డయినరాముఁడు, యాత్రఁగదలెను, మహనీయమైన, శుద్ధాంత = సీతయొక్క

యనుట, ఇందునుఁ బ్రయోగము. "కుందస్మితం కుటిలకుంతల మిందుచూడం ఛందశ్శిఖాభరణచారుపదారవిందం, కందర్పదర్పకలికాంకురకాల మేఘ మంతః పురంపురరిపోరవలోకయామః" అని శ్రీశంకరాచార్యులశ్లోకము. మంజులమైన యాస్యప్రవర్తనచేత, గురు=ప్రేగైన, భావ=అభిప్రాయమునకు, అర్హ=తగిన, తనువికారముగలవాని, సీతావిరహమునఁ గృశత్వపాండుత్వములు గలవాని ననుట, తత్రాచారమునకుఁ=యుద్ధమునకు, నానా=బహువిధమైన, కీశసంతతిఁ గొని = వానరసమూహమును జేర్చుకొని, 'మర్కటో వానరః కీశః' అని అ. యాత్రసలుపువాని, ఆనృపాలకుమారకుని = రాముని, రణమునకుఁ, సాధు= సమర్థమైన, అసమశక్తికతమున, ఒకవింత తేజము, అమరరిపు = రాక్షసుల యొక్క, లయ=సంహారమందు, ఔద్ధత్యవంతమైన, బలశ్రేణి = సేనాసమూహము, మెఱయఁగా, తేజము సంశ్రయించెను.

భా. యంతను "యంతాసూతః క్షత్తాచసారథిః" అని అ. అరయఁగా తత్=ఆయుత్తరునియొక్క, శుభ = శ్రేయస్సునందు. లగ్నమైనమతిగల వాఁడు జిష్ణుఁడు దొరకెను, మహనీయమైన, శుద్ధాంత = అంతఃపురమందు, మంజు = మనోహరమైన, లాస్యప్రవర్తన=నృత్తగీతాదిప్రచారములకు, గురు భావ=గురువౌటకు, అర్హమైన తను వికారముగలవాని=పేడివానిననుట, ఆనా కీశసంతతిని = అర్జునుని, క్షత్తృ = సారథియొక్క, ఆచారమునను, కొని = చేకొని, ఉత్తరుఁడు జయయాత్రఁగదలెను, అంతటఁ, ఆనృపాలకుమారకుని= ఉత్తరుని, రిపుల = దుర్యోధనాదులయొక్క, బలశ్రేణి మెఱయఁగా, సాధ్వసము, సంశ్రయించెను=పొందెను.

సీ. అతనిసముద్వేగ తతచేష్టమాననా
నాకీశసంతతి నలుపు మెఱసి
పంతంబు లాడియు నెంతయు నాత్మస్వ
భావప్రభావసంప్రకటనోక్తి

నలరించియును ముదితాత్ముఁ గావించుచు
నారాచకోమరుని యంతఁ గాఁగఁ
గైకొని ప్రస్తుత ఘనయుద్ధకార్యంబు
నిజబాహుబలమున నిర్వహించు
తే. పూన్కితో వీరరసలక్ష్మి వొదల నడచె
నాయనఘవర్తనునిశివాఖ్యతరునిహిత
మైననిజధర్మమును జూపి యధికమోద
సహితుఁ జేయుచుఁ దత్పరిగ్రహము మెఱయ. 45

రా॰ అతని, సముద్వేగ=సంతోషవేగముతోఁగూడునట్లుగా, తత, చేష్ట మాన = చేష్టింపుచున్న, నానా, కీశసంతతి=వానరసమూహము ఆరాచకోమరుని, నియంతఁగాఁగన్=నియామకునిఁగా, శివాఖ్యతరుని=మిక్కిలి శుభమైన నామధేయముగలవాని, నిజధర్మమును=మర్కటజాతిధర్మమును, చూపి, తత్= ఆరఘునాథునియొక్క, పరిగ్రహము మెఱయ నడచెను, కడమ సులభము.

భా॰ అతని=ఉత్తరునియొక్క, సముద్వేగ=భయముయొక్క, తత=ఘనమైన, చేష్ట, మానన్=మానుటకై, ఆనాకీశసంతతి = ఇంద్రుఁడు, రాచకొమరుని, యంతఁగాఁగన్=స్వారథినిగా, ఆయనఘవర్తనుని=ఉత్తరుని, శివాఖ్యతరు=శమీవృక్షమందు, నిహితమైన, నిజధర్మమును=గాండీవమును, చూపి, తత్పరిగ్రహము మెఱయన్=అవిల్లు పుచ్చుకొనియనుట, నడచెను, కడమ సరి.

ఆ. రామవిభుఁడు జిష్ణుఁ డీమాడ్కిఁ జని యను
సృతమనోరథహరిగతి నలరుచుఁ
ద్వరితగతివిరోధివాహినీవరవిజృం
భణము గరము గానఁబడఁగ డాసె. 46

రా॰ జిష్ణుఁడు = జయశీలుఁడు, రామవిభుఁడు, అనుసృత=అనుసరింపఁబడిన, మనోరథముగల, హరి=వానరులయొక్క,గతిన్,అలరుచున్, త్వరితగతి

విరోధియైన, వాహినీవర=సముద్రునియొక్క, విజృంభణము = ఉప్పొంగుట, కానఁబడఁగ డాసెను.

భా. రామవిభుఁడు = రామునివంటివిభవముగలవాఁడు, మంచికాంతి గలవాఁడుగాని, జిష్ణుఁడు=అర్జునుఁడు అనుసృత=అనుసరింపఁబడిన మనస్సు గల - మనస్సున కనుకూలమైనదగుట, రథహరిగతిని=రథాశ్వగమనముచేత, అలరుచున్, డాసెన్=చేరెను.

సీ. ఇట్లు సువ్యక్తిఁ బొల్పెసఁగు నాతనిరాక
పొల్పు మీఱఁగ లంకఁ బుణ్యజనులు
వెరవిడి గాఁడె యీనరుఁ డుల్కఁ జేసి దు
ర్నయమున వచ్చుచున్నాఁడు సమయ
రక్షోపహతి సేయ రామికానందక
టా నియతి యలంఘ్యమని వగచిరి
మఱికొంద ఱిదె యేమి మాటలు మనపాటి
పరికింప నేరఁడే యనువివేక
ఆ. శాలి యతఁడు యుద్ధకేళికాలంబని
నిజభుజబలలక్ష్మి నెగడఁ బగఱ
నుక్కడంప వచ్చుచున్నాఁడు గాని యీ
తలఁపు వృథము గాదు తెలియుఁ డనిరి. 47

రా. ఇట్లు. ఆతనిరాక పొల్పుమీఱఁగన్, లంకఁబుణ్యజనులు=లంకయందలి రాక్షసులు, అనెడుమాట. "యాతుధానాః పుణ్యజనాః" అని అ. సమయన్ = సమయించుటకు, ఈనరుఁడు వచ్చుచున్నాఁడు. రక్షః = రాక్షసుల యొక్క, అపహతి = సంహారమును, యుద్ధకేళికా=యుద్ధవిహారమునకు, ఆలంబని=ఆధారమైన, కడమ సులభము.

భా. ఇట్లు, సువ్యక్తిఁబొల్పెసఁగు = వేషాంతరములేక వ్యక్తముగాఁ బ్రకాశించెడి, అతని=అర్జునునియొక్క, రాకపొల్పు మీఱన్, కలంకన్=విచారముచేత, పుణ్యజనులు=ద్రోణాదులు, అనెడుమాట, ఈనరుఁడు=అర్జునుఁడు, సమయరక్షా=అజ్ఞాతవాసరక్షణముయొక్క, యుద్ధకేళికిన్, కాలంబని=సమయమని, కడమ సరి.

వ. ఇత్తెఱంగున. 48

తే. మునకొసలఁ బోరుగురుభీష్మముఖులసఖుల
నాత్మసైన్యరక్షశ్రేష్ఠులైనవారిఁ
జూచి యధిపతి యెక్కడిసుద్దు లనుచు
నడిగి వారందఱోఁ దగినంతఁ జెప్ప. 49

రా. మునకొసలన్=ప్రీతిపూర్వక మగుసంభాషణలతో, గురు=అధికమైన, భీష్మముఖులన్ = భయంకరముఖములుగలవారిని, రక్షః శ్రేష్ఠులైన=రాక్షసవరులైన, అధిపతి=రావణుఁడు, కడమ సరి.

భా. అధిపతి=దుర్యోధనుఁడు, సైన్యరక్ష=సేనారక్షకులలోపల, శ్రేష్ఠులైన, కడమ సరి. సులభము.

వ. ఆకర్ణించి వెండియుం బలువురు పలుదెఱంగుల గుజగుజలాడుచందంబున భావించి యందఱకు ని ట్లనియె. 50

రెంటికిని సరి.

ఆ. ఎన్నఁగానరాద్యపేక్షితార్థమ కాదె
నరునిరాక యిది మనంబులందుఁ
దక్కఁగతిగఁ గొనుట దగ దేరికిని మన
యర్థసిద్ధి యగుట కలరవలయు. 51

రా. నరాది=నరులభక్షించెడి రాక్షసులకు, అలరవలయు.

భా. ఎన్నఁగానరు=విచారించుకొనలేరు, ఆదియందుఁ=మనమువచ్చునపుడు, అపేక్షితార్థముకాదు, నరునిరాక = అర్జునుఁడువచ్చునది, కడమ రెంటికిని సులభము.

తే. అసమయాత్మోద్ధతిపిశాచియన్నుఁగొల్ప
బుద్ధిచెడి వచ్చుచున్నాఁడు పాడవడంగి
పోఁగలాఁ డిదిగోఁ దనపోతరమునఁ
గ్రమ్మఱం గాన కితఁడు సభ్రాతృకముగ. 52

రా. అసమ=సరిలేని, ఆత్మోద్ధతిపిశాచి, పాడపడంగి = అడంగియనుట, సభ్రాతృకముగ=తమ్మునితోఁగూడ, క్రమ్మఱంగానక=తిరిగిపోలేక, పోఁగలాఁడు.

భా. అసమయమందయిన యాత్మోద్ధతియనెడిపిశాచి, అన్నుఁగొల్పఁ= ఒడలెఱుఁగరాకుండఁజేయఁగా, కానకుఁ=అడవికి, సభ్రాతృకముఁబోఁగలాఁడు.

సీ. అన నప్పు డెన్నిక నమరశత్రువిభీష
ణుఁడు భీష్ముఁ డనుశంక నులిమి వైచి
పలుకుఁ బంతముఁ మీఱఁ గలనికినాయిత
పడువార మెల్లను బడపట గాని
మన కింక సమయమ న్నాట లే దిది యెంచ
వలదు నీ వజ్ఞాతవాసముచిత
మగునీతి ముగియించి యాజికి నఱమెద
వాభీలరణతేజుఁ డాతఁ డతని

ఆ. మార్కొనుట భరంబు మహితనయాత్యాగ
మునఁ జలింపక మన మనికి నిలువ
యత్న మాచరింపు మన్యులబుద్ధిచే
సరకుగొనక యునికి జాడ గాదు. 53

రా. అనవప్పుడు, అమరశత్రుని = రావణుని, విభీషణుఁడు, భీష్ముఁడను శంక=భయంకరుఁడనెడివిచారమును, నులిమివైచి = మాని, పలుకుము, మనకు, సమయము=చావము, అనుమాటలేదు, ఎంచవలదు = నిశ్చయము, నీవు అజ్ఞాతవా = ఎఱుఁగనివాఁడవా, "జ్ఞాతాతువిదుకోవిందః" అని అ. సముచితమగు=ఉచితమైన, ఆజికిఁ, అఱసెదవు=యత్నముఁజేసెదవు, మహితనయాత్యాగమునఁ=సీతనువిడుచుటయందు, చలింపక=సీతను నిచ్చి యనుట, మన=మనయొక్క, మనికి=బ్రతుకు, జాడగాదు.

భా. అనవప్పుడు ఎన్నికనమరఁ = లెక్క పెట్టినవాఁడై, శత్రువిభీషణుఁడు భీష్ముఁడు, అను = పలుక్కను, సమయమన్నాట=అజ్ఞాతవాసమర్యాదయనెడుపలుకు, లేమ, అజ్ఞాతవాసమును, ఉచితమగు, నీతిని = నీతిచేత, నఱమెఁ =నడచెను, దవ=దావానలము భంగిని, అభీల=భయంకరమైన, రణతేజుఁడు=యుద్ధప్రతాపముగలవాఁడు, మహితమైన, నయ=నీతియొక్క, అత్యాగమునఁ =విడువకుండుటయందు, చలింపక, స్థితమైనవాఁడై, మనము, ఆనికిఁ నిలువఁ = యుద్ధమునకు నిలుచునట్లు, ఆచరింపుము.

చ. తొలుతటనుండియు న్వలదు దుర్జయవైరము మాను మంచు
నిచ్చలుఁ జెవి నిల్లు గట్టుకొని చాటితి నన్ను గణింపవైతి వె
న్బలియునితోడిపోరిది యుపస్థిత మయ్యె నగర్వబుద్ధి నా
పలు కిఁక నైనఁ గైకొను మపాయ మగుఁ దురహంక్రియోద్ధతిన్. 54

ఉభయసమము.

వ. అనుటయు నతనిం గటాక్షించి. 55

తే. ఇనతనూభవుఁ డధిపున కిచ్చకముగఁ
బలికె నెపుడును రిపుపక్షపాతభాష

లుడుగవైతి విఁకే మనియెడిది నిన్ను
నాప్తుఁ డనియున్న దొర వెఱ్ఱి యనుటగాక. 56

రా. ఇనతనూభవుఁడు = ప్రభుపుత్త్రుఁ డింద్రజిత్తు, కడమ రెంటికి సరి.

భా. ఇనతనూభవుఁడు = కర్ణుఁడు.

క. ఒకనరునివిక్రమము మా
టికిఁ బొగడెద వింత కడుఁ గడిందిగమనయే
లికకుఁ గలయోధవీర
ప్రకరము నీ కేలదృష్టి పట్టదు చెపుమా. 57

రా. ఒక, నరుని = మనుష్యునియొక్క,

భా. ఒకనరుని = ఒకయర్జునునియొక్క, కడమ సరి.

ఆ. ఇట్టిమాటలాడునట్టి మానుష్యులనిండ్ల
కడనయుండి మనకుఁ గార్యసిద్ధి
గలుగఁగోరుఁ డనుట గా కిటువంటిక
ర్జములకుఁ బిలిపింపఁ జనునె దొరకు. 58

రెండింటికి సరి.

వ. అనవుడు నతం డతని నధిక్షేపించి యధిపతి కిట్లనియె. 59

రా. అతఁడు = విభీషణుఁడు.

భా. అతండు = భీష్ముఁడు.

ఆ. ఇట్టిపడుచుమాట లెడఁదఁ గైకొనక నీ
వాత్మరక్షకొఱకు నాశ్రయింపు
గురుకృపాదు లైన గుణములప్రోకల
రాజనందనుల మహోజిచణుల. 60

రా. గురుకృపాదులైన = అధికమైన దయ మొదలుగాఁగల, గుణములయొక్క, ప్రోకలన్ = రాసులయినవారిని, రాజనందనులన్ = రామలక్ష్మణులను, ఆశ్రయింపుము.

భా. గురుకృపాదులయిన = ద్రోణకృపులు మొదలయిన, రాజనందనులన్ = ఏలికను సంతోషపఱచువారిని, ఆశ్రయింపు = వారు చెప్పినమాట వినుమనుట. కడమ సులభము.

వ. వార లిట్టియవివేకివచనంబులకు వశవర్తివై వర్తిల్లునీయపరాధంబునం గ్రోధించి వచ్చుచున్నవా రమ్మహానుభావులు గావ రేనిఁ దత్తాదృగ్దివ్యబాణధనంజయప్రతాపంబున భవద్బలాంగంబులకుం గరంబు గీడ్పాటు వాటిల్లెనని తలంచెద నని పలికి వెండియుం బెక్కుఁదెఱంగుల బుద్ధి సెప్పి యప్పుడు. 61

రా. వారలు = రామలక్ష్మణులు, కావరేని=సహింపరేని, దివ్యబాణములనెడి, ధనంజయ = అగ్నియొక్క, ప్రతాపంబునన్ = అధికమైన సెగచేత, కడమ సులభము.

భా. వారలు = ద్రోణకృపాదులు, క్రోధించి వచ్చుచున్నవారు = కోపము దెచ్చుకొంచున్నారనుట, తత్తాదృక్ = ఆలాగుప్రసిద్ధమైన, దివ్యబాణ = పాశుపతాది దివ్యాస్త్రములుగల, ధనంజయ = అర్జునునియొక్క ప్రతాపంబున.

తే. అతనిబహుకర్ణపరుషవాక్యముల నెడసి
యు న్నతనుతాచలోత్సాహయుక్తు ధర్మ
గురు నిరఘువీరవరుఁ జేరి కొలిచి తత్కృ
పాదరము చెంద నంచితామోద మొంది. 62

రా. అతని = రావణునియొక్క, బహు = బహుళములైన, కర్ణపరుష = కర్ణకఠోరము లయిన, వాక్యములచేత, ఎడసి, ఉన్నత = ఘనమైన, నుత = స్తుతమైన, అచల = చలింపని, ఉత్సాహముతోడన్, యుక్తున్ = కూడిన వాని, ధర్మగురుని = కోదండదీక్షా గురువైనవాని, రఘువీరవరునిఁ జేరి కొలిచి, తత్ = ఆరఘునాథునియొక్క, కృపచేతియాదరము, చెందన్ = తన్నుఁ బొందఁగా, అంచిత = ఒప్పుచున్న, ఆమోదము = సంతోషమును, ఒందెను.

భా. అతని = దుర్యోధనుని, కర్ణునియొక్క పరుషవాక్యముల నెడసి యున్న, తనుతా = లఘుత్వముచేత, చల = చలించిన, ఉత్సాహముతోఁ గూడిన, నిరఘు = నిష్కల్మషుని, ధర్మగురునిన్ = ద్రోణుని, చేరి కొలిచి, తత్కృప = ఆకృపునియొక్క, ఆదరమును జెందన్ = ద్రోణాచార్యునిఁగొల్చి యాకృపునియాదరమును జెందెడికోఱకు, అంచి = అంపి, తాన్ = తాను, మోదమొందెను.

వ. అంత. 63

రా. విభీషణుఁడు కొల్వవచ్చినతర్వాత.

భా. దుర్యోధనాదుల యాలోచనసమయమందు.

తే. మృదుతఁ బని గామి గని రోసి పోదివె నంప
వాన నాదిత్యకులరాజవరసుతుండు
తనయెదుట గోత్రనరికట్టుకొని విడువని
వాహినులతేనిగుండియవడిఁ గలంగ. 64

రా. గోత్రను, "గోత్రాకుఃపృథివీపృథ్వీ" అని అ. అరికట్టుకొని = అటలించుకొని, విడువని, వాహినులతేనిన్ = సముద్రుని, పోదివెను.

భా. ఆదిత్యకులరాజ = ఇంద్రునియొక్క, వరసుతుండు = అర్జునుఁడు, గోత్రను = గోసమూహమును, "ఇనిత్రకట్యచళ్ఛఖలగోరథేభ్యశ్, క్రమాదే

తేష్వ స్త్రమూహార్థే, గవాంసమూహోగోత్రా" అని ప్రక్రియ. తేని=దుర్యోధనునియొక్క, గుండియకలంగన్, వాహినులన్=సేనలను, అంపవానచేతఁ దొడిచెను.

వ. అప్పుడు. 65

క. అవిదితవిఘ్ననరవరా
స్త్రవిభగ్నాంగమ్ము లగుచు రహితమహాగో
నివహాత నాకులగతిఁ జెం
దె వెలయఁగఁ దదుగ్రకాండదృఢసత్త్వంబుల్. 66

రా. అవిదిత=ఎఱుఁగఁబడని, విఘ్నముగల, నరవర=రామునియొక్క, అస్త్రములచేత, విభగ్నాంగములగుచు, తత్ = ఆసముద్రునియొక్క, ఉగ్ర=భయంకరమైన, కాండ=ఉదకమందున్న, "కాండోస్త్రీదండబాణార్వవర్గావసరవారిషు" అని అ. దృఢములయిన, సత్త్వంబులు=జంతువులు, రహిత=విడువఁబడిన, మహత్ = ఘనమైన, అగోనివహాతను = పాపసంఘముగలవాటచేత, నాకుల=దేవతలయొక్క, గతిఁజెందెను-దేవలోకమునకుఁ బోయె ననుట.

భా. అవి=ఆసేనలు, దితవిఘ్న=ఖండింపఁబడిన విఘ్నముగల - వారింపరాని వనుట, నర = అర్జుననియొక్క, వరాస్త్రములచేత, విభగ్న = తునిఁగిన, అంగములయిన రథతురగాదులు కలవౌచును, రహిత=విడువఁబడిన, మహత్= అధికమైన, గోనివహముగలవాటచేత, తత్ = ఆయర్జుననియొక్క, ఉగ్రములయిన, కాండ = బాణములను, దృఢమైన సత్త్వమును, ద్వంద్వమందు బహువచనము, వెలయఁగా, ఆకులమైన గతినిజెందెను.

వ. తదనంతరంబ. 67

సీ. మఱియు నుద్ధతచేష్టమానకురుబలాబ్ధి
యసదృశాశ్వరథ్యపదాతిబహుళ

హరివారణాధికపరిపూర్ణ దిఙ్ముఖం
బగుచుఁ బైపయిఁ బేర్చుపొగరు సూచి
యలుక హెచ్చుగురుభీష్మాహిమకరసంత
తులు మొదల్గాఁ గడుదుర్గమగతిఁ
దనరారువారిసత్త్వము లెల్లఁబోలియఁ ద
దంతర్గతక్ష్మాభృదవయవములు
తే. భేదిల నతండు దనదైన బెట్టిదంపు
టంపజడి పెంపు చూపి యే పణఁచె నతని
తీవ్రతకు నోడి యంతనదీప్రభుండు
గళితధైర్యుండు నతిభయాకులుఁడు నగుచు. 68

రా. మఱియును, ఉద్ధతచేష్ట, మానక, ఉరుబలముగల, అబ్ధి = సముద్రుఁడు, ఆసదృశమైన యాశ్చర్యమునకు, పద = స్థానమైన, అతిబహు = మిక్కిలి దఱుచైన, లహరి = కరుల్లుగల, వాః = ఉదకముయొక్క, "వార్వారి" అని అ. రణ = మ్రోఁతలయొక్క, 'రవేరణః' అని అ. ఆధిక్యముచేతఁ బరిపూర్ణమైన దిఙ్ముఖములుగలదియగుచు, గురు = అధికమైన, భీష్మ = భయంకరము లయిన, అహి = సర్పములును, మకర = మొసళ్లయొక్క, సంతతులు మొదలు గాఁగఁ దనరారునట్టి, వారిసత్త్వములు = జలజంతువులును, పోలియన్ = మడియు నట్టుగా, తత్ = ఆసముద్రునియొక్క, అంతర్గతములయిన, క్ష్మాభృత్ = మైనాకాదిపర్వతములయొక్క, అవయవములు భేదిలన్, అతండు = రాముఁడు, ఏపణఁచెను. అంత, నదీప్రభుండు = సముద్రుఁడు, కానుపించి యని ముందరిపద్యమున కన్వయము. కడమ సులభము.

భా. ఉద్ధతమానట్టుగా, చేష్టమాన = వ్యాపించుచున్న, కురుబలాబ్ధి = అబ్ధివంటి కురుబలము, పదాతి = బంట్లచేతను, బహులములైన, హరి = గుఱ్ఱముల చేతను, వారణ = ఏనుఁగులయొక్క, అధిక్యముచేతను బరిపూర్ణదిఙ్ముఖం బగుచు

గురు-భీష్మ-అహిమకరసంతతులు= ద్రోణభీష్మకర్ణులు మొదలుగా, వారియొక్క, క్ష్మాభృత్ = రాజులయొక్క, ఏపణఁచెను, అంత, అదీప్ర = దీపింపని, భా = కాంతిగలవాఁడు, భూవరుండని ముందరిపద్యమున కన్వయము కదము. సరి.

ఆ. పురుషమూర్తితోడఁ బ్రోవైనదైన్యంబు
వోలెఁ గానుపించి భూవరుండ
నీ కసాధ్య మొకటి లేకున్కి యారసి
బెట్టిపంపుగుండె బెదరఁ బాఱె. 69

రా. పురుషమూర్తితోడన్ = పురుషాకారముతో, కానుపించి, సముద్రుఁడనెడుమాట, భూవరుండ = సంబుద్ధి. నీకు నసాధ్యమొకటి లేకున్కిని, గుండె = తనగుండియ, బెదరఁబాఱెను.

భా. పురుషమూర్తితోడఁ బ్రోవైన = పురుషాకృతియైన, దైన్యంబు పోలె = ఆలిఖిన్నుఁడై యనుట, భూవరుండు = దుర్యోధనుఁడు, అనీక = యుద్ధముచే, సాధ్యమొకటిలేకున్కిని, గుండె బెదరఁబాఱెను.

వ. దానంజేసి. 70

సీ. ఇదె నీకు శరణు సొచ్చెద శాంతుఁడవు గమ్ము
వెదక నీకెవ్వరు నెదురు లేర
పార్థదర్పమున నీపస గాన కిట్లైది
ర్చినవారిదోషంబు గనియె ఫలము
నిఁకఁ గావు మర్థింతు నే నోయఖండద
యాసముద్రుండ నాయందుఁ గరుణ
నడవఁ గట్టి పగఱ నడఁగించితే నేమి
చెప్ప నమోఘవాంఛితుఁడ నగుదు

ఆ. హరివిగాక నీవు నరమాత్రుఁడవె యని
యంత వినయభక్తు లతిశయిల్లఁ
బాదపద్మములకుఁ బ్రణుతి గావించిన
నమ్మహాత్ముఁ డతని నాదరించె. 71

రా. ఎదురు లేర, అపార్థమయిన దర్పముచేత, వారిదోషంబు = ఉదకదోషము, అఖండదయా-సంబుద్ధి. నేను సముద్రుండను నాయంద, కరుణ నడపన్ =దయప్రవర్తిలఁగా, గట్టిపగఱను=క్రూరశత్రువులను, అడఁగించితేన్, ఏమి చెప్పను ? అమోఘవాంఛితుఁడనగుదును = సిద్ధసంకల్పుండ నగుదును ఇంక నాకోరికలెల్ల సిద్ధించు ననుట, అంతైన. అని సముద్రవాక్యము.

భా. అఖండదయాసముద్రుండ - పార్థ - సంబుద్ధులు. అని, యంత = సారథి - ఉత్తరుఁడు, ప్రణుతి గావించినన్, అమ్మహాత్ముఁడు = అర్జునుఁడు, ఆదరించెను, కడమ సరి, సులభము. అని ఉత్తరవాక్యము.

తే. తదభిమతపద్ధతిని వారితరణలీల
పెంపు మీఱంగ దక్షిణాభిముఖగమన
మాచరించె మున్నెట్లట్ల హరివితతిని
యంతయై నడపుచు నిజావ్యాహతేచ్ఛ. 72

రా. తత్ =ఆసముద్రునియొక్క, అభిమతపద్ధతిని = సేతువుగట్టియనుట. వారి = ఉదకములయొక్క, తరణ = దాఁటుటయందుఁగల, లీల, హరివితతిని = వానరసమూహమును. నియంతయై = నియామకుఁడై, నడపుచు, దక్షిణాభిముఖగమన మాచరించెను = లంకమీఁదికిఁ గదలెను.

భా. వారిత = వారింపఁబడిన, రణ=యుద్ధమందుఁగల, లీలా=విలాసము, పెంపుమీఱఁగాన్, మున్నెట్లట్ల = మునుపటివలెనే, నిజావ్యాహతేచ్ఛచేత, యంతయై = సారథియై, హరి = గుఱ్ఱాలయొక్క, వితతిని నడపుచు, దక్షిణాభిముఖగమన మాచరించెను = ఉత్తరమునుండి దక్షిణమునకుఁ దిరిగె ననుట.

సీ. సముచితసరణి నిట్లమరవైరాటన
గరిమనశ్లాఘ్యంబుగాఁ గొని కడు
నెఱి దలిర్పఁ గలంక నిర్ముక్తధీరత
నందనభిద్యోతితాత్మసత్ప్ర
భావతఁ బరఁగుచుఁ బాండురాజసుతులా
తతకీర్తివిభవుండు తద్విభుండు
తీర్ణాతికృచ్ఛ్రమహార్ణవుండుగ విని
వారితరిపుదర్పభారులైన

తే. వారినాప్తులఁ గడు నంత గారవించెఁ
దత్పురీనాయకుఁడు నిజాస్థానమంట
పమున నలఘుప్రగల్భవాక్ప్రకటితస్వ
భావవర్తను లై పేర్చుప్రథితబలుల. 73.

రా. అమరవైర = దేవతలయందు వైరముగలరాక్షసులయొక్క, అట
నగరిమను=సంచారాధిక్యమును, అశ్లాఘ్యంబుగాఁగొని = లెక్కసేయక, లంక,
నిర్ముక్తధీరతనందన్ = తల్లడిల్లఁగా, అభిద్యోతిత=ప్రకాశింపుచున్న, పాండు =
తెల్లనైన, రాజు = చంద్రుఁడు, సుతుల = తెస్పపోలికగాఁగల, ఆతతకీర్తి
విభవముగలవాఁడు, తద్విభుండు=రాముఁడు, తీర్ణ = దాఁటఁబడిన, అతికృచ్ఛ్ర =
మిక్కిలి ఘోరమైన, మహార్ణవముగలవాఁడు, గాను, విని = రాముఁడు సము
ద్రముదాఁటె నని విని యనుట, తత్పురీ=ఆలంకయొక్క, నాయకుఁడు=అధి
పతి, రావణుఁడు, అలఘుప్రగల్భవాక్కులచేతఁ బ్రకటితములైనస్వభావవర్తనలు
గలవారై పేర్చునట్టి ప్రథితబలులను, ఆప్తులనుగా.

భా. సముచితసరణిని, వైరాటనగరి = విరాటునిసంబంధమైన పత్తన
మును, మనసునకు శ్లాఘ్యంబుగా, కలంక = ఎవ్వరు తెలిసినారో యనెడు.

భయముచేత, నిర్ముక్త=విడువఁబడిన, ధీరతను=ధైర్యముచేత, అందుక్=అపట్టణమందు, అనభిద్యోతిత = ప్రకాశింపని, ఆత్మసత్త్వభావతను = తమయొక్క సత్త్వభావముగలవారౌటచేత, పరఁగుచుక్, పాండురాజసుతులు = ధర్మరాజాదులు, తద్విభుండు = అపట్టణమునకురాజైన విరటుఁడు, తీర్ణ=తరింపఁబడిన, అతికృచ్ఛ్ర = మహాపదలుగలిగి, అర్ణవముగలవాఁడుగా, వినివారిత = మిక్కిలి నివారింపఁబడిన, రిపు = శత్రువులయొక్క, దర్పభారులైన = గర్వాతిశయము గలవారలైనను, భావము=ఇట్లు విరాటునిపట్టణము మనఃప్రియముఁ గైకొని నిష్కళంకమైన ధైర్యముతోఁద నందు బ్రకాశింపని ప్రభావముగలవారై యడంగియుండి పాండురాజసుతు లావిరటుఁడు మహాపదలను దరించునట్టు శత్రుదర్పమును మాపించి రనుట, అట్లు మాపింపఁగా, వారిని=ఆపాండవులను, నిజస్థానమంటపమునక్=తనకొలువుకూటమునందు, ప్రగల్భవాక్కులచేత, ప్రకటిత = ప్రకాశింపఁజేయఁబడిన, ఆత్మ = తమయొక్క, స్వభావవర్తనలుగలవారై, గారవించెను.

వ. ఇట్లు వివిధసంభావనాసంతోషితస్వాంతులం గావించి వారికిఁ దనకు నక్కాలంబున. 74

రెంటికి సరి. సులభము.

క. సమరాగమనస్ఫూర్తికి
నమరువచోగతుల నరవరాత్మజుని ప్రసం
గమయి తనకన్యనయము
క్తిమహితనయ నొసఁగ ననుమతి దలిర్పంగాన్. 75

రా. సమర=యుద్ధముయొక్క, ఆగమనస్ఫూర్తికిక్, నరవరాత్మజుని = రామునియొక్క, ప్రసంగమయి, అన్య=శత్రువైన, నయ = నీతిగల, నీతివిరుద్ధమయిన దనుట, యుక్తిచేత, మహితనయను = సీతను, ఒసఁగను = తిరుగ విడువను, అను=అనిగిడి, మతి=బుద్ధి, తనకుఁదలిర్పఁగానని యన్వయము. కడమ సరి.

భా. సమరాగ = సమానురాగముగల, మనస్ఫూర్తికిన్, నర=అర్జునుని యొక్క, వరాత్మజుని=శ్రేష్ఠుఁడైన కుమారుఁడగు అభిమన్యునియొక్క, ప్రసంగ మయి=ప్రసంగము రాఁగా, తనకన్యను=ఉత్తరను, అయయుక్తి= భాగ్యసంగతి చేత, "అయశ్శుభావహోవిధిః" అని అ. మహితమైన, నయ = నీతిగలదాని, ఒసఁగన్=ఇచ్చుటకు, అనుమతిదలిర్పఁగాన్, ముందటిపద్యముతోఁ గుళకము.

క. తనదుహితకార్యపథవ
ర్తను లగువారుఁ దనకోర్కితమి గని యింపుల్
దనరార సుభద్రానం
దనవరణోత్సవము నడపఁ దగు నని పలుకన్. 76.

రా. తనదు, హితకార్యపథవర్తను లయినవారును, సు = లెస్సైన, భద్ర = శుభమును, ఆనందమును గల్గినదమైన, రణోత్సవము=యుద్ధక్రీడ, నడపఁ దగు నని పలుకఁగా దృఢోత్సాహుఁ డయ్యెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. తన దుహితకు, ఆర్యపక్షవర్తు లగువారును=ఆపాండవులు, కని= తెలిసి, సుభద్రానందన = అభిమన్యునియొక్క, వరణోత్సవము = వివాహము, నడపఁ దగు నని, పలుకన్=చెప్పినందువల్ల, కుళకము గనుకఁ దనకు ననుమతిఁ దలిర్పంగానని క్రిందటిపద్యముతో నన్వయము.

తే. తద్విధానంబునకు దృఢోత్సాహుఁ డయ్యెఁ
దనయకల్యాణవిధిప్రయత్నమునఁ జేసి
రయముతో వారు నాత్మీయమయినమిత్ర
బంధుపరివారతతిఁగూర్చి ప్రౌఢి మెఱయ. 77.

రా. తద్విధానంబునకున్ = ఆయుద్ధక్రియకు, తనయొక్క, అకల్యాణ విధి = దురదృష్టముయొక్క, ప్రయత్నమునఁ జేసి దృఢోత్సాహుఁడయ్యెను, కడమ సులభము.

భా. తద్విధానంబునన్ = వివాహ క్రియతో, దృఢోత్సాహుండయ్యెను, తత్పురీనాయకుఁ డని క్రిందటి పద్యమునఁ గర్తృపదము, వారును = పాండవులును, మిత్రబంధుపరివారములయొక్క, తతి = సమూహమును, కూర్చి = పిలిపించి, తనయ = కుమారుఁడైన యభిమన్యునియొక్క, కల్యాణవిధిని, అయముతో = శుభముతో, చేసిరి.

వ. అంతఁ బ్రతిపక్షవిజయంబునకు నుచితసమయం బగుట భావించి. 78

రెంటికి సరి.

క. అతులితతేజుఁడు వైవ
స్వతసంతతి రాజవరుఁడు చతురనయ సమా
హ్వాతఘనతరహరికుంజర
శతాంగవిస్ఫూర్తిశోభిసైన్యముతోడన్. 79

రా. వైవస్వతసంతతి=మనువంశమందుఁగల, రాజవరుండు=రాముఁడు, సమాహ్వాత=కూర్పఁబడిన, ఘనతర=అత్యధికులైన, హరికుంజర = వానరశ్రేష్ఠుల యొక్క, అంగవిస్ఫూర్తిచేత, శోభి = ఒప్పుచున్న, సైన్యముతోడన్, విడియించెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. వైవస్వతసంతతి = ధర్మజుఁడు, హరి = గుఱ్ఱములయొక్కయు, కుంజర = గజములయొక్కయు, శతాంగ = రథములయొక్కయు, "శతాంగ స్స్యందనో రథః" అని అ. విస్ఫూర్తిచేత, కడమ సమము.

క. నడచి యుపప్లావ్యపురం
బు డగ్గఱి వనప్రదేశముల బలచయముల్
విడియించి తనప్రతాపము
కడునఖిలదిగంచలముల గ్రమ్ముకొనంగన్. 80

రా. ఉపప్లావ్య = పీడింపఁదగిన, పురంబు, ఉపప్లావ్య = చుట్టు సముద్రముగల, పురంబు రెండర్థములను లంక నగుట, కడమ సమము.

భా. నడచి = కదలి, ఉపప్లావ్యపురంబు డగ్గఱి.

వ. అమ్మహానుభావుం డప్పుడు. 81

క. నీతిమయిఁ దనకు భూమిజ
నాతతపరివాదభరనిరాతంకాత్ముం
డై తిరుగ విడువ కాజికిఁ
గౌతూహలి యగువిపక్షుగర్వము వినియెన్. 82

రా. నీతిమయిన్ = నయమార్గమున, ఆతత = వ్యాపించిన, పరివాద భర = అపవాదాతిశయమందు, నిరాతంక = భయములేని, ఆత్మ గలవాఁడై, భూమిజను = సీతను, తిరుగ విడువక, ఆజికిన్ = యుద్ధమునకు, కౌతుహాలి యగు = వేడుకగల, విపక్షు = శత్రువైన రావణునియొక్క, గర్వమును వినియెను.

భా. జనులచే, ఆతత = విస్తరింపఁబడిన, పరివాద, భూమినిఁ దిరుగ విడువక, విపక్షు = దుర్యోధనునియొక్క, కడమ సమము.

చ. సదయతఁజేసి హింసలకుఁ జాలక యింకను మంచిమాటఁ దే
ర్చెద నని రాయబార మనిచెం దగ సంధివిధానచింతనం
గదురుచిరాభివర్ణ్యశమగౌరవకీర్తిజగంబు నిండఁ గో
విదనుతనీతిదక్షు హరివీరవరేణ్యు వచోవిచక్షణున్. 83

రా. చింతను, అంగదుని, రుచిరమైన యభివర్ణ్యమైన శమగౌరవము చేతికీర్తి = ఇటువంటిద్రోహియందును దయదలఁచుచున్నాఁడనెడు కీర్తి, హరి వీరులలోన వరేణ్యుఁడైనవానిని, అనిచెను.

భా. సంధివిధాన, చింతనను = చింతచేత, కదురు = పొందెడియనుట, చిరాభివర్ణ్యమైన శమగౌరవముచేతకీర్తి జగంబునిండ, హరిని = కృష్ణుని, రాయబారమనిచెను.

తే. అతఁడు సుచితగతిభాజి యై చని ప్రభు
చరితదుర్ణయవ్యథమానకరిపురజను
లనిశమును గుందువా రంతఁ దనదు రాక
కార్య మెంచి యానీతిక కరము మెచ్చ. 84

రా. ఆతఁడును = అంగదుఁడును, వ్యథను, మానక = విడువక, అరిపుర = లంకయందున్న, జనులు మెచ్చ, ఇట్టుననని ముందరిక్రియ.

భా. అతఁడును = కృష్ణుఁడును, ప్రభుచరితదుర్ణయముచేత, వ్యథమాన = వ్యథపడుచున్న, కరిపురమందలి జనులు మెచ్చ, కడమ సమము.

ఉ. సాధుకృతప్రవేశుఁ డయి సాహసవత్తరచిత్తశత్రుదు
ర్యోధను నింద్రజిద్గురుమహోజ్జ్వలవైభవగర్వితు న్బలో
త్సేధసముద్ధతుం డగువిధిం గృతదర్శనుఁ డైనవాని మా
నాధికుఁ జూచి యి ట్లను మహాసభలో జను లందఱు న్వినన్.

రా. సాధు = లెస్సయైనట్టుగా, కృతప్రవేశుఁడయి, సాహసవత్తర = మిక్కిలి సాహసవంతమైన, చిత్తముగల శత్రువులకు, దుర్యోధను = పోర శక్యముగానివాని, ఇంద్రజిద్గురుని = రావణుని, ఇట్లనుక్, కడమ సులభము.

భా. సాధు = సత్పురుషులచేత, కృతప్రవేశుఁడయి, సాహసవత్తర = మిక్కిలి యుద్ధతములైన, చిత్తశత్రువులుగలవాని, ఇంద్రజిత్ = ఇంద్రుని గెల్చిన, గురు = అధికమైన, మహ = ఉత్సవములచేనైన, ఉజ్జ్వలవైభవముచేత, గర్వితుని = గర్వించినవాని, బలోత్సేధ = బలౌన్నత్యముచేత, "ఉత్సేధ శ్చోచ్ఛ్రియశ్చసః" అని అ. సముద్ధతుని దుర్యోధనునిఁ జూచి యిట్లనును.

తే. క్షాంతిజయశోభిరాముఁ డనంతబలుఁడు
ధర్మసూతి యిప్పుడును నీదౌష్ట్య మాత్మ
నెన్నక నయోక్తి నినుఁ దేర్ప నన్నుఁ బనిచె
వినుము నామాట దుర్మదావేశ ముడిగి. 86

రా. క్షాంతిజయములచేత, శోభి = ఒప్పెడువాఁడు, రాముఁడు, ధర్మసూతి = ధర్మమునకుఁ గారణమైనవాఁడు.

భా. క్షాంతిజ = శాంతివలనఁ బుట్టిన, యశః = కీర్తిచేత, అభిరాముఁడు, ధర్మసూతి = ధర్మజుఁడు, కడమ సమము.

చ. నియతముగాఁగ నీ విభుడు నిన్నును నీవిభవంబు నీమహా
న్వయమును గాచికోవలసినన్ మగుడన్ విను మట్లు విక్రమ
క్రియమయి మాయచే నపహరించిన భూమిజనాదరార్హ్వాని
శ్చయుఁ డగునన్నరేశ్వరునిశాసనమిట్టిద నీకుఁ జెప్పితిన్.

రా. భూమిజను = సీతను, మగుడ న్విడుము.

భా. మాయచే నపహరించినభూమిని మగుడ విడుము.

క. భీమార్జునబాహుబలో
ద్దామత నీ వెఱిఁగినదియ తజ్జయశాలిన్
దా మిక్కిలి శౌర్యోన్నతి
చే మించినమేటి యతనిఁ జెనకి బ్రతికెదే. 88

రా. భీమ = భయంకరమైన అర్జున = కార్తవీర్యార్జునునియొక్క, బాహుబలోద్దామత = భుజబలిమి, నీవెఱిఁగినదియు, ఆయనతో యుద్ధము చేసినవాఁడవు గనుక, తజ్జయ = ఆ కార్తవీర్యుని జయించుటచేత, శాలిన్ = ఒప్పెడు పరశురాముని, శౌర్యోన్నతిచేన్ = బలిమిచేత, మించిన = జయించిన, మేటి = రఘుపతి, అతనిఁ జెనకి బ్రతికెదే.

భా. భీమ=భీమునియొక్కయు, అర్జునునియొక్కయు, బాహాబలో ద్దామత=బలిమి, నీ వెఱిఁగినదియే, ఘోషయాత్రా గోగ్రహణాదులయందు, తజ్జయ=అభీమార్జునులవల్లనైన జయములచేత, శాలిక్=ఒప్పెడువాని, తాక్= తాను, మిక్కిలియు శౌర్యోన్నతిచేతను, మించిన మేటి=అధికుఁడైన మేటి, అతనిక్ = ధర్మరాజును, వెనకి బ్రతికెదే.

చ. విను పలుమాట లేల యలవేలుపుమూఁకలలోన నేనియుఁ
వెనకకు పీఁగఁబాఱ కొక వీరుఁడు సైపఁగలాఁడె యల్క చూ
పినకులుఁ డించుకంత సమపేక్షితసంగర కేలి యై నిగు
డ్చినఁబటుఘోరసాయకవిజృంభణ మన్యులకోర్వ నెట్లగున్.

రా. విను, అల్కచూపు=ఆగ్రహదృష్టిని, ఇనకులుఁడు = రాముఁడు, ఇంచుకంత, అపేక్షితసంగరకేలియై నిగుడ్చిన నొకవీరుఁడు సైపఁగలాఁడె, సాయకవిజృంభణమును, అన్యులకుక్ = ఇతరులకు, ఓర్వ నెట్లగును.

భా. విను, అల్కచూపి=ఆగ్రహించి, నకులుఁడు, సమపేక్షిత = అపే క్షింపఁబడిన, సంగరకేలియై, యతిస్థానములకు "సపేక్షిత" యనుదిక్కన- ఉపరిస్వరవర్ణయుక్తి భయముఃజెల్లునను లక్షణమువల్లఁ బకారమే యతిస్థానమై చెల్లెను.

క. తదనుజుని బాహుబలసం
పదయును సాయకవిహార పాండిత్యమహో
భ్యుదయమును బంటుతనమును
మదిఁ దలఁచిన గుండె వగులు మార్తురకెల్లన్. 90

రెంటికి సరి. సులభము.

ఉ. నీవు మదుక్తనీతి మది నిల్పుము జీవితరక్షణార్థి వై
రావణదంతివాహాను సురప్రభు గెల్చిన గెల్వ వచ్చు దు

ర్భావవిచేష్టమానకురురాజకుమారకభీమబాహులీ
లావిధి కగ్గ మైన నవిలంఘ్యమునాకము సంధి మే లగున్.

రా. రావణ - సంబుద్ధి. దుర్భావ = దుష్టస్వభావముయొక్క, విచేష్ట మానక, ఉరు = అధికమైన, రాజకుమారక = రామునియొక్క, భీమ = భయంకరమైన, కడమ సులభము.

భా. జీవితరక్షణార్థి ని, ఐరావణదంతి = ఐరావతము, "ఐరావతో భ్రమాతంగై రావణాభ్రముపల్లభాః" అని అ. వాహనముగాఁ గలవాని గెల్వవచ్చును, దుర్భావ = దుర్బుద్ధిచేత, విచేష్టమాన = వ్యాపారించెడువాఁడా, కురురాజకుమారక - సంబుద్ధి, భీమునియొక్క బాహులీలావిధికిన్, కడమ సరి.

వ. అనుపల్కు లాకర్ణించి యాదురాగ్రహగ్రస్తుండు తత్సమయ
సముద్దీపితకోపాటోపంబు లోలోపలన యడంచికొనుచు
శుష్కహాసితంబు ముఖంబునకుం దెచ్చుకొని. 92

ఉభయసమము. సులభము.

క. కొలఁది గన కెట్టివారుం
బెలుచన దవుదవ్వులందు బెదరించియు మూ
లల వేయించికొనంగాఁ
దలఁచెద రిది కాలగుణమొ దైవఘటనయో. 93

రెంటికి సమము. సులభము.

వ. అని యాదూతకృత్యధౌరేయు నుపలక్షించి. 94

చ. బలుములు సూపి యిట్టు నటుఁ బల్కితి వెక్తిహారి పరోక్ష
ముల్, వలుకనె కానిబుద్ధి మతి పాఱదు నిన్నతఁ డుర్వి
పాలుగాఁ వలసి యి టూడఁ బంపె విడువక మహిజన్మముఁ

బౌరుషంబు న్నిర్మలధృతియుం బొగడ్త గన, మార్గాన రమ్మను
చూచె దన్నియున్. 95

రా. వెట్టిహారీ=వెట్టికోలీ, నిస్సతఁడు, ఉర్వీపాలుగావలసి=నేలపాలగు
టకు, ఆడఁబం పెను, మహిజక్=సీతను, మమున్=మమ్మును, మార్గాన రమ్మనుము.

భా. హారీ = కృష్ణా, ఉర్వీ = భూమియొక్క, పాలుగావలసి = రాజ్య
భాగము గావలసి యనుట, మహిన్ = భూమిని, విడువను = ఇవ్వను.

ఉ. కొండొకయొండు చోటువలెఁ గొంకక బింకముతో నరుండు
భీముం డని నీవు మాటికి సమున్నతి నెన్నెదు కర్ణభీష్మకో
దండగురుప్రతాపవితతప్రథనప్రథ నొప్పుమద్బలో
ద్దండత యించుకైన మదిఁ దార్పవి దేమిటినేర్పు సెప్పుమా.

రా. కొండొకయొండుచోటువలె, నరుండు=మనుష్యుఁడు. భీముండు=
భయంకరుఁ డని, ఎన్నెదు, రాక్షసులు నరభోజనులుగారాయనుట, కర్ణభీష్మ =
శ్రవణకఠోరమైన, కోదండ = వింటియొక్క, గురుప్రతాపముచేత, వితత =
విస్తారమైన, ప్రథన ప్రథను = యుద్ధప్రసిద్ధిచేత, ఒప్పుచున్న.

భా. ఒండుచోటువలె = ఎఱుఁగనిచోటువలెనె, నరుండు-భీముండు =
అర్జునుఁడు, భీముఁడునని, ఎన్నెదు=ఎంచెదవు, కర్ణభీష్ములయొక్కయు, కోదండ
గురు = ద్రోణాచార్యులయొక్కయు, మత్ = నాయొక్క, బల = చతురంగ
బలములయొక్క, ఉద్దండతను, మదిఁదార్పవు = ఎంచవు, కడమ సులభము.

చ. అనుటయు నమ్మదాంధునకు నాహరి యిట్లను నాదుమాట నీ
మనమున కిప్పుడొప్పగునె మత్తవిరోధివరూధినీసతుల్
పెనుకువ దక్కి చిక్కువడ భీమధనంజయభాసురప్రతా
పనవసమృద్ధితోఁ గదియుబల్లిదు నావిభుఁ జూచునంతకున్. 97

రా. అహారి=అంగదుఁడు, ఇట్లనుక్, భీమ=భయంకరమైన, ధనంజయ=అగ్నిభంగిని, భాసురమైన, అవిభుక్ = స్వస్వామిని.

భా. బల్లిదుని, అవిభు = ధర్మరాజును, చూచునంతకును నామాట యొప్పుగునే యని సింహావలోకనము, కడమ సులభము.

చ. అమితచమూసమూర్జితుఁడ నంచు నహంకృతి మానవేమొ
నన్యమదవిభూతి నీవెఱుఁగ వానరనాయకులాజిచేతకై
యమరినవా రనేకులు మహాబలు లవ్విభునొద్ద నీయథ
ర్మమ యిటమీఁద నెల్లెడల మాకు సహాయము నిన్నుఁ
ద్రుంపఁగన్. 98

రా. మదవిభూతి = గర్వాతిశయమును, నీవెఱుఁగక్ = నీకెఱుకపడు నట్లుగా, వానరనాయకు లమరినవారు.

భా. మదవిభూతిచేత నహంకృతినిమాన వేమొ, నరనాయకులావిభునొద్ద నమరినవారు = విరాటద్రుపదాదులును ధర్మరాజునకు సహాయమైనవారనుట, నీవెఱుఁగవా.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నీతియు బలిమియు మహో
ద్ధతియుఁ దోఁప హితంబు దెలిపి విఫలప్రయత్నుం డై. 99

రెంటికి సరి. సులభము.

తే. అకట నెఱయ నీయాత్మనాశకునికర్ణ
దౌష్ట్య మెట్టిదో నామాట దగుల దనుచు
వినివి యాదర్పదుష్టమానసునిగురుని
వారణోద్యుక్తి వెండియు వఱలఁ బలికె. 100

రా. నెఱయ, ఈ యాత్మనాశకుని = ఆత్మఘాతకుఁడైన రావణుని యొక్క, కర్ణ=చెవులయొక్క, దౌష్ట్యము=అవగుణము, ఎట్టిదో నామాట తగుల

దనుచుక్, అదర్పదుష్టమానసుని=రావణుని, గురు=అధికమైన, నివారణోద్యుక్తి =వారించెద ననెడు నుద్యోగము, వెండియు నటలక్=మఱియుఁ బ్రకాశమగు నట్లుగా, పలికెను.

భా. అశకుని కర్ణులయొక్క దౌష్ట్య మెట్టిదో నామాట నీయాత్మను దగులదనుచు, అదర్పదుష్టమానసుని = దుర్యోధనునియొక్క, గురుని = తండ్రిని ధృతరాష్ట్రుని, వారణోద్యుక్తి = యుద్ధనివారణయత్నముచేత, పలికెను.

తే. నీదుపిన్నతమ్ముండు సునీతివిదురుఁ
డతనిబుద్ధిమార్గంబు నీ కభిమతంబు
గానియప్పుడ మఱి యాస గలదె నిన్నుఁ
దెలుపఁ బూనుట నోరిచాపలము గాక. 101

రా. నీదుపిన్నతమ్ముండు = విభీషణుండు, సునీతివిదురుఁడు = లెస్సగా నీతిదెలిసినవాఁడు, "జ్ఞాతాతువిదురోవిందుః" అని అః తెలుపఁ బూనుటను = తెలియఁ జెప్పుటయందు, క. 'వినుతద్విపతీయన ష్టమి,కిని మఱి మూఁడవ విభక్తికిని నిడఁగా నా, విన నింపు పుట్టుపట్టున, నను వెలిఁగి ప్రబంధములఁ బయోంబుధిశయనా' యని తాతంభట్టు. ఆసగలదా, ఓరి = తుచ్ఛుఁడా.

భా. సునీతి = మంచినీతిగలవాఁడు, తెలుపఁ బూనుట నోరిచాపలము.

వ. అతండేతదుపద్రవప్రారంభకాలంబున. 102

క. అన్న వటుమీఁదరాజవు
నిన్నొఁ గా దనుట నాదునేరమి గైనం
గన్నది యనకున్నను విన
కున్నను గపటమదిమనకు నొండోరులయెడన్. 103

రెంటికిని సమము. సులభము.

తే. అరయ నేరి కి ట్టట్టని యాడుకొనఁగ
రానియట్టిది శ్రీరామరామ నీకు
మారుదుశ్చేష్టితంబు నివారితముగఁ
జేయకునికి యొప్పదు దానఁ జేటు వొందు. 104

రా. శ్రీరామరామ = సీత, ఆడుకొనఁగరానియట్టిది=నిందింపరానిది, నీకున్, మారుదుశ్చేష్టితంబు, కడమ సమము.

భా. అరయన్, ఇట్టట్టని యాడుకొనఁగరానియట్టిది, చెప్పినం బాపము వచ్చుననుట, శ్రీరామరామ = ఆశ్చర్యవాక్యము, నీకుమారునియొక్క దుశ్చేష్టితంబు, దానఁజేటు, పొందును = వచ్చును.

ఉత్సాహ. అనయవృత్తిఁ దనకుఁ దాన యహితుఁ డగుచు సర్పదం, శన మొనర్చు టన్నమున విషంబు నిడుట సింధుపా తనముచేత సతికిఁ గీడు దలఁచు టరసి చూడు పా వనికి నింత కినుక వెనుచువానికులము ద్రుంగదే. 105

రా. అనయవృత్తిని = అవివేకముచేత, తనకు, తాన=తానే, అహితుఁ డగుచున్ = ఆత్మద్రోహియగుచు ననుట, సర్పదంశన మొనర్చుట = పాముఁ గఱపించుకొనుట, అన్నమునఁ దనకుఁదాన, విషంబునిడుట = విషంబుఁ బెట్టికొనుట, సింధు = సముద్రమందు, పాతనముచేత = పడుట, సతికిఁ గీడుదలఁచుట = పరస్త్రీవాంఛయును, ఆయవగుణములు సరియనుట, పావనికిన్ = పరమపతివ్రతకు.

భా. అనయవృత్తిని=అధర్మవ్యాపారముచేత, తనకుఁదాన యహితుఁ డగుచున్ = కారణములేకయే శత్రుఁడగుచు ననుట, సింధుపాతనముచేత = మడుఁగులోఁద్రొబ్బుటను, సతికిన్ = ద్రౌపదికి, కీడుదలఁచుటను, అరసిచూడుము = తలంచుకొమ్ము, పావనికిన్ = భీమునికి, కడమ సులభము.

క. విను పెక్కు లేల విడువుము
జనసమ్మతమతివి దేహజననామయముం
దనయుదితకీర్తిఁ గులవ
ర్తనఁ బ్రజలను లక్ష్మిఁ బ్రోచు ప్రభువ కిది దగున్. 106

రా. జనసమ్మత=సమ్మతమైన, మతి చేత, విదేహజను=సీతను, విడువుము, అనామయమును = సుస్థితిని, తన, ఉదిత=ప్రసిద్ధమైన, కీర్తిని కులవర్తనమును ప్రజలను లక్ష్మినిఁ బ్రోచు ప్రభువునకు, ఇది = సీతను విడుచుట, సీతను విడిచినను మనమందఱమును సుఖముననుందు మనుట.

భా. జనసమ్మతమతివి, దేహజనన = దేహమునఁ బుట్టుకగల, ఆమయము = తెవులును, తెవులువంటివాని ననుట, దితకీర్తిని = ఖండితమైన కీర్తి గలవాని, తనయుం = దుర్యోధనుని, విడువుము.

క. మనకురువంశశోభము
గనికని వారింప కునికి కార్యము గా దొ
క్కనిరూఢదురాగ్రహబు
ద్ధిని విడుచుట మేలొ కులము దెగుటయ మేలో. 107

రా. మనకు, ఉరు = అధికమైన, వంశశోభమును గనికని, ఒక్కని రూఢమైన దురాగ్రహముగల బుద్ధిని = చలము ననుట, విడుచుట మేలో, కులము, తెగుట = పోవుట, మేలో.

భా. కురువంశశోభముగనికని, ఒక్కనిఁ = దుర్యోధనుని, రూఢ = పాదుకొన్న, దురాగ్రహబుద్ధిగలవాని విడుచుట మేలో కులము దెగుట మేలో, దుర్యోధనుని మాటలు వినక కులమును రక్షించుకొమ్మనుట.

క. అని మఱియుఁ దఱిమి చెప్పఁగ
నను వైనటు లెల్లఁ జెప్ప నది యాతనికం

టను మఱి యెవ్వఁడు నే మని
నినుఁ దెలిపెడిఁ జెడియెఁ గులము నీకతనఁ దుదన్. 108

రెంటికి సమము.

క. అని పలికి వెండియును నా
తనిపట్టినచలము రాజ్యదర్పవికారం
బును నైఁపక యుడికించుట
కనయము నుద్ధతమనస్కుఁ డగుచుం బలికెన్. 109

రా. అనిపలికి, ఆతని = ఆరావణునియొక్క, పట్టినచలము నైఁపక పలికెను.

భా. అని పలికి వెండియు, ఆతని=ధృతరాష్ట్రునియొక్క, పట్టినిన్ అ= కొడుకైన దుర్యోధనునికే, ఉడికించుటకు నుద్ధతమనస్కుఁడగుచుఁ బలికెను.

క. సుబలాత్మజమాయాద్యూ
తబలంబున నమర సంపదలు గొని యెంతేఁ
బ్రబలె తది నేఁడు నిలువదు
ప్రబలాహవభీమనరవరభుజోద్ధతిచేన్. 110

రా. సుబలాత్మజ = బలవంతుఁడైనయింద్రజిత్తుయొక్క, మాయాదుల చేత, ఊత = క్రువ్వఁబడిన-వ్యాపింపఁబడినయట్టియనుట. "ఊఙ్యాతంతుసంతానే" అను ధాతువు, బలంబునన్ = బలిమిచేత, అమర సంపదలుగొని, అది = ఆప్రాబల్యము, ప్రబలాహవమందు భీమమైన, నరవర = రామునియొక్క, భుజోద్ధతిచేత నేఁడు, నిలువదు - క్రియ.

భా. సుబలాత్మజ = శకునియొక్క, మాయచేతి ద్యూత బలంబునన్ = బలముచేత, అమరన్, అది = ఆద్యూతము, ప్రబలమైన, ఆహవ = యుద్ధము గల, భీమునియొక్కయు, వరభుజోద్ధతిచేత, నిలువదు-క్రియ.

చ. ఘనముగ నాత్మ నాఁటితనకాంతపరాభవ మల్కఁ బెంపఁగా
ననయముఁ బేర్చురాజిమణి యాశుగసంతతి నీదు పెద్దత
మ్ముని నెదురొమ్మునెత్తురు సముద్గతిఁ గ్రోల నినుం గృతోరుభం
గుని నొనరింపఁజూచె విని గోఁగలహాంబ యభీష్టమేనియున్.

రా. ఆత్మను, నాఁటి=గ్రుచ్చుకొని, తనకాంత = సీతయొక్క, పరాభవము=తిరస్కారముచేతనైన, అల్కను, పెంపఁగాన్ = తీర్చుకొనుటకొఱకు, పేర్చురాజమణి=రామునియొక్క, ఆశుగసంతతి=బాణపరంపర, ఉరు=అధికమయిన, భంగునిన్ = పరాజయముగలవానిఁగా, ఒనరింపఁగాను జూచెదు.

భా. నాటి = ఆజూదమునాఁటియందైన. తనకాంత = ద్రౌపది యొక్క, పరాభవము, అల్కను, పెంపఁగా = అధికముసేయఁగా, పేర్చు = ఉగ్రుఁడౌచున్న, ఆశుగసంతతి = భీముఁడు, నీదు పెద్దతమ్ముని = దుశ్శాసనుని యొక్క, నెత్తురు గ్రోలఁగాను, నిన్నుఁగృతమైన, ఊరుభంగునిన్ = తొడలు విఱుగుట గలవానిఁగా, ఒనరింపఁగాను జూచెదు.

చ. అని నమితప్రతాపుఁ డగునాతనితమ్ముని మేఘనాదభం
జనకృతిదేవదత్తజయశబ్దవివర్ధితసింహనాద మెం
దును గొదలేక నీకు నిదె దుస్సహకర్ణనిపాతసూచి యై
వినఁబడు గుండె దిగ్గురన వేగిర మేల పరంబ కోరినన్. 112

రా. ఆతనితమ్ముని=లక్ష్మణునియొక్క, మేఘనాదభంజన = ఇంద్రజిత్తు వధచేత కృతి=కృతకృత్యులైన,దేవ=దేవతలచేత, దత్త=చేయఁబడిన, జయశబ్దములచేత వివర్ధితమైన, సింహనాదము=అట్టహాసము, దుస్సహ = సహింపరాని, కర్ణనిపాత = శ్రవణప్రదేశముగల, సూచియై=సూదియై, వినఁబడును.

భా. ఆతనితమ్ముని=భీమునితమ్ముఁడైన యర్జునునియొక్క, మేఘనాదము యొక్క భంజనమందు, కృతి=సమర్థమైన, దేవదత్తముయొక్క, జయశబ్ద=

జయసమయశబ్దముచేత, వివర్ధితమైన సింహనాదము, దుస్సహమైన కర్ణుని యొక్క, నిపాత = పాటును, సూచించునదియై వినఁబడును, అర్థాంతరము. ఆతని = భీమునియొక్క, తమ్ముని = తమ్ముఁడైన యర్జునునియొక్క, మేఘనాద= మేఘగర్జనముయొక్క, భంజనమందు, కృతి=సమర్థమైన, దేవదత్తముయొక్క, జయశబ్ద = జయసమయశబ్దముచేత, వివర్ధిత = వృద్ధిఁబొందింపఁబడిన, అర్జును దేవదత్తధ్వనిచేత వృద్ధిఁబొందింపఁబడిన దనుట, సింహనాదము = భీముని సింహ నాద మని యన్వయము. దుస్సహ = దుస్సహుఁడనెడు దుర్యోధనుని తమ్ముని యొక్కయు, కర్ణ = కర్ణునియొక్కయు, నిపాతమును సూచించునదై, అర్జునుఁడు కర్ణుని సంహరించెడు సమయమందు భీముఁడు దుస్సహుని సంహరించి సింహనాదము చేయు ననుట

క. వారలసంగర మిట్టిది
యారీతిం దెలుపనేల యెఱుఁగంబడదే
యారయ నిది నీకు నతి
క్రూరమహాకపటభవదురోదరవేళన్. 113

రా. వారల = రామలక్ష్మణులయొక్క, సంగరము = యుద్ధము, ఇట్టిది, అతిక్రూర మహాకపట సంబుద్ధి. భవత్ = నీయొక్క, ఉరః = వక్షముయొక్క, దరవేళను = ప్రక్కలించునప్పుడు, ఎఱుఁగంబడదే = తెలియకుండెడినా.

భా. వారల = భీమార్జునులయొక్క, సంగరము = ప్రతిజ్ఞ, ఇట్టిది, అతిక్రూరమహా, కపటభవ = కపటజన్యమైన, దురోదరవేళను = ద్యూతసమయ మందు, "పణేద్యూతేదురోదరః" అని అ ఎఱుఁగంబడదే=తెలియకుండెడిదా.

వ. అని పలికి యప్పుడు దన్నుం జుట్టుముట్టుకొని పట్ట నిగ్రహిం
చుటకు నుగ్రయోధుల నాగ్రహంబున నియోగించునద్దు
రాత్ముదుర్వివేకంబునకు నవ్వి నిర్విశంకసమాకులితసంరంభ
విజృంభితుం డై మేనువెంచి. 114

రెంటికి సరి. సులభము.

చ. తనువున సర్వలోకచయదర్శనచిత్రమహత్త్వ మెంతయుం
దనర విరాట్ప్రకారసముదంచితుఁడై తనుఁ బట్టఁగ్రమ్ము వాం
ఛ్రను ఘనఘోరహుంకృతినిరస్తులఁ జేసి నభోధ్వగామితా
భినుతయశోవిశేషమునఁ బేర్చుచు నేఁగె నియోక్తృపాలికిన్.

రా. సర్వలోక = సకలజనులయొక్క, చయ = సమూహముయొక్క, దర్శన=దృష్టికి, చిత్రమైన మహత్త్వముతనరన్, విరాట్ = పక్షిరాజుయొక్క, ప్రకారము చేత, సముదంచితుఁడై = ఎగసినవాఁడై, నభోధ్వగామితా = ఆకాశగమనముచేత, నియోక్తృపాలికిన్ = రామునివద్దికి, ఏఁగెను.

భా. తనువునన్ = దేహమునందు, సర్వలోకచయ = సమస్తజగత్తుల యొక్కయు, దర్శన = చూపులచేత, చిత్రమైనమహత్త్వము, విరాట్ = విరాడ్విగ్రహముయొక్క, ప్రకారముచేత, సముదంచితుఁడై =ఒప్పెడువాఁడై, నభోధ్వగ=ఖేచరులచేత, అమితమౌనట్టుగా నభినుతమైన, నియోక్తృపాలికిన్= ధర్మరాజు పాలికి, ఏఁగెను.

వ. ఏఁగి యన్న రేంద్రునకుఁ దనపోయివచ్చినకార్యంబు తెలియం గెఱింగించి యి ట్లనియె. 116

రెంటికి సరి. సులభము.

కవిరాజవిరాజితము.

తిరమువిపక్షుమదోద్ధతి నీవు దుదిం దెగఁజాలవు గాని వెసన్
గురుకృపశాంతనవోక్తులఁ దేర్చియుఁ గొంకక యేనితవుం దగ
వున్, బిరుసును జూపియనేకవిధంబులఁ బెక్కులు పల్కియుఁ
జూచితి నీ, కరుణకుఁ బాత్రుఁడు గాఁడు పదింబదిగాఁ గని
వచ్చినవాఁడఁ దుదన్. 117

రా. గురుకృపక్ = అధికకృపచేత, తెగఁజాలవుగాని యని యన్వయము. శాంత = సరసములును, నవ = నవ్యము - అనఁగా మనోహరములు నయిన, ఉక్తులను = మాటలచేత, కడమ యేకార్థము.

భా. శాంతనవ = భీష్మునియొక్కయు.

వ. అనిన విని మనకు నుచితం బైనవర్తనంబు నడపితి మిట మీఁద నతని పాపఫలం బెట్లు గావలయు నట్లయ్యెడు నని పలుకుచు నొక్కశుభముహూర్తంబున. 118.

రెంటికి సరి. సులభము.

తే. తనకుదారసోదరభావమునను రణాస
హాయముగఁ దివిరెడువీరు ననలజాతు
మిగులఁ గాననీలసమాఖ్య మెఱయువాని
భూనుతాజిధృష్టద్యుమ్ను సేన గావ. 119

రా. తనకునుదారమైన, సోదరభావమునకు = తమ్ముఁడువలెనే, భూనుతమైన, ఆజి=యుద్ధమందు, దృష్ట=దిట్టయైన, ద్యుమ్నునిక్ = సత్త్వముగలవాని, అనలజాతుక్ = అగ్నివలనఁబుట్టినవాని, కాన, స్ఫుటముగా, నీలసమాఖ్యచేత మెఱయువానిక్ = నీలుని, సేన గావ, అభిషిక్తుంజేసి యని ముందరికన్వయము.

భా. దారసోదరభావమునక్ = బావతనముచేత, అనీలసమాఖ్యను = ధవళకీర్తిచేత, ఆజి = యుద్ధముగలవాని, ధృష్టద్యుమ్నుని, కడమ సరి.

వ. అభిషిక్తుం జేసి సంవిహితసకలసన్నాహుం డై. 120.

ఆ. అనికి నుగ్రమై మహారిపురాజిరా
నంతవనచయంబు లన్నియుఁ జిఱు
నుగ్గుగాఁ బదహతి నుఱుమాడుసేనతో
నాజిరంగమునకు నతఁడు నడచె. 121

రా. అనికి, మహత్ = అధికమైన, అరిపుర = శత్రుపురమైన లంకయొక్క, అజిర = ప్రాంగణములయందుండు, "అంగణంచత్వరాజిరే" అని అ. అనంత = బహుళములైన, వనచయంబులన్నియుఁన్ = ఉద్యానవనాదులు, చిఱునగ్గుగా, అతఁడు = రాముఁడు, నడచెను.

భా. అనికిన్ = యుద్ధమునకు, మహారిపురాజిరాన్ = శత్రుసమూహము రాఁగా, అతఁడు = ధర్మజుఁడు, నడచెను

ఆ. తెగువ నిట్లు నడచి మిగులఁ జేరికలంక
ముక్తధృతివిలాసముగఁ గడంకఁ
బోరు నడపె దృఢమనోరథహరికుంజ
రోగ్రబలము గొలిపియాగ్రహమున. 122

రా. లంక, ముక్తధృతివిలాసముగన్ = తల్లడిల్లఁగా ననుట, మిగులఁ జేరికను = అత్యంతసమీపమున, నడచి, దృఢములైన మనోరథములుగల, హరికుంజర = వానరశ్రేష్ఠుఁడైన సుగ్రీవునియొక్క, ఉగ్రబలమును, కొలిపి = పెరరేచి, పోరు నడపెను.

భా. చేరి, కలంకముక్త = నిష్కళంకమైన, ధృతిచేత, విలాసముగన్ = ఓయ్యారముగా, దృఢమయిన మనస్సుగల రథహరికుంజరములచే నుగ్రమైన, బలము = సేనను, కడమ సమము.

క. అమ్మనుజేంద్రునిబలవ
ర్గమ్ము మొదలినాఁడు భీష్మరక్షోర్జితద
ర్పమ్మునఁ గవియుసుయోధను
తమ్ములఁ జతురంగసైన్యతతులజయించెన్. 123

రా. అమ్మనుజేంద్రుని = రామునియొక్క, బలవర్గము, భీష్మ = భయంకరులైన, రక్షస్సులచేత, అర్జిత = సంపాదింపఁబడిన, సుయోధ = సద్భటులచేత, నుతమ్ముల = స్తుతియింపఁబడిన, సైన్యతతులను జయించెను.

భా. భీష్మునియొక్క రక్షచేత నూర్జితమైన దర్పముచేత, కవియుం = ఎదిరించునట్టి, సుయోధనుతమ్ములన్ = దుశ్శాసనాదులను, చతురంగసైన్యతతులను జయించెను.

సీ. ఆనృపాలశ్రేష్ఠుఁ డవ్వేళనురుమాధ
వప్రేమకృతవిజయ ప్రకర్ష
మరయుచు నంగదశరభకేసరిగజ
ఋషభశతబలిసమీరణసుతాజి
కేళీమహత్త్వ మీక్షించుచు నుగ్రసం,
పాతిదస్రసుతాచ్ఛభల్లరాజ
వేగదర్శితనూర్జితాగణ్యదర్పంబు
చూడ్కుల కొసఁగుచు శూరతావి
తే. భాసి నుత్తమోజుఁ బరాసుఫణిశిఖండి
ననలసంభవు సైన్యేశు ననిఁ గరంబు
మగతనము సూపఁ గనుఁగొంచు మఱియు ద్రుపద
ముఖ్యులరణంబు గనుచు సమ్మోదమందె. 124

రా ఆనృపాలశ్రేష్ఠుఁడు=రాముఁడు, అవ్వేళను=యుద్ధసమయమందు, రుమాధవ=సుగ్రీవునియొక్క, ప్రేమ=నెనరుచేత, కృత=చేయఁబడిన, విజయ=గెలుపుయొక్క, ప్రకర్షము = అతిశయమును, అరయుచున్, అంగద, శరభ, కేసరి, గజ, ఋషభ, శతబలి, సమీరణసుత = హనుమంతునియొక్కయు, ఆజికేళీ=యుద్ధవిలాసముయొక్క, మహత్త్వము = ఆధిక్యమును, ఈక్షించుచున్, సంపాతి = సంపాతియొక్కయు, దస్రసుత=మైందద్వివిదులయొక్కయు, అచ్ఛభల్లరాజ=భల్లూకపతియైన జాంబవంతునియొక్కయు, 'ఋక్షాచ్ఛభల్లభాలూకాః' అని అ. వేగదర్శియొక్కయు, తను=శరీరములయొక్క, దర్పంబు = బలిమిని, చూడ్కులకొసఁగుచున్ = చూచుచును, ఉత్తమ = శ్రేష్ఠమైన, ఓజున్ =

తేజస్సుగలవాని, పర = శత్రువులయొక్క, అసు = ప్రాణములకొఱకు, ఫణి = సర్పములకు, శిఖండి = నెమలియైనవాని, సైన్యేశున్ = సేనాపతియైననీలుని, కనుఁగొంచున్, ద్రు = వృక్షములే, "పలాశి ద్రు ద్రుమాగమాః" అని అ. పదస్థానముగాఁగల వానరులలోపల, ముఖ్యుల = శ్రేష్ఠులయొక్క, రణంబుఁ గనుచు సమ్మోద మందెను.

భా. అనృపాలశ్రేష్ఠుఁడు = ధర్మరాజు, ఉరు = అధికమైన, మాధవ = కృష్ణునియొక్క, ప్రేమచేతఁ గృతమైన, విజయ = అర్జునునియొక్క, ప్రకర్షము = అతిశయమును, అంగదను = వేడుకచేత, అరయుచున్, "అంగదనాథు మ్రింగినవృకావలిదన్వెసముట్టుకొన్న" యని సోమయాజుల ప్రయోగము, శరభ, కేసరి, గజ, ఋషభ, శతములభంగిని, బలి = బలముగల, సమీరణత = భీమునియొక్క, ఉగ్రమానట్టుగా, సంపాతి = పాఱుచున్న, దస్రసుత = నకులసహదేవులయొక్క, అచ్ఛ = స్వచ్ఛములైన, భల్లరాజ = బాణశ్రేష్ఠములయొక్క, వేగ = వేగమును, దర్శకను = చూచువాఁడౌటచేత, దర్పంబు చూడ్కులకొనఁగు, శూరతావిభాసి = శౌర్యముచేత నొప్పెడి, ఉత్తమౌజుఁడనెడు పాంచాలుని, పర = శత్రువులయొక్క, అసు = ప్రాణవాయువులకు, ఫణి = సర్పమైన, శిఖండిని, సైన్యేశున్ = ధృష్టద్యుమ్నుని, కనుగొంచున్, ద్రుపదముఖ్యుల = ద్రుపదుఁడు మొదలైనవారియొక్క, రణంబు గనుచు సమ్మోదమందెను.

శా. క్షత్త్రాచారవిహారి యై విజయరక్షానిష్ఠఁ బెంపొందువి
శ్వత్రాతన్ విభు విష్ణు నారయుచు నాశ్చర్యంబు లిద్దేవచా
రిత్రంబుల్ హరియూధచోదకత నీరీతిన్ వినోదించునే
చిత్రంబే గెలు పీబలాలి కని చూచెన్ ఖేచర వ్రాతముల్.

రా. క్షత్త్రాచార = క్షత్త్రియాచారముచేత, విజయరక్షా = జయసంపాదనమందుఁగల, నిష్ఠను = ఆసక్తిచేత, విష్ణున్ = రాముని, హరియూథ = వానరకులమును, చోదకతను = పనిగొనువాఁడౌటచేత, కడమ సరి.

భా. క్షత్త్ర = సారథియొక్క, ఆచారముచేత = సారథ్యముచేతననుట. విహారియై, విజయ = అర్జునునియొక్క, విష్ణు=కృష్ణుని, హరియూథక = అశ్వసమూహమును, చోదకతను = తోలెడువాఁడౌటచేత, కడమ సులభము.

వ. అంత. 126

సీ. సింజినీనిర్ఘోషజితసముద్రధ్వని
మేఘనాదుండు సమిద్ధశక్తి
భీష్ముండు సందీప్తపృథుశౌర్యగుణమణి
వాహినీశుండు నిజాహవదశ
దివసాంతరచితాతిభీప్రవిక్రమత శో
భిల్ల నెంతయు విజృంభించి వాఁడు
తన్మధ్యమునఁ బుట్టుతనసేనభంగంబు
నరిసేనగర్వంబు నడఁచి యడఁచి
తే. నాగభీషణబాణప్రయోగములను
భీమనరవరచేష్టలు బెండువడఁగఁ
దదనుజులసత్ప్రతాపంబు లొదుగువడఁగఁ
గట్టువఱిచెఁ బల్మఱు నాజిఘనులు వొగడ. 127

రా. సింజనీనిర్ఘోష = గుణధ్వనిచేత, "మౌర్వీజ్యాసింజినీగుణః" అని అ. జితమైనసముద్రధ్వనిగల, మేఘనాదుండు = ఇంద్రజిత్తు, సమిద్ధ = ప్రకాశింపుచున్న, శక్తిచేత, భీష్ముండు = భయంకరుఁడు, సందీప్తము లయిన పృథుశౌర్యగుణములనెడు మణులను, వాహినీశుండు = సముద్రునివంటివాఁడు, నిజాహవదశ = స్వకీయయుద్ధావస్థగల, దివసాంత = రాత్రియందు, రచితమైన, నాగ = నాగరూపములైన, భీషణబాణప్రయోగములను, నాగపాశములచేననుట, భీమ = ఘోరములైన, నరవర = రామునియొక్క, చేష్టలు, తదనుజు = లక్ష్మణునియొక్క, లసత్ప్రతాపంబు లొదుగుపడఁగ, కట్టువఱిచెను.

భా. సింజినీనిర్ఘోషముతో జితములైనసముద్రధ్వనియు మేఘనాదములునుగలవాఁడు, పృథు = ఘనములైన. శౌర్యగుణమణి = మణులవంటి శౌర్యగుణములుగలవాఁడు, శౌర్యగుణభూషితుం డనుట. వాహినీశుండు = సేనాపతి, భీష్ముండు, నిజాహవ = తనయుద్ధముయొక్క, దశదివసాంతర = పదిదివసములలోపల, చిత = సంపాదింపఁబడిన, తీవ్ర, విక్రమతను = విక్రమము గలవాఁడౌటచేత, నాగ = సర్పములభంగిని, భీషణములైన బాణప్రయోగముల చేత, భీమునియొక్కయు నరునియొక్కయుం, చేష్టలు, తదనుజుల = నకుల సహదేవులయొక్క, ఆజిని =యుద్ధమందు, పల్మఱుఁ గట్టుపఱిచె నని క్రిందటి కన్వయము. కుంటుపఱిచె ననుట.

చ. దొర ననుజాన్వితంబుగ సుదుర్గమదుర్దశఁ గుందఁజేసి యి
ట్లురువడిఁ బేర్చుశాత్రవురణోద్ధతి పెంపు సహింపలేక తా
సరగున దాని మాన్పహరిచక్రముఁ బూని యెదిర్చె నంతనే
మరలె నరాతియత్నగరిమం దనపూఁపు నివారితంబుగన్.

రా. హరిచక్రము = వానరసమూహము, అరాతి = శత్రువైన ఇంద్ర జిత్తుయొక్క, యత్నగరిమను = బాణప్రయోగాది యత్నములచేత, మరలెను= ఓర్వలేక వెనుకతీసెను. కడమ సులభము.

భా. హరి=కృష్ణుఁడు, చక్రముఁ బూనియెదిర్చెను. అంతనే = అప్పుడే, నర = అర్జునునియొక్క, అతియత్నగరిమను= ప్రార్థనచే ననుట. మరలెను.

వ. అంత. 129

సీ. అట్లవార్యప్రౌఢి నలరుపితామహు
వరశక్తిఁ బ్రబలుదివ్యత్ప్రితాప
గుణశాలి విజయుండు కోదండఘనవాద
సంపదుల్లాసితసకలనిజచ

మూసంతతిశిఖండి యేసె నారచితస
చ్ఛద్మసంగ్రామప్రచారుఁ డగుచు
వైరినృపాలకుమారులహృదయంబు
లెంతయు భేదిల్ల నిద్ధవివిధ
ఆ. విశిఖవిసరనిబిడవివిధసమస్తమ
ర్మతను జేసి యుద్ధమహిఁ బడంగ
నేసి గురుమహోవికాససంపాది యై
యాప్తబంధుజనుల నలరఁజేసె. 130

రా. పితామహ = బ్రహ్మయొక్క, పరము యొక్క శక్తి చేతఁ బ్రబలెడి దీవ్యత్ = ప్రకాశించుచున్న, ప్రతాపగుణముల చేత, శాలి = ఒప్పుచున్న, విజయముగలవాఁడు, కోదండ మనెడి, ఘన = మేఘముయొక్క, నాదము యొక్క, సంపత్ = సమృద్ధి చేత, ఉల్లాసిత = సంతోషింపఁజేయఁబడిన, సకల నిజచమూసంతతి యనెడి, శిఖండి = నెమళ్లుగలవాఁడు, ఆరచితమైన, సచ్ఛద్మ = కపటముతోఁ గూడిన, సంగ్రామప్రచారముగలవాఁడగుచున్ = మేఘములలో నుండి యనుట. ఇద్ధ = ప్రవృద్ధములునై, వివిధములైన, విశిఖ = బాణముల యొక్క, విసర = సమూహముల చేత, "సందోహవిసరవ్రజాః" అని అ. నిబిడ మూనట్లుగా, విద్ధ = భేదింపఁబడిన, సమస్తమర్మతను = సకల మర్మస్థానములు కలవాఁడౌటను, చేసి = మర్మములు భేదించి యనుట. గురు = రావణుని యొక్క, కడమ సులభము.

భా. పరశక్తిగలవాని, ప్రబలునిన్ = భీష్ముని, శాలి = ఒప్పెడువాఁడు, చమూసంతతిగలవాఁడు, విజయుండు, అర్జునుఁడు, శిఖండి, ఏసెనాన్ = ప్రేసె ననఁగా, రచితమైన, మర్మ = ఆయములుగల, తను = శరీరముగలవాని, చేసి, గురు = అధికమైన, కడమ సమము.

క. దీనతఁ దత్ప్రతిపక్షబ
లానీకము గుందుచుండె నారాత్రిఁ గదుర్గ
మానసములార్తిఁ బొగులం
గా నిఁక నేదిక్కుతు కేదిగతియో యనుచున్. 131

ఉభయసమము.

ఉ. అంతట నద్భుతంబు గరుడాగమనంబు నిరాకృతాహితా
త్యంతసమార్జితోర్జితజయాభ్యుదయం బయి భీష్మపాతసం
క్రాంతఘనవ్యథ న్నెఱయఁ గా మఱపింపఁ బునర్మహాజివి
క్రాంతి కుపక్రమించువిభుఁగాంచి దినేశసుతాదు లుబ్బుచున్.

రా. అద్భుతమయిన గరుడాగమనంబున, నిరాకృతాహితా = విడిపింపఁబడిన సర్పములు గలదౌటచేత, ఊర్జితజయాభ్యుదయంబయి = గెలుపునందలియుబ్బును రప్పించి యనుట. భీష్మ = భయంకరమైన, పాత = పాటుచేత, దినేశసుతాదులు = సుగ్రీవాదులు, కడమ సమము.

భా. అద్భుతంబుగఁ, రుట్ = రోషముయొక్క, "క్రతిఘారుట్క్రోధాస్త్రియా" మ్మని అ. ఆగమనంబు నిరాకృతమైన యహితులచేత నత్యంతము, సమార్జిత = సంపాదింపఁబడిన, ఊర్జితమైన, జయాభ్యుదయము గలదై కోపించి శత్రుజయాతిశయమును నిరాకరించె ననుట. భీష్మ పాతముచేత, సంక్రాంత=సంక్రమించిన, ఘనవ్యథను మఱపింపఁగాఁ బునర్మహాజియందుఁగల, విక్రాంతికిఁ = విక్రమమునకు, దినేశసుతాదులు=కర్ణాదులు, సంభ్రమించిరి. అని ముందరివచనమునఁ క్రియ. కడమ సులభము.

వ. చేరి పొడగాంచి ప్రస్తుతసమరసన్నాహసముచితప్రకారంబున సంభ్రమించి రంత నరుణోదయం బగుటయు. 133

కింటికి సరి. సులభము.

క. గురురక్షోర్జితదర్ప
స్ఫురణముచే శత్రుసైన్యములు మార్కొనఁ జె
చ్చెర వైవస్వతసంతతి
నరవరుఁ డొగి నద్దుర మ్మొనర్చె సబలుఁ డై. 134

రా. గురు = అధికమైన, రక్షస్సులచేత, అర్జిత = సంపాదింపఁబడిన, దర్పస్ఫురణముచేత.

భా. గురు= ద్రోణునియొక్క, రక్షచేత నూర్జితమైన, కడమ సరి.

వ. అప్పుడు. 135

క. అత్యంతము నవనిసుతా
పత్యతనుబలంబులోనఁ బస మీఱి మహా
దైత్యుఁ డనఁబరఁగు శూర
స్తుత్యుఁ డసమరోషవికృతి ధూమ్రాక్షుఁ డనిన్. 136

రా. అవనిసుతాపతి=రామునియొక్క, అతను = అనల్పమైన, బలంబులోన, అసమమైన రోషవికృతిగలవాఁడు, ధూమ్రాక్షుఁడు, కడమ సరి.

భా. అవనిసుత=నరకాసురునియొక్క, అపత్యతను = పుత్త్రత్వముచేత, పరఁగు శూరస్తుత్యుఁడు = భగదత్తుఁడు, అసమరోషముయొక్క వికృతిచేత ధూమ్రవర్ణములైన, అక్షుఁడు = కన్నులుగలవాఁడు, చరించె నని ముందరి పద్యమునఁ గ్రియ.

తే. దళితహరికుంజరశతాంగముల ధరిత్రిఁ
గప్పుచు యథామనోరథగతిఁ జరించె
నవనిజారూఢమదవారణక్రియలకు
నిలువ లేకపార్థబలయోధులు దొలంగ. 137

రా. దళిత = భేదింపఁబడిన, హరికుంజర = వానరముఖ్యులయొక్క, శతములయొక్క యంగములచేత, యథామనః = మనసు నతిక్రమింపని, అవ్యయీభావసమాసము. రథగతిచేత, నిజ = తనయొక్క, ఆరూఢ = దృఢమైన, మదముయొక్క, వారణ క్రియలకున్ = పోమొత్తుటలకు, నిలువలేక యపార్థబలులైన యోధులుతోలంగ, చరించెను.

భా. హరికుంజరశతాంగములన్ = రథాదులచేత, నిజరూఢమైన, మద వారణ = మత్తేభముయొక్క, క్రియలకున్ = యుద్ధక్రియలకు, పార్థబల = ధర్మరాజు సేనయందుఁగల, యోధులు తొలంగన్, యథామనోరథగతిన్ = యథేష్టవృత్తిచేత, చరించెను.

వ. అంత నంతయుం గనుంగొని. 138

క. తమకమున మరుద్వరసుతుఁ
డమితవ్యథఁ జెదరునిజబలాళి మగుడ దు
ర్దమరణజయశోభగద
త్తమహాశుండాలమునకుఁ దా నెదిరించెన్. 139

రా. మరుత్ = వాయువుయొక్క, వరసుతుఁడు = హనుమంతుఁడు, బలాళిమగుడన్, దుర్దమరణమందుఁగల, జయశోభగన్ = జయలక్ష్మిగలది యగునట్లుగా, దత్త = ఇయ్యఁబడిన, మహాశగలవాఁడు, విఱిగినమూఁక తిరిగి జగడముసేయునట్లు నాధారమైనవాఁ డనుట. ఆలమునకున్ = యుద్ధమునకు, ఎదిరించెను.

భా. మరుద్వర = ఇంద్రునియొక్క, "మరుతౌ పవనామరౌ" అని అ. సుతుఁడు = అర్జునుఁడు, దుర్దమ = అణఁపశక్యముగాని, రణజ = యుద్ధమువల్లఁ బుట్టిన, యశముగల భగదత్తునియొక్క, మహాశుండాలమునకున్ = సుప్రతీకమను పేరి గజమునకు, ఎదిరించెను.

తే. తొలఁగ కెడ సొచ్చుమానవాదుల సుశర్మ
యోధులను బాఱఁ ద్రోలి యి ట్లురుభుజావి
భూతి నెదిరించునాకపికేతను నతఁ
డాజి నొప్పించి మడిసె వాహానముతోడ. 140

రా. మానవాదులన్ = మనుష్యుల భక్షించెడువారిని, సు = మిక్కిలియు, శర్మ = సుఖవశానట్టుగా - అనాయాసముగననుట. యోధులను = పోరెడివారిని, పాఱఁద్రోలి= పాఱ:దఱిమి, ఎదిరించెడు, ఆకపికే=ఆహనుమంతునికే, అతఁడు= అధూమ్రాక్షుఁ డనెడు రావణునిమూలబలకర్త, తనున్, ఆజిని, ఒప్పించి = అప్పగించి, మడిసెను.

భా. మానవాదులన్ = మానములఁ బలికెడువారిని - పంతములాడువారి ననుట. సుశర్మయోధులను=సంసప్తకులను, ఆకపికేతనున్=అర్జునుని, అతఁడు = భగదత్తుఁడు, నొప్పించి, వాహానముతోడన్=ఏనుఁగుతోఁగూడ, మడిసెను.

వ. మఱియును. 141

క. బహురక్షోభయసేనలు
విహితాజినిఁ ద్రెళ్ల నంత విలసిల్లె జగ
న్మహితాహావరుచిరక్షి
ప్రహస్తకోదండగురుతరస్ఫూర్తిగడున్. 142

రా. బహురక్షస్సులయొక్క, అభయ = భయరహితములైన, రుచి = వేడుకను, రక్షి = రక్షించెడి, ప్రహస్త = రావణుని సేనాపతి యైన ప్రహస్తుని యొక్క, కోదండముచేత, గురుతరమైనస్ఫూర్తి విలసిల్లెను.

భా. బహురక్షగలయుభయసేనలు, జగన్మహిత = జగత్ప్రసిద్ధమైన, ఆహావమందు, రుచిర = ప్రకాశింపుచున్న, క్షిప్ర వేగవంశమైన, హస్తముగల, కోదండగురు = ద్రోణునియొక్క, తరః = బలిమియొక్క, స్ఫూర్తి విలసిల్లెను.

సీ. ఆమేటి తనదుసైన్యముచు బద్మవ్యూహ
భంగిఁ జూపట్టంగఁ బన్ని హాతిక
రప్రహారప్రవర్తనలచేఁ జీకాకు
పఱుచుచుఁ గడుఁ జొచ్చి నుఱిచియాడు
వీరకుంజర జగద్వినుతవిక్రము ధనం
జయతనూజు సుభద్రసంతతి నవ
రోధించి బహుమహాయోధనవ్యాపార
శూరత ప్రాపుగాఁ బోరిపోరి
తే. గెలువ నోపక మిక్కిలి నలఁగి యంత
నతనిధర్మవిహీనయుద్ధాతిశయము
చేతఁ జంపించెఁ దనుఁ దనసేనవారిఁ
గాచుకొన నొండుమార్గంబు గానలేక. 143

రా. సైన్యముచు = రాక్షససైన్యమును, పద్మవ్యూహభంగిన్ = పద్మ సమూహమువలె, చూపట్టంగన్, పన్ని హాతిన్ = పాదప్రహారములచేతను, నుఱిచి యాడుచున్న వీరకుంజరుఁడైనవాని, వీరకుంజరుండు గనుక సైన్యమును బద్మ వ్యూహముంబలె నుఱుమాడెను. సు = లెస్సైన, భద్రసంతతిన్ = శుభపరంపరలు గలవాని, ధనంజయతనూజున్ = అగ్నిపుత్త్రుఁడైననీలుని, ఆమేటి = ప్రహస్తుఁడు, అవరోధించి యని యన్వయము. మహాయోధన = అధికయుద్ధముయొక్క, "యుద్ధమాయోధనంజన్య" మ్మని అ. అతని = నీలునియొక్క, ధర్మవిహీన = విల్లు లేని, యుద్ధాతిశయముచేత, కరప్రహారమున ననుట. తనున్ = తన్ను, తన సేనవారిని, జంపించెను, ప్రహస్తుఁడు నొచ్చె ననుట.

భా. ఆమేటి = ద్రోణుఁడు, పద్మవ్యూహభంగి, పన్ని = రచించి, అంతట నుండి యభిమన్యునకు విశేషణములు, హాతికర = నాశకరములైన, సుభద్ర యొక్క, సంతతిన్ = కుమారుఁడైన యభిమన్యుని, మహాయోధులయొక్క

శూరత ప్రాపుగా, ధర్మవిహీన = అధర్మమైన, అతనిన్ = అభిమన్యుని ఆమేటి చంపించెను. కడమ సులభము

సీ. అతిశౌర్యపరసుశర్మాకృష్టవిజయుఁ జేసి నానాపార్థసేన లపుడు
రౌద్రవరోల్లాస రాజితు నక్షయ ధృతి సింధునాయకుఁ దీవ్రశక్తి
నాకీశు దృఢరణోత్సేకుని మించి తో డ్పడలేక యొదుగ నాబలియుఁ డట్లు
ద్రుంగెను విరథుఁ డై తునను దుశ్శాసన తనుజగదాహతి ననయముఁ బ్రతి

ఆ. కోటి లేనినాడు కొమరున కిప్పాటు
వలసె నకట! యిది యవార్య మనుచు
వేఁగె నానిచావు విని యంత జిష్ణుండు
ఖండితారిపంక్తికంధరుండు. 144

టీ. అతిశౌర్యులైన, పర = కపులచేత, సుశర్మ = మిక్కిలి సుఖమౌనట్టుగా, ఆకృష్ట = త్రిప్పఁబడిన, విజయుఁ జేసి, అప్రయాసముననే రాక్షస సేనల గెలిచె ననుట. నానావిధములైన, అపార్థ సేనలు = విఱిగిన రాక్షససేనలు, రౌద్రమైన యుల్లాసముచేత, అక్షయధృతిచేత, సింధునాయకున్ = సముద్రుని వంటివాని, తీవ్రశక్తిగలవాని, దృఢరణోత్సేకముగలవాని, అకీశున్ = వానరుఁడైన నీలుని, "వానరఃకీశః" అని అ. ఒదుగన్ = సేనలొదుగఁగా, ఆబలియుండు = ప్రహస్తుఁడు, త్రుంగెను, దుశ్శాసనతను = శిక్షింప శక్యముగానివాఁడౌట చేతను, జగదాహతిని = జగత్సంహారముచేతను, ప్రతికోటిలేని, కొమరునకున్ = ఒప్పిదమునకు, అనుచు, జిష్ణుండు = జయశీలుఁడు, పంక్తికంధరుండు = రావణుఁడు, వేఁగెను.

భా. అతిశౌర్యపరుఁడైన సుశర్మ చేత, ఆకృష్ట = వెడలఁదీయఁబడిన, విజయతఁ జేసి = అర్జునుఁడుగలవాఁడౌటచేత, అభిమన్యునకు విశేషణము. నానావిధములైన, పార్థసేనలు=పాండవసేనలు, రౌద్ర = రుద్రసంబంధమైన, వరముయొక్క యుల్లాసము చేత, రాజితుఁడైనవాని, అతిశయధృతిన్ = అధిక ధైర్యముగలవాని, తీవ్రశక్తిచేత, నాకీశున్ = ఇంద్రునిఁ బోలినవాని, దృఢమైన రణమందగు, ఉత్సేకునిన్ = ఆధిక్యముగలవాని, సింధునాయకున్ = సైంధవుని, మించి, ఒదుగఁగా, అబలియుఁడు=అభిమన్యుఁడు, దుశ్శాసనతనుజ= దుశ్శాసనకుమారుఁడైన లక్ష్మణునియొక్క, గదాహతిచేతఁ ద్రుంగెను, నాదు, కౌమరునకున్ = కుమారునికి, అనుచు, ఖండిత = ఖండింపఁబడిన, అరిపంక్తుల యొక్క, కంధర = కంఠములు గలవాఁడు, జిష్ణుండు = అర్జునుఁడు, వేఁగెను.

వ. ఇట్లు శోకసంతప్తమానసుం డగునతనిం గనుంగొని. 145

రెంటికి సరి. సులభము.

ఉ. ఊహ గలంగి యిట్లడల నూరక యేటికి నాహవక్రియా
సాహసవర్తనంబుతఱిఁ జావులు క్రొత్తలె చాలు నిట్టిదు
ర్మోహ మిఁకం ద్యజింపుము సముత్కటశోకవిషాదహేతువై
దేహిఁ గరంబు గీడ్వఱుచు దీనితగుల్ మది నెంచి చూచినన్.

రా. విషాదహేతు=ఖేదహేతువైన, వైదేహిన్=సీతను, త్యజింపుము. కడమ సులభము.

భా. దుర్మోహమును ద్యజింపుము, దీనితగుల్=మోహాసక్తి, దేహిన్ = మనుష్యుని, కీడ్వఱుచును.

క. అని పెద్దలైనయాప్తులు
దనుఁ దేర్పఁగ నుస్సు రనుచుఁ దలయూఁచి మనం
బునఁ దత్తదహితనృపవ
ర్తనచింతం గినుక బలిసి రాఁ దనలోనన్. 147

రెంటికి సరి. సులభము.

ఉత్సాహ. ఆదుకొన్న కావరమున నకట మనుజమాత్రుఁ డీ
మేదినిపయి సింధురాజు మీఱి వచ్చి భీమసే
నాదిబహుసహాయచయము నాఁగి చెఱుచువాఁడె హా
నాదుపట్టినట్టిచలమునన్ గణింపఁ డేమియున్. 148

రా. సింధురాజున్ = సముద్రుని, మీఱివచ్చి భీమమైన సేనాది బహుసహాయచయముచు జెఱుచువాఁడె, నాదుపట్టినట్టి = నేఁబట్టిన, చలమును, నన్ = నన్నును, గణింపఁడు.

భా. సింధురాజు = సైంధవుఁడు, సహాయచయమును, ఆఁగి, నాదు పట్టిన్ = అభిమన్యుని, చెఱుచువాఁడె = కూల్చువాఁడే.

వ. అని యుగ్గడించి యందుల కేమియన్నియుం జిక్కనయ్యేడు
ననిరోష వేగంబున రోఁజుచు నందఱు విన ని ట్లనియె. 149

రెంటికి సమము. సులభము.

క. ధృతి నేన కూల్తు నరిసం
హతిఁ బొఱఁగఁ దఱిమి తఱిమి యాసింధుమహీ
పతితలసద్బలవత్తై న
న్యతనూఖండముల జంబుకాదులు దనియన్. 150

రా. అరిసంహతిన్ = శత్రుసమూహమును, ఆసింధు = సముద్ర పర్యంతమైన, మహీ = భూమియందు, పతిత = పడిన, కడమ సులభము.

భా. సింధుమహీపతి = సైంధవునియొక్క, తలను గూల్తును.

తే. వినుఁడు నాపంత మిదె నేఁడు వేగయుక్త
గతి నలిగి యాన్నృపుని నేలఁ గలపువాఁడె

నలినమిత్త్రున స్తమయంబునకు మునుపుగ
భానుపుత్త్రాదితత్పక్షబలముఁ దఱిమి. 151

రా. మఱియు రావణునివాక్యము, వేగయుక్తమయినగతిచేత, నలిన్ = వేడుకచేత, అమిత్త్ర = రామునియొక్క, అస్తమయంబునకున్ = నాశనమునకు, మునుపుగ, భానుపుత్త్రాది = సుగ్రీవుఁడు మొదలుగాఁగల, తత్పక్ష = ఆ రామునికి సహాయమైన, "పక్షః పార్శ్వగరుత్సాధ్యసహాయబలభిత్తిషు" అని వి. బలమును దఱిమి, అనృపునిన్ = ఆరాముని, కడమ సమము.

భా. మఱియు నర్జునునివాక్యము, నేఁడు, వేగన్ = తెల్లవారినను, నలినమిత్త్ర = సూర్యునియొక్క, అనృపుని = సైంధవుని, కడమ సులభము.

తే. ఏఁ గడఁగి యిట్లు గావింపనేని బెలుచఁ
జత్తు రుగ్రాజిభాసురజ్వలనమునకు
శలభతవహించి యస్మాకసైన్యపతులు
విద్విషత్సైనికులు సముద్వీక్షఁ జూడ. 152

రా. అస్మాక = మనసంబంధులైన, సైన్యపతులు, ఉగ్రాజియనెడి భాసురమైన, జ్వలనమునకున్ = అగ్నికి, శలభతవహించి, సముత్ = సంతోషయుక్తమైన, వీక్షన్ = దృష్టిచేత, విద్విషత్ = ఆ రామునియొక్క సైనికులు చూడఁగాఁ జత్తురు, ఇంకఁ దనవల్లఁగాని జయము రా దనుట.

భా. అస్మాకసైన్యపతులును విద్విషత్సైనికులును, సముద్వీక్షఁజూడన్ = తల లెత్తి చూడఁగాననుట, రుక్ = దీప్తులయొక్క, రాజి = పంక్తులచేత, భాసురమైన జ్వలనమునకు, కడమ సులభము.

వ. అని పలికిపలికినట్లు బెట్టిదంపుఁ బెంపుసొంపు పొంపిరివోవ సన్నద్ధుండై యుద్ధయాత్ర గావించి యాపీరకంఠీరవుం డకుంఠవిక్రమోత్సేకంబున ననేక యోజనవిస్తారదారుణంబుగాఁ

బన్నినపరబలవ్యూహంబునందు సాహసోల్లాసభాసితశరాసన
కళావిశేషంబున నీసు నెఱపుచుం దెఱపి గొని రథంబు
వఱపించి యొఱపుపఱపున నడ్డగించుపగఱ యొడ్డుగడ్డుఁజెకి
చించుకొని తనతోన చొచ్చునిచ్చలంపుబెచ్చురిక చాలక
యక్కడక్కడం దలపడి వెలివెలిన పోరునిజయోధవీరులకు
దూరదృశ్యమానకేతన ద్యోతనంబునం బ్రీతి యొసంగుచు
నిశాత నిజశరవ్రాతపాతంబులచేత భూతలంబున నవిరళం
బుగా నొరగినహరికుంజరశతాంగశకలంబులచేత వికల
త్వంబు నొందక యమందస్యందనప్రచారంబు సారథ్యా
శ్చర్యచర్యామహిమమహనీయహరినైపుణోద్దీపితాటోపం
బై యేపుచూపం బ్రతాపంబు మెఱసి రణవిహారణ
రణరణికవిజృంభణాస్తంభ సంభ్రమబంభ్రమ్యమాణచండ
కోదండదండకుండలీభావావినాభావసుభగంభావుక శరప్ర
యోగ వేగచాతుర్యాశ్చర్య దశభుజయుగయుగళవిగళి
తాగళిత జయదర్పవిభవుం డగుచు నభినవసరణి నురవడించె
నప్పుడప్పరబలంబునందుఁ గొందఱు. 153

రా. హరికుంజర = వానరశ్రేష్ఠులయొక్క, శతములయొక్క, సార = శ్రేష్ఠమైన, ధీ = బుద్ధికి, ఆశ్చర్యమైన, చరా = గతియొక్క, దశభుజయుగ యుగళ = వింశతిహస్తములయొక్క, కడమ సరి.

భా. సారథ్యముయొక్క యాశ్చర్యచర్యామహిమచేత మహనీయమైన, రణవిహారణమందుఁగల, రణరణిక = కాంక్షాతిశయముయొక్క యనుట, బంభ్రమ్యమాణ=మఱిమఱి పరిభ్రమించుచున్న, శరప్రయోగవేగచాతుర్యము చేత నాశ్చర్యమైన, దశ = అవస్థగల, భుజయుగయుగళ = పూనుగాండ్లవంటి రెండుభుజములయొక్క, కడమ స్ఫుటము.

క. వేములు మనగుర్వశ్వ
త్థామలకీఘోరవీరతరుబాణకదం
బామితవర్షముదుస్తర
మై మెఱసెఁ దదప్రభేద్యుఁడయ్యె నితండున్. 154

రా. మన=మనయొక్క, గురు=వ్రేఁగైన, అశ్వత్థ = గావి, ఆమలకీ = ఉసిరిక, "శివ్యఫలా త్వామలకీ త్రిషు" అని అ. వీరతరు = మద్ది, "నదీసర్జో వీరతరు రింద్రద్రుః కకుభోర్జునః" అని అ. బాణ = గోరంట, "నీలీఝింటీద్వయో ర్బాణః" అని అ. కదంబ = కడిమి, "నీపప్రియకకదంబాస్తు హలిప్రియే" అని అ. ఈచెట్లయొక్క, అమితవర్షము=చాలఁ బ్రయోగించుట, దుస్తరమై = తరింపరానిదై, మెఱసెను, ఇతండును = ఈరావణుఁడును, తత్ = ఆతనువర్షముచేత, అప్రభేద్యుఁడయ్యెను, అని పలుకుచుండ నని ముందరి క్రన్వయము. "ఆమలకీ" అనుశబ్దమున ఆ యనెడు నుపసర్గమున్నది గనుక యతిస్థానమునకు తకారమే చెల్లును. ఇది ప్రాదియతి-ఇందుకు లక్షణము. కవిలోకచింతామణియనెడు తాతంభట్టుఛందమందు, ఆ. 'ధాత్రిఁ బ్రాదియోగసూత్రంబుగలిగిన, నుభయము వఠింప నొనరు యతికి, సాత్త్వికభక్తిశక్రసేవితకమ, లాలయానివాస లక్ష్యమిదిరొ' ఇందుకు విరాటపర్వమందు సోమయాజి, ఉ. 'శ్రీయన గౌరి నాఁ బరఁగుచెల్వలచిత్తము పల్లవింప భ, ద్రాయితమూర్తియై హరిహరంబగు రూపము దాల్చి విష్ణురూపాయ నమశ్శివాయ యని పల్కెడు భక్తజనంబు వైదిక, ధ్యాయిత కిచ్చు మెచ్చుపరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్.' హరివంశమందు నాచన సోమనయు, క. 'ఆపాదశిరోలంకా, రాపాదితచారుతాభిరామాత్త్వమహా, రూపాలోకనతుష్టా, నూపాకుమారి కాముకరమణిరాజా.' ఇట నుదాహరించినది గనుక, అశ్వత్థామలకీఘోరవీరతరు - అని తకారమే యతిగా సూరపరాజుగారును బ్రయోగించినారు.

భా. గుర్వశ్వత్థామలకుక్ = ద్రోణాశ్వత్థామలకును, ఈవీరతరు = వీరశ్రేష్ఠుడైన యీయర్జునునియొక్క, బాణకదంబ = బాణసమూహముల

కొఱకు, అమితవర్షము పెంపొనెను, ఇతండుక్ = అర్జునుఁడును, తత్ = ఆబాణ వర్షముచేత, అప్రభేద్యుఁడయ్యెక్ = భేదింపరానివాఁడాయెను.

తే. కొంద ఱతిరయప్రేరితస్యందనాశ్వ
కర్ణముఖ్యోగ్రతరుల మోఘతకుఁ దలఁకఁ
గొందఱు మనన్నృపాలునిగురుకృపకృత
వర్మధర్మవర్తన గాచు వగవ మనఁగ. 155

రా. ప్రేరిత = ప్రయోగింపఁబడిన, స్యందన = నెమ్మిచెట్టును, "తినిశేస్యందనో నేమి," అని అ. అశ్వకర్ణ = మద్దిచెట్టును, "సాలేయసర్జకార్శ్యాశ్వకర్ణకాః" అని అ. ముఖ్య = మొదలుగాఁగల, ఉగ్ర = భయంకరములైన, తరుల = వృక్షములయొక్క, మోఘతకుక్ = వ్యర్థత్వమునకు. నృపాలుని = రాముని యొక్క, గురుకృప = అధికదయకృతమైన, వర్మ = కవచముయొక్క, ధర్మ = ప్రకారముగల, వర్తన = వృత్తిగలది, కృపకు విశేషణము. కాచును, కడమ సులభము.

భా. అతిరయముచేతఁ బ్రేరితములైన, స్యందనాశ్వ = రథాశ్వములు గల, కర్ణముఖ్యులైన, ఉగ్రతరుల = అత్యుగ్రులయొక్క, మోఘతకుక్ = ఓటమికి, నృపాలునిక్ = దుర్యోధనుని, గురుకృపకృతవర్మలయొక్క, ధర్మవర్తన = ధనుర్వ్యాపారము.

తే. కొంద ఱినతనూజాదుల క్రోవిలోనఁ
బ్రాణములు గల్గఁ దెలియుండి బ్రతికెద మన
నీలగజముఖ్యబల మదె నిగుడి పోదివె
శాత్రవుని నంచుఁ గొందఱు సంతసిలఁగ. 156

రా. ఇనతనూజాదుల = సుగ్రీవాదులయొక్క, నీలుఁడును గజుఁడును, కడమ సులభము.

భా. ఇనతనూజాదుల = కర్ణాదులయొక్క, నీల = నల్లనైన, గజములు, ముఖ్య = మొదలుగాఁగల.

వ. మఱియు ననేకు లనేక ప్రకారంబులఁ దత్తద్రణసమయసము
దయజయపరాజయ ప్రతీతివశంబునం బలుకుచుండ నతండు
సర్వదుర్వారదోర్విలాసగర్వంబున నుల్లసిల్లుచు. 157

రెంటికి సరి. సులభము.

వనమయూరము.

సారనిజచాపగుణశబ్దసమనువ్ర
జ్యారసికశూరతరసాత్యకిరణాగ్ర
క్రూరతరశాత్కృతినిరూప్యగమనుండై
చేరి యవికారధృతిసింధునృపుఁ జూచెన్. 158

రా. సారనిజచాపగుణశబ్దమును, సమనువ్రజ్యా = వెనుకొనుటకు, రసిక = రుచిగలవియునై, శూరులయొక్క, తరస = మాంసములచేత, అతి, మిక్కిలి, అకిరణ = కిరణరహితములైన, అగ్ర = ములుకులుగలవియునైన, శత్రుమాంసములచేతఁ గప్పఁబడినవి యనుట, క్రూరశరములయొక్క, శాత్కృతులచేత, నిరూప్య = ఎఱుఁగఁదగిన, గమనుండై = గమనముగలవాఁడై, అవికారధృతిచేత, సింధుసముద్రమైనవాని, నృపుఁ = రాముని, చూచెను.

భా. సార = శ్రేష్ఠమైన, నిజచాపగుణముయొక్క శబ్దమును, సమనువ్రజ్యా = వెనుకొనుటకు, రసిక = నేర్పరియునై, శూరతర = శూరశ్రేష్ఠుఁడైన, సాత్యకియొక్క, రణాగ్ర = యుద్ధముఖమందగు, క్రూర = నిష్ఠురములయిన, శర = బాణములయొక్క, శాత్కృతి = శత్రుధ్వనులచేత, నిరూప్య = తెలియఁదగిన, గమనముగలవాఁడై చేరి, అవికారమైనధృతిగలవాని, సింధునృపుఁ = సైంధవుని, చూచెను. తనబాణప్రయోగధ్వనులజాడను సాత్యకియుఁ గొల్చిరాఁగా నర్జునుఁడు సైంధవుని గదిసె ననుట.

వ. అంత. 160

తే. తివిరి గురుకృతవర్మాదిధృతివిలసిత
విగ్రహస్ఫూర్తిఁ గడు మించి విజయసత్స
హాయతాలోలుఁ డయి వచ్చు నలఘుమన్యు
దశముఖుని భీము నర్కనందనుఁడు దాఁకె. 161

రా. తివిరి, గురు = అధికమౌనట్టుగా, కృత = చేయఁబడ్డ, వర్మాది = కవచము మొదలుగాఁగలసాధనములయొక్క, ధృతి = ధారణముచేత, విలసిత మైన, విగ్రహ = శరీరముయొక్క, "శరీరంవర్ష్మవిగ్రహః" అని అ. స్ఫూర్తిన్ = స్ఫురణచేత, విజయ = గెలుపే, సత్సహాయతా = లెస్స సహాయముగాఁగలవాఁడౌటచేత, అలోలుఁడయి = అచలుఁడై భయములేక యనుట, వచ్చుచున్న, అలఘుమన్యున్ = అధికకోపముగలవాని, భీమున్ = భయంకరమైనవాని, దశముఖునిన్ = రావణుని, అర్కనందనుఁడు = సుగ్రీవుఁడు, తాఁకెను.

భా. తివిరిగురుకృతవర్మాదులయొక్క, ధృతి = ధైర్యముచేత, విలసిత మైన, విగ్రహ = యుద్ధముయొక్క, స్ఫూర్తిచేత, "రణఃకలహవిగ్రహౌ" అని అ. విజయ = అర్జునునియొక్క, సహాయత్వమందు, లోలుఁడై = అపేక్ష గలవాఁడై, 'లోలశ్చలసతృష్ణయోః' అని అ. అర్జునునికి సహాయముగా ననుట, అలఘు = అధికమైన, మన్యుదశ = రోషావస్థగల, ముఖముగలవాని, భీమున్ = భీముని, అర్కనందనుఁడు = కర్ణుఁడు, తాఁకెను.

మ. మిహిరప్రోద్భవుఁ డిట్లు శాత్రవునిలక్ష్మిన్ సైఁప కుగ్రాచలా
గ్రహతం జేసి కడుం గలంచుటకు వీఁకం దాఁకి తద్ఘోరబా
ణహతిన్ సాధనహీనతం బొరసి ప్రాణత్యాగపర్యంతదు
స్సహపీడన్ భజియించెఁబల్మఱు సుహృజ్జాలంబు జాలింబడన్.

రా. మిహిరప్రోద్భవుఁడు = సుగ్రీవుఁడు, ఉగ్ర = ఘనమైన, అచలాగ్ర = పర్వతశిఖరముచేత, హాతక్ = హతమైనదానిఁగా, శాత్రవుని = రావణునియొక్క, లక్ష్మిని జేసి, పీడను భజియించెను, కడమ సులభము.

భా. మిహిరప్రోద్భవుఁడు = కర్ణుఁడు, "మిహిరారుణపూషణః" అని అ. శాత్రవునిలక్ష్మిక్ = భీముని, జయలక్ష్మిని, స్వైరపకరయుగ్రమైన, అచల = స్థిరమైన, అగ్రహతంజేసి = అగ్రహముగలవాఁడౌటచేత, తాఁకి, తత్ = ఆభీమునియొక్క, ఘోరబాణహతిచేత, పీడను భజియించెను.

వ. అంత. 162

తే. వాయుసూనుండు ధృతకరవాలహస్త
విహృతిచాతురిఁ బ్రతివీరవిశిఖవృష్టిఁ
దొలఁగ జడియుచు సాహసం బలర నతని
యరదమునకు లంఘించి శౌర్యంబు మెఱయ. 163

రా. వాయుసూనుండు, ధృత = ధరింపఁబడిన, కర = హస్తములయొక్కయు. వాలహస్త = తోఁకలయొక్కయు, "వాలహస్తస్తువాలధిః" అని అ. విహృతిచాతురిక్ = విహారచాతుర్యముచేత, ధృతశబ్దము చాతురికి విశేషణము. డీలుపఱిచె నని ముందరిపద్యమునఁ గ్రియ. కడమ సులభము.

భా. వాయుసూనుండు = భీముఁడు, ధృతమైన, కరవాల = ఖడ్గముగల, "కరవాలః కృపాణవ" త్తని అ. హస్తముయొక్క, కడమ సులభము.

క. అహితుని నాశ్చర్యకర
ప్రహారణవిధిఁ జాల డీలువఱిచె నతండుర్
రహిఁ దిరుగఁ దెచ్చుకొని వి
గ్రహచేష్ట లడంగ నొంచెఁ గరువలిపట్టిన్. 164

రా. కరువలిపట్టిక్ = హనుమంతుని, నొంచెను, కడమ సరి. సులభము.

భా. అహితునిన్ = కర్ణుని, ఆశ్చర్యమైన, కర = హస్తమందులగల, ప్రహరణ=ఆయుధముయొక్క, "ఆయుధంతు ప్రహరణ" మ్మని అ. విధిన్ = వ్యాపారముచేత, అతండున్ = కర్ణుఁడును, కరువలిపట్టిన్ = భీముని, విగ్రహ చేష్టలు = శరీరచేష్టలు, అడంగన్ = మూర్ఛపోవునట్లుగా ననుట.

క. నొంచి తదవసరజాతా
చంచలఘనమన్యువహ్నిసంతతిఁ దనుఁ గా
రించుచు నపు డెంతయు నల
యించుమహాశత్రుభీము నిట్లని పలికెన్. 165

టా. తదవసర = ఆసమయమందు, జాతమైన, అచంచల = స్థిరమైన, ఘనమన్యున్ = అధికకోపముగలవాని, మహాశత్రులకు, భీమున్=భయంకరుఁడైనవాని, వహ్నిసంతతిన్ = నీలుని, పలికెను.

భా. ఘనమన్యు=అధికశోకము నెడి, "మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి" అని అ. వహ్నిసంతతిన్ = అగ్నిసమూహముచేత, తనున్ = తనశరీరమును, కారించుచున్ = తపింపఁజేయుచు, అలయించు = శోషిలఁజేయుచున్న, తనశోకవహ్నిచేతఁ దానే తప్తుఁ డగుచున్నవాని ననుట, భీము నిట్లని పలికెను.

క. కానలఁ గాయలుఁ బండ్లు న
నూనముగా మెసఁగి బ్రతుకకోరి నీలా
వానరునకు నీకును గుఱి
యైనను మద్బలము నొరయ నర్హం బగునే. 166

టా. నీలా-సంబుద్ధి. వానరునకు నీకును=కోఁతియైన నీకును, గుఱియై = కనిపించుకొని, ననున్ = నన్నును, మద్బలమునను, ఒరయున్ = వెనకుటకు, అర్హం బగునే.

భా. ఓరీ = తుచ్ఛుఁడా, నీలావు = నీబలిమి, అనరునకున్=అయర్జునునకును, నీకును గుఱియైనను, కడమ సులభము.

చ. ఒరయుటకుఁ ఫలంబు దగనొందితి పొమ్మని యమ్మహాభుజుం
బరుసపుమాటలన్ దహనబాణహతిన్ హృదయంబు సాల
నొంచి రహితచేష్టుఁ జేసి విడిచెన్ నికటంబున నయ్యెడన్
రిపుస్ఫురణకృశానుజక్రియలు సూచుచు రాముని తమ్ముఁ
డెంతయున్. 167

రా. పొమ్మని = చత్తువుగాక యని, మాటలన్ = మాటలచేతను, దహన
బాణ = ఆగ్నేయాస్త్రముయొక్క, హతిచేతను హృదయంబును, నొంచి =
భేదించి, అమ్మహాభుజున్ = నీలుని, రహితచేష్టునిఁజేసి విడిచెను. అయ్యెడను,
రిపు = రావణునియొక్క, స్ఫురణ = స్ఫూర్తిని, కృశానుజ = అగ్నివల్లఁబుట్టిన
నీలునియొక్క, క్రియలు = మూర్ఛాచేష్టలను, చూచుచు, రామునితమ్ముఁడు =
లక్ష్మణుఁడు, ససంభ్రమాకులుండై యని ముందరి కన్వయము.

భా. పరుసపుమాటలు, అను = అనెడి, దహనముయొక్కయు బాణము
యొక్కయు హతిచే నొంచి విడిచెను. నికటంబునన్ = అసమీపముననే,
రిపుస్ఫురణ = భూరిశ్రవసుప్రతాపముచేత, కృశ = క్షీణములైన, అనుజ
క్రియలు = సాత్యకిచేష్టలను, చూచుచు, రాముని = బలరామునియొక్క,
తమ్ముఁడు = కృష్ణుఁడు. కడమ సులభము.

వ. ససంభ్రమాకులుం డై. 168

తే. చూడు మటు నరవరజయస్ఫూర్తి నార్చె
వైరిసేన భూరిశ్రవోదారుణరణ
మహిమదనుజబలశ్రీలు మడఁగ నింత
టను రిపుఁగరంబు దెగవ్రేయకునికి గీడు. 169

రా. లక్ష్మణుఁడు రామునితో నాడుమాట. నరవర-సంబుద్ధి, భూరి =
అధికమైన, శ్రవోదారుణ=శ్రవణభయంకరమైన, రణ=శబ్దముయొక్క, "రణో

స్త్రీయుంధినాథ్వనా” అని రత్నమాల. మహిమన్ =ఆధిక్యముచేత, వైరిసేన, ఆర్చెను= మ్రోసెను. దనుజబల=రాక్షసబలముయొక్క, శ్రీలు = విలాసములు, మడఁగన్ = అడఁగునట్టుగా, రిపున్ =రావణుని, కరంబు = మిక్కిలి, తెగ వ్రేయకునికిగీడు, వ్యాఖ్యయందుండు క్రమమునకు లక్షణ మిమడదని తోఁచు నెడ-కరము తెగునట్టు శత్రుని వ్రేయకునికి కీడని యన్వయింపనగు.

భా. కృష్ణుం డర్జును నను మాట. చూడుమటు, నర=అర్జునా! భూరిశ్రవః = భూరిశ్రవసునియొక్క, దారుణమైన, రణమహిన్ = యుద్ధభూమియందు, మదనుజ=నాతమ్ముఁడయిన సాత్యకియొక్క, బలశ్రీలు, మడఁగన్ = అణఁగిపోఁగా, వైరిసేన, యార్చెను. ఇంతటను, రిపు = శత్రువైనభూరిశ్రవసునియొక్క, కరంబు=హస్తమును, తెగవ్రేయకునికి కీడు.

తే. అనుచుఁ దా నన్న మాటఁ జేకొని తడయక
ఘనభుజుండు సుమిత్రనందనుఁడు జిష్ణుఁ
డరిఁ గరము గుంటువడ నేయ ననుజు గెలుపు
గాంచి మోదించె నంత నటించుచక్రి. 170

రా. అనుచుఁదాను, అన్నమాటను = రామునిమాటను, చేకొని = అనుమతిఁబుచ్చుకొని యనుట. సుమిత్రయొక్కనందనుఁడు=లక్ష్మణుఁడు, నరతను = మనుష్యత్వమున, నటించుచక్రి=రాముఁడు, కడమ సులభము.

భా. అనుచు, తానన్నమాటను=తానాడినమాటను, చేకొని, సుమిత్రనందనుఁడు=బాంధుప్రియుఁడు, జిష్ణుఁడు = అర్జునుఁడు, అరి = భూరిశ్రవసునియొక్క, కరంబును, కుంటువడనేయన్ = తెగవ్రేయఁగా, అంతన్ =సమీపమున, నటించు=నటించెడి, చక్రి=కృష్ణుఁడు, మోదించెను. ఈపద్యమునందును కరము కుంటుపడునట్టు లరిని నేయ నని యన్వయింపఁదగు.

వ. మఱియుం దద్రణం బతిభయంకరం బయి ప్రవర్తిల్లె. 171

రెంటికి సరి. సులభము.

ఉ. అంతట రాముతమ్ముఁడు దిగంతసమీపగుఁ డైనయట్టిభా
స్వంతు తెఱంగు గాంచి తనశత్రునికాయము సొంపు మీఱఁ న
త్యంతము నేసి యేసి తదుదగ్రశరంబుల రేసి రేసి య
శ్రాంతతఁ బోరుజిష్ణురిపుసత్త్వము నారయుచుణ్ మనంబునన్.

రా. రాముతమ్ముఁడు=లక్ష్మణుఁడు, భాస్వంతు తెఱంగు = రక్తవర్ణము ననుట. కాంచి = పొంది, శత్రుని = రావణునియొక్క, కాయముసొంపు మీఱఁగాణ్ = శరీరము రక్తమయ మగునట్టుగానుండి, జిష్ణురిపు = రావణుని యొక్క, సత్త్వము నారయుచును మనంబున లక్ష్మణుఁ డెంచుకొనెడుమాట.

భా. రాముతమ్ముఁడు = కృష్ణుఁడు, భాస్వంతు = సూర్యునియొక్క, తెఱంగుగాంచి, ఇంతటినుండి యర్జునవ్యాపారము. జిష్ణుని=అర్జునుని, రిపు= కర్ణాదులయొక్క, సత్త్వమును నారయుచు, తనలో ననుకొనుమాట. కడమ సులభము.

తే. సమదదోషాహితుల ఘోరసాయకముల
వానరానీకమును మున్నుగా నఱుకుచు
గెలిచె భానుసుతాదియోధుల నరాతి
విపులభుజశక్తి కొదగాన వెదకిన్గైన. 173

రా. సమదరోషాహి=క్రూరసర్పములే, తుల=పోలికగాఁగల, ఘోర సాయకములచేత, వానరానీకమును = వానరసమూహమును, భానుసుతాది = సుగ్రీవుఁడు మొదలయిన, అరాతి=రావణునియొక్క. కడమ సులభము.

భా. సమదరోషాహితుల=క్రూరశత్రువులయొక్క,సాయకములవాన= బాణవర్షమును, రానీక, నర = అర్జునునియొక్క, అతివిపుల, కొదగానక = కొదవఁగానక.

తే. హరులు దగఁదొట్టి మెలఁగ లే వనినవాజి
తృష్ణ వారించె నిపు డీయతిప్రతాపుఁ
డద్భుతంబుగ నవనిశాతాస్త్రనిహతి
గ్రొచ్చి కీలాలములు వెల్లిగొన వెలార్చి. 174

రా. హరులు = వానరులు, దగఁదొట్టి, అనిన్ = యుద్ధమందు, మెలఁగ లేవు క. 'స్థావరతిర్యక్పదముల, కేవెరవునఁ గ్రియలు దలఁప నేకవచనముల్, దేవమనుష్యాదిక్రియల్, భావింపఁగ నేకవచనబహువచనంబు' లని యాంధ్రభాషాభూషణము గనుక హరులు మెలఁగలే వని ప్రయోగము. నవమైన, ఆజితృష్ణన్ = తిరుగ యుద్ధముసేయు ననెడు కాంక్షను, వారించెను = అణఁచెను. ఈయతిప్రతాపుఁడు = రావణుఁడు, అత్యద్భుతంబుగన్ = నాకును వెరఁగవు నట్టుగా, నవ=వింతలై, నిశాత=తీక్ష్ణములునైన, అస్త్ర=దివ్యాస్త్రములయొక్క, వానరప్రయుక్తపర్వతములనన్నియు నుగ్గుచేసినవి గనుక, నిహతిన్ = ప్రహారము చేత, గ్రొచ్చి=గుదులుగా వ్రేసి, కీలాలములు=నెత్తురులు, "శోణితేఁభసికీలాల' మ్మని అ. వెల్లిగొన వెలార్చి, సరిలేక వారించె నని క్రిందటి కన్వయము.

భా. హరులు = గుఱ్ఱములు, అనిన, కీలాలములు వెల్లిగొనునట్లుగా, అవనిన్ = భూమిని, శాత=వాఁడియైన, అస్త్రనిహతిన్ = బాణప్రయోగముచేత, గ్రొచ్చి = భేదించి, వాజితృష్ణ = గుఱ్ఱాలయొక్క దప్పిని, వారించెను.

సీ. మును పిమ్మహాయోధఘనసంగరోత్సాహ
సన్నాహసంపత్తి విన్నది మొద
లాప్తసేనాదిసహాయసంగత్యవి
రతినిబిడౌజుండు రాజరాజు
సింధురాజు బ్రదుకు సెడకుండ రక్షించు
కొనుటకు నతియత్నమునఁ బరఁగుట

దెలిసియు నిబ్బలాధికుని జయద్రథు
సద్యోవధార్హునిఁ జంపుటకును
తే. బ్రతినయం బే నొనర్పక పార్థబాణ
ములనె ప్రొద్దు గ్రుంకెడుదాఁకఁ బోరు జరుపు
చున్న విజయహాని జనింప కున్నె యకట!
శత్రునకు దర్పకాల మై సత్త్వ మెక్క. 175

రా. మునుపు = పూర్వమందు, ఇమ్మహాయోధు = రావణునియొక్క, సంగర = యుద్ధమందుఁగల, అవిరతిని = ఎడతెగకుండుటచేత, బిడౌజుండు = ఇంద్రుఁడును, రాజరాజు = కుబేరుఁడును, సింధురాజు = వరుణుఁడును, అతి యత్నమునఁబరఁగుట = ప్రచ్ఛన్నులై యుండుట ననుట, తెలిసియు, జయత్ = సర్వోత్కృష్టత్వమున వర్తింపుచున్న, రథున్ = రథముగలవాని, సద్యోవధార్హునిన్ = ప్రొద్దుగుంకకమునుపే చంపఁదగిన రావణుని, చంపుటకు, ప్రతినయంబు = యుక్త్యంతరమును, ఒనర్పక, అపార్థ = నిరర్థకములైన, బాణముల చేతనే, శత్రునకు దర్పకాలమై సత్త్వమెక్కన్ = రాక్షసులకు రాత్రి దర్పకాలము గనుక. కడమ సులభము.

భా. ఇమ్మహాయోధు = అర్జునునియొక్క, సంగర = ప్రతిజ్ఞచేతనైన, "ప్రతిజ్ఞాజిసంవిదాపత్సుసంగరః" అని అ. ఆత్తసేనాదికర్ణాదిబలములయొక్క, సంగతియొక్క, అవిరతిన్ = ఉడుగమిచేత, నిబిడౌజుండు = నిబిడమైన తేజము గలవాఁడు, రాజరాజు = దుర్యోధనుఁడు, జయద్రథున్ = సైంధవుని, పార్థ = అర్జునునియొక్క, విజయహాని = అర్జునునికిఁ గీడు. కడమ సులభము.

వ. అని తలపోసి. 176

తే. కరము భానుబింబము మాయఁగప్పె నభము
నంబకములరాగమునఁ బెంపారుచూడ్కిఁ

ప్రతిభటుఁడు సూచి నరుఁ డింక మ్రగ్గ కెట్టుఁ
బూన్కి విడఁ డని సంరంభమును వహింప. 177

రా. అని తలపోసి = లక్ష్మణుఁడీలాగువిచారించుకొని, రాగమునఁ జెంపారుచూడ్కిన్ = ఎఱ్ఱనైన చూడ్కిచేత, ప్రతిభటుఁడు = రావణుఁడు, చూచి, నరుఁడు = మనుష్యుఁడు, పూన్కి విడఁ డని సంరంభంబును వహింపఁగా భానుబింబము, మాయన్ = మాగుఁడువారునట్టుగా, అంబకములన్ = బాణములచేత, నభముఁ గప్పెను.

భా. అని తలపోసి=కృష్ణుఁ డీలాగువిచారించుకొని, అంబకముల=నేత్రములయొక్క, రాగమునన్=అనురాగముచేత, ప్రతిభటుఁడు=సైంధవుఁడు, నభమును=ఆకాశమును, చూచి సంరంభమును వహింపఁగా, మాయన్=మాయచేత, భానుబింబమును గప్పెను.

వ. ఇట్లు గప్పిన. 178

సీ. మదిలోనమిత్రాస్తమయకాంక్ష మిక్కిలిఁ
గలిమిఁ దద్దిశ నంబకప్రయుక్తి
సలుపుచుఁ దత్కాలచాపలోపహతాత్మ
రక్షణుం డగువానిఁ బ్రచురబంధు
సింధురాజును బలోర్జితు మేఘనాదగు
రున్నశ్శక్రియాసహక్రూరభీమ
సేనాతిమాత్రోరుసింహనాదములచే
నతివిశ్రుతంబుగ నాక్రమించి
తే. బిట్టు సమయించె ధృతిఁ బాకభేదిముఖ్య
ఖేచరులు గన్నులారఁగఁ జూచి మెచ్చ
సప్రగల్భరామావరజప్రయుక్త
విడియపటుశరవ్యాపారవిలసనంబు. 179

రా. మదిలోను, అమిత్రాస్తమయ = శత్రునాశమందుఁగల, కాంక్ష = ఆపేక్ష, మిక్కిలి, కలిమిన్ = కలిగియుండుటచేత, తద్దిశన్ = అలక్ష్మణుఁడుండెడుదిక్కున, అంబకప్రయుక్తి = బాణప్రయోగమును, తత్కాల = ఆయుద్ధకాలమందు, చాపలోప = విల్లువోవుటచేత, హతమైన, యాత్మరక్షణం దగు వాని, ప్రచురబంధు = అధికబంధువయిన, సింధురాజును = సముద్రుఁడు గల వాని, బలోర్జితుని, మేఘనాదగురున్ = రావణుని, "అన-చిచ" యనుసూత్రమున భారతార్థమందును న్యక్క్రియాశబ్దాదినినకారపుఁబోల్లున్నది. న్యక్క్రియా = రావణునిచేతితిరస్కారమును, అసహా = ఓర్వని, క్రూరములునై, భీమ = భయంకరములయిన, సేనా = వానరసేనలయొక్క, అతిమాత్రోరు = మిక్కిలి విరివియైన, సింహనాదములచేత, అతివిశ్రుతంబుగన్ = మిక్కిలిఁ బ్రసిద్ధమగునట్టుగా, ఆక్రమించి, సప్రగల్భుఁడైన, రామావరజ = లక్ష్మణునిచేత, ప్రయుక్త = ప్రయోగింపఁబడిన, విజయమందు, పటు = సమర్థములైన, శరములయొక్క వ్యాపారవిలసనంబు, ధృతిన్ = రావణునిధైర్యమును, సమయించెను.

భా. మిత్ర = సూర్యునియొక్క, తద్దిశన్ = సూర్యాస్తమయదిక్కునందు, అంబకప్రయుక్తి = దృగ్వ్యాపారమును, "అంబకం నేత్రశరయోః" అని వి. తత్కాలమందలిచాపములచేత, ఉపహత = చెఱుచుకోఁబడిన, ఆత్మరక్షణగలవాఁడగు వాని, ప్రచురబంధున్ = ప్రచురబంధువులుగలవాని, సింధురాజును = సైంధవుని, మేఘనాద = మేఘధ్వనియొక్క, గురున్యక్క్రియా = అధిక తిరస్కారమందు, సహా = సమర్థములునై, క్రూరములునైన, భీమసేనునియొక్క సింహనాదములచేత నాక్రమించి, ధృతిన్ = సంతోషముచేత, "ధృతిర్యోగాంతరే ధైర్యేధారణాధ్వరతుష్టిషు" అని వి. పాకభేదిముఖ్యఖేచరులు = ఇంద్రాదిదేవతలు, మెచ్చఁగా, రామావరజ = కృష్ణునిచేత, ప్రయుక్త = ప్రేరేపఁబడిన, విజయుని యొక్క పటుశరవ్యాపారవిలసనంబు సింధురాజును సమయించెనని యన్వయము.

తే. సరగునఁ బునఃప్రకాశితచండధాముఁ
డగుచు విజయప్రతిజ్ఞచొప్పవియ కుండ

నిలిపె నాసురకులవైరి నిజవిచిత్ర
శక్తినట్లుము న్నేచిన శత్రు నడఁచి. 180

రా. పునఃప్రకాశితమైన, చండధాముఁడగుచున్ = ఉగ్రప్రతాపము గలవాఁడై, విజయప్రతిజ్ఞ చొప్పు = శత్రుసంహారముచేసెద నని లంకలో నాడుకొన్న ప్రతిజ్ఞ చొప్పు, అవియకుండ, అ, సురకులవైరి = రావణుఁడు, నిజ = తనయొక్క, విచిత్రమైన, శక్తిన్ = శక్తి యను నాయుధముచేత, శత్రున్ = లక్ష్మణుని, అడఁచి = పడవేసి. కడమ సులభము.

భా. పునఃప్రకాశిత = తిరుగఁ బ్రకాశింపఁజేయబడిన, చండధాముఁడగుచున్ = సూర్యుఁడుగలవాఁడై, అసురకులవైరి = కృష్ణుఁడు. కడమ సులభము

వ. అప్పుడు. 181

మ. నును మేచాయలనాడుకూర్మియనుజన్మున్ బాధ స్వప్నంబు
నం, గన కొప్పారెడుపుణ్యమూర్తిఁ బ్రియు నుగ్రద్వేషిచే
నివ్విధంబున నేయించి మునుంగఁ జేసితిఁ గదున్ మూర్ఛా
బ్ధిలో నక్కటా, యనుచున్ రాజులరాజు గుందె రవిపుత్రా
దుల్ దనుం దేర్పఁగన్. 182

రా. అనుజన్మున్ = లక్ష్మణుని, ప్రియున్ = ప్రియమైనవాని, అనుచు, రాజులరాజు = రఘుపతి, రవిపుత్రాద్యులు = సుగ్రీవాదులు, తేర్పఁగాఁ గుందెను.

భా. మున్ = ఇటకుమును పెన్నఁడును, బాధన్ = దుఃఖమును, స్వప్నంబునన్ = స్వప్నమందైనఁగాని, కనక యొప్పారెడు పుణ్యమూర్తియయిన దాని, అనుజన్ = చెల్లెలైనదుస్సలను, ప్రియున్ = పతిని, ఇవ్విధంబున నేయించి = చంపించి, మూర్ఛాబ్ధిలో, అనుజను మునుంగఁజేసితినని యన్వయము. అనుచు, రాజులరాజు = దుర్యోధనుఁడు, కుందెను.

వ. తదనంతరంబ తద్దయు నుద్దీపితం బగుకోపాటోపంబున. 183

కింటికి సరి. సులభము.

క. వాయుజవనచరవాహనుఁ
డై యేపున నిజచమూచయంబు గడచి రాఁ
బోయెఁ బరిపంథిబలము న
పాయము వొందింతు సేన యనితమకమునన్. 184

రా. వాయుఁజూఁడనెడివనచరము వాహనముగాఁగలవాఁడై, పరిపంథి = రావణునియొక్క, బలముక్ = లావును.

భా. వాయుజవన = వాయువుభంగివేగముగలవై, "ప్రజవీజవనోజవః" అని అ. చర = చరించెడి, వాహనుఁడై = అశ్వములుగలవాఁడై, పరిపంథి బలముక్ = శత్రుసేనను. కడమ సులభము.

క. ఆవీరుఁడు మును దనబా
ణావలిఁ బవనసుతు నొంచి యాత్మబలజయ
శ్రీ వెలయించిన నెంతయు
వైవస్వతసంతతిన్నృపవర్యుఁడు గినిసెన్. 185

రా. ఆవీరుఁడు = అపరిపంథి-రావణుఁడు, పవనసుతుక్ = హనుమంతుని, నృపవర్యుఁడు = రాముఁడు.

భా. ఆవీరుఁడు = దుర్యోధనుఁడు, పవనసుతుక్ = భీముని, నృప వర్యుఁడు = ధర్మజుఁడు. కడమ సరి.

ఉ. ఆవిధి నల్గి యానృపతి యేయుశరంబులఁ దద్విరోధి దాఁ
జేవ దొఱంగి సాధనవిశేషవిహీనతఁ జెంది కుందె మూ
ర్ఛావృతిచేత మే నెఱుఁగ కంతటఁ దత్ప్రతిబోధలబ్ధిచే

భావములోఁ గలంక చొరఁబాఱెఁ దదీయులకార్తి హెచ్చఁ
గన్. 186

రా. ఆనృపతియేయు = రాముఁడు వేసెడి. శరంబులచేత, తద్విరోధి = రావణుఁడు, కుంఠెను. తత్ప్రతిబోధలబ్ధిచేన్ = ఆమూర్ఛ తెలియుటచేత, భావము, లోఁగన్ = చిన్నఁబోగా, తదీయులకున్ = లంకనుండెడివారికి, ఆర్తి హెచ్చఁగాను, లంకను జొరఁబాఱెను

భా. ఆనృపతి=ధర్మరాజు, ఏయుఁశరంబులచేత, తద్విరోధి = దుర్యోధనుఁడు, కుంఠెనని క్రిందికన్వయము. తత్=ఆమూర్ఛావృత్తియొక్క, ప్రతిబోధలబ్ధిచేన్=ఎఱుకకలిమిచేత, అతనిమూర్ఛ తెలియుటచేత ననుట. తదీయులకున్ = కర్ణాదులకు, భావములో, కలంక=అలుకు, చొరఁబాఱె నని క్రింది. కన్వయము.

ఆ. అంతలోఁ బ్రదీప్తమైనయక్షపితశ
క్తిని గరంబు మూర్ఛ మునిఁగినట్టి
రాకొమరుఁడు లేచి రణమత్తుఁ డయ్యెఁ గూ
ల్చిన యతండు వెరఁగునను మునుంగ. 187

రా. అక్షపిత = అక్షునితండ్రియైనరావణునియొక్క, శక్తిని = శక్తియనెడునాయుధముచేత, మూర్ఛమునిఁగినట్టిరాకొమరుఁడు = లక్ష్మణుఁడు, రణమత్తుఁ డయ్యెను.

భా. అక్షపిత=చెఱుపఁబడనటువంటి, శక్తిని=బలముచేత,లేని యన్నందు. కన్వయము. రణమందు, మత్తుఁడయ్యెన్=అన్యవిచారము లేనివాఁ డాయెను.

తే. తెలివి చేకొని యతఁ డంతఁ బలువురఁ గడుఁ
బేరు కలయట్టితనయోధవీరవరుల

నుక్కు మడఁగఁ దత్తద్ద్వంద్వయుద్ధవిధిని
బిరుదు లై రిపు లడఁచుచుఁ బేర్చు టరసి. 188

భా. తెలివిచేకొని=వివేకము దెచ్చుకొని, అతఁడు = రావణుఁడు. కడమ సులభము.

రా. తెలివిచేకొని = మూర్ఛదేఱి, అతఁడు = దుర్యోధనుఁడు, తన యొక్క యోధవీరవరులను దత్తద్ద్వంద్వయుద్ధవిధిచేత, రిపులు = పాండవులు, అడఁచుచుఁ బేర్చుట = జయించుట యనుట. అరసి=చూచి, పనిచె నని ముందరి పద్యమునఁ గ్రియ.

వ. ప్రతివిధానం బన్వేషించి. 189

ఆ. అతివిశాలధృతిమహాద్రినిభానుజు
బహురణప్రయత్నభరవినిద్రుఁ
జేసి యరులత్రుళ్లు చెఱుపఁ బంచెద నని
యాత్మ నెంచి యతని నట్లు పనిచె. 190

రా. అతివిశాలధృతిగలవాని, అద్రినిభుఁడైన. అనుజుఁ = కుంభకర్ణుని, బహురణ=పెక్కుమ్రోఁతలయొక్క, "రవేరణః" అని అ. ప్రయత్నభరముచేత, వినిద్రుఁ = మేల్కొన్నవానిఁగా, చేసి, అట్లు = ఆయోచినప్రకారమునసే, పనిచెను.

భా. అతివిశాలధృతిచేత, మహాద్రిని=అద్రినిబోలినవాని, భానుజుఁ = కర్ణుని, రణ=యుద్ధముయొక్క, ప్రయత్నభరమందు, వినిద్రుఁ = జాగరూకుని, చేసి పనిచెను.

వ. పనిచిన నతండును నతిభయంకరసన్నాహంబుతోడ నాహవ
క్రీడకు నురువడించె నప్పుడు తత్పరివారంబు. 191

రెంటికి సరి. సులభము.

చ. ప్రకటత నేఁడు నీ వనిభరంబు వహించితె కించిదంచిత
భ్రుకుటివిమార్తికీకృతవిరోధివధూకుచకుంభకర్ణ యా
జి కిటులు భీష్మరోషమునఁ జేరక తద్దశ వాసరంబు లూ
రక చనఁ జేసి తక్కట తిరంబుగ మ్మిక నైనఁ గావవే. 192

రా. విమార్తికీకృతములైన విరోధివధూకుచములు గలవాఁడా! కుంభకర్ణ - సంబుద్ధి. తత్ = ఆమునుపటిదైన - దశన్ = అవస్థచేత-నిద్రచేత ననుట. వాసరంబు లూరక చనఁజేసితివి. కడమ సరి.

భా. పరివారము కర్ణునితో ననెడుమాట. కించిదంచితమైన, భ్రుకుటి = బొమముడిచేతనే, విమార్తికీకృత = హారవిరహితములుగాఁ జేయఁబడిన, విరోధివధూ = శత్రుస్త్రీలయొక్క, కుచకుంభములుగలవాఁడా! కర్ణ - సంబుద్ధి. భీష్మునియందలి రోషమున, తత్ = ఆభీష్మునియొక్క, దశవాసరంబులు = యుద్ధదినములు పదింటిని, చనఁజేసితివి, ఇఁక నైనఁ గావవే.

చ. నరుఁ డని లెక్కసేయఁడు మనంబున శాత్రవు నమ్మహాత్ముచే
యురణముఁ బెక్కుచోట్లఁ గనియుండె మననాయకుఁ డేమి
చెప్పని,ద్దురమును మున్నుగాఁ దెలిపి తోడుగ ని న్నెటులైనఁ
దేక యి,ట్లరికృతభీష్మహాని ననయంబును దుర్బలుఁ డయ్యె
నక్కటా! 193

రా. నరుఁడని = మనుష్యుఁడని, మననాయకుఁడు = రావణుఁడు, నిద్దుర = నిద్రను, మునుమున్నుఁగా దెలిపి, భీష్మ = భయంకరమైన, హానిచేత. కడమ సులభము.

భా. నరుఁడు = అర్జునుఁడు, అనిన్ = యుద్ధమందు, శాత్రవుని లెక్కసేయఁడు = ఎటువంటిశత్రువునైనఁ దృణీకరించు ననుట. మననాయకుఁడు = దుర్యోధనుఁడు, ఇద్దురమును = ఈయుద్ధమును, మున్నుగాఁ దెలిపి నిన్నెటులైన,

లేక = యుద్ధమునకుఁ దొడుకరాక, భీష్మునియొక్క హానిచేత దుర్బలుఁడయ్యెను. కడమ సరి.

వ. అని మఱియుం దమదొరలచావు లుగ్గడించి యివి యన్నియు మన ప్రభువునకుం బ్రభవించుట నీయనాదరంబునఁ జేసి కాక నీవు గావలయు నని యొనర్చిన ననిమిషులకయిన ననివార్యంబు గాదె యని ప్రస్తుతించుచుఁ బరివేష్టించి యుత్సాహంబు దీపింపం జేయఁ బెంపొంది యమందవిక్రమంబున నెందును నెదురు లేక యాకడింది జోదు పరబలంబుల నేలంగలుపుచు బలుపు పొలుపు దెలుపుచుండె నప్పుడు. 194

రెంటికి సరి, సులభము.

సీ. ప్రత్యర్థిభద్రవారణఘటోత్కచలస
త్కంఠీరవమురీతిఁ గడుఁ బొదలెడు
నీవీరుఁ గుదియించి కావుము మనసేన
ననుహరిసార్థవాక్యములు రవిజుఁ
దలపడఁ దెలుపునంతన యానిశాటుఁ డం
గదధర్మనందన గంధవహజ
నాసత్యసుతచమూనాథాదికపులక
స్ఫూర్తికారణ మైన పొలుపుతోడ
తే. దివసనాయకపట్టిపైఁ గవిసి తత్ప్ర
హారియత్నంబు వైఫల్య మందఁజేసి
దివ్యబాణచక్రప్రాస తీక్ష్ణశక్తి
శూలముఖ్యప్రయోగవిస్ఫురణ నెఱపె. 195

రా. ప్రత్యర్థి = శత్రువులనెడి, భద్రవారణ = మత్తేభములయొక్క, ఘటా = సమూహములయందు, ఉత్క = వేడుకగలదై, చల = లంఘించుచున్న, సత్కంఠీరవమురీతిని. అను = అనెడి, హరిసార్థ = వానర సమూహముయొక్క, "సంఘసార్థౌతు" అని అ. రవిజుక్ = సుగ్రీవుని, అంగద = అంగదుఁడును, ధర్మనందన=సుషేణుఁడును, గంధవహాజ = హనుమంతుఁడును, నాసత్యసుత = మైందద్వివిదులును, చమూనాథ = నీలుఁడును, ఆది = ఆదిగాఁగల, కపులకు, అస్ఫూర్తికారణము = విచారహేతువు, దివ్య = దేవతలయొక్క, బాణచక్ర = బాణసమూహముయొక్క, ప్రాస = పోమొత్తుటయందు, తీక్ష్ణమైనశక్తిగల, శరాలముఖ్య = శరాలశ్రేష్ఠముయొక్క. కడమ సరి.

భా. కృష్ణుఁడనెడుమాట. ప్రత్యర్థిభద్రవారణ = శత్రుశుభముల నివారించెడువాఁడా! ఘటోత్కచ-సంబుద్ధి. లసత్ = ఒప్పుచున్న, కంఠీరవము రీతిక్ = సింహముభంగిని, పొదలెడు నీవీరుక్ = కర్ణుని, కుదియించి మనసేనఁ గావుము అను = అనెడి, హరి = శ్రీకృష్ణునియొక్క, సార్థ = ప్రయోజన సహితములైన, వాక్యములు, రవిజుక్ = కర్ణుని, తలపడఁదలుపునంతన, ఆనిశాటుఁడు = ఘటోత్కచుఁడు, అంగదక్ = వేడుకచేత, ధర్మనందనుఁడును, గంధవహాజ = భీముఁడును, నాసత్యసుత = నకులసహదేవులును, చమూనాథ= ధృష్టద్యుమ్నుఁడును, ఆదిక = మొదలుగాఁగలవారికి, పులకస్ఫూర్తి = రోమాంచమునకు-సంతోషాతిశయమున కనుట. కారణమైన, పొలుపులోదక్ = వికాసముతోడ, దివసనాయకుపట్టిపైక్ = కర్ణునిమీఁద, కవిసి, ప్రాస=ఈఁటెలును, "ప్రాసస్తుకుంతః" అని అ. శరాలమును, ముఖ్య = మొదలుగాఁగల దూరాయుధముల యొక్క, ప్రయోగవిస్ఫురణను జూపెను.

వ. అతండును దానికిఁ జలింపక సుస్థిరుం డయ్యె నప్పుడు. 196

రెంటికి సరి. సులభము.

తే. అంతరమునందఁ యాశుగ సంతతిపడి
నందికొని త్రుంచె దైత్యేరితాయుధమును
దనుజుఁ డపరిమేయపలాశి ఘనశిలాభి
హతి నినజు నుగ్రమన్యుమూర్ఛితునిఁ జేసె. 197

రా. అంతరమునందఁ = నడుమనే, ఆశుగసంతతి = హనుమంతుఁడు, దైత్య = కుంభకర్ణునిచేత, ఈరిత = ప్రయోగింపఁబడిన, ఆయుధమును = శూలమును, త్రుంచెను. అపరిమేయపలాశి = అధికమాంసభక్షకుఁడు, దనుజుఁడు, కుంభకర్ణుఁడు, ఉగ్రమన్యున్ = అధికకోపముగలవాని, ఇనజున్ = సుగ్రీవుని, మూర్ఛితునిఁ జేసెను.

భా. ఆశుగసంతతి = బాణముయొక్క, పడిన్ = వేగముచేత, అందికొని = పొడిగి, దైత్య = ఘటోత్కచునిచేత, ఈరిత = ప్రయోగింపఁబడిన, ఆయుధమును = ఆయుధముల నన్నిటిని, త్రుంచెను.దనుజుఁడు=ఘటోత్కచుఁడు, పలాశి = వృక్షములయొక్కయు, "పలాశీ ద్రు ద్రుమాగమాః" అని అ. ఘన= దట్టమైన, శిలా = రాళ్లయొక్కయు, అభిహతిచేత, ఇనజున్ = కర్ణుని, ఉగ్రమన్యు = అధికరోషముచేత, మూర్ఛితునిన్ = వ్యాపింపబడ్డవానిఁగా, చేసెను.

ఆ. అంత నిలక యమ్మహాబలునిగృహీతుఁ
జేసి శత్రుబలవిజృంభణంబు
రూపుసెడ హరింతు నేపున నావార
లెల్లఁ జూచి సంతసిల్ల ననుచు. 198

రా. అంత నిలక, అమ్మహాబలునిన్ = సుగ్రీవుని, గృహీతుఁజేసి=పట్టుకొని, హరింతున్ = కొంపోయెదను. కడమ సరి.

భా. అంత నిలక, అమ్మహాబలున్ = కర్ణుని, నిగృహీతుఁజేసి=నిగ్రహించి-అణఁచి యనుట. కడమ సులభము.

తే. రాక్షసుండు ఖేలాగతి భ్రాజి యగుచు
నర్కనందను నెత్తి బాహాంతరమున
నానఁగ మహాశుగంబులవాన గురిసెఁ
దద్బలంబుల మనములు దల్లడిలఁగ. 199

రా. రాక్షసుండు = కుంభకర్ణుఁడు, ఖేలాగతి = లీలాగమనముచేత, భ్రాజియగుచున్ = ఒప్పుచున్నవాఁడై, అర్కనందనున్ = సుగ్రీవుని, ఎత్తి, బాహాంతరమునన్ = రొమ్మున, ఆనఁగన్ = నిలుపుకొనఁగా, తత్ = ఆసుగ్రీవునియొక్క, బలశ్రేణి, మహాత్ = అధికమైన, శుక్ = శోకముచే నగు, "మన్యుశోకౌతుశుక్‌స్త్రియా" మ్మని అ. అంబుల = ఉదకములయొక్క - కన్నీళ్లయొక్క యనుట- వాన గురిసెను.

భా. రాక్షసుండు = ఘటోత్కచుండు, ఖ = ఆకాశమందును, "గగనమనంతం సురవర్త్మఖ" మ్మని అ. ఇలా=భూమియందునగు, గతి = సంచారము చేత, భ్రాజి యగుచు, క్రమమున నే, అర్కనందను=కర్ణునియొక్క, నెత్తిన్ = శిరమునందును, బాహాంతరమునన్ = వక్షస్థ్సలమందును, ఆనఁగన్ = అనునట్టుగా, తత్ = ఆకర్ణునియొక్క, బలశ్రేణిమనములు తల్లడిలఁగన్, మహాశుగంబులవాన = బాణవర్షమును, కురిసెను.

సీ. అరికిన ట్లగపడి యనిషేధనీయమా
నుండై వివస్వత్తనూభవుండు
గడు నంతఁ దెలివొంది కటకటా వీఁ డింత
చేయునే యే నిదె చెండివైతు
వెస వీని నత్యంత విశ్రుతినాసత్వ
మును జెందునట్లుగా ననుచు రేసి
సరభసోత్థానుఁడై కరములసద్దశ
నమ్ములనై పుణి మున్మురముగఁ

ఆ. దనతలఁచినయట్లు మనుజశార్దూలు న
వార్యమన్యువికృతవదనుఁ గాఁగ
నవయవములు ప్రచ్చి యభ్రమ్మునకుఁ బాఱ
నడచెఁ వాఁడు పిడుగు నట్ల మ్రోయ. 200

రా. అనిషేధ = అడ్డపెట్టుట లేకుండునట్లుగా, నీయమానుండై = కొంపోఁబడుచున్న వాఁడై, వివస్వత్తనూభవుండు = సుగ్రీవుఁడు, తెలివొంది = మూర్ఛఁ దెలిసి, అత్యంతమును, విశ్రుతినాసత్వమును = విగతములైన కర్ణ నాసికములుకలవాఁ డౌటను, చెందునట్టుగా, సరభస = వేగముతోఁగూడిన, ఉత్థాన = ఎగయుటకలవాఁడై, కరములన్ = హస్తములచేతను, సద్దశన మ్ములన్ = వాఁడిపండ్లచేతను, అవార్యమైన, మన్యున్ = కోపముగల, దనుజ శార్దూలున్ = కుంభకర్ణుని, విగతవదనుఁగాఁగ, ప్రచ్చి, అభ్రమ్మునకు, పాఱన్ = ఎగయఁగా, వాఁడు = ఆకుంభకర్ణుఁడు, అడఁచెను = గుద్దెను.

భా. అనిషేధనీయ = మానుపశక్యముగాని, మానుండై = అభిమానము కలవాఁడై, వివస్వత్తనూభవుండు = కర్ణుఁడు, తెలివొంది = ధైర్యముఁ దెచ్చుకొని, అత్యంతవిశ్రుతి = అత్యంతప్రసిద్ధి, నా, సత్త్వమును = బలిమిని, చెందునట్లుగా, నాశౌర్యమునకు, గీర్తివచ్చునట్లుగా ననుట. వీనిఁ జెండివైతు ననుచు, సరభసమైన, ఉత్థాన = ఉత్సాహముగలవాఁడై, కరము = మిక్కిలి, లసత్ = ఒప్పుచున్న, దశన్ = అవస్థను-భంగి ననుట. అస్మలనైపుణి = బాణచాతుర్యము, ముష్మరముగ, దనుజశార్దూలున్ = ఘటోత్కచుని, మన్యు = క్రోధముచేత, వికృతవదనుఁగాఁగ, అభ్రమ్మునకున్ = ఆకాశమునకు, పాఱ నడఁచెన్ = పాఱఁగొట్టెను.

వ. అప్పు డప్పుద్మబంధునందనుండు. 201

తే. ఈతెఱంగున ఘనదైత్యు చేత నొవ్వఁ
బొదువఁబడియునుఁ గ్రమ్మఱఁ బొదువనీక

చనియె ననిభృతప్రీతితో వినుతి సేయఁ
దనబలము గూడ దనుజుండు గనలె మిగుల. 202

రా. క్రమ్మఱఁబోదువనీక = మఱిఁబట్టువడక, అనిభృత = వ్యక్తమైన, ప్రీతితో, తనబలము, కూడన్ = కూడునట్టుగా, చనియెను, దనుజుఁడు = కుంభకర్ణుఁడు, కనలెను.

భా. క్రమ్మఱఁబోదువన్ = తిరుగ వానిజయించుటకు, నీక చనియెన్ = నీకొక్కనికే చెల్లెను. అని = ఇట్లని, భృత = భరింపఁబడిన, ప్రీతితో, వినుతి సేయన్ = స్తోత్రముచేయఁగా, తనబలము = తనసేనను, కూడఁగా, దనుజుఁడు = ఘటోత్కచుఁడు కనలెను.

ఉత్సా. కనలి యసుర ప్రళయకాలు కరణిఁ బేర్చి పగఱఁ బ
ల్గొనల కుఱికి యుఱికి గదియ మోది యాశుభక్షణం
బున మసించుతనకు జడిసి పోటుదొరలు దెరలఁగా
వనజమిత్రసంతతి నన వద్యుఁ జేరెఁ బోరికిన్. 203

రా. కనలి, అసుర = కుంభకర్ణుఁడు, ఆశు = శీఘ్రమైన, భక్షణంబునన్, వనజమిత్రసంతతిన్ = సూర్యవంశముగల, అనవద్యున్ = రాముని, చేరెను. కడమ సరి.

భా. ఆ, శుభలక్షణంబునన్ = శుభమైనయుత్సవముననే, "నిర్వ్యాపారస్థితౌ కాలవిశేషోత్సవయోః క్షణః" అని అ. శూరునికి యుద్ధమే యుత్సవము గనుక, వనజమిత్రసంతతిన్ = కర్ణుని, చేరెను.

వ. చేరి యిట్లనియె. 204

సీ. విను నీవు వాండ్ర వీండ్రను జయించితి నని
క్రొవ్వకు మిచట నక్కొలఁదిఁబోదు

భూరిప్రతాప సింధూరయశశ్చామ
రాత్యలంకృతకకుబంతదంతి
కుంభకర్ణుఁడు రణక్రూరుండు భీమసు
తుండాహతత్వదుద్దండబలుఁడు
బలురక్కసుఁడు పోరఁ బ్రబ్బినాఁ డిట్టిప
న్నెఱిఁగి మార్కొను మిప్పు డేఁ బృథురణ

తే. వైభవాలంబసదనుజ వధవిధి నినుఁ
గలఁచి యిదె మ్రింగఁ గడిసితి నిలునిలు మని
ప్రౌఢి గనుటకుఁ దగ దాశరథివరేణ్య
కర్ణ కఠినముల్ నీశౌర్య కథలు సభల. 205

రా. కుంభకర్ణుఁడు రామునితో ననెడుమాట. భూరిప్రతాపమనెడి సింధూరముచేతను, యశః = కీర్తి యనెడి, చామరములచేతను అత్యలంకృత = మిక్కిలి నలంకరింపఁబడిన, కకుబంత = దిగంతములయందున్న, దంతి = గజములుగలవాఁడు, భీమ = భయంకరమైన, సు = లెస్సైన, తుండ = ముఖమందు, "వక్త్రాస్యవదనంతుండ" మ్మని అ. హత = వ్రేల్వఁబడిన, త్వత్ = నీయొక్క, ఉద్దండబలముగలవాఁడు, పృథు = అధికమైన, రణవైభవమునకు, ఆలంబ = అవలంబమైన, సత్ = లెస్సైన, అనుజ = నీతమ్ముఁడైనలక్ష్మణునియొక్క, వధవిధిచేత, అని = యుద్ధమందుఁగల, ప్రౌఢిగనుటకు, తగన్ = తగునట్టుగా, నిను మ్రింగఁగడిసితిని, దాశరథివరేణ్య సంబుద్ధి. నీశౌర్యకథలు సభలను, కర్ణకఠినములు = వినఁగూడకున్నవి.

భా. కర్ణునితో ఘటోత్కచుఁ డనెడుమాట. అత్యలంకృతములైనదిగంతదంతులయొక్క, కుంభకర్ణ = కుంభస్థలములును చెవులునుగలవాఁడు, క్రమము ననే యలంకార మిది, భీమసుతుండు = భీమునికుమారుఁడు, ఆహత = భస్మము చేయఁబడిన, త్వత్ = నీయొక్క, ఉద్దండబలములుగలవాఁడు, పృథు = అధిక

కైన, రణవైభవముగల, అలంబసదనుజునియొక్క, వధవిధిచేత నిముఁగలంచి మ్రింగఁగదిసితిని = అలంబాసురుని జంపితిని, నిన్నును మ్రింగఁ గదిసితిననుట. నిలునిలుము, అని = ఇట్లని, శ్రాఘిగనుటకు, అశతగదు, తొల్లింటివలె రణశ్రాఘి వాముందరఁ జెల్లదనుట. రథివరేణ్య = కర్ణ-సంబుద్ధి. నీశౌర్య కథలు = పంతములు, ఇవి చెల్ల వని తాత్పరము.

క. అని చూపఱ కద్భుతముగ
దనుజుఁడు యుద్ధంబు చేసి తచ్ఛక్తిఁ దుదన్
దనువుతగు లుడుపుకొనియెం
దనవారలు గలఁగఁ బగఱవళములు సెలఁగన్. 206

రా. తత్ = ఆరామునియొక్క, శక్తిన్ = బలిమిచేత. కడమ సులభము.

భా. తత్ = ఆకర్ణునియొక్క, శక్తిన్ = ఇంద్రదత్తశక్తిచేత.

తే. అంత నత్యుగ్ర మగుపోరు గొంత జరుగ
నశ్రముఁ డతికాయాభిఖ్యుఁ డఖిలరణక
ళాధికారి గాంభీర్యతోయధిఘటోద్భ
వుండు ద్రుపదముఖ్యులఁ బలువుర వధించె. 207

రా. అఖిలరణకళాధికులైన, అరి=శత్రువులయొక్క, గాంభీర్య మణఁడి, తోయధి = సముద్రమునకు, ఘటోద్భవుఁడు = అగస్త్యుఁడైనవాఁడు, అతి కాయాభిఖ్యుఁడు = అతికాయుఁ డనువాఁడు, ద్రుపదముఖ్యులన్ = వనచర శ్రేష్ఠులను - వానరముఖ్యుల ననుట. వధించెను.

భా. అంతన్ = ఘటోత్కచుండు నొచ్చినతరువాత, అతి=అత్యంతమును, కాయాభిఖ్య = దేహకాంతిగలవాఁడు, "అభిఖ్యానామశోభయోః" అని అ, అశ్రముఁడు గనుక దేహకాంతితఱుగదనుట. రణకళాధికారి, గాంభీర్యతోయధి, ఘటోద్భవుండు = ద్రోణుఁడు, ద్రుపదముఖ్యులన్ = ద్రుపదుఁడు మొదలయినవారిని, వధించెను.

మ. అనివార్యుం డతఁ డంతటం దనయమిథ్యామృత్యువార్తా
ప్రవర్తనచేతంగురుమానసార్పితవిషాదగ్లాని యయ్యెందనుం
దనునిర్ముక్తుఁ జేయుచున్ విశిఖసంధానాతివేగప్రపం
చనసౌమిత్రి యనేకయుద్ధకృతిధృష్టద్యుమ్నుఁ డేపారఁగన్.

రా. అతఁడు=అతికాయుఁడు, తన = తనయొక్క, విశిఖసంధానమందలి యతివేగముయొక్క, ప్రపంచనన్ = విస్తరించుటచేత, "పచివిస్తారే" అని ధాతువు. సౌమిత్రి = లక్ష్మణుఁడు, యుద్ధకృతి = యుద్ధక్రియయందు, ధృష్ట = దృఢమైన, ద్యుమ్న = సత్త్వముగలవాఁడు, "ద్యుమ్నంస్యాద్బలధనే" అని వి. ఏపారఁగా, తనున్ = తన్ను, తనునిర్ముక్తునిఁ జేయుచున్, తనయొక్క, అమిథ్యా = సత్యమైన, మృత్యువార్తయొక్క, ప్రవర్తనచేతన్ = వినిపించుటచే, గురు = తండ్రియైనరావణునియొక్క, మానసమందర్పితవిషాదగ్లానియయ్యె నని యన్వయము. అతికాయుఁడు నొచ్చెను = ఆ వార్తనిని రావణుఁడు కష్టపడె ననుట.

భా అతఁడు=ద్రోణుఁడు, అంతటను, తనయ = కుమారునియొక్క - అశ్వత్థామయొక్క, మిథ్యా = అసత్యమైన మృత్యువార్తాప్రవర్తనచేత, తను, తనునిర్ముక్తునిన్ = దేహనిర్ముక్తునిఁగా, చేయుచున్ = దనకుఁదానే దేహము విడుచుచు ననుట. విశిఖ = బాణములయొక్క, సంధానమందు నతివేగమైన, ప్రపంచన = ప్రయోగమందును, సౌమిత్రి = లక్ష్మణుండైనవాఁడు, అనేక యుద్ధములయందు, కృతి = నేర్పరియైనవాఁడు, ధృష్టద్యుమ్నుండు, ఏపారఁగా, గురు = అధికమానట్టుగా, పెద్దలయొక్కయనికాని, మానసమందు, అర్పిత = పెట్టఁబడిన, విషాదముచేతి గ్లానిగలవాఁ డయ్యెను.

వ. అంత. 209

సీ. గురుదివ్యబాణచాతురిని మీఱినవాని
గారాపుఁబట్టి నఖండవిక్ర

మోగ్రు నెంతయును దుర్యోధనుం డని గెల్వఁ
దనకొనర్వఁగఁజాలు నని గణించి
యాతీవ్రబలుబహుభ్రాతృనాశకఠోర
తరమన్యుదశముఖుఁ డరివధమున
కత్యాదరతఁ బంచె నస్త్రనైపుణిఁ జూపె
నతఁడును బ్రతివీరు లపగతరణ
తే. చేష్టు లైరి తద్బ్రహ్మాస్త్రవిజృంభణమున
కెదురు లేక మూర్ఛన్మానమదము లడఁగఁ
దత్ప్రతివిధానకుశలాచ్యుతప్రయత్న
మున బిరుసు డింప కపు డొప్పె ననిలసుతుఁడు. 210

రా. గురు=అధికమైన, దుర్యోధనుండని=యుద్ధముసేయ శక్యముగాని వాఁడని, బహుభ్రాతృనాశముచేతఁ గఠోరతరములైన, మన్యున్=శోకక్రోధములుగలవాని. దశముఖుఁడు=రావణుఁడు, పంచెను=అంపెను. తత్=ఆయింద్రజిత్తుయొక్క, బ్రహ్మాస్త్రవిజృంభణమున కెదురులేక, మూర్ఛన్=మూర్ఛచేత, మానమదము లడఁగఁగా, ప్రతివీరులు=రామాదులు, అపగతరణచేష్టులైరి, తత్=ఆబ్రహ్మాస్త్రముయొక్క, ప్రతివిధాన=ప్రతిక్రియకు, కుశల=సమర్థమునై, అచ్యుత=స్థిరమైన, ప్రయత్నముచేత.

భా. గురున్=ద్రోణుని, మీఱినవాని, ద్రోణునియొక్క గారాపుబిడ్డని, ఉగ్రుఁడైనవాని, అతిప్రబలుని. ఇవి యశ్వత్థామకు విశేషణములు. దుర్యోధనుండు, అనిన్=యుద్ధమందు, గెల్చును, ఒనర్పఁగఁజాలునని బహుభ్రాతృనాశముచేతఁ గఠోరతరమైన మన్యుదశగల ముఖముగలవాఁడు ఇది దుర్యోధనునికి విశేషణము. అరివధమునకుఁ బంచెను. తద్బ్రహ్మ=ఆబ్రాహ్మణునియొక్క. అస్త్రవిజృంభణమునకు, మూర్ఛత్=వ్యాపించుచున్న, "మూర్ఛా మోహసముచ్ఛ్రాయయోః" అని ధాతువు. మానమును మదము నడఁగఁగా, తత్=ఆ

బ్రాహ్మణిని బాణముయొక్క, ప్రతివిధానమునకు, కుశల = సమర్థుఁడైన, అచ్యుత=కృష్ణునియొక్క, ప్రయత్నమున, ప్రతివీరులు, అపగత=విడువఁబడిన, రణచేష్టగలవారలైరి యని క్రిందటి కన్వయము. కృష్ణునిమాటవలన నాయుధములు పడవైచి యీనారాయణాస్త్రమునకు నమస్కరించి రనుట. అపుడు, అనిలసుతుఁడు=భీముఁడు, బిరుసుడింపకయె వ్రైను = నమస్కరింపకయుండె ననుట.

వ. అంత. 211

ఆ. అతఁడు సకలసైన్యవితతిని సంజీవ
నౌషధీసమాన యనవిహితపు
నఃప్రతిష్ఠగా నొనర్చి వర్ణనకెక్కు
శౌర్యవిక్రమనయ చర్యనడపె. 212

రా. అతఁడు = హనుమంతుఁడు, సకలసైన్యవితతిని, సంజీవనౌషధుల యొక్క, సమానయన = తెచ్చుటచేత, విహితమైన, పునఃప్రతిష్ఠగాక్ = తిరుగ బ్రతుకుట గలదానిఁగా, ఒనర్చి, శౌర్యముయొక్కయు, విక్రమ=అధిక సామర్థ్యముయొక్కయు, నయ=నీతియొక్కయు, చర్యను నడపెను.

భా. అతఁడు = భీముఁడును, సంజీవనౌషధీసమాన, అనక్ = అనఁగాను, సైన్యవితతిని, విహిత=చేయఁబడిన, పునఃప్రతిష్ఠ గలదానిఁగా నొనర్చి వర్ణనకెక్కెడి, శౌరి=కృష్ణునియొక్క, అవిక్రమ = క్రమరహితమైన, నయ చర్యక్ = నీతిమార్గమును, నడపెను. కృష్ణునియొక్క సంజీవనివంటినీతిచేత భీముఁడు నాయుధమును విడిచె ననుట.

తే. అపుడు మనుజేంద్రముఖ్యు లాహరి నుతించి
రనఘ నీదుమహత్త్వ మేమని పొగడఁగ
వచ్చు నారాయణమహాస్త్రవైభవ మిటు
లఫలముగఁ జేసి రిపులక్రొవ్వడఁచి తనుచు. 213

రా. హారిన్ = హనుమంతుని, నారాయణ - ఆశ్చర్యవాక్యము. మహాస్త్ర = బ్రహ్మాస్త్రముయొక్క.

భా. మనుజేంద్రముఖ్యులు = ధర్మరాజాదులు, రెంటికి సరి. కడమ. సులభము.

చ. అలఘువిపన్మహార్ణవము నట్లు తరించి పునర్మహోద్ధతిన్
వెలిగెడువారిఁ దద్రజని వేగ భయంకరలీలఁ దాఁకి పెం
పలరఁగఁ బోరె వైరిచయ మక్కుజుఁ డందు వహించె మిక్కిలిన్
బలిమిఁ బ్రకంపితస్వపృతనాపరిపాలనకార్యభారమున్. 214

రా. తద్రజనిన్ = ఆరాత్రియందు.

భా. తద్రజని = ఆరాత్రి, వేగన్ = వేగఁగా, అందు = ఆయుద్ధమందు.

మ. రవిపుత్త్రుం డని కిట్లు పూని ప్రతిగర్జద్వైరసంహారక
క్షప్తివిరాజచ్ఛరభీష్మకుంభజయశోభివ్యాప్తి మీఱెన్ మను
ష్యవిభుం డుబ్బఁగ నంత నాప్రబలదోషాచారితోఁబుట్టుగున్
భువిఁగూల్చెన్ బవనాత్మజుండుబలిమిన్ దుశ్శాసనాభిఖ్యునిన్.

రా. రవిపుత్త్రుండు = సుగ్రీవుడు. ప్రతిగర్జత్ = మాఱుమలయుచున్న, వైరి = శత్రువులయొక్క, సంహారముయొక్క, క్షప్తి = చేతనే, విరాజత్ = ప్రకాశింపుచున్న, భీష్మ = భయంకరుఁడైన, కుంభ = కుంభుఁడనెడి కుంభకర్ణుని. కుమారునియొక్క, జయముచేత, శోభి = ఒప్పుచున్న, వ్యాప్తిన్ = వ్యాపారముచేత, మనుష్యవిభుండు = రాముఁడు, ఉబ్బఁగన్, మీఱెను. ఆప్రబల దోషాచారి = అప్రబలుఁడైన నక్తంచరునియొక్క, "దోషానక్తంచరజనీ" అని వి. తోఁబుట్టుగున్ = తమ్ముఁడైన నికుంభుని, దుశ్శాసన = అణఁపరాని. అభిఖ్యునిన్ = కాంతిగలవాని. "అభిఖ్యానామశోభయోః" అని అ. పవనాత్మజుఁడు కూల్చెను.

భా. రవిపుత్త్రుండు = కర్ణుఁడు, విరాజచ్ఛరములుగల భీష్మునియొక్క, కుంభజ = ద్రోణునియొక్కయును, యశోభివ్యాప్తిని, మనుష్యవిభుండు = దుర్యోధనుఁడు, ఉబ్బఁగ మీఁదఁ = భీష్మద్రోణులకంటెను లెస్సగా జగడము చేసె ననుట. అప్రబలదోషాచారి = మిక్కిలి దురాచారియైన దుర్యోధనుని యొక్క తోఁబుట్టుగును, దుశ్శాసనాభిఖ్యులఁ = దుశ్శాసనుఁ డనెడు పేరుగలవాని, పవనాత్మజుండు కూల్చెను.

వ. అంత. 216

సీ. ఆహవమహిమకరాక్షయాతులసత్ప్రి
తాప మత్యంతమ్ము దనరఁ గనలి
సూర్యసంతతినరవర్యుండు సాహసో
ద్ధత్యశౌర్యాదిమద్దాంతవృత్తిఁ
బ్రబలువానిని ధర్మరాజువీడు సొరంగఁ
దఱిమె బాణముల నెంతయుఁ గలంచి
తద్భ్రాత్రిభంగ మంతయు నప్పు డరసి వా
సవినిర్గతుం డయి సరభసమున

ఆ. స్వశ్రితనికురుంబవనశిఖి మేఘనా
దాభిధానుఁ డాబలాఢ్యుమీఁద
నడచి దుర మొనర్చె నభమున నుండి ని
ర్జరులు బెగడ నిగుడు సాయకముల. 217

రా. ఆహవమహిఁ = యుద్ధభూమియందు, మకరాక్షయాతు = మకరాక్షుఁ డను ఖరాసురుని పుత్త్రునియొక్క, "నైరృతో యాతురక్షసీ" అని అ. లసత్ప్రతాప మత్యంతమ్ము తనరుచుండఁగాఁ గనలి, సూర్యసంతతినర వర్యుండు = రాముఁడు, వృత్తిచేతఁ బ్రబలెడువానిని = ఆమకరాక్షుని, ధర్మ రాజువీడు = యమలోకమును, చొరంగఁదఱిమెఁ = చంపెననుట. తద్భ్రా

తృభంగము = ఆయకరాత్మునిమరణమును, అరసి, వాస = గృహమువల్లనుండి, వినిర్గతుండయి, స్వశ్రిత = దేవతలచెడి, వనమునకు, శిఖి = అగ్నివంటివాఁడు, మేఘనాదాభిధానుఁడు = ఇంద్రజిత్తు. అబలాఢ్యుమీఁదన్ = సేనతోఁ గూడిన రామునిమీఁద, నడచి నభమునుండి దురమొనర్చెను.

భా. ఆహవ = యుద్ధముయొక్క, మహిమకర = ప్రభావమునుజేయుచున్న, అక్షయ = అక్షయమునయి, అతుల = సరిలేని, సత్ప్రతాపము తనరునట్టుగా, సూర్యసంతతిసరపర్వుండు = కర్ణుఁడు, వృత్తిచేతఁ బ్రబలువాని ధర్మ రాజును వీడుకొనఁగఁదఱిమెను. తత్ = ఆ, భ్రాతృభంగమంతయుం నప్పు డరసి, వాసవి=అర్జునుఁడు, స్వ శ్రిత = నిజాశ్రితులనెడు. వనశిఖ=అడవినెమళ్లకు, "శిఖావళశ్శిఖీకేకీ" అని అ. మేఘనాదమువంటి, అభిధాన= పేరుగలవాఁడు, అర్జునునికి విశేషణము. అబలాఢ్యునిమీఁదనడచి, సాయకములన్ = బాణములచేత, నభమునుండి = ఆకాశమందుండి, నిర్జరులు బెగడునట్టుగా దురమొనర్చెను.

వ. ఇట్లు పోరిపోరి. 218.

ఉత్సాహ. వెరవు నేపుఁ జూపెడు ప్రతివీరువిక్రమక్రియా
గరిమమును సహింపలేక కలను దొలఁగిపోయి తాఁ
దిరిగి వచ్చె నీతఁ డింకఁ దెగువ మిగుల నెరప కె
ట్లగుగు ననుచు నహితబలము లలఁగి కలఁగఁ జెలఁగుచున్.

రా. గరిమ = మహత్త్వమును, మును = మునుపు.

భా. గరిమమును = అతిశయమును. కడమ సరి.

మ. బలదీప్తాశుగసంతతిప్రబలితస్ఫారప్రతాపోదయో
జ్జ్వలసంయద్రభసంబురుద్రుమఖసంచారక్రియన్ మీఱఁగా
నలఁగించెం బ్రతివీరునట్టియెడ నానాకీశసంతాన మ
[దగన్. య్యలఘుస్థేముఁడుఁ దత్ప్రతాపశిఖి మాయంజేసి యార్చెం

రా. బలదీప్తుఁడైన ఆశుగసంతతి = హనుమంతునిచేత, ప్రబలిత = ప్రబలముగాఁ జేయఁబడిన, స్ఫారప్రతాపోదయముచేత నుజ్జ్వలమైన సంయత్ = యుద్ధముయొక్క, రభసంబు = వేగము, ఉరు = అధికమైన, ద్రుమ = వృక్షములయొక్క, ఖసంచారక్రియన్ = ఆకసమున విసరివేయుటచేత మీఱఁగాన్ = మిక్కిలియు నొప్పఁగా, నానా, కీశసంతానము = వానర సమూహము, ప్రతివీరన్ = ఇంద్రజిత్తును, నలఁగించెను, అయ్యలఘుస్థేముఁడున్ = అధికస్థైర్యముగల యాయింద్రజిత్తును, మాయంజేసి = మాయ చేత, తత్ = ఆవానరసమూహముయొక్క, ప్రతాపశిఖిని, ఆర్చెన్ = చల్లార్చెను.

భా. బలదీప్తమయిన, ఆశుగసంతతి = బాణజాలముచేత, ప్రబలితమైన, స్ఫార = ప్రకాశింపుచున్న, ప్రతాపోదయముచేత నుజ్జ్వలమయిన, సంయత్ = యుద్ధమందుఁగల, "సంయత్సమిత్యాజిసమిద్యుద్ధ" మని అ. రభసంబు = ఆటోపము, రుద్రునియొక్క, మఖసంచారక్రియన్ = దక్షాధ్వరక్రీడను, మీఱఁగా నట్టిమొదను, ఆనాకీశసంతానము = అర్జునుఁడు, ప్రతివీరుని = కర్ణుని, నలఁగించెను, అయ్యలఘుస్థేముఁడున్ = కర్ణుఁడును, తత్ = ఆయర్జునునియొక్క, ప్రతాపశిఖిన్ = ప్రతాపాగ్నిని, మాయంజేసి యార్చెను.

వ. అంత. 221

క. మాననిధి జిష్ణుఁడు సుమి
త్రానందనుఁ డన్నపను పురంచితవృత్తిన్
మానసధృతిఁ బెనుపఁగ నరి
పైనడరి శరోగ్రవృష్టిఁ బరఁగించె వడిన్. 222

రా. జిష్ణుఁడు = జయశీలుఁడు, సుమిత్రానందనుఁడు = లక్ష్మణుఁడు.

భా. సుమిత్ర = బంధువులను, ఆనందనుఁడు = సంతోషపెట్టెడు వాఁడు. మానసమందుఁగల, ధృతిక్ = సంతోషము. కడమ సరి.

క. శరవర్ష మిట్లు గురియుచుఁ
బరఁగుమహాబలజయానుభావస్థైర్య
స్ఫురణాఢ్యు నతని నతఁడుక్
సరభసనారాచవృష్టి సంవృతుఁ జేసెన్. 223

రా. మహాబలజ = హనుమంతుఁడు, యానుక్ = వాహనముగాఁగల వాని, అతనిక్ = లక్ష్మణుని, అతఁడుక్ = ఇంద్రజిత్తును, చేసెను. కడమ సులభము.

భా. మహత్ = అధికమైన, బలజయములయొక్క, అనుభావస్థైర్య స్ఫురణచేత నాఢ్యుని, అతనిక్ =అర్జునుని, అతఁడుక్ = కర్ణుఁడును, నారాచ వృష్టిచేత, సంవృతుఁజేసెక్ = ఆవరింపఁబడ్డవానిఁగాఁ జేసెను.

వ. ఇట్లు దలపడి. 224

ఆ సరిగఁ బోరి రక్కసపుఁబోదు లిరువురుఁ
గరియుఁ గరియుఁ బోలెఁ గడిఁదిలావు
గిరియు గిరియుఁ బోలె గెంటనితాల్మియు
హరియు హరియుఁ బోలె నదటు వొదల. 225

రెంటికి సరి. సులభము.

సీ. ఒండొరులసరోషహుంకృతిఁ గెరలుచుఁ
గెరలితూపులవాన గురిసి కురిసి
శరవృష్టిఁ బ్రత్యస్త్రసమితిచే నఱుకుచు
నఱికి పై నమ్ములు పఱపి పఱపి

సాధనవికలత సాధించి మించుచు
మించి నెమ్మేనులు నొంచి నొంచి
దివ్యాస్త్రములు సాలఁ దెగువమై నేయుచు
నేసి నిష్ఫల మైన రేసి రేసి

తే. లలి నొకరొకళ్ల కడఁకల లక్ష్మణేంద్ర
జిత్తులాభీలశౌర్యులై చిత్రరణము
సలిపి రొకకొంతతడవు వాసవవిరోచ
నాత్మజులసామ్యవిస్ఫూర్తి యావహిల్ల. 226

రా. లక్ష్మణేంద్రజిత్తులు, ఆభీలశౌర్యులై, వాసవ=ఇంద్రునియొక్కయు, విరోచనాత్మజ = బలియొక్కయు, సామ్యవిస్ఫూర్తి యావహిల్లఁ జిత్రరణమును జలిపిరి.

భా. లక్ష్మణునియొక్కయు, ఇంద్రజిత్ = మేఘనాదునియొక్కయు, తులా = సామ్యముచేత, ఆభీల = భయంకరమైన, శౌర్యముగలవారై, వాసవ విరోచన = ఇంద్రసూర్యులయొక్క, ఆత్మజులు=అర్జునకర్ణులు "ద్వంద్వాంతే శ్రూయమాణం పదం ప్రత్యేకమభిసంబధ్యతే" అనున్యాయమువల్ల వాసవాత్మజుఁడును విరోచనాత్మజుఁడు ననుట.

వ. అంత. 227

ఆ. చతురశల్యరచితసారథ్యయోగాధి
గతమదాతిశయు నఖండధైర్యుఁ
బ్రతిభటుని వధించెఁ బ్రథితాజివిజయుండు
రాముతమ్ముఁడు సురరాజు మెచ్చ. 228

రా. చతుర, శల్య = బాణములచేత, 'శల్యంవంశశలాకాయాంశంకు తోమరయోరపి, శల్యశిశ్చిన్నహీ పాల శ్వావిన్మదనపాదపః' అని రత్నమాల.

రచితమైన సారథియొక్క, అయోగ = వియోగముచేత నయిన, అధి = మనో
వ్యథచేత, గత = పోయిన, మదాతిశయముగలవాని, ప్రతిభటునిన్ = ఇంద్ర
జిత్తును, ప్రథితమైనట్టి యాజివిజయముగలవాఁడు, రామతమ్ముఁడు =
లక్ష్మణుఁడు, వధించెను.

భా. చతురుఁడైనశల్యునిచేత రచితమైన సారథ్యయోగమువల్ల, అధిగత=
పొందఁబడిన, మదాతిశయముగలవాని, ప్రతిభటునిన్ = కర్ణుని, వధించెను,
విజయుండు, రామతమ్ముఁడు కృష్ణుఁడును.

సీ. అతిదుర్జయుం డైన ప్రతివీరు నిట్లు రూ
పణఁచి యబ్బలుమగం డన్నకడకుఁ
జని మ్రొక్క నన్న రేశ్వరుఁ డెత్తి కౌఁగిటఁ
జేర్చి యానందవిజృంభణమునఁ
బరఁగె నామఱునాఁడు ప్రాభిమద్రవిభుండు
ప్రదళితబహువైరి పంక్తిగళుఁడు
సేనాని యైనను శివుఁ డైనఁ గేశవుఁ
డైన నెదిర్చి నా యస్త్రములకుఁ
తే. బ్రాణములు వెచ్చ పెట్టక బ్రతికి పోవ
లేఁ డకట నాకు నరుఁ డేమిలెక్క యనుచుఁ
దనకురుబలౌఘరక్షావిధానమహిమ
గడఁకఁ బెనుపంగ నతనిపై నడచి పోరె. 229

రా. ఆమఱునాఁడు, ప్రాభిమత్ = ప్రకాశముగల, రవి = సూర్యుని
యొక్క, భ = కాంతివంటికాంతిగలవాఁడు, ప్రదళిత, బహువైరి, పంక్తి
గళుఁడు = రావణుఁడు, నాకు, నరుఁడు = మనుష్యుఁడు, ఏమిలెక్కయనుచుఁ
దనదు, ఉరుబలౌఘ = అధికసేనాసమూహముయొక్క, రక్షావిధానమహిమ,
కడఁకకన్ = రోషమును, పెనుపంగ, అతనిపైన్ = రాముని మీఁద.

భా. ప్రౌఢిచేత, ప్రదళితములైన బహువైరిపంక్తులయొక్క గళములు గలవాఁడు, మద్రవిభుండు = శల్యుఁడు, సేనానియై = దళవాయియై, తనయొక్క కురుబలౌఘముయొక్కయు, అతనిపైన్ = ధర్మరాజుమీఁద, పోరెను. కడమ సులభము.

వ. అప్పుడు. 220

తే. ఆనృపతి సైన్యమును గదనాతిలోలు
భానుజులసద్భుజాశక్తి ప్రాపుగఁ గొని
యాఁగెఁ దచ్ఛల్యతేజంబు నతని నొంచె
నని విరూపాక్షుఁ డనఁ బర్వ నతఁడు మెఱసి. 231

రా. ఆనృపతి = రాముఁడు, సైన్యమును, కదనాతిలోలుఁడైన, భానుజున్ = సుగ్రీవునిని, లసద్భుజాశక్తినిఁ బ్రాపుగఁగొని, తత్ = ఆరావణునియొక్క, శల్య = బాణములయొక్క, తేజంబు నాఁగెను, అతనిన్ = సుగ్రీవుని, విరూపాక్షుఁడనఁబర్వనతఁడు = విరూపాక్షుఁడనెడు రాక్షసుఁడు, మెఱసి నొంచెను.

భా. ఆనృపతి = ధర్మరాజు, కదన = యుద్ధమందు, అతిలోలుభ = అతిప్రియులైన, "లోలుపోలోలుభోలోలః" అని ౘ. అనుజుల = తమ్ముల యొక్క, సద్భుజాశక్తిని బ్రాపుగఁగొని, తత్ = ఆశల్యునియొక్క, తేజంబు నాఁగెను, అనిన్ = యుద్ధమందు, విరూపాక్షుఁ డనన్ = రుద్రుఁ డనఁగా. పర్వ = ఒప్పెడి, అతఁడు = శల్యుఁడు, అతనిన్ = ధర్మరాజును, నొప్పించెను.

వ. ఇట్లు నొప్పించిన నిప్పులు గురియుకోపంబునం జూపు దీపింప నాసమరశూరు నాలోకించి. 232

రెంటికి సరి. సులభము.

ఆ. ఇతఁడు మామకాజి చతురతఁ దెగకపోఁ
డింక ననుచు నాప్త లెల్లఁ జెలఁగ

మివులం గినుకం గెరలు రవిసూనునందను
భావ మప్పుడు వింత గ్గాయె వెలింగె. 233

రా. ఇతఁడు = విరూపాక్షుఁడు, మామక = నాసంబంధమైన, ఆజిచతురతన్ = యుద్ధచాతుర్యముచేత, తెగకపోఁడు, అనుచు, కినుకఁగెరలు = కోపోద్రిక్తుఁడైన, రవిసూనునందనున్ = సుగ్రీవునియందు, అనుభావము = ప్రభావము, వెలింగెను.

భా. ఇతఁడు = ధర్మరాజు, మామకున్ = శల్యునిపట్లను, ఆజిచతురతన్ = ఆజిచాతుర్యముచేత, తెగకపోఁడు = ఆగ్రహింపకమానఁడు, అనుచు, అప్డెల్లఁ జెలఁగ, రవిసూనునందను = ధర్మజునియొక్క, భావము వింతయై వెలింగెను

వ. ఆవీరశార్దూలంబు పెద్దయుంబ్రొద్దు దద్దయు నుద్దీప్త శౌర్యుండై. 234

రెంటికిని సరి.

క. అని నేసి చేసి యంతట
మునమునఁ గడుఁ గెలి యుద్ధ మహిమాతులునిన్
ఘనుఁ బ్రతివీర విరూపా
క్షునిశక్తిప్రౌఢిఁ జేతఁ గూల్చి చెలంగెన్. 235

రా. యుద్ధమహిమచేత, అతులునిన్ = సరిలేనివాని, విరూపాక్షుని, శక్తి = సత్త్వముయొక్క, ప్రౌఢిచేతఁ గూల్చి చెలంగెను.

భా. యుద్ధమహియందు, మాతులునిన్ = మేనమామయైన శల్యుని, "మాతృభ్రాతాతుమాతులః" అని అ. విరూపాక్షునిశక్తిప్రౌఢిచేతన్ = రుద్రుఁడిచ్చినశక్తిమహిమచేత, కూల్చి = చంపి, చెలంగెన్ = సంతోషమున నుప్పొంగెను.

క. పరదుస్సహశల్యమహో
దరనాశన మాచరించి తమనై నికులన్
గర మలరించినశౌర్య
స్ఫురితు నతనిఁ బొగడి రుబ్బుచున్ హరిముఖ్యుల్. 236

రా. పర=శత్రువులకు, దుస్సహములైన, శల్య=బాణములుగల, "శల్యం వంశశలాకాయాంశంకుతోమరయోరపి, శల్యః కశ్చిన్మహీపాలః" అని నిఘ. మహోదర = మహోదరుఁ డనెడురాక్షసునియొక్క, నాశనము నాచరించి, అలరించిన, అతనిన్ = సుగ్రీవుని, హరిముఖ్యులు = కపిశ్రేష్ఠులు, పొగడిరి = పొగడిరి.

భా. పరదుస్సహమైన, శల్యమహః=శల్యునిపరాక్రమువల్లనైన, దర = భయముయొక్క, "దరోస్త్రియాంభయేశ్వభ్రే" అని అ. అతనిన్ = ధర్మ రాజును, హరిముఖ్యులు = కృష్ణాదులు, పొగడిరి. కడమ సరి.

తే. అంతఁ దద్భ్రాతృపుత్త్రి బలాతిశయము
దను మహాపార్శ్వబలనాశమున నలచఁగ
నుడుకుచున్న దురోధను నుగ్రమస్య
దశముఖు నులూకశకునిపాతము గలంచె. 237

రా. అంత, తత్ = ఆసుగ్రీవునియొక్క, భ్రాతృపుత్త్రుఁడైన యంగదుని యొక్క బలాతిశయము, మహాపార్శ్వ = మహాపార్శ్వుఁడనెడు రాక్షసుని యొక్క, బలనాశమునన్ = కూల్చుటచే ననుట, తనున్ = తన్ను, నలచఁగ, దురోధనున్ = యుద్ధముసేయశక్యముగానివాని, దశముఖున్ = రావణుని, ఉలూక = గూబ లనెడి, శకుని = పక్షులయొక్క, "ఉలూకస్తు వాయ సారాతిపేచకౌ" అని అ. పాతము = పాటు, కలంచెను, అపశకునమాయె ననుట.

భా. అంత, తత్ = ఆధర్మరాజుయొక్క, భ్రాతృ = తమ్ములైన భీమాదులయొక్కయు, పుత్త్ర = ప్రతివింధ్యాది ద్రౌపదేయులయొక్కయు, బల = ధృష్టద్యుమ్నాదిబలముయొక్క, అతిశయము, తన్నుక్ = తన్ను, మహత్ = అధికమైన, పార్శ్వ = పరివారముయొక్క, నాశమునక్ = హానిచేత, ఉడుకుచున్న దుర్యోధనుని, ఉగ్రములైన, మన్యు = శోకరోషముల యొక్క, దశ = అవస్థగల, ముఖుక్ = ముఖముగలవాని, దుర్యోధనునికి విశేషణము, ఉలూకునియొక్కయు, శకునియొక్కయు, పాతము = నాశనము, కలంచెక్ = వ్యాకులపడఁజేసెను.

సీ. ఆదుష్టవర్తనుఁ డప్పటితుదను ని
జానుజపుత్త్రమిత్త్రాను లోకఁడు
మిడివోక కలనిలో మడియుట యూహించి
వగచుచు నప్పుడు వైరినృపతి
ననుజవిభీషణోదగ్రవిక్రమసహా
యతవిజృంభించుమహాప్రతాపుఁ
దలపడఁ జాలని తాంతధైర్యంబుతో
నరిగి ద్వైపాయన హ్రదమతల్లి
తే. కాగతిని దన్నుఁ బ్రతిబల శ్రీ గలంగ
నరిగి మునిఁగెఁ దత్కాండపయంబులోన
మునిఁగి యూఁగెను దనమేను మోయకుండ
దానిదిరమైన వాస్తంభ ధర్మపటిమ. 238

రా. ఆ దుష్టవర్తనుఁడు = రావణుఁడు, వగచుచు, వైరినృపతిని* అనుజుఁడైన లక్ష్మణునియొక్కయు విభీషణునియొక్కయు నుదగ్రవిక్రమ సహాయత్వముచేత విజృంభించు మహాప్రతాపునిక్ = రఘునాయకుని, తలపడక్ = మార్కొనుటకు, చాలక్ = మిక్కిలి, నితాంత = అధికమయిన,

ధైర్యంబుతో, ద్వైప = ద్వీపసంబంధమైన, అయన = మార్గమందుఁగల, ప్రాదమతల్లికా = ప్రాదశ్రేష్ఠముయొక్క - మంచిమడుగుయొక్క యనుట. గతిని = ప్రకారమున, తన్నృపతి = ఆ రామునియొక్క, బల = సేనలయొక్క, శ్రీ = శృంగారము, కలంగఁగా, అరిగెనని క్రిందటికన్వయము. అరిగి = ఈలాగునడచి, తత్ = ఆ రామునియొక్క, కాండచయంబులోనన్ = బాణ సమూహములోను, మునిఁగెను, మునిఁగి = ఈలాగున మునిఁగి, దానిన్ = ఆబాణ సమూహమును, తిరమై, నవమైన, అస్తంభ = జాడ్యములేని - ప్రకాశించు చున్న యనుట, ధర్మ = వింటియొక్క, పటిమన్ = సామర్థ్యముచేత, మేను మోయకుండ, ఆఁగెను = అస్త్రములకుఁ బ్రత్యస్త్రములనేసెను.

భా. ఆదుష్టవర్తనుఁడు = దుర్యోధనుఁడు, అనుజ = తమ్ములయొక్క, విభీషణ = భయంకరమునయి, ఉదగ్ర = అధికమైన, విక్రమసహాయత్వము చేత, మహాప్రతాపుని, వైరినృపతిన్ = ధర్మరాజును, తలపడఁజాలని = ఎదిరింపలేని, తాంత = తగ్గిన, ధైర్యంబుతో ద్వైపాయనమనెడి, ప్రాదమ తల్లికన్ = ప్రాదశ్రేష్ఠమునకు, ఆగతిని = ఆప్రకారమున-ఒంటికాఁడై యనుట, తన్నృపతి = దుర్యోధనుఁడు, అరిగెను, తత్ = ఆమడుఁగుయొక్క, కాండ చయంబులోనన్ = నీళ్లలోపల, మునిఁగి, తిరమైన, వారిస్తంభనయొక్క ధర్మగుణముయొక్క, పటిమచేత, దానిన్ = ఆయుదకమును, మేను మోయ కుండనాఁగెను, జలస్తంభనవిద్యకలదు గనుక.

వ. అట్టిసమయంబున. 239

చ. అయమితభీమశక్తివిహితానుజపాతనుఁడై గృశించుచు
న్నయహతశోకుఁ డమ్మనుజనాథుఁడు భీము మహావిపత్తు నెం
తయును విముక్తవిగ్రహు నొనర్చి సహోదరపీడ కేఁ బ్రతి
క్రియయొనరించు టెట్టొయను భేదమునం దురటిల్లెమిక్కిలిన్.

రా. అయమిత = అడ్డపెట్టఁబడని, భీమమైన శక్తిచేత విహితమైన, అనుజ = లక్ష్మణునియొక్క, పాతనముగలవాఁడై కృశించుచు, నయ = నీతి చేత - ఇది శోకసమయము గాదనునీతిచేత ననుట, హతశోకుఁడమ్మనుజనాథుఁడు= రాముఁడు, భీమున్ = భయంకరమైనవాని, మహావిపక్షున్ = రావణుని, విముక్తమైన, విగ్రహ = యుద్ధముగలవానిఁగా, ఒనర్చె = పాఱఁద్రోలి యనుట, దురటిల్లెను. కడమ సమము.

భా. అయమిత = అణఁపఁబడని, భీమునియొక్క, శక్తి = బలిమిచేత, విహిత = చేయఁబడిన, అనుజపాతనుఁడై = దుశ్శాసనాదినాశముగలవాఁడై, అహత = ఆడఁగని, శోకముగలవాఁడు, మనుజనాథుఁడు = దుర్యోధనుఁడు, భీముని, విముక్తవిగ్రహున్ = శరీరరహితునిఁగా, అను = అనెడి, ఖేదమున, దురటిల్లెన్ = కెరలెను.

సీ. అంతలావునఁ బేర్చి యనిలజుండు నిజాను
జప్రాణదానంబు సలిపె తనదు
మదిలోనమోదసంపదలు నించుచు నుండ
నాన్నృపాలుఁ డిటని యాత్మ నెంచె
ఘనశౌర్యస్థైర్యవిఖ్యాతి మిక్కిలిని వ
ర్తిలుచుండ బ్రతుకుమందులనగమును
మానుగ వినివారితోనతాదోషస
త్త్వారూఢినిసమానుఁ డగుచుఁ దెచ్చె
తే. వంశమున కెల్లఁ గీర్త్యభావంబు మిగుల
నీతఁ డీతనిఁ దల్లి దానెట్టివేళఁ
గనియెనో యని జగతిలో ననుజనౌఘ
మెల్ల నవగుణాధికునిఁగా నెన్నకున్నె.

రా. అంతక్ = అంతటను, అనిలజుండు = హనుమంతుఁడు, నిజానుజ = లక్ష్మణునియొక్క, ప్రాణదానంబు = బ్రతికించుటను, చలిపి, మోదసంపదలు = సంతోషాతిశయములను, నింపుచునుండఁగా, అన్నృపాలుఁడు = రాముఁడు, ఎంచినప్రకారము చెప్పుచున్నాఁడు, ఈతఁడు = హనుమంతుఁడు, బ్రతుకు మందుల = సంజీవనౌషధులయొక్క, నగమును, వినివారిత = మిక్కిలి వారింపఁ బడిన, ఊనతాదోష = న్యూనత్వదోషముగల, సత్త్వారూఢిచేత, సమానుఁ డగుచు, మానసహితుఁడై, కీర్త్య = కీర్తనీయమైన, భావంబు = వర్తన, మిగులఁగా, తెచ్చెనని క్రిందికన్వయము. జగతిలోనను, జనౌఘము = జన సమూహము, నవగుణ = మనోహరగుణములచేత, అధికునిఁగా నెన్నుకున్నె.

భా. అంత = అంతైన, లావునక్ = బలిమిచేత, అనిలజుండు = భీముఁడు, నిజానుజ = దుశ్శాసనునియొక్క, ప్రాణదానంబు = ప్రాణఖండన మును, చలిపి, తనదుమదిలో, అమోదసంపదలు = ఖేదాతిశయములను, నింపుచునుండి, అన్నృపాలుఁడు = దుర్యోధనుఁడు, ఎంచెను, ఖ్యాతి మిక్కిలి, నివర్తిలుచుండక్ = పోవుచుండఁగా, బ్రతుకు = బ్రతుకుచున్న, మందుల = నిర్భాగ్యులను, "మూఢాలాపటునిర్భాగ్యమందాః" అని అ. నగక్ = నవ్వఁగా, మును = ముందర, మానుగ, విని = వినియుండియు, వారితోన = వారితోనట్టె, తాక్ = తాను, దోషముయొక్క, సత్త్వ = బలిమియొక్క, ఆరూఢిని = ప్రసిద్ధిచేత, సమానుఁ డగుచుక్ = సరియైనవాఁడై, వంశమున కెల్లకీర్తియొక్కయభావంబును, తెచ్చెనని క్రిందికన్వయము. ఈతఁడు, అని జగతిలో, నన్నుక్ = నన్ను, అవగుణాధికునిఁగాక్ = అవివేకిఁగా, ఎన్నుకున్నె = ఎంచునే యనుట.

ఉ. ఎంతయు నిబ్బరం బయిన యీహనుమన్బలయుక్తిఁ జేసి యేఁ
బంతము మీఱ ఘోరపరిపంథులఁ ద్రుంచుట యొప్పు డింక నా
జ్ఞింతునొకో సమీరసుతు చేతకు నీడుగఁ జేసి మేలు దు

స్స్వాంతుఁడు గాఁ డితం డనుయశస్స్ఫురణంబు జగంబు
లోఁపలన్. 242

రా. ఈ, హనుమత్ = హనుమంతునియొక్క, బలయుక్తిఁజేసి = బలయోగముచేత, ఏన్ = నేను, పరిపంథుల, త్రుంచుట = సంహరించితిఁగదా, సమీరపుతు = హనుమంతునియొక్క, చేఁతకున్ = ఉపకారమునకు, ఈడుగఁజేసి = ప్రత్యుపకారముఁజేసి, యశస్స్ఫురణంబును, ఆర్జింతునో - కాకుస్వరము.

భా. ఈహను = కోరికను, మద్బలయుక్తిన్ = నాబలిమిచేత, పరిపంథులన్ = శత్రువులను, త్రుంచుటయెప్పుడు - ఇది యుత్సాహవాక్యము. సమీరసుతు = భీమునియొక్క, చెంతకునీడుగఁజేసి యశస్స్ఫురణంబు, ఆర్జింతునో యని యన్వయము.

వ. అని తలపోయుచు రిపుజయప్రయతమానమానసుం డయ్యె
నంత. 243

సీ. చలపట్టి తనుఁ జంప నమునితోఁ బాయప
ధృతి వెదకుచుఁ గని ధర్మరాజు
వెడలఁ ద్రోయఁగ నొండు పెరవులు చాలించి
తనవారినిగ్రమోగ్ధతిఁగఱకు
వెఱఁ గొనర్పఁగ లంక విడిచి బెట్టినపుడీ
రష్మునఁ బఱతెంచి రాజరాజు
సయిదోడుసూడుబంటయి మదనుజఘాతి
నిను మున్న దెగటార్తు నని నరవరు
తే. భీముఁడాఁకెనపూర్వసంభృతరణరస
భారులై యుండొరులఁ దాఁక వారు గదల

బిరుసు నెరప మండలగతిఁ దిరుగ గదుమ
నారదున కబ్బె వేర్వేఱ నయనతుష్టి. 244

రా. ధర్మరాజు = యముఁడు, వెడలఁ ద్రోయఁగ, తనవారి = తన మూఁకలయొక్క, నిర్గమోద్ధతి వెలిఁగొనర్పఁగ, లంకవిడిచి, రాజరాజుసయిదోడు = కుబేరుని తమ్ముఁడు రావణుఁడు, సూడుబంటయి = పగదీర్చుకొనువాఁడై, మదనుజఘాతినిన్ = కుంభకర్ణునిఁ జంపిన, నరవరున్ = రాముని, తాఁకెను, వారు = రావణులు, కదలన్ = చలింపఁగాను, బిరుసు నెరపన్ = శౌర్యము చూపఁగాను, మండలగతిఁదిరుగ, గదుమన్ = పీఁక నొత్తఁగాను, నారదునకు నయనతుష్టి యబ్బెను

భా. చలపట్టి వెదకుచు, ధర్మరాజు = పాండవజ్యేష్ఠుఁడు, వెడలఁ ద్రోయఁగన్ = వెళ్లఁదీయఁగా, తన = తనయొక్క, వారి = నీళ్లలోనుండి, నిర్గమోద్ధతి = వచ్చెడుపడి, వెలిఁగొనర్ప, కలంకవిడిచి, రాజరాజు = దుర్యోధనుఁడు, సయిదోడుసూడుబంటయి = తమ్ములపగదీర్చుకొనువాఁడై, నరవరుని భీమునిఁ దాఁకెను. వారు = ఆభీమదుర్యోధనులు, గదలన్ = గుదియలచేత, బిరుసు నెరప, అబ్బెను. క్రియ.

తే. పొసఁగ నేఁడు గదారణ భుక్తి దొరకె
నాకుఁ గను దనియఁగ నని నారదుండు
సమ్మదముఁ జెందఁ దిర మైనయమ్ములపస
నొండొరుల మించి పోరి రయ్యోధవరులు. 245

రా. పొసఁగ, నేఁడుగదా, తిరమైన, అమ్ములపసన్ = అస్త్రకౌశలము చేత, కదమ సులభము.

భా. గదారణభుక్తి = గదాయుద్ధానుభవము, తిరమై, నయమ్ములపస = నేర్పుపసను.

వ. ఇట్లు గడంగి మహాయుద్ధంబు సేయునంత. 246

ఉ. అంచితనైపుణిం బరఁగు నంబకఘోరతరప్రయుక్తిచే
మించుగదానవోద్ధతిసమృద్ధి గనంబడుచుండఁ బోరు సా
గించుచుసుండ మానగుణకీర్తితు రాజులతేనిఁ జూచి శం
కించిరి నమ్మరాదు మనకెల్లనుచుం హరిముఖ్యు లెంతయున్.

రా. అంబక = బాణములయొక్క, ఘోరతరమైన, ప్రయుక్తిచేఁ = ప్రయోగముచేత, మించుగ, దానవోద్ధతి = రావణౌద్ధత్యము, కనంబడుచుండ, రాజులతేనిఁ = రాముని, చూచి, హరిముఖ్యులు = వానరశ్రేష్ఠులు, శంకించిరి.

భా. అంచితనైపుణిని, అంబక = నేత్రములకు, ఘోరతరమైన, ప్రయుక్తిచేఁ = వ్యాపారముచేత, మించు, గదా = గుదియలయొక్క, నవ = వింతైన, ఉద్ధతి = ప్రహారములయొక్క, సమృద్ధి = అతిశయము, కనంబడుచుండ, రాజులతేనిఁ = దుర్యోధనుని, చూచి, హరిముఖ్యులు = కృష్ణాదులు, శంకించిరి, కడమ సమము.

వ. తదనంతరంబ. 248

క. చేవ చెదరి భీమాశుగ
దావహాతికృతోరుభంగతాపజ్వలితుం
డై విమతుఁ డడఁగ జయమున
వైవస్వతసంతతినృపవర్యుఁడు మించెన్. 249

రా. చేవచెదరి, భీమ = భయంకరములైన, ఆశుగ = బాణముల నెడి, దావ=దవానలముయొక్క, హాతి = కాల్పుటచేత, కృతమైన, ఉరు= అధికమైన, భంగ = పరాజయములచేతనయిన, తాపముచేత జ్వలితుండై, విమతుఁడు = రావణుఁడు, అడఁగఁగ = డీలుపడఁగా, వైవస్వతసంతతి = మనువంశమందుఁగల, నృపవర్యుఁడు = రఘునాథుఁడు, మించెను.

భా. భీమునియొక్క, ఆశు = తీవ్రమైన, గదా = గదియొక్క, అవహతి = మొత్తుటచేత, కృతమైన, ఊరుభంగతా = తొడలువిఱుఁగుటగలవాఁడౌటయనెడి, ఆపత్ = ఆపదచేత, జ్వలితుఁడై = మండుచున్నవాఁడై, విమతుఁడు = దుర్యోధనుఁడు, ఉడుఁగఁగా, వైవస్వతసంతతి=యమపుత్త్రుఁడైన, నృపవరుఁడు = ధర్మరాజు, మించెను.

తే. భీష్మగురుకర్ణశల్యరణోష్మనమర
ఘోరమగుయుద్ధ మతనితోఁ వైరి సలుప
ననుపమప్రౌఢిమం బది దినములైదు
రెండు నొండును విఘ్నంబు లేకుండ జరిగె. 250

రా. భీష్మ = భయంకరములైన, గురు = అధికములైన, కర్ణ = కర్ణములకు, శల్య=ములుకులవంటివైన, రణ = ధ్వనియొక్క, ఊష్మన్ = ఉగ్రత్వముచేత, అమర = దేవతలకు, ఘోరమగు = భయంకరమైన, యుద్ధము = జగడమును, తే. 'ప్రాణిపదములు వెలిగాఁగ బ్రహ్మమెల్ల, నరయ నొక్కొకచో ద్వితీయార్థమిచ్చు' ననులక్షణమువల్లఁ బ్రహ్మము ద్వితీయార్థము. అతనితోన్ = రామునితో, వైరి = రావణుఁడు, చలుప, అనుపమ = సరిలేని, ప్రౌఢిమంబు = ప్రౌఢిగల, అది = యుద్ధము, దినములైదురెండును = ఏడుదినములు, ఒండు విఘ్నంబులేక = ఒకవిఘ్నమునులేక, జరిగెను.

భా. భీష్మగురుకర్ణశల్యులయొక్కరణమందుఁగల, ఊష్మన్ = ప్రతాపముచేత, అమరన్ = ఒప్పఁగా, ఘోరమగుయుద్ధమును, అతనితోన్ = ధర్మరాజుతో, వైరి=దుర్యోధనుఁడు, అనుపమప్రౌఢిమన్ = ప్రౌఢిచేత, చలుపన్ = నడపింపఁగా, పది, ఐదు, రెండు, ఒండు = ఒకటియు, దినములు = క్రమమున భీష్మాదియుద్ధదినములు, విఘ్నంబులేకుండ జరిగెను.

వ. అంత. 251

తే. దిగ్వధూజాలధమ్మిల్ల ధృతవిశుద్ధ
కీర్తి గురుసూనుఁ డారాజు కృత్స్నబలని
వేశ మారాత్రిచరగోత్ర విభునిలీలఁ
గలఁచె స్వాపహృతోరువిక్రముఁ గుంచి. 252

రా. కీర్తియనెడి, గురు = అధికమైన, సూన = పుష్పములుగలవాఁడు, 'సూనం ప్రసవపుష్పయోః' అని అ. ఆరాజు = అరఘునాథుఁడు, కృత్స్న = సమస్తమైన, బల=బలిమిచే, నివేశము = స్థానమైనవాఁడు, ఆరాత్రిచరగోత్ర విభునిఁ = ఆరాక్షసవంశాధీశ్వరుఁడైన రావణాసురుని లీలఁ = ఆ లీలచేత. స్వ = తన చేత, అపహృతమైన, ఉరు = అధికమైన, విక్రముఁడై = విక్రమము గలవాఁడై, కుంచఁ = తగ్గుపడునట్టుగా, కలఁచెఁ = చలింపఁజేసెను.

భా. దిగ్వధూ=దిక్కులనెడుస్త్రీలయొక్క, జాలముయొక్క, ధమ్మిల్ల = కొప్పులయందు, ధృత = ధరింపఁబడిన, విశుద్ధ = నిర్మలమైన, కీర్తిగలవాఁడు, గురుసూనుఁడు=అశ్వత్థామ, ఆరాజు=ధర్మరాజుయొక్క, కృత్స్న సమస్తమైన, "కృత్స్నమశేష" మ్మని అ. బలనివేశము = పాళెము, ఆరాత్రి=పరస్పరయుద్ధము పడినదినమురాత్రియందే, చర = చరించెడి, గోత్రవిభుని = హిమవంతుని యొక్క లీలఁ=రీతిచేత, స్వాప=నిద్రచే "స్యాన్నిద్రాశయనంస్వాపః" అని అ. హృత=హరింపఁబడిన, ఉరువిక్రమము గలదౌటచేత, కుంచఁ = నిద్రచేత బిరుసుచెడియుండఁగా ననుట. కలఁచెఁ = నొప్పించెను.

సీ. అలఘుదోర్గప్రౌఢిమాతులకృతవర్మ సా
హాయ్యకంబున నభేద్యాత్ముఁ డగుచు
నప్పు డావీర యోధాగ్రణి యుగ్రంపు
భల్లవర్షంబునబలిమి నమర
శత్రుమస్తకము లసంఖ్యంబులై ధర
గుంపులు పడుచుండఁ గొట్టికొట్టి

యంతట సత్యమోఘాస్త్రప్రయోగుఁడై
యూర్జితబలు సుత్తమోజుఁ గృష్ణ
తే. తనుభవులసహోదయంబున వెలిఁగెడు
సంగరకృతిధృష్టద్యుమ్ను శాత్రవాసు
పృథుఫణిశిఖండిఁ దెగటార్చి భీమవిజయ
దీప్తమహిమచేతనుదీర్ణ తేజుఁ డయ్యె. 253

రా. అలఘు = అధికమైన, దోఃప్రౌఢిమ = భుజబలముచేత, అతుల = సరిలేనట్లుగా, ధృతమైన, వర్మ = జోడుయొక్క, సాహాయ్యకంబునన్ = సహాయత్వముచేత, అభేద్యమైన వర్మగలవాఁడగుచు, అప్పుడు. ఆవీరయోధాగ్రణి = రాముఁడు, అమరశత్రు = రావణునియొక్క, మస్తకములు కొట్టికొట్టి ఊర్జిత=స్థిరమైన. బలము గలవాని, ఉత్తమమైన. ఓజన్ = తేజస్సు గలవాని, కృష్ణతనున్ = నీలదేహుని, భవు = ఈశ్వరునియొక్క, సహోదయంబున వెలిఁగెడు, సంగరకృతి = యుద్ధక్రియయందు, ధృష్ట = ధీరమైన, ద్యుమ్నన్ = శౌర్యముగలవాని, "ద్యుమ్నం విత్తేపరాక్రమే" అని వి. శాత్రవులయొక్క, అసు = ప్రాణములనెడి, పృథుఫణి = ఘోరసర్పములకు, శిఖండిన్ = నెమలివంటివాని, ఇట్టి రావణుని, భీమవిజయ దీప్తమైన మహిమచేత, తెగటార్చి = చంపి, ఉదీర్ణ = ప్రసిద్ధమైన, తేజస్సుగలవాఁ డాయెను.

భా. అలఘుదోఃప్రౌఢిగల, మాతుల = మేనమామ యయిన కృపుని యొక్కయు, కృతవర్మయొక్కయు, వీరయోధాగ్రణి=అశ్వత్థామ, బలిమిచేత, అమర, శత్రుమస్తకములు కొట్టికొట్టి, ఉత్తమోజునిని, కృష్ణ = ద్రౌపదియొక్క, తనుభవులన్ = ప్రతివింధ్యాదిపుత్రులను, సంగరకృతి = యుద్ధసమర్థుఁడయిన, ధృష్టద్యుమ్నునిని, శాత్రవులయొక్క, అసు = ప్రాణవాయువులకు, పృథుఫణి = ఘనసర్పమైనవాని, శిఖండినిని తెగటార్చి భీమవిజయులయొక్క దీప్త మహిమచేత, దీర్ణ = పోమొత్తఁబడిన, తేజస్సుగలవాఁ డాయెను.

వ. అంత. 254

సీ. క్రీడానరుం డైన శ్రీవరుం డిట్లు క్షా
త్రప్రక్రియను విజయప్రశక్తి
నిర్వహించుచు శత్రునిర్మూలనము సల్పి
సొంపుమైఁ దనకును శుభపదవిక
లంకాధిరాజ్యవిలాసపట్టాభిషే
కము స్వపురస్సూర్జితముగ నడప
వసుధ నప్పుడు దానవప్రభుత్వవిశేష
పృథుతరదీప్తి విభీషణుండు

ఆ. తేజరిల్లె ధర్మరాజితరక్షమా
పాలదుర్లభతరభాగ్యలక్ష్మి
నేఁడుగా ఫలించె నెఱయ నస్మత్పూర్వ
సుకృత మద్భుత మని సుజను లలర. 255

రా. క్రీడానరుండయిన శ్రీవరుండు = రఘునాథుఁడు, క్షాత్ర = క్షత్రియసంబంధమైన, ప్రక్రియను = వర్తనచేత, విజయమందుఁగల, ప్రశక్తి= అధికసామర్థ్యమును, నిర్వహించుచు. తనకున్ = విభీషణునకు అనుట. శుభపదవిక= శుభమైనమార్గముగల. లంకాధిరాజ్యపట్టాభిషేకము, స్వ = తనకు, పురః = ముందరికిని - ఎప్పటికిని అనుట. సూర్జితముగనప్పుడు దానవప్రభుత్వవిశేషము చేతఁ బృథుతరదీప్తిగలవాఁడు, ధర్మ=సకలధర్మములచేతను, రాజిత=ఒప్పుచున్న, రక్షన్ = సంరక్షణచేత, మా పాలన్ = మాయందు, దుర్లభతరభాగ్యలక్ష్మి నేఁడుగాఫలించె ననుట. అస్మత్పూర్వకృతము = పూర్వపుణ్యము, అద్భుతమని సుజను లలరఁ దేజరిల్లెను.

భా. క్రీడానరుండయిన శ్రీవరుండు=కృష్ణుఁడు, క్షాత్ర=క్షత్త్రసంబంధమైన - సారథిసంబంధమైన, "సూతః క్షత్తాచసారథిః" అని అ. ప్రక్రియన్ =

వర్తనచేత, విజయునికి, ప్రశక్తి = అధికబలమును, నిర్వహించుచు, శుభపదమై వికలంక = నిష్కళంకమైన, అధిరాజ్యవిలాస = సామ్రాజ్యవిలాసమందుఁగల, పట్టాభిషేకమును. స్వపుర = తనపట్టణమందు-అనఁగా హస్తినగరమందు, స్ఫూర్జితముగ నడపఁగా, అప్పుడు, తాన్ = తాను, నవప్రభుత్వమందుఁగల, విశేష = వింతరీతిచేత, పృథుతరమైనదీప్తిచేత, విభీషణుఁడు = భయంకరమైన వాఁడు-చూడ శక్యముగానివాఁడనుట. ధర్మరాజు, ఇతరక్షమాపాల = తక్కిన రాజులకు, దుర్లభతరమైన భాగ్యలక్ష్మిచేతఁ దేజరిల్లెను.

తే. విష్ణుముఖ్యావతారమై వెలయువిశ్వ
విభుఁడు ననలసహర్షప్రవేశమహిమ
కతనఁ దనచెల్వమతిశుద్ధి గాంచి యమర
వినుతి మిగులఁ జేకొని యేఁగెఁ దనదుపురికి. 256

రా. విశ్వవిభుఁడు = రఘునాథుఁడు, అనల = అగ్నియందు, సహర్ష = హర్షసహితమైన, ప్రవేశముచేతనైన, మహిమకతనన్ = మహిమవల్ల, తనచెల్వ = సీతాదేవియొక్క, మతిశుద్ధిగాంచి = హృదయశుద్ధిగాంచి, అమరవినుతి = బ్రహ్మాదిదేవతాస్తోత్రము, మిగులఁ జేకొని, తనదుపురికిన్ = అయోధ్యానగరమునకు, ఏఁగెను. సీతాసమేతుఁడయి పుష్పకారూఢుఁడయి లక్ష్మణవిభీషణసుగ్రీవాది సమేతుఁడయి వచ్చి ప్రవేశించెను.

భా. విశ్వవిభుఁడు = శ్రీకృష్ణుఁడు, అనలస = అల్పముగాని హర్షప్రవేశ మహిమకతన, తనచెల్వము = విలాసము, అతిశుద్ధిగాంచి యమరఁగా, వినుతి = ధర్మరాజాదిస్తోత్రమును, చేకొని, తనదుపురికిన్ = ద్వారకకు, ఏఁగెను.

వ. అట్లేఁగి యుచితభంగి నంగీకృతసకలసామ్రాజ్యభోగలీలా
విశేషుండయ్యె నప్పుడు. 257

క. శాంతనవోక్తివిలాసా
త్యంతసుశిక్షితసమస్తధర్మతఁ జేసెన్

శాంతిఘనుఁడు వైవస్వత
సంతతినృపశేఖరుఁడు ప్రజాపాలనమున్. 258

రా. శాంతములునైన, నవ=మనోహరములైన, ఉక్తివిలాస=వసిష్ఠాది మునివచోవిలాసములచేత, అత్యంతమును, సుశిక్షిత = లెస్సగాఁ దెలియఁబడిన, సమస్త=సకలమైన, శత్రుమిత్రులయొక్క, ధర్మతన్ =గుణములు గలవాఁడౌటచేత, శాంతిఘనుఁడు, వైవస్వతసంతతి=మనువంశమందుఁగల, నృప=రాజులకు, శేఖరుఁడు = భూషణమైనవాఁడు రఘునాథుఁడు, ప్రజాపాలనమున్ = సకలలోకసంరక్షణమును, చేసెను.

భా. శాంతనవ = భీష్మునియొక్క, ఉక్తివిలాస = శాంత్యానుశాసని పర్వోక్తివిలాసములచేత, సుశిక్షిత=లెస్సగాఁ దెలియఁబడిన, సమస్తధర్మతన్ = సకలధర్మములు కలవాఁడౌటచేత, శాంతిఘనుఁడు, వైవస్వతసంతతి = ధర్మపుత్త్రుఁడయిన, నృపశేఖరుఁడు = ధర్మరాజు, ప్రజాపాలనమును జేసెను.

క. ఆసమయంబునందు. 259

ఆ. మానిపద విసృష్టమహితనయోత్పన్న
కుశలవసుసమృద్ధివశత నొదవు
కొదవలెల్లఁ దీర్చుకొని యవ్విభుండు గా
వించె నశ్వమేధ విధులు వెలయ. 260

రా. మానిపద = వాల్మీకియొక్క యాశ్రమమందు, విసృష్ట=విడువఁబడిన, మహితనయా = సీతయందు, ఉత్పన్న = పుట్టిన, కుశలవ = కుశలవుల యొక్క, సమృద్ధివశతన్ = అధికైశ్వర్యప్రాప్తిగలవాఁడౌటచేత, ఒదవుకొదవలెల్లఁ దీర్చుకొని = దేవఋషి పితృతర్పణములు తీర్చుకొని, అవ్విభుండు = ఆ రామస్వామి, అశ్వమేధాదివిధులను, వెలయన్ = ప్రసిద్ధమౌనట్టుగా, కావించెను.

భా. మాని = వేదవ్యాసమునియొక్క, పద = వాక్యములచేత, విసృష్ట = ఇయ్యఁబడిన, మహిత=ప్రసిద్ధమైన, నయ=నీతిచేత, ఉత్పన్న=కలిగిన, కుశల = శుభకరమైన వసు = ద్రవ్యములయొక్క, సమృద్ధివశతన్ = సమృద్ధియోగము

కలవాఁడౌటఁబట్టి, అవ్విభుండు = ధర్మరాజు, అశ్వమేధాదులైన విధులు = సత్కర్మములను, కావించెను.

సీ. శ్రీధాన్యకటకమై చెలువొందె రాష్ట్రంబు
నెలమూఁడువానలు నిండఁ గురిసెఁ
బాడినిఁ బంటలఁ బ్రజలు విజృంభించి
రరిపదవ్యుత్పత్తి యస్తమించ
రోగాపమృత్యువార్తాగంధ మెడలెను
జారచోరాదుల పేరు నుడిగె
వర్ణాశ్రమాచారవర్తనల్ గడు నొప్ప
ధర్మంబు నాల్గుపాదముల నడచె
తే. రామభద్రుండు సన్మార్గరక్షణైక
పరుఁడు దిగవతంసితకీర్తి పాండుసూనుఁ
డుర్వీపయిఁ జతురాత్మానుజోపచరిత
చరణుఁ డగుచు సామ్రాజ్యంబు సలుపునపుడు. 261

రా. దిక్ = దిక్కులకు, అవతంసిత = అలంకారముగాఁ జేయఁబడిన, కీర్తియనెడి, పాండుసూనుఁడు= తెల్లని పుష్పములుగలవాఁడు, రామభద్రుండు, చతుర = మనోహరమైన, ఆత్మ = హృదయముగల, అనుజ = తమ్ములచేత, ఉపచరిత = సేవింపఁబడిన, చరణుఁ డగుచున్ = పదములు గలవాఁడై. సామ్రాజ్యంబు సలుపునపుడు, భూమిపై నీలాగు సంతోషమున నుండెను

భా. రామ = ఒప్పుచున్న, భద్రముగలవాఁడు, దిగవతంసితమైన కీర్తి గలవాఁడు, పాండుసూనుఁడు = ధర్మరాజు, చతుః = నలుగురైన, ఆత్మ = తన యొక్క, అనుజులచేత, ఉపచరిత = సేవింపఁబడిన, చరణములుగలవాఁడౌచు సామ్రాజ్యంబు సలుపునపుడు శ్రీధాన్యకటకమై రాష్ట్రంబు చెలువొందె.

శా. దేవాదేవప్రేరణంబునన యుద్దీపించువాగ్వైభవ
శ్రీవిస్ఫూర్తిని రామభారతకథాశ్లేషప్రబంధోత్తమ

వ్యాళవిర్భావము నీట్లు సెంచె నిను భవాభ్యవ్యత యూనాడకిం
పై వర్తిల్లం బరగ్రహింపుము విదూషాషూ జగద్రక్షకా! 262

శా. శ్రీడామాత్రకృతత్రిమూర్తిభరణాంగీకారచూడాపరి
భ్రాడాదిత్యధునీపృషత్పుషితపంచాశైత్య వేధోమరు
ద్రాడారాధితపాద యంఘ్రినఖచంద్రద్యోతసిద్ధ్యత్పరి
వ్రాడాఖండలమండలీహృదయజీవంజీవసంజీవనా! 263

క్రీడామాత్రముచేతనేకృతమైన, త్రిమూర్తి = బ్రహ్మవిష్ణుమహేశ్వర రూపములయొక్క, భరణ = ధారణముయొక్క, అంగీకారముగలవాఁడా! త్రిమూర్తులును నీలీలలగుటు. చూడా = శిఖయందు, "చూడాకిరీటంకేశాశ్చ" అని అ. పరిభ్రాట్ = ఒప్పుచున్న, ఆదిత్యధునీ = దేవనదియొక్క, 'ఆదిత్యాఋభవోస్వప్నాః" అని అ. "తటినీహ్రాదినీధునీ" అనియు అ. పృషత్ = బిందువులచేత, "పృషంతిబిందుపృషతాః" అని అ. పుషిత = పోషింపఁబడిన, పంచానదియందలి శైత్యముగలవాఁడా! వేధః = బ్రహ్మచేతను, "స్రష్టాప్రజాపతిర్వేధాః" ని అ. మరుత్ = దేవతలను, "మరుతౌపవనామరౌ" అని అ. రాట్ = రాజైన యింద్రునిచేతను, ఆరాధింపఁబడిన పాదములుగలవాఁడా! అంఘ్రి = పాదములయందుఁగల, నఖము లనెడి చంద్రులయొక్క, ద్యోత = ప్రకాశము చేత, "ప్రకాశోద్యోతఆతపః" అని అ. సిద్ధ్యత్ = సిద్ధించుచున్న, పరివ్రాట్ = యతీశ్వరులను, "భిక్షుఃపరివ్రాట్కర్మందీ" అని అ. ఆఖండల = ఇంద్రుఁడైన బ్రహ్మాదులయొక్క, మండలీ = సమూహముయొక్క, "బింబోస్త్రీమండలం త్రిషు" అని అ. హృదయముల నెడి, జీవంజీవ = చకోరపక్షులయొక్క, "జీవంజీవశ్చకోరకః" అని అ. సంజీవనము గలవాఁడా!

క. కారుణ్యవిభవలక్ష్మీ
తారుణ్యసదోపభోగ ధన్యకటాక్షా
శౌరి ంపక్షసులాలిత
గౌరీపూజ్యమాన కమ్రాపేక్షా! 264

కారుణ్యవిభవ = దయాతిశయముయొక్క, లక్ష్మీ = సంపద యనె తారుణ్య = యౌవనముయొక్క, సదోపభోగ = నిత్యానుభవముచేత, స మైన, కటాక్షముగలవాఁడా! కటాక్షమునకుఁ గారుణ్యమె యౌవన మనుట. శారీర = శరీరసంబంధమైన, అర్ధమందు = అర్ధశరీరమం దనుట, సులాలితయై గౌరియందు, రారజ్యమాన = మిక్కిలియు నాసక్తిగలవాఁడౌచును, కమ్ర = మనోజ్ఞమైన, అపేక్షగలవాఁడా!

కలహంసవృత్తము.—

హేమనగాత్రి తనయేక్షణలక్ష్మీ
స్తిమితపుణ్యఫల దేహవిలాసా
విమలభక్తిపెద వేంకటధాత్రీ
రమణమానసనిరంతరవాసా! 265

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ పింగళియమునార్యతనూభవ సౌజన్యజేయ సూరయ నామధేయప్రణీతంబైన రాఘవపాండవీయమునందు సర్వం బును జతుర్థాశ్వాసము.

గద్యము. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తసారసారస్వతసదానందనందనపరశులక్ష్మీరపారావారరాకాసుధాధామ ముద్దరాజు గణపరామాత్య పెదరామధీమణి ప్రదర్శితంబైనరాఘవపాండవీయాదర్శనందు సర్వంబును జతుర్థాశ్వాసము.

సంపూర్ణము.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1955